www.jagritiweekly.com

కలి 5124 - శ్రీ శుభకృత్ ఆశ్వీయుజ బహుళ చతుర్దశి

24 - 30 అక్టోబర్ 2022


సంపుటి : 75 సంచిక : 01 పుటలు : 232

దీపావళి ప్రత్యేక సంచిక

# జాగృతి

వెల : ₹ 70/-




@mahanadicoal
75 Azadi Ka Amrit Mahotsav
SMILES
TO A MILLION
ENERGY SECURITY
TO A BILLION
MCL
Enabling Ease of Living...
MAHANADI COALFIELDS LIMITED
(A Govt. of India Undertaking & Subsidiary of Coal India Limited)
Jagruti Vihar, Burla, Dist: Sambalpur-768020 (Odisha)
www.mahanadicoal.in

దీపావళి ప్రత్యేక సంచిక


సంపుటి : 75 సంచిక : 01 పుటలు : 232

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ ఆశ్వీయుజ బహుళ చతుర్దశి

వెల : ₹ 70/-

24- 30 అక్టోబర్ 2022



## హిందూ జీవనం..
## సనాతనం.. శాస్త్రీయం...


Baby Doctor
baby Soap
Quality & Price Everlasting
A Quality Product from
TGV
Royal
Cool
HE-MAN
Rose
Cool
NEW
NEW
Royal
HE-MAN
Ayurveda for Skin Care
Enriched with Ashwagandha & Aloe Vera Extracts
Royal
Rose
Delicate Rose Perfume
Royal
Festive Collection
Quality & Price Everlasting...
TGV SRAAC LTD KURNOOL.


MANJEERA
Life Elevated
A vision to build a better world
35 years of Trust,
Built brick by brick
Residential
Commercial
Malls
Hotels
Ongoing Projects
Newyork by Manjeera, Bengaluru,
Manjeera Blue, Ongole,
Manjeera Casa, Hyderabad
Upcoming Projects
Ultra Luxury Apts, Khanamet,
Hyderabad
Call: +91 99661 76617
Mail : marketing@manjeera.com | www.manjeera.com
Hyderabad | Rajahmundry | Vijayawada
Bangalore | Ongole | Bhubaneswar
35 YEARS

దీపావళి శుభాకాంక్షలతో..

బండారి గ్రూప్

Regd. No : 42555

# విజయలక్ష్మి హాస్పిటల్

ప్రసూతి, స్త్రీ వైద్యశాల సంతాన సాఫల్య & లాపరోస్కోపి కేంద్రము

రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు ఎదురు సందు, డా॥ప్రభాకర్ పిల్లల ఆసుపత్రి వెనుక, ఖలీల్‌వాడి, నిజామాబాద్

ఫోన్ : 08462-253344, 8500253344

లాపరోస్కోపి ద్వారా అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేయబడును.
అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపి & హిస్టెరోస్కోపి సౌకర్యం కలదు.



24 గంటలు అత్యవసర కేసులు చూడబడును

**డా॥ బండారి సుజాత, MD.DGO**

ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు, అడ్వాన్స్‌డ్ ఇన్‌ఫర్టిలిటీ & ల్యాపరోస్కోపిలో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యులు




**మా ఆసుపత్రి సందు లభించు సేవలు**

★ సాధారణ కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు మరియు హైరిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్‌మెంట్
★ గర్భిణీ స్త్రీలలో ఫిట్స్, అధిక రక్తపోటు, థైరాయిడ్, షుగరు, రక్తహీనత వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్స
★ ల్యాపరోస్కోపి ద్వారా అధిక ప్రమాదమైన ట్యూబల్ ప్రెగ్నెన్సీకి చికిత్స
★ స్త్రీలలో అధిక రక్తస్రావం, రక్తహీనత, తెల్లబట్ట, నెలసరి సరిగా రాకపోవటం వంటి సమస్యలకు చికిత్స
★ గర్భం దాల్చక పోవటం, గర్భం నిలవక పోవటం, సంతాన లేమి సమస్య
★ అండాశయంలో నీటి బుడగలు, గర్భ ద్వారం మూసుకుపోయిన వారికి లాపరోస్కోపి (డయాగ్నోస్టిక్ ల్యాప్) ద్వారా చికిత్స
★ ల్యాపరోస్కోపి ద్వారా గర్భాశయంలో కంతులు, అండాశయంలో తిత్తులు, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు చికిత్స
★ పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసుకున్నవారికి తిరిగి సంతానం పొందుటకై రీకనలైజేషన్ ఆపరేషన్ చేయబడును

**బండారి భోజన్న**
మేనేజింగ్ డైరెక్టర్,
9848066832

ICICI Lombard General Insurance | STAR Health | Medi Assist Insurance TPA Pvt Ltd | HDFC ERGO General Insurance | VIDAL HEALTH | MEDICARE TPA Service (I) Pvt. Ltd. | FHPL

ఇన్సూరెన్స్ గలవారికి క్యాష్‌లెస్ చికిత్స సదుపాయం కలదు ★ స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగులకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు

దీపావళి శుభాకాంక్షలు...

స్థాపితము : 03-08-1973

సభ్యులు : 226

మెంబర్ల షేరు ధనం : 2,81,440

స్త్రీల సౌందర్యమును ఇనుమడింపచేసే
మారుతున్న కాలానుగుణంగా
సరికొత్త డిజైనులలో మాఖద్ద నె. 80S
స్పెషల్ ఫ్యాన్సీ చేనేత వస్త్రములు లభించును.

స్పెషల్ ఫ్యాన్సీ బుటా చీరలకు

# శ్యాంప్రసాద్

వీవర్స్ కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్
నెం. H.W.7

పోలవరం - 521 162, కృష్ణాజిల్లా, ఫోన్ : 08672 - 243238

చైర్మన్ / పర్సన్ ఇన్‌చార్జీ :
**పిచ్చుక గురాజీ కుమార్**

పర్సన్ ఇన్‌చార్జీలు :
కుర్మా పోతలింగం, బులసర కోట నాగేశ్వరరావు, వుట్ల దుర్గా నాగేశ్వరరావు, పిచ్చుక నాగ సుబ్రహ్మణ్యం

మేనేజరు : బులసర హేమవెంకటేశ్వరరావు

Cell : 98491 30066
98491 30008

Off : 0883-2465346, 2463413
Res : 0883-2462613, 2473168

# కంటిపూడి స్టీల్స్ ప్రై లిమిటెడ్

## ఐరన్ & స్టీల్

### హోల్‌సేల్ & రిటైల్ మర్చంట్స్

షాప్ నెం. 25, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్,
కంబాల టాంక్ వద్ద, రాజమండ్రి - 533 105
e-mail : accounts@kantipudisteels.com
(GSTIN : 37AACCK5550G1ZK)

**బ్రాంచ్‌లు :**

కోరుకొండ రోడ్డు, రాజమండ్రి - ☎ 0883-2471478
✆ 98498 33499
మోరంపూడి జంక్షన్, రాజమండ్రి - ☎ 0883-2431830
అచ్చంపేట జంక్షన్, కాకినాడ - ☎ 0884-2307171
మండడం, గుంటూరు - ☎ 08645-243526
ఆటో నగర్, విశాఖపట్నం - ☎ 0891-2765346
పెందుర్తి, విజయనగరం

NEDFi




Celebrating 27 glorious years of supporting entrepreneurship development in the Northeast !

Providing credit linkage to MSMEs

Microfinance to grassroot borrowers


Capacity building and market linkages

Advisory & Consultancy Services

NORTH EASTERN DEVELOPMENT FINANCE CORPORATION LIMITED

नॉर्थ ईस्टर्न डेवलपमेंट फायनेंस कॉर्पोरेशन लिमिटेड

www.nedfi.com  0361 2222200




# ఈ సంచికలో...


- జ్ఞానభిక్ష (సంపాదకీయం) – 12
- దీపాల మయం కావాలి! – 14
- నాగరికతనిచ్చిన నాగేటి చాళ్లు – 18
- పండుగలన్నీ ప్రకృతిని ప్రేమించేవే! – 26
- మన పండుగల ఘనత సామాజిక సమరసత – 32
- ఆమోదయోగ్యమైన జనాభా విధానం కావాలి! – 46
- శూన్యం విలువ అనన్యం – 56
- అంతా సున్నాల మయమే! – 60
- గణితానికి పెద్దన్న సున్న – 62
- అణు సిద్ధాంతానికి ఆది గురువు – 66
- సమకాలీన సంయోగసీమ పతంజలి యోగం – 68
- వైద్యం సనాతనం, దృష్టి సార్వకాలికం – 74
- సమాజానికీ చికిత్స అవసరమే! – 84
- ఆకు ఆకునా ఆరోగ్యం! – 91
- వనవాసీలకు సంతృప్తే సంపద – 94
- దోసిట్లో ఖగోళం – 106
- 'గీతా'జ్ఞానం మనో విజ్ఞానమే! – 112
- భగవద్గీతలో శాస్త్రీయ అంశాలు – 116
- దేశ ఆర్థికాభివృద్ధికి మన పండుగలే ఊతం! – 123
- సింధు నాగరికతలో వాస్తు – 130
- సంస్కృత గ్రంథాలలో సాంకేతిక పరిజ్ఞానం – 134
- దేశీయ గోజాతితో అనంత వైభవం – 152
- కళారూపాలలో సంస్కృతీ వైభవం – 160
- వనమే దైవం, వనరక్షణే పూజ – 169
- కరమూలాలే కలల తీరాలు – 172
- నాలుగు పాదాలతో నడచిన న్యాయం – 174
- ధర్మగంట – 178
- 'ఉక్కు' పల్లెల తెలంగాణ – 188
- శక్తికి, శాంతికి సంకేతం స్వస్తిక్ – 190
- సూర్యచంద్రుల గమనాన్ని చెప్పిన ఆర్యభట్టు – 194
- వైద్యంలో పాదరసం – 200
- హిందూ పండుగల మీద దాడి ఆగాలి! – 208

**కథలు**

- దీపావళి కథల పోటీ – 2022 ఫలితాలు – 38
- నిర్మాల్యం – 40
- డిజైనర్ బేబి – 98
- రిసా – 144
- స్మాల్ బ్రేక్ – 184
- పుట్టింటి నగలు – 202


**ముఖచిత్రం : హంపి**

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad -500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

VASAVI GROUP®

A Legacy of Trust. Since 1994.

# THINK HYDERABAD.
# THINK VASAVI GROUP.

Vasavi Group has been creating happy memories every single day for all its stakeholders for over 27 years.

27 A LEGACY OF TRUST SINCE 1994

Trusted Developer of the year 2022 By Times Group

Most Preferred Builder of the year 2021 By Times Group

## OUR LEGACY

4510 Apartments Built | 310 Acres Villa Plots Sold | 17 Commercial Projects

30 Residential Projects | 8 Million Sq. ft. Built | 25,000+ Happy Residents | 50 Million Sq. ft. 5 Years Target

CORPORATE OFFICE : 1st Floor, Opp. Park Hyatt, Road No. 2, Banjara Hills, Hyderabad - 34


MARKETING & SALES OFFICE : 1-98/2/92, Kavuri Hills Road, Madhapur, Hyderabad - 33


+91 90191 00099 | www.thevasavigroup.com

Member of CREDAI HYDERABAD | NAREDCO | TS RERA



RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS


Azadi Ka Amrit Mahotsav
DEFENCE ELECTRONICS AND BEYOND
Radars
Military Communications
Weapon Systems
Space Electronics
Electronic Warfare
Avionics
Electro Optics
Tank Upgrade
Satcom for Digital Mobile Radio Relay
Coastal Surveillance System
EVM & VVPAT
Homeland Security & Smart Cities
Military Communications • Radars • Naval Systems • C4I Systems • Weapon Systems • Electronic Warfare • Avionics • Tank Electronics • Gun Upgrades • Homeland Security & Smart Cities
BHARAT ELECTRONICS LIMITED
Registered & Corporate Office, Outer Ring Road, Nagavara,
Bengaluru - 560 045. Tel: +91 80 25039300.
Fax: +91 80 25039291. Toll free: 1800 425 0433.
CIN: L32309KA1954GOI000787 www.bel-india.in
भारत इलेक्ट्रॉनिक्स
BHARAT ELECTRONICS
QUALITY. TECHNOLOGY. INNOVATION
Empowering the Nation's Defence Forces




అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్

# జాగృతి

శాలివాహన 1943 - శ్రీ శుభకృత్ ఆశ్వీయుజ బహుళ చతుర్దశి
24 అక్టోబర్ 2022, సోమవారం

## సంపాదకీయం



# జ్ఞానభిక్ష


వేకువనే పాదం మోపుతున్నందుకు భూమాతకు సభక్తికంగా క్షమాపణలు చెప్పుకునే జాతి మనది. అంతేనా! అరుణోదయంలో అర్కుడికి అర్ఘ్యం విడుస్తుంది. నదికి నమస్కరిస్తుంది. జలం నెత్తిన చల్లుకుని పునీతమైనట్టు పులకిస్తుంది. గోవుకు ప్రణమిల్లుతుంది. తులసి మొక్కకు మొక్కుతుంది. అడవంటే మనకి తపోభూమి. ఆరోగ్య ప్రదాయిని. ఆకుపచ్చని అక్షయపాత్ర. మానవాళి పరిణతికి ఓనమాలు నేర్పిన ఒజ్జ. గర్భగుడిలోనే కాదు, గర్భస్థ శిశువులోనూ దైవాన్ని చూడగలిగే విజ్ఞత ఉన్న వారసత్వం ఈ జాతి సొంతం. విత్తు మొలిచినా, ధర్మం గెలిచినా, రుతువు మారినా, క్రతువు సాగినా ఆ ఘనతను తమను నడిపించే ఆ అదృశ్య శక్తికి నైవేద్యం పెట్టి సంబరాలు చేసుకునే సమూహమిది. అదే హిందూజాతి లేదా భారతీయ సమూహం. ఈ నేల నలుమూలలా జరిగే, వైవిధ్య భరిత జీవనంలో కనిపించే పండుగల వెనుక ఉన్న తాత్త్వికత వీటన్నిటి సమన్వయ సారమే. ఈ పండుగలకి మూలం ఆధ్యాత్మిక చింతన అనడం ఎంత సత్యమో, ఇక్కడ ఆకాశంతో పోటీ పడుతూ పరిఢవిల్లిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఇచ్చిన సామాజిక దృష్టి కూడా ఆ పండుగలను తీర్చిదిద్దిందన్న మాటా అంతే సత్యం. ఆధ్యాత్మిక చింతన, శాస్త్రీయ దృష్టి మేలుకలయికే ఆ పండుగలన్నీ.

ఎన్నో పండుగలు! ఎన్నెన్నో సందర్భాలు! ప్రతి పండుగ వేళ ఆ పండుగ వెనుక ఉన్న పరమార్థాన్ని పలకరించే ప్రయత్నం చేయవలసిన సమయమిది. పండుగలకు వక్రభాష్యాలు వస్తున్నాయి. అవి ఎంత అవమానకరమో చెప్పలేం. అయినా మౌనం దాలుస్తున్నాం. ఎందుకంటే ఈ తరం దగ్గర సరైన, దీటైన సమాధానం లేదు. ఆ పండుగ పరమోద్దేశం ఏమిటో లోతైన వాస్తవాలు తెలిసిన తరాలు గతించాయి. ఫలితం, పండుగల మీద దాడి రోజురోజుకీ తీవ్రమవుతోంది. దీనికి పరిష్కారం లేదా? ఉంది. అదేమిటి? మన ఆధ్యాత్మిక చింతననీ, మన భారతీయ జీవనాన్ని మలచిన శాస్త్ర దృష్టినీ అధ్యయనం చేయడమే. దీనర్థం మళ్లీ వేదకాలానికి వెళ్లమని చెప్పడం కాదు. వేదకాలంలో ఉన్న మన వేళ్లని గమనించుకుంటూ, మనవైన మూలాలతో భవిష్యత్తులోకి సాగిపొమ్మని చెప్పడమే. మనదైన ఆధ్యాత్మిక చింతనలో ఆత్మగౌరవ జాడ ఓ నిజం. మనదైన జీవనమే మనను ముందుకు నడిపించగలిగే శక్తినీ ప్రసాదిస్తుంది. చరిత్ర పరిణామాలతో మన మస్తిష్కాలను ఆక్రమించిన ఆత్మనూన్యతా భావమనే చెత్తను కడిగిపారేస్తుంది. మేధస్సును క్షాళన చేస్తుంది.

పంచభూతాలే మనిషి మనుగడ అని చెప్పే వేదసారాన్ని కొత్తగా ఆలకిద్దాం. నాగేటి చాళ్లలోనే నాగరికత పుట్టిందని నిరూపించిన రుషితుల్యులైన మన పురాతన వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల అవసరం తెలుసుకుందాం. సూర్యచంద్రుల, ఇతర గ్రహాల గతులు వేదంలో ప్రవచించిన దానికంటే కాస్త భిన్నంగా ఉన్నాయని చెప్పాడు ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్టు. కొన్ని శతాబ్దాల క్రితమే ఆయన వెల్లడించిన భావం మీద వేదవాక్కుకు వ్యతిరేకమనే ముద్ర వేయకుండా, వేదాన్ని మించి సత్యాలను చూసిన విజ్ఞుడు తెచ్చిన విప్లవమని భావించి స్వాగతించిన కాలంతో కరచాలనం చేద్దాం. నీ శరీర రుగ్మతకు మూలం నీ మనసులోనే ఉందని చెప్పి, దానిని అదుపు చేసుకోవడమే మందు అని చెప్పిన మహాయోగి పతంజలి స్ఫూర్తితో ఆరోగ్య వ్యవస్థను నిర్మిద్దాం. సున్నను ఇచ్చి గణితాన్ని గగనంతో సమానం చేసిన మన పూర్వికులను తలుచుకుందాం. ఈ విశ్వమే అణువుల సమూహమని, అణువు పరిమాణం ఇదిగోనంటూ చూపించిన కణాదుడి నిశిత దృష్టినీ, దానిని అందించిన సాంస్కృతిక నేపథ్యాన్నీ సమీక్షించుకుంటూ ఉందాం. ఎన్నో ఆవిష్కరణలు, ఎందరో మహనీయులు... జీవితం చాలదు. తొందరపడదాం.

విశ్వవ్యాప్తంగా ఎక్కడ శాస్త్ర ఆవిష్కరణలు జరిగినా ఆహ్వానించవలసిందే. కానీ అవి, పురాణాలలో రాక్షసుల పాలైన వరాల వలె ఒక ధర్మం మీద దురుద్దేశంతో చెలరేగిపోయే అస్త్రాలు కారాదు. వేయేళ్లు అంధకారంలో ఉంచి, ఇప్పుడు మీకు కళ్లు లేవు అంటూ హేళన చేయడానికి అవి ఉపయోగపడరాదు. కానీ జరుగుతున్నది అదే. ఈ దాడిని తిప్పికొట్టడానికి మనకూ అపారమైన శాస్త్ర సంపద ఉందని తెలుసుకోవాలి. అందులో అణువంత తెలిసినా హిందూ వ్యతిరేక ప్రచారాలను తునాతునకలు చేయవచ్చునని గమనించాలి. అదే సమయంలో గతాన్నీ, గత విజ్ఞానాన్నీ అతిశయంతో కాకుండా, ఒక జ్ఞానభిక్షగా ప్రతితరం సవినయంగా స్వీకరించాలి. అందుకు చేస్తున్న ఓ చిన్న ప్రయత్నమే ఈ దీపావళి సంచిక.

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు శ్రీ శుభకృత్ నామ సంవత్సర **దీపావళి శుభాకాంక్షలు**




# దీపాల మయం కావాలి!

"ఎందుకో తెలియదుగాని హైందవ పర్వదినాల్లో (హిందూ ధర్మంలో ఉండే పండుగల్లో) కొన్ని కొన్ని చిత్రంగా ఇంకా మాటాడితే కొన్ని మరీ విచిత్రంగానూ కన్పిస్తాయి. అయితే మన పెద్దలందరూ చేస్తూ వచ్చారు కాబట్టీ, వాళ్లమీది గౌరవంతో 'కా'దనడం బాగుండదు కాబట్టీ అలా చేసేస్తున్నాం - పండుగల్లో ఆచారాన్ని పాటించేస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇతర మతాలవాళ్లూ - అంతదాకా ఎందుకు? మన హిందూధర్మంలోనే ఉన్నవాళ్లూ 'ఇదేమి?'టని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే పరిస్థితి లేక ఊరుకుంటున్నా"మని వాపోతూండేవాళ్లని చూస్తుంటాం. దానిక్కారణం హిందూధర్మాన్ని గురించిన అవగాహన ఏ మాత్రమూ లేకపోవడం -కనీసం దాని గురించిన అంతరార్థాన్ని తెలుసుకుందామనే ఆలోచన లేకపోవడం మాత్రమే. ఇంకా కొందరైతే "ఇవన్నీ మూఢ విశ్వాసాలే" అంటూ తమకున్న అల్పబుద్ధినీ అసమర్థతనీ బహిరంగంగా చాటుతూ ఉంటారు.

ఇంతకీ మనకి కావలసింది 'జాగృతి'- గమనించాలి.

ఈ నేపథ్యంలో దీపావళిని గురించి అనుకుంటూ వెడదాం!

పండుగ ఎలా ఏర్పడుతోంది?

ప్రతీ పండుగ కూడా ఆధ్యాత్మిక దృష్టితో - ఆరోగ్య దృష్టితో ఏర్పడిందే. ఆధ్యాత్మిక కోణం కొందరికి తెలిస్తే - ఆరోగ్య దృక్పథం మరికొందరికి తెలుసు. ఈ రెంటినీ కలిపి సమన్వయించుకో గలిగిన-సమన్వయం చేసుకున్న బుద్ధి మనకి పుట్టిన రోజున పండుగ గురించిన వాద వివాదాలూ ఖండన మండన దృష్టులూ ఉండనే ఉండవు- రావు కూడా.

'శరద్వసంతనామానౌ ప్రాణినాం దుర్గమా విహ' అనేది ప్రమాణ వాక్యం. చైత్రం, వైశాఖం అనే రెండు మాసాలూ కలిసిన వసంత రుతుకాలం, అలాగే ఆశ్వీయుజ (ఆశ్వీజం అనకూడదు) కార్తికమాసాలు (కార్తీకం అనకూడదు) రెండూ కలిసిన శరత్కాలమ నేవి జీవులందరికీ గడ్డుకాలమని దీనర్థం. ఇటు పక్క కుటుంబానికి సంబంధించి సరికాని శాశ్వత నిర్ణయాన్ని తీసుకోడానికీ, అలాగే ఆరోగ్యం పట్ల అశ్రద్ధని కలిగి ఉండడానికీ బుద్ధిని ప్రేరేపించే కాలమట.


'ఇలాంటి ఏ మాత్రం ప్రామాణికం కాని కొన్ని వాక్యాలని చెప్తూ ఉంటారు కాబట్టే హిందూధర్మాన్ని విశ్వసించాలనే బుద్ధి మాకు రాద'ంటుంటారు ఎందరో.

ఆలోచించాలి. కాలాన్నిబట్టే ఆలోచన - ఆలోచనలో మార్పులనేవి ఏర్పడుతూ ఉంటాయి.

'సర్వాధారః కాలః' ఏ సూర్యుని కారణంగా కాలమనేది (పగలూ రాత్రీ సంధ్యా అయనాలూ, రుతువులూ, మాసాలూ తిథులూ... ఇలా) ఏర్పడుతూ ఉంటుందో, అదే సూర్యుడు ఏ బుద్ధిని మనకి పుట్టిస్తూ ఉంటాడో (ధియో యోనః ప్రచోదయాత్ - మిత్రో జనాన్ చేతయతి...) ఆ కారణంగా సూర్యుడే మన ప్రవర్తనకి కారణ భూతుడౌతాడు.

ఇది 'నిజ'మనడానికి ఎక్కడికో వెళ్లక్కర్లేదు. బ్రాహ్మీ ముహూర్తంలో మనం లేచినపుడు పరమ ప్రశాంతంగా ఉంటాం. అదే మరి అల్పక్షుత్ (చిన్నగా ఆకలి ప్రారంభమయ్యే తీరుగా ప్రసరించే కిరణాలని) కిరణాలని సూర్యుడు ప్రసరింపజేస్తూ ఉండే వేళ ఆకలి కలిగి కొద్ది మోతాదులో ఆహారాన్ని (ఉప+ఆహారం - మధ్యాహ్న భోజనానికి సమీపంలో కొంత సమయం ముందుగా) తీసుకుంటాం. ఆ మీదట






ఓ రెండు గంటలపాటు ఉత్సాహంగా ఉంటాం. మళ్ళీ మధ్య + అప్పు కాలానికి దృష్టి మొత్తం భోజనమ్మీదికెళ్ళిన కారణంగా నిరుత్సాహంగానూ - ఏది ఎవరు చెప్పబోయినా 'తర్వాత విందాం లెద్దూ!' అనే ఆలోచనతో ఉంటాం. ఇక సాయం 5 గంటలయ్యే వేళ - అంటే సూర్యాస్తమయం దాదాపుగా ప్రారంభమౌతున్నవేళ- దేన్నీ చేయాలనే ఇష్టమే లేకుండా ఉంటాం. అంటే ఏమన్నమాట? మనమే ఒక రోజులో ఒకే తీరుగా ఉండడమే లేదని కదా దీనర్థం.

ఒక రోజులోనే ఇన్ని మార్పులతో మనం ఉంటూంటే సంవత్సరంలో ఉండే 366 1/4 రోజుల కాలంలో ఎన్ని మార్పులకి మనం గురి కాకుండా ఉండగలం? కచ్చితంగా మార్పులకి లోబడే ఉంటాం. అలాంటి మార్పుల్లో 'మరణ సంబంధ వార్తలని వినడం, ఓ తీరు నిర్వేదం రావడమనేది కలిగే కాలం ఈ వసంతం శరత్ అనే రుతుకాలమే.

ఈ రెంటిలో కూడా 'శరద్వసంతనామానౌ' అని శ్లోకంలో 'శరత్' అనే పేరు మొదట్లో ఉన్న కారణంగా- శరదృతు కాలమనేది అపమృత్యు (అనుకోని మృత్యువు)వుని కలిగించే కాలంగా పెద్దలు నిర్ణయించారు. ఆ కారణంగానే 'బలి దీపా'లనే పేరిట దీపావళి పండుగకి వెనకవచ్చే రెండు రోజుల్లో మొదటి రోజుని 'బలి త్రయోదశి' అని పిలుస్తూ ఆ రోజున 'బలి దీపా'లని పెట్టాలన్నారు పెద్దలు.

అసలర్థం తెలియదు గాని, ఊహతో చేసే అపార్థాలు ఎక్కువగా ఉండే ఈ కాలంలో 'బలిదీపా'లనగానే 'బలి చక్రవర్తి' భూలోకానికి సంవత్సరానికి ఓ మారొచ్చి తనకు తానుగా వెలిగించే దీపాలనే ఓ నిర్వచనాన్ని ప్రాచీనులందరూ మూర్ఛపోయేంత స్థాయి వ్యాఖ్యని- లోకంలోకి ప్రచారం చేసేసారు కొందరు.

నిజమర్థం అది కాదు. ధనం కలవాడు ధని. గుణం కలవాడు గుణి- అన్నట్లుగా బలం కలవాడు 'బలి'. బలి అనగానే శారీరక బలమనేది అర్థం కాదిక్కడ. మానసిక బలం కలవాడని దీనర్థం. ఏ ఈ కాలంలో అపమృత్యువు (అనుకోని తీరులో మరణం) అనేది వచ్చే వీలుందో, ఆ భయం ఏ మాత్రమూ కలక్కుండా పూర్తి మనోబలాన్ని కలుగజేసేందుకు 'బలిదీపా'లనే పేరిట ఓ పండుగని నిర్ణయించారు పెద్దలు.



డా॥ మైలవరపు శ్రీనివాసరావు
ఆధ్యాత్మికవేత్త

అందుకే ఆ దీపాలని దానం చేసే సందర్భంలో

'యమాయ ధర్మరాజాయ
మృత్యవే చాంతకాయ చ
ఔదుంబరాయ దధ్నాయ
నీలాయ పరమేష్ఠినే॥'

అనే శ్లోకాన్ని చదివి తీరాలన్నారు.

ఏ మృత్యు శాఖకి అధిపతిగా యముడున్నాడో ఆయన ఈ దానాన్ని చేస్తున్న నాకు మానసిక బలాన్ని (తప్పక జీవించే ఉంటాను - దుర్వార్తలు వినే వీలుండదు... వంటి తీరుగా) ఇచ్చుగాక! అనే అభిప్రాయంతో - మనోరథంతో- ఇష్ట జీవన ప్రాప్తికై దీపాలని దానం చెయ్యాలన్నారు పెద్దలు.

'అయినా దీపాలని దానం చేసినంత మాత్రాన రాబోతున్న చావు వాయిదా పడుతుందని' అనేది పెద్ద సంశయం - దానిలో అర్థాన్ని గురించి ఆలోచించని వారికి ఇదో పెద్ద మూఢ విశ్వాసం కూడా.

ఆశ్వీయుజమాసం అనేది హేమంత రుతువులో వస్తుంది. చక్కని చలీ దానితో పాటు మంచూ ప్రారంభమయ్యేవి ఈ మాసంలోనే. రోగాలకి కారకాలు చలీ మంచూ అనేవి. అందుకే ఆయుర్వేద శాస్త్ర శ్లోకమనేది 'ప్రాణినాం దుర్గమౌ' (ప్రాణులందరికీ దాట వీలులేనిది) అని చెప్పింది.

'ఇంతకీ దీపాలను పెట్టేస్తే మరణాలు రావా?'

దీపాలనగానే జంతువు చావగా / చంపగా వచ్చిన కొవ్వుతో తయారుచేసిన 'కొవ్వువత్తు'లనే దాన్ని దీని అర్థంగా అనుకోకూడదు.

చక్కని చలీ దానితో పాటు మంచూ ఉండే ఈ హేమంత రుతువులో సూర్య ప్రకాశం తక్కువగా భూమికి ప్రసరిస్తూ ఉంటుంది కాబట్టి -






హానికరాలైన క్రిమి కీటకాల పుట్టుక ఎక్కువగా ఉంటుంది.

ఆ కారణంగా ఆ క్రిమికీటకాలన్నీ తమంత తాముగా చనిపోయి – ఆ పాపాన్ని దీపాలని పెట్టిన అందరికీ రాకుండా ఉండేందుకై – చక్కని మట్టి ప్రమిదని మాత్రమే తీసుకోవలసిందన్నారు. దానిలో నువ్వుల నూనె మాత్రమే (తిలేభ్య ఇదం తైలమ్. కేవలం నువ్వుల నుండి వచ్చే ధాన్యం 'తిల'లు – ఆ తిలల నుండి వచ్చిందే తైలం) పోయాలన్నారు. దాంట్లో గుడ్డతో కాకుండా మొక్కగా ఉంటూ – ప్రకృతి కారణంగానే (పశు – పక్షి– మానవ– వృక్ష...) వచ్చిన పత్తిచెట్టుకి సంబంధించిన ఆ దూది వత్తినే వేయాలన్నారు. అలా ఏర్పాటుచేసిన నువ్వుల నూనె దీపాన్ని మాత్రమే దానంగా సమర్పించాలన్నారు.

మట్టి ప్రమీద కాబట్టి దీపం వెలుగుతూన్నంతసేపూ మట్టినే తన వేడిమితో వెడెక్కేలా చేసి తన నువ్వుల నూనె కారణంగా వెలుగుతున్న పత్తి వత్తి ద్వారా వాతావరణ కాలుష్యాన్ని హరింపజేయాలన్నారు పెద్దలు. ఏ నూనెని వత్తిలో తడిపి వెలిగిస్తే ఆ (యా) శక్తులు తమకి కలుగుతాయో అలాంటి నువ్వుల నూనె దీపాలని మాత్రమే వెలిగించాలన్నారు.

నూనె దీపం వెలుగుతూండే వేళ దీపపు వత్తి నుండి ఓ సన్నని కనిపించని ఆవిరి పొగ వెళ్తూ ఉంటుంది పైకి. అలా ఆవిరిగా వెళ్తూండే ఆ పొగ – ఈ హేమంత ఋతువులో వచ్చే ఆశ్వీయుజ కార్తికాలు రెంటిలోనూ తమంత తాముగా పుట్టేస్తూ ఉండే క్రిమికీటకాలని పూర్తిగా చంపేయగలవు. అందుకే కార్తిక మాసంలో కూడా దీపాలని నెల పొడుగునా పెట్టాలనే ఓ నియమాన్ని ఏర్పాటు చేశారు పెద్దలు.

ఒట్టిగా వెలిగే దీపాలకింత శక్తి ఉంటుందా? అనుకోకూడదు. ప్రసూతి గృహంలో – అంటే స్త్రీ ప్రసవిస్తున్న / ప్రసవించిన ఆ గదిలో ఆవు నేతి దీపాన్ని పెట్టాలని చెప్పారు పెద్దలు. ఆ దీపం వెలుగుతుంటే వచ్చే పొగ ఆవిరి ఆ స్త్రీకి శ్వాసకోశ వ్యాధుల్నీ అజీర్ణాన్నీ కలుగజేయదని ఆయుర్వేదశాస్త్రం చెప్పింది. దేవాలయాల్లో ఒకప్పుడు ఆవునేతి అఖండ దీపాలనే (నేటికీ తిరుమల వంటి దేవాలయాల్లో) వెలిగిస్తూ ఉండేవారు. ఆ కారణంగా తలుపులన్నీ మూసి గర్భాలయంలో దుర్వాసనా క్రిమికీటకాల ఉత్పత్తీ ఉండకుండా రక్షణ జరుగుతూ ఉండేది. హోమాల్లో కూడా గోకారీషాలు (ఆవు పిడకలు) ఎక్కువగా వాడుతూండే వారు ఈ హేమంత ఋతువులో. దీనిద్వారా హోమాన్ని చేస్తుండేవారికీ, దిదృక్షువులకీ (ఆసక్తితో చూడవచ్చినవారు) కూడా శ్వాసకోశ వ్యాధులు (ఈ మాసాల్లో వచ్చే వ్యాధులు అవే కదా!) రాకుండా ముందు జాగ్రత్త చర్య ఇదన్న మాట. అందుకే నరక చతుర్దశి దీపావళుల్లో కూడా లోకమంతా దీపాలు దీపాలు దీపాలమయమే అవుతూ కన్పిస్తుంది – కన్పించాలి కూడా.

'ఉల్కావాస్తా నరాః కుర్యుః పితౄణాం మార్గదర్శనమ్'

'పితృదేవతలైనవాళ్లు దేవలోకానికి వెళ్తూండే సమయంలో వారికి తోవలో చీకటి లేకుండా మార్గాన్ని చూపించడం కోసం ఈ దీపాలని పెట్టా'లంటూ ఉన్న ఓ నియమానికి అనుగుణంగా దేవాలయ ధ్వజస్తంభాల మీద పెద్దదైన దీపాన్ని 'ఆకాశదీపం' పేరిట నెలరోజులు పెడుతూండేవాళ్లు.

ఆకాశంలో ఉన్న ఆ మంచు ఈ వేడిమికి కరిగి క్రిమికీటకాల ఉత్పత్తికి తోడ్పడుతుండేది కాదు. నేల దీపాలు భూమి మీది క్రిమికీటక నాశనానికీ– ఆకాశదీపం అక్కడి వాటి నాశనానికీ.

ఇక సామాన్య జనులందరూ కొబ్బరి పీచు నుండి వచ్చిన పొట్టుకి బొగ్గుల ముక్కల్ని కలిపి ఓ కొబ్బరి డొక్కల (కొబ్బరి బొండాన్ని కొట్టేటప్పుడు వచ్చే డొక్కలు) మధ్య పోసి దాన్ని ఓ రేకుల బుట్టలో పెట్టి ఓ తాడు కట్టి బలంగా తిప్పుతూండేవాళ్లు గుండ్రంగా. దాని నుండి నిప్పురవ్వలు ఎర్రగా అలా తిప్పుతున్న దానికనుగుణంగా ఎర్రని చక్రాల్లా గాల్లో కనిపిస్తూండేవి. వాటి ద్వారా కూడా క్రిమికీటకాల ఉత్పత్తి ఉండేది కాదు.

ఈ ఆచారంలోని అంతరార్థం తెలియక ఓ దీపాల వరస అనేది పండుగ నాటి కర్తవ్యమా? అని పెదవి విరవడం సరికాదు. దేవాలయేషు చత్వరేషు గజాశ్వశాలాసు – దేవాలయాల నిండుగా ఇళ్ల నిండుగా వీధులకి రెండు పక్కలా గజ– అశ్వశాలల్లో, మఠాల్లో ఇలా అన్నిచోట్లా నువ్వుల నూనె దీపాలని పెట్టేవారు, సర్వత్ర క్రిమికీటక నాశనం నిమిత్తమే.

ఈ రోజుల్లో విద్యుద్దీపాలని కొందరూ, కొవ్వొత్తులని కొందరూ పెడుతూ పండుగని జరుపుకుంటున్నామనుకుంటున్నారుగాని పండుగ సంప్రదాయాన్ని ధ్వంసపరుస్తున్నామనుకోవడం లేదు.




With Best Compliments from :
BHAGYANAGAR
HATCHERIES PVT. LTD.
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.
Ph : 040-24033225, Fax : 040-24034341
SEETHARAMA RAJU
POULTRY FARMS
(Producers of : QUALITY EGGS)
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.
Ph : 040-24033225




# నాగరికతనిచ్చిన నాగేటి చాళ్లు

'నాగళ్లు ఉత్సాహంగా పొలం దున్ని చాళ్లు తీయాలి. మేడి పట్టిన కృషీవలుడు ఎడ్లతో కలిసి సంతోషంగా నడుస్తూ ఉండాలి. మేఘాలు పొలాన్ని వర్షంతో బాగా తడపాలి. పంట చక్కగా ఎదిగి అందరికీ ఆహ్లాదాన్ని ఇవ్వాలి.' అంటుంది రుగ్వేదం. భారతీయత అనగానే గుర్తుకు వచ్చేది సేద్యం. భారతదేశం అంటే మొదట స్ఫురించేది కర్షకుడు. ఆర్ష వాఙ్మయం, రామాయణ భారతేతిహాసాలు, స్మృతులు, కావ్యాలు... అన్నిటా నాగేటి చాళ్ల చప్పుడు వినిపిస్తుంది. పుడమి, పృథ్వి, వసుధ, వసుంధర...ఎన్నో పేర్లతో మన పురాతన వాఙ్మయం ఈ నేలను గౌరవించుకుంటున్నది. తల్లిగా నమస్కరించుకుంటున్నది. పృథు వైన్య అనే చక్రవర్తి పేరు మీద నేలకు పృథ్వి అన్న పేరు వచ్చింది. పురాణాల ప్రకారం ఇతడి తండ్రి వేనుడు వైదిక కర్మలను నిరాకరించడం వల్ల ఘోర దుర్భిక్షం నెలకొన్నది. గోవు రూపంలో ఉన్న భూమిని పృథు వెంటాడి క్షీరం తీశాడు. దానితోనే ధాన్యాలు జనించాయి. కాబట్టి పృథు పుణ్యమా అని ఈ సృష్టిలో సేద్యం ఆవిర్భవించిందని ఒక నమ్మకం. ఇక చరిత్ర ప్రకారం ఆ రంగం వెనుక 10,000 సంవత్సరాల గతం ఉంది. అంటే పదివేల ఏళ్ల మానవ మనుగడే. ఇదంతా సుదీర్ఘ నాగరికతా ప్రస్థానమే. ప్రాణికోటికి ఆహారాన్ని అందించేది వ్యవసాయం (సాగు). గోధుమలు, బార్లి, వరి, ఉద్యానపంటలు, తృణధాన్యాలు కాలక్రమంలో రూపుదాల్చాయి. వీటి గురించి మన రుషులు ప్రస్తావించినట్టు పురాణాలలో కనిపిస్తుంది.







ప్రొ॥ పి. రాఘవరెడ్డి
ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి

వేదాలలో సేద్యం గురించిన పరిచయం సుస్పష్టం. నాలుగు వేదాలలో రుగ్వేదానిది అగ్రస్థానం. ఆ పవిత్ర వేదం చివరిగా ఇలా చెప్పింది– సమస్త మానవాళి, జీవరాశులు, ప్రకృతి నిష్కళంకంగా, కరుణ, దయ, సహృదయతతో, సుఖశాంతులతో జీవించాలి. తదనుగుణంగా మానవాళి నడవడిక కూడా ఉండాలి. ఇంకా, ప్రకృతితో మమేకమైతే మానవాళి సంతోషంగా ఉంటుందనీ, పంచభూతాలతో, ప్రకృతితో మానవాళి సమన్వయంతో వ్యవహరిస్తే వారి శ్రేయస్సుకు అవి దోహదం చేస్తాయనీ కూడా హితవు పలికింది. జీవరాశులు, నిర్జీవరాశులు; అన్నింటిని సమదృష్టితో గౌరవించే తత్త్వం మానవాళి అలవాటు చేసుకోవాలని రుగ్వేద సూత్రాలు చెబుతున్నాయి. అతిథుల ఎడల అత్యంత గౌరవ మర్యాదలతో ప్రవర్తించి వారి శుభాశీస్సులు పొందాలని స్మరణీయమైన విలువను వేదం ప్రబోధించింది. పునరుత్పాదన (Recycle) గురించి కూడా ఇందులో ప్రస్తావన ఉంది. అంటే ఇవాళ మనం చేస్తున్న చెత్త రీసైక్లింగ్.

సేద్యానికీ, గోవుకీ ఉన్న బంధాన్ని వేదాలు అద్భుతంగా విశ్లేషించాయి. గోమాతను సంరక్షిస్తూ వాటి ఉత్పత్తులను వినియోగించుకుని ప్రకృతి సమతౌల్యానికీ, తద్వారా ఆరోగ్య రక్షణకూ దోహదపడాలని చెప్పాయి. అంటే గోవధ సరికాదని నాడే నిర్ధారించుకున్నారు.

అలాగే చెట్లు. వృక్ష నాశనానికి పాల్పడకుండా ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడాలని మన పురాణాలు ఉద్బోధించాయి. భగవద్గీతలో తాను వృక్షాల్లో అశ్వత్థ వృక్షాన్ని కృష్ణభగవానుడు చెప్పడం చెట్లకు నాడు ఇచ్చిన విలువ ఎంతటిదో తెలియచేస్తుంది. ఆ విశేషణంలో గొప్ప పరమార్థం ఉంది. మిగిలిన వృక్షాల వలే అశ్వత్థవృక్షం పగటిపూట ప్రాణ వాయువును విడుదల చేస్తుంది. నిజమే, కానీ బొగ్గు పులుసు వాయువును ఉపయోగించుకుంటూ (కిరణజన్య సంయోగ క్రియ ద్వారా) రాత్రి వేళల్లోనూ ఇది ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది. మిగతా వృక్షాలు రాత్రి వేళల్లో బొగ్గుపులుసు వాయువునే విడుదల చేస్తాయి. అంటే అప్పటికే కిరణ జన్య సంయోగ క్రియ, శ్వాసక్రియ (Respiration)లపై మన గడ్డ మీద అవగాహన ఉందని తెలుస్తున్నది.

మహాభారతంలో భీష్ములవారు యుధిష్ఠురుడికి చెప్పిన విషయాల్లో సేద్యం ప్రస్తావన ఉంది. పశు సంరక్షణ, వాటి వృద్ధి, వీటికి సంబంధించిన లావాదేవీలు ప్రజా జీవితానికి సంబంధించినవవి. కాబట్టి అవి సజావుగా సాగేందుకు పాలకులు బాధ్యత వహించాలి.

కర్షకులు ఆ వృత్తిలోనే కొనసాగేటట్లు ప్రోత్సహించాలి. వారు ఆ వృత్తికి దూరం కాకుండా చూసుకోవాలని అంటారు భీష్మాచార్యులు. అంటే సేద్యగాళ్ల ప్రాముఖ్యం గురించి కురుకుల పితామహుడు యుధిష్ఠురుడి దృష్టికి తీసుకెళ్లారు.

సేద్యానికీ, దాతృత్వానికీ ఉన్న బంధాన్ని శ్రీకృష్ణ పరమాత్మ గీతలో చెబుతాడు. ఆహార ధాన్యాలలో కొంత భాగమైనా అన్నార్తులకు పంచవలసిన అవసరాన్ని గోపాలుడు ఉద్బోధించాడు.


వేదకాలంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. అన్ని వృత్తుల కంటే వ్యవసాయాన్నే మిన్నగా చూశారు. ఎందుకు? ఆహారోత్పత్తులను వృద్ధి చేస్తూ మానవాళి మనుగడకు దోహదపడే విధంగా కృషీవలుడు శ్రమిస్తాడు. అందుకే భూమిని కలిగి శవారిని భూపతిగా వ్యవహరించడం, గౌరవించడం నాటి సంస్కృతి. నేటికి ఈ పరంపర కొనసాగడం ముదావహం. ‘అన్నం పరబ్రహ్మ స్వరూపం’గా భావించడమూ కృషీవలుల శ్రమకు దక్కిన విశేష స్థానాన్ని సూచిస్తుంది. ఇది భారతీయ సంస్కృతిలోనే తలమానికమైన అంశం. నాడు భూమి, పశుసంపదలనే నిజమైన సంపదగా గుర్తించేవారు. అవి ఉన్నవారే సంపన్నులు.


సేద్యం గురించి రుగ్వేదంలో కనిపించే సూక్తులు ఇలా ఉన్నాయి.

‘ఓ కృషీవలా! హలం మీద చేయి వేసి, కాడికి ఎద్దులు కట్టు. నాగేటి చాళ్లలో విత్తనాలు చల్లు. పంట పక్వానికి వచ్చినప్పుడు కొడవలితో దుబ్బులు కోసి, వచ్చిన ఆదాయంతో గోమాతను, గొర్రెలను, రథాన్ని, సంసారాన్ని పొంది సంతోషంగా సాగిపో!’

‘ఇంద్రుడు, వరుణుడు, వాయువు, సూర్యుడు వంటి దేవతలు నేలతల్లి భూసారాన్ని పెంచాలి. వేసుకున్న పంటలు సమృద్ధిగా పెరగాలి. మంచి దిగుబడితో మానవాళిని సుసంపన్నం చేయాలి’ అంటూ ప్రార్థించడం నాటి సంప్రదాయం. అంటే ఆచారాలు, దైవ ప్రార్థనలు కలసి సాగేవి. మనుషుల గురించే కాదు, సేద్యంలో శ్రమను అందించే పశువులకు కూడా గౌరవం ఇచ్చారు. ‘ఎద్దులు, గుర్రాలు, సంతోషంగా నాగలి లాగాలి. వ్యవసాయదారులు ఇష్టంగా పనిలో నిమగ్నం కావాలి. విత్తనాలు వేసినది మొదలు దిగుబడి వరకు అన్నీ సజావుగా జరగాలి. అంతా సుభిక్షంగా ఉండాలి’ అని ప్రార్థించడం ఉండేది.

తగినంత ఆహారం అందుబాటులోకి వచ్చి యావన్మందికి క్షుద్బాధ లేకుండా చేయాలి.







జనజీవనాన్ని సుఖవంతం చేసేందుకు సేద్యగాళ్లంతా కృషి చేస్తూ, నిపుణుల ద్వారా మెలకువలు పాటిస్తూ దిగుబడులను పెంచుతూ ఉండాలని కూడా ఆకాంక్షించేవారు.

వీటన్నిటి కంటే విలువైన మాట, సాగు లేదా సేద్యం యజ్ఞం కన్నా మిన్న, ఆనాటిదే.

అధర్వణవేదం కూడా వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చింది. సేద్యాన్ని ఆహ్లాదకరమైన వృత్తిగా, వ్యాపకంగా ఆ కాలంలో పరిగణించారు. మంచి దిగుబడులను సాధించినవారికి సంఘంలో అధిక మర్యాద దక్కేది. వ్యవసాయానికి మించిన వ్యాపకం లేదనీ, దానితో పోటీ పడే మరొక రాబడి ఏదీ లేదనీ పరాశరులవారు ప్రవచించారు. మట్టిని నమ్మినవారికి అన్నం, సుఖం, బట్టకు, గౌరవానికి ధోకా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. అది ఆనాటి స్థితి. 'కృషి పరాశర' పేరుతో లభ్యమవుతున్న వ్యవసాయ శాస్త్ర గ్రంథం ఆయనదే.

పశువులను ప్రేమగా చూసుకుంటూ, తన పొలాన్ని చక్కగా సాగు చేసుకుని రుతువులకు అనువుగా సకాలంలో విత్తనం విత్తుకుని, ప్రతి రోజు పొలాన్ని, పంటను తగిన శ్రద్ధతో చూసుకునేవారికి పంట దిగుబడి ఎప్పటికీ వృద్ధిలోనే ఉంటుందని చెప్పాడు పరాశరుడు. కర్షకుడికి అత్యాశ వద్దన్నాడాయన. ఎడ్లను శ్రమపెట్టి, వాటి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నాలుగు రెట్లు దిగుబడి సాధిస్తే సాధించవచ్చు కానీ తర్వాత అలాంటి వ్యవసాయదారుడు నష్టపోతాడని కూడా హెచ్చరించారు. ఇంకా కార్తికమాసంలో పశువుల కొమ్ములకు నూనె, పసుపు రాసి, ఇష్టమైన ఆహారం ఇచ్చి ఉచితరీతిన పూజించాలని చెప్పారాయన.

కశ్యప మహర్షి గ్రంథం 'కశ్యపీయ కృషిసూక్తి' (క్రీస్తుశకం 800). అందులో భూసారం గురించి పేర్కొన్న కొన్ని అంశాలు:

లోపల ఉన్న ధాతువులు, నీరు, శక్తిని ఉపయోగించుకుని సారవంతమైన నేల తగిన దిగుబడులు ఇవ్వగలదు, అదే జనజీవనానికి దోహదికారి అంటుందా గ్రంథం. భూమిని మాతగా భావించి, దుక్కికి దిగేముందు పూజించాలి. దున్నుతున్నందుకు నేలకూ, నేల పొరలలో ఆవాసమున్న సమస్త జీవరాశులకూ క్షమాపణ చెప్పాలి. ఇలా ప్రార్థిస్తూ పనులు మొదలుపెడితే, సాగుబడి నిరాటంకంగా జరుగుతుందని ఆ గ్రంథం పేర్కొన్నది. చేవ కలిగిన భూమి నాణ్యమైన ఉత్పత్తులు, ఆహారం ద్వారా కుటుంబ సభ్యులందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. పశు, ధన సంపదల వృద్ధికి తోడ్పడుతుందని కూడా సూచించింది. గ్రామాలలో, పట్టణాలలో, నగరాలలో నాణ్యమైన నేలలను గుర్తించి, వాటిలో తగిన పంటల సాగుకు సూచనలు చేసిందీ గ్రంథం. ఉద్యానవన పంటల గురించి ఇలా చెప్పింది. నాటిన మొక్కలు ఫలపుష్పాలతో బాగా పెరిగి పక్షులకు, మనకు ఉపయోగపడాలి. పంటకు మూలాధారమైన జలవనరుల గురించి కూడా ఈ గ్రంథం వివరించింది. వరదలను నిరోధించడానికి నిపుణుల పర్యవేక్షణలో జలాశయాలను నిర్మించాలి. వాటిని రాజు పర్యవేక్షణలో తరచు తనిఖీ చెయ్యాలి. కుంటలు, సరస్సులు, బావులు, చెరువులు, కాల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ అవసరమైన మరమ్మతులను సకాలంలో చేయటం రాజు తన ధర్మంగా భావించాలి. నేలతల్లిని, వరుణుడు తదితర దేవతలను పూజించి, జలవనరుల సమృద్ధికి, పంటల వృద్ధికి తోడ్పడాలి. వ్యవసాయదారుల మధ్య సయోధ్య గురించి 'కశ్యపీయ కృషిసూక్తి' ప్రస్తావించింది. సేద్యగాళ్లు నిజాయితీతో అసూయా ద్వేషాలు లేకుండా పరస్పర మైత్రితో నిరాడంబరంగా సంతృప్తికర జీవితం గడపాలి. నేలనీ, గోమాతనీ, దేవతలనూ పూజిస్తూ ఉంటే, వారి సుఖసంతోషాలు, సంపదలు వృద్ధి చెందుతాయని ఆ మహాముని హితవు చెప్పాడు.

పంటచేలూ, వృక్ష జాతుల ఆరోగ్యం కోసం సురపాల రుషి వృక్ష ఆయుర్వేదం (క్రీస్తుశకం 1000) అందించారు. చెట్ల పెంపకం, వాటి గుణగణాలు, వైద్యంతో వాటికి జరిగే మేలు వంటి అంశాలను ప్రస్తావించారు. నేటికీ ఈ ఆయుర్వేదం ఇందుకు ఉపయోగపడుతున్నది.

మొక్కలను విశిష్టమైన స్థానంలో నిలిపారా కాలంలో. ఐదు విశిష్టమైన మొక్కలు నాటటం పదిమంది పిల్లలకు జన్మనివ్వటం కన్న మిన్న అని చెప్పారు. నీళ్ల గురించి కూడా ఇలాంటి సందేశమే కనిపిస్తుంది. పది బావులు ఒక నీళ్ల కుంటతో సమానం. పది కుంటలు ఒక సరస్సుతో సమానం. పది సరస్సులు ఒక పుత్రునితో సమానం. పదిమంది పుత్రులు ఒక విశిష్ట వృక్షంతో సమానం అని ఆ గ్రంథం చెబుతోంది.

విత్తనాల గురించి ఆ కాలం ఎలా ఆలోచించింది! విత్తిన తర్వాత విత్తనాలను మట్టితో, గడ్డితో కప్పి పాలు కలిపిన నీటితో తడపాలి. విత్తులు మొలిచిన తర్వాత నీళ్లు చిలకరించాలి. గడ్డి తొలగించి, నేలను ఆరనివ్వాలి.

'మృగ పక్షిశాస్త్రం' ఇంకొన్ని ఆసక్తికరమైన అంశాలు చెబుతోంది. రాజు దట్టమైన అడవులకు వెళ్లి అక్కడ పశుపక్ష్యాదులు, ఇతర జీవరాశులు ఉల్లాసంగా ఉన్న సంగతి చూసి సృష్టి గొప్పదనాన్ని గుర్తించాలి. తన రాజ్యంలో దట్టమైన అడవుల్లో అన్ని జీవరాశులకు ఆశ్రయం కల్పించాలి.

ఆహారంతో పాటు సంపద వృద్ధికి కూడా సేద్యమే మూలమని రుగ్వేదం చెబుతోంది. విత్తనాలు నాటేందుకు అనువైన నేల ముఖ్యమని యజుర్వేదం



*With Best Compliments From :*

# AKV LOGISTICS PVT LTD

Clearing & Forwading Agents, Handling & Transport Contractor

D. No. 16-261/5, Sambamurthy Nagar,
Venkateswara Nagar Area,
**KAKINADA** - 533 001. (A.P.) INDIA.
Tel : 0884-2361142, 2381666 | Fax: 91-884-2381667
E-mail : info@akvgroup.in

## Branches

| KRISHNAPATNAM PORT | GANGAVARAM PORT |
|---|---|
| Elite Home, Plot No. 101,<br>2nd Floor, D.No. 108,<br>Opp.Fishries College,<br>**MUTHUKURU** - 524 344,<br>Nellore Dist<br>Phone: 0861 -23771 88 | D.No. 19-24-25,<br>Neelapu Veedhi,<br>Opp. Aruna Picture Palace,<br>Pedagantyada, **GAJUWAKA**<br>Visakhapatnam - 530 044 |

చెబుతుంది. ఒక క్రమ పద్ధతిలో సాగు చేసినప్పుడే అధిక దిగుబడులు వస్తాయని తైత్తరీయ సంహిత సూచించింది. రుగ్వేదం, కథక సంహిత, అధర్వణ వేదం, యుజుర్వేదం, కృషి పరాశర, కౌటిల్యుడి అర్థశాస్త్ర, సంఘం విజ్ఞానం, మనుస్మృతి, సురపాల, అగ్నిపురాణం, బృహత్ సంహిత, అమరకోశ, కశ్యప కృషిసూక్తి, వృక్ష ఆయుర్వేదం ఇలా ఎన్నో గ్రంథాలు, రుషులు సేద్యానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఇతర అంశాలను వివరించారు.

వ్యవసాయాభివృద్ధికి కీలకం పంచభూతాలపై సమగ్ర అవగాహన. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, పంటల అనుకూలత, విత్తే సమయం, దిగుబడికి అవసరమైన సాంకేతికత, కోత, తదితర అంశాలపై అవగాహన కూడా వ్యవసాయదారునికి అనివార్యం. ఈ అంశాలనే మన పురాణాలు, పురాతన గ్రంథాలు చెప్పాయి. ఈ పరిజ్ఞానమే ఆధునిక కాలానికి కూడా మూలాధారమని తేటతెల్లమైనది.



**అడవులు**

పురాతన కాలంలో అడవుల మీద గౌరవంతో కూడిన మమకారం ఉండేది. అవి మహోన్నత సంపదకు ఆలవాలం. అలాగే ఆధ్యాత్మిక సంపదకు, తపస్సుకు నెలవు. అడవుల రక్షణతో పర్యావరణ సమతౌల్యం సాధ్యమని, వాతావరణం సమస్థితిలో ఉంటుందని వారు భావించారు. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో అడవుల, అటవీ ఉత్పత్తుల రక్షణ అటవీ అధికారి బాధ్యతని చెప్పారు.

**వర్ష సూచన**

వాన రాకడ మీదే సాగు ఆధారపడి ఉంది. వర్షం, దాని మోతాదులను అంచనా వేసే పరిజ్ఞానం గురించి కృషి పరాశరలో (క్రీస్తుపూర్వం 400) ప్రస్తావించారు. సూర్య- చంద్రుల కదలికలను లెక్కించారు. సూర్యభ్రమణంతో వర్షాలురాక, పరిమాణాన్ని అంచనా వేయటం గురించి ప్రస్తావించారు. వ్యవసాయానికి జలవనరులు నాడు వర్షంద్వారా లభ్యమయ్యేవి. ఆ వర్షానికి మూలం మేఘాలు. మేఘాలను వాయుదేవునిగా భావించి ప్రార్థించేవారు.

**ఏరువాక**

అగ్నిపురాణం ప్రకారం వ్యవసాయ పనులను పునర్వసు, ఉత్తర, భాగ, మూల, వరుణ కార్తుల్లో గురు, శుక్ర, సోమ, ఆదివారాలలో లేదా సూర్యుడు వృషభ, కన్య, మిథున రాశులలో ప్రవేశించినపుడు మొదలుపెడతారు.

**నేలలు**

రుగ్వేదంలో సారవంతమైన, నిస్సార భూముల ప్రస్తావన ఉంది. 'అమరకోశ'లో సారం, నీటి లభ్యత, ప్రదేశం, భౌతిక లక్షణాల ఆధారంగా నేలలను 12 రకాలుగా వర్గీకరించిన సంగతిని గమనించవచ్చు. అవి : ఊర్వర (సారవంతమైన), ఊసర (నిరుపయోగం), మరు (ఎడారి), అప్రపత (బీడు), శాద్వల (గడ్డి), పంకికల (బురద), జలప్రయాహ (నేల చివికి), కచ్చక (తీర ప్రాంతం), షక్కర (సున్నపు గరప) షర్కరవతి (ఇసుక), నది మాత్రుక (నదీ పరివాహక ప్రాంతం) దేవమాత్రుక (వర్షాధార). నేల స్వభావాన్ని బట్టి, కాలాన్ని బట్టి సాగుకు తగిన పంటలను ఎంపిక చేసేవారు.

సురపాల వృక్షాయుర్వేదం నేలలను మూడు వర్గాలుగా విభజించింది.అవి జంగాల (arid) అనుప (బురదతో కూడిన), సామాన్య. వీటిని మళ్లీ రంగుని బట్టి 6 రకాలు (నలుపు, తెలుపు, పేల్, ముదురు ఎరుపు, ఎరుపు, పసుపు) గా వర్గీకరించారు. రుచినిబట్టి కూడా నేలలను ఇంకో 6రకాలుగా వర్గీకరించారు. కౌటిల్యుని కాలం నాటి నుండి నేటి వరకు కూడా నదీతీర ప్రాంతాలలో దోసకాయల సాగు చేపట్టడం ఒక పద్ధతిగా ఉంది.

**నాగలి**

సాగుకు అనువైన నేలను నాగలితోనే దుక్కి దున్నాలన్నది వేదకాలపు సూచన. ఈ దుక్కితోనే నేల గుల్లబారి, విత్తనం విత్తిన తర్వాత మొలక వచ్చి, పెరిగేందుకు వీలవుతుందని ఆ కాలంవారు భావించారు. ముందుగా 'నాగలి'కి,ఎడ్లకు, దేవతలకు పూజ చేసి దుక్కి దున్నితే హెచ్చుస్థాయిలో దిగుబడి సాధించే వీలవుతుందని పురాణాల్లోనే విశదీకరించారు.

**విత్తనాలు విత్తటం**

నాణ్యమైన విత్తన ప్రాముఖ్యాన్ని వేదకాలం నుండి గుర్తించే ప్రక్రియ ఉంది. కల్తీ విత్తనం అమ్మ చూపినవారికి 'మను' చక్రవర్తి కఠిన శిక్ష విధించేందుకు చర్యలు తీసుకున్నాడని ప్రతీతి. బాగా మొలకెత్తేందుకు విత్తనానికి బియ్యపు పిండి, మినపపిండి, నువ్వుల పిండి మిశ్రమం పూయాలని నాడే సూచించారు.

విత్తన శుద్ధికి కావలసిన మూలికల గురించి సురపాల తన గ్రంథంలో ప్రస్తావించారు. నేటికీ సేంద్రియ వ్యవసాయంలో ఇదే పద్ధతిని అమలు చేస్తున్నారు. పత్తి తదితర విత్తనాల శుద్ధికి ఆవుపేడ వాడటం నేటికీ ఉంది. అగ్నిపురాణంలో విత్తనాలను విత్తటం 2,5,7,9,3, లేదా 13వ రోజున (పక్షంలో), రేవతి, రోహిణి, ఉత్తర, మూల, శ్రవణ వంటి నక్షత్రాలు ఉన్నప్పుడు విత్తేవారు. శుచి, శుభ్రతలకు కొన్ని మొక్కలను ఇంటిచుట్టూ నాటేవారు. మామిడి దక్షిణాన, అశ్వత్థం పడమర దిక్కున నాటాలని అగ్నిపురాణం చెప్పింది. నేటికి ఇది ఆచరిస్తున్నారు.

**ఎరువులు**

పరాశరుడు ఎరువుల వాడకం గురించి సూచనలు చేశారు. ఎరువు లేకుండా సాగుచేస్తే దిగుబడి ఎక్కువగా రాదని తేల్చి చెప్పారు. ఆవుపేడ, ఆవు మూత్రం, పాలు, పెరుగు, నెయ్యి (కొన్ని ఇతర దినుసులతో) తయారు చేసిన మిశ్రమం 'పంచగవ్య' సేంద్రియ ఎరువుగా చేసి వాడితే తెగుళ్లను అదుపుచేసి మంచి దిగుబడి ఇస్తున్నట్లు మనకు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. ఆకులు, ఇంట్లో చెత్తపంటల ఉత్పత్తులనుంచి వచ్చిన మిగిలిన గడ్డిపోచలు కలిపి నీటిని చిలకరించి కుళ్లబెట్టి, పేడ



Sri CHALIMEDA RAJESHWAR RAO B.Sc., (Ag.)
CHAIRMAN

# KARIMNAGAR MILK PRODUCER COMPANY LIMITED

## KARIMNAGAR

**A COMPANY OF 70 THOUSAND MILK PRODUCER FAMILIES**

NO. 1 DAIRY in TELANGANA

KARIMNAGAR DAIRY

- Avg. Milk Procurement : 1.52 LLPD
- Avg. Milk Sales : 1.51 LLPD

**Milk purchase price**

- Buff. Milk : Rs. 740/ Kg. Fat
- Cow Milk : Rs. 312/ Kg. TS

- 555 Lakh litres per year
- 551 lakh litres per year
- Annual Turn Over Rs. 418.85 Crores.

**Infrastructure Facilities:**
Dairy 2.0 Lakhs Ltr. Capacity at Padmanagar Karimnagar
Autometed Dairy 3.0 LLPD at Nallagonda (vill) Thimmapoor (Mandal) Karimnagar

**Board of Directors**



Dairy: 2 no
Milk Chilling centres : 4 no's
Bulk Cooling Units : 34 no's

**Welfare Activities**



**Coverage Of Animal Health:**
- One Veterinary Assistant Per Mandal
- Supply of Vaccines on 50% Subsidy
- Emergency Services through Ambulance
- Animal Health Camps

**Breed Development**
- Artificial Insemination (Through BAIF).
- Supply of Breeding Bulls on subsidy.
- Subsidy on Milch Animals Insurance.
- Financial Assistance in case of Milch Animals death.
- Financial Assistance for Purchase of Milch Animals.
- 90% Subsidy on transportation of Loaning Animals.
- Supply of Sorted Semen on 50% Subsidy.



## CALF REARING: REARING OF CROSS BREED HEIFERS AT DAIRY PROJECT



**Fodder Development**
- Supply of Fodder seeds on 50% Subsidy
- Free Distribution of Perennial Fodder Slips
- Incentive of Rs. 3000/- per 10 Gunta's & Rs. 1500/- per 5 Gunta's of Land for Fodder Raising.
- Supply of Chaff Cutters on 50% Subsidy

**Cattle Feed**
- Supply of Pre-mixed Cattle Feed on No Profit-No Loss Basis.


**Milk Producers**
- KALYANAMASTHU: FREE SUPPLY OF PUSTHELU & MATTELU TO THE FEMALE CHILDREN OF MILK PRODUCERS
- Educational Tours & Trainings
- 50% Subsidy on Premium Padi Raithu Bharosa Scheme
- Padi Raithu Bharosa : Rs. 50,000 on Natural or Accidental Death of Milk Producer
- Payment of Scholarships to the School Children of Milk Producers
- Merit Scholarships to the Intermediate Students of Milk Producers
- Payment of Funeral Charges for the Deceased Milk Producers
- Pension Scheme for Milk Producers (PALA NIDHI)





**Milk and Milk Products Manufactured at Karimnagar Dairy**






కలిపి ఎరువుగా వాడి పంట దిగుబడులను పెంచ వచ్చని ఆనాడు కూడా నిరూపించుకున్నారు. సాధారణ ఉప్పు కొబ్బరికి మంచి ఎరువు. మాంసం, చేపలను శుభ్రపరిచిన నీరు కలిపిన మిశ్రమాన్ని వాడితే అన్ని చెట్లకు ఉపయోగమే.

**సాగునీరు**

పంటలకు నదులు, బావుల ద్వారా నీరందించే వారని రుగ్వేదంలో చెప్పారు. స్లూయిస్ గేట్లును నిర్దేశించిన చోటనే తెరవాలన్న ఆదేశం ఉండేది. మరే ఇతర ప్రాంతంలోను నీటిని విడువరాదు. అలాగే చేలకు వెళ్లే నీటి ప్రవాహాన్ని మధ్యలో ఎవరు అడ్డుకోకూడదు. దీనిని ఉల్లంఘించినవారిని శిక్షార్హులుగా ప్రకటించారు. వరద నీటిని దారి మళ్లించేందుకు మట్టి, రాళ్లతో గోడ కట్టి ప్రవాహాన్ని మళ్లించేవారు.

**రుతువులు, సాగు**

పంటల సాగు, వాటి రుతువుల గురించి వేదాలలో వివరించారు. ఏ కార్తెలో విత్తాలి? ఎరువు, నీరు ఎప్పుడు పెట్టాలి? చీడపీడల నియంత్రణ, పక్వానికి వచ్చిన పంట కోత, గింజలను / ఉత్పత్తులను నిల్వచేయటం, వ్యవసాయ పనిముట్లు, విత్తనాల సేకరణ, నిల్వ, దున్నడం వంటి అన్ని వ్యవసాయ పనుల గురించి 248 శ్లోకాలతో పరాశర మహర్షి తన కృషి పరాశరలో తెలిపారు. ఈ సూచనలు పాటిస్తే ప్రతి కృషీవలుడు మంచి దిగుబడులను సాధించి, సంతోషాన్ని, సంపదలను పొందుతారని చెప్పాడు. సేంద్రియ వ్యవసాయం, మెలకువలు, సమగ్ర వ్యవసాయం, అందుబాటులోని వనరుల స్థిర వినియోగం వంటి అన్ని విషయాలపై సవివరంగా కర్షకులకు అవగాహన కలిగేలా వివరించారు.

**వ్యవసాయంపై పూర్తి పరిజ్ఞానాన్ని మన రుషులు వారి బోధనలు, సూక్తులు గ్రంథాల ద్వారా అందరికి అందజేశారు. పంటలు విత్తనాలను ఆయా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసి తగిన ప్రణాళికతో అడుగేయాలని చెప్పారు.**



వ్యవసాయంపై పూర్తి పరిజ్ఞానాన్ని మన రుషులు వారి బోధనలు, సూక్తులు గ్రంథాల ద్వారా అంద జేశారు. పంటలు, విత్తనాల ఎంపిక, ఆయా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా చేసి తగిన ప్రణాళికతో అడుగేయాలని సూచించారు.

**వ్యవసాయ పనిముట్లు**


దున్నటంతో మొదలై కోత వరకు సాగే క్రమంలో పనిముట్లు చాలా కీలకం. దున్నే ప్రక్రియ కోసం వేదాలలో ప్రస్తావించిన పనిముట్టు అభ్రి. దీనిని నేలలో రంధ్రాలు చేసి, చదును చేసేందుకు వినియోగించారు. వేదాలలో నాగలిని 'లింగాల', 'సిర' అని వ్యవహరించారు.నాగలి కాడి, కావలసిన తాడు, మేడి ఇవన్ని రుగ్వేదంలో ఉన్న నాగలికి ఉన్నాయి. వేదాలలో నాగలి చెక్కతో చేసిన పనిముట్టు. 6 నుండి 12 ఎద్దులు కట్టి దున్నించే నాగలి ప్రస్తావన రుగ్వేదంలో ఉంది. కథక సంహితలో నాగలి దీనిని మించినది. 12 లేదా 24 ఎడ్లను ఉపయోగించేవారు ఆనాడు ఉన్నారు. నాగలికి 6 నుండి 8 ఎడ్లను ఉపయోగించేవారని పేర్కొన్నారు. దీని ప్రకారం పెద్ద నాగళ్లతో నేలను దున్నేవారని గ్రహించాలి.

కనిత్ర, అఖాన, 'స్తంభగ్న' వంటి పరికరాలను గట్టి గడ్డి మొదళ్లను, కలుపు తీసేందుకు ఉపయోగించేవారు. దున్నిన తర్వాత, మట్టి గడ్డలను 'పార' లేదా 'తాలిక'తో చదును చేసేవారు. పతంజలి మహర్షి ఇచ్చిన వివరం ప్రకారం చెక్క పెట్టెకు జత ఎడ్లను కట్టి నేలను చదును చేసేవారు.

కృషిపరాశరలో ప్రస్తావించిన నాగలికి 8 భాగాలున్నాయి. మేడి వంటి వీటి భాగాల కొలతలను కూడా వివరించారు. దున్నే పనిలో, చాళ్ల దగ్గర 'విద్ధక' అనే పనిముట్టు వాడేవారు. మహాభారతంలో బలరాముడి ఆయుధం హలం. నాగలిని బహూకరించటం నాడు చాలా గొప్ప. వీటిని దొంగిలించటం శిక్షార్హం. వ్యవసాయ పనిముట్లకు మరమ్మతులు అవసరమైతే సకాలంలో చేసి ఇచ్చేందుకు కంసాలి, వడ్రంగి, తాళ్లు పేనేవారు అందుబాటులో ఉండేవారు.

రుగ్వేదకాలంలో వ్యవసాయం గణనీయమైన పురోగతి సాధించింది. అది అన్ని రంగాల కన్నా గౌరవప్రదమైందని రుజువు చేశారు. వ్యవసాయమే, దేశాభివృద్ధికి మూలమైంది. అలవాట్లు, కట్టుబాట్లు, జీవన విధానం అన్నీ వ్యవసాయం చుట్టూ పరిభ్రమించాయి. వ్యవసాయం సమాజానికి ఎనలేని ఖ్యాతి, సంపద ఇచ్చింది. యజుర్వేద కాలంలో సేద్యంతో వృద్ధి చెందింది. రుగ్వేద కాలంలో వలెనే వ్యవసాయాన్ని నిరాటంకంగా చేసేందుకు పుత్ర సంతానాన్ని ఇవ్వమని దేవతలను ప్రార్థించేవారు.

పురాణకాలంలో సేద్యం ఉధృతంగా ఉంది. ఇప్పుడు కూడా అదే గౌరవం దక్కాలి. నాటి ప్రజలు ఆరోగ్యకరంగా, సుఖశాంతులు, సంపదలతో అలరారిన విధంగా, నేటి సమాజంలో కూడా స్ఫూర్తి, గౌరవ మర్యాదలతో వ్యవసాయం సుసంపన్నం కావాలి.





With Best Compliments From :
Satish kumar
Rahul Jhaveri
H Vithaldas Jewellers
Somajiguda-Hyderabad
Happy
Diwali
"Vithaldas Chambers" # 6-3-1090/2, Raj Bhavan Road,
Somajiguda, Hyderabad - 500 082. T.S.
Ph : 040-66103079, Cell : +91 8309116023 / 9391077403
Email : vithaldasjewellers@gmail.com
Instagram id : Vithaldasjewellers.h
Facebook : Vithaldasjewellers

# పండుగలన్నీ ప్రకృతిని ప్రేమించేవే!

పండుగలకు పర్యావరణానికి అవినాభావ సంబంధం ఉంది. చాలావరకు పండుగలు ప్రకృతితో ముడిపడి ఉన్నాయి. దానిని గమనించక విపరీత పోకడలు చోటు చేసుకుంటున్నాయి. మరోవంక భారతీయ సంస్కృతికి ఆటపట్టయిన పండుగలు, ఉత్సవాల అస్తిత్వాన్ని ప్రశ్నించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సనాతన ధర్మంపై దాడికి యత్నాలు జరుగుతున్నాయి.






పండుగ రూపాంతరం పండుగు– వ్యావహారికంలో పండగ. ఉగాది, వినాయకచవితి, దసరా, దీపావళి, సంక్రాంతి ఇత్యాదులు.

ఏ పండుగను ఎప్పుడు జరుపుకోవాలో వ్రతకల్పద్రుమం, నిర్ణయసింధువు, ధర్మసింధువు వంటి గ్రంథాలు నిర్ణయించాయి. వీటికి ఆధారాలు వేదాలు. ద్వాదశ రాశుల సంచార గతిని అనుసరించి రుతువులు, ఉత్సవాలు, కర్మకాండలు ఏర్పడతాయి. యజుర్వేదం కర్మకాండకు సంబంధించినది. రుక్కులను గానం చేసేందుకు సామం పుట్టింది.


పండుగలలో మార్మికత, మనోవైజ్ఞానిక కోణాన్ని కూడా పరిశీలించవలసిందే. ఊరేగింపులో సామాజిక సమరసత, దీపదానంలో మానవునిలో దానగుణ ప్రేరణ, సామూహిక భోజనాలలో కులాతీత భావన ఇమిడి ఉన్నాయి.

భారతీయులకు ఆరు, పాశ్చాత్యులకు నాలుగు రుతువులున్నాయి. భారతీయులకు పెద్ద సంఖ్యలో ఉత్సవాలున్నాయి. ఉగాది, శ్రీరామనవమి, ఏరువాక, అట్లతద్దె, వినాయకచవితి, శ్రావణ పూర్ణిమ, దసరా, దీపావళి, హోలి, సంక్రాంతి, జన్మాష్టమి, మహాశివరాత్రి, ఒకటేమిటి సంవత్సరమంతా పండుగలే. భారతీయ సనాతన సంస్కృతి వీటిలో వెల్లివిరుస్తుంటుంది. పశ్చిమ దేశాల వారి పండుగలు పరిమితం. అయితే కొన్ని ఉత్సవాలలో సామ్యం ఉంది. దీపావళి పండుగ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతుంది. దసరా గ్రీసు దేశంలో యథాతథంగా తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది. దుర్గాపూజను ఎథీనా పూజ అంటారు.

గ్రహస్థితి, రుతుచక్రం, పర్యావరణాన్ని బట్టి పండుగలు వస్తాయి. పర్యావరణానికి పండుగలకు అవిభాజ్యమైన అనుబంధం ఉంది. రుతుధర్మాన్ని బట్టే పండుగలు, ప్రసాదాలు, ఫలహారాలు నిర్ణయమవుతాయి. ఉగాది పచ్చడి, శ్రీరామనవమి పానకం, వినాయకుని పత్రిపూజ, దీపావళి దివ్వెల మువ్వలు పర్యావరణానికి సంబంధించినవే. ఆవుపేడతో ఇల్లు అలికి మామిడాకు తోరణాలు కట్టి ధాన్యలక్ష్మిని ఆహ్వానించి, పూజించటం ప్రకృతి పూజే. రాజస్థాన్‌లో చెట్లకు కల్యాణం చేస్తారు. గోవృషభ కల్యాణం మనకూ తెలుసు. ఎంత గొప్ప భావన ఇది.

రంగవల్లులలో కళారాధన ఉంది. ప్రకృతితో తాదాత్మ్యం ఉంది. సూర్యుని ఆహ్వానిస్తూ వేసే రథం ముగ్గులో పెట్టే రేగిపండ్లు, పంచదార, బెల్లం పశు పక్షులకు ఆహారం. అంటే ప్రకృతితో మానవుడు మమేకం అవుతున్నాడు. వ్యక్తి సమష్టితో సృష్టిలో పరమేష్టితో లీనమవుతున్నాడు. ఇదే ఏకాత్మా మానవతావాదం.


పండుగలలో కళ–శాస్త్రం రెండూ ఉంటాయి. ఆరోగ్య సూత్రాలను బట్టి పండుగలలో నైవేద్యాలు ఉండడాన్ని గమనించవచ్చు. సంక్రాంతికి గుమ్మడి కాయ పులుసు, నువ్వుల చిమ్మిలి, నేతి పొంగలి తినటం ఆరోగ్య సూత్రమే. సంక్రాంతికి కొత్త ధాన్యం రాగానే గృహస్థులు ఇళ్ల ముందు



**ప్రొ. ముదిగొండ శివప్రసాద్**
విశ్రాంతాచార్యులు

కంకులను వేలాడదీస్తారు. అంటే పండిన ధాన్యంలో కొంత పక్షులకు పంచటంలో జీవకారుణ్యం తత్త్వం ఇమిడి ఉంది.

వర్ష రుతువులో వచ్చే వినాయక చవితి పూర్తిగా పర్యావరణ ఉత్సవం. గణపతికి చేసే 21 పత్రిపూజ ఓషధీ విజ్ఞానానికి సంబంధించినది. బోనాలు, బతుకమ్మ అంటే పూలతో చేసిన బతుకమ్మను ఆరాధించడం. అంటే ప్రకృతిని పూజించడమే. 'ఓషధీయశ్శాంతిః–వనస్పతయ శ్శాంతిః' అంటున్నది వేదం. పూర్వం పూజానంతరం మట్టి వినాయకుడిని, పత్రిని నదులలో





బావులలో వేసేవారు. ఈ ఆకులలోని ఓషధీ గుణం వల్ల జలం శుద్ధవుతుందని భావించేవారు. నేడు పెద్దపెద్ద రంగు రంగుల వినాయకులను నిర్మిస్తున్నారు. ఇది ఐచ్ఛికమే కాని శాస్త్రీయం అనలేము. ఆకుపూజ (నాగవల్లి), బిల్వపూజ, తులసీపూజ ఆరోగ్యదాయకం అని వేరే చెప్పనక్కరలేదు. లక్ష్మీపూజలో ప్రసాదం కొబ్బరి, బెల్లం, అరటిపండు, తమలపాకు, కర్పూరం, పోకచెక్కలు చందనం... ఇవన్నీ ఔషధాలే కదా! పండుగలు ఇంట్లో చేసుకుంటే వైయక్తికం. గుడికి అనుబంధంగా ఉద్యానవనం, ప్రసాదశాల, గోశాల, గజశాల, మల్లయుద్ధశాల, ఓషధీవనం, అంతరాలయం, ప్రసూతి శాలలు ఉండాలి. పుష్పార్చన అంటే అరోమా థెరపీ.

దీపావళికి దివ్వెలను వెలిగించటంలో 'తమసోమా జ్యోతిర్గమయ' అనే సందేశం ఉంది. వర్షాకాలానంతరం వచ్చే అంటువ్యాధుల నిర్మూలనకు గంధకపు పొగను వ్యాపింపజేసే టపాకాయలు పేలుస్తారు. నదులలో అరిటాకు దొప్పలలో దీపాలు వెలిగించి వదలటం నదీమ తల్లిని ఆరాధించటానికి ప్రతీక. సూర్యుడు తులారాశిలో ప్రవేశించడం ఇక్కడి ఖగోళాంశం. కేదార గౌరీ వ్రతం పాడ్యమి నాడు చేస్తారు. కేదారం అంటే సస్యము. ఇంకా తమిళనాడులో గోపూజ జరుగుతుంది. ఇదంతా ప్రకృతికి మానవుడు చేసే కైంకర్యమే. త్రయోదశి నాడు వెలిగించే దీపానికి 'యమదీపం' అని పేరు. అపమృత్యు వివర్జితం.

దివ్వెల పండుగ దీపావళిని విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు మనకు పౌరాణిక, చారిత్రక ఆధారాలు లభ్యమైనాయి. జలదీపాలు, వృక్షదీపాలు, గోవర్ధన పూజ– ఈ శబ్దాలను బట్టే పర్యావరణంతో ఈ పండుగ ఎంతగా పెనవేసుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. కార్తిక మాసంలో వనభోజనాలను ప్రకృతి ఆరాధనగానే భావించాలి. వృక్షారాధన చేసి సామూహిక వనభోజనాలు చేస్తారు. అలాంటి అవకాశం లేకపోతే ప్రత్యామ్నాయంగా ఉసిరిక కొమ్మను తెచ్చి దానిని లాంఛనంగా పూజించి భోజనాలు చేస్తారు. ఇటీవలి కాలంలో ఈ వనభోజనాలు

Vamshi's

Dhanpal Venugopal
Director
+91 9440368111

SRI VAMSHI KRISHNA INDUSTRIES
Vishnupriya Nutrients

RITE CHOICE



Vamshi Chamber, D.No.7-1-73, Opp: Goushla Bhavan, Nizamabad-503 001, Telangana, India
9440338111/ 8462223915, Fax: 8462-231326,
Website: www.riterice.com, Email: vamshi_kbr@yahoo.co.in
GSTIN: 36AABFV8882A1Z1 All Subject to Nizamabad Jurisdiction

కులాల వారీగా జరుగుతున్నాయి. పూర్వం ప్రతి ఇంట్లోను ఒక తులసికోట తప్పనిసరి. ఒక్క భారతీయుడు తప్ప ప్రపంచంలో మరెవరూ ఇలా తులసిమాతను పూజించటం చూడం. అశ్వత్థ ప్రదక్షిణం, గంగాహారతి, కాలభైరవ పూజ ఎంత మహోన్నతమో పర్యావరణ భావనతో ఆలోచించాలి.




### జాతరలు

గ్రామాన్ని రక్షించే పొలేరమ్మ, కొండలలో కొండదేవర, ముత్యాలమ్మ, మాంకాళమ్మ, వనదేవతలు సారలమ్మ సమ్మక్కలకు ఉత్సవాలు జరుగుతాయి. ఇవి ఎక్కువగా జానపద వేడుకలు. ఇక కుంభమేళా, పుష్కరాలు జల సంబంధితాలు. పర్వదినాలలో సామూహిక సముద్ర స్నానాలకు వెళ్తారు. ఈ సంకల్పాల వెనుక పర్యావరణ ఆరాధనా భావనను గమనించండి. 'సముద్రవసనే దేవీ – పర్వతస్తన మండలే విష్ణుపత్నీ, నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే'. ఇలా నిద్రలేవగానే భూమాతను ప్రార్థించే మరొక జాతి పేరు చెప్పండి చూద్దాం. ప్రతి సంప్రదాయ విప్రుడూ ఉదయం నదిలో నిలబడి సూర్యునికి అర్ఘ్యం ఇస్తాడు. అంటే సంధ్యోపాసన (సూర్య చంద్ర నక్షత్రాదులను పూజించవద్దు అనే బైబిలు వాక్యానికి ధియోయోనః ప్రచోదయాత్ అనే రుగ్వేద మంత్రానికి గల తేడా గమనించారా?).

### సనాతన ధర్మంపై దాడి?

దీపావళిని గ్రీసు, పొనీషియా హిబ్రూ, ఈజిప్టు, ఇరాన్, చైనా దేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకున్నారని ఒక వాదం ఉంది. కమ్యూనిస్టు కుహనా మేధావులు సృష్టించిన ఈ వాదాన్ని క్రైస్తవులు దత్తతకు తీసుకున్నారు. 'హిందువులకు ప్రాచీన విజ్ఞానం లేదు' అని నిరూపించటమే దీని లక్ష్యం. ఇది పాశ్చాత్యుల ఆధిపత్య (సుప్రిమసీ) పోరాటంలో భాగం.

గ్రీకులు భారత్‌పై దండెత్తినప్పుడు వారి విజ్ఞానం ఇక్కడికి దిగుమతి అయిందట. ఇది నిజమేనా?



తల్లి నుండి బిడ్డ జన్మిస్తుందే కాని బిడ్డ నుండి తల్లి పుట్టదు. అంటే రుగ్వేద విజ్ఞానం నుండి విజ్ఞానం విశ్వవ్యాప్తి చెందిదే కాని ఇలియడ్ ఓల్డ్ టెస్టెంట్ న్యూటెస్టమెంట్ జెండ్ అవెస్తాల నుండి రుగ్వేదం పుట్టలేదు. ఎందుకంటే రుగ్వేదం అత్యంత ప్రాచీనమైనది. తక్కినవి అర్వాచీనాలు. అంటే భారతీయ పంచాంగాన్ని కనీసం 10 వేల సంవత్స రాలకు ముందే సరస్వతీ నదీతీరం నుండి ప్రపం చానికి అందించారని పరిశోధకుల అభిప్రాయం. యూరప్‌లో క్రైస్తవ యుగం ప్రారంభమైన తర్వాత ప్రకృతితో మానవునికి గల సంబంధం తెగి పోయింది. అంతేకాదు మూర్ఖత్వంతో ప్రకృతి పూజను నిషేధించారు. 'సృష్టికర్తను వదిలి స్రష్టను పూజించిరి' (రోమా). ఇదే క్రైస్తవుల కొంప ముంచింది. అయితే భారతీయత నేటికీ సురక్షితంగా ఉండడానికి కారణం వారి జీవన విధానం ప్రకృతితో, పర్యావరణంతో ముడిపడి ఉండ డమే. 1947 వరకు చైనాలో దీపోత్సవం (ఫెస్టివల్ ఆఫ్ లాంప్స్) జరుగుతూ ఉండేది. కమ్యూనిజం వచ్చాక చైనీయులు సాంస్కృతికంగా ఆత్మహత్య చేసుకున్నారు.

ఈ నరకుడు ఎవరు? సత్యభామ ఎవరు? నరకుడు ఒక గోళము. భూగతికి అడ్డం వస్తే కూల్చి వేసినట్లు ఒక శాస్త్రవిజ్ఞానం చెపుతున్నది. ఆకాశంలో నరకాసుర నక్షత్రాలున్నాయి. దీనినే డ్రాకో అంటారు. పౌరాణికపరంగా... ఇతడు రుషులను హింసిం చాడు. అంటే అవైదిక జీవితం గడిపాడు. ఇటీవల కొందరు అన్యమతస్థులు నరకాసుర జయంతి జరుపుతున్నారు. ఇందులో ఆధ్యాత్మిక చింతన కంటే వ్యంగ్యం ధోరణే ప్రధానంగా కనబడుతుంది. శ్రీ మహావిష్ణువు ఆర్యుడు, నరకాసురుడు ద్రావిడుడు. విష్ణువు, రాముడు, కృష్ణుడు నల్లగా ఉంటారని ఇతిహాసాలు చెపుతున్నాయి. మరి ఆర్యులు తెల్లగా ఉంటారు కదా! అంటే తెల్లని శివుడు ఆర్యుడు, నల్లని పార్వతి ద్రవిడ కన్య కావాలి. భారతీయ ఐతిహాసిక శాస్త్రవిజ్ఞానాన్ని నిర్మూలించేందుకు (డిమాలిష్) ఐరోపా కుట్ర ఎంత తీవ్రంగా ఉందో గమనించారా? భారతీయతను నిర్మూలించాలంటే 'ఈ పండుగలు దండగ' అని ప్రచారం చేయాలి. పర్యావరణంతో పెనవేసుకొని పోయిన సంక్రాంతిని నిషేధించిన వారు డిసెంబరు 25న సూర్యోపాసన ఎలా చేస్తున్నారు? ఆ రోజు మిత్రాస్ అనే రోమన్ దేవుడు పుట్టాడు. అదే క్రిస్‌మస్‌గా మారింది. అంటే ఇది సంక్రాంతి సూర్యోపాసనయే.




## పర్యావరణ పరిరక్షణ

శాస్త్రజ్ఞులు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సునామీలు, ఓజోన్‌పొరకు చిల్లులు పడడం, అతి,అనావృష్టి, భూతాపం అడవుల అదృశ్యం, ఎకోబయో డైవర్శిటీ– ఇలా ఎన్నో విషయాలు చర్చనీయాంశాలయ్యాయి. పర్యావరణ రక్షణ, ఆరాధన పండుగల లక్ష్యం. అయితే అది వరుస మారుతోంది. కాలక్రమంలో పండుగల నిర్వహణలో భక్తికంటే హడావిడి, డాంబికం ఎక్కువవుతోంది. కాలుష్య రహితంగా జరుపుకోవలసిన పండుగలలో అదే ప్రధాన పాత్ర వహిస్తోంది. పండుగ రోజులలో, ముఖ్యంగా నవరాత్రుల సందర్భంగా శబ్ద కాలుష్యం పెచ్చు పెరుగుతోంది. కొన్ని మతాల వారు మైకులు పెట్టి సృష్టించే శబ్ద కాలుష్యం తక్కువేమీ కాదు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారవుతున్న వినాయక విగ్రహాల వలన కాలుష్యం పెరిగిపోతోంది. కాబట్టి మట్టి వినాయకులను ప్రతిష్ఠించుకోవడమే ఉత్తమం. పారిశ్రామిక ప్రభావంతో, రసాయనాల విగ్రహాల నిమజ్జనంతో జలవనరులు మురికి కాసారాలుగా మారుతున్నాయి. ఉదాహరణకు, పారిశ్రామిక వ్యర్థాలతో మూసీ నిండితే ముక్కు మూసుకొని ఆ తీరంలో పయనిస్తున్నాము. ఈ పరిస్థితులలో పర్యా వరణ పరిరక్షణ పండుగల లక్ష్యం కావాలి. ఆసేతు శీతాచల పర్యంతం అడవులు విస్తృతంగా ఉండడం వల్ల వాతావరణ సమతుల్యతతో సకాలంలో వర్షాలు కురిసేవి. అడవులు నరికివేసి జనావాసాలు పెరగటంతో పరిస్థితి తారుమారవుతోంది. పండుగలకు, ప్రకృతికి గల అవినాభావ సంబంధాన్ని కాపాడుకుంటేనే మనుగడ.

# KESHAV MEMORIAL EDUCATIONAL SOCIETY

ESTD: 1940 Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009

## KESHAV MEMORIAL HIGH SCHOOL (E/M)

Himayathnagar, Hyderabad - 500 029. | Ph : 040 - 2326 4222

## KESHAV MEMORIAL JUNIOR COLLEGE (E/M)

(Recognized by Government of T.S.) Code : 61014

Himayathnagar, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 6470

Courses : MPC - EAMCET | MEC - CA FOUNDATION | MPC | MEC | CEC - REGULAR

## KESHAV MEMORIAL INSTITUTE OF COMMERCE & SCIENCE'S (KMICS)

(Affiliated to Osmania University) (U.G. & P.G.)

Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 4651

## KESHAV MEMORIAL INSTITUTE OF TECHNOLOGY (KMIT)

(An Autonomous Institution, Accredited by NAAC with 'A' Grade)

Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2326 1407

## KESHAV MEMORIAL COLLEGE OF LAW (KMCL)

(Approved by Bar Council of India and Affiliated to Osmania University)

Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2326 4945

Courses : LL.B. – 3 YDC / B.A. LL.B. 5 YDC

## NEIL GOGTE INSTITUTE OF TECHNOLOGY (NGIT)

(Approved by AICTE, Affiliated to Osmania University)

Uppal, Hyderabad - 500 088. Ph .040-29888261/ 29888262

## KESHAV SMARAK JUNIOR COLLEGE

(Recognized by Government of T.S.) Code : 61396

Barkatpura - 500 027 | Ph : 9948075993, 9100134136

Courses : MPC - EAMCET | MPC - JEE MAINS | MPC - ADVANCE

## KESHAV MEMORIAL INSTITUTE OF MANAGEMENT (KMIM)

(Approved by AICTE& Affiliated to Osmania University)

Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2322 4651

Course : M.B.A

## KESHAV MEMORIAL ENGINEERING COLLEGE (KMEC)

(Approved by AICTE & Affiliated to Osmania University)

Uppal, Hyderabad - 500 088 Ph: 040 - 2988 8261/2988 8262

Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009

# మన పండుగల ఘనత సామాజిక సమరసత



అవి సంవత్సరానికోసారి ఆంజనేయస్వామి గుడి ముందు మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలు.

ఒకరు కట్టెలు తెస్తున్నారు... మరొకరు ఆకులు తెస్తున్నారు... కొందరు పందిళ్లు వేస్తున్నారు... కొందరు డప్పులు కొడుతున్నారు.. కొందరు పాడుతున్నారు. ఇంకొందరు ఆడుతున్నారు.

కొందరు వండుతున్నారు... కొందరు వడ్డన చేస్తున్నారు... కొందరు తింటున్నారు.

ఒకరు హరికథ, ఒకబృందం బుర్రకథ, వేరొకరు పురాణం చెబుతున్నారు.



కసిరెడ్డి వెంకటరెడ్డి
విశ్రాంతాచార్యులు


ఒకరు వేషం కడుతున్నారు, ఇంకొకరు వేషం ధరించి ఆడుతున్నారు, వేరొకరువేషం విప్పుతున్నారు.

ఒకరు జనాన్ని వరుసలో నిలబెడుతున్నారు, మరొకరు తీర్థమిస్తున్నారు, వేరొకరు ప్రసాదం పంచుతున్నారు.

వీరంతా ఎవరు? ఒకే సమాజ శరీరంలోని అవయవాలు, కులాలు వేరు కానీ దేవుని ముందు అందరూ సమానమేనన్న భావనతో కలిసి పని చేస్తున్నారు. ‘ఎవరు ఏం చేయగలరో అదే చేస్తున్నారు. ఎక్కువ తక్కువనే ప్రశ్నే లేదు.

**“సంగచ్ఛధ్వం సంవదధ్వం**
**సంవో మనాంసి జానతామ్”**

(ఒకే బాటలో కలిసి నడవండి. ఒకే మాటను ఉచ్చరించండి. సమానమైన మనస్సులతో సంచరించండి.)

శరీరంలోని వివిధ భాగాలు శరీర పోషణ, సంరక్షణ, వికాసాలకు పనిచేస్తాయి. అదేవిధంగా వివిధ వృత్తుల పేరిట ఏర్పడిన సమాజ పోషణ, సంరక్షణ, వికాసాలకు దోహదం చేస్తాయి.


ఆ దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న ఉత్సవంలో ఉన్న సమరసత, హిందూ సమాజంలోని సామాజిక ఉత్సవాలు, పండుగల సందర్భంలోనూ కనిపిస్తుందా? లేకపోతే ఇక్కడ పైకి కనిపించే ఉత్సవ సమరసతలోనూ ఏవైన లుకలుకలు ఉన్నాయా? పరిశీలించాలి.

### దేవాలయోత్సవాల్లో సమరసత ఉందా?

దేవాలయ ఉత్సవాలు, జాతర్లలో సమరసత కొరవడిందని కొందరి అభిప్రాయం. గుడిచుట్టూ ప్రదక్షిణ చేయడానికి అందరికి అనుమతి ఉంది కాని గర్భగుడిలోకి పూజారి, కొందరు మాత్రమే ప్రవేశిస్తారు. అవి దేవాలయ నియమాలసారంగా జరుగుతున్నట్లుగా భావించాలి కానీ తప్పు బట్టరాదు. తీర్థప్రసాదాల విషయంలో కాని, సంతర్పణల విషయంలో కాని ఎవరైనా భేదం పాటిస్తే మాత్రం




మా ప్రియమైన కస్టమర్లకు, పాన్‌షాప్ యజమానులకు,
ఏజంట్లకు, హోల్‌సేల్ డీలర్లకు, కిరాణాషాప్ యజమానులకు,
డిపార్ట్‌మెంట్ స్టోర్స్ వారికి మరియు శ్రేయోభిలాషులకు
క్రేన్ వారి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు.
విందు.. వినోదం...
పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
క్రేన్
CRANE NUT POWDER WORKS GUNTUR
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.cranegroup.in
ఇప్పుడు మీ కోసం
సరికొత్త ప్యాకింగ్‌లో
సరికొత్త రుచులతో
చల్ల చల్లగా
తియ్య తియ్యగా
A Special Product
Taste of India
CRANE
MAGIC
₹10
క్రేన్
మ్యాజిక్




అది తప్పే అవుతుంది. మధ్యయుగాల నాటి ప్రభావం, నాటి అనేక కారణాల వల్ల కొన్ని గుళ్లు అస్పృశ్యతను పాటించాయి. మొన్న నిన్నటి వరకు ఉడిపిలోని గురువాయురప్పంలో కూడా ఈ భేదం పాటించినట్లు తెలుస్తుంది. ఆర్‌ఎస్‌ఎస్ 3వ సర్ సంఘచాలక్ బాలా సాహెబ్ దేవరస్ ఈ భేదభావాల్ని రూపుమాపాలన్న పిలుపుతో అక్కడి స్వయంసేవకుల కృషి ఫలితంగా పరిస్థితి చక్కబడింది. గుడి నియమాలకు అనుగుణంగా వస్త్రధారణతో ఎవరైనా ఆలయంలో నికి ప్రవేశించి దర్శనం చేసుకోవచ్చు. ఇది శుభ పరిణామం. పూజనీయ డాక్టర్జీ, స్వాతంత్ర్య వీరసావ ర్కర్, డా॥అంబేద్కర్ తదితరుల ఆలోచనల ఫలితమే ఈ పరిణామం. తెలుగునాట గానీ, భారతదేశంలోని మరే ప్రాంతంలో గానీ ఇప్పుడీ దురాచారం లేదు. ఇక హిందువుల పండుగల సందర్భంలో ఏర్పడే సమరసత వాతావరణాన్ని (ఆయా ఉత్సవాల వారీగా) సమీక్షించుకుందాం.

### సంఘ్ నిర్వహించే ఉత్సవాలు


రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడినప్పటి (1925) నుంచి హిందూ సమాజాన్ని ఏకతాపథంపై నడిపే ఉద్దేశంతో ఆరు సామాజిక ఉత్సవాలను నిర్వహిస్తోంది. అవే.. ఉగాది, హిందూ సామ్రాజ్య దినోత్సవ్, గురుపూర్ణిమ, రక్షాబంధన్, విజయ దశమి, సంక్రాంతి. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న వారంతా పరస్పరం పరిచయం చేసుకుంటారు. ఆ సమయంలో కులాల ప్రసక్తి ఉండదు. వారు చేస్తున్న వృత్తి ఉద్యోగ ధర్మాలకు సంబంధించిన సాధారణ పరిచయం ఉంటుంది. ఈ వృత్తి ఉద్యోగ ధర్మా లన్నీ సమాజ శరీరానికి పరస్పర పోషకాలు, పూరకాలని ఉత్సవాలలో పాల్గొనేవారి భావన. ఆ భావన పెంపొందేలా ఉత్సవ ప్రధాన ఉపన్యాసకుడు తన ప్రసంగంలో సోదాహరణంగా వివరిస్తారు. ఉగాది నాడు సంఘ స్థానంలోగానీ, ఉత్సవ ప్రదేశంలో గానీ పంచే 'పచ్చడి' ఎవరింటి నుంచి వచ్చినా, ఎవరు తెచ్చినా అందరికి సమాన భావంతో పంచుతారు. ఇక్కడ ఎక్కువతక్కువ అనే భావానికి తావు లేదు.

అలాగే విజయదశమి నాడు జరిగే 'సోనా దేనా' కార్యక్రమాన్ని తెలుగు నాట 'వెండి బంగారం పంచడం' అంటారు. ప్రధానంగా జమ్మి ఆకును పరస్పరం పంచుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకో వడం ఆచారం. ఇక్కడ అస్పృశ్యతకు తావులేదు. దేవాలయం నుంచి భజనలు చేస్తూ బయలుదేరి శమీ (జమ్మి) వృక్షం వద్దకు చేరి, అక్కడ పూజాపునస్కారాలు ముగిశాక జమ్మి ఆకును తీసుకోవడం ఆచారం. అయితే ఒక్కొక్కసారి క్రమశిక్షణ లోపించి గొడవలు జరుగు తుంటాయి. ఒకరి మీద ఒకరు అభాండాలు వేసు కోవటం, వేరు కుంపట్లు పెట్టుకోవడం, దళితులొక వైపు, సమాజంలోని మిగతా వారొక వైపు జమ్మికై వెళ్లడం అక్కడక్కడా ఏకతకు భంగం కలిగే వాతావరణం నెలకొంటోంది. ఆ పరిస్థితి వ్యక్తుల వికృత ఆలోచనలు, చేష్టల వల్ల ఏర్పడేదే తప్ప భేదభావం పాటించాలని ఎవరూ ఎక్కడా చెప్పలేదు. అయితే ఈ మధ్య కాలంలో సంఘంలో శిక్షణ పొందిన కార్యకర్తలు 'విజయదశమి ఉత్సవ సమితి' పేరిట ఒక సంస్థగా ఏర్పడి, పది మందిని కలిపి నడిపించే ప్రయత్నం చేయడం శుభ పరిణామం.

సంక్రాంతిని కూడా సంఘం ఘనంగా నిర్వహిస్తుంది. ప్రసాదం పంచుకునే సందర్భంలో 'తీయగా తిను – తీయగా మాట్లాడు' ('గూడ్ ఖావో–గోడ్ గోడ్ బోలో') అనే మరాఠీ సంప్రదాయం అంతటా విస్తరించింది. ఈ సందర్భంగా పంచి పెట్టే 'నువ్వులు బెల్లం' ప్రసాదం అందిస్తున్న సందేశం ఇదే. నువ్వులు స్నిగ్ధత్వానికి, బెల్లం ఆత్మీయ మాధుర్యానికి ప్రతీకలు. వారూ, వారివారి బంధువులే కాక మిగతా అందర్నీ కలిపే సంప్రదాయం సంఘం ఏర్పర్చింది.

గురుపూర్ణిమ సందర్భంలో వ్యాసుల వారి ఆధ్యాత్మిక చింతనతో పాటు 'భగవధ్వజమే మన గురువు', 'అందరికీ ఒకే జెండా' అని సంఘం సంబోధిస్తుంది. ఎవరి జెండాలు వారు పెట్టుకొని 'ఎవరి ఎజెండాలు వారు ప్రకటించుకుని సమా జంలో చీలికలు తెచ్చి భ్రష్ట రాజకీయ వాతావరణం నెలకొన్న సందర్భంలో ఏ భేదభావం రాకుండా ఒక జెండా కింద హిందువులందరినీ కలిపే దివ్య కార్యాన్ని సంఘం గత తొంభై ఏడు సంవత్సరాలుగా కొనసాగిస్తోంది. దీనిని గుర్తించని కొందరు, దేశమంతా ఒకే జాతి అనే తత్త్వంలోని హిందూ ఏకత అనే అంశాన్ని ప్రమాదకారిగా ప్రచారం చేస్తున్నారు. ఇదివరకు హిందువులను విభజించి పాలించిన రెండు మతాలు, ఎప్పుడూ వారినే సమర్థించే కమ్యూనిస్టులు ఈ ప్రచారానికి మూల కారకులు. హిందువులు ఒక జెండా కింద కలసి మహత్తర శక్తిగా రూపొందడం వారికి ఇష్టం లేదు. ఆంగ్లేయుల 'విభజించి పాలించు' అనే సిద్ధాంతాన్ని వీరు పాటిస్తున్నారు. హిందువులంతా దీనిని గుర్తించాల్సిన అవసరం ఉంది.

హిందువులలో ఆర్థిక అసమానతలు, కుల వైషమ్యాలు పొడచూపకుండా చూసే మరో మంచి పండుగ రక్షాబంధన్. 'నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష' అనే ప్రతిజ్ఞలాంటి సంకల్పాన్ని పరస్పరం చెప్పుకొంటూ రక్ష కట్టుకొనే విధానాన్ని సంఘం రూపొందించింది. ఇది సంఘ నిర్మాత అపూర్వాలోచన. సమరస భావాన్ని నిర్మాణం చేయడంలో ఇవాళ రక్షాబంధన్ హిందువుల పండుగల్లో ప్రప్రథమ స్థానంలో నిల్చిందని







# SRI SARASWATHI VIDYAMANDIR HIGH SCHOOL- KAMAREDDY

English Medium- **Nursery to 10th Class**


Associated to Vidya Bharathi - New Delhi

**Pre IIT Foundation Classes for 6th to 10th Students**

## OUR SPECIAL FEATURES



- ☆ Participating regular Science & Maths fair at District, State & National Level.
- ☆ Pre-Primary classes are being taught with play way methods.
- ☆ Well experienced dedicated faculty who can serve for social cause.
- ☆ Providing Basic Computer Knowledge.
- ☆ Healthy Teacher Student Ratio.
- ☆ Personality Development classes by eminent persons.
- ☆ Reading opportunities (Screening assessment, Informal assessment, Weekly assessment).



Azadi Ka Amrit Mahotsav Shobha Yatra



Samskruthi Summer Camp



Inter district maths & science fair (Vibhag ganitha vignanamela)



Sharirik Pradarshan



Drawing competition




Acharya Prasikshana Varga

**Kakatiya Nagar Colony - Kamareddy**

**Cont : 8099106669 / 9490567960 / 9440030305**

**Transport Facility Available**

e-mail : sssmhskmr15@gmail.com | fb : Sri Saraswathi Vidyamandir Kamareddy



చెప్పాలి.

ఇక, ఛత్రపతి శివాజీ మహరాజ్ పట్టాభిషిక్తుడైన రోజును పురస్కరించుకొని సంఘం హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహిస్తోంది. శివాజీయే లేకపోతే ఇది హిందూదేశంగా ఉండేది కాదు. ప్రపంచంలో మత సామ్రాజ్యవాద దేశాలు, హిందూ దేశాన్ని కబళించాలన్న ప్రయత్నాలను శివాజీ లాంటి వారు వమ్ము చేశారు. అందుకే ఈ ఉత్సవం ద్వారా ఒక ఆదర్శ ధ్యేయ వాక్యం 'బలముపాస్య' (నీవు శక్తి పూజారివికా!) అన్న భావవ్యాప్తికి సంఘం కృషి చేస్తోంది. 'రాజ్యం వీరభోజ్యం' లాంటి దురాక్రమణలను సహించరాదని, వీరత్వంతో ఎదుర్కోవాలని సంఘం ప్రబోధిస్తుంది. హిందుత్వ అస్తిత్వాన్ని నాశనం చేయటానికి నాడు జరిగిన ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకొని నేడు జాగరూకతతో వ్యవహరించవలసి ఉందని, హిందూ సమాజం భవిష్యత్తులో ఇంకా పటిష్ఠమైన శక్తిగా నిలదొక్కుకోవాల్సిందని సంఘం ప్రబోధిస్తోంది. అయితే హిందుత్వం బలపడితే అగ్రవర్ణాల వారు బలహీన వర్గాలను అణచివేస్తారని, ఎస్సీలను అంటరానివారిగా దూరంగా ఉంచుతారని కొందరు వక్రభాష్యం చెబుతున్నారు. విదేశీ మతాలకు, విదేశీ మత సామ్రాజ్య వాద భావాలకు లొంగిపోయిన వీరు హిందూదేశాన్ని మళ్లీ పణంగా పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ప్రతి హిందువు గుర్తించవలసిన సమయం ఆసన్నమైందని సాహిత్యం, సమాజ సంఘటనం ద్వారా సంఘం దిశానిర్దేశం చేస్తోంది.

### ఇతర ఉత్సవాలు - పండుగలు

సంఘం కాక సమాజం నిర్వహించుకొనే మరికొన్ని ఉత్సవాలలో.. శ్రీరామనవమి ప్రధానమైంది. కొన్ని చోట్ల ఉగాది నుంచి నవమి వరకు, మరికొన్ని చోట్ల నవమి నుంచి తొమ్మిది రోజులు శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అందరూ అన్ని పనులు తమవిగా చేస్తారు. నిత్యం అన్న సంతర్పణలు ఉంటాయి. ఎక్కువ తక్కువ తారతమ్యాలు లేకుండా తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. తామంతా ఆ పరమాత్మని సంతతిగా భావిస్తూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా, ఇది ఒక దివ్య ఆధ్యాత్మిక శక్తి (స్పిరిట్యువల్ స్ట్రెంత్) నిర్మాణానికి దోహదం చేస్తుందనవచ్చు.


హిందూ సమాజం దేశమంతా నిర్వహించుకొనే గణపతి నవరాత్రి ఉత్సవాలు స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్రపోషించాయి. అయితే అంతంత పెద్ద విగ్రహాలు ప్రతిష్ఠించవలసిన అవసరం లేదు. కానీ 'జనమల్లో జాతరమల్లో' అనే వాతావరణం ఏర్పడింది. ఉత్సవాల నిర్వహణలో అనుశాసనం కొరవడిందని అక్కడక్కడ వినిపిస్తున్నా, హిందూ సమాజం ఒక్క తాటిపై నడిచే మార్గాన్ని ఇవి నిర్దేశిస్తున్నాయని చెప్పాలి. ఊరేగింపులలో, నిమజ్జనంలో వేదికల నిర్వహణలో కూడా సమరసత ప్రతిష్ఠించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గణపతి నవరాత్రులు ముగిసిన వెంటనే శరన్నవరాత్రి ఉత్సవాలు ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి (విజయ దశమి) వరకు కొనసాగుతాయి. ఈ ఉత్సవాలు పిల్లా పాపలందర్నీ అలరిస్తాయి. అమ్మవారి పేరిట జరిగే ఉత్సవాలు మాతృభావన ద్వారా ఏకతను సాధించే ప్రయత్నం. అయితే దీనికి గండి కొట్టేలా పాఠ్య పుస్తకాల నుంచి 'భారతమాత' పదాన్నే తొలగించేందుకు కుహనా లౌకికవాదులు ప్రయత్నిస్తున్నారు. భారతీయ సాంస్కృతిక చరిత్రను చెరబట్టే కీచకులు తయారవుతున్నారు. వీరి ఉద్దేశం ప్రకారం 'వందేమాతరం' అనటం, దేశంపై మాతృభావన కలిగి ఉండడమూ తప్పే! ఎన్నో దేశాలు తమ యువతకు దేశభక్తిని నూరిపోస్తున్న తరుణంలో ఇక్కడ అందుకు భిన్నంగా వ్యవహరించడం శోచనీయం. సమరసతకు భంగం కల్గించే ఇటువంటి ఆలోచనలను తిప్పికొట్టాల్సి ఉంది.

ఈ ఉత్సవాలే కాక దేశమంతటా ఆయా స్థల, కాల, ప్రాంతీయ, చరిత్రలను బట్టి ఎన్నో సామాజికోత్సవాలు జరుగుతున్నాయి. హిమాలయాల నుండి హిందూ మహాసముద్రం వరకు వీటిని అనేక పేర్లతో పిలుస్తారు. ఈ ఉత్సవాలన్నీ సమరసతా భావంతో నిర్వహిస్తున్నవే.

### కుటుంబ ఉత్సవాలు - సమరసత

ఆయా కుటుంబాలు తమతమ ఇలవేల్పులకు, ఆచారాలకు సంబంధించి, జనన, మరణ సందర్భాలకు సంబంధించి, ముఖ్యంగా షోడశ సంస్కారాలకు సంబంధించి ఎన్నో ఉత్సవాలు జరుపుకుంటుంటాయి. ఇవి కుటుంబ పరంగా జరుపుకొనేవిగా పైకి కనిపించినా, వీటి ద్వారా వివిధ వృత్తుల వారికి పని లభించే అవకాశం ఏర్పడుతుంది. దీనిని మరింత సమర్థంగా కొనసాగించవలసిన అవసరం ఉంది.

ఈ కుటుంబ ఉత్సవాల సందర్భంగా పూర్వం దళితుల సేవలు అందుకుంటూనే వారిని దూరాన ఉంచిన సందర్భాలూ ఉన్నాయి. అలాంటి దురాచార నిర్మూలనలో భాగంగా చాపకూటి ప్రక్రియ ద్వారా బ్రహ్మనాయుడు, వీర సావర్కర్, ఎందరో ఆశ్రమ విద్యా గురువులు తమ శక్తి మేరకు ప్రయత్నించారు. అలాంటి వికృత ఆచారాలు ఎక్కడ ఉన్నా నివారణ చర్యలు చేపట్టి, సమరసత భావన పటిష్టతకు బంగారు బాటు వేయలసి ఉంది.



# SRI VIJNANA VIHARA

(REGD. NO. 247/1983 )

SATYANARAYANAPURAM, VIJAYAWADA - 520 011.

(AFFILIATED TO VIDYA BHARATI - ANDHRA PRADESH)

## దీపావళి శుభాకాంక్షలు

**SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Satyanarayanapuram, Vijayawada.** Phone : 0866-2533634

**SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Enikepadu, Vijayawada.** Phone : 0866 - 2842298

**SRI JAYARAMA VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Unguturu, Krishna District.** Phone : 08676-284344

**SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Avanigadda, Krishna District.** Phone : 08671-273457

**SRI AUROBINDO VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Addada, Krishna District.** Phone : 9912102589

**SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL**
**Bhavanipuram, Vijayawada.** Phone : 9391454525

**SRI GUTTA SRI RAMA RAO & SMT. LAKSHMI NARASAMMA MEMORIAL**
**Vijnana Vihara English Medium School, ELURU, Eluru District.** Phone : 855071877

### Salient features of our schools :

- Value based and Stress free Education
- Conceptual and Activity based Education
- Qualified and Experienced Faculty
- Promiting culture and tradition
- Along with regular curriculum 5 Angled Education
  (Sareerak, Yoga, Music, Sanskrit, Naithika Adhyathmika)
- Student Centric Education
- Opportunity to participate in all India level competitions.

| SRI B. V. S. T. SAI SRI | M. GOVINDA RAO | SRI K. SWAYAMBHUVU |
|---|---|---|
| PRESIDENT | SECRETARY | TREASURER |

## 'జాగృతి' నిర్వహించిన వాకాటి పాండురంగరావు స్మారక

# దీపావళి కథల పోటీ - 2022 ఫలితాలు

ప్రథమ బహుమతి (రూ.12,000) : **నిర్మాల్యం** - ఆకెళ్ల శివప్రసాద్ (హైదరాబాద్)

ద్వితీయ (రూ.7,000) : **డిజైనర్ బేబి** - డాక్టర్ ఎమ్. సుగుణరావు (విశాఖపట్నం)

తృతీయ (రూ.5,000) : **పిలుపు** - గోవిందరాజు చక్రధర్ (హైదరాబాద్)

## విశిష్ట బహుమతులు (రూ. 1000/- వంతున)

1. **సంఘం శరణం గచ్ఛామి** - మత్తి భానుమూర్తి (హైదరాబాద్)
2. **స్మాల్ బ్రేక్** - నిదానకవి నీరజ (హైదరాబాద్)
3. **ఆత్మఘోష** - మీనాక్షీ శ్రీనివాస్ (కాకినాడ)
4. **ఆకాశహర్మ్యాలు** - దర్భా లక్ష్మీ అన్నపూర్ణ (బెంగళూరు)
5. **ఆ ఒక్కటీ అడుగు!** - కృపాకర్ పోతుల (హైదరాబాద్)
6. **పునరుజ్జీవనం** - వి. రాజారామమోహనరావు (హైదరాబాద్)
7. **మహాలక్ష్మి** - వాణిశ్రీ (సి.హెచ్. శివరామప్రసాద్) (హైదరాబాద్)

ఈ సంచిక ప్రత్యేకం **రిసా** - సలీం, మల్లాపూర్ (రంగారెడ్డి)

## పోటీకి ఎంపికైన రచనలు

1. **విరాటపర్వం** - పీవీబీ శ్రీరామమూర్తి (విజయనగరం)
2. **కల్యాణము చూతము రారండీ** - నందిరాజు పద్మలతాజయరాం (హైదరాబాద్)
3. **లోపలి కాంతి** - జ్యోతిర్మయి మళ్ల (విశాఖపట్నం)
4. **నమాతుః పరదైవతమ్** - కపిల సాయిమోహన్ దాస్ (హైదరాబాద్)
5. **పుట్టింటి నగలు** - పి. జానకి (హైదరాబాద్)
6. **మాతృదేవోభవ!** - వెంపటి హేమ
7. **పాపం, పుణ్యం** - గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు (ఏలూరు)
8. **సాంబుడి సాహసం** - కాశీవరపు వెంకటసుబ్బయ్య (ప్రొద్దుటూరు, కడప)
9. **ధార్మిక** - డాక్టర్ కనుపూరు శ్రీనివాసులురెడ్డి (సూళ్లూరుపేట)
10. **19 (1) ఏ** - శరత్‌చంద్ర (హైదరాబాద్)
11. **ప్రయాణం** - గన్నవరపు నరసింహమూర్తి
12. **ప్రారంభోత్సవం** - ఎస్. ఘటికాచలరావు (చెన్నై)
13. **నా లాగ ఎందరో!** - అల్లూరి గౌరీలక్ష్మి (హైదరాబాద్)
14. **రైతుకు దిక్కెవరు?** - బద్ది గణేశ్ (మరిపెడ, మహబూబాబాద్)
15. **రాతి మనుషులు** - మద్దిలి కేశవరావు (బొరివంక, శ్రీకాకుళం)
16. **పురుషార్థం** - చాగంటి ప్రసాద్ (హైదరాబాద్)
17. **పునరుజ్జీవం!** - కె.వి. లక్ష్మణరావు (మానేపల్లి, తూ.గో.)
18. **అంతరంగాలు** - కోటమర్తి రాధా హిమబిందు (హైదరాబాద్)
19. **ప్రభువు** - సింహప్రసాద్ (హైదరాబాద్)
20. **కోటివిద్యలు** - వియోగి (కోపల్లె విజయప్రసాదు) (కర్నూలు)
21. **సహనావవతు** - పురిఘళ్ల శ్రీనివాసరావు, రాజేశ్వరి (హైదరాబాద్)
22. **దీపం జ్యోతి పరబ్రహ్మ!** - యలమర్తి అనూరాధ (హైదరాబాద్)
23. **గురుసాక్షాత్** - డాక్టర్ కేజీ వేణు (విశాఖపట్నం)
24. **సహవాసం** - పెనుమాక నాగేశ్వరరావు (గుంటూరు)
25. **కలల ప్రపంచం** - వెంకట శివకుమార్ కాకు
26. **వృద్ధుడి చరమాంకం** - వారణాసి భానుమూర్తిరావు (హైదరాబాద్)
27. **అడివి నడిమి స్వామి గుడి** -పాలపర్తి జ్యోతిష్మతి (అద్దంకి)
28. **జ్వాలా తోరణం** - వడలి రాధాకృష్ణ (చీరాల)
29. **అవ్వా.. బువ్వ పెట్టవే!** - వేణు మరీదు (ఖమ్మం)
30. **ఆ బాటలో పయనం!** - కె.కె. రఘునందన (విజయనగరం)
31. **రాతిలో విత్తు** - భమిడిపాటి గౌరీశంకర్ (నరసన్నపేట, శ్రీకాకుళం)
32. **నాన్నగారూ.. నాన్నగారూ..** - ఎం. సూర్యప్రసాదరావు (ఖమ్మం)
33. **ప్రేమించు..కలలు కను..** - సూరిశెట్టి వసంతకుమార్ (విజయనగరం)
34. **గిట్లుంది దునియా తరీఖా** - ఉలి
35. **ఇంట్లోని అతిథులు** - నామని సుజనాదేవి (కాజీపేట, వరంగల్)
36. **ఇంటి (నుంచి) పని** - కె.కె. భాగ్యశ్రీ (విజయనగరం)
37. **ఆమ్లజనిత న్యాయం** - మోచర్ల అనంత పద్మనాభరావు (హైదరాబాద్)
38. **అనంత విశ్వాలు** - కర్ణ (గోరంట్ల వెంకటేశ్‌బాబు) (నెల్లూరు)
39. **అలౌకికం** - మణి వడ్లమాని
40. **జై జవాన్.. జై కిసాన్** - టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లె)
41. **హంసలేఖ** - ఎం. విజయశ్రీముఖి - (గన్నవరం, కృష్ణా)
42. **జాగృతిలో నవసుమాలు** - డాక్టర్ శ్రీదేవీ శ్రీకాంత్ (లొబస్టె, బోట్స్వానా)
43. **శీలసంపద** - కటుకోజ్వల మనోహరాచారి (కోరుట్ల, జగిత్యాల)
44. **స్నేహం** - యర్రమిల్లి ప్రభాకరరావు (తణుకు)
45. **మనోధర్మం** - తటవర్తి నాగేశ్వరి (కొవ్వూరు, పశ్చిమ గోదావరి)
46. **ఒక వర్షాకాలపు సాయంత్రం** - ఎం. రమేశ్‌కుమార్ (విజయనగరం)
47. **ఒంటరి పయనం** - స్వాతి శ్రీపాద (హైదరాబాద్)
48. **చిలుక** - దేశరాజు రవికుమార్ (హైదరాబాద్)
49. **సారంగపాణి** - బి.వి. శివప్రసాద్ (విజయవాడ)

**పోటీకి చక్కని స్పందన లభించింది. విజేతలకు అభినందనలు. కథలు వీలు వెంబడి ప్రచురిస్తాం. కాపీ అందజేస్తాం. ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. పోటీకి ఎంపికైన వాటికి జాగృతి పారితోషికం ఉంటుంది.**


SOUTH INDIA
shopping mall
TELANGANA | ANDHRA PRADESH
weddings &
festivals
పెళ్ళిలకు &
అతి తక్కువ ధరలకే
మెన్స్‌వేర్:
వివాహ
మరియు
పండుగ
వేడుకలు
సరికొత్త
పండుగ కలెక్షన్
R.S. Brothers
TELANGANA | ANDHRA PRADESH

# నిర్మాల్యం

**గంగా ప్రవాహంలోని మహత్తు ఏమిటో గానీ, మొదటిసారి మునగడానికి ఏదో తెలీని భయం, సంకోచం ఆపినట్టుగా అనిపిస్తుంది. ఒక్కసారి మునిగాక, ఆ ప్రవాహం వదిలి పెట్టకుండా ఆహ్వానిస్తున్నట్టే ఉంటుంది. మనసు శరీరం మన ఆధీనంలో ఉండవు.. ఈ భావనతోనే ఎన్నిసార్లు వేగంగా గంగలో మునిగి లేచాడో తెలీదు సచ్చిదా నందానికి. శ్రావణమాసంలో గంగ ఉధృతంగా ఉంది. కాశీలోని మణికర్ణిక ఘాట్ దగ్గర మూడు మెట్లు దిగి, పసిపిల్లాడిలా, సర్వం మర్చిపోయి మునకలు వేస్తున్నాడు. అలా మునుగుతున్నప్పుడు అతను ఒక ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా, ప్రభుత్వానికి సలహాదారు హోదాలో ఉన్నాడు అని కానీ, సెక్యూరిటీ సిబ్బందితో అక్కడికి వచ్చాడని గాని ఏమాత్రం స్పృహ లేదు. మునగడంలో గొప్ప ఆనందం. ఆనంద ప్రవాహంలో మునక. ఎన్ని నిమిషాలు గడిచాయో తెలియదు. అంతలోనే ఏదో గుర్తుకు వచ్చిన్నట్టు, ఠక్కున మెడ మీద చేయి వేసుకున్నాడు. అంతా బోసిగా ఉంది. మరి, మెడలో ఉన్న నవరత్నాల గొలుసు ఏది? వెన్నులో వణుకు. ఆలోచనలతో, ప్రవాహంలో మునగకపోయినా, చెమటతో తలంతా తడిసిపోయింది. గుండె క్షణం ఆగిపోయి మళ్లీ కొట్టుకుంటోంది.**

ఏమైంది?


మునిగినచోటే, నీళ్లలో మునిగి వెతకడం మొదలు పెట్టాడు. తనతో పాటు ఉన్న అనుచరులని ఆజ్ఞాపించాడు. వాళ్లు, తలో వైపు మునిగి వెతకడం మొదలు పెట్టారు. గంగా ప్రవాహం ఉధృతంగానే ఉంది, అయినా అంతలోనే ఎక్కడికి కొట్టుకు పోయింది? తనకి సకల సౌభాగ్యాలు అందించిన నవరత్నాల గొలుసు దూరం అయిపోయిందా?

ఎక్కడ పోయింది? ప్రవాహం ఆగితే దొరుకు తుందేమో? ప్రవాహం ఆగుతుందా? తనలో కదులుతున్న ఆలోచనలే ఆగట్లేదు! తనని తాను నియంత్రించుకోలేక ప్రకృతిని శాసించడమా? అర్థించడమా?

చాలాకాలంగా, తన శరీరంలో భాగమై పోయింది ఆ గొలుసు. సెక్యూరిటీ వాళ్లంతా తీవ్రంగా వెతకడం మొదలు పెట్టారు. అప్పటిదాకా ప్రశాంతంగా ఉన్న కాశీలోని మణికర్ణిక ఘాట్‌లో హడావిడి మొదలైంది. అరగంటకు పైగా విశ్వ ప్రయత్నం చేశారు. నవరత్నాల గొలుసు కనిపించ లేదు. ఎక్కడికి కొట్టుకుపోయిందో? మనసుకు ఎంత సర్ది చెప్పుకుందాం అనుకుంటున్నా, కుదరడం లేదు.

"సార్......తర్పణాలు వదులుతానన్నారు" గుర్తు చేశాడు పీఏ.

మనసంతా అలజడిగా ఉన్నప్పుడు, ఈ తర్పణాలు వదలాలా? అని అనిపించినా, తెచ్చి పెట్టుకున్న గాంభీర్యంతో కదిలాడు. యాంత్రికంగా తర్పణాల కార్యక్రమం చేస్తున్నాడు. తల్లిదండ్రులు, అయిన వాళ్లు, బంధువులకి తర్పణాలు వదిలేశాక "మీరు సాయం పొందిన గురువులకు, పెద్దలకి కూడా వదలండి" అని పంతులుగారు చెప్పారు.



ఆ నవరత్నాలు ఇచ్చిన గురువుగారు కళ్ల ముందు కదిలారు. నాసిక్ త్రయంబకం దగ్గర హిమాలయాల నుండి వచ్చిన గురువుగారు ఇచ్చారు.. ఏమిటో కలలా అయిపోయింది. అక్కడ త్రయంబకేశ్వర ఆలయ ప్రాంగణంలో తిరుగు తుంటే, హిమాలయాల నుండి, ఎవరో గురువు గారు వచ్చారని చెప్పారు. నిజానికి అలాంటి గురువు అని చెప్పుకునే వాళ్లంటే తనకి నమ్మకం లేదు. కానీ, భార్య మాట కాదనలేక వెళ్లాడు.

ఆయన వచ్చిన అందరికీ విబూది ఇస్తున్నాడు. దానినే అందరూ మహాప్రసాదంగా కళ్లకు అద్దుకొని తీసుకుంటున్నారు. తనవంతు వచ్చింది. ఆయన తన జోలిలోంచి తీసి ఏవో చేతిలో వేశాడు, చూస్తే రంగురంగుల రాళ్లు..! కొత్త కాంతితో మెరిసి పోతున్నాయి. అక్కడ ఉన్న వారందరూ, తన దశ తిరిగిందన్నారు.

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**

ముహూర్తానికి మెడలో వేసుకున్నాడు. అప్పటినుంచి ఏదో కొత్త శక్తి వచ్చినట్టుగా గొప్పగా అనిపించింది. మానసికంగా ఏదో శక్తి వచ్చిన భావన. ఆ తరువాత, ప్రభుత్వంలో, అతి కీలకమైన పదవులు చేసి, పదవీ విరమణ చేసిన తర్వాత కూడా, ప్రభుత్వ సలహా దారుడిగా నియమితుడు. నవరత్నాల గొలుసు వల్లే అవన్నీ జరిగేయి అనే బలమైన నమ్మకం ఏర్పడింది.

అతిథి గృహంలో బట్టలు మార్చుకుని వచ్చేసరికి, “సార్ అస్సీ ఘాట్ దగ్గర ఒక సాధువు ఉన్నాట్ట.. ఆయనకున్న శక్తితో... ఇలా పోయిన వస్తువులు ఎక్కడ దొరుకుతాయో, చెప్తారుట.. ఇప్పటికే ఎంత వెతికినా దొరకలేదు.. మీరు ఒక్కసారి వచ్చి ఆయనను కలిస్తే చాలు... ఎలాగో స్వామివారి దర్శనం సప్తరుషి హారతప్పుడు సాయంత్రమే ఉంది..



ఇంటికి వచ్చాక కంసాలికి చూపెడితే “ఇవి సాధారణ రంగు రాళ్లు కాదు సార్ నవరత్నాలు” అన్నాడు. కోనసీమ నరేంద్రపురంలో ఉన్న సిద్ధాంతి గారి దగ్గరికి తీసుకెళ్లి చూపెడితే, “అన్ని రకాలుగా కలిసి వస్తుంది. హాయిగా గొలుసుగా చేసుకుని మెడలో ధరించండి” అని, ఒక ముహూర్తం కూడా పెట్టేశారు. ఒక వారంలో సిద్ధాంతి గారు చెప్పిన

“అయ్యా... తర్పణాలు పూర్తయ్యాయ్యి..” అన్న బ్రాహ్మణుడి మాటలతో ఆలోచనలు చెదిరి, వది లేసిన తర్పణాలని, గంగలో కలపడానికి నడిచాడు.

వేగంగా సాగిపోతున్న ప్రవాహాన్ని జాలిగా చూస్తూ నిలబడిపోయాడు. తన ప్రమేయం లేకుండా రాలిన కన్నీళ్లు గంగా ప్రవాహంలో కలిసిపోయాయి.

ఆ సమయానికికి వెళ్తే చాలు... ” అని చెప్పాడు పీఏ. ఏదో ఆశ అనిపించింది. ఆ గొలుసు వచ్చేకా, తన జీవితంలో వచ్చిన మార్పులు అన్నీ గుర్తొచ్చాయి. తన భార్య తనతో వచ్చివుంటే, ఆ గొలుసు పోయేదే కాదు. ఆమె కూతురు దగ్గరకి అమెరికా వెళ్లింది. తను వెళ్లవలసిన వాడే. ప్రభుత్వ సలహాదారుడిగా పొడిగింపు అనుమానస్పదంగా అనిపించి ఇక్కడే

# జయ భారత్ హాస్పిటల్

## (సింహపురి వైద్య సేవాసమితి)

## (రిజిస్టర్డ్ ట్రస్టు)

16/2884, సోమశేఖరపురం, నెల్లూరు - 524 003, ఫోన్ నెం. (0861)2326204, 2338838

ప్రజాసేవలో మాచే నిర్వహించబడుతున్న పథకాలు


### జయభారత్ హాస్పిటల్

- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలందిస్తున్న మల్టీ స్పెషాలిటీ 200 పడకల ఆసుపత్రి.
- 24 గం॥ OP, ల్యాబ్, క్యాజువాలటీ, ఎక్స్‌రే, మెడికల్ షాపు, అంబులెన్స్ సౌకర్యం కలదు.
- అత్యాధునిక పరికరాలతో 12 పడకల I.C.U. సదుపాయము.
- అన్ని సౌకర్యాలతో 3 ఆపరేషను థియేటర్లు (జనరల్, "C" ARM మరియు కంటి).
- ల్యాప్రోస్కోపిక్ మరియు ఆర్థోస్కోప్‌లతో ఆపరేషన్లు చేయబడును.
- అల్ట్రాసౌండ్ స్కాన్ మరియు ఎండోస్కోప్ సదుపాయము కలదు.
- యాక్సిడెంట్ ట్రామాకేర్ సెంటర్ సౌకర్యము కలదు.

- **10 పడకల డయాలసిస్ విభాగము.**
- **గిరిజనుల కొరకు 10 పడకల ఉచిత వైద్య విభాగము.**
- **గ్రామీణ వైద్య సేవా పథకం :** ప్రతిరోజు ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేయబడును.
- **DBCS ద్వారా ఉచితంగా కంటి శుక్ల ఆపరేషన్స్ చేయబడును.**
- **నిత్య సంజీవని పథకము :** ప్రతిరోజు ఒక రోగికి ఉచితంగా వైద్యము నిర్వహించబడును.
- **డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకము :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పింఛనుదారులకు & ఎంపార్ల్‌మెంట్ సదుపాయం కలదు.
- **ఆరోగ్యభారతి :** ఆరోగ్యభారతితో కలిసి స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ ఆరోగ్యమిత్రులకు శిక్షణ, మధుమేహ రహిత భారత్ కార్యక్రమాలు.
- **డా॥ మల్లెల రామయ్య కాలేజ ఆఫ్ నర్సింగ్ :** బిఎస్‌సి నర్సింగ్ కోర్సు బాలికలకు.
- **సంజీవని వైద్య సేవా పథకం :** 1. దాత రూ. 10,000/లు ఇస్తే సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్యసేవలు అందిస్తాం. 2. దాత రూ. 1,50,000/లు ఇస్తే శాశ్వతంగా ప్రతి సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్య సేవలు అందిస్తాం. 3. మీ కుటుంబ, ఆప్తుల సభ్యుల జన్మదిన, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా పేదలకు వైద్యసేవ చేసేందుకు ఈ పథకంలో భాగస్వాములు కావాలని కోరుచున్నాము.

### నిర్వహణ ట్రస్టు

1. పి.సీతారామిరెడ్డి - అధ్యక్షులు
2. బి.సుబ్బారావు - ఉపాధ్యక్షులు
3. ఎస్.హరికుమార్‌రెడ్డి - ప్రధాన కార్యదర్శి
4. జి.వి.కృష్ణారెడ్డి - సభ్యులు
5. సి.వేంకటేశ్వరరెడ్డి - సభ్యులు
6. జి.వి.సుధాకర్‌రావు - సభ్యులు
7. వై.జయరామిరెడ్డి - సభ్యులు
8. డా. సి.వి. సుబ్రహ్మణ్యం - సభ్యులు




ఉండిపోయాడు. ఆ ప్రయత్నాల్లో ఉండగా, కాశీకి వెళ్లండి, మంచి జరుగు తుంది అని ఒకరు సలహా ఇచ్చారు. అన్ని ప్రయత్నాలలో ఇదో ప్రయత్నంగా ఇక్కడికి వచ్చాడు. ఇక్కడ ఇలా అయ్యింది.

ఆలస్యమైతే, ఆ గొలుసు ఇంకా దూరంగా వెళ్లిపోతుందేమోనన్న భయంతో, అంతకు మించిన ఆశతో బయలుదేరాడు.

అస్సీ ఘాట్ దగ్గరికి వచ్చి చూసేసరికి ఆ సాధువు కనిపించలేదు. అక్కడే కాసేపు వెతికాకా, ఎవరో చెప్పారు. హరిశ్చంద్రఘాట్ దగ్గర ఉన్నారని. అక్కడికి వెళ్లారు. అక్కడ గంగాదేవి ఒడ్డున, బక్క పల్చగా, అస్థి పంజరమ్మీద పల్చగా చర్మం కప్పి నట్టుగా మొహం అంతా విబూది రాసుకున్న ఒక సాధువు కనిపించాడు.

గట్టిగా గాలి వేస్తే ఎగిరి పోతాడేమో అన్నంత బక్క పల్చగా ఉన్నాడు. జుట్టు జడలు కట్టి ఉంది. కళ్లల్లో విపరీతమైన కాంతి, శక్తి. అసాధారణంగా ఉన్నాయి ఆ కళ్లు. సాధువు దగ్గరికి వచ్చేటప్పటికి కళ్లు తెరిచి ఎక్కడో నిర్వికల్ప సమాధిలోంచి బైట పడినట్టు చూశాడు. నమస్కారం చేసాడు సచ్చిదా నందం. సాధువు దగ్గరకి తీసుకొచ్చిన అతను వినయంగా వంగి, హిందీలో ఏదో చెప్పాడు. సాధువు ప్రసన్నంగా సచ్చిదానందం వైపు చూశాడు. కేవలం కొన్ని సెకన్లు ఆ చూపుల్లోని విద్యుత్ రేఖ ఏదో తనని తాకింది.

ఆ సాధువు గంగవైపు చూశాడు. ఎముకలు పేర్చినట్టుగా ఉన్న చేతిని గాలిలో ఎత్తి “హరహర మహాదేవ” అన్నాడు. శంఖువు ప్రతిధ్వనిస్తున్నట్టుగా అనిపించింది ఆ కంఠం. మనిషికి, గొంతుకి సంబంధం లేదు.. గాలిలో అతను వేలుని చూపెట్టిన వైపు చూశారు.

“ఉత్తరం” అన్నాడు అతనితోపాటు వచ్చినతను. అటువైపుగా ఉన్న ఘాట్లు అన్నిటి వైపు చూస్తున్నారు. సరిగ్గా, ఆ వేలుని అనుసరించి చూస్తే ఒక ఘాటు కనిపించింది. “సార్ కేదార్‌ఘాట్ దగ్గర మనకు కచ్చితంగా దొరికేస్తుంది” అన్నాడు నమ్మకంగా, ఆ సాధువు దగ్గరకి తీసుకొచ్చినతను.

ఆ మాటలు చాలా చిత్రంగా అనిపించాయి. జీవితంలో రెండోసారి ఇలాంటి అనుభవం ఎదురైంది. సైన్సులో పీహెచ్‌డీ చేసిన సచ్చిదానందం తర్కానికి అంతు చిక్కలేదు.

మొదటిసారి, నవరత్నాలవల్ల మార్పు వస్తుందంటే నమ్మలేదు. నిజానికి మొదటిసారి, ఆ గొలుసుని మెడలో వేసినప్పుడు కూడా కేవలం అలంకరణగా ఉంటుంది అనుకున్నాడు, కానీ దాని తర్వాత వచ్చిన మార్పులతో నిజంగా ఏదో గొప్ప మార్పు వచ్చిందని ఎన్నో మార్పులు వచ్చాకా గానీ నమ్మలేకపోయాడు. తను చదువుకున్న విజ్ఞాన శాస్త్రానికి, జరుగుతున్న వాటికి సంబంధం ఏదో ఉందని, ఆ సంబంధాన్ని, తర్కంతో ముడి పెట్టాలని, ఎంతో ప్రయత్నించినా, ఎంతకీ, అందక విఫలం అయ్యాడు. ఇక, ఇప్పుడు ఈ సాధువు చూపించిన వైపు వెతికితే, దొరుకుతుందా? ఏమో? అర్థం కాలేదు. కానీ అలాగని ఇప్పుడు ప్రశ్నించినా ఉపయోగం ఏమిటి, మరో మార్గం కనిపించలేదు. తను చదువుకున్న సైన్స్ ప్రకారం వెతకగలడా, ఏమో నిజానికి నీటిలో కొట్టుకుపోయింది ఎక్కడుందో కనిపెట్టే యంత్రాలు ఉండే ఉంటాయి, కానీ తన దృష్టికి ఇప్పటివరకు రాలేదు.

“ఆశలు అన్ని వదిలేసుకుని” మీ ప్రయత్నం మీరు చేయండి” అన్నట్టుగా అక్కడనుంచి కదిలాడు. ప్రవహించే గంగలో కచ్చితంగా, అటువైపే ఆ సాధువు ఎలా చూపించాడో, సచ్చిదానందానికి అర్థం కాలేదు. మొదటిసారి అనంతమైన మార్మికత తన చుట్టూ ఉన్నట్టుగా అనిపించింది. ఆ మార్మికత, గంగలోంచి వచ్చిందా? మనసులోంచి వచ్చిందా? ప్రశ్నలు వేధిస్తూనే ఉన్నాయి..


సాయంత్రంవరకు ఏ సమాచారం రాలేదు. ఈలోపు తన పదవి పొడిగింపు విషయమై ఫోన్‌లు చేసినా కలవలేదు. దేని గురించి బాధ పడాలో అర్థం కాలేదు, పోయిన గొలుసు గురించా? పొడిగింపు అవుతుందో అవ్వదో, తెలీని పదవి గురించా?


అన్యమనస్కంగానే విశ్వేశ్వరుడి గుడికి బయలుదేరాడు. ప్రోటోకాల్ దర్శనానికి ఏర్పాట్లు అన్నీ జరిగిపోయాయి. సచ్చిదానందం వెళ్లేసరికి అతని అనుచరులతో పాటు, ఇద్దరు జవాన్లు కూడా సిద్ధంగా ఉన్నారు. విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టాడు.

విశాలమైన ఆలయం లోపల ఒకవైపుగా గర్భగుడి ఉంది. అక్కడికి వెళ్లాడు. కుర్చీలు వేశారు. ఆ కుర్చీలో కూర్చున్నాడు. అభిషేకం మొదలు పెట్టారు. మంత్రాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అభిషేకం పూర్తయిన వెంటనే, అద్భుతంగా అలంకరణ చేయడం మొదలుపెట్టారు. విబూది రేఖలు, గంధము, కుంకుమ అద్దాకా, అలంకరణలో రంగురంగుల పుష్పాలని, మారేడు దళాలని, సమర్పించారు. ఎక్కడెక్కడ నుంచి తీసుకొచ్చారో.. పువ్వులు.. తెలుపు... నీలం... ఎరుపు... పసువు.. రంగురంగుల పూలు.. ఒకేసారి ఆరేడు వసంతాలు పులకించినట్టు.. పూల అలంకరణ అయ్యాకా, వెండి కిరీటం పెట్టడంతో అద్భుతంగా మెరిసిపోతుంది శివలింగం. కాశీ విశ్వేశ్వర లింగం మంత్రముగ్ధుడిని చేసింది. ఆ వెంటనే పురోహితులందరూ, ముక్త కంఠంతో శివ స్తుతి చేస్తూ హారతి ఇవ్వడం మొదలు పెట్టారు. హారతి ఇస్తున్నప్పుడు గంటల ధ్వని విశ్వేశ్వరాలయం అంతా మారుమోగుతోంది. దానికి తోడు భక్తుల “హరహర మహాదేవ శంభో శంకర” అనే నినాదాలు. ఒక అద్భుతమైన ఆధ్యాత్మికపరమైన శిఖరాలు అధిరోహించినట్టుగా, భూలోకానికి కైలాసం వచ్చినట్టు అనిపించింది క్షణం సేపు.

హారతి అయిన వెంటనే, అంతే శ్రద్ధగా నాలుగు వైపుల నుండి పూజార్లు అలంకరణని తీసేయడం మొదలుపెట్టారు. మొదట కిరీటాన్ని తీసేశారు. తర్వాత పూలను తీసేసారు. క్షణాల్లో, కేవలం విబూది రేఖలతో మిగిలి ఉన్నాడు శివుడు. ఐదు నిమిషాలు

విశాలమైన ఆలయం లోపల ఒకవైపుగా గర్భగుడి ఉంది. అక్కడికి వెళ్లాడు. కుర్చీలు వేశారు. ఆ కుర్చీలో కూర్చున్నాడు. అభిషేకం మొదలు పెట్టారు. మంత్రాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అభిషేకం పూర్తయిన వెంటనే, అద్భుతంగా అలంకరణ చేయడం మొదలుపెట్టారు. విబూది రేఖలు, గంధము, కుంకుమ అద్దాకా, అలంకరణలో రంగురంగుల పుష్పాలని, మారేడు దళాలని, సమర్పించారు. ఎక్కడెక్కడ నుంచి తీసుకొచ్చారో.. పువ్వులు.. తెలుపు... నీలం... ఎరుపు... పసువు.. రంగురంగుల పూలు.. ఒకేసారి ఆరేడు వసంతాలు పులకించినట్టు.. పూల అలంకరణ అయ్యాకా, వెండి కిరీటం పెట్టడంతో అద్భుతంగా మెరిసిపోతుంది శివలింగం.






అంతా కొత్తగా అనిపించింది. అంతలోనే అద్భుతమైన అలంకరణతో కనిపించిన శివుడు వెంటనే, అలంకరణ ఏమాత్రం లేని శివుడు.

ఆడంబరం, నిరాడంబరం రెండు ఒకేసారిగా అనిపించింది. పూర్తిగా ఆడంబరాన్ని చూడకుండానే నిరాడంబరం ప్రత్యక్షమైంది.

మనిషి జీవితం కూడా అంతేనేమో?

అలంకారంలో ఉన్నంతవరకు అందంగానూ, అద్భుతంగానూ, ఏదో మాయలో ఉన్నట్టు అనిపిస్తుంది. కానీ ఆ అలంకరణను మించిన అలంకరణ, నిరాడంబరతే అనిపించింది.

జీవుడికైనా, దేవుడికైనా ఈ అలంకరణ బాగుంటుందా? నిరాలంకరణ బాగుంటుందా?

ఏమో?

తర్కంతో సాగుతున్న మనస్సు ఏమాత్రం జవాబు చెప్పలేకపోయింది. కానీ, అదే సమయంలో ఏదో జ్ఞానోదయం కలిగినట్టు, అహంకారం దూరం అయిన్నట్టు, ఏ ఆపేక్షలు లేనట్టు, మనసంతా ఖాళీ అయిపోయినట్టు అనిపించింది. ఆ తర్వాత రెండు నిమిషాల్లో చేసుకున్న "స్పర్శాదర్శనం"లో లింగాన్ని తాకాడు. ఒక్కసారి లింగాన్ని తాకేసరికి, అప్పటిదాకా ఏదో మత్తులో ఉన్న తనకి కొత్త స్పందన కలిగింది. పొడిగింపు అవుతుందో కాదో పదవి గురించి, దొరుకుతుందో దొరకదో తెలీని గొలుసు గురించి బాధ పడడంలో అర్థం లేదనిపించింది.

ముసలి పూజారి ఒకరు తన పళ్లెంలో ఉన్న ఓ పూలదండని సచ్చిదానందం మెడలో వేశాడు.

అప్పటిదాకా ఉన్న వెలితి అంతా వెలిసి పోయినట్టు అనిపించింది. సహజ పూల పరిమళం మనసులో ఉన్న బరువును దూరం చేసేసింది.

విశాలమైన కాశీ విశ్వేశ్వర ప్రాంగణంలో చక్కటి గంగ గాలులు మనసుని శరీరాన్ని ఆహ్లాద పరుస్తున్నాయి. పూజారిచ్చిన పాలకోవ ముక్క నోట్లో వేసుకుంటే కొత్తగా ప్రాణం వచ్చినట్టు అనిపించింది.

నిజానికి గొలుసు పోయినప్పటి నుంచి మనసు మనసులో లేదు. మధ్యాహ్నం కూడా ఏమి తినాలి అనిపించాక, ఒక పండు తిని ఉన్నాడు. అంతే. మళ్లీ ఇప్పుడే ఈ పాలకోవ నోట్లో పడడంతో తెలియని ఆనందం, గొప్ప అనుభూతి కలిగేయి. అప్పుడే సచ్చిదానందం అనుచరులలో ఒకరు, అంత దూరం నుండి పరుగు లాంటి నడకతో వచ్చాడు.

దగ్గరకొచ్చి వినయంగా, ఆనందంగా, "సార్ మీ గొలుసు ఇదేగా" అని నవరత్నాల గొలుసుని చూపెట్టాడు. ఆ సాధువు చెప్పినట్టే దొరికింది సార్ కేదార్ ఘాట్ దగ్గర.... అంటూ ఆ గొలుసుని చేతిలో పెట్టాడు. దశమి వెన్నెల్లో కాశీ విశ్వేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో మెరిసిపోతోంది ఆ గొలుసు. కానీ, తన మెడలో పూజారి సహజమైన పూలతో వేసిన దండని తీయాలనిపించలేదు.

అంతలోనే, మనసులో ఏదో మెరుపు.

"ఎక్కడుంటాడు ఆ సాధువు?" అని అడిగాడు.

గొలుసు దొరికాకా, సాధువు గురించి అడిగేసరికి, ఎందుకు అడుగుతున్నాడో అర్థం కాలేదు, ఆ గొలుసు తెచ్చినతనికి. కానీ ఎదురు మాట్లాడే, ధైర్యం లేదు. అప్పటికే దాదాపు రాత్రి ఎనిమిది అవుతోంది.

ఏ ఘాట్‌లో ఉన్నారో? మళ్లీ అన్వేషణ మొదలు పెట్టారు. ఘాట్లు అన్ని తిరగడం మొదలు పెట్టారు. చివరికి దశాశ్వమేధ్ ఘాట్ దగ్గర మెట్ల మీద సిద్ధాసనం ధ్యానంలో ఉన్నట్టుగా కనిపించాడు ఆ సాధువు. తన చేతిలో ఉన్న నవరత్న గొలుసుని, తీసి అతని కాళ్ల దగ్గర పెట్టాడు. "మీరే స్వీకరించండి" అని ప్రార్థించాడు, సచ్చిదానందం. అక్కడున్న వాళ్ల అందరితో పాటు సాధువు కూడా ఆశ్చర్యపోయినట్టూ చూశారు.. గొలుసుని చూస్తూ సాధువు "ఏ మేరా హై" అని నవ్వుతూ అడిగాడు.. వినయంగా తలూపాడు సచ్చిదానందం.

"ఏ మేరా హై" మరోసారి, ఇంకా గట్టిగా రెట్టించి అడిగాడు. అవునన్నట్టుగా సంపూర్ణ సమర్పణా భావంతో సచ్చిదానందం సాష్టాంగం పడ్డాడు.

సాధువు చిదానందంగా నవ్వి, గొలుసుని తీసుకుని తన మెడలో వేసుకున్నాడు. వేసుకున్న మరుక్షణమే, గంగ ఒడ్డున మెట్ల మీద కాళ్లనీ, చేతుల్నీ ఆడిస్తూ ఎగరడం మొదలుపెట్టాడు.

అద్భుతంగా విన్యాసాలతో కూడిన నాట్యం చేస్తున్నాడు. అక్కడున్న వాళ్లందరూ సంభ్రమాశ్చర్యాలతో చూస్తున్నారు.

కాలం నిలిచిపోయింది. ఆకాశంలో నక్షత్రాలు పై నుండి చూస్తే సరిపోదేమో అన్నట్టుగా ప్రతిబింబాలుగా మారి అటు గంగ నుండి ఇటు పైనుండి, ఆ నృత్యాన్ని రెప్పవాల్చకుండా చూస్తున్నాయి. ఒక ఎనభై ఏళ్లు పైపడిన ఎముకల గూడు, ప్రకృతిని శాసిస్తూ, ప్రకృతిని స్తంభింప చేస్తూ నృత్యం చేస్తున్నాడు. గంగా ప్రవాహం కూడా కాసేపు ఆగిపోయినట్టు అనిపించింది.

అంతలోనే మెడలో ఏదో పాము పడ్డట్టు జలదరించిపోయి, మెడలోఉన్న గొలుసుని శరవేగంతో తీసి,రివ్వున గాల్లోకి లేపి గంగవైపు విసిరాడు. గాలిలో తేలుతూ, వెన్నెల కాంతిలో రంగులతో ఎగిరిపోతున్న నవరత్నాల గొలుసు దూరంగా ఎక్కడో గంగలో జలం,అంబరం ఏకమైనచోట పడిపోయింది.

గంగలో కలిసిపోయిన ఆ గొలుసు వైపు చూస్తూ, పెద్దగా నవ్వాడు. నవ్వుతూనే ఉన్నాడు. "ఏ మేరా హై" అంటూ.

అంతలోనే, రెండు చేతులని పైకి చాపుతూ ఆకాశంలో ఏవో సందేశాలు పంపుతున్నట్టు చూశాడా సాధువు.

సచ్చిదానందానికి కూడా తర్కానికి అందని నవ్వొచ్చింది. జీవితానికి ఉన్న చాలా అర్థాల్లో అప్పటివరకు తెలియని కొత్త అర్థం ఏదో ఆ జీవన గంగానది ఒడ్డున తెలిసినట్టు అని పించింది. వదులుకోవడంలో ఉన్న బ్రహ్మానందం అనుభవంలోకి గంగా తెమ్మెరలా వచ్చి గుండెల్లో ఒదిగిపోయినట్టు ఉంది.



## రచయిత పరిచయం

రెండు వందలకి పైగా చిన్న కథలు, ఐదు నవలలు, ముప్ఫై నాటికలు, వెయ్యికి పైగా టీవీ ఎపిసోడ్స్ రాశాను. ఇరవై కథలకి, రెండు నవలలకి, పలు పరిషత్తులలో నాటికలకి బహుమతులతోపాటు, రెండుసార్లు నంది అవార్డు, ఆకాశవాణిలో చేసిన రచనలకి ఐదుసార్లు జాతీయ పురస్కారాలు వచ్చాయి. ఆ నలుగురు, ఆశల పల్లకి, కరెంట్, హోరాహోరీ, రంగమార్తాండ వంటి చలన చిత్రాలకూ పనిచేశాను. 1880–2020.. 140 సంవత్సరాల్లో ఎంపిక చేసిన 100 నాటకాలలో నా నాటకం 'నరవాహనం' ప్రచురితమైంది.

కిటికీలోంచి వాన, మౌనభాష్యం కథల సంపుటాలతోపాటు, బాలసాహిత్యం, అనువాద సాహిత్యం కలిపి ఇప్పటివరకు పలు పుస్తకాలు ప్రచురించాను. 2019లో జాగృతి అంబారీ నవలకి ద్వితీయ బహుమతి ఇవ్వడంతోపాటు ఈ దీపావళి కథల పోటీలో బహుమతి ఇవ్వడం ప్రోత్సాహకరంగా, ఆనందంగా ఉంది.


మీ
ఆకెళ్ల శివప్రసాద్
akellasivaprasad@gmail.com


దొడ్ల పాలు
ఆరోగ్యకరం,
పాల పదార్థాలు
రుచికరం
FOR HEALTHIER LIFE
DODLA DAIRY
Fortified with Vitamin A & D
HOMOGENISED, PASTEURISED
Full Cream Milk
Toned Milk
Standardised Milk
DODLA
Curd
Ghee
Paneer
Cooking Butter
Doodh Peda
Masala Buttermilk
natural digestion booster
DODLA DAIRY LIMITED
TOLL FREE No. 1800 103 1477 | E-mail: customercare@dodladairy.com | Visit us at: www.dodladairy.com




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప.పూ. సర్ సంఘచాలక్ డా. మోహన్ భాగవత్‌జీ విజయదశమి (5.10.2022)కి నాగపూర్‌లో ఇచ్చిన సందేశం

# అందరికీ ఆమోదయోగ్యమైన జనాభా విధానం రావాలి!

ఈనాటి కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవనీయ శ్రీమతి సంతోష్ యాదవ్ జీ, వేదికనలంకరించిన విదర్భ ప్రాంత మాననీయ సంఘచాలక్, నాగపూర్ మహానగర్ సంఘచాలక్, సహ సంఘచాలక్, ఇతర అధికారులు, పురప్రముఖులు, తల్లులు, సోదరీమణులు, ప్రియ స్వయంసేవకులారా...

శక్తి(దేవి)ని తొమ్మిది రోజులు పూజించి ఆశ్వీయుజ శుక్ల దశమి (ఆ తల్లి విజయం సాధించిన) నాడు, ఈ విజయదశమిని జరుపుకునేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. భౌతిక, ఆధ్యాత్మిక శక్తుల ప్రకటిత రూపమైన అమ్మవారు సకల సంకల్పాలను నెరవేర్చి విజయాన్ని చేకూరుస్తుంది. శక్తి స్వరూపిణి ఆ దేవి ప్రకటితమవడమంటే స్వచ్ఛమైన, పవిత్రమైన సంకల్పాలు విజయవంతమవుతాయని, సర్వత్ర సుఖశాంతులు వర్ధిల్లుతాయని అర్థం. నేటి ప్రధాన అతిథి శ్రీమతి సంతోష్ యాదవ్ వేదికను అలంకంరించడం ఆ శక్తిని సూచిస్తుంది. ఉన్నతమైన గౌరీశంకర శిఖరాన్ని ఆమె రెండుసార్లు అధిరోహించారు.

సంఘ కార్యక్రమాలకు మేధాసంపన్నులు, సమున్నత కార్యాలు సాధించిన మహిళామణులను అతిథులుగా ఆహ్వానించే పద్ధతి డాక్టర్జీ కాలం నుండి ఉంది. శాఖ కార్యపద్ధతి అయిన 'వ్యక్తి నిర్మాణం' రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, రాష్ట్ర సేవికా సమితులలో వేరువేరుగా సాగుతుంది. మిగిలిన కార్యక్రమాలన్నీ స్త్రీ, పురుషులు కలసి నిర్వహిస్తారు. సృష్టిలో స్త్రీ పురుషులిద్దరు పరస్పర పూరకం. ఈ విధమైన దృష్టి మొదటి నుండి భారతీయులమైన మనకు ఉంది. కానీ ఈ సంప్రదాయం క్రమంగా మరుగున పడి 'మాతృశక్తి'కి అనేక అవరోధాలు, పరిమితులు ఏర్పడ్డాయి. ఇంతలో నిరంతరాయంగా సాగిన విదేశీదాడుల మూలంగా మహిళల రక్షణ కోసం కొన్ని అనుచిత పద్ధతులు తాత్కాలికంగా ఆమోదం పొంది స్థిరపడ్డాయి. మహిళలపై విధించిన ఈ పరిమితులు, ఆంక్షలను జాతీయ పునరుజ్జీవన ప్రారంభం నుండి మన మహాపురుషులు పూర్తిగా తిరస్కరించారు. మహిళా శక్తికి 'దైవత్వాన్ని' ఆపాదించి వారిని పూజా గృహానికు పరిమితం చేయడం ఒక ధోరణి అయితే, వారిని కేవలం ఇంటికే పరిమితం చేయడం మరొక ధోరణి. ఈ రెండిటిని పక్కన పెట్టి మహిళలు అభివృద్ధి, సాధికారతల కోసం





దీపావళి శుభాకాంక్షలు

"సుశిక్షణకు - క్రమశిక్షణకు"

Estd : 1986

# కేశవ మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్



CCE Based Education

బుధవారపేట, కర్నూలు, పిన్‌కోడ్ : 277158
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నర్సరీ నుండి 10వ తరగతి వరకు గుర్తింపు పొందిన విద్యాసంస్థ)

అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యాబోధన

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ కొనసాగుతున్న విద్యాసంస్థ

"ప్రతి రాయి తనలో ఒక శిల్పాన్ని దాచుకొని ఉంటుంది. ప్రతి మనిషిలోను ఒక శక్తి దాగి ఉంటుంది. ఊహల్లో బ్రతికితే విజయం రాదు, కష్టం అనే ఉలితో పట్టుదలగా చెక్కితేనే శిల్పం బయటపడుతుంది."

**కె. కపిలేశ్వరయ్య** B.A., L.L.B.
అధ్యక్షులు

**వి. భగీరథమ్మ**
గౌరవ అధ్యక్షులు

**టి. గురప్ప** M.A., B.Ed.,
కరెస్పాండెంట్

**డా॥ రామకృష్ణయ్య** M.Sc.,M.Ed., Ph.D
అకాడమిక్ అడ్వైజర్ (రిటైర్డ్ ప్రిన్సిపల్ నవోదయ)

**సి. సత్యనారాయణ** M.A., M.Ed.,
హెడ్‌మాస్టర్ (సెల్: 9441360037)




# ADITYA COLLEGE OF ENGINEERING

(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUA, Anantapur)
Punganur Road, Madanapalle, Chittoor Dt., A.P. ☎ Ph:08581 257999, www.acem.ac.in

Courses Offered :
1. Civil Engineering (CIV)
2. Computer Science & Engineering (CSE)
3. Electronics & Communication Engineering (ECE)
4. Electronics & Electrical Engineering (EEE)
5. Artificial Intelligence & Data Sciences
6. Computer Science and Engineering (AI)

EAMCET Code : ACEM





అనుసరించవలసిన విధానాలు, పద్ధతులపై దృష్టి పెట్టాలి. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు కూడా సమాన భాగస్వామ్యం కల్పించాలని అనేక ప్రయోగాలు, అనుభవాల తరువాత ప్రపంచంలోని వ్యక్తివాదులు, 'స్త్రీ ముక్తి వాదులు' కూడా ఈ దిశగా ఆలోచిస్తున్నారు. ఆర్.ఎస్.ఎస్.కు సంబంధించిన వివిధ సంస్థల్లో పనిచేస్తున్న మహిళా కార్యకర్తలు మహిళల స్థితిగతులపై దేశమంతటా 2017లో ఒక సర్వే నిర్వహించారు. సన్యాసిని దగ్గర నుండి పెద్ద పెద్ద పరిశ్రమలను నిర్వహిస్తున్న మహిళల వరకు అందరినీ సర్వే చేశారు. ఇప్పటివరకు మహిళల సమస్యల గురించి జరిపిన సర్వేలలో ఇది అతి పెద్ద సర్వే. ఆ సర్వే ఫలితాలను ప్రభుత్వానికి అందజేశారు కూడా. అభివృద్ధి, సాధికారత అవకాశాలు, నిర్ణయాధికారంలో వారు సమాన భాగస్వామ్యం కోరుకుంటున్నారని ఆ ఫలితాలు వెల్లడించాయి. కనుక ఈ విషయాలలో కుటుంబ స్థాయిలో మొదలుపెట్టి సంస్థాగతమైన అన్నీ స్థాయిల్లో మార్పు వచ్చినప్పుడే ఈ మాతృశక్తితో పాటు సమాజం మొత్తం సరైన దిశలో కదులుతుంది, జాతీయ స్థాయిలో జాగృతి సాధ్యపడుతుంది.

జాతీయ స్థాయిలో కలిగిన జాగృతితో ఇప్పుడు సాధారణ ప్రజానీకం కూడా అనుభూతి చెందుతున్నది. మన ప్రియతమ దేశమైన భారత్ అన్ని రంగాలలో చెప్పుకోదగిన ప్రగతిని సాధించి, అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకోవడం మనందరికీ ఆనందాన్ని కలిగించే విషయం. స్వావలంబన సాధించడానికి అవసరమైన విధానాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో భారత్ హోదా, ప్రాధాన్యం పెరిగాయి. రక్షణ రంగంలో పూర్తి స్వావలంబన సాధించే విధంగా సాగుతున్నాం. కరోనా మహమ్మారితో పోరు తరువాత దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని అంతకు ముందున్న పటిష్టమైన స్థితికి చేరుకుంటున్నది. 'కర్తవ్య పథ్' ప్రారంభ కార్యక్రమంలో ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక పునాదులపై ఆధునిక భారతపు విజయయాత్ర గురించి ప్రధాన మంత్రి చేసిన ప్రసంగం మీరు కూడా వినే ఉంటారు. ప్రభుత్వపు ఈ స్పష్టమైన దృష్టి అభినందనీయమైనది. అయితే మనమంతా మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఈ దిశగా అడుగులు వేయాలి. 'ఆత్మ నిర్భరత' మార్గంలో ముందుకు వెళ్లాలంటే జాతిగా మన మౌలిక విలువలు, ఆలోచనలను అర్థం చేసుకోవాలి. మన ప్రభుత్వం, పాలనాయంత్రాంగం, ప్రజలు ఈ విలువలను పూర్తిగా అర్థం చేసుకుని ఆచరించడం చాలా అవసరం. వివిధ సందర్భాలలో పరస్పర విశ్వాసం, సమన్వయమే ప్రధానమవుతాయి. ఆలోచనలో స్పష్టత, లక్ష్యం పట్ల ఏకాభిప్రాయం, నిష్పసంస్కరణకు సిద్ధంగా ఉండడం, పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్త తీసుకోవడం వంటివి చాలా అవసరం. ఆయా కాలమాన పరిస్థి తులననుసరించి మనం సరళత్వాన్ని (flexibility) అలవరచుకోవాలి. ప్రభుత్వం, పాలనాయంత్రాంగం, వివిధ రాజకీయ పార్టీలు, సమాజంలోని వివిధ వర్గాలు భేదాలను పక్కకు పెట్టి కర్తవ్య నిర్వహణ కోసం కలసికట్టుగా ముందుకు సాగినప్పుడే త్వరిత గతిన అభివృద్ధి







సాధ్యపడుతుంది. ప్రభుత్వం, పాలనాయంత్రాంగం, రాజకీయ నాయకులు తమ బాధ్యతలు నిర్వర్తించినట్లే సమాజంలో అందరూ తమతమ బాధ్యతలు నెరవేర్చాలి.

జాతీయ పునరుజ్జీవన ప్రక్రియ సఫలం కావాలంటే అవరోధాలను దాటగలగాలి. ఆ అవరోధాలలో మొదటిది, గతంలో చిక్కుకుపోవడం. కాలం గడుస్తున్నకొద్దీ మనిషి జ్ఞానం పెరుగుతుంటుంది, మారుతుంటుంది. కాల ప్రవాహంలో కొన్ని విషయాలు మారతాయి, కొన్ని పూర్తిగా లుప్తమైపోతాయి. కొత్త పరిస్థితులు, సందర్భాలు ఏర్పడతాయి. అందువల్ల సంప్రదాయం, వర్తమానం మధ్య సమన్వయం, సంతులనం అవసరమవుతుంది. పాత బడిపోయిన, కాలం చెల్లిన పద్ధతులను వదిలి పెట్టాలి. వర్తమాన పరిస్థితులకు అనుకూలమైన, సరిపోయిన కొత్త పద్ధతులను రూపొందించుకోవాలి. అదే సమయంలో మన అస్తిత్వాన్ని, సంస్కృతిని, జీవన విలువలను తెలియజేసే శాశ్వత విలువలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. అవి కనుమరుగు కాకుండా నిరంతరం ఆచరించాలి.

ఇక రెండవ రకం అవరోధాన్ని ఈ దేశ సమైక్యత, అభివృద్ధిని నాశనం చేయాలనుకునే శక్తులు సృష్టిస్తాయి. తప్పుడు ప్రచారం ద్వారా అసత్య భావాలను వ్యాప్తి చేయడం, హింసను ప్రేరేపించడం, భయోత్పాతాలు సృష్టించడం, ఘర్షణ, సామాజిక అశాంతిని ప్రోత్సహించడం వంటివి ఈ శక్తులు అనుసరించే వ్యూహాలు. దీనిని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. హక్కులు, ప్రయోజనాల పేరిట సమాజంలోని వివిధ వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టడం, శత్రుత్వాన్ని కలిగించడం ఈ శక్తుల పని. భాష, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా ఇలాంటి శక్తులను ధైర్యంగా ఎదుర్కొని నిరసన తెలుపడమో, తిప్పికొట్టడమో చేయాలి. అటువంటి శక్తులను మట్టి కరిపించడానికి ప్రభుత్వం, పాలనాయంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలకు మనం సహకారం అందించాలి. సమాజం ఈ విధంగా బలమైన, సక్రియమైన సహకారాన్ని అందించినప్పుడే దేశ భద్రత, సమైక్యత




సాధ్యపడతాయి.

సమాజపు భాగస్వామ్యం లేకుండా ఏ మంచి మార్పు, సంస్కరణ సాధ్యంకాదు, ఫలవంతంకాదు. ప్రపంచమంతటా ఎక్కడైనా ఇది నిజం. ఎంత గొప్ప వ్యవస్థనైనా ప్రజలు సిద్ధంగా లేకపోతే లేదా అంగీకరించకపోతే నిర్వహించడం సాధ్యం కాదు.

ప్రపంచంలో ఎక్కడైనా స్థిరమైన, దీర్ఘకాలం నిలబడిన మార్పు, లేదా సంస్కరణ సామాజిక జాగృతి ద్వారానే సాధ్యపడింది. ఆ తరువాత మాత్రమే వ్యవస్థాపరమైన, పాలనాపరమైన మార్పులు వచ్చాయి. మాతృభాషలోనే విద్య అనేది చాలా మంచి, సహేతుకమైన విధానం. నూతన విద్యా విధానం (NEP)లో ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టింది. కానీ తమ పిల్లలకు మాతృభాషలోనే విద్యాబోధనను తల్లిదండ్రులు అంగీకరిస్తారా? లేక మంచి ఉపాధి మార్గం, ఆర్థిక ప్రయోజనాల పేరున (వీరికి విద్యకంటే స్వయంచాలకత్వం, సృజనాత్మకత, ధైర్యం వంటి గుణాలు అవసరం) అర్థం లేని పోటీని ప్రోత్సహిస్తారా? అనేది ప్రశ్న. ప్రభుత్వం మాతృభాషా విధానాన్ని అమలు చేయాలని కోరే ముందు అసలు మనం కనీసం మన మాతృభాషలోనైనా సంతకం చేస్తున్నామా? మన ఇళ్లకు పెట్టుకుంటున్న పేర్లు మాతృభాషలోనే ఉంటున్నాయా? ఇళ్లలో జరిగే శుభకార్యాలకు పంచే ఆహ్వానపత్రాలు మన మాతృభాషలో ఉంటున్నాయా? అని చూసుకోవాలి. నూతన విద్యావిధానం వల్ల విద్యార్థులలో సాంస్కృతిక విలువలు, నైతికత, దేశభక్తి పెరగాలన్నది ఆకాంక్ష. కానీ తమ పిల్లలను పాఠశాలలకు, విశ్వవిద్యాలయాలకు పంపుతున్న తల్లిదండ్రులకు విద్య పరమ లక్ష్యం ఏమిటన్న విషయంలో అవగాహన ఉన్నదా? కేవలం నాలుగు గోడల మధ్యనే (క్లాస్ రూమ్) విద్యాబోధన పూర్తికాదు. 'సంస్కారయుతమైన' కుటుంబ వాతావరణం, కలిగించడంలో తల్లిదండ్రుల బాధ్యత, సామాజిక ప్రవర్తనను, క్రమశిక్షణను తీర్చిదిద్దే పండుగలు, ప్రముఖుల, నాయకుల వ్యవహారశైలి మొదలైనవి కూడా చాలా ముఖ్యం. వీటి గురించి మనం ఎంత శ్రద్ధ వహిస్తున్నాం? ఇవి లేకుండా కేవలం పాఠశాల, కళాశాల ద్వారా లభించే విద్య వల్ల ప్రయోజనం ఉండదు.

వైద్య రంగంలో కూడా ప్రభుత్వం మనకు అందుబాటులో ఉన్న అన్ని వైద్య విధానాలను ఒకచోట చేర్చి, ప్రజలకు చవకైనా వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని సంఘం కోరుతోంది. వ్యక్తిగత ఆరోగ్యం, సామాజిక పరిశుభ్రత (రోగాల బారిన పడకుండా ఉండటం) కోసం యోగా, ఇతర వ్యాయామ పద్ధతులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం తన పాత్రను కొనసాగించాలి. వీటివల్ల ఎలాంటి లాభాలు కలుగుతున్నాయో చెపుతున్న నిపుణులు చాల మందే ఉన్నారు. కానీ ప్రజలు తమ పాత పద్ధతులు, అలవాట్లను వదిలిపెట్టకపోతే ఎలాంటి విధానాన్ని, వ్యవస్థను ప్రవేశపెట్టినా ప్రయోజనం ఏమిటి?

మన రాజ్యాంగంలో రాజకీయ, ఆర్థిక సమానత్వానికి దారులు పడ్డాయి. కానీ సామాజిక సమానత్వం లేకుండా నిజమైన, శాశ్వతమైన మార్పు సాధ్యం కాదని డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ మనలను హెచ్చరించారు. దానితో ఆ తరువాత ఈ లక్ష్యాన్ని సాధించడానికి కొన్ని నిబంధనలు అమలుచేశారు. నిజానికి సామాజిక అసమానతకు మూలం మన మనసుల్లో, ఆలోచనల్లో, అలవాట్లలో ఉంది. అందరికీ దేవాలయ ప్రవేశం, నీరు పట్టుకునే ప్రదేశం, ఒకే శ్మశానం వంటివి సాధ్యపడనంతవరకు సామాజిక సమానత్వం కలగానే మిగిలిపోతుంది.

పాలనా వ్యవస్థ ద్వారా తీసుకురావాలనుకుంటున్న మార్పులు స్థిరంగా, వేగవంతంగా సాగాలంటే ముందుగా మనం ఆచరణలో పెట్టడంవలన వేగంగా మార్పు బలం పుంజుకుంటుంది. దానికి




స్థాయి రూపం ఏర్పడుతుంది. అలా జరగనప్పుడు మార్పు ఆగిపోతుంది లేదా కోరిన ఫలితాన్ని ఇవ్వదు. కాబట్టి వ్యక్తుల ఆలోచనలను తీర్చిదిద్దడం అత్యవసరం. అలాగే వినియోగవాదం, శోషణను తొలగించాలంటే అందుకు దారితీస్తున్న ఆలోచనా ధోరణిని మన నిత్య జీవితం నుండి, సమాజం నుండి సమూలంగా తొలగించాలి.

అధిక జనాభా కలిగిన భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అభివృద్ధి విధానాలు ఉపాధి కల్పన లక్ష్యంగా ఉండాలని కోరుకోవడం సహజం. అయితే ఉపాధి అంటే కేవలం ఉద్యోగాలు మాత్రమే కాదనే ఆలోచన సమాజంలో వ్యాపించి స్థిరపడాలి. ఏ పనీ తక్కువది కాదు, నీచమైనది కాదు. ఆర్థిక, మేధో రంగాల్లో పనులతోపాటు, కూలి పని కూడా సమానమైనదే, గౌరవనీయమైనదే. ఈ విషయాన్ని గుర్తించి మనం వ్యవహరించాలి. స్వావలంబనను, ఉపాధి కల్పనను పెంచే పనులను ప్రోత్సహించాలి. ప్రతి జిల్లాలో వికేంద్రీకృత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించడం, సొంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూడటం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటివి ప్రభుత్వం చేయాలని ఆశిస్తారు. అయితే సమాజంలో అంతర్గతంగా ఉన్న వ్యవస్థా నైపుణ్యం, శక్తి సేవా రంగంలో అద్భుతాలను సాధించగలదని కరోనా మహమ్మారి కాలంలో కార్యకర్తలు గుర్తించారు. ఆర్థిక రంగంలో కొన్ని సంస్థలు, చిన్న తరహా పరిశ్రమలు, కొందరు సంపన్నులు, వృత్తివిద్యా నిపుణులు, శిక్షకులు, స్థానిక స్వయంసేవకులు స్వదేశీ జాగరణ్ మంచ్‌తో కలిసి 275 జిల్లాల్లో ఉపాధి కల్పన ప్రాజెక్ట్‌లు ప్రారంభించారు. ఈ పని ఇప్పుడే ప్రారంభమయింది కాబట్టి ఫలితాలు రావడానికి కొంత సమయం పడుతుంది. కానీ ఈ ప్రాజెక్ట్‌ల వల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నారు.




వివిధ కార్యక్రమాలలో, రంగాల్లో సమాజ పాత్ర గురించి మాట్లాడుతున్నామంటే ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యతా లేదని చెపుతున్నట్లు కాదు. కేవలం జాతీయాభివృద్ధిలో ప్రజల పాత్ర కూడా చాలా ముఖ్యమైనదని గుర్తుచేయడం మాత్రమే. మన దేశ జనాభా చాలా ఎక్కువ. అది యదార్థమైన విషయం. నేడు జనాభా గురించి రెండు రకాలుగా అంచనా వేస్తున్నారు. జనాభా పెరిగితే ఎక్కువ వనరులు అవసరమవుతాయి. అందువల్ల జనాభా భారం అవుతుంది. కాబట్టి జనాభా నియంత్రణను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రచిస్తున్నారు. జనాభా విషయంలో మరో దృష్టికోణం కూడా ఉంది. దాని ప్రకారం జనాభాను ఆస్తిగా, బలంగా పరిగణిస్తారు. ఎక్కువమందికి తగిన శిక్షణనిచ్చి వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకోవాలి. ప్రపంచ జనాభా చిత్రాన్ని గమనిస్తే మనకు కొన్ని విషయాలు బోధపడతాయి. అలా కాకుండా మన దేశ జనాభాని మాత్రమే చూస్తే మన ఆలోచనలు మరోలా ఉంటాయి. ఇటీవల వరకు జనాభా నియంత్రణ విధానాన్ని అవలంబించిన చైనా ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తోంది. జాతీయ ప్రయోజనాలు, మన ఆలోచనలే జనాభా విధానాన్ని ప్రభావితం చేస్తాయి, నిర్ణయిస్తాయి. నేడు మనది యువ దేశం. ఇక్కడ నుంచి 50 ఏళ్ల తరువాత నేటి యువతే వృద్ధులవుతారు. వారి యోగక్షేమాలు చూసుకునేందుకు అప్పటికి యువ జనాభా ఎంత ఉండాలనే అంచనా మనకు ఉండాలి. ప్రజలు దేశం కోసం పనిచేయడంతోపాటు కుటుంబ, సమాజ పరంపరను కొనసాగిస్తారు.


ఒక కుటుంబంలో పిల్లల సంఖ్య ఎంత ఉండాలన్నది తల్లి ఆరోగ్యం, విద్యావకాశాలు, ఆర్థిక స్థితిగతులు, వ్యక్తిగత ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. అలాగే కుటుంబ అవసరాలను బట్టి కూడా మారుతుంటుంది. జనాభా పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

కనుక మొత్తంగా చెప్పాలంటే ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకుని జనాభా విధానాన్ని రూపొందించుకోవాలి. ఆ విధానం అందరికీ వర్తించేదై ఉండాలి. ఆ విధానాన్ని తు.చ. తప్పక పాటించాలనే సంసిద్ధతను, ఆలోచనను కలిగించడానికి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. అప్పుడు మాత్రమే జనాభా నియంత్రణకు సంబంధించిన నిబంధనలు ఫలితాన్నిస్తాయి.

వివిధ వర్గాల ప్రతినిధులతో సంప్రదించిన తరువాత ప్రభుత్వం 2000 సంవత్సరంలో జనాభా విధానాన్ని రూపొందించింది. 2.1 స్థూల జనన రేటు (TFR) సాధించాలన్నది ఆ విధానపు ప్రధాన లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి NFHS సంస్థ నివేదికను ప్రచురిస్తుంది. అలాగే 2022లో సంస్థ ఒక నివేదికను వెలువరించింది. దాని ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ కృషి, సామాజిక అవగాహన వల్ల జనన రేటు లక్షిత 2.1 శాతం కంటే మరింత తగ్గి 2.0 శాతానికి పడిపోయిందని తేలింది. జనాభా నియంత్రణ, ప్రజా అవగాహనతో పాటు ఇప్పుడు మరో రెండు విషయాలపై దృష్టి సారించవలసి ఉంది. అతి చిన్న కుటుంబాల మూలంగా చిన్న పిల్లల మనోవికాసంపై ప్రభావం పడటమేకాక కుటుంబాలలో అభద్రత, సామాజిక ఉద్రిక్తతలు, ఒంటరితనం వంటి సమస్యలు పెరగడంతోపాటు ఇతరులతో మాట్లాడే పద్ధతి, వ్యవహరించే తీరు, నిరహంకార భావన వంటి సామాజిక అంశాలపై శిక్షణ లభించడం లేదని సామాజిక శాస్త్రవేత్తలు, మానసిక నిపుణులు భావిస్తున్నారు. ఈ సమస్యలు మన సమాజానికి మూలమైన 'కుటుంబ వ్యవస్థ'కే సవాలుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనాభా సంతులనం దెబ్బతినడం అనే మరొక సమస్య కూడా ఎదురవుతోంది. సరిగా ఇదే సమస్య 75 సంవత్సరాల క్రితం మనం ఎదుర్కొన్నాం. 21వ శతాబ్దంలో కొత్తగా అస్తిత్వంలోకి వచ్చిన తూర్పు తైమూర్, దక్షిణ సూడాన్, కొసావోలు జనాభా సంతులనం దెబ్బ తినడం వల్ల ఇండోనేషియా, సూడాన్, సెర్బియాల నుండి ఏర్పడినవే. జనాభా అసంతులనం వల్ల భౌగోళిక సరిహద్దులు కూడా మారిపోతాయి. వివిధ సమూహాలలో జనాభా పెరుగుదల రేటు వేరువేరుగా ఉండడం, బలవంతపు మతమార్పిడులు, చొరబాటులు వంటివి ఈ అసంతులనానికి ప్రధాన కారణాలు. వీటిని సరిచేయాలి. జనాభా నియంత్రణ, మతపరమైన జనసంఖ్యలో సంతులనం వంటివి చాలా ముఖ్యమైన



KAPSTON
SERVICES LIMITED
GENERAL STAFFING
SECURITY
NAPS
HOUSE KEEPING
Yes
We do
PERMANENT HIRING
ENGINEERING
HTD
IT STAFFING
Facilitating
Talent
to Empower
Business
KAPSTON SERVICES LIMITED
(Formerly known as Kapston Facilities Management Limited)
Website: www.kapstonservices.com
REGISTERED OFFICE: # 287, MIG – 2, IX Phase, KPHB, Hyderabad, Telangana - 500 072
CORPORATE OFFICE: Plot # 75, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana - 500034
Control Room: +91 96 4050 4050 (24X7) Email: info@kapstonservices.com




విషయాలు. వీటిని నిర్లక్ష్యం చేయకూడదు.

ప్రజాస్వామ్యంలో ప్రజల సహకారానికి ఉండే విలువ సుప్రసిద్ధం. నియమపాలన, అంగీకారంతో పాటు లక్ష్య ప్రాప్తి ఈ సహకారం వల్లనే సాధ్యపడుతుంది. త్వరిత లాభాన్ని చేకూర్చే నియమాలు, వ్యక్తిగత లాభాన్ని అందించేవి ఏమిటన్నది విడిగా ఎవరికీ చెప్పనక్కరలేదు. కానీ దేశానికి సంబంధించిన విషయాలలో లేదా బలహీన వర్గాలకు సంబంధించిన విషయాలలో ప్రతి ఒక్కరూ స్వీయప్రయోజనాలను వదులుకోవాలి. అందుకోసం సమాజం తన స్వాభిమానాన్ని నిరంతరం నిలుపుకోవాలి.

ఈ స్వాభిమానమే మనల్ని కలిపి ఉంచుతుంది. ఎందుకంటే మన పూర్వీకులు అనుభవించిన సత్యమిదే. "ఇప్పటివరకు ఏదైతే జరిగిందో, ఇక ముందు ఏదైతే జరగబోతోందో అంతా ఇందులోంచే జరుగుతుంది" (సర్వం యద్భూతం యచ్చ భవ్యం) అనేది సనాతన, సార్వకాలిక సత్యం. వ్యక్తిగతమైన ప్రత్యేకతల్ని నిలుపుకుంటూనే భిన్నత్వాన్ని గౌరవించడం భారత్ ప్రపంచానికి ఇచ్చే పాఠం. అందరూ ఒకటే కనుక అందరూ కలసి పని చేయాలి. మన ఆచార పద్ధతులలో తేడాలు మనల్ని వేరు చెయ్యవు. సత్యం, కరుణ, అంతర–బాహ్య శుభ్రత, ముక్తి అనే ఈ నాలుగు సూత్రాలు అన్ని పంథాల వారికి ఒకటే. వివిధత్వాన్ని కాపాడుతూనే వాటి వికాసానికి తోడ్పడుతుంది, వాటిని కలిపి ఉంచుతుంది. దీన్నే మనం ధర్మం అంటాం. దీని మీద ఆధారపడిన మన సంస్కృతి మనల్ని ఏకం చేసి ప్రపంచాన్ని కుటుంబంగా చూసే స్ఫూర్తిని అందిస్తుంది. ప్రపంచానికి సాంస్కృతిక సామరస్యం, నమ్మకం, శాంతియుత వాతావరణాన్ని అందిస్తుంది. 'వసుధైక కుటుంబకం', 'విశ్వం భవత్యేకం నీడమ్' అనే భావనలు మనకు స్ఫూర్తినందిస్తాయి.

మన జాతి జీవనం అనాదిగా ఇదే లక్ష్యంతో, ఇదే పద్ధతిలో సాగుతూ వచ్చింది. కాల గమనంలో పద్ధతి, మార్గం, శైలి మారాయి కానీ మూల సిద్ధాంతం, లక్ష్యాలు, గమ్యం అలాగే ఉన్నాయి. ఈ యాత్రలో ప్రగతి ఎందరో కర్మయోగుల ధైర్యం, త్యాగం, కృషితో పాటు జ్ఞానుల కఠోర తపస్సు వలనే సాధ్యమైంది. మన జీవితాలలో వారిని అనుసరించడం చాలా ముఖ్యమని భావించాలి. వాళ్లు మనకు గర్వకారణం. మన పూర్వీకులు మన ఏకాత్మతకు మరొక ఆధారం.

వాళ్లు మన మాతృభూమి గురించి విజయ గీతికలు ఆలపించారు. వాళ్లు అనాదిగా వివిధత్వాన్ని గౌరవిస్తూ కలిసి పని చేసే గుణాన్ని మనకి అలవాటు చేశారు. బాహ్యమైన ఆనందాలకు పరిమితమవకుండా ఆత్మ సాక్షాత్కారానికి, ఆత్మజ్ఞానం కోసం




**సంఘంపట్ల అనుకూలత, ప్రేమ, విశ్వాసం పెరిగినప్పుడు 'హిందూ రాష్ట్ర' భావన కూడా ప్రాధాన్యం సంతరించుకుంటుంది. చాలామంది హిందూరాష్ట్ర భావనను అంగీకరించినా 'హిందూ' అనే పదాన్ని వ్యతిరేకించి వేరే పదాలు వాడేందుకు మొగ్గుచూపుతున్నారు. మాకు దీనితో ఎటువంటి ఇబ్బంది లేదు.**

మేధోమథనం చేశారు. ప్రపంచం మొత్తాన్ని తమ కుటుంబంగా భావించి జ్ఞానాన్ని, శాస్త్రాన్ని, సంస్కృతిని, వ్యవహారాన్ని అందించారు. ఇదంతా మన మాతృభూమి భారత్ వల్లనే సాధ్యమైంది. అనాదిగా జీవనదులతో, ప్రకృతి వైభవంతో, మలయ మారుతాలతో, సహజ సరిహద్దులతో భారతమాత మనల్ని పోషించి, రక్షించి నిలబెట్టింది. మన అఖండ మాతృభూమి పట్ల అపరిమిత భక్తి, శ్రద్ధ మన జాతీయతకు మూలం.

అనాదిగా భౌగోళిక, భాష, మత, వ్యావహారిక, సామాజిక, రాజకీయ పద్ధతులలో తేడాలున్నప్పటికీ ఒక సమాజంగా, సంస్కృతిగా, రాష్ట్రంగా మన జీవన విధానం అప్రతిహతంగా సాగుతూ వచ్చింది. ఇందులో సకల వైవిధ్యానికీ స్థానం, గౌరవం, రక్షణ, ప్రగతి ఉన్నాయి. సంకుచితత్వం, అతివాదం, దూకుడు తనం, స్వార్థం వంటివి తప్ప ఇంకేవీ వదులు కోవాల్సిన అవసరం లేదు. సత్యం, కరుణ, అంతర– బాహ్యశుభ్రత, నియమిత సాధన మొదలైన వాటి కంటే ఇక్కడ ఏది తప్పనిసరి కాదు. భారత్ పట్ల భక్తి, మన పూర్వీకుల స్ఫూర్తి, మన గొప్ప సంస్కృతి– ఈ మూడే మన గమనాన్ని నిర్దేశిస్తాయి. ఆ దారిలో మనం ప్రేమ, సౌభ్రాత్రాలతో సాగాలి. ఇదే మన స్వాభిమానం, మన రాష్ట్ర ధర్మం.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఈ ఉద్దేశంతో సమాజానికి పిలుపునిస్తుంది. ఈనాడు సమాజం ఈ పిలుపును అందుకునేందుకు సిద్ధంగా ఉందని సంఘం భావిస్తోంది. సంఘానికి వ్యతిరేకంగా అజ్ఞానంతో, భయంతో, స్వార్థంతో, ఉద్దేశపూర్వకంగా చేసిన అసత్యప్రచారం ఈనాడు నిలబడదు. దీనికి కారణం సంఘం భౌగోళికంగా, సామాజికంగా వ్యాపించడమంటే సంఘ శక్తిపెరగడం. ప్రపంచంలో వినిపించాల్సిన ఒక విచిత్రమైన సత్యమిది. సత్యానికి కూడా శక్తి కావాలి. ప్రపంచంలో రాక్షసశక్తులు కూడా ఉన్నాయి. వాటి నుండి తమను తాము రక్షించుకుంటూ ఇతరులను కాపాడేందుకు సజ్జన శక్తికి సామూహిక బలం అవసరం. పైన చెప్పిన రాష్ట్ర భావనను వ్యాపింప చేసేందుకు, సమాజం మొత్తాన్ని ఒక సామూహిక శక్తిగా నిలబెట్టేందుకు సంఘం పని చేస్తుంది. పైన చెప్పిన ఆలోచనే హిందూ రాష్ట్ర కల్పన, అదే నిజం కూడాను. అందువల్లనే ఇది హిందూ సంఘటనా కార్యం. ఎవరిని వ్యతిరేకించకుండా, ఈ భావనను అంగీకరించే వారందరినీ సంఘం కలుపుతుంది. అంటే హిందూ ధర్మం, సంస్కృతి, సమాజ రక్షణ, హిందూరాష్ట్ర సర్వాంగీణ ఉన్నతి కోసం కలుపుతుందన్నమాట.

సంఘంపట్ల అనుకూలత, ప్రేమ, విశ్వాసం పెరిగినప్పుడు 'హిందూరాష్ట్ర' భావన కూడా ప్రాధాన్యం సంతరించుకుంటుంది. చాలామంది హిందూ రాష్ట్ర భావనను అంగీకరించినా 'హిందూ' అనే పదాన్ని వ్యతిరేకించి వేరే పదాలు వాడేందుకు మొగ్గుచూపుతున్నారు. మాకు దీనితో ఎటువంటి ఇబ్బంది లేదు. భావ స్పష్టత కోసం మాత్రమే హిందూ అనే పదాన్ని ఉపయోగిస్తాం.

హిందువులు సంఘటితం కావడంవల్ల లేదా మా వల్ల(ఆర్ఎస్ఎస్) హాని ఉందని మైనారిటీలుగా పిలుస్తున్న కొందరిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎటువంటి హాని గతంలో జరగలేదు, ఇక ముందు జరగదు. ఇది హిందువుల పద్ధతి లేదా సంఘ పద్ధతి కాదని చరిత్ర సాక్ష్యం చెప్తోంది. అన్యాయం, శత్రుత్వం, అరాచకం, దౌర్జన్యం, ద్వేషం నుంచి స్వీయరక్షణ, స్వబంధు రక్షణ అనేది ప్రతి ఒక్కరి కర్తవ్యం అవుతుంది. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. సంఘం సౌభ్రాత్రం, శాంతి, సౌభాగ్యాల కోసం నిలబడాలని దృఢంగా సంకల్పించుకుంది.

ఇటువంటి కొన్ని అనుమానాలతో మైనారిటీ


SERVO
WORLD-CLASS LUBRICANTS
THE SCIENCE OF EXTREME
XTRA PERFORMANCE FOR YOUR RIDE.
PUTTING INNOVATION IN MOTION WITH THE NEW
SERVO 4T XTRA
• Meets BS VI Requirements
• Increased drain interval up to 6000 km*
• Meets requirements of API SN
• Keeps engine clean every time
*Under standard operating conditions
3P TECH ADVANCED
POWER. PICKUP. PERFORMANCE.
cx.indianoil.in | IndianOilCorpLimited | IndianOil

లుగా పేర్కొనే సమూహాల నుంచి కొందరు పెద్ద మనుషులు మమ్మల్ని కలుస్తున్నారు. సంఘ అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఇలాంటి భావన డాక్టర్‌జీ కాలం నుండే ఉంది. కానీ ప్రత్యక్షంగా ద్వితీయ సర్ సంఘచాలక్ శ్రీ గురూజీతో డాక్టర్ జిలానీ కలిసినప్పటి నుండి ప్రారంభమైంది. ఇక ముందు కూడా జరుపుతారు. భరతవర్షం పురాతనమైన రాష్ట్రం, ఒకే రాష్ట్రం. ఈ ఆచారాన్ని నిలబెట్టేందుకు మనం మన ప్రత్యేకతల్ని పాటిస్తూనే, పరస్పరం ప్రేమ, గౌరవం, శాంతితో జీవిస్తూ దేశసేవకు పాటుపడాలి. సుఖదుఃఖాలలో కలసి ఉండాలి, దేశాన్ని అర్థం చేసుకోవాలి, గౌరవించాలి, దేశం కోసం జీవించాలి. జాతీయ ఏకాత్మతకు, సామరస్యానికి సంఘ ఆలోచన ఇది. ఇంతకుమించి సంఘానికి



ఎటువంటి ఉద్దేశం, స్వార్థ ప్రయోజనం లేవు.

సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మధ్య ఉదయపూర్‌లో, అలాగే మరికొన్నిచోట్ల భయానకమైన ఘటనలు జరిగాయి. సమాజం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చాలామంది ఆగ్రహం చెందారు, బాధపడ్డారు. ఇటువంటివి మరలా జరగకుండా జాగ్రత్త వహించాలి. ఒక వర్గం మొత్తం వీటికి కారణమని భావించడం సరియైనది కాదు. ఉదయ పూర్ ఘటన తరవాత ముస్లిం సామాజిక వర్గం నుంచే కొందరు ప్రముఖులు దానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు. ఈ ప్రతిస్పందన ఆ వర్గంలో ఒక చిన్న సమూహం నుంచి కాక మొత్తం ముస్లిం సమాజం నుంచి రావాలి. అలా స్పందిం చడం వారి స్వభావం కావాలి. తప్పు చేసినవాడు హిందువు అయినప్పటికీ హిందూ సమాజం సహజంగా తమ నిరసనని, తీవ్ర ప్రతిస్పందనని తెలుపుతుంది.

కారణాలు ఎంత తీవ్రమైనవైనప్పటికీ నిరసనలు చట్టరీత్యా రాజ్యాంగ పరిధిలోనే జరగాలి. మన సమాజం ఐక్యం కావాలి, విచ్ఛిన్నం కాకూడదు. మాట, వ్యవహారంలో పరస్పర సహకార భావన ఉండాలి. వివేకంతో, విచక్షణతో మాట్లాడాలి. మేము ప్రత్యేకంగా కనపడుతాం కాబట్టి మేము వేరు, మేము విడిపోతాం. మేము ఈ దేశంలో ఉండం, ఈ జీవన విధానం, ఆలోచనలు, అస్తిత్వాన్ని అంగీకరించం అనే ధోరణివల్ల 'సోదరులు విడిపోయారు, దేశం ముక్కలయ్యింది, శ్రద్ధా కేంద్రాలు ధ్వంసమయ్యాయి'. ఈ విషపూరిత విభజన వల్ల ఎవరూ సంతోషంగా లేరు. మనం భారతీయులం, ఇక్కడి పూర్వికులకు, సంస్కృతికి వారసులం, మనది ఒకే సమాజం, ఒకే జాతి అనే భావనే మన ఏకైక రక్షణ కవచం. ఇదే మన తారక మంత్రం.

మనం స్వాతంత్ర్యం సాధించుకొని 75 ఏళ్లు పూర్తవుతున్నాయి. దేశ పునరుత్థానం కోసం మనల్ని భారత మాతకు అంకితం చేసుకొమ్మని స్వామి వివేకానంద పిలుపునిచ్చారు. మొదటి స్వాతంత్ర్య దినం నాడు యోగి అరవిందులు భారతీయులందరికి సందేశాన్నిచ్చారు. అది వారి జన్మదినం కూడా. ఆ సందేశంలో వారు ఐదు రకాల ఆకాంక్షలను వెలిబుచ్చారు.

1. స్వాతంత్ర్య, అఖండ, ఏకాత్మ భారత్. 2. రాజ్యాంగ ప్రక్రియ ద్వారా సంస్థానాలన్నిటి విలీనం వారు కోరుకున్నారు. కానీ హిందూ, ముస్లిం ఐక్యత బలోపేతం కావడానికి బదులుగా దేశ విభజన మూలంగా రాజకీయంగా భారత్, పాకిస్తాన్ దేశాలు ఏర్పడి హిందువులు ముస్లింల మధ్య దూరం పెంచింది. ఇది పొరపాటు. ఏదో విధంగా తొలగిపోవాలి. లేకుంటే భారతదేశం శాంతి, ప్రగతికి దూరమై ప్రపంచం పట్ల భారత్ పోషించాల్సిన పాత్రకు అడ్డంకులు ఏర్పడతాయని వారు ఆందోళన చెందారు. కాబట్టి ఎలాగైనా విభజన పరిసమాప్తం కావాలని, అఖండ భారత్ తిరిగి ఏర్పడాలని కోరుకున్నారు. 3. ఆసియా దేశాల స్వాతంత్ర్యం, ప్రపంచ సమైక్యత, భారత ఆధ్యాత్మిక చైతన్యం అనే బహుమతిని ప్రపంచానికి అందివ్వాలి. మానవుని ఉన్నత ఆధ్యాత్మిక ప్రగతి వంటి తన కలలను నెరవేర్చడంలో భారతదేశానిది ముఖ్య పాత్ర అని వారు భావించారు. 4. ప్రపంచాన్ని ఒకటిగా చేయాలని వారు కోరుకున్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. ఇది మంచి పరిణామమే. ఐక్యరాజ్యసమితి న్యాయ బద్ధంగా వ్యవహరించాల్సిందే. అయితే ఈ వ్యవస్థను పటిష్టం చేయడంలో భారతదేశం ముఖ్యమైన పాత్ర పోషించాలని కోరుకున్నారు. 5. భారత ఆధ్యాత్మికత ప్రపంచమంతా వ్యాపించాలి. మానవత్వం ఉన్నతంగా ఎదగడానికి ఈ ఆధ్యాత్మికత ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు.

**అందుకని యోగి అరవిందులు సేవ అనే పద్ధతిని, కార్యాచరణ మార్గాన్ని చూపారు:**

దేశ చరిత్రలో కొన్నిసార్లు ఒక పని, ఒక లక్ష్యం కోసం ఇతరమైనవి, అవి ఎంత ఉన్నతమైనవైనా, త్యజించాలి. అటువంటి సమయం ఇప్పుడు ఆసన్నమైంది. మన మాతృభూమి సేవ కన్నా ఏదీ ముఖ్యం కాదు. అన్నీ అటు వైపే సాగాలి. చదువుకుంటే దేశం కోసం చదువుకోవాలి. శరీరాన్ని, మనస్సుని, ఆత్మని దేశసేవ కోసం సిద్ధం చేయాలి. జీవితాన్ని దేశం కోసం గడపాలి. విదేశాలకు వెళ్లి జ్ఞానాన్ని సంపాదించి తెచ్చి దేశసేవ చేయాలి. అందు కోసం వెళ్లాలి. దేశం సుభిక్షమయ్యేట్టు పనిచెయ్యాలి. దేశం సుఖపడేట్టు కష్టపడు. అన్ని విషయాలు ఈ ఒక్క సలహాలోనే ఉన్నాయి.

ఈ సందేశం ఈనాటికీ మనకు ఆచరణీయం–

***గాఁవ్ గాఁవ్ మే సజ్జన్ శక్తి । రోమ్ రోమ్ మే భారత్ భక్తి ॥***
***యహీ విజయ్ కా మహా మంత్ర హై ।***
***దశో దిశా సే కరే ప్రయాణ్ ।***
***జై జై మేరా దేశ్ మహాన్ ॥***

అని యోగి అరవిందులు అన్నారు.

ఈ కర్తవ్య మార్గంలో స్వయంసేవకులు ముందుకు సాగాలి. అప్పుడు సమాజం కూడా మనతో సాగుతుంది. అందరూ కలిసి నడుస్తే పరమ వైభవ భారత్ విశ్వగురువుగా ఎదుగగలదు.

# AMRUTANJAN BRAND MANIFESTO

Amrutanjan

- We stand for individual and family well being.
- Our expertise lies in combining science with naturalness and we have been honing this since 1893.
- We are committed to creating offerings which help people get rid of pain.
- Our products will be efficacious in providing the relief which our consumers seek.
- We endeavour to delight our customers through the experience we provide.
- The products we make are pure and natural.
- We are against using chemicals like Diclofenac which are harmful and have side effects which impact the larger environment as well.
- We will stay loyal to our roots of Ayurveda, Naturalness and usage of herbs in our products.




# శూన్యం విలువ అనన్యం





డా. ప్రఖ్య సత్యనారాయణ శర్మ
అసిస్టెంట్ ప్రొఫెసర్, గణిత శాఖ,
కె.బి.ఎన్ కళాశాల, విజయవాడ.

'ఆర్యభట్టు సున్నాను కనుగొన్నాడు' అని ఉపాధ్యాయుడు చెప్పాడు. 'ఆర్యభట్టు సున్నాని కనిపెడితే అంతకుముందు, కౌరవులు వందమంది అని ఎలా లెక్కపెట్టారు?' అని అడిగాడు పిల్లవాడు. జవాబు చెప్పలేక గురువు కనుక్కునేందుకు వెళ్లి తిరిగి రాలేదు. ఇది కొంతకాలం క్రితం వాట్సప్, ఫేస్‌బుక్‌లలో బాగా ప్రచారంలో ఉన్న కొన్ని సందేశాల సారాంశం. ఇది కేవలం సరదా కోసమా? మొదటగా పంపిన వారి సందేహమా? ఉపాధ్యాయులకు జవాబు తెలియదా? పిల్లవాని తెలివా? ఉపాధ్యాయుని సంసిద్ధతా లోపమా? భారతీయమైన అంశాల పట్ల అవగాహనా రాహిత్యమా? లేదా అపహాస్యమా? ఇలా ఎన్నో ప్రశ్నలకు అవకాశం ఇస్తుంది. సన్ ఆఫ్ సత్యమూర్తి 'ఆర్యభట్టు గారు కనిపెట్టిన జీరో నీ నడుమా' అని సుబ్బలక్ష్మిని పొగిడితే బాగానే ఉంది కానీ, ఇంతకీ జీరోని కనిపెట్టింది ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం వెదకాలి. అనేక పుస్తకాలు, కొన్ని ప్రామాణికంగా భావించేవి కూడా సున్నాను కనిపెట్టింది ఆర్యభట్టునే చెప్తున్నాయి. కొన్నిచోట్ల బ్రహ్మగుప్త అని రాశారు. ఎవరు కనిపెట్టారో, ఆ కథ ఏమిటో తెలుసుకుందాం.





**పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే।**
**పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణ మేవావశిష్యతే ॥**

అనే ఉపనిషత్ శ్లోకం బ్రహ్మతత్త్వ ప్రతిపాదనమే కాక శూన్యాన్ని, అనంతాన్ని తెలియజేస్తాయని పండితుల అభిప్రాయం. హంసోపనిషత్ వాక్యమైన "న కర్మణా వర్ధతే నోకనియాన్" శూన్యాన్ని ఏ సంస్కారం చేసినా పెరుగదు, తరుగదు అని తెలియ జేస్తుంది. రుగ్వేదం, మండలం రెండులోని 'ఆవిం శత్యా త్రింశత్యా యాహ్యార్వాండా చత్వారింశతా...' అనే మంత్రం 20తో ప్రారంభించి 10 గుణిజాలను 100వరకు ప్రస్తావించింది. ఉదాహరణకు చత్వారి(4), ఇంశత్(10) వాటి లబ్ధం 4x10 అనగా 40 ను సూచిస్తుంది. 'ఏకంచ దశచ శతంచ, శతంచ సహస్రంచ' అనే యజుర్వేద (అధ్యాయం17) శ్లోకం 10 గుణిజాలను $10^7$వరకు ఇచ్చింది. అగ్నిని సంబోధిస్తూ మేధాతిథి పేర్కొన్న సంఖ్యల పట్టిక, ఏక (1) నుండి పరార్ధ వరకు ($10^7$)వరకు ఉంది. ఇది ప్రపంచంలోనే అప్పటివరకు పేర్కొన్న వాటిలో అతిపెద్దది, పురాతనమైనది. ఇలా అతి పెద్ద సంఖ్య లను స్థాన విలువల ప్రాముఖ్యత తెలియకుండా రాయడం సాధ్యం కాదు. మన దేశంలో వేదకాలం నుండి దశాంశ సంఖ్యల ప్రస్తావన ఉంది. అయితే సున్నాను వారు లెక్కించలేదు. ఎందుకంటే లెక్క 'ఒకటి'తో ప్రారంభమవుతుంది. మరి సున్న ఎప్పుడు సంఖ్యలలో చేరింది?

2


'అవిద్యం జీవనం శూన్యం' అనేది ఒక సనాతన భారతీయ సూక్తి. విద్య లేనిదే జీవితం సున్న అనటంలో సాంకేతికంగా సున్నా భావన, వినియోగం తెలుస్తోంది. అప్పటికి సున్నకు గణిత భావన ఉన్నదని చెప్పలేం. పూర్వ సామాన్య శకం (BC) 500 నాటి ప్రసిద్ధ వైయాకరణి పాణిని తన 'అష్టాధ్యాయి'లో అక్షరాల స్థాన విశ్లేషణలో 'శూన్యం'ను గణిత భావనలో వినియోగించినట్లు యం.డి.పండిత్ అభిప్రాయపడ్డాడు. 'లోప' అనే పాణినీయ భావన సున్నకు సంబంధించి గణితీయమే నని, అయితే స్థాన విలువల పెంపునకు ఇది వర్తించదని అన్నాడు. పూ.సా.శ రెండవ శతాబ్దం నాటి పింగళ అను ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త, తన ఛందశ్శాస్త్రంలో 2ల లెక్కించడానికి 'రూపే శూన్యం' అను సూత్రాన్ని, నాలుగు సూత్రాల వరసలో ఇచ్చాడు. ఒకటిని ఘాతం నుండి తీసివేసేటప్పుడు సున్నను ఉంచాలి అనేది ఆ సందర్భంలోని భావం. దీనినిబట్టి ఆ కాలంలో సున్నకు ఒక గుర్తు ఉండేదని తెలుస్తోంది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం భద్రబాహు (పూ.సా.శ 300) బిందువును సూచించడానికి వాడిన పదం 'ఖబుగ' శూన్యాన్ని తెలియజేస్తుంది. అనుయోగ సూత్రం (పూ.సా.శ 100) స్థాన విలువలకు సంబంధించిన సాహిత్య ఆధారాలను ఇస్తోంది. సున్నను ఉపయోగించి స్థాన విలువల వ్యవస్థను కుందదికుంద (పూ.సా.శ 100) గ్రంథాలలో చూడవచ్చు. అయితే సున్నను ఏ గుర్తుతో సూచించేవారో తెలియదు.

'విషయాలు వాటి స్థానాలను అనుసరించి చెబుతారు" అని స్పష్టం చేస్తూ, బంకమన్నుతో చేసిన 'లెక్కించు ముక్కలు' వివిధ స్థానాల వరుసలో ఉంచి ఖాళీలను 'ఖాళీ గొయ్యి' రూపంలోని గుండ్రని ముక్కలు సున్నాను సూచించేలా సంఖ్యల్ని చూపే ఉదాహరణలను వసుమిత్ర (సా.శ 1వ శతాబ్దం) ఇచ్చాడు. బక్షాలి వ్రాతప్రతి (సా.శ 200) సున్నను బిందువు లేదా చిన్న వృత్తంగా చూపింది. దొరికిన ఆధారాల్లో సున్నను రాతపూర్వకంగా వృత్తంగా చూపిన వాటిల్లో ఇదే మొదటిది. సా.శ 400కు పూర్వంగా భావించే వ్యాస భాష్యంలో దశాంశ



Sree Vaishnavi Hero
WARANGAL
అద్భుతమైన స్టైల్
అసమానమైన టెక్నాలజీ
GLAMOUR XTEC
LEAD THE GAME
LED HEADLAMP
NAVIGATION ASSIST
SIDE STAND ENGINE CUT-OFF
BLUETOOTH CONNECT
BUILT-IN MOBILE CHARGER
0%
2022లో కొనండి, 2023లో చెల్లించండి
₹3000/-
₹9999/-
₹82,888/-
Sree Vaishnavi Hero
Nakkalagutta | Hanamkonda | Warangal
Call us : 92899 22498, 99493 12348, 83094 93414





స్థానాలకు సంబంధించి చాలా కుతూహలం కలిగించే ఉదాహరణ ఉంది. అది 'యథా ఏక రేఖా శతస్థానే శతం, దశస్థానే దశ, ఏకాం చైకస్థానే' అనగా 'ఏ విధంగా ఒకే గీత (1 అనే సంజ్ఞ) వందల స్థానంలో 100 ని, పదుల స్థానంలో 10 ని, ఒకట్ల స్థానంలో 1 ని సూచిస్తుందో.....'' అని స్పష్టంగా ఉంది. శారీరక భాష్య (శంకరాచార్య) 'గీత అదే అయినప్పటికీ అది ఉండే స్థానం మార్పును బట్టి ఒకటి, పది, వంద, వేయి.... ఇలా విలువను పొందుతుంది' అని వివరించింది.

3


అగ్ని పురాణం, విష్ణు, వాయు పురాణాలు కూడా సంఖ్యల స్థాన విలువల ప్రస్తావన చేశాయి. ఇవి గణిత ప్రధాన గ్రంథాలు కావు. అయినా గణితం సాహిత్యంలో ఉపమానాలకు, ఉదాహరణలకు ఉపయోగపడింది. సుబంధు (సా.శ 385-465 మధ్యకాలం) తన 'వాసవదత్త' కావ్యంలో 'చీకటి అనే సిరా పూసిన ఆకాశమనే చర్మం పైన, చంద్రుడనే సుద్దముక్కతో విధాత విశ్వాన్ని లెక్క పెడుతున్నాడు. ఆ లెక్కలో సంసారం శూన్యం అని తేలింది. ఆ శూన్య బిందువులే నక్షత్రాలు (శూన్య బిందవ ఇవ నక్షత్రాణి)' అని వర్ణించాడు. ఆ కాలానికి సున్నను బిందువు లేదా చుక్కతో సూచించే వారని తెలుస్తోంది. సున్నతో స్థాన విలువలు, ప్రాథమిక ప్రక్రియలు చర్చించిన గణిత గ్రంథం ఆర్యభట్టీయం (సా.శ 499). సున్న స్థానాన్ని ఆర్యభట్ట 'ఖ'తో సూచించాడు. బ్రహ్మగుప్త(సా.శ 598) సున్నతో ప్రాథమిక ప్రక్రియలు నిర్వచించడంలో ప్రగతి సాధించాడు. కాని సున్నను సున్నచే భాగిస్తే సున్న వస్తుందని పొరపాటు పడ్డాడు. ఇతని గ్రంథం బ్రహ్మస్ఫుట సిద్ధాంతం అరబిక్ భాషలోకి సింధ్-హింద్‌గా అనువదింపబడి హిందూ దశాంశ సంఖ్యా మానం అరేబియాకు, తద్వారా యూరప్‌కు పరిచయమై విశ్వవ్యాపితమైంది. చరిత్రకారులు మొదటిలో ఇది అరబిక్ సంఖ్యామానంగా భావించినా, పరిశోధనలు హిందూ సంఖ్యామానంగా చూపాయి. విదేశీ పుస్తకాలు హిందూ సంఖ్యామానం అని చెప్తుంటే మన పుస్తకాలు ఇంకనూ హిందూ-అరబిక్ సంఖ్యామానం అని చెబుతున్నాయి. దశాంశ సంఖ్యామానాన్ని పూర్తిస్థాయిలో సా.శ. 1600 నుంచి మాత్రమే యూరప్ ఉపయోగించడం ప్రారంభించింది. 'శూన్య' అనే పదం అరబిక్‌లో 'సిఫర్' గాను, లాటిన్‌లో 'జెఫిరమ్'గాను, చివరకు ఇంగ్లీష్‌లో 'జీరో'గాను మారింది.

భాస్కరాచార్య (సా.శ.1114) సున్నతో భాగహారం అనంతం అని చెప్పడం విశేషం. దీనిని ఖహారం అని, అంకగణితంలో వాడకూడదని, బీజగణితంలో వాడవచ్చని స్పష్టం చేశాడు. సున్నను సున్నతో భాగించి భాగఫలం నిర్ణయించడంలో 'అవధి' భావన ఉపయోగించి ఉంటాడని పరిశోధకుల అభిప్రాయం. బాబిలోనియన్, మయాన్ నాగరికతలలో సున్న వినియోగానికి సంబంధించి కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. కాని సున్న సమగ్ర వికాసం, వినియోగం భారతీయమే. గణితానికి హిందువుల (భారతీయుల) సేవ సున్న అని వెక్కిరించినా, భారతీయ విజ్ఞానం అనే పుస్తకాలు బీరువాలో ఒక చిన్న అరలో ఉంచితే అక్కడ ఇంకా ఖాళీ ఉంటుంది అని మెకాలే హేళన చేసినా అది గతం. వర్తమానం ఏమిటి అనేది ముఖ్యం. అందుకు గణితాన్ని దాని చరిత్ర నుండి విడగొట్టే ఏ ప్రయత్నం చేయరాదు. జాతీయ విద్యా విధానం ద్వారా సరైన అడుగులు వేయాలి.



భాస్కరాచార్య (సా.శ.1114) సున్నతో భాగహారం అనంతం అని చెప్పడం విశేషం. దీనిని ఖహారం అని, అంకగణితంలో వాడకూడదని, బీజగణితంలో వాడవచ్చని స్పష్టం చేశాడు. సున్నను సున్నతో భాగించి భాగఫలం నిర్ణయించడంలో 'అవధి' భావన ఉపయోగించి ఉంటాడని పరిశోధకుల అభిప్రాయం. బాబిలోనియన్, మయాన్ నాగరికతలలో సున్న వినియోగానికి సంబంధించి కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. కాని సున్న సమగ్ర వికాసం, వినియోగం భారతీయమే.

# 0000000000000 అంతా సున్నాల మయమే!



O కి విలువెంత అని పంతుల్ని అడిగితే
సున్నాకి విలువేంటి? శూన్యం అంటాడు!

O లేకుండా
పంతులూ లేడు! ఏ పండితుడూ లేడు!
అంకెల దరిజేరి అది విలువలను పెంచు!
పదముల దరిజేరి పదార్థములనే కూర్చు!

సున్న పక్కన O చేరి సున్నం అయ్యే!
అన్న ప్రక్కన O చేరి అన్నం అయ్యే!
బియ్యం కూడా...

పది మధ్యలో దూరి
పందిగా మారె!
నది మధ్యలో దూకి
నందిగా మారె!

ప్రతి కొంపలోనూ
అది తిష్ట వేసింది!
O లేనట్టి సంసారమే లేదు!

కాంగిలోనూ దూరె!
దేశంలోనూ దూరె!
కమలంలోనూ దూరే !
అది రాజకీయం కూడా నడుపుచుండె!
పంచాయతీ నుండి పార్లమెంటు వరకూ
అది మెంబరై ఉండు!

గుండు సున్న
అని ఎగతాళి!

ఆరంభము న O! అంతము నందు O!
జననంలో O!
మరణంలో O!
శూన్యంలో O! అనంతములో O!

ఇందూ, అందూ
అను సందేహమేల!
అండ, పిండ, బ్రహ్మాండములలో O!

సత్యం,
శివం,
సుందరం
అన్నింటిలోనూ అది అలరారుతోంది!

O తోటే ఉంది
అందం! ఆనందం!
జీవితంలో చివరికి మిగిలేది O!

గోవిందా! ముకుందా! శంభో! శంకరా!
సున్నాలు గలవే అన్నీ!
కొండల !
వెంకట !
తిరుపతిలో ఎక్కు ప్రతి కొండలోనూ O!
తిరిగి దిగి వచ్చు ప్రతి గుండులోనూ O!

ఇంత మహిమ గల O –
మరి గుడిలోను లేదని, బడిలోను లేదని
దిగులెందుకన్నా!
బడిలోన జేరి బండిగా మారింది
కనుక గుడి గంటలో చేరి, బడి గంటలోనూ చేరి
మోత మోగిస్తోందన్నా!
ఆ మోత నాదంలోనూ O!

కాలంతోటే అది పరుగులిడుతోంది!
ప్రతి గంట,
ప్రతి దినం,
ప్రతి వారం,
ప్రతి పక్షం,
ప్రతి మాసం,
ప్రతి సంవత్సరం,
అన్నింటా ఉండి కాలచక్రాన్ని అది తిప్పుతోంది!

వారం, వర్జ్యం అంటూ, గ్రహం – గ్రహణం అంటూ
పంచాంగం అంతా సున్నాల మయమే!

దేహంతోటే అది అంటిపెట్టుకుని ఉండె!
కంటిలోనూ O!
పంటిలోనూ O!
కంఠంలో O!
కండరంలో O!
చర్మంలో O!
రక్తంలో O!

దాహంలో O!
మోహంలో O!
రాగంలో O! అనురాగంలో O!
సరసంలో O!
విరసంలో O!
కామంలో O!
క్రోధంలో O!
నరనరంలో అది జీర్ణించుకుని పోయె!

రోగంలో O! దానికి చేసే వైద్యంలో O!
అంగాంగమున O అంటిపెట్టుకుని ఉండ
దేహంతోటే అది దహనమగుననిపించె!
తీరా చితా భస్మం చూడ అందు కూడ కనిపించె!
మన గతులనే మార్చివేసి అది గంతు లేస్తోంది!

(సున్న (O)పై ములుగు విశ్వనాథశాస్త్రి అద్భుతమైన కవితా విన్యాసం. పాఠకుల కోసం!)



# గణితానికి పెద్దన్న సున్న





**'గాయత్రే షడ్సంఖ్యామర్ధే
అపనీతే ద్వయంకే అవశిష్టస్త్రయస్థేష
రూపమాపనీయ
ద్వయంకాధః శూన్యం స్థాప్యమ్'**


(గాయత్రీ ఛందస్సులో ఒక పదానికి ఆరు అక్షరాలు ఉంటాయి. ఈ సంఖ్యను సగం చేస్తే, అవి మూడు అవుతాయి (అంటే పదాన్ని రెండుగా విభజించవచ్చు). మూడింటిలో ఒకదాన్ని తీసివేసి, ఒకటి పొందడానికి సగం చేయాలి. దాని నుండి ఒకదాన్ని తీసివేయండి, తద్వారా సున్నా (శూన్యం) వస్తుంది.

–పింగళాచార్య, ఛందశ్శాస్త్రం (క్రీ.పూ. 200)

'పురాతన భారతదేశమే సున్నాను కనుగొన్నదని అనుకోవడానికి వీలైన ఆమోదయోగ్యమైన అభిప్రాయానికి మేం వచ్చాం' అన్నారు గోబెట్స్. భారతదేశంలో సున్న అనే అంకె పుట్టుక, అభివృద్ధిని అధ్యయనం చేయడానికి ఆవిర్భవించిన విద్యావంతుల వేదిక 'ప్రాజెక్ట్ జీరో'లో గోబెట్స్ సభ్యుడు. ఆధునిక ప్రపంచంలో సున్న పేరుతో వినియోగంలో ఉన్న అంకెకు సమానార్థకంలో ఉన్న సున్నకు జీవం పోసినవారు క్రీస్తుశకం 628 ప్రాంతానికి చెందిన ఖగోళ, గణిత శాస్త్రవేత్త బ్రహ్మగుప్తుడు. దీనికి ఆనాడు కల్పించిన రూపం ఇప్పటి ఆకృతిలో లేదు. ఒక అంకె వేసి దాని కింద చుక్క పెట్టేవారు. దానిని సున్నగా గణించేవారు. కూడికలు, తీసివేతలలో సున్న అవశేషం రావడానికి కచ్చితమైన నిబంధనలను కూడా బ్రహ్మగుప్తుడు నిర్దేశించాడు.

సున్నా అని తెలుగులో చెప్పుకున్నా, సంస్కృతంలో ఈ అంకెను 'శూన్య' అని వ్యవహరిస్తారు. భారతదేశంలో ఉన్న శూన్యత అనే భావం ఈ అంకెకు జన్మనిచ్చి ఉంటుందని ప్రాజెక్ట్ జీరో చెబుతోంది. గణితశాస్త్ర పరిధిలో సున్న అభివృద్ధికి భారతదేశంలోని తాత్త్విక, సాంస్కృతిక వాస్తవాలు ముఖ్యమైనవని అనుకుంటే, ఇతర దేశాలు ఈ అంకెను ప్రాచుర్యంలోకి తేవడానికి ఎందుకు పాటు పడలేదో సమాధానం లభిస్తుందంటారు వాన్ దెర్ హెూక్. గ్వాలియర్ కోటలో తొమ్మిదో శతాబ్దంలో నిర్మించిన చతుర్భుజ్ ఆలయం గోడ మీద కనిపించే శాసనంలో గుండ్రటి ఆకారం ఉంది. ఇదే సున్న అనే అంకెకు సంబంధించి లభిస్తున్న అత్యంత పురాతన ఆధారమని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం అంగీకరించింది. ఆ అభిప్రాయానికి బ్రిటిష్ వారు కట్టుబడే ఉన్నారని అనిపిస్తుంది. అంకెల మీద బీబీసీ రూపొందిస్తున్న ఒక కార్యక్రమం కోసం బ్రిటిష్ రచయిత అలెక్స్ బెల్లోస్ 2013లో సంవత్సరం చతుర్భుజ్ దేవాలయానికి వచ్చాడు. ఆ పర్యటనలో తన అనుభవాలను 'ది గార్డియన్' పత్రికలో ప్రచురించాడు. 1 నుంచి 9 వరకు ఉండే అంకెలకు ఎంత విలువ ఉందో సున్నకు కూడా అంతే విలువ ఉంటుందని మొదట భారతీయులే కనుగొన్నారని భావిస్తున్నానని రాశాడు. ఇది గణితశాస్త్ర చరిత్రలోనే గొప్ప ముందడుగు అని కూడా అంగీకరించాడు. ఈ పర్యటనలోనే బెల్లోస్ గ్వాలియర్‌లోని జివాజీ విశ్వవిద్యాలయంలో గణిత ఆచార్యులు డాక్టర్ రేణు


ADMISSIONS
OPEN
HAPPY
DIWALI
The Only non.profit organization working
in the field of education
NO DONATION, NO ADMISSION FEES
MOST AFFORDABLE FEE STRUCTURE
FREE TRANSPORTATION FOR NURSERY & LKG
HOLISTIC AND VALUE BASED EDUCATION
Ch. Hanumantha Rao
President
STILL LOOKING FOR
THE RIGHT SCHOOL ?
PNM HIGH SCHOOL
KUKATPALLY, HYDERABAD
PNM HIGH SCHOOL
SHARADA NILAYAM
KUKATPALLY, HYDERABAD
RUN BY VIVEKANANDA SEVA SAMITHI
12-6-11/1/2A, Sharada Nilayam, Opp. BJP Office,
Kukatpally, Hyderabad - 500 072
Ph: 6300716495




జైన్‌ను కలుసుకున్నారు. భారతీయ తాత్త్విక సిద్ధాంతాలలో కనిపించే నిర్వాణ (శూన్యం) ప్రాతిపదికగానే సున్న ఆవిర్భవించిందని ఆమె కూడా చెప్పారు. శూన్యం అనే భావన నుంచే సున్న జన్మించిందన్న సిద్ధాంతాన్ని డాక్టర్ జార్జ్ గెవర్గీస్ జోసెఫ్ బలపరిచారు. ఆయన రాసిన పుస్తకం, 'ది క్రెస్ట్ ఆఫ్ ది పీకాక్; నాన్ యూరోపియన్ రూట్స్ ఆఫ్ మేథమేటిక్స్'. ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం ప్రచురించిన ఈ పుస్తకంలో (2000) సంస్కృతానికి, విజ్ఞానశాస్త్రానికి ఉన్న అవినాభావ సంబంధం గురించి జోసెఫ్ ఇచ్చిన వివరణను ఇక్కడ గుర్తు చేసుకోవడం అసందర్భం కాదు. 'సంస్కృత భాషకు పాణిని వ్యవస్థీకృత, సమగ్ర వ్యాకరణం సమకూర్చాడు. దీనితో శాస్త్ర విషయాలలో ఆ భాష వినియోగానికి ఉన్న శక్తి విశేషంగా పెరిగింది' అన్నారాయన. జోసెఫ్ తన పుస్తకానికి పెట్టిన పేరు క్రీస్తుపూర్వం 1500లో లాగాధ అనే పండితుడు 'వేదాంగ జ్యోతిష'లో గణితం గురించి ఇచ్చిన నిర్వచనంలోని మాట. ఆయన 'నెమలి శిరస్సు మీది శిఖ వలె, పాము నెత్తి మీది మణివలె గణితం కూడా విజ్ఞానానికి తలమానికమైనది (యథా శిఖ మయూరాణాం, నాగానాం మణయో యథా..) అన్నారు.

పురాతన కాలానికి చెందిన బక్షహలి రాతప్రతిలో కూడా సున్న ఆకృతిని గమనించారు. ఇది 1881లో బయటపడింది. బక్షహలి ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది. అది గ్రామం పేరు. ఆ పేరుతోనే రాతప్రతి కూడా ప్రసిద్ధమైంది. దీని గురించి జపాన్ పరిశోధకుడు డాక్టర్ హయాషి తకోవా లోతైన పరిశోధనలు చేశారు. ఇది క్రీస్తుశకం 8–12 శతాబ్దాల మధ్యకాలంలోనిదని ఆయన అభిప్రాయానికి వచ్చాడు. బక్షహలి రాతప్రతి కాలం కూడా గ్వాలియర్ దేవాలయం నిర్మించినప్పటిదే. కానీ కాలక్రమంలో వస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, అందులో కార్బన్ డేటింగ్ ప్రక్రియ ఈ రాతప్రతి క్రీస్తుశకం మూడు లేదా నాలుగు శతాబ్దాలలోనిదని వెల్లడైంది. అందుకే ఎక్కువమంది శాస్త్రవేత్తలు సున్న జన్మస్థానం భారతదేశమని నమ్ముతున్నారు. ఇంతకీ చతుర్భుజ్ దేవాలయంలో సున్న ఆకృతి గణనకు లేదా లెక్కలకు సంబంధించిన దేనా? కచ్చితంగా అదే. ఆ శాసనంలో చాలా విషయాలు ఉన్నాయి. దానితో పాటు ఒక వర్గం 187×270 హస్తాలలో (ఒక హస్త అంటే 1.5 అడుగుల భూమి) ఒక పూలవనాన్ని పెంచారు. దాని నుంచి నిత్యం స్వామివారికి 50 పూలదండలు వచ్చేవి. ఇక్కడ 270, అలాగే 50 అంకెల దగ్గర '0' ఆకృతినే ఉపయోగించారు. తోమర్ వంశీకులు నిర్మించిన ఈ ఆలయంలో ఏనుగుల ద్వారానికి వెళ్లే దారిలో ఆ శిలాశాసనం ఉంది. క్రీస్తుశకం 876లో నిర్మించిన ఈ ఆలయాన్ని శ్రీమహావిష్ణువుకు కైంకర్యం చేశారు.


చతుర్భుజ్ దేవాలయ గోడ శాసనం

పురాతన కాలానికి చెందిన బక్షహలి రాతప్రతిలో కూడా సున్న ఆకృతిని గమనించారు. ఇది 1881లో బయటపడింది. బక్షహలి ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది. అది గ్రామం పేరు. ఆ పేరుతోనే రాతప్రతి కూడా ప్రసిద్ధమైంది. దీని గురించి జపాన్ పరిశోధకుడు డాక్టర్ హయాషి తకోవా లోతైన పరిశోధనలు చేశారు. ఇది క్రీస్తుశకం 8–12 శతాబ్దాల మధ్యకాలంలోనిదని ఆయన అభిప్రాయానికి వచ్చాడు. బక్షహలి రాతప్రతి కాలం కూడా గ్వాలియర్ దేవాలయం నిర్మించినప్పటిదే. కానీ కాలక్రమంలో వస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, అందులో కార్బన్ డేటింగ్ ప్రక్రియ ఈ రాతప్రతి క్రీస్తుశకం మూడు లేదా నాలుగు శతాబ్దాలలోనిదని వెల్లడైంది. అందుకే ఎక్కువమంది శాస్త్రవేత్తలు సున్న జన్మస్థానం భారతదేశమని నమ్ముతున్నారు.

విదేశీ దండయాత్రలు, లేదా యాత్రికుల రాకపోకల కారణంగా 'సున్న' సరిహద్దులు దాటింది. అరేబియా నుంచి ఇక్కడకు వచ్చిన వారు సున్న అంకెను తమ దేశానికి తీసుకువెళ్లారు. అలా ఇది క్రీస్తుశకం 773 నాటికి బాగ్దాద్ చేరింది. పర్షియా గణితశాస్త్రవేత్త మహమ్మద్ ఇబ్న్ అల్ ఖొవారిజ్మి సున్న గురించి పరిశోధనలు చేశాడు. ఆ క్రమంలో జన్మించినదే బీజ గణితం. అంకెల హెచ్చవేత, భాగాహారాలను త్వరితంగా చేయడానికి ఉపకరించే కలన గణితాలను (అల్గోరిథమ్స్) రూపొందించినది కూడా ఆ పర్షియన్ పండితుడేనని చరిత్ర చెబుతోంది. ఖోవారిజ్మి పర్షియన్‌లో సున్నను సిఫ్ర్ అని పిలిచాడు. సిఫర్ అనే పదానికి మాతృక ఇదే. భారతదేశంలో చుక్క ఆకృతిలోనే పుట్టి, చిరకాలం అదే రూపంలో కొనసాగిన సున్న క్రీస్తుశకం 879లో గుండ్రటి రూపాన్ని పొందింది. స్పెయిన్ మీద మూరిష్ దండయాత్రలు జరిగినప్పుడు 12వ శతాబ్దం మధ్యలో ఖొవారిజ్మి పరిశోధన ఆంగ్లంలోకి తర్జుమా అయి, ఆ శాస్త్రం ఇంగ్లండ్‌లో ప్రవేశించింది. అబాకస్ అవసరం లేకుండా అంకెల సమీకరణలు చేయడానికి వీలుగా సున్నను వినియోగించుకోవడం మొదలుపెట్టిన వాడు ఇటలీ గణితశాస్త్రవేత్త ఫిబొనాక్సి. 16వ శతాబ్దానికి సున్న యూరప్‌లో విస్తరించింది.

ఫ్రెంచ్ తత్త్వవేత్త రెనె డెకార్టెస్ గణితశాస్త్రవేత్త కూడా. ఇతడు రూపొందించిన సిద్ధాంతాలకు కార్టేసియన్ విధానమని పేరు. ఈ విధానం ఆధారంగానే ఐజాక్ న్యూటన్, గొటిఫ్రీడ్ విల్‌హెల్మ్ లైబ్నిజ్ కలసి ఒక స్వతంత్ర గణన విధానాన్ని (కాలిక్యులస్) నిర్మించుకున్నారు. కాలక్రమేణ ఇదే భౌతికశాస్త్రం, ఇంజనీరింగ్, కంప్యూటర్స్, ఆధునిక కాలంలో వచ్చిన ఆర్థిక సిద్ధాంతాలకు పునాదిగా ఉపయోగపడింది. అంటే భారతదేశంలో జన్మించిన సున్న విద్యా వ్యవస్థలో ఒక నాగరికతను సృష్టించింది. ఆధునిక కాలంలో వాణిజ్య లావాదేవీ లను, లెక్కింపులను సులభతరం చేసినది సున్నాయే.

*ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్*
*పూర్ణముదచ్యతే పూర్ణస్య పూర్ణ మాదాయ*
*పూర్ణమేవా వశిష్యతే ఓం శాంతిః శాంతిః శాంతిః*

కనిపించేది అనంతం. కనిపించనిది కూడా అనంతమే. అనంతం నుంచి పరిమితమైనది వచ్చింది. ఇంకా అనంతమైనది అనంతంగా మాత్రమే మిగిలి ఉంది.

– జాగృతి డెస్క్

**Wish You Happy Divali**

Indian Culture ! Discipline !! Education !!!

Estd : 1980

# SRI SARASWATHI VIDYA MANDIR

## ENGLISH MEDIUM (Nursery to10th Class)

(Recognised by Govt. of T.S.)



Sri Saraswathi Vidya Mandir is a holyplace of learning, it is providing an opportunity to enjoy the beauty of learning... The freedom to think independently... inspiration to create and innovate... Motivation to Dream... Empowering to Excell... Success to Sustain.

***Our Strength is "A well balanced Curriculum"***

**Aimed at ...**

- To fill the essence of indian heritage & culture.
- To Provide affordable quality education for all.
- To promote overall development
- To build confidence and positive attitude.
- To inculcate creative and lateral thinking.
- To create passion for lifelong learning.
- Pollution free campus with serene atmosphere.
- Meticulously planned academic programme.
- Special care and focus for educational challengers
- Strong team of faculty who facilitate knowledge dissemination.
- Special training classes for the enrichment of english language skills.
- We conduct free digital classes on behalf of wisdom leap.
- Well equipped science lab & Book bank for reference.
- Free medical checkup & Suggestions for children's health care.

☞ ***STRESS FREE EDUCATION OUR MOTTO***

Admissions are in Progress

*Free Mineral water Facility*

*Transport Facility Available*

If You're not Studying at SSVM, you are missing something.


Global Education with Traditional values

For More Details Contact :

**Head Master**

**SRI SARASWATHI VIDYA MANDIR, BHEEMGAL, Nizamabad Dist.**

**Cell : 7993264564, 9989855943**





# అణు సిద్ధాంతానికి ఆది గురువు

'అణువు' రహస్యాన్ని 2500 ఏళ్ల క్రితం కనుగొన్న భారతీయ తత్త్వచింతనాపరుడు, శాస్త్రవేత్త ఆచార్య కణాదుడు. అణువు అంటే $7.2\times10^{-8}$ మీటర్లని అంచనా వేశాడాయన. అణు సిద్ధాంతాన్ని బ్రిటిష్ శాస్త్రవేత్త, తత్త్వవేత్త జాన్ డాల్టన్ (1766-1844) కనుగొనడానికి 2500 ఏళ్ల క్రితమే కణాదుడు వాటి గురించి ఊహించి, వాటి స్వరూప స్వభావాల గురించి ఒక అంచనాను కూడా ఇచ్చాడని అంటారు డాక్టర్ శంతను భట్టాచార్య (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, మిట్, నాసాలలో పనిచేసిన శాస్త్రవేత్త). తన తత్త్వచింతనతో ఆయన రాసిన గ్రంథం పేరు 'వైశేషిక'. దీనికే 'కణాద సూత్రాలు' అనే పేరు కూడా ఉంది. భారతీయ భౌతికశాస్త్రానికి ఇదే ఆది గ్రంథమన్న ఖ్యాతి ఉంది. అణు సిద్ధాంతం ప్రాతిపదికగా విశ్వ సృష్టి, దాని అస్తిత్వం, ఇందులో ఉన్న తర్కం గురించి విశ్లేషించడానికి ఆయన ఈ గ్రంథం రాశాడు. అందుకే అణువు గురించి ప్రపంచానికి పరిచయం చేసిన ఆది గ్రంథంగా దీనిని ప్రపంచం మన్నిస్తున్నది.

డాక్టర్ భట్టాచార్య కణాదుని జీవితం, సిద్ధాంతం, భౌతికశాస్త్రంలో దాని స్థానం గురించి చక్కని వివరాలు పొందుపరిచారు. కణాదుడు నేటి గుజరాత్‌లోని ద్వారక సమీపంలో ప్రభాస్ క్షేత్ర ప్రాంతంవాడు. ఆయన క్రీస్తుపూర్వం 600 ప్రాంతంలో జన్మించాడు. అసలు పేరు కశ్యపుడు. ఆయన వెలికి తెచ్చిన అణువు లేదా కణం అనే శాస్త్ర అంశం ఆధారంగా ఆయనను కణాదుడు అని ప్రజలు పిలిచారు. ఆయన జీవించిన కాలం నాటి ప్రజలు కూడా గొప్పవారే అనిపిస్తుంది. కశ్యపుడికి అణువు గురించిన చింతన ఎలా అంకురించింది? ఆయన ఒకసారి ఒక ఉత్సవం కోసం ప్రయాగను దర్శించుకున్నాడు. ఆ పుణ్యక్షేత్రం భక్తులతో కిక్కిరిసి ఉంది. దారుల నిండా పూలు, రకరకాల ధాన్యాలు చిందరవందరగా పడి ఉన్నాయి. కశ్యపుడు వాటిని చూశాడు. ఆలోచన వచ్చింది. ఆ ధాన్యం గింజలను ఒక్కొక్కటి ఏరడం ప్రారంభించాడు. చూసినవాళ్లకి వింత అనిపించింది. కిందపడి, అంతా తొక్కుకుంటూ పోయిన ఈ గింజలను ముష్టివాళ్లు కూడా తినరు, నీకెందుకు అని చూసినవాళ్లు హేళన చేశారు. ఒక గింజలోని ఒక కణం ఏకాకిగా ఉపయోగపడదు. కానీ కొన్నివందల గింజలను కలిపి ఒక మనిషికి భోజనం సమకూరుతుంది. కొన్ని సంచుల నిండా సేకరిస్తే ఒక కుటుంబానికి ఆహారం సిద్ధమవుతుంది. అంతిమంగా మొత్తం మానవాళికి ఆహారం సమకూర్చవచ్చు. కాబట్టి ఒక ధాన్యరాశికి ఎంత ప్రాధాన్యం ఉందో, ఒక ధాన్యపు గింజకు కూడా అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒక కణంలోని విలువను కూడా గొప్పగా గుర్తించినందుకు అక్కడి జనమే ఆయనను కణాదుడు అని పిలవడం ప్రారంభించారని చెప్పుకుంటారు. తరువాత కణాదుడు తన చేతిలో ఉన్న ఆహారాన్ని మరిన్ని తునకలు చేశాడు. అవి అంతకు మించి చిన్న కణాలుగా విడవడని కూడా ఆయన గ్రహించాడు. విడగొట్టడానికి సాధ్యం కాని పదార్థమే పరమాణువు లేదా అణువు అని నిర్ధారణకు వచ్చాడు. తరువాతి కాలాలలో అణువు పరమాణువుల కలయిక అన్న చింతన వృద్ధి చెందింది. అయితే అణువు, పరమాణువు అనే పదాలను కణాదుడు ప్రత్యామ్నాయ పదాలుగా ఉపయోగించాడు. అలాగే విభజించిన ఆ పరమాణువును దర్శించడం సాధారణ నేత్రాలకు సాధ్యం కాదని కూడా ఆయన అప్పుడే తేల్చి చెప్పాడు.

అణువు శాశ్వతమైనదంటాడు కణాదుడు. అలాగే అది ఇతర అణువులతో కలసి మమేకమై ఉండే లక్షణం కలిగి ఉందని చెప్పాడు. ఏదైనా విస్ఫోటనం చెందగలదు. ఆ విభజన పరమాణువుకు కారణమవుతుంది. అయితే పరమాణువు విభజించలేనిది. విభజన తరువాత జరిగిన విభజన ఆగిపోతుంది. అది అనంతంగా సాగదు. ప్రఖ్యాత సంపాదకుడు స్వర్గీయ నండూరి రామమోహనరావు తన 'విశ్వదర్శనం' భారతీయ చింతన భాగంలో 'వైశేషిక దర్శనం' పేరుతో కణాదుడు, ఆయన

సిద్ధాంత విశ్లేషణకు ఒక సుదీర్ఘ అధ్యాయం కేటాయించారు. అందులో చెప్పిన కొన్ని అంశాలు కూడా చూద్దాం:

కణాదుని సూత్రాలలో సృష్టికర్త, ఈశ్వరుని ప్రసక్తి ఎక్కడా లేదు. అందుచేత అతనిది కపిల సాంఖ్యం వలె నిరీశ్వర దర్శనం. అయితే అది నాస్తిక దర్శనం కాదు; ఆస్తిక దర్శనమే. కణాద వైశేషికం ఈశ్వరుడిని అంగీకరించకపోయినా వేద ప్రామాణ్యాన్ని అంగీకరిస్తుంది. కణాద సూత్రాలపై వచ్చిన భాష్యాలలో రావణ భాష్యం అతి పురాతనమైనది చెబుతారు. కానీ అది అలభ్యం. దొరుకుతున్న భాష్యం ప్రశస్తపాదుడు అనేవానిది. అది పేరుకే భాష్యం. నిజానికి దానికి స్వతంత్ర దర్శనం స్థాయి ఉన్నదని అంటారు. కణాద దర్శనంలో పది అధ్యాయాలున్నాయి. ప్రతి అధ్యాయంలో రెండేసి అహ్నికాలు ఉన్నాయి. మొత్తం 370 సూత్రాలు. వీటిని 20 రోజులలో నేర్చుకోవచ్చు.

వైశేషికంలోని ముఖ్య విశేషం అణువాదం. అంటే సృష్టి సమస్తం అణు సంయోగ సంజనితమనే వాదం. ఒక వస్తువును అంతకంతకూ చిన్న భాగాలు చేసుకుంటూ వెళితే చిట్టచివరకు ఇక విభజనకు సాధ్యం కాని స్థితి వస్తుంది. ఆ స్థితిలో మిగిలే సూక్ష్మాతి సూక్ష్మ వస్తువే అణువు. ఇది నిరవయవి. అంటే దానిలో భాగాలు ఉండవు. అది అచ్ఛేద్యం. కిటికీ సందులో నుంచి వచ్చే సూర్యరశ్మిలో సూక్ష్మమైన నలకలు తేలుతూ చలిస్తూ కనిపిస్తాయి. వాటిని త్రస్య రేణువులు అంటారు. ప్రతి త్రస్య రేణువు త్ర్యణుకం. అంటే అది మూడు ద్వ్యణుకణాలతో ఏర్పడుతుంది. ప్రతి ద్వ్యణు కణంలోను రెండు అణువులు ఉంటాయి. అణువు కంటే సూక్ష్మ వస్తువు లేదు.

నందూరివారు ఇంకా ఇలా చెప్పారు. వైశేషిక అణువాదానికి గ్రీకు తాత్త్వికుడు డెమోక్రిటస్ ప్రతిపాదించిన అణువాదానికి కొన్ని పోలికలు ఉన్నాయంటారు. డెమోక్రటిస్ క్రీస్తుపూర్వం 420 కాలం వాడు. అంటే కణాదునికి పూర్వుడు. వైశేషిక ప్రతిపాదిత అణువులలో పృథ్వీ అణువులు, జాలాణువులు, అగ్న్యణువులు, వాయవ్యాణువులు ఇలా భిన్నాణువులు ఉంటాయి. డెమోక్రిటిస్ ప్రతిపాదనలో ఇలాంటి తేడాలు లేవు. కాబట్టి కణాదుడి సిద్ధాంతం గ్రీకుల నుంచి దిగుమతి చేసుకున్నదేనని మార్క్సిస్టు రాహుల్ సాంకృత్యాయన్ అభిప్రాయపడ్డాడట. కానీ దేవీప్రసాద్ రాయ్ చౌధరి ఆ వాదాన్ని తిరస్కరించాడట. రాయ్ కూడా మార్క్సిస్టు పండితుడే. సోవియెట్ రష్యా పండితులు కూడా అణువాదం మొదటిగా ప్రతిపాదించింది న్యాయ వైశేషికాలలోనేనని అభిప్రాయపడ్డారు. కాబట్టి కణాదుడి అణువాదం స్వతంత్రంగా ప్రతిపాదించిన సిద్ధాంతంగానే భావించడం సమంజసం.

‘కణాదుడు చింతనలోని అణువు ఇవాళ చెబుతున్న అణువు కంటే 700 రెట్లు పెద్దది. అయినా 2500 ఏళ్లనాడు ఇలాంటి ఒక సూక్ష్మాతి సూక్ష్మ ఆకృతి గురించి ఎలాంటి శాస్త్ర పరికరాలు లేకుండా గమనించడం అసాధారణమైనదే’ అంటారు డాక్టర్ భట్టాచార్య. ఒక వేలిలో అంగుళం మేర అంటే 1.9 సెంటీమీటర్లు.

అదే 8*8*8*8*8*8= 262,144 ఒక పరమాణువులు. కాబట్టి ఒక పరమాణువు అంటే $7.2\times10^{-8}$ మీటర్లు. కాగా ఇవాళ చెబుతున్న అణువు కొలత $10^{-1}$ మీటర్లు. అంటే ఇవాళ్టి అణువు కంటే కణాదుడు చింతలోని అణువు 700 రెట్లు పెద్దది.

– సేకరణ: కల్యాణ






పతంజలి అనగానే స్ఫురించేది యోగం. యోగం అంటే మనసులో మెదిలేది పతంజలి. మహాత్ములు, మహర్షులు చేసింది యోగమే. నిరంతర సాధనతోనే యోగులు అయ్యారు. స్వతంత్రించిన సాధనతో ప్రత్యేక యోగమార్గ ఆవిష్కర్తలు అయ్యారు. ఆయా యోగ మార్గాలలో మార్గదర్శకులు, మహర్షులు, బ్రహ్మర్షులు, పరమహంసలు, సద్గురువులు అయ్యారు. ఇలా వారు ఎన్ని ముఖాలుగా కనిపిస్తున్నప్పటికీ, ఎన్ని మార్గాలుగా యోగంలో నిలదొక్కుకుంటున్నప్పటికీ తొలిగా స్వరపేటిక నుండి వెలికి వచ్చే స్వరసంహిత 'పతంజలి'. పతంజలి అంటే యోగమే స్వరబద్ధం అవుతుంటుంది.






# సమకాలీన సంయోగసీమ పతంజలి యోగం


పతంజలి అక్షర సంహితే మన తొలి యౌగికాక్షర సంపద. ఆ యోగి ఘంటం పట్టి అక్షరీకరించిన యోగ దృక్పథాలే పతంజలి యోగసంహితలు. అవి సూత్రీకరణ చెంది 'పతంజలి యోగ సూత్రాలు'గా రూపొందాయి. పతంజలి మహర్షి హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమైన యోగాభ్యాసాన్ని శాస్త్రీయంగా క్రోడీకరించారు. సిద్ధాంతం, సాధన ఈ రెండింటిని వివరించే 196 సూత్రాల సంకలనమే 'యోగసూత్రాలు' గ్రంథం. కాబట్టే ఈ గ్రంథాన్ని పతంజలి యోగసూత్రాలు అని కూడా పిలుస్తారు. నిజానికి ఆ 'యోగసూత్రాలు' ఒక బృహత్తర కరదీపిక. వ్యక్తిత్వవికాస వేదిక. సాధనా రహస్య పట్టిక. జ్ఞాన కళిక. శారీరక, మానసిక ఆరోగ్యపొత్తం. దిశా నిర్దేశన సర్వస్వం.

పతంజలిది దివ్యతేజస్సు, దివ్యప్రజ్ఞ, దివ్య జ్ఞానం. భౌతికంగా చూసినప్పుడు ఆయన రూపం

దీపావళి శుభాకాంక్షలతో..



# శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్



## డిస్ట్రిబ్యూటర్స్ మరియు హోల్‌సేల్ స్టాకిస్ట్ ఫర్

నాణ్యమైన సిమెంట్స్, టీఎమ్‌టీ స్టీల్, ఎ.ఎ.సి. బ్లాక్స్, బిర్లావైట్ వాల్‌కేర్ పుట్టీ
పతంజలి, గో దర్బార్, శ్రీశ్రీ, రిలయన్స్ రిటేల్ మార్కెట్

ప్రధాన కార్యాలయం చిరునామా
# 37-93/93, మధురానగర్ కాలని, రోడ్ నెం. 3,
నెరేడ్‌మెట్ X రోడ్స్,
మల్కాజ్‌గిరి-500056, సికింద్రాబాద్
ఫోన్ : 9440622460, 61, 66

శాఖ :
జి. కె. కాలనీ, గద్వాల్,
తెలంగాణ,
ఫోన్ : 9030996101
9030996104.

## శ్రీ దత్తాత్రేయ స్వదేశీ & నేచురల్స్

(స్వదేశీ మరియు నేచురల్స్ ఆర్గానిక్స్ ఉత్పత్తుల కేంద్రం)
చెక్క గానుగ చే నూనె తీయబడును


## శ్రీ దత్తాత్రేయ స్వదేశీ గోశాల


(మన దేశీయ ఆవుల సమృద్ధి కేంద్రం)
గో ఉత్పత్తులు, గో ఆధారిత వ్యవసాయం

## శ్రీ దత్తాత్రేయ ఆనంద కుటుంబాలు

సర్వే నెం. 322, 323, 328, సాలిపేట గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా
H.O. నెరెడ్‌మెట్ క్రాస్ రోడ్. ఫోన్ : 9440622460, 9030998899, 8181998899

ఈ మెయిల్ - sridattahyd@gmail.com





విశ్వర్షి వాసిలి
9393933946

సగం మానవాకృతి, సగం సర్పాకృతి. అలాగే నమస్కారం చేస్తున్న భంగిమలో ఉంటాడు. తాత్వికంగాను సగం మానవ ప్రవృత్తి, సగం సర్ప ప్రవృత్తి. అయితే తేజస్సు, ప్రజ్ఞ, జ్ఞానం దివ్యం కాబట్టి ఆ మూడింటి సంగమం అతీంద్రియం. అలా పతంజలిది సంపూర్ణ అతీంద్రియ ప్రజ్ఞ. ఇలా మన దేహంలో అర్ధతత్త్వంగా ఉన్న సర్పతత్త్వం జాగృతం కావటానికి అనేక మార్గాలను చూపినవాడు, సాధనా మార్గాలను ఎరుకపరిచారు. జన్మతః తనలో ఉన్న మానవ, సర్పదేహ తత్వాలను, శక్తులను సంయోగ పరచగల రహస్యాలను తెలిసినవాడు. ఆయనకు ఈ రహస్యాలు అందటానికి కారణం తల్లి అకుంఠిత దీక్షతో చేసిన యోగమే. తల్లిలో జరిగిన శక్తిపాతమే పతంజలిలోనూ విస్ఫోటనమైంది. ఆ విస్ఫోటనా రహస్యాల సూత్రీకరణలు పతంజలి యోగ భాష్యాలు. అవి ఏ ఒక్క కాలానికో, ఏ ఒక్క ఖండానికో, ఏ ఒక్క దేశానికో, ఏ ఒక్క సమూహానికో, ఏ



ఒక్క దేహానికో పరిమితం కావు. అవి అందరివీ, అందరికీ. కాబట్టే పతంజలి కాలాతీతుడు. ఆయన యోగం కాలాతీతం. అది నిత్యనూతనం. నిజానికి నిన్న, నేడు, రేపుల సంయోగసీమ పతంజలి యోగం.

మానవతత్వం మంచితనానికి ప్రతీక. తన అస్తిత్వాన్ని తనకు తానుగా నిలబెట్టుకోవడం మానవ జన్మ విశేషం. మనిషి ఈ అస్తిత్వానికి ప్రతీక కావాలంటే ఇంద్రియపరమైన దేహవ్యవస్థలో ఇంద్రియాతీతంగా శక్తిపాతం జరగాలి. ఈ శక్తిపాతం తనను తాను రక్షించుకునే వ్యవస్థ. ఇంద్రియంగాను, అతీంద్రియంగాను శక్తి సంగమం కావలసిన ప్రాంగణం మానవ ఇహలోక వ్యవస్థ. ఇహలోక వ్యవస్థ నుండి విడివడుతూ పరలోక వ్యవస్థను సైతం అందుకోవాల్సిన, అనుభూతించాల్సిన బాధ్యత మానవజన్మపై ఉంది. ఈ వ్యవస్థ రక్షణ పొందడానికి కావలసిన జీవన విధానాన్ని పతంజలి సూత్రాల పేర మనకు అందించారు.

### వేద వేదాంగాలలో యోగా


ఈ దేశంలో యోగసాధన చరిత్రకు అందనంత పురాతన కాలం నుంచే ఉంది. గొప్ప కాలపరీక్షకు నిలిచిన అద్భుత ఆరోగ్య మార్గమిది.. ఇది ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు, మానవీయ మౌలిక విలువల స్థాపనకు తోడ్పడుతుంది. యోగాభ్యాసం గురించి వేదాలు, వేదాంగాలు, పురాణాలు కూడా వివిధ సందర్భాలలో ప్రస్తావించాయి. ఇవన్నీ వివిధ యుగాలలో అవిష్కృతమైనవి. వీటన్నిటినీ సేకరించి ఇలా యోగసాధనకు ఒక రూపం ఇచ్చిన మహానుభావుడు పతంజలి. ఆయన యోగసూత్రాలు సాంఖ్యయోగతత్త్వం ఆధారంగా రూపొందించారంటారు పండితులు. ఇవన్నీ ఎన్నడో నలభయ్ భారతీయ భాషలలోకి తర్జుమా అయినాయి. జావనీస్, అరబిక్ భాషలలో కూడా వీటి అనువాదం కనిపిస్తుంది. క్రీస్తుపూర్వం 500–100 శకాల మధ్యకాలంలో ఈ రచన జరిగినట్టు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. క్రీస్తుపూర్వం 400 సమయంలో పతంజలి మహర్షి ఈ గ్రంథాన్ని సంకలనం చేశారని ఎక్కువ మంది నమ్ముతారు.

చిత్తవృత్తి నిరోధం యోగం అంటారు పతంజలి మహర్షి. అభ్యాస వైరాగ్యాల వల్ల చిత్తవృత్తులను నిరోధించడం సాధ్యమవుతుంది. ఆ సాధన ప్రక్రియనే 'పతంజలి అష్టాంగ యోగం' అంటారు. దీనినే హఠయోగం అని కూడా అంటారు. హఠ యోగ ప్రదీపిక, శివసంహిత దానిలో ముఖ్యాంగాలు. కానీ ఇవన్నీ ఏడు వందల ఏళ్లు మరుగున ఉండిపోయాయి. చివరికి 19వ శతాబ్దంలో స్వామి వివేకానంద, దివ్యజ్ఞాన సమాజం వెలికి తెచ్చాయి. 20వ శతాబ్దం ముందు వరకు భగవద్గీత, యోగ వాసిష్ఠం (యాజ్ఞవల్క్యుడు) వంటి గ్రంథాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.

### అనాది జీవన వేదం యోగ..

యోగ క్రీ.పూ. 2700 సంవత్సరం ప్రాంతంలో సింధు సరస్వతీ లోయ నాగరికత నుంచి ఉద్భవించిన అజరామర విద్య. ఇది ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు మానవీయ మౌలిక విలువల స్థాపనకు తోడ్పడింది. మనసుకీ, శరీరానికీ మధ్య సామరస్యం ఉండాలన్నది భారతీయ తత్త్వం. శరీరంతోపాటు మనసు కూడా ఆరోగ్యంగా ఉండాలని దీని అర్థం. దేహం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే ఆలోచనలు కూడా నిర్మాణాత్మకంగా ఉంటూ మనిషి మనీషిగా ఎదగ గలుగుతాడు. అందుకు భిన్నంగా... అనారోగ్యం, వికృత ఆలోచనలు ఉంటే మనిషిలో రాక్షసుడు నిద్రలేస్తాడు. ఆలోచనలు మంచివే అయినా వాటి ఆచరణకు శరీరం సహకరించకపోతే ఆ ఆలోచనలకు అర్థం ఉండదు. కనుకనే దేహానికి, మనసుకు మధ్య సామరస్యం, సమన్వయాలు గురించి ఆలోచించిన పురాతన భారతదేశం, వాటి సాధన కోసం ఆవిష్కరించినదే యోగవిద్య. ఇది ఆరోగ్యకరమైన జీవనానికి ఒక విధంగా విజ్ఞానశాస్త్రం, మరొక విధంగా కళ.

క్రీ.పూ. 500–క్రీ.శ. 800 మధ్య యోగ విద్యకు విశేష వైభవం కనిపిస్తుందని చరిత్రకారుల భావన. ఈ కాలంలోనే యోగసూత్రాల మీద, భగవద్గీత మీద వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. మహావీరుడు, బుద్ధుడి బోధనలు ప్రాచుర్యం పొందిన కాలం కూడా ఇదే. మహావీరుడు బోధించిన పంచ మహావ్రతాలు, బుద్ధుడి అష్టాంగ మార్గాలు యోగసాధనతో అనుబంధం కలిగినవే. క్రీ.శ. 800–1700 మధ్య కాలాన్ని శాస్త్రీయ యోగా యుగానికి తరువాతి కాలంగా చెబుతారు. ఈ కాలంలో ఆది శంకరా




## SWAMY VIVEKANANDA SEVA SAMITHI EDUCATION TRUST
Since 1988

## HINDU PUBLIC SCHOOL
Affiliated to CBSE
Sanathnagar, Hyderabad - 18, Phone : 040-23704355, 23711185
E-mail : hindu_pschool88@yahoo.com | Visit us : www.hindupublicschool.com

32 Years of Quality Education
| Affiliated to CBSE | NCC (Boys & Girls) | ABACUS | IIT | YOGA |
| DANCE | MUSIC | KARATE | ART & CRAFT | SPORTS |





## HINDU JUNIOR COLLEGE FOR GIRLS
## HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN
Near Hanuman Devastanam, Sanath Nagar, Hyderabad - 18. Phone : 040-23816194
E-mail : principalhcw1997@gmail.com | Visit us : www.hinducollegeforwomen.com

Courses Offered for INTERMEDIATE M.P.C - Bi.P.C - M.E.C - C.E.C

**B.Sc**
| Maths, Physics, Computer Science
| Maths, Statistics, Computer Science
| Maths, Chemistry, Computer Science
| Maths, Electronics & Computer Science
| Micro Biology, Chemistry, Computer Application
| Micro Biology, Bio-Technology, Chemistry

**B.Com.** | Regular | Computers **M.Com, M.Sc.** | Computer Science | Organic Chemistry |

## HINDU PUBLIC SCHOOL
Regd. by Govt. of Telangana
APHB Colony, Opp. IDPL Colony, Chintal, Hyderabad-10.
Phone : 040-23089868, 23089869
E-mail : hindutechno1@gmail.com | Visit us : www.hindutechnoschool.com

Building Firm Foundation for Bright Future
| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |





## HINDU PUBLIC SCHOOL
Balanagar, D.No:11-6-27/28,29 & 30/NR,
Survey No. 710 to 725, Opp. IDPL Factory,
Balanagar (Garg Weighbridge Lane), Hyderabad-500037
Phone : 040-29707257
E-mail : hpsbalanagar@gmail.com

| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |


## HINDU PUBLIC SCHOOL
D.No.8-3-167, A.G.Staff Quarters,
A.G.Colony, Yousufguda, Hyderabad - 32,
Phone : 9948145059, 040-23715059
E-mail : hpsagcolony@gmail.com,
Visit us : www.hindupublicschool.com

| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |






**B. Shyam Sunder Goud** B.Com., L.L.B. | Managing Trustee
Swamy Vivekananda Seva Samithi Education Trust




చార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు ఇచ్చిన ఉపదేశాలు వినుతికెక్కాయి. కాస్త అటుఇటుగా సూరదాస్, తులసీదాస్, పురంధర దాసు, మీరాబాయి వంటివారు కనిపిస్తారు. వీరంతా భక్తియోగ సంప్రదాయాన్ని అనుసరించారు. క్రీ.శ. 1700–1900 మధ్యకాలంలోని గొప్ప యోగులు రమణమహర్షి, రామకృష్ణ పరమహంస, యోగానంద, వివేకానంద వంటివారు యోగ విద్యకు ప్రాణం పోశారు. ఇక ఆధునిక యుగంలో స్వామి శివానంద, టి.కృష్ణమాచార్య, స్వామి కైవల్యానంద, యోగేంద్ర, అరవింద ఘోష్, మహర్షి మహేశ్‌యోగి, పట్టాభి జోయిస్, బీకేఎస్ అయ్యంగార్, స్వామి సత్యానంద వంటివారు యోగ విద్య కోసం ఎంతో సేవ చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ యోగ విద్యను ఐక్యరాజ్య సమితి ద్వారా విశ్వవ్యాప్తం చేసి, పురాతన భారతీయత ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.

## సకారాత్మక జీవన పంథా యోగ

యోగా సంస్కృత భాషాపదం. యోగ లేదా యోగం. యోగం అంటే ఇంద్రియాలను వశపరుచుకుని చిత్తాన్ని ఈశ్వరునిలో లయం చేయడమే. అలా ఆత్మలో నిగూఢంగా ఉన్న నిజశక్తి మీద యోగం వెలుగులను ప్రసరింప చేస్తుంది. భయాలను, నిరాశా నిస్పృహలను పెకలించడమే కాకుండా, సకారాత్మక జీవనపంథాను చూపుతుంది. యోగం అంటే సాధన అనీ, అదృష్టమనీ కూడా అర్థాలు ఉన్నాయి. ఇది వ్యాయామ సాధన సమాహారాల ఆధ్యాత్మిక రూపం. భగవద్గీతలో అధ్యాయాలకు యోగాలని పేరు. భారతీయ తత్వశాస్త్రంలోని ఆరు దర్శనాలలో యోగ లేదా యోగ దర్శనం ఒకటి. ఇది హిందూత్వ



ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగం. భారతీయత ప్రతి అడుగులోను యోగ ముద్ర కనిపిస్తుంది. ఇది హిందూమతం విశ్వమానవాళికి ఇచ్చిన వరం.

కర్మయోగం, జ్ఞానయోగం, రాజయోగం, భక్తి యోగం వంటివి హిందూ తత్వంలో అంతర్భాగాలు. భగవద్గీతలో భక్తియోగం, జ్ఞానయోగం, కర్మయోగం వంటి పేర్లు కనిపిస్తాయి. ఇవన్నీ యోగ అనే పదానికి ఆ కాలం ఇచ్చిన గౌరవానికి నిదర్శనంగా కనిపిస్తాయి.

పురాణాల ప్రకారం యోగ అతి పురాతన విద్య. బౌద్ధం, జైనం, సిక్కు మతాలలో కూడా యోగ సాధన ఉంది. 4,5 శతాబ్దాలలో బౌద్ధ సంప్రదాయక పాఠశాలల్లో యోగాచార తత్వం బోధించారని చరిత్ర. జెన్ (చెన్) మహాయాన బౌద్ధంలో 'చెన్' సంస్కృత పదం 'ధ్యాన'కు రూపాంతరమని చెబుతారు. టిబెట్ ప్రాంత బౌద్ధం యోగాతో కేంద్రీకృతమైంది.



యోగంలో అనేక వేల ఆసనాలు ఉన్నాయని ప్రతీతి. కాగా వాటిలో 84 ఆసనాలు ముఖ్యమని చెబుతారు. ఇవన్నీ 84 లక్షల జీవరాశులకు ప్రతీకలుగా, ఒక లక్ష జీవరాశులకు ఒక ఆసనం రూపొందిందని ప్రతీతి. సింహాసనం, మయూరాసనం, బకాసనం, గోముఖాసనం వంటివి ఇందుకు ఉదాహరణలు. వీటిలో ధ్యానానికి సుఖాసనం, సిద్ధాసనం, అర్ధపద్మాసనం, పద్మాసనాలు మరీ ముఖ్యం. ఉపాసన, యోగ సాధన భారతీయుల నిత్య విధులలో భాగం. అలాగే వేదకాలంలో సూర్యదేవుడికి విశేష ప్రాధాన్యం కనిపిస్తుంది. ఆ కాలంలోనే సూర్యనమస్కారాలు ఆరంభమై ఉండవచ్చునని చెబుతారు. నాడు నేడు కూడా నిత్య పూజలో ప్రాణాయామం కనిపిస్తుంది.

బౌద్ధం, జైనాల సన్యాసాశ్రమ శిక్షణలో యోగ ప్రధాన పాత్రను పోషించినట్టు తెలుస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాలను చూస్తే నాటి సమాజంలో యోగ ఒక భాగమన్న విషయం బోధపడుతుందని పురావస్తు శాస్త్రవేత్తలు చెబుతారు. యోగం అంతిమ లక్ష్యం ఏమిటి? ఇంతటి కాలపరీక్షకు నిలబడి, నేటికీ విశ్వం స్వాగతిస్తున్న ఈ ప్రక్రియ రహస్యం ఏది? యోగం వ్యక్తి చైతన్యాన్ని, విశ్వ చైతన్యంతో అనుసంధానిస్తుంది. మనసుకీ, దేహానికీ; మనిషికీ, ప్రకృతికీ నడుమ వారధిని నిర్మిస్తుంది. దీని ఉద్దేశం మనిషి తనను తాను తెలుసుకోవడం కూడా.


అయితే, పతంజలి జీవితం గురించి సరైన వివరాలు లభ్యం కావడం లేదు. కొంత చరిత్ర, పురాణగాథలు, స్థల పురాణాలు కలగలసిన సమాచారమే ఇప్పటి వరకు భారతదేశం ముందు ఉంది. కొందరు ఆయన క్రీస్తుపూర్వం రెండు నాలుగు శతాబ్దాలలో ఏదో కాలంలో జీవించి ఉంటారని నమ్ముతున్నారు. ఇంకొందరు క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం వాడని వాదిస్తారు. కానీ ఆ సూత్రాలలో ఆయన ప్రయోగించిన భాష, శైలిలను బట్టి ఆయన క్రీ.పూ. 2–4 శతాబ్దాల నడుమ నివసించారని ఎక్కువ మంది పండితులు విశ్వసిస్తున్నారు. పతంజలి పేరుతోనే ఇద్దరు ముగ్గురు మహా పండితులు ఇతర అంశాలకు వ్యాఖ్యానాలు రాశారు. పాణిని సంస్కృత వ్యాకరణం, అష్టాధ్యాయికి మహాభాష్యం పేరుతో వ్యాఖ్యానం రాసిన పతంజలి, యోగ సూత్రాలు రాసిన పతంజలి ఒకరో, కాదో ఇప్పటికీ పండితులు నిర్ధారణకు రాలేకపోయారు.

మరోవంక, బ్రహ్మదేవుడి పదిమంది కుమారులలో ఒకరైన అంగిరస కుమారుడే పతంజలి అని ఒక విశ్వాసం. సతీదేవి పుత్రుడని కూడా కొన్ని గాథలలో ఉంది. ఆ లెక్కన ఆయన బృహస్పతికి సోదరుడు. ఇంకా ఆదిశేషుడే పతంజలి రూపంలో జన్మించి మానవుల కోసం యోగ విద్యను రచించాడని మరొక నమ్మకం. ఏమైనా యోగ పతంజలి చేసిన కృషికి భారతీయ సమాజం మహోన్నత స్థానం ఇచ్చింది. అందుకే ఆయనకు మన దేవుళ్ల పక్కనే పీట వేసిందని భావించుకోవాలి.


PRAGATHI VIDYALAYAM
HIGH SCHOOL & HOSTEL
గత 36 సంవత్సరాల నుంచి
విద్యార్థుల భవితను
తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థలు
వకులాభరణం ఆదినాథ్
బీజేపీ జిల్లా కార్యదర్శి
ఆదిలాబాద్ జిల్లా
దీపావళి
శుభాకాంక్షలు
వేదవ్యాస్
బీజేపీ ప్రధాన పట్టణ కార్యదర్శి
ఆదిలాబాద్ జిల్లా
NEW
PRAGATHI VIDYALAYAM
ADILABAD
PRAGATHI VIDYALAYAM
HIGH SCHOOL & HOSTEL
English Medium
Shanti Nagar, ADILABAD, 9966262689 / 7386939770
C. RAM REDDY M. HIGH SCHOOL & HOSTEL
Nursery to X (English Medium)
Ravindra Nagar, ADILABAD
Contact: 7702907322, 7702907344, 7799118897

ఎన్నో పాశ్చాత్య దేశాలలో కంటే ఎంతో ముందే మన దేశంలో వైద్యం పరిఢవిల్లింది. నివారణ అసాధ్యమనుకున్న వ్యాధులను కూడా తమ అపార జ్ఞానసంపదతో మన పురాతన కాలంలో రుషితుల్యులైన వైద్యులు నయం చేశారు. అదే సమయంలో జరిగిన చారిత్రక పరిణామాల కారణంగా, విదేశీయుల ప్రభావంతోనూ కొన్ని వైద్య విధానాలు ప్రవేశించాయి. కానీ, ఎంత పురోగతి సాధించామని చెప్పకున్నా, 21వ శతాబ్దంలో ఒక మహోన్నత శాస్త్ర విజయ శిఖరం మీద ఉన్నామని గర్వంగా చెప్పకుంటున్న తరుణంలో మొత్తం విశ్వం కరోనా బారిన పడడం చారిత్రక వైచిత్రి. ప్రస్తుతం అనారోగ్య పరిస్థితులు పెచ్చుమీరాయి. వయసుతో నిమిత్తం లేకుండా మధుమేహం, కంటి వ్యాధులు, క్షయ కనిపిస్తున్నాయి. అతిసార వంటి వ్యాధులు సర్వసాధారణమైనాయి. హెచ్ఐవీ లక్షణాలు కలిగి ఉండడంలో మన జనాభా ప్రపంచంలోనే ముందు వరుసలో నిలుస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకటించింది. పది ప్రధాన సమస్యలు, వ్యాధుల కారణంగా చనిపోతున్నవారు అల్పాదాయవర్గాల వారేనని ఒక నిష్టుర సత్యం చెప్పింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అనుసరిస్తున్న వైద్య విధానాలను ప్రాచీన వైద్య చికిత్సా వ్యవస్థతో సరిపోల్చి ప్రజల ఆరోగ్యం మెరుగుదలకు మరింత ఉత్తమ విధానాన్ని అమల్లోకి తీసుకొని రావాల్సిన అవసరం ఉంది.

# వైద్యం సనాతనం దృష్టి సార్వకాలికం



ప్రాచీన భారత వైద్యవిధానంలో ఆయుర్వేదం, సిద్ధ, యునాని ప్రధానంగా కనిపిస్తాయి. అందుబాటులోని సాహిత్యం, శాసనాల ద్వారా సేకరించిన ఆధారాలను బట్టి ప్రాచీన వైద్య విధానంలోని ముఖ్యాంశాలను చర్చిద్దాం.

**ఆయుర్వేదం**

వేలాది సంవత్సరాలుగా దేశంలో అనుసరిస్తున్న వైద్య విధానం ఇది. దీనికి సంబంధించిన ప్రాథమిక భావనలు, క్రీస్తుపూర్వం రెండవ సహస్రాబ్దిలో అధర్వణ వేదంలో నమోదయ్యాయి. ఆయుర్వేదాన్ని అధర్వణానికి ఉపవేదంగా పరిగణిస్తారు. ఇది బ్రహ్మ ద్వారా దక్షప్రజాపతి, ఇంద్ర, భరద్వాజ, ఆత్రేయ, అగ్నివేశకు, చివరకు ధన్వంతరికి చేరింది. ధన్వంతరి వైద్యానికి సంబంధించిన దేవుడిగా కీర్తి పొందాడు. ఆయుర్వేదానికి మొత్తం ఎనిమిది అంగాలున్నాయి. అవి వరుసగా శస్త్ర (సర్జరీ), శల్య (సూప్రా క్లావిక్యులార్ సర్జరీ), కాయచికిత్స (మెడిసిన్), భూతవైద్యం, కుమారభృత్య (చిన్నపిల్లలు, ప్రసూతి వైద్యం), అగద తంత్ర (టాక్సికాలజీ), రసాయన తంత్ర, వాగికా తంత్ర (ఫలదీకరణం, పుంస్త్వ శాస్త్రం). క్రీ.పూ. 800 నుంచి క్రీ.శ. 1000 మధ్యకాలం భారతీయ వైద్య చరిత్రలో స్వర్ణయుగం. ఈ మధ్య కాలంలోనే ప్రఖ్యాత వైద్య గ్రంథాలు చరకుడి 'చరక సంహిత', సుశ్రుతుడి 'సుశ్రుత సంహిత' వెలువడినాయి. చరక సంహిత క్రీస్తుశకం ఒకటవ శతాబ్దానికి, సుశ్రుత సంహిత క్రీ.శ. 7వ శతాబ్దానికి చెందినవిగా నేటి పండితులు పరిగణిస్తున్నారు. ప్రఖ్యాత వైద్య , విద్యా కేంద్రం తక్షశిలలో ఉద్భవించిందే చరకసంహిత. క్రీ.శ. 8వ శతాబ్దంలో సుశ్రుత సంహిత అరబిక్ భాషలోకి, తర్వాతి కాలంలో యూరోపియన్ భాషల్లోకి అనూదితమైంది.

సుశ్రుతుడు శస్త్రచికిత్స పితామహుడిగా, చరకుడు వైద్య నిపుణుడిగా చరిత్రలో ప్రఖ్యాతులయ్యారు. సుశ్రుత సంహిత 125 రకాల శస్త్ర చికిత్స పరికరాల గురించి ప్రస్తావించి, వాటి ప్రయోజనాలు కూడా వివరించింది. వీటిల్లో కొన్ని కొద్దికాలం క్రితం తక్షశిల వద్ద జరిపిన తవ్వకాల్లో బయటపడ్డాయి. వీటిని తక్షశిల వస్తుప్రదర్శనశాలలో భద్రపరచారు. వీటిని క్రీ.పూ. ఒకటవ శతాబ్దానికి చెందినవిగా పరిగణిస్తున్నారు. శ్రవణం (forceps), రంపాలు (saws), దహనీ కరణం లేదా వాత వేయడం (cauteries), సిరంజ్‌లు (syringes), సూదులు (needles), అవయవాల నుంచి ద్రవాన్ని లాగే పరికరం (trocars), మూత్రశలాక (catheters), దర్పణాభ(specula), శస్త్రవైద్యుని కత్తి (scalpel), కత్తెర (scissors) వంటి పరికరాల గురించి వివరణ ఉంది. అంతేకాదు ఈ పరికరాలను తయారుచేసే విధానం, భద్రపరచే పద్ధతి కూడా సుశ్రుత సంహిత చెప్పింది. జీవకుడు బుద్ధుడికి వైద్యుడిగా వ్యవహరించినట్టు బౌద్ధ సాహిత్యం చెబుతోంది. మగధరాజు బింబిసారుడికి సమకాలీనుడైన జీవకుడు తక్షశిలలోని పురాతన వైద్య కళాశాలలో శిక్షణ పొందినవాడే. ఆయన తల, పొట్ట, ఇతర శరీరభాగాలకు శస్త్రచికిత్సలు చేశాడు.

ప్రాచీన భారతీయులు, ముక్కుకు శస్త్రచికిత్స చేయడంలో, గాల్ బ్లాడర్‌లో రాళ్లను తొలగించడంలో అత్యంత నిష్ణాతులు. 1793లో పుణె సమీపంలోని ఒక ఆయుర్వేద వైద్యుడు ఐదుగురు భారతీయులకు శస్త్రచికిత్స ద్వారా వారి ముక్కులను అతికించడాన్ని బ్రిటన్ వైద్యులు థామస్ క్రూసో, జేమ్స్ ఫ్రిండ్లే ప్రత్యక్షంగా చూశారు. అలా శస్త్రచికిత్సలు చేయించుకున్న వారిలో కవాస్కీ అనే ఒక బండి నడిపే వ్యక్తి, మరో నలుగురు సిపాయిలు ఉన్నారు.

1792లో జరిగిన యుద్ధంలో టిప్పుసుల్తాన్ సైనికులు ఈ ఐదుగురు వ్యక్తుల ముక్కులు కోసేశారు. ఈ వార్త మద్రాస్ గెజిట్‌లోనూ, లండన్ నుంచి ప్రచురితమైన నాటి 'జెంటిల్ మెన్స్' పేపర్ (1894 అక్టోబర్) లో వెలువడింది. ముక్కుకు నిర్వహించే శస్త్రచికిత్సలకు సంబంధించి ఉత్తర భారత్‌కు చెందిన 'కంగ్రా' మరో ప్రసిద్ధి చెందిన ప్రదేశం. ఇక్కడ ముక్కులకు ప్లాస్టిక్

## అలనాటి శస్త్ర చికిత్సలకు ఆనవాలు

పురాతన భారతదేశంలో శస్త్రచికిత్సా పరిజ్ఞానం ఉందని రుజువు చేసే కళారూపమిది.

ఇది కౌశాంబిలో దొరికిన టెర్రాకోటా ప్రతిమ. పురాతన భారతదేశంలో శస్త్ర చికిత్సకు సంబంధించిన పరిజ్ఞానం, శస్త్రచికిత్సలు చేసే నైపుణ్యం ఉన్నాయని చెబుతోంది. నిజానికి ఆసియాలోనే శస్త్రచికిత్స పరిజ్ఞానానికి సంబంధించిన మొదటి ప్రతిమగా దీనిని పురావస్తు శాస్త్రవేత్తలు పరిగణిస్తున్నారు. ఇది క్రీస్తుపూర్వం 150 సంవత్సరం ప్రాంతంలోనిది. ఒక పురుషుడి ఉదరానికి చేసిన శస్త్రచికిత్సను ప్రతీకాత్మకంగా చూపుతోంది. ఈ బొమ్మ ప్రస్తుతం అలహాబాద్ వస్తు ప్రదర్శనశాలలో ఉంది. కౌశాంబి పురాతన వత్స రాజ్య రాజధాని. పురాణాధారాల ప్రకారం వత్స రాజ్యానికి నచికేతుడు ఆరవ పాలకుడు. ఇతడు పాండవుల వారసుడు. అభిమన్యుడి వారసుడు. వరదలతో హస్తినాపురం కొట్టుకుపోగా, నచికేతుడు రాజధానిని కౌశాంబికి మార్చాడు. మరొక విశేషం కూడా ఈ చరిత్రలో కనిపిస్తుంది. నచికేతుడు తన వెంట కొత్త రాజధానికి ఒక మహాపురుషుడు, వైద్యశాస్త్రవేత్తను తీసుకువెళ్లాడు. ఆయనే చ్యవనుడు. ఈయన అశ్విని దేవతల ఆరాధకుడు. అశ్విని దేవతల ప్రస్తావన భారతం ఆదిపర్వంలో కనిపిస్తుంది. దీనిని బట్టి ఆ టెర్రాకోట బొమ్మలో కనిపిస్తున్న శస్త్రచికిత్స విధానం చ్యవనునికి చెందినదీ, లేదా ఆ కాలానిదై ఉండాలని అంచనా.

– జాగృతి డెస్క్





శివానంద పిల్లల మరియు ప్రసూతి ఆసుపత్రి
ప్రభుత్వ ఆసుపత్రి వెనుక, కరీంనగర్. ఫోన్: 0878-2264853, 6451853
రీ - ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు వారి కుటుంబ సభ్యులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరు
పిల్లల ఆసుపత్రిలోని సదుపాయాలు
★ 24 గం॥ అత్యవసర సేవలు
★ నియోనేటల్ ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ (NICU)
★ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్
★ అత్యంతాధునాతనమైన ఇంక్యుబేటర్లు మరియు
★ ఫోటో థెరపీ పరికరాలు
అన్ని రకముల వ్యాక్సిన్‌లు ఇవ్వబడును.
మా ధ్యేయం: తల్లి పిల్లల క్షేమం
డా॥ ఎడవల్లి విజయేంద్రరెడ్డి
ఎం.డి.(పిడియాట్రిక్స్)
పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు
డా॥ ఎడవల్లి శైలజ
ఎం.డి. (OBG)
స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు
మెటర్నిటీ ఆసుపత్రిలోని సదుపాయాలు
★ 24 గం॥ అత్యవసర సేవలు
★ అధునాతనమైన ఆపరేషన్ థియేటర్
★ సంతాన సాఫల్యప్రత్యేక చికిత్స (INFERTILITY MANAGEMENT)
★ ప్రసూతి మరియు గర్భకోశ సంబంధ వ్యాధులకు చికిత్స
★ లాప్రోస్కోపి ద్వారా శస్త్ర చికిత్స చేయబడును
★ A/C రూంల సౌకర్యం కలదు.




# దీపావళి

శుభాకాంక్షలు..

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్**

**నిజామాబాద్ జిల్లా**



సర్జరీలు విస్తృతంగా జరిగేవి.

ఆయుర్వేదం ప్రధానంగా రెండు చికిత్సా విధానాలు పేర్కొంది. తొలి నాళ్లలో వైద్యం ప్రధానంగా మూలికలపై ఆధారపడి కొనసాగగా, తర్వాతి కాలంలో క్రమంగా రసాయనాల వాడకం మొదలైంది. ఇందులో ఆచార్య సిద్ధ నాగార్జునుడు నిష్ణాతుడు. ఆయన ప్రముఖ రచనలు 'రసేంద్రమంగళం', 'రసరత్నాకర', 'కక్షపుట'. ప్రపంచంలో పాదరసాన్ని మొట్టమొదటిసారి ఆక్సీకరించింది నాగార్జునుడేనని చెబుతారు. మధుమేహ చికిత్సకు ఆయన జింక్‌ను ఉపయోగించాడు. ఆయన పట్ల గౌరవంతో మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ఒడ్డున 'సిద్ధ నాగార్జున లేబొరేటరి'ని ఏర్పాటు చేయడం విశేషాంశం. ఆయన తర్వాత చాలా మంది ఆయుర్వేదంలో ఉపయోగించే రసాయనాల గురించి అనేక పుస్తకాలు రాశారు. పూర్వ వరంగల్ జిల్లాలోని ప్రముఖ రామప్ప దేవాలయం పైకప్పుపై చెక్కిన క్షీరసాగర మథనం చిత్రంలో, ధన్వంతరి ఒక చేతిలో అమృత కలశం, మరొక చేతిలో జలగలు, కరక్కాయలు పట్టుకొన్నట్టుగా ఉంది. ఆయుర్వేదంలో జలగలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. శరీరంపై తీవ్ర గాయాలైనప్పుడు చేసే ప్లాస్టిక్ సర్జరీలో జలగలను ఉపయోగిస్తారు.

## సిద్ధ

సిద్ధ వైద్యం ద్రవిడ ప్రాంతంలో ముఖ్యంగా తమిళనాడులో




ధన్వంతరి

ప్రాచుర్యంలో ఉంది. పరమశివుడిని ఈ వైద్యానికి ఆద్యుడుగా పేర్కొంటారు. ఆయన ద్వారా పార్వతి, మురుగన్, నంది, అగస్తియార్, సిద్ధార్స్‌కు ఈ వైద్య విధానం గురించి తెలిసిందంటారు. అయితే సిద్ధ వైద్యం ప్రాథమిక లక్షణం ఆయుర్వేదాన్ని పోలి ఉంటుంది. అగస్త్యుడిని సిద్ధ వైద్య విధానంలో పూజనీయుడిగా పరిగణిస్తారు. ఈ వైద్యానికి సంబంధించి 700 గ్రంథాలు ఉన్నాయని చెబుతుండగా వీటిలో 180 ఆధునిక కాలంలో ప్రచురితమయ్యాయి.

## యునాని

యునాని వైద్యం మూలాలు గ్రీస్ దేశంలో (యునాన్) ఉండగా, మధ్య ప్రాచ్యంలో బాగా అభివృద్ధి చెందింది. మధ్యయుగాల్లో భారత్‌లోకి ప్రవేశించిన ఇస్లాం పాలకులు తమతో పాటు ఈ యునానీ వైద్యాన్ని తీసుకువచ్చారు. ముస్లిం పాలకులు యునాని వైద్యానికే ప్రాముఖ్యతనిచ్చారు. ఉదాహరణకు అసఫ్‌జాహీ వంశ పాలకులైన నిజాం అలీఖాన్ ఏప్రిల్ 13,1783న, సికిందర్ అసఫ్ ఝా జనవరి 30,1811న 'ఫ్లిబోటమీ' (శరీరం నుంచి రక్తం తీయడం) చికిత్స చేయించుకున్నారు. నిజాం అలీఖాన్ 1803 వరకు, సికిందర్ అసఫ్ ఝా 1829 వరకు జీవించారు. యూరోపియన్ల ప్రవేశంతో భారతీయ చికిత్సా విధానాల స్థానాన్ని అల్లోపతి, హోమియోపతి వైద్య విధానాలు ఆక్రమించాయి. ముఖ్యంగా ప్రజా బాహుళ్యంలో శస్త్రచికిత్సలు




విపరీత ప్రచారం పొందాయి.

**ప్రాచీన భారతీయ వైద్యంపై శాసనాల సమాచారం**

మనదేశంలో ప్రాచీన వైద్యంపై శాసనాల ద్వారా సమాచారం లభించడం చాలా అరుదు. అటువంటి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేయడం ద్వారా నాటి కాలంలో దేశీయంగా అనుసరించిన చికిత్సా విధానాలు, మన దేశ వైద్యం ప్రభావం ప్రపంచంపై ఏ విధంగా ఉన్నదనేది అర్థం చేసుకోవచ్చు.

బౌద్ధ శాసనాల్లో 'కుశాల మూల' అనే పదం ఎక్కువగా కనిపించింది. బౌద్ధ విహారాల్లో నివసించే భిక్షకులకు అవసరమైన నాలుగు ప్రాథమిక సదుపాయాలు ఇందులో పేర్కొని ఉన్నాయి. ఎ. చివర- వస్త్రాల సరఫరా, బి. పిండపాత-ఆహారం సరఫరా, సి. సెనాసన-పడకలు, సీట్లు, డి. భేషద్య-వైద్య సహాయం.

క్రీస్తుపూర్వం మూడో శతాబ్దానికి చెందిన మౌర్య చక్రవర్తి అశోకుడి రెండవ శిలాశాసనంలో వైద్య చికిత్స, ఔషధాల సరఫరా గురించిన ప్రస్తావన ఉంది. ఈ వివరాలు ప్రాకృత భాషలో ఉన్నాయి. అశోకుడు మనుషులు, జంతువులకు వైద్యచికిత్స,




డా॥ దేమె రాజారెడ్డి
న్యూరో సర్జన్, అపోలో


అందుకు అవసరమైన ఔషధాల సరఫరా సదుపాయాలను కల్పించినట్టు ఈ శాసనం తెలియజేస్తోంది. అంతేకాకుండా ఔషధాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో మూలికా వనాలను పెంచాలని కూడా అశోకుడు ఆదేశించినట్టు ఈ శాసనంలో ఉంది. 1928లో ఆంధ్రప్రదేశ్‌లో జొన్నగిరి శిలాశాసనాన్ని ఘోష్ మొట్టమొదటగా కనుగొన్నారు. భారత్‌లోని అశోకుడి అతిపెద్ద శిలాశాసనాల్లో ఇది కూడా ఒకటి. జూన్ 11, 1929న హర్‌గ్రీవ్స్ దీని వివరాలను మొదటిసారి ప్రచురించాడు. 1929 సెప్టెంబర్ 'భారతి' మాసపత్రికలో మల్లంపల్లి సోమశేఖరశర్మ, వెంకటరామయ్య ఈ శిలాశాసనం గురించి వివరించారు. అశోకుడి శాసనాలపై రాసిన పుస్తకంలో బారువా ఈ శిలా శాసనం గురించి పేర్కొన్నాడు. 1957-58లో 'ఎపిగ్రాఫికా ఇండికా' సంచికలో సర్కార్ ఈ శిలాశాసనం గురించి సవివరంగా ప్రచురించారు. 1975లో సుబ్రహ్మణ్యం 'అశోకుడి ఎర్రగుడి శిలా శాసనములు' పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. ఈ శాసనాన్ని క్రీ.పూ. 244-245 ప్రాంతంలో చెక్కించి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

విష్ణుకుండిన రాజు గోవిందవర్మన్ వేయించిన సంస్కృత తామ్ర శాసనం తుమ్మలగూడెంలో లభించింది. క్రీ.శ.5వ శతాబ్దానికి చెందిన ఈ శాసనంలో రాణి, ఇంద్రపురలో నెలకొల్పిన విహారాల్లోని బౌద్ధ భిక్షువుల వైద్య చికిత్సల నిమిత్తం ఏర్పాట్లు చేసినట్లు పేర్కొని ఉంది.

సైదాపురంలో క్రీ.శ. 1042కు చెందిన ఒక శిలాశాసనం లభ్యమైంది. పశ్చిమ చాళుక్య రాజు రెండవ జయసింహుడికి చెందిన ఈ శాసనంలో అప్పట్లో ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు, సంస్కృత పండితుడు అగ్గలయ్య ప్రస్తావన ఉంది. ఆయన







ఎంత పండితుడో అంత శస్త్రచికిత్స నిపుణుడు కూడా. 'శస్త్రకుశల', 'వైద్య రత్నాకర' అనే బిరుదులు పొందారు. ఇతర వైద్యులు నయం చేయడం సాధ్యం కాదని ప్రకటించిన వ్యాధులను ఆయన తన చికిత్స ద్వారా నయం చేసినట్టు శాసనంలో ఉంది. వ్యాధుల చికిత్సా విధానంలో ఔషధాలు ఇవ్వడంతో పాటు, శస్త్రచికిత్సలు కూడా జరిపేవారు.

చోళరాజు రెండవ వీర రాజేంద్రుడి (క్రీ.శ. 1154-1167) కాలం నాటి తిరుమక్కడల్ సంస్కృత శాసనంలో, రాజు 15 పడకలతో కూడిన ఒక ఆరోగ్యశాల (ఆసుపత్రి)ను నిర్మించారని, అందులో ఒక సర్జన్, ఒక ఫిజిషియన్, ఇతర సిబ్బందిని నియమించారని పేర్కొని ఉంది. ఆ ఆసుపత్రిలోని కొన్ని పడకలను చిన్న పిల్లలకు ప్రత్యేకించినట్టు శాసనం పేర్కొంది.

కాకతీయ గణపతిదేవుడు (క్రీ.శ. 1261) ఆసుపత్రి, ప్రసూతి ఆరోగ్యశాలను ఏర్పాటు చేసి, అవసరమైన సిబ్బందిని నియమించారని మల్కాపురం సంస్కృత శిలాశాసనంలో ఉంది. దీన్ని పాశుపత ముని, రాజగురువు విశ్వేశ్వర శైవాచార్య నిర్మించారు.

ఆయుర్వేద వైద్యవృత్తిని కొనసాగిస్తున్న బ్రాహ్మణులకు అగ్రహారాలను దానం ఇచ్చినట్టు సదాశివరాయలి కొండవీడు సంస్కృత శాసనం, రెండవ హరిహర (క్రీ.శ. 1376) శాసనం వెల్లడిస్తున్నాయి. రాజమహేంద్రవరానికి చెందిన పాలకుడు కాటయ వేమారెడ్డి కుమార్తె అనితల్లికి చెందిన శాసనం ప్రకారం, క్రీ.శ. 1423లో పరహితాచార్య అనే వైద్యుడికి కలువచెర్వు గ్రామాన్ని దానంగా ఇచ్చారు. ఈ వైద్యుడి పూర్వికులు గొప్ప వైద్యులు వేదపండితులు కూడా.

ప్రాచీనకాలంలో మనదేశంలో ఆయుర్వేద వైద్య విధానమే కొనసాగేదని, పురాతన సాహిత్యం, శాసనాలు స్పష్టం చేస్తున్నాయి. నాటి రాజులు ప్రజలకు ఆయుర్వేద వైద్య సదుపాయాలు కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మన దేశంలో అనుసరిస్తున్న వైద్యవిధానాన్ని ప్రాచీన వైద్య చికిత్సా వ్యవస్థతో సరిపోల్చి, ప్రజల ఆరోగ్యం మెరుగుదల కోసం మరింత ఉత్తమ విధానాన్ని అమల్లోకి తీసుకొని రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో, ప్రాచీన వైద్య విధానం ఎంతవరకు ఉపయోగపడ గలదనేది ప్రశ్న. వ్యాధి నిర్ధారణ విషయంలో మన ప్రాచీనులు, అప్పట్లో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఏ పద్ధతులు అనుసరించారన్నది



పరిశీలిస్తే, అవి ఎక్కువగా స్వాభావిక రీతిలో ఉండటం గమనార్హం. ఆ విషయాలలోకి వెళ్లే ముందు ప్రస్తుతం భారతదేశంలో ఎక్కువగా ఉన్న ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవాలి.

## భారత్‌లో నేటి ఆరోగ్య సమస్యలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ 2008లో విడుదల చేసిన నివేదికలో, తక్కువ ఆదాయవర్గాలకు చెందినవారు చనిపోవడానికి పది ప్రధాన వ్యాధులు కారణంగా పేర్కొంటూ, వాటి వివరాలు ఈ క్రింది పట్టికలో ఇచ్చింది.


| వ్యాధి | మరణాలు మిలియన్లలో | మరణాల శాతం |
|---|---|---|
| 1. దిగువ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు | 2.94 | 11.2 |
| 2. కరోనరీ గుండె జబ్బులు | 2.43 | 9.4 |
| 3. డయేరియా | 1.81 | 6.9 |
| 4. హెచ్‌ఐవీ/ఎయిడ్స్ | 1.51 | 5.7 |
| 5. స్ట్రోక్ | 1.48 | 5.6 |
| 6. సీఓపీడీ | 0.94 | 3.6 |
| 7. క్షయ | 0.91 | 3.5 |
| 8. నవజాత శిశువుల్లో ఇన్‌ఫెక్షన్లు | 0.90 | 3.4 |
| 9. మలేరియా | 0.86 | 3.3 |
| 10. ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో పుట్టడం | 0.84 | 3.2 |

మన దేశంలో ఆరోగ్య సమస్యలకు రక్షితనీటి సరఫరా కొరత, పారిశుద్ధ్య లేమి, విపరీత జనాభా, సరైన పని పరిస్థితులు లేకపోవడం, పోషకాహార లోపం, రక్తనాళాలకు సంబంధించి వ్యాధులు, ఇతర వ్యాధులు ప్రధాన కారణం. ఆరోగ్యం విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు పూర్తి వ్యత్యాసం ఉంది. ఇది గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందనడం ఎంతమాత్రం అసత్యం కాదు. భారత్‌లో ప్రస్తుతం చికిత్స అవసరమైన ప్రధాన సమస్యలు, వ్యాధులు... 1. గ్రామాల్లో పోషకాహార లోపం, పట్టణాల్లో ఊబకాయం, 2. క్షయ, 3. మధుమేహం, 4. హెచ్‌ఐవీ/ ఎయిడ్స్, 5. రోడ్డు ప్రమాదాలు, 6. ఫ్లోరోసిస్, కిడ్నీ వ్యాధులు.

గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార విలువలు చాలా తక్కువగా ఉన్నాయని దేశంలో నిర్వహించిన పోషకాహార సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. జాతీయ పోషకాహార బ్యూరో నివేదికలు 21&22, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-3 గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పోషకాహార లోపాన్ని బట్టబయలు చేశాయి. జాతీయ పోషకాహార బ్యూరో నివేదిక ప్రకారం దేశంలో బడి పూర్వ పిల్లల్లో 60% మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. సగటున వీరి సంఖ్య 21%. కేవలం మూడింట ఒక వంతు మంది బడి పూర్వ పిల్లలకు మాత్రమే సంపూర్ణ పోషకాహారం అందుతోంది. కౌమారప్రాయుల్లో 50% మందికి, వయోజనుల్లో 70-80 శాతం మందికే పోషకాహారం అందుతున్నట్టు ఈ సర్వేలు స్పష్టం చేశాయి. ఇక మహిళల విషయానికి వస్తే 67-70% మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-3 ప్రకారం, 2005-06లో 29 రాష్ట్రాల్లో మహిళలు, పిల్లల అనారోగ్యంతో బాధపడుతున్నారు. 45.9% మంది బడిపూర్వ పిల్లలు ఉండాల్సిన దానికంటే


Happy Diwali
Dr. K. Mallikarjuna Reddy
Dr K Shiva Prasad Reddy
MS( General Surgery )
Dr Srija MBBS,DGO
Adarsha Hospital
Bhainsa Dist . Nirmal
Dr Raghunadan Reddy D Ortho
DNB Fellow in joint Replacement Surgery
Dr Nalini MD ( Anaesthesia ( Osm )
Vijaya Hospital, Nirmal
VIJAYA HOSPITAL
Beside Thirumala Theatre, NIRMAL Dist


NITYA ENT
CARE HOSPITAL
CARE YOU CAN TRUST
Advanced ENT Endoscopy Centre
24hr SERVICE EVERYDAY
చెవి చికిత్స
ముక్కు చికిత్స
గొంతు చికిత్స
థైరాయిడ్ చికిత్స
ALL HEALTH INSURANCE CARDS ACCEPTED
HELPLINE
9346520678
Dr. C.S.Chaitanya
M.B.B.S. M.S. ENT
Regd. No. 01445
Mahalaxmi Colony, Housing Board Road, ARMOOR, NZB




తక్కువ బరువుండటమో, లేదా పోషకాహార లోపంతో బాధపడటమో జరుగుతోంది. దీన్నిబట్టి చూస్తే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర వైఫల్యం చెందాయని చెప్పక తప్పదు.

భారత్‌ను ప్రపంచంలో క్షయవ్యాధికి రాజధానిగా పరిగణిస్తారు! ఏటా దేశంలో కొత్తగా 1.9 మిలియన్ క్షయ కేసులు నమోదవుతున్నాయి. అలా ప్రపంచంలోనే అత్యధిక క్షయ కేసులు నమోదవుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏటా దేశంలో 3 లక్షల 25 వేల మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారు. ఏ కాలంలోనైనా దేశంలో 3.8 మిలియన్ల మంది క్షయ రోగులు ఉంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్షయ కారణంగా మరణించే ప్రతి ఐదుగురిలో ఒకరు భారతీయుడే. దేశంలో క్షయ చికిత్సకు అమల్లో ఉన్న బహుళ–ఔషధ విధానానికి టి.బి. క్రిమి లొంగక పోవడం పెను సమస్యగా మారింది.

అలాగే ప్రపంచంలో అత్యధిక మధుమేహ కేసులూ మన దేశంలోనే నమోదవుతున్నాయి. 2025 నాటికి మధుమేహ పీడితుల సంఖ్య 57.2 మిలియన్లకు చేరుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఈ బెడదను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో రక్షితనీటి సరఫరాను అందించడంలో వైఫల్యంతో, దంత (డెంటల్), స్కెలిటల్ ఫ్లోరోసిస్ కేసులు అధికంగా నమోదవుతున్నాయి. దేశంలో 66 మిలియన్ల మంది ఫ్లోరోసిస్ బారిన పడే ప్రమాదం పొంచివుండగా, ఇప్పటికే ఆరు మిలియన్ల మంది ఈ వ్యాధి బారినపడి అంగవైకల్యాన్ని ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథను తెలంగాణలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. అతిసార (డయేరియా) వ్యాధి ముఖ్యంగా గ్రామాల్లో ఇప్పటికీ వ్యాపిస్తోంది. ఐదేళ్ల లోపు పిల్లల్లో 40% మరణాలు కేవలం దీనివల్లనే కలుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. పారిశుద్ధ్యలేమి ఇందుకు ప్రధాన కారణం. అధిక శాతం గ్రామీణ ప్రాంతాలకు ఇప్పటికీ రక్షితనీటి సరఫరా కలగానే మిగిలిపోయింది.

దేశంలో ఇప్పటికీ ఐదు మిలియన్ల కంటే ఎక్కువమంది హెచ్ఐవీతో బాధ పడుతున్నారు. ఇక క్యాన్సర్ పరిస్థితి చెప్పాల్సిన అవసరమే లేదు. 80% కేసుల్లో రోగులు వ్యాధి ముదిరిన స్థితిలో ఆసుపత్రులకు రావడంతో చికిత్స వల్ల పెద్దగా ఫలితం ఉండటం లేదు.

**ఆధునిక కాలానికి అలనాటి వైద్య విధానం!**

నేటికాలంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స పద్ధతుల్లో




**పరిశుభ్రతకు, రోజువారీ వ్యాయామానికి ప్రాధాన్యతనిస్తూ, దీర్ఘాయుష్షుకు అనుసరించదగిన పద్ధతులను కూడా ఆయుర్వేదం పేర్కొంది. అందువల్ల మన ప్రాచీన వైద్యవిధానాన్ని నిశితంగా పరిశీలిస్తే, ప్రస్తుతం మానవ జీవితానికి ప్రమాదకరంగా మారిన వ్యాధుల నిరోధానికి ఏం చర్యలు తీసుకోవాలో స్పష్టంగా అవగతమవుతుంది.**


ఉపయోగించే ఔషధాలు, ఉపకరణాల పరంగా అల్లోపతి బాగా అభివృద్ధి చెందిందనేది నిర్వివాదాంశం. ఫలితంగా పురాతన వ్యాధి నిర్ధారణ పద్ధతులకు కాలం చెల్లిపోయింది. వలసపాలన వచ్చిన తర్వాత, మన ప్రాచీన వైద్యవిధానాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. నేడు మరణాలకు ప్రధాన కారణం రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులు. ఉదాహరణకు కరోనరీ హార్ట్ డిసీజెస్, సెరబ్రో వ్యాస్క్యులార్ యాక్సిడెంట్స్, మధుమేహం, పోషకాహార లోపం ఈ వ్యాధులకు కారణమవుతున్నాయి.

2002లో ప్రపంచ వ్యాప్తంగా వ్యాస్క్యులార్ డిసీజెస్ వల్ల సంభవించిన మరణాల సంఖ్య 16.7 మిలియన్లు. కరోనరీ వ్యాస్కులార్ వ్యాధితో పాటు స్ట్రోక్ రావడం ఈ మరణాలకు ప్రధాన కారణం. భారత ప్రజల్లో ఈ వ్యాధులు సర్వసాధారణమయ్యాయి. అమెరిన్లతో పోలిస్తే భారతీయుల్లో ఈ వ్యాధులు 3–4 రెట్లు, చైనీయుల కంటే 6 రెట్లు, జపనీయులకంటే 20 రెట్లు అధికం! ముఖ్యంగా ఆహారపు అలవాట్లే ఈ వ్యాస్క్యులార్ డిసీజెస్‌కు ప్రధాన కారణం.

మన ప్రాచీన వైద్య విధానంలో వ్యాధి నివారణకే ప్రాధాన్యత ఎక్కువ. అందువల్ల రోజువారీ తీసుకోవాల్సిన ఆహారంపై ఆయుర్వేదం విధి విధానాలను పేర్కొంది. వీటిని ఒక నియమంగా అనుసరించడం తప్పనిసరని స్పష్టం చేసింది. పరిశుభ్రతకు, రోజువారీ వ్యాయామానికి ప్రాధాన్యతనిస్తూ, దీర్ఘాయుష్షుకు అనుసరించదగిన పద్ధతులను కూడా ఆయుర్వేదం పేర్కొంది. అందువల్ల మన ప్రాచీన వైద్యవిధానాన్ని నిశితంగా పరిశీలిస్తే, ప్రస్తుతం మానవ జీవితానికి ప్రమాదకరంగా మారిన వ్యాధుల నిరోధానికి ఏం చర్యలు తీసుకోవాలో స్పష్టంగా అవగతమవుతుంది. అందువల్ల మన ప్రాచీన వైద్య శాస్త్రాన్ని, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం చాలా అవసరం.

**అను: జమలాపురపు విఠల్‌రావు**





# సమాజానికీ చికిత్స అవసరమే!



కళారత్న డా॥ జీవీ పూర్ణచందు,
9440172642

మహమ్మారి వ్యాధులకు మూలకారణం ఏది ('కుతో మూలః)? అని అగ్నివేశుడనే శిష్యుడు అడిగితే, 'అందుకు మూలకారణం అధర్మం' (తస్య మూలమధర్మః) అని గురువు ఆత్రేయుడు జవాబిచ్చినట్టు చరకసంహిత పేర్కొంది. ఈ సామాజిక అధర్మమే కరోనా వంటి మహమ్మారి వ్యాధుల రూపంలో ప్రపంచం మొత్తాన్ని చుట్ట బెట్టింది! ఎక్కడో చైనాలో, ఎవరో గబ్బిలాలు తింటే ఇక్కడ మనం గంట గంటకూ శానిటైజర్‌తో చేతులు కడుక్కోవలసి వచ్చింది కదా! ఒకరి అధర్మం మొత్తం ప్రపంచానికే శాపం కాగలదు. సామాజిక వైద్యం (సోషల్ మెడిసిన్) గురించిన అవగాహన ప్రజలకు కలిగితే.. ఇలాంటి అధర్మాలు, తద్వారా జనించే మహమ్మారులూ అదుపులోకొస్తాయి. వ్యక్తుల శరీరారోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యాల గురించిన చర్చ వలన ఆరోగ్యవంతులైన వ్యక్తుల కూటమిగా సమాజం బలసంపన్నం అవుతుంది. రోగానికి చికిత్స మాత్రమే చెప్తే అది సగం శాస్త్రమే అవుతుంది. ఆరోగ్యవంతుడి ఆరోగ్యాన్ని కాపాడటానికి, వచ్చిన వ్యాధి తేలికగా తగ్గటానికీ సామాజిక వైద్యం అవసరం అవుతుంది.




## రోగ మూలాలకు చికిత్స

'స్వస్థస్య స్వాస్థ్య రక్షణం' (ఆరోగ్యవంతుడి ఆరోగ్యాన్ని కాపాడటం– prevention) అనే విధానం పునాదిగా ఆయుర్వేద శాస్త్ర నిర్మాణం జరిగింది. "ఆరోగ్యమూల ముత్తమమ్" అంటుందీ శాస్త్రం. "ఆతురస్య వికార ప్రశమనమ్" (రోగికి ఏర్పడే బాధల్ని తగ్గించటం– treatment) ఈ శాస్త్రానికి రెండో అవధి. రోగాన్ని రానీకుండా తట్టుకునే శక్తిని, వచ్చిన రోగాన్ని జయించే శక్తిని దేహానికి ఇవ్వటం ద్వారా స్వాస్థ్య రక్షణ (ఆరోగ్యాన్ని కాపాడాడని) ఆయుర్వేదం కట్టుబడి ఉంటుంది. ఈ సూత్రాలన్నీ సమాజ ధర్మాన్ని అనుసరించి రూపొందాయి.

మనిషి సంఘజీవి. మనుషులకొచ్చే చాలా రుగ్మతలకు బాధ్యత సంఘానికీ ఉంది. కొన్ని సందర్భాల్లో సంఘమే వ్యాధి ప్రేరకం అవుతోంది! ఇప్పుడొస్తున్న వ్యాధుల్లో మనిషి జీవన విధానానికి (Life style) సంబంధించినవే ఎక్కువ. మనిషి జీవన విధానం సమాజం పోకడ మీద ఆధారపడి ఉంటుంది. సంతోషకర, ఆరోగ్యకర, శాంతియుత సమాజంలో జీవిస్తున్న వ్యక్తుల ఆరోగ్యం పదిలం. అనారోగ్యకర, అశాంతిమయ, అస్థిర సమాజంలో జీవిస్తున్న వ్యక్తుల ఆరోగ్యం అస్తవ్యస్తం. సమతుల్య పర్యావరణం, బలవర్ధక ఆహారం, స్వచ్ఛమైన నీరు, గాలి, నేల మీదే నాణ్యమైన జీవన విధానం ఆధారపడి ఉంటుంది. సమాజ పోకడతో నిమిత్తం లేకుండా రోగాన్ని రోగి వ్యక్తిగత విషయంగా ఆయుర్వేదం భావించదు. డబ్బుతో ఆరోగ్యాన్ని కొనవచ్చుననేది అపోహ. కరోనా కష్టకాలంలో గ్రామీణ పేదలే భద్రంగా జీవించారు. చాలామంది కోటీశ్వరులు ఆయుష్షునే కాదు, ఆస్పత్రుల్లో ఆక్సిజన్‌ను కూడా కొనలేకపోయారు.

మనిషి, మనసు, ప్రకృతి సమన్వయంగా ఆయుర్వేద చికిత్సాసూత్రాలు రూపొందాయి. శారీరకంగా, నైతికంగా, సామాజికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా మనిషి నడవడిని ఆయుర్వేదం అధ్యయనం చేస్తుంది. వ్యాధులకు మూలాలు వెదుకుతుంది. ముఖ్యంగా రోగ కారణానికి చికిత్స చేయాలంటుంది. ఇవన్నీ ఆదిమకాలం నాటి మనుషులకు వర్తించే సిద్ధాంతాలని కొందరు వాదిస్తుంటారు. నిజానికి యుగధర్మాలు మారాయే గానీ, ప్రకృతి ధర్మాలు మారలేదు. చికిత్సా సూత్రాలూ మారలేదు. ఒకప్పుడు శరీరశ్రమతో కూడిన జీవనవ్యవస్థ ఉండేది. ఈ 2020 మిలీనియం కాలంలో మానసిక శ్రమతో కూడిన జీవన వ్యవస్థ ఏర్పడింది. శారీరక శ్రమ క్రమేణా తగ్గిపోతోంది. మనిషి ఒకనాటి కన్నా ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనౌతున్నాడు. వాణిజ్య ధోరణులు మన సమాజాన్ని గుప్పెట్లోకి తీసుకున్నాయి. మానవ సంబంధాలు మరింతగా క్షీణించాయి. ఆరోగ్య స్పృహ అంతరించింది. విదేశీ వ్యామోహం ప్రబలింది. మానవ సంబంధాలు, మానవతా విలువలు తగ్గిపోయాయి. భాషా సంస్కృతుల పట్ల ఏవగింపు ఎక్కువైంది. గ్లోబలైజేషన్ మహిమ ఇదంతా! గత ఇరవై ఏళ్లలో మనుషుల తీరులో ఎంతో మార్పు గమనిస్తున్నాం. దాని ప్రభావం ఈ కాలపు వ్యాధుల మీద ఉంది. ఈ మూలాలను పట్టించుకోకపోతే షుగరు, బీపీ, గుండె









48 సంవత్సరాలుగా వైద్యసేవలో...

# వివేకానంద హాస్పిటల్

Regd. No. 242/1974

నిర్వహణ: వివేకానంద మెడికల్ ట్రస్ట్



## ఉచిత వైద్యశిబిరములు






## కోవిడ్ ఉధృతరోజులలో వైద్యసేవలు






## హాస్పిటల్ సదుపాయాలు




- ఓ.పి. విభాగం
- 15 పడకల నర్సింగ్ హోమ్
- ఆపరేషన్ థియేటర్
- అనుభవజ్ఞులైన డాక్టర్ల వైద్యసేవలు
- డెంటల్ విభాగం
- అంబులెన్స్ సదుపాయం
- ఆధునిక పరికరాలతో లేబొరేటరి



డా॥ టి. నారాయణరావు, M.D.D.D.
చైర్మన్

డా॥ బి. తిరుపతిరావు, M.D. - హోమియో
సెక్రటరీ

శ్రీరామ గణేశశర్మ, B.E.
ట్రెజరర్

డా॥ యం. విజయగోపాల్, M.D.
మానసికవైద్యనిపుణులు ట్రస్టీ

బుద్ధరాజు శివాజీ
ట్రస్టీ, వ్యాపారవేత్త

డా॥ నితీష్ నేమాని, M.B.B.S.
ఎమర్జెన్సీ సర్వీస్ ట్రస్టీ

డా॥ రజనీ శిరీష్ సర్వాటే
M.B.B.S., D.L., O.D.G.O, (ICMCH)
ట్రస్టీ

#49-9-24, లలితానగర్ | #45-33-45, సంఘం ఆఫీస్ రోడ్, అక్కయ్యపాలెం
విశాఖపట్నం. ✆ 0891-2740640 / 7382049640 www.vmthospital.org.in

విరాళముల కొరకు ✆ 98483 30640 / 94905 43981 / 99486 42267

జబ్బులు, కీళ్లనొప్పులు ఆఖరికి కేన్సర్‌కు కూడా సమాధానం దొరకదు. ఈ సామాజిక కారణాలను దృష్టిలో పెట్టుకునే చికిత్సా సూత్రాలను రూపొందించుకోవాలి. తదనుగుణంగా రోగి నడవడి మారినప్పుడే వ్యాధి దీర్ఘవ్యాధిగా మారకుండా ఉంటుంది.

### హితాహార విహారాలు

ఆహారం, విహారం ఇవి రెండూ సామాజిక వైద్యానికి ముఖ్యాంశాలు. నాణ్యమైన ఆహారం ఎంత ముఖ్యమో, నాణ్యమైన జీవితం కూడా అంతే ముఖ్యం. మన ఆహారాన్ని, జీవన విధానాన్ని దెబ్బతీసే అవలక్షణాలను చరకుడు గ్రామ్యాహారం, గ్రామ్యవిహారం అని రెండుగా పేర్కొన్నాడు. విచక్షణ లేకుండా అనారోగ్యకర అహితాహారాన్ని (frozen, reheated, junk and fast foods) తినటం గ్రామ్యాహారం. వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవటం, నైతికతని, ఆధ్యాత్మికతని వదిలేయటం, రుతువులకు వ్యతిరేకంగా వ్యవహరించటం ఇవన్నీ గ్రామ్యవిహారాలే! వీటిని సరిచేసుకునే సూత్రాలు "స్వస్థవృత్తం" అనే విభాగంలో ఉన్నాయి. వ్యక్తుల సామాజిక బాధ్యతల్ని ఈ విభాగం చర్చిస్తుంది. సమాజ పోకడ (social behavior), వ్యక్తుల నడవడి, వ్యాధులపైన వీటి ప్రభావం, జీవన ప్రమాణాల్ని పెంచుకోవటం, ఆయుష్షు కాపాడుకోవటం, ముంచుకొచ్చే ముసలితనం నివారణ, అంటువ్యాధుల్ని అరికట్టడం.. వీటి అధ్యయనం స్వస్థవృత్తంలో ఉంది. ఈ ఆయుర్వేద మార్గంలో జీవించగలిగితే రానున్న అనేక కొత్త మహమ్మారుల తాకిడి లేకుండా రక్షణ పొందగలుగుతాం.


### గ్రామ్యాహారాలు

శరీరానికి ఏది సరిపడుతుందో అది "యుక్తాహారం". 'వర్ణ' అంటే చేసే వృత్తిని బట్టి, 'ఆశ్రమ' అంటే, వయసుని బట్టి, 'కాల' అంటే రుతువును బట్టి, 'దేశ' అంటే నివసించే ప్రదేశాన్ని బట్టి తమకు తగిన ఆహారాన్ని ఎంచుకోవటాన్ని యుక్తాహారం అంటారు. మంచుకొండల దేశాల వాళ్ల జీవన సూత్రాలు ఉష్ణమండలంలో ఆరుగాలం కష్టించే రైతన్న, కూలన్నలకు వర్తించవు కదా! కాబట్టి, వర్ణ, ఆశ్రమ, కాల, దేశ పరిస్థితులకు తగినట్టుగా ఆహార ప్రణాళిక ఉండాలి. దానికి విరుద్ధమైనది "గ్రామ్యాహారం". అంటే నాగరిక ఆహారం (junk food). 1. పులుపు, ఉప్పు, కారంతో కూడిన క్షార పదార్థాలు 2. ముదిరిన, వడలిన, చాలా రోజులు నిల్వ ఉంచిన కూరగాయలు 3. ఎండు మాంసం 4. నూనె పదార్థాలు, 5. శనగపిండి, మైదాపిండి వంటి పదార్థాలతో తయారైన వంటకాలు 6. అతిగా చిరుధాన్యాలు తీసుకోవడం 7. ఒకదాని కొకటి విరుద్ధ పదార్థాలు (విందు భోజనాల్లో పెరుగన్నం తినగానే ఐస్‌క్రీమ్ తినటం వంటివి) 8. శరీరతత్త్వాలకు విరుద్ధమైనవి 9. నెయ్యి, పాల ఉత్పత్తుల్ని విషాలుగా భావించి నెయ్యి లేని రూక్షపదార్థాలు తినటం 10. క్షారాలు, కారాలు, ఊరగాయలు అతిగా తినడం 11. ఫ్రిజ్‌లో పెట్టిన అతి చల్లని పెరుగుని రోజూ తినటం 12. నిల్వ ఉండే రసాయనాలు కలిపిన కల్తీ పదార్థాలు తీసుకోవడం 13. బిరియానీ, పలావ్ వంటి కష్టంగా అరిగే పదార్థాలు తినడం 15. వేళాపాళా లేని భోజన అలవాట్లు.. ఇవన్నీ గ్రామ్యాహారాలే! ఇవే నిత్య జీవితంలో ఒడుదొడుకులకు (lifestyle disorders) కారణం అవుతాయి. శీతలీకరణ యంత్రాలు (ఫ్రిజ్‌లు) లేని ఆ రోజుల్లోనే చరకుడు అతి చల్లగా ఉండే పెరుగు తింటే షుగరు పెరుగుతుందని చెప్పగలిగాడు. షుగరు వ్యాధి జీవనవిధానం వలన సంక్రమించే వ్యాధుల్లో ముఖ్యమైంది కదా!

### గ్రామ్యవిహారాలు

చరకుడు గ్రామ్యవిహారాల గురించి కూడా




హెచ్చరించాడు. చాలా వ్యాధులకు మనం చేసే పనులే (lifestyle factors) కారకాలనీ, తగినంత శారీరక శ్రమ లేకపోవటం మద్యపానం, ధూమపానం, భావోద్వేగాల నిగ్రహం లేకపోవటం, తన మీద తన అదుపు కోల్పోవటం, భయం, కోపం, బాధ, అసూయ, ఈర్ష్య వంటి వాటికి లొంగిపోవటం ఇవన్నీ గ్రామ్యవిహారాలు. ఇవి నాగరిక సమాజ పోకడలవలన అలవడే అంశాలు. చాలా దీర్ఘ వ్యాధులకు ఇవే మూలకారణాలు కూడా.

**రానున్న కాలంలో కరోనాని మించిన మహమ్మారి వ్యాధులు అనేకం పుట్టుకు రావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాటిని నివారించటానికి 'ఆచార రసాయనం' ప్రయోగించాలని, దాని వలన వ్యక్తులే కాదు, మొత్తం సమాజం సురక్షితం అవుతుందనీ ఆయుర్వేద శాస్త్రం చెప్తోంది.**




### ఆచార రసాయనం


రానున్న కాలంలో కరోనాని మించిన మహమ్మారి వ్యాధులు అనేకం పుట్టుకు రావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాటిని నివారించటానికి 'ఆచార రసాయనం' (behavioural tonic) ప్రయోగించాలని, దాని వలన వ్యక్తులే కాదు, మొత్తం సమాజం సురక్షితం అవుతుందనీ ఆయుర్వేద శాస్త్రం చెప్తోంది.

'రసం' అంటే పోషకత్వం కలిగిన సారవంతమైన భాగం. 'అయనం' అంటే ప్రయాణం. 'రసాయనం' అంటే పోషకాలు శరీరం అంతా వ్యాపించటం అని! అలా వ్యాపించాలంటే శరీరం, మనసు, సమాజమూ మూడూ సహకరించాలి. అందుకు పాటించవలసిన ఆచారాల్ని (attitudes) 'ఆచార రసాయనాలు' అంటారు. రసాయనం అంటే ఆయుష్షును పెంచి వార్ధక్యాన్ని నిరోధించేదని (prolonging life and preventing old age) అర్థం. ఈ రసాయనాన్ని ఆచరణలోకి తేవటం అంటే జీవనవిధానం(lifestyle) లో మార్పు. తద్వారా ఇమ్యూనిటీ పెంచుకోగలగాలి. వ్యక్తులుగా మనందరి ఇమ్యూనిటీయే మన సమాజానికి ఇమ్యూనిటీ కాగలదు.

ఆయుర్వేదంలో చెప్పిన ప్రతీ సూత్రం సామాజికంగా ఉంటుంది. ఉదాహరణకు 'మనకు కరోనా సోకకుండా ఉండాలంటే మాస్కులు వేసుకుని, శానిటైజరుతో చేతులు కడుక్కోవాలి' అని ప్రచారం చేస్తున్నారు. అలా చెప్పటం వలన చాలామంది నియమాలు పాటించకుండా 'నా ఇష్టం, నాకు కరోనా రాదు' ఇలా వాదించారు కూడా. ఇదే విషయాన్ని ఆయుర్వేద సంహితాకారులైతే, 'మన నుండి ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకోండి' అని సున్నితంగా చెప్తారు. వ్యాధి నివారణలో వ్యక్తిని బాధ్యుణ్ణి చేస్తారు. చెప్పే విధానంలో ఈ రెంటికీ తేడా ఉంది. సామాజిక దృష్టి అంటే ఇదే. సమాజహిత ఆలోచనా విధానమే మహమ్మారి వ్యాధులకు నివారకం అంటూ చరకుడు ఆచార రసాయనాలను సూచించాడు.

- **సత్యవాది:** నిజాయితీతో వ్యవహరించాలి. పోలీసుల్ని చూసి మాస్కుని గడ్డం మీంచి ముక్కు మీదకు లాగేవాడు సత్యవాది కాలేదు. పైగా వ్యాధి వ్యాపకుడౌతాడు.
- **క్రోధ:** కోపం వదిలి ప్రశాంతంగా ఆలోచించే






వ్యక్తి తన వలన ఇతరులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తాడు.

- **మద్యమైథుననివృతమ్:** మద్యపానం, ధూమ పానం, వ్యభిచారం.. ఇవి వ్యాధుల వ్యాప్తికి కారణాలు. వాటికి దూరంగా ఉండాలి.
- **అహింస:** అంటువ్యాధులు ప్రబలినప్పుడు జంతుహింస, మాంసాహారం తీసుకోవడం వదిలేసి జీవకారుణ్యంతో జీవించగలగాలి.
- **అనాయాసం:** అతిగా ఆందోళనలు, దిగుళ్లు రోగ నిరోధక శక్తిని (ఇమ్యూనిటీ) తగ్గిస్తాయి. కాబట్టి ఆత్మ విశ్వాసంతో వ్యవహరించాలి.
- **ప్రశాంతం:** నిర్మాణాత్మక ఆలోచనల వలన మనోబలం, ఆత్మబలం పెరుగుతాయి.
- **ప్రియవాదినమ్:** మంచి మాటలతో, మంచి మనసుతో వ్యవహరించాలి. లోకకల్యాణాన్ని కోరుతూ ఆలోచనలు చేయాలి.
- **జపం:** మనసు పెట్టి ఆలోచించటం (concentration) మనోబలాన్ని పెంచుతుంది. అందువలన మానసిక శక్తి శారీరక శక్తిగా రూపొందుతుందని శాస్త్రవేత్త ఫ్రాయిడ్ పేర్కొన్నాడు. 'యోగశ్చిత్తవృత్తి నిరోధకః' అనే పతంజలి యోగసూత్రం కూడా ఇదే చెప్తుంది.
- **ధీరమ్**– స్థిరమైన ఆలోచనలు చేయాలి. చంచలత్వాన్ని వదిలేయాలి. సూటిదనం పెంచుకోవాలి.
- **తపస్వినమ్:** ధ్యానం, ప్రాణాయామం లాంటివి చేస్తుంటే శరీరానికి యౌగిక బలం కలుగు తుంది.
- **దేవ గో బ్రాహ్మణ ఆచార్య గురువృద్ధార్చనరథమ్:** మేధావులు, గురువులు, వయోవృద్ధుల్ని గౌరవించే తత్త్వం అలవరచుకోవాలి.




- **శౌచం:** శారీరక, మానసిక పరిశుభ్రత (Clean mind) పాటించాలి.
- **దాన నిధనమ్:** సమాజ హితాన్ని కలిగించే కార్యక్రమాలు (charitable Activity) చేయాలి.
- **ఆనుశంస్థపరం నిత్యం**– అమానవీయమైన ప్రవర్తనని, అసాంఘిక ధోరణులను వదులు కోవాలి.
- **నిత్య కరుణవేధినమ్**– అనునిత్యం దయాళువై వ్యవహరించాలి.
- **సమజాగరణ స్వప్నమ్**– వేళకు నిద్ర, మెలకువ పాటించాలి.
- **నిత్య క్షీర ఘృతాశనమ్:** పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి వీటిని తగుపాళ్లలో తీసుకుంటే జీర్ణశక్తి, తద్వారా ధాతుశక్తి పెరిగి శరీరం వ్యాధులను తట్టుకోగలుగుతుంది.
- **దేశ కాల ప్రమాణ జ్ఞానమ్**– ఆయా దేశ కాల మాన పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించాలి.
- **యుక్తిజ్ఞానమ్:** యుక్తాయుక్త విచక్షణ కలిగి వ్యవహరించాలి.
- **అనహంక్రేతమ్:** అహంకారాన్ని, స్వార్థాన్ని వదిలేసి సమదృష్టిని పెంచుకోవాలి.
- **శస్తాచారమ్:** నడవడిక ఉన్నతంగా ఉండాలి.
- **అసంకీర్ణమ్:** సంకుచితత్వాన్ని (narrow mindedness) వదిలేసి విశాల హృదయంతో ఆలోచించాలి. ఈ వ్యాధి నాకు రాదంటూ నియమాలు ఉల్లంఘించి గుంపులుగా గుమికూడటం సంకుచి తత్త్వం అవుతుంది. వ్యాధి పెరగటానికి కారణం అవుతుంది.

నిజానికి, చరకుడు చెప్పిన ఈ విషయాలు అందరికీ తెలిసినవే! తెలిసి చేసే తప్పుల్ని చరకుడు 'ప్రజ్ఞాపరాధా'లన్నాడు. తెలిసి చేసే తప్పుల వలనే అనేక వ్యాధులు సోకుతున్నాయి. అందులో ఎక్కువ భాగం సామాజికమైనవే!


మన తప్పుల్ని మనమే సవరించుకోగలిగితే వ్యాధి జనించదు. ఒకవేళ జనించినా తేలికగా తగ్గుతుంది. లేకపోతే ఒకరి తప్పు సమాజంలో ఎందరికో శాపం అవుతుంది.




రాష్ట్ర ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు
దీపావళి శుభాకాంక్షలు
సోయం బాపూరావు
లోక్‌సభ సభ్యులు, బీజేపీ, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం



Elite Vistas
Wishing you a sparkling festival of lights!
HAPPY DIWALI
Regards,
B.L. NARASA REDDY
HMDA & RERA APPROVED PREMIUM VILLA PLOTS
Nandipalli, Maheshwaram Mandal | 1 km away from Pedda Golconda ORR Exit 15
Ph : 7995522888, 040-23744999 | E-mail : info@trendsetproperties.com | www.elitevistas.net




# ఆకు ఆకునా ఆరోగ్యం

'మందుకు పనికి రాని మొక్కే లేదు' అని నానుడి. అయితే ఫలానా మొక్క, మూలిక గుణం ఇదీ అని తెలియడం, తెలుసుకోవడంపైనే వాటి వినియోగం ఆధారపడి ఉంటుంది. గిరిజన ప్రాంతాలు మూలికా ఔషధాలు, ప్రకృతి వనరుల రీత్యా అత్యంత సుసంపన్నమని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే అవి ఏ మేరకు పరిశోధనలకు నోచుకుని ప్రజాబాహుళ్యానికి, ముఖ్యంగా గిరిజన సంతతికి అందుబాటులోకి వస్తున్నాయన్నదే చర్చనీయాంశం.


సప్తపర్ణ


కుంభి

'మూలికా వైద్య వైభవాన్ని తక్కువగా అంచనా వేయడం తగదుగాక తగదు. వనమూలిక విజ్ఞానం తరగని గని. ఎన్ని నోబెల్ పురస్కారాలైనా గిరిజనుల ఓషధీ విజ్ఞానానికి కొలమానం కావు. అలాంటి గిరిజన వైద్యానికి తగినంత గుర్తింపు లేకపోవడం దురదృష్టకరం. ఇంతవరకు 'చిట్కాల' రూపంలో ఉన్న గిరిజన వైద్యం ఆధునిక వైద్యశాస్త్రంలా గుర్తింపు పొందాలంటే శాస్త్రీయ పద్ధతిలో పరిశోధన జరగవలసిన అవసరం ఉంది' అంటారు మూలికా రహస్యాలపై దశాబ్దాల తరబడి అవిరళ కృషి చేసిన డాక్టర్ కొప్పుల హేమాద్రి.

గిరిజనులు తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న మూలికా వైద్యవిధానాన్ని 'గిరిజన వైద్య సర్వస్వం' గా రూపొందించిన ఆయన అనేక రకాల వ్యాధులు, వాటి నివారణకు చేసే చికిత్సలను సమగ్రంగా వివరించారు. గర్భనిరోధం, గర్భధారణ, గర్భవిచ్ఛిత్తి; సూతిక (బాలింత), బాలలకు, యువతులకు సంక్రమించే అనారోగ్య సమస్యలు, మన్యజ్వరాలు, విరేచనాలు, శ్వాసకోశ రోగాలు, పచ్చ కామెర్లు, చర్మ వ్యాధులు, మధుమేహం, గుండెపోటు, వాతం, కంటి వ్యాధులు, తేలుపోటు, పాముకాటు వంటి వాటికి గిరిజన వెజ్జులు (వైద్యులు) చేసే చికిత్స, అందించే పథ్యం గురించి వివరించారు. గిరిజన వైద్య విశేషాలను సులువుగా అవగాహన చేసుకునేందుకు, మూలికా రహస్యాలు ముందు తరాలకు అందేలా 'దప్పుదెబ్బ', 'మువ్వసవ్వడి' జానపద గీత ప్రక్రియలో పొందుపరిచారు. ప్రాచీన కాలం నుంచి వస్తున్న ప్రచార సాధనం 'దండోరా'. ప్రధానంగా, గిరిజన తండాలను, గూడెం గిరిజనులను అతితక్కువ సమయంలో ఆకర్షించే గుణం ఈ కళారూపానికే ఉంది. దానికి సమానమైనది జానపద గీతం. అంశం ఏదైనా ఈ ప్రక్రియలో చెబితే సులువుగా మనసుకు హత్తుకుంటుంది.

ఆధునిక పరిశోధనలు ప్రయోగశాలల్లో జంతువుల మీద జరుగుతుంటే, అడవిబిడ్డలు మాత్రం తమ మీదే ప్రయోగించుకుంటూ ఔషధ మొక్కలను కనిపెట్టారు. 'నాత్మర్థం, నాపి కామార్థం, అథభూత దయాంప్రతి' (నా కోసం నా కోరికల కోసం కాకుండా ప్రాణకోటి హితం కోరి ఇదంతా చేస్తున్నాను) అని నాటి రుషులు, రుషితుల్యులు చేసిన ప్రతిజ్ఞ పాఠం గురించి వీరికి అవగాహన లేకపోయినా, తెలియకపోయినా కపటం లేని వారు కనుక సర్వజన హితం కోసం మూలికా వైద్యాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. ఎన్నో గుప్తమూలక యోగాలు వారి వద్ద ఉన్నప్పటికీ వారి వైద్య విధానమే ప్రామాణికమని గట్టిగా చెప్పలేని పరిస్థితి. అందుకే పరిశోధనలు చేపట్టి ఔననిపించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమావళి ప్రకారం,జంతు ప్రయోగాలతో, ప్రయోగశాల పరీక్షలతో నిగ్గుతేలిస్తే 'గిరిజన వైద్య విధానం'అనే ప్రక్రియకు సాధికారత లభిస్తుంది. అయితే ఆధునిక వైద్య విధానానికి ఏదో విధంగా స్ఫూర్తిగా నిలిచిన మూలికా వైద్యం పట్ల ఇప్పటికీ


మోదుగ



చిన్నచూపేనని ఆందోళన వ్యక్తమవుతోంది.

'నాగరిక ప్రపంచానికి దూరంగా చిట్టడవులలో ఉంటున్న వారికి అపారమైన మూలికా విజ్ఞానం ఉన్నా వారి పరిజ్ఞానాన్ని ఆది నుంచి తక్కువగానే అంచనా వేస్తున్నారు. అలా చిన్నచూపుతో వ్యవహరించే వారి వైద్య విధానాలకు ఏదో ఒక దశలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో గిరిజన వైద్య అనుభవాలు ఆలంబనగా నిలిచే ఉంటాయి. ఆ మాటకు వస్తే ఆయుర్వేద గ్రంథాలు, సంహితల కాలం నుంచి ఆధునిక రచనలలో పేర్కొంటున్న ఎన్నో ఔషధ మొక్కల గుణాల విశ్లేషణలో గిరిజనుల పాత్ర, వారి నుంచి జనపదాలలోకి చేరిన వైద్య ప్రయోగాల ప్రమేయం కాదనలేనిది. వాటి ఆధారంగా పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి' అని నిపుణులు అంటున్నారు. అందుకు డాక్టర్ హేమాద్రి చెప్పిన ఒక అనుభవం ప్రస్తావనార్హం.



ములుపుచ్చ



జిల్లేడు

చనుకట్టుపై వచ్చిన గడ్డ(కణితి)కు 'నేలమగ్రి'అనే మొక్కను ముద్ద చేసి కడితే తగ్గుతుందని దండకారణ్యంలోని గిరిజన వెజ్జు చెప్పారట. ఆతని మాటలను తోసిపుచ్చకుండా, ఆ మొక్కలను పెద్ద మొత్తంలో సేకరించి 'అమెరికన్ కేన్సర్ పరిశోధన కేంద్రానికి పంపగా, ఆ మొక్కకు కేన్సర్‌ను తగ్గించే గుణం ఉందని ఆ సంస్థ పరిశోధకులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారట. ఈలోగా రచయిత ఎడమ బుగ్గపై చిన్న పరిమాణంలో లేచిన కాయ, అంతకంతకు పెరగడంతో గిరిజన వెజ్జు చెప్పిన చిట్కాను పాటించడంతో గుణం కనిపించిందట. వనచరులకు మూలికల స్వరూపం మాత్రమే తెలుసు తప్ప, వాటి ఉపయోగం పట్ల అవగాహన లేదనే వాదన సరికాదనేందుకే ఈ ఉదాహరణ.

ఆధునిక వైద్యం సదుపాయం విస్తరిస్తున్నప్పటికీ సరైన చికిత్స అందడం లేదంటున్న నాగరిక ప్రపంచాన్ని, గిరిజనులతో పోల్చి చూస్తే ప్రాకృతిక వైద్యమే వారిని ఆదుకుంటోందని స్పష్టమవుతుంది. నాగరిక జీవితానికి దూరంగా, ఎన్నో ఒడుదొడుకులు, అసౌకర్యాలు, సమస్యలు, వైపరీత్యాల నడుమ తరతరాలుగా జీవనం సాగించగలుగుతున్నారంటే అందుకు అండగా నిలిచిన సంప్రదాయక విజ్ఞాన సంపదే కారణమని చెప్పకతప్పదు. అలాంటి వైద్యవిధానాన్ని 'మూలికవైద్యం, మానిందేమందు' అని తేలికగా వ్యాఖ్యానించడం శోచనీయం.

ప్రాచీన కాలంలో ఐదారేళ్లపాటు ఆయుర్వేద వైద్యశాస్త్రం అభ్యసించిన తరువాత మూలికలను గుర్తించే ప్రత్యక్ష జ్ఞానం కోసం గురువులు శిష్యులను అటవీ పర్యటనకు పంపేవారట. మొక్కల పేర్లు, గుణ గణాలు తెలిస్తే చాలదని, అవి లభ్యమయ్యే ప్రాంతాలు, ప్రదేశాలను గమనించి, ఆయా మూలికలను గుర్తించగలగాలన్నది దాని ఆంతర్యం. శిష్యులు గిరిజనులను ఆశ్రయిస్తూ, పశువుల కాపరులతో తిరుగుతూ వనమూలికల పట్ల అవగాహన పెంచుకునేవారు. పుట్టినది మొదలు చదువు సంధ్యాలేకుండా నాగరికతకు దూరంగా బతుకుతూనే నాగరిక సమాజానికి మూలికా విజ్ఞానాన్ని అందించిన విశిష్టత గిరిజనులది. అలాంటి విజ్ఞానం పట్ల తేలిక భావం ప్రదర్శించడం అంటే 'తెలిసిందే జ్ఞానం, తెలియనిదంతా అజ్ఞానం' అనే సామెత గుర్తుకు రాకమానదు.



పంతంగి

గిరిజనులకు ఈ మూలికా విజ్ఞానం ఒక్కనాడో, రాత్రికి రాత్రి అబ్బింది కాదు. తరతరాలుగా కూడగట్టిన విద్యను, వంశపారంపర్యంగా అనుసరిస్తూ వస్తున్నారు. ఇప్పటికీ తమ ప్రాంతాలకు గాలివాటకంగా కొట్టుకు వచ్చే ఏ మూలికను తీసి పారేయలేరట. వాటితో ఎంతమాత్రం పరిచయం లేకపోయినా, తమపై ప్రయోగించుకుని వాటి గుణగణాలను బహిర్గతం చేస్తూనే ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని కోయ, సవర, గోండు, బగత, కొండరెడ్డి, మన్నెదొర, వాల్మీకి, చెంచు, ఎరుకల మున్నగు జాతుల వారు ఇప్పటిలా జంతువుల మీద కాకుండా తమపైనే ప్రయోగించుకున్న అనుభవంతో స్వయంచికిత్స చేసుకుంటూ ప్రాథమికంగానైనా స్వస్థత పొందుతున్నారు. కనుకనే దానిని 'తూతూ మంత్ర వైద్యం'గా హేళన తగదంటారు గిరిజన వైద్య పరిశోధకుడు డాక్టర్ హేమాద్రి. ఆయనే అభిప్రాయపడినట్లు 'ఈ ఆధునిక యుగంలో శాస్త్రీయ అవగాహనకు నిలవని ఏ వైద్యమూ గుర్తింపు నోచుకోదు. చిట్కాల రూపంలో ఉన్న గిరిజన చికిత్స ఆ కోవకు సంబంధించినదే. ఇది 'గిరిజన వైద్య విధానం' (సిస్టమ్ ఆఫ్ ట్రైబల్ మెడిసిన్)గా మన్ననలు పొందేందుకు పరిశోధనలను ముమ్మరం చేయవలసి ఉంది.

– జాగృతి డెస్క్

ఓం నమః శివాయ

శ్రీ మాత్రేనమః





SRISAILA DEVASTHANAM

# శ్రీశైల దేవస్థానం శ్రీశైలం

## ఉదయాస్తమానసేవ - ప్రదోషకాలసేవ

భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉదయాస్తమానసేవ, ప్రదోషకాలసేవలను నూతన ఆర్జిత సేవలుగా ప్రవేశ పెట్టింది

### ఉదయాస్తమానసేవ

ఆలయంలో ఒక రోజులో జరిగే సేవలన్నింటిలోనూ భక్తులు పాల్గొనే అవకాశాన్ని ఉదయాస్తమానసేవ కల్పిస్తోంది. ఈ ఆర్జిత సేవలో భక్తులు సుప్రభాతసేవ, గోపూజ, స్వామివారి మహామంగళహారతి, పంచామృత అభిషేకం, వృద్ధమల్లికార్జునస్వామివారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, వేదాశీర్వచనం, రుద్రహోమం, ఉమామహేశ్వరస్వామి వ్రతం లేదా వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం, చండీహోమం, సర్వదోష నివారణ పూజ, స్వామిఅమ్మవార్ల కల్యాణం, ఏకాంతసేవలలో పాల్గొనవచ్చు.

**ఈ ఉదయాస్తమానసేవా రుసుము : రూ. 1,01,116/-**

### ప్రదోషకాల సేవ

ప్రదోషకాలంలో (సాయంత్రం) జరిగే స్వామివారి మహామంగళ హారతి, ప్రత్యేక పంచామృత అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన సేవలలో సేవాకర్తలు పాల్గొనే అవకాశం కల్పించబడింది. సేవాకర్తలకు వేదాశీర్వచనం జరిపించబడుతుంది.

**ఈ ప్రదోషకాలసేవా రుసుము : రూ. 25,116/-**

సేవాటికెట్లు పొందే విధానం


- భక్తులు దేవస్థాన వెబ్‌సైట్ www.srisailadevasthanam.org ద్వారా సేవాటికెట్లు పొందవచ్చు
- ఈ సేవలలో ఒక్కొక్క సేవలో దంపతులు లేదా ఒకరు మాత్రమే అనుమతించబడుతారు.
- ఒక్కొక్క ఆర్జితసేవకు రోజుకు ఆరు (6) టికెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి.
- ఆన్‌లైన్ బుకింగ్ టికెట్లు మిగిలిన సందర్భాలలో కరెంట్ బుకింగ్ ద్వారా కూడా టికెట్లు ఇవ్వబడుతాయి.

మరిన్ని వివరములకు దేవస్థాన సమాచార కేంద్రం ఫోన్ నెం. 8333901351/52/53/54/55 లేదా 56 లను సంప్రదించండి

పుణ్యకార్యాలకు వేయింతల ఫలితాన్నిచ్చే శ్రీశైలమహాక్షేత్రములో ఆయా సేవలను జరిపించుకొని తరించండి.


రెడ్డివారి చక్రపాణిరెడ్డి
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

ఎస్. లవన్న,
కార్యనిర్వహణాధికారి



# వనవాసీలకు సంతృప్తే సంపద

వనవాసీలకు అడవే ఆరాధ్యదైవం. వనసంపదను అవసరం మేరకు వినియోగించుకోవడమే కానీ ఇతరాత్ర దుర్వినియోగానికి ఇష్టపడరు. వన సంపదకు పరిరక్షకులమే తప్ప యజమానులం కామన్నది వారి భావన.



ప్రొ. తేజస్వి కట్టిమని
వైస్ ఛాన్సలర్, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విజయనగరం

భారతదేశం ఒక విజ్ఞాన ఖని. ఇది వనవాసీల జ్ఞానభూమి. వారు తమదైన ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయం, సామాజిక విలువలను కలిగి ఉంటారు. వారు చాలా విజ్ఞానవంతులు. వారి విజ్ఞాన వ్యవస్థ నేటి అక్షరాస్యతకు సమానం. వారి విజ్ఞానం భూమి, గాలి, రుతువులు, సూర్యుని నుంచి నేర్చుకున్నది. తమ పూర్వికుల ద్వారా, జానపద పాటలు, జానపద కథలు, మౌఖిక సంప్రదాయాల ద్వారా ఈ విజ్ఞానం వస్తోంది.

గిరిజనుల విజ్ఞాన వ్యవస్థ సాటిలేనిది. చిన్నతనం నుండి వారికి వేర్లు, బెరడు, కాండం, కొమ్మ, ఆకులు, పువ్వులు, కాయలు, దుంపలు, పండ్ల గింజలు, రసాలు, కషాయాలు లాంటి ఎన్నో విధాలైన అడవి సంపద, వాటి సంరక్షణ తెలుసు. వారికి సూర్యచంద్రుల కదలికలు, కాలగమనం, గాలి ప్రసారం, నీటి ప్రవాహ వేగం తెలుసు, వర్షాకాలం, విత్తనాలు, పంట ఎదుగుదల, కోత కాలాలను సరిగ్గా అర్థం చేసుకుంటారు.

వనవాసీలు ఉత్తమమైన వ్యవసాయదారులు. వారు సొంత విత్తన తయారీ వ్యవస్థను కలిగి ఉన్నారు. వారికి శాస్త్రీయమై, ప్రకృతి సిద్ధమయిన పద్ధతులు, పంట ముందు, పంట కోత తర్వాత యాజమాన్య పద్ధతులు అనాదిగా తెలుసు. మైదానం ప్రాంతాల వారిలా వారికి భూమి సాగు చేయడం ఒక పని మాత్రమే కాదు. ఒక పూజలాంటి దైవికమైన కార్యంతో సమానం.

పక్షులు, జంతువులు, నిస్సహాయులకు, భూమిలేని పేదలకు ఆహారం అందించడానికి



వారు వ్యవసాయాన్ని చేపడతారు. దీనిని పర్యావరణానికి చేసే ఒక సేవగా భావిస్తారు. వారు రేపటి కోసం ఎప్పుడూ తాపత్రయ పడరు. తాగునీటిని కూడా ఏ రోజుకు ఆ రోజే సేకరించి ఉపయోగిస్తారు. ఇతరులకు చెందిన ఆహారం, నీటిని సొంతానికి భద్రపరచ కూడదన్నది వారి వారి నమ్మకం, ఆచారం. అటవీ సంపదను అవసరం మేరకే వినియోగించుకుంటారు. 'అపరిగ్రహ' అంటే సేకరించకుండా అడవికే విడిచి పెట్టడం అనేది గిరిజన తెగల తత్త్వశాస్త్రం.

వనవాసీల జీవితం సామరస్యానికి నిజమైన నిర్వచనం. నిరాడంబరంగా జీవించడం, వినయం, ఇతరుల భావాలను గౌరవించడం, ఇతరులకు భాగస్వామ్యం ఇవ్వడం మొదలైనవి వారికి వెన్నతో పెట్టిన విద్య. తాము అడవులలోనే నివసిస్తున్నప్పటికీ ఎన్నటికీ చెట్లను నరికివేయరు. కలప, ఇసుక వంటి ప్రకృతి సంపదను అక్రమంగా రవాణా చేయరు. ఎందుకంటే– మొత్తం ప్రకృతి, ఖనిజాలు, చెట్లు, నీటి వనరులు తమ పూర్వీకులు చేసిన గొప్ప దానమని వారు నమ్ముతారు. అదీకాక వారు సహజ వనరులకు తాము పరిరక్షకులకు తప్ప యజమానులం కాదని వారికి కచ్చితంగా తెలుసు.

ఈ భూమిమీద లభించే సహజ వనరులు తమ తరువాతి తరానికి చెందినవిగా భావిస్తారు కాబట్టే తాము వాటికి సంరక్షకులు, ధర్మకర్తలు మాత్రమే. 'సహజ వనరులు ప్రకృతి ప్రసాదించినవి. అడవి కాలానుగుణంగా ఇచ్చే పండ్లు, వేర్లు, తేనె, బియ్యం, గింజలు, ఆకులు వంటి వాటిని జాగ్రత్తగా వినియోగించుకొంటూ, ప్రకృతి వనరులను కాపాడుతూ తరువాతి తరాలు జీవించడానికి అందించవలసి ఉంటుంది' అని ప్రతి వనవాసీ భావిస్తాడు. ఆ సంపదను ఇతరులకు అక్రమంగా అమ్మకూడదన్నది వారి భావన. వనవాసీల అభిప్రాయం ప్రకారం, ఇది మానవాళికి చేసే సేవ. తమ పూర్వీకులు నేర్పిన– బాధితులకు చికిత్స చేయడం, బాధలను నిర్మూలించడం వంటి వాటిని, పెద్దల సూత్రాలను, ఆచార వ్యవహారాలను పాటిస్తారు. అప్పుడే తమకు మంచి జరుగుతుందన్నది వారి ప్రగాఢ నమ్మకం.

వనవాసీలకు ప్రకృతే దైవం. అదే వారి సర్వస్వం. నీరు దేవుడు, అడవి ఒక దేవుడు. నేల, విత్తనం, పంట, మామిడికాయ, చింతకాయ, అమ్మతల్లి అన్నిటిని దేవతా స్వరూపాలుగానే భావిస్తారు, గౌరవిస్తారు. రోజూ తీసుకొనే ఆహారం కూడా వారికి దైవంతో సమానం. ఒక చిన్నచెట్టు, ఒక పెద్ద బండరాయి, చివరికి వారు నివసించే ప్రాంతంలోని కొండను కూడా వారు దేవుడు లేదా దేవతగా భావిస్తారు.

తమ గుడిసెను తామే నిర్మించుకుంటారు. వారు ఎప్పుడూ ఇంగ్లీషు వైద్యుడి దగ్గరకు వెళ్లరు, సొంత వైద్యుడు (గుణ) సూచించిన, అందించే చికిత్సే సరిపోతుందని నమ్ముతారు. 'గుణ' ఎప్పుడూ డబ్బు తీసుకోడు. స్వయంగా తయారుచేసిన మద్యం, మాంసం కొన్ని పండ్లు లేదా కూరగాయలు ఇచ్చినా సంతోషపడతాడు.

అటవీ వ్యవస్థను వనవాసీలు బాగా అధ్యయనం చేయడంతో పాటు ఆచరిస్తారు. వారికి ప్రతిదీ అడవి తల్లే. నమ్ముకున్న అడవి తమను ఎన్నడూ నిరాశపరచదని వారి ప్రగాఢ నమ్మకం. వారి దృష్టిలో అడవి వారికి డబ్బు, ఆస్తి కాదు. తల్లి లేదా తండ్రి వంటిది.


BALAKRISHNA HIGH SCHOOL

Recognised by Govt. of T.S., Nursery to Xth Class - English Medium

CBSE CURRICULAM
Nursery to V Class

STATE SYLLABUS
VI th Class to Xth Class




- Established in the year 2017, completed 5 years in education segment successfully
- This School is a place where roots for good and standard education takes place by practical and natural methods

"Education is the manifesstation of perfection already in man"
– swamy vivekananda

ADMISSIONS ARE IN PROGRESS

Bhudevi Hills, Allwyn Colony, Phase-II, Kukatpally, Hyderabad-500072, Email: pbkeducation@gmail.com

Website: schools.bkpotlapallilgroup.com

For details Contact : 84660 34171



With Best complements from
HAPPY DIWALI
PRASAD & COMPANY (PROJECT WORKS) PVT. LTD.
(AN ISO 9001:2008, OHSAS 18001:2007 & ISO 14001:2004 COMPANY)
Registered Office
6-3-871/3, Snehalata, Begumpet, Hyderabad – 500 016.
Phone No : 040 - 23404952
Email Id: prasadandcompany@gmail.com, Website: www.prasadandco.com

VidyaBharathi's

# VIJNANA VIHARA

ENGLISH MEDIUM HIGH SCHOOL

Affiliated to C.B.S.E New Delhi, Affiliation No - 130693

Keshava Nagar, Mangalagiri MD, NUTAKKI-522 303, Guntur District (A.P)

www.vijnanaviharanutakki.in Phone:- 08645 275245, 83676 85698

## ADMISSIONS OPEN FOR AY 23-24











- Digital Classes
- Coaching in Vedic Mathematic.
- Spacious class Rooms
- 9 Acres of Spacious Play Ground
- Implementation of NEP-2020
- Activity Based Learning
- Training for Vocational Courses
- Sports Facility for indoor and out door games
- Well furnished library with more than 7000 books
- Separate and Equipped Laboratories
- Sanskrit Classes





Scan QR code for Registration

CHAIRMAN
Dr. Raghuram Reddy

SECRETARY
Sri Venugopal Naidu

కార్తీక్, కారుణ్య సింగపూర్ వచ్చి రెండు రోజులైంది. ఇద్దరూ అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో జెనెటిక్ ఇంజనీరింగ్ మీద పిహెచ్.డి. చేస్తున్నారు. వాళ్లిద్దరికీ పెళ్లైయి కూడా నెల రోజులు కాలేదు. ఈలోగా సింగపూర్ యూనివర్సిటీలో జీన్ ఎడిటింగ్ మీద జరుగుతున్న సెమినార్‌కి పిలుపు రావడంతో తమ హనీమూన్‌తో పాటు, ఆ సెమినార్‌లో కూడా పాల్గొనవచ్చు అనే ఉద్దేశంతో వచ్చేశారు.


ఆరోజు ఉదయమే సింగపూర్ యూనివర్సిటీలో జరిగే ఆ సెమినార్ హాల్లో కూర్చున్నారు. అదో విశాలమైన హాల్. దాదాపు వెయ్యిమంది కూర్చోవ డానికి వీలుగా ఉంది. వేదిక విశాలంగా ఉండడంతో పాటు, వేదిక మీద ఏం మాట్లాడుతున్నారో అందరికీ కనిపించే విధంగా, ఆ హాల్లో చుట్టూ స్క్రీన్లు అమ ర్చారు. కార్తీక్, కారుణ్య ఇద్దరూ తమకు కేటాయిం చిన సీట్లలో కూర్చుని, తమ లాప్‌టాప్‌లు తెరిచారు. ఇంతలో ఒక ట్రేలో డ్రింక్స్, స్నాక్స్ సర్వ్ చేస్తూ ఒక సింగపూర్ అమ్మాయి వారి దగ్గరకి వచ్చి నవ్వుతూ వాటిని అందజేసి, వాటితో పాటు ఒక బ్యాగ్ కూడా ఇచ్చింది. ఆ బ్యాగ్‌లో నోట్ పాడ్, సెమినార్‌కు సంబంధించిన పత్రాలు, వచ్చిన అతిథులకు బహు మతిగా బుద్ధుడి విగ్రహం ఉన్నాయి.


సరిగ్గా అనుకున్న ప్రకారమే ఉయదం పదికల్లా సెమినార్ మొదలైపోయింది. ఊదారంగు కోటు, నెక్ టై వేసుకొన్న ఒక యువకుడు వేదిక మీదకు అతిథుల్ని ఆహ్వానించాడు. ప్రపంచలో ప్రఖ్యాతి గాంచిన రీసెర్చ్ సెంటర్ల నుండి వచ్చిన ప్రముఖు లతో పాటు, సింగపూర్ శాస్త్ర పరిశోధనా మంత్రి కూడా వేదిక మీద ఆసీనులయ్యారు. వేదిక మీదకు అందరికీ ఆహ్వానించిన తర్వాత ఆ సూటు యువకుడు చెప్పడం మొదలెట్టాడు.

"ఈరోజు మన సమావేశంలో ముందుగా మనం చర్చించే టాపిక్ 'డిజైనర్ బేబీ."

ఒక్కసారి సభలో అంతా నిశ్శబ్దం. కారుణ్య, కార్తీక్‌లు ఒకసారి తమ దృష్టినంతా ఉపన్యాసమిస్తున్న వ్యక్తి వైపు తిప్పారు. అతను చెప్పడం మొదలెట్టాడు.

"కోరుకున్న లక్షణాలున్న డిజైనర్ బేబీ కావాలంటే ఏం చెయ్యాలి? అది జీన్ ఎడిటింగ్‌తోనే సాధ్యం. వారసత్వంగా సంక్రమించే జన్యు సంబంధ మైన వ్యాధుల నుండి శిశువులను రక్షించడానికి కూడా జీన్ ఎడిటింగ్ సాధ్యమవుతుంది. అయితే ఈ డిజైనర్ బేబీ నిమిత్తం, జరిపే జన్యు సవరణ ప్రక్రియలో తేడాలు వచ్చి అసలు ప్రాణాలే ప్రమా దంలో పడితే, కొత్త మ్యుటేషన్లు, అంటే ఉత్పరి వర్తనాలు వచ్చి మొత్తం మానవుని మనుగడకే ముప్పు వచ్చే భయం ఉంది. ప్రతి పరిశోధనలో మంచి ఉంటుంది, చెడూ ఉంటుంది. మానవాళి భవిష్యత్తును మార్చేసే శక్తి ఉన్న ఈ జన్యు సవరణ





పరిశోధనలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని మార్గ దర్శక సూత్రాలను జారీ చేసింది. దాని గురించే ఈ సెమినార్. ఇప్పుడు చైనా నుంచి వచ్చిన సైంటిస్ట్ 'కుయాన్ జింగ్' హ్యూమన్ జీనో ఎడిటింగ్, అంటే మానవ జన్యు సవరణ మీద ప్రసంగం చేస్తారు" అంటూ చెప్పి తన సీట్లో కూర్చున్నాడు.

తెల్లగా, పొట్టిగా, నలుపురంగు సూట్ వేసుకొన్న 'కుయాన్ జింగ్' వేదిక మీదకు వచ్చి చెప్పడం మొదలెట్టాడు.

వెంటనే కార్తీక్, కారుణ్య ఆలోచనల్లో పడ్డారు. ఇద్దరి ఆలోచనలూ ఒకే రకంగా సాగుతున్నాయి. ఆ సెమినార్‌కు రాకమునుపే వారికి ఈ ఆలోచన వచ్చింది. తమకు ఒక డిజైనర్ బేబీ పుడితే ఎలా

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన




# డిజైనర్ బేబి

ఉంటుంది? తాము రక్తసంబంధీకులు. మేనరికం చేసుకున్నారు. కారుణ్య తల్లి, కార్తీక్ తండ్రికి, స్వయానా అక్క. ఇద్దరూ చిన్నప్పటి నుండి కలసి మెలసి పెరిగారు. అలా బంధుత్వమూ, స్నేహమూ ఇద్దరి మధ్యన ప్రేమను అంకురింప జేసింది. దానికి పెద్దలు మద్దతు పలకడంతో వారి పెళ్లైపోయింది.

కార్తీక్‌కి చిన్నప్పటి నుండీ పరిశోధనలు ఇష్టం. ఆ క్రమంలో ఇంజనీరింగ్, మెడిసిన్ చదువులు చదవకుండా, బయాలజీ సబ్జెక్టుగా గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి కాలిఫోర్నియా యూనివర్సిటీలో పిహెచ్.డి.లో చేరాడు. కారుణ్య కూడా అతని తోవలోనే నడిచింది. ఇద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు కనుక ఒకే ఫీల్డ్‌లో ఉంటే ఇబ్బందులు రావనే ఉద్దేశంతో కూడా కారుణ్య కార్తీక్‌ను అనుసరించింది. వాళ్లు పెళ్లి చేసుకుందామనే నిర్ణయానికి వచ్చిన ప్పుడు, తమ మిత్రులు, సన్నిహితులు లేవనెత్తిన ప్రశ్నలతో కాస్త భయపడ్డారు. కారణం తమది మేనరికం. తాము ఇద్దరి తోబుట్టువుల పిల్లలు. ఒకే రక్తం, ఒకే మనుషులు. మేనరికాలు చేసుకుంటే పుట్టే పిల్లలు జన్యుపరంగా బలహీనులుగా ఉంటారని, వైకల్యం వస్తుందని కొన్ని శాస్త్రీయ పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. అలాంటి కేసులు వారు స్వయంగా చూశారు. వారిలో ఆ భయం అలాగే ఉండిపోయింది. దానికి తగ్గట్టు వారి కుటుంబంలో మూడేళ్ల క్రితం జరిగిన విషాదం. కార్తీక్ తండ్రికి క్యాన్సర్ వచ్చి, రెండేళ్లు బాధపడి చనిపోయాడు. కారుణ్య తల్లి, తమ్ముడు చనిపోయిన సంవత్సరం తర్వాత హార్ట్ ఎటాక్‌తో చనిపోయింది. ఆవిడ ఫ్యామిలీ హిస్టరీలో గుండె సంబంధిత జబ్బుల చరిత్ర కూడా ఉంది. అలాగే కార్తీక్ తండ్రి వైపున కూడా క్యాన్సర్‌తో చనిపోయిన పూర్వికులు ఉన్నారు. వీటన్నిటితో వారికి భయం పట్టుకుంది. తమకు పుట్టబోయే బిడ్డ వంశానుగతంగా వచ్చిన రుగ్మతల నుంచి బయట పడగలదా? అనారోగ్యకరమైన, లేదా అవకరాలతో పుట్టిన బిడ్డ వల్ల తమకూ, సమాజానికి ఏమిటి లాభం? అలాంటి బిడ్డలతో జీవితాంతం దుఃఖిస్తూ ఉండాలా? వీటికి పరిష్కారం ఏమిటి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానంగా డిజైనర్ బేబీ కాన్సెప్ట్ గురించి ఆసక్తి కలిగింది. అలా ఈ సెమినార్‌కు రావడానికి అదో ముఖ్య కారణం అయ్యింది. అందువల్లే ఇద్దరి ఆలోచనలు ఒకే రీతిన సాగుతున్నాయి. ఆలోచనల నుండి బయటకు వచ్చి వేదిక మీద మాట్లాడుతున్న ఆ చైనా శాస్త్రవేత్త వైపు తమ దృష్టినంతా కేంద్రీకరించారు.

"2012లో జన్యుశాస్త్ర పరిశోధనలను మలుపు తిప్పే కొత్త ఆవిష్కరణ జరిగింది. అదే క్రిస్పర్ క్రాస్–9. ఇది జీన్ ఎడిటింగ్ వ్యవస్థ. అంటే మానవ జన్యు సవరణ ప్రక్రియ. దీనిద్వారా మనిషి డీఎన్ఏ లోని జన్యువులలో ఉండే వైకల్యాలను సరిదిద్దవచ్చు. ఈ ఆవిష్కరణ జరిగిన ఆరేళ్ల తర్వాత 2018లో చైనాకు చెందిన 'హెజియాన్ కుయీ' అనే శాస్త్రవేత్త ఈ జన్యు సవరణ సాయంతో కవల పిల్లల పిండాల లోని జన్యువులను మార్పిడి చేశారు. ఆ సవరణ ద్వారా ఆ పిల్లలకు భవిష్యత్తులో హెచ్ఐవీ వైరస్ సోకదని ఆయన ప్రకటించారు. ఇది విశ్వవ్యాప్తంగా అలజడిని రేపింది. ఆయన ప్రయోగంపై శాస్త్రవేత్తలు



ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే 'హెజియాన్ కుయీ' ఆ పరిశోధన చేయడం వెనుక ఒక మంచి ఆశయం ఉంది. తాను సవరించిన పిండాలున్న కవల పిల్లల తండ్రి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడు. తల్లి ఆరోగ్యవంతురాలే. కృత్రిమ గర్భధారణ ద్వారా పిల్లలు కనడానికి ఆయన్ని సంప్రదించారు. అయితే ఆయన ఒక అడుగు ముందుకు వేసి, వారికి పుట్టే పిల్లలకి హెచ్ఐవీ వైరస్ సోకకుండా ప్రయత్నం చేస్తానని వారినుంచి అనుమతి తీసుకొనే, వారి కవల పిల్లల పిండాల్లో జన్యు సవరణ చేశారు. అయితే ఆయన ప్రయోగం వల్ల ఒక కొత్త మ్యుటేషన్ అంటే కొత్త ఉత్పరివర్తనాలు జరిగి, భవిష్యత్తులో వారికి మంచి జరుగుతుందో, చెడు జరుగుతుందో ఊహించలేమన్నారు. 2019లో చైనా ప్రభుత్వం ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది"

ఆయన ఒక్క క్షణం ఆపి, ఆ సమావేశంలోని శాస్త్రవేత్తల వంక చూశాడు. సభలో నిట్టూర్పులు విన్పించాయి. అతను మళ్లీ చెప్పడం మొదలెట్టాడు.

"అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. 2020వ సంవత్సరంలో క్రిస్పర్ టెక్నాలజీని సులభంగా వినియోగించేలా పరిశోధన చేసిన ఇద్దరు మహిళా శాస్త్రవేత్తలు జెన్నిఫర్, ఇమాన్యుయేల్‌లకు రసాయన శాస్త్రలో నోబెల్ బహుమతి వచ్చింది."


ఆయన ఆ విషయం చెప్పగానే సభంతా చప్పట్లతో మారుమ్రోగింది. ఆయన మళ్లీ తన ఉపన్యాసం కొనసాగించాడు.

"ప్రపంచంలో ఎవరైనా కొత్తగా శాస్త్ర పరిశోధనలు మొదలుపెడితే, వారికి ప్రారంభంలో వ్యతిరేకత ఎదురౌతోంది. అయినా శాస్త్రవేత్తలు వెనుకంజ వేయరు. తాము కనుగొన్న సత్యాన్ని లోకానికి తెలియజేయడానికి ఎప్పుడూ వెనుకాడరు. అయితే ఈ జన్యు సవరణ ప్రక్రియకి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం మానవ జన్యు సవరణ ప్రక్రియని నైతికంగా, ధర్మబద్ధంగా ఉపయోగించుకోవచ్చు. వారసత్వంగా సంక్రమించే జన్యు సంబంధమైన వ్యాధుల నుంచి రాబోయే తరాలకు విముక్తి కలిగేలా మనం ప్రయోగాలు చేయవచ్చు. అందుకు నాలాంటి శాస్త్రవేత్తలు సిద్ధమే. దాని మీద నేను పరిశోధన చేస్తున్నాను. ఎవరైనా దంపతులు ముందుకు వస్తే, వారి అభీష్టం మేరకు చట్టబద్ధంగా, నైతికంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా మానవ జన్యు సవరణ ప్రక్రియను ముందుకు తీసుకెళతాను."

అతని ఉపన్యాసం ఆగగానే సభలో మళ్లీ చప్పట్లు. పూర్తి ఏకాగ్రతతో ఆ ఉపన్యాసం విన్న కార్తీక్, కారుణ్యలకు ఆయన తమకు ఒక ఆశాకిరణంలా కనిపించాడు. "మనం ఆయన్ను కలుద్దాం" అన్నాడు కార్తీక్.

కారుణ్య, అతని చేయి మీద చేయి వేసి, "తప్పని సరిగా... ఆయన ప్రయోగాన్ని మనం ఉపయుక్తంగా మలుచుకుందాం" అంది దృఢంగా.

మరో గంట తర్వాత ఆరోజు సమావేశం ముగిసింది. అందరూ భోజనశాల వైపుగా అడుగులు వేశారు. కార్తీక్, కారుణ్యలు కూడా భోజనాలు

ఏర్పాటు చేసిన ప్రదేశం వైపు వెళ్లి, అంతవరకూ మాట్లాడిన ఆయన్ను పట్టుకున్నారు.

"మీతో మాట్లాడాలి సార్" అన్నారు మెల్లగా.

"రండి భోంచేస్తూ మాట్లాడుకుందాం" అంటూ ఆయన తనకు కేటాయించిన టేబుల్ మీద కూర్చుంటూ.. వారినీ ఆహ్వానించాడు.

తనకు సర్వ్ చేసిన సూప్ తాగుతూ.. "చెప్పండి" అన్నాడు. కార్తీక్ చెప్పడం మొదలెట్టాడు....

**"ప్రపంచంలో ఎవరైనా కొత్తగా శాస్త్ర పరిశోధ నలు మొదలుపెడితే, వారికి ప్రారంభంలో వ్యతిరేకత ఎదురౌతోంది. అయినా శాస్త్రవేత్తలు వెనుకంజ వేయరు. తాము కనుగొన్న సత్యాన్ని లోకానికి తెలియజేయడానికి ఎప్పుడూ వెనుకాడరు. అయితే ఈ జన్యు సవరణ ప్రక్రియకి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మార్గదర్శకాలను జారీ చేసింది.**

తమ వివాహం గురించి, అలాగే తమ తమ తల్లిదండ్రులు హఠాత్తుగా చనిపోయిన కారణాలు.. ఈ నేపథ్యంలో తమకు పుట్టబోయే పిల్లలకు వంశానుగతంగా ఏ అవకరాలూ, వ్యాధులూ లేకుండా జీన్ ఎడిటింగ్ ద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులైన పిల్లలు కలిగే అవకాశం ఉందా? అని వివరంగా అడిగాడు కార్తీక్. ఆయన సంభాషణంతా శ్రద్ధగా విన్నాడు. మధ్య మధ్యలో తన సందేహ నివృత్తి కోసం ప్రశ్నలు వేశాడు.

ఆ తర్వాత చెప్పాడు– "మీరు చెప్పిన విషయం టచింగ్‌గా ఉంది. మీ సమస్య సహేతుకం. మీరు ఆరోగ్యవంతమైన శిశువుగా, ఏ అవలక్షణాలు లేని బిడ్డను పొందాలనుకోవడంలో తప్పులేదు. మీది ధర్మ బద్ధమైన నైతిక చర్య. మీరు పూర్తిగా ఆలోచించుకుని నా దగ్గరకు రండి. మీ ఆరోగ్యానికి సంబంధించిన రిపోర్ట్‌లు, మీ డీఎన్ఏ రిపోర్టు, మీ పూర్వికుల జన్యు సంబంధమైన సమాచారం, వారి మెడికల్ రికార్డ్సు నాకు కావాలి. అలాగే మీరు ఆరు నెలల పాటు నా పర్యవేక్షణలో ఉండాలి. ఈ ప్రయోగానికి సంబం ధించిన అనుమతులను మనం చట్టబద్ధంగా తీసు కుందాం. ఈ సమాచారం గోప్యంగా ఉంచాల్సి ఉంటుంది" చెప్పాడతను వారి వంక అపేక్షగా చూస్తూ...

అప్పటికి భోజనం ముగిసింది. ఆయనకు మరీ మరీ కృతజ్ఞతలు తెలియజేసి, ఆయన నుండి సెలవు పుచ్చుకున్నారు.

* * *

ఆరోజు సాయంత్రం సైట్ సీయింగ్‌కి వెళదాం అనుకున్నారు. సింగపూర్‌లోని ఒక బౌద్ధ ఆరామానికి వెళదామని నిర్ణయించుకున్నారు.


"సెమినార్ నిర్వాహకులే జీన్ ఎడిటింగ్‌కు సంబంధించిన ఒక సినిమా ప్రదర్శిస్తున్నామని చెప్పారు ఆ సెమినార్ హాల్లో... చూద్దామా" అన్నాడు కార్తీక్.

"సరే వెళదాం. ఇప్పుడు నిద్రవచ్చే పరిస్థితి లేదు. సినిమా చూసి, బౌద్ధ ఆరామానికి వెళదాం" అంది కారుణ్య.

వెంటనే తమ సమావేశ మందిరానికి చేరు కున్నారు. అప్పటికే స్క్రీన్ మీద ఆ సినిమా మొదలైంది. 1997లో వచ్చిన ఆ సినిమా పేరు 'ఘట్టాక'. ఆ రెండు గంటల సినిమాలో వారు పూర్తిగా లీనమైపోయారు. సినిమా పూర్తయిన

SINCE 1969
GAJANAN
COMMITTED TO QUALITY
GAJANAN RICE
Shree Gajanan Industries
52 YEARS OF QUALITY & ETHICS
A Tradition Of Cultivating Rice and Earning Your Trust Since 1969

Reg. Off.
6-26-285, Gajanan Lane, Near Railway Gate,
Nizamabad - 503002, Telangana, India.
Ph no: +91 8462 220680, 221090; Fax: 232080
Email: info@gajanan.net Web: www.gajanan.net




తరువాత, వారి మనసుల్లో చిన్నగా అలజడి. ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండానే తమ హోటల్ గదికి చేరుకున్నారు.

రూమ్‌కు చేరిన వెంటనే 'ఈ ఘట్టాక సినిమా చూసి భయపడ్డాను.' అన్నాడు. కార్తీక్. 'అవును జన్యు సవరణ ప్రక్రియ భవిష్యత్తులో ఏ రకమైన ప్రమాదాలను ఏర్పరుస్తుందోనని నాకూ అనిపించింది' అంది కారుణ్య.

"అవును, ఈ సినిమాలో జీన్ సెలక్షన్ ద్వారా అన్ని గొప్ప లక్షణాలున్న పిల్లల్ని కంటారు. వారికి 'వాలిడ్స్' అని పేరు పెట్టారు. మరికొంతమంది సహజంగా పిల్లల్ని కన్నారు. వీరిని 'ఇన్ వాలిడ్స్'గా పిలిచారు. బాగా మేధావులైన 'వాలిడ్స్' మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడితే, సహజంగా పుట్టిన 'ఇన్ వాలిడ్స్' పనివారుగా, సేవకులుగా ఉద్యోగాల్లో కుదురుకున్నారు. అలాంటి సమాజంలో ఇన్‌వాలిడ్ అయిన కథానాయకుడు ఎలా 'వాలిడ్స్'ని అధిగమించి 'స్పేస్' మిషన్లోకి వెళతాడనేదే ఈ సినిమాలోని కథాంశం" చెప్పాడు కార్తీక్.

"అవును, భవిష్యత్తులో ఈ డిజైనర్ బేబీ ప్రక్రియ ద్వారా తెలివైన పిల్లలకు జన్మనిస్తే, సహజంగా పుట్టిన పిల్లలు వారితో పోటీ పడలేకపోవచ్చు. ఆ క్రమంలో సమాజంలో వైషమ్యాలు, వైవిధ్యాలు, జాతి, వర్గ వివక్ష ఏర్పడవచ్చు. ఇప్పటికే సమాజం ఆర్థిక, సామాజిక, లైంగిక, రేసిక అసమానతల ఆధారంగా విడిపోతోంది" నిట్టూర్చింది కారుణ్య.

వాళ్లు అలా సుదీర్ఘమైన చర్చల్లో ఉండగానే సాయంత్రం అయ్యింది. బౌద్ధ ఆరామానికి వెళ్లడానికి సమయం ఆసన్నమైంది. ఇద్దరూ తయారై, తమ హోటల్ ఆవరణలో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన ఆ పొడుగాటి వ్యాన్ ఎక్కి కూర్చున్నారు. పావుగంటలో సింగపూర్‌లోని ఆ బౌద్ధ ఆరామానికి చేరుకున్నారు. అందరూ దిగి ఆ బౌద్ధ దేవాలయం వైపు అడుగులు వేయడం ప్రారంభించారు.

ఆ బౌద్ధ దేవాలయం పునాదుల్లో బుద్ధుడి దంతాలను పదిలపరిచేరని చెబుతారు. అందుకే ఆ దేవాలయం పేరు 'బుద్ధ టూత్ రెలిక్ టెంపుల్'. దానిలో బంగారంతో చేసిన స్థూపాలు ముఖ్య ఆకర్షణ. ఆ దేవాలయం ప్రాంగణంలోనే మ్యూజియం, ఇంకా సెమినార్ హాలు ఉన్నాయి. బౌద్ధ సన్యాసులు, బౌద్ధ భిక్షులు ధ్యానం చేస్తూ కనిపించారు. ఆ ప్రాంగణం అంతా నిశ్శబ్దంగా ఉంది. మ్యూజియం పక్కనే ఉన్న సెమినార్ హాల్లోకి వెళ్లారు. పొట్టిగా, తెల్లగా ఉన్న బౌద్ధ గురువు ఆ సెమినార్ హాల్ వేదిక మీద ఉన్న ఆసనంపై కూర్చుని, ఉపన్యాసం ఇస్తున్నారు. ఆయన ముందు తివాచి పరచిన ఆ హాలు నేలమీద కూర్చున్న సందర్శకులు శ్రద్ధగా వింటున్నారు. కార్తీక్, కారుణ్యలు కూడా ఆ సందర్శకుల పక్కనే కూర్చుని, ఆయన చెప్పే బోధనల వైపు దృష్టి సారించారు.

"పిరికివాళ్లు తమ నిజమైన చావుకు ముందే ఎన్నోసార్లు చస్తారు. ధైర్యవంతులు మాత్రమే చావును ఒకసారే చవి చూస్తారు. మనం భయపడాల్సింది భయానికే. భయం చాలా విచిత్రంగా ఉంటుంది. భవిష్యత్తును ఊహించుకుని భయపడిపోతారు. ఏదో జరిగిపోతుందని తల్లడిల్లిపోతారు. ఊహల్లోనే భయాలతో గాలి మేడలు కడతారు"

ఆయన చెప్పిన మాటలకు కార్తీక్, కారుణ్యలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఇద్దరి మనసుల్లోనూ ఒకే భావం. తమకు పుట్టబోయే బిడ్డ గురించి అనవసర ఆందోళనకు లోనవుతున్నారు. అందుకే డిజైనర్ బేబీ వైపు మొగ్గు చూపుతున్నాము అనుకున్నారు ఇద్దరూ. ఆ బౌద్ధ గురువు ఇంకా చెప్పడం మొదలు పెట్టారు.

"మన సృష్టికర్త గొప్ప సృజనకారుడు. ఆయన చేసిన ఈ విశ్వరచనలో వెలుగూ ఉంది, చీకటి ఉంది. కష్టాలున్నాయి, సుఖాలున్నాయి. వేడుకలున్నాయి, వేదనలున్నాయి. మహానుభావులు చెప్పినట్టు, మనం బలం కోసం దేవుణ్ని ప్రార్థిస్తే, దేవుడు మనకు కష్టాలను ఎదుర్కొనే శక్తినిస్తాడు. తెలివితేటలు అడిగితే మన జీవన సమస్యలు పరిష్కరించే సూచనలు అందిస్తాడు. ఆస్తిపాస్తులు కోరుకుంటే,



## రచయిత పరిచయం

దాదాపు ముప్పై ఏళ్లుగా కథలు రాస్తున్నాను. ఇప్పటిదాకా రెండు వందల యాభైకి పైగా రాశాను. వాటిలో 70 కథలకు బహుమతులు వచ్చాయి.

నేను రాసిన కథలు స్వాతి, నవ్య, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, రచన, నవతెలంగాణ, జాగృతి, విశాలాక్షి, సారంగ, విశాఖ సంస్కృతి మొదలైన పత్రికలలో ప్రచురితమయ్యాయి. జీవిత స్పర్శ కలిగిన కథలు చదవడం, రాయడమంటే నాకు చాలా ఇష్టం.


దేవుడిని చూసిన వాడు, మంచుపల్లకి, దుర్గమ్మ కూతురు, క్షమాభిక్ష, పోలేరమ్మ వంటి కథలకు చక్కని గుర్తింపు లభించింది. ఉపాధ్యాయ మాసపత్రికలో బహుమతి పొందిన 'ఆకాశంలో ఒక నక్షత్రం' అనే కథ ఇండియన్ ఎన్సాంబుల్ ద్వారా ఇంగ్లీష్ నాటకంగా రూపుదిద్దుకుంది.

నా కథను బహుమతికి ఎంపిక చేసినందుకు న్యాయనిర్ణేతలకు, జాగృతికి ధన్యవాదాలు.

మీ
డాక్టర్ ఎమ్. సుగుణరావు
**9704677930**




దసరా-దీపావళి
బహుమతుల
వేడుక
ఛాలెంజింగ్ వెరైటీస్..!
గ్రేట్ ఆఫర్స్..!!
2500/-
షాపింగ్ చేయండి
Casserole (Mrp. 360/-)
ఉచితంగా పొందండి
5000/-
షాపింగ్ చేయండి
Plates (Mrp. 599/-)
ఉచితంగా పొందండి
10000/-
షాపింగ్ చేయండి
Blender (Mrp. 1999/-)
ఉచితంగా పొందండి
15000/-
షాపింగ్ చేయండి
5ltr. Cooker (Mrp. 2999/-)
ఉచితంగా పొందండి
*T&C Apply
KISAN
FASHION MALL
MEN | WOMEN | KIDS
NIZAMABAD - KAMAREDDY
SUCHITRA(HYDERABAD) - NIRMAL - NANDED




కష్టపడే తత్వాన్ని నేర్పుతాడు. శాంతియుత సహజీవనం కోరుకుంటే, ఇతరులకు వెన్నుదన్నుగా ఉండటం అలవాటు చేస్తాడు. మనం కోరింది దేవుడు ఇవ్వలేకపోయినా.. అవసరమైన ప్రతిదీ సమకూరుస్తాడు"

ఆ మాటలు విన్న కార్తీక్, కారుణ్యలు తమ సమస్యకు పరిష్కారం దొరికిందనుకున్నారు. ఇద్దరూ లేచి నిలబడ్డారు. ఆయనకు రెండు చేతులు జోడించి, మౌనంగా ఆ సమావేశం నుండి బయటకు వచ్చారు. ఇద్దరూ నడుస్తూ.. ఆ సెమినార్ హాల్ పక్కనున్న మ్యూజియం వైపుగా కదిలారు. అక్కడ ఉన్న బౌద్ధ విగ్రహాలను, పాలరాతి ఫలకల మీద పేర్కొన్న బుద్ధుడి సూక్తుల్ని చదువుకుంటూ ముందుకు నడుస్తున్నారు. నడుస్తున్న వారు తమ పక్కనున్న జంటను చూసి ఆగిపోయారు. ఆ దంపతులు భారతీయుల్లాగా అనిపించారు. వారితో ఉన్న వారి ఆరేళ్ల అబ్బాయిది చప్పిడి ముక్కు, నోరు, చెవులు చిన్నవిగా ఉన్నాయి. కళ్లు పైవైపు వాలినట్టుగా ఉన్నాయి. చెయ్యి వెడల్పుగా ఉన్నా, వేళ్లు పొట్టిగా ఉన్నాయి. తల చిన్నదిగా ఉంది. ఇద్దరికీ అర్థమైపోయింది. ఆ అబ్బాయి 'డౌన్స్ సిండ్రోమ్' అనే వ్యాధికి గురయ్యాడు అని. వాళ్లు తెలుగులో మాట్లాడుకుంటుంటే వీరికి అర్థమైపోయింది తెలుగువారని. ఆ అబ్బాయిని అతడి తల్లి గట్టిగా పట్టుకునే ఉంది. మంచి డ్రెస్ వేసుకున్నాడు ఆ కుర్రాడు. గులాబీ రంగు చొక్కా, ఆకుపచ్చ ప్యాంటు. ఇన్ షర్ట్ చేసి, టై కట్టాడు. భుజాల వరకు వేలాడుతున్న జుట్టు.

కారుణ్య ఆ అబ్బాయిని చూసి చిన్నగా నవ్వింది.

**కారుణ్య తన మనసులో తొలుస్తున్న ప్రశ్నను అడగాలనుకుంది ఆ దంపతుల్ని. "మీరు ఏమీ అనుకోకపోతే ఒక విషయం. ఇలాంటి అబ్బాయి పుట్టినందుకు మీరు ఏ క్షణంలోనైనా బాధకు లోనవుతారా? మీ అబ్బాయి మిగతా వారిలాగా చదవలేడు, ఆటలు ఆడలేడు కదా! ఇలా అంటున్నానని ఏమీ అనుకోవద్దు. దయచేసి క్షమించండి." అంది రెండు చేతులు జోడించి.**



కార్తీక్ వారితో మాటలు కలిపాడు. అలాంటి బిడ్డ పుట్టినా వారు చాలా ఆనందంగానే ఉన్నట్టు వారిని చూస్తేనే అర్థమైపోయింది.

"మనకు నలభై ఆరు క్రోమోజోములుంటాయి. అంటే ఇరవై మూడు జతలు. వీటిలో ఏదైనా కారణాల వలన ఈ సంఖ్య నలభై ఏడుకు చేరితే సంభవించే అసాధారణ స్థితి 'డౌన్ సిండ్రోమ్'" కార్తీక్ మెల్లగా కారుణ్య చెవిలో చెప్పాడు.

కారుణ్య తన మనసులో తొలుస్తున్న ప్రశ్నను అడగాలనుకుంది ఆ దంపతుల్ని. "మీరు ఏమీ అనుకోకపోతే ఒక విషయం. ఇలాంటి అబ్బాయి పుట్టినందుకు మీరు ఏ క్షణంలోనైనా బాధకు లోనవుతారా? మీ అబ్బాయి మిగతా వారిలాగా చదవలేడు, ఆటలు ఆడలేడు కదా! ఇలా అంటున్నానని ఏమీ అనుకోవద్దు. దయచేసి క్షమించండి." అంది రెండు చేతులు జోడించి.

ఆ మాటలకు వాళ్లు చిన్నగా నవ్వారు. ఆ తర్వాత ఆ అబ్బాయి తండ్రి చెప్పాడు–

"పరీక్షల్లో ప్రథమస్థానం, ఆటల్లో విజయం, ర్యాంకులు సంపాదించడం.. ఇలాంటివే గెలుపా? జీవితాన్ని అతి సునాయాసంగా శ్వాస పీల్చుకున్నంత, చిరుగాలి తాకినంత హాయిగా జీవించగలిగితే అదే అసలైన గెలుపు. దేవుడిచ్చిన ఈ బిడ్డతో మేము చేస్తున్నది అదే" అంటూ వారు ముందుకు సాగిపోయారు.

వారు వెళ్లిన నిమిషం తరువాత చిన్నగా నవ్వుతూ "నాకు ఒక సామెత గుర్తుకొస్తుంది" అంది కారుణ్య. ఆమె మనసు ప్రశాంతంగా ఉందని అర్థమైంది కార్తీక్‌కు. "ఏమిటి ఆ సామెత?" అన్నాడు కార్తీక్.


"ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం' అని మనం భవిష్యత్తును గురించి ఎక్కువగా ఊహించుకుంటూ ఆలోచనలు చేస్తున్నాం" అంది.

ఆ బౌద్ధ దేవాలయంలో బౌద్ధ గురువు చెప్పిన మాటలతో కొంత జీవిత సత్యం తెలుసుకున్న ఆ ఇద్దరికీ ఆ దంపతులు మరింత తమ సమస్యను సులువు చేసేశారు అనుకున్నారు.

ఒక్క క్షణం ఆగి...


"పుట్టక మునుపే మనం పిల్లల్ని డిజైన్ చేసుకుందామని ఆ ప్రయోగానికి లోనవుదామని నిర్ణయించుకున్నాం. అనవసరపు భయాందోళనలతో ఆలోచించాం. బేబీ పుట్టక మునుపు కాకుండా పుట్టిన బేబీని మనం డిజైన్ చేసుకుందాం. అది మన చేతుల్లోని పని. మనకు 'స్పెషల్' చైల్డ్ పుడతాడని ఎందుకు బాధపడటం? ఒకవేళ పుట్టినా.. ఆ బిడ్డని 'స్పెషల్'గా పెంచుదాం. నైతికత, నిబద్ధత కలిగిన రేపటి తరం పౌరుడుగా డిజైనర్ బేబీని పెంచుదాం. ఆ దంపతులు చెప్పినట్టు అలాంటి గెలుపు కోసం ముందుకు సాగుదాం" అన్నాడు కార్తీక్.

అతని చేతిలో చేయి వేసి బలంగా నొక్కింది కారుణ్య. దృఢంగా అడుగులు వేస్తూ నడవడం మొదలెట్టారు ఆ ఇద్దరూ.



దీపావళి శుభాకాంక్షలు...

# గోమాత విశ్వమాత



# అజంతా

సుగంధ వక్క పలుకులు

సంప్రదాయ తాంబూల వక్కపలుకులు

**AJANTHA**


**SUGANTHI SUPARI**

TRADITIONALTHAMBULA BETEL NUTS


**அஜந்தா**

சுகந்த பாக்கு

சம்பிரதாய தாம்பூல பாக்கு




**భాస్కర్ ఆఫ్ గ్రావిటేషన్‌తో చదవవలసిన భౌతిక శాస్త్ర, ఖగోళ శాస్త్ర నియమాన్ని పాఠ్య పుస్తకాలలో న్యూటన్ లా ఆఫ్ గ్రావిటేషన్‌గా చదువుకుంటున్నాం. భాస్కరాచార్య తమ 'సిద్ధాంత శిరోమణి' గ్రంథంలో గురుత్వాకర్షణ బలాన్ని వివరించారు. గణిత, ఖగోళ శాస్త్రాలలో ఎక్కువ పరిశీలన, పరిశోధన చేసిన ఘనత హిందూదేశానిదే. తార్కికంగా ప్రశ్నించడం, సమాధానాల కోసం అన్వేషించడంలో మన ప్రాచీన భారతీయ రుషులకు ఎవరూ సాటిరారు. ప్రతి వైజ్ఞానిక అంశాన్ని సంస్కృత భాషలో జ్ఞాపకం ఉంచుకోవడానికి వీలుగా సూత్రరూపంలో ఓ నిర్దిష్టమైన ఛందస్సుతో ఉంచడం భారతీయ తత్త్వం.**




**ఉపద్రష్ట లక్ష్మణసూరి**
భారతీయ విజ్ఞాన మండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్

# దోసిట్లో ఖగోళం


పన్నెండు వందల సంవత్సరాల తరువాత అంటే క్రీ.శ 1687లో ఐజాక్ న్యూటన్ 'భువన కోశం'లోని 6వ శ్లోకంలో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని యథాతథంగా తీసుకుని 'ఆపిల్ పండు కిందే ఎందుకు పడింది?' అన్న ప్రశ్నతో మొదలు పెట్టి గణిత సూత్రాల సహాయంతో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

గణిత, ఖగోళ శాస్త్రాలలో ఎక్కువ పరిశీలన, పరిశోధన చేసిన ఘనత హిందూదేశానిదే. తార్కికంగా ప్రశ్నించడం, సమాధానాల కోసం అన్వేషించడంలో మన ప్రాచీన భారతీయ రుషులకు ఎవరూ సాటిరారు. ప్రతి వైజ్ఞానిక అంశాన్ని సంస్కృత భాషలో జ్ఞాపకం ఉంచుకోవడానికి వీలుగా సూత్ర రూపంలో ఓ నిర్దిష్టమైన ఛందస్సుతో ఉంచడం భారతీయ తత్త్వం.

న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంతం ప్రకారం, ఓ రెండు ద్రవ్యరాశుల మధ్య కనబడని ఓ బలం ఉంటుందని, ఆ బలమే గ్రహాలను నిర్దిష్టమైన కక్ష్యలో తిప్పడానికి అవసరమైన అభికేంద్ర బలాన్ని (Centripetal force) ఉత్పత్తి చేస్తోందని గణిత సూత్రాల సహాయంతో, సమీకరణాలతో తన పుస్తకంలో రాశారు. స్థూల జగత్తులో (Macro) 6400 కి॥మీ వ్యాసార్థం ఉండి $6\times10^{24}$ ద్రవ్యరాశిగల భూగోళం. 6,96,340 కి॥మీ వ్యాసార్థం $1.989\times10^{30}$ ల బరువున్న సూర్యుడనే నక్షత్రం చుట్టూ ఏ ఆధారం లేకుండా ఎలా తిరుగుతోంది? ఇదే మాదిరి సూక్ష్మ (Macro) జగత్తులో ఎలక్ట్రాన్లు కేంద్రకం (Nucleus) చుట్టూ ఏ ఆధారం లేకుండా ఎలా తిరుగుతున్నాయి? ఇంత అద్భుతమైన విశ్వరచన చేసిన సృష్టికారుడు ఎవరు? ఎలా? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఎన్ని రోజులలో? దేనితో ఈ విశ్వరచన చేశారు? ఈ ప్రశ్నలు మొట్టమొదటగా రుగ్వేద రుషులకు కలిగాయి. రుగ్వేదానికి, వైదిక వాఙ్మయానికి తలమానికమైన సృష్టి సూక్తంలోని (Hymn of Creation 10-129-1) నాసదీయ సూక్తంలో ఎన్నో ప్రశ్నలు వేశారు. ప్రపంచాన్నే నివ్వెర పరచే విచిత్రమైన ఊహలతో ఆధునిక శాస్త్రవేత్తలు ప్రతిపాదించిన బిగ్ బ్యాంగ్ (Big Bang Expansion) థియరీతో ఎన్నో పోలికలు ఆశ్చర్యాన్ని కలుగజేస్తాయి.



ఇలా అసత్తు (Non-existance) నుండి సత్తు (Existance) వచ్చిందని అనుకుంటే అందులో ఏర్పడిన అనేకానేక నక్షత్ర గుచ్ఛాల (Gallexies)లో పాలపుంత (Milky way) సౌర కుటుంబంలో (Solar System) మనం నివసించే భూమి ఒక గ్రహం, సూర్యుడు నక్షత్రం. ఇవి ఏర్పడినప్పుడే వీటికి ఆకర్షణ శక్తి వచ్చిందా? పైకి విసిరేసిన ప్రతి వస్తువు భూమి మీద ఎందుకు పడుతుంది? అన్న ప్రశ్నలకు సమాధానాలను అన్వేషించి, దానికి అత్యద్భుతంగా 'గురుత్వాకర్షణ' అనే పేరును సూచించిన ఘనత మన భారతీయ శాస్త్రవేత్తలదే. గురుత్వాకర్షణ అనేది మూడు పదాల కలయికతో ఏర్పడిన సంస్కృత పదం. గురు+త్వ+ ఆకర్షణ. 'గురు ' అంటే చాలా




పెద్ద అంటే పదార్థం (Matter), చాలా ఎక్కువ ద్రవ్యరాశి (Mass) ఉన్న బరువైన అని అర్థం. 'త్వ' అంటే ధర్మం(By Virtue), 'ఆకర్షణ' అంటే (Atraction) లాగేది (Pull). అంటే అతి ఎక్కువ ద్రవ్యరాశి ఉన్న బరువైన వస్తువును తనవైపు లాగుకొనడం అని అర్థం. గురుత్వాకర్షణ నుండే Gravitation అనే పదాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు తయారు చేశారు. ద్రవ్యరాశి (Mass) కలిగిన ప్రతి పదార్థం చుట్టూ గురుత్వ క్షేత్రం (Gravitational field) ఉంటుందని మన ప్రాచీన గ్రంథాలు నిరూపణ చేశాయి.

భూమి ఆకర్షణశక్తి వస్తువుల ద్రవ్యరాశి (Mass) ని బట్టి ఉంటుంది. ద్రవ్యరాశి అంటే సాధారణ భాషలో బరువు. భౌతికశాస్త్ర పరిభాషలో చలనాన్ని నిరోధించే శక్తి. ప్రతి వస్తువు ఉన్న స్థితిలోనే (నిశ్చలస్థితి) ఉండాలని కోరుతుంది (జడత్వం). దాన్ని కదిలించాలంటే (గమనస్థితి) కొంత శక్తిని మనం వినియోగించాలి. ఈ మార్పును ప్రతి వస్తువు నిరోధిస్తుంది. ఎక్కువ ద్రవ్యరాశి కలిగిన వస్తువును భూమి ఎక్కువ బలంతో ఆకర్షిస్తుంది.

'మన సౌరకుటుంబంలో అతి ఎక్కువ ద్రవ్యరాశి ఉన్న సూర్యుడు, తక్కువ ద్రవ్యరాశి ఉన్న భూమిని తన చుట్టూ గురుత్వ బలంతో నిర్దిష్ట కక్ష్యలో తిరిగేట్లు చేస్తుంది. అదేవిధంగా భూమి తనకంటే తక్కువ ద్రవ్యరాశి గల చంద్ర ఉపగ్రహాన్ని తనచుట్టూ తిప్పుకుంటుంది. ఇదే గురుత్వాకర్షణ శక్తి' అని న్యూటన్ కంటే ముందు రుగ్వేద కాలంలోనే మన పూర్వికుల ప్రవచించారు.

***యదా సూర్యమముం దివిశుక్రం జ్యోతిరధారయః***

***ఆదిత్తో విశ్వాభువనాని మేమిరే।*** (ఋగ్వేదం 8-12.30)


నిత్యం వెలుగును, శక్తిని ప్రసాదించే ఓ సూర్యా! ఈ ఖగోళ విశ్వంలో నువ్వు పరస్పర ఆకర్షణ శక్తితో అన్ని ఖగోళ వస్తువులను నియంత్రిస్తున్నావు కదూ!


***సవితాయంత్రైః ప్రథివీం అరమృత్***
***అస్కంభనే సవితాద్యాం అద్రుంహత్।***
***అశ్వమివ అధుక్షత్ ధునిమ్ అంతరిక్షం***
***అతూర్తే బద్ధం సవితా సముద్రం॥*** (రుగ్వేదం... 10.149.1)...నిర్దిష్టమైన కక్ష్యలో భూమిని (పృథివీ) నిలిపి సూర్యుడు (సవితా) ఎటువంటి భౌతిక ఆధారంలేని దానిని (భూమి) గురుత్వాకర్షణ అనే అదృశ్య బలంతో తిప్పుతున్నాడు. ఎలాగంటే.. గుర్రాల శిక్షకుడు (సూర్యుడు) వాటి కళ్లెపు పగ్గాలను పట్టుకొని తనచుట్టూ తిప్పుకొనేటట్లుగా గురుత్వాకర్షణ బలం ద్వారా భూమిని తిప్పుతున్నాడు.

సదిశా నియమాల ద్వారా (Vector Laws ) భూమిపై గల గురుత్వాకర్షణ బలం ఫలితంగా వచ్చిన అపకేంద్ర బలం ద్వారా భూమి నిర్దిష్టమైన కక్ష్యలో తిరుగుతోందని ఆధునిక భౌతికశాస్త్రవేత్తలు గణిత సూత్రాలతో వివరించారు.

ఇక మన ప్రాచీన శాస్త్రవేత్తలు ఆర్యభట్టు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, భాస్కరాచార్యుడు, కణాదుడు లాంటి వారు భూమ్యాకర్షణ బలం గురించి ఏం వివరించారో క్లుప్తంగా పరిశీలిద్దాం.

ఆర్యభట్టు క్రీ.శ.476లో కేరళలోని తిరువాన్కూర్ ప్రాంతంలో జన్మించారు. 23 ఏళ్ల ప్రాయంలోనే పాట్నానగర ప్రసిద్ధ ఖగోళ పరిశోధనాలయంలో 'ఆర్యభట్టీయం' పేరుతో గణిత, ఖగోళ విషయాలపై గ్రంథం రాశారు. అందులో కచ్చితమైన పద్ధతులు, గణనలతో 121 శ్లోకాలతో గణిత, ఖగోళ అంశాలను వివరించారు. 'ఆర్యభట్టీయం' గ్రంథం గీతికాపాదం, గణితపాదం, కాలక్రియాపాదం,






గోలపాదం అనే నాలుగు భాగాలుగా ఉంది. కాలక్రియాపాదంలో 25 శ్లోకాలు కాలమాన గ్రహగతులను వివరిస్తాయి. గోలపాదంలోని 50 శ్లోకాలు ఉత్తర దక్షిణాయనాలు, సూర్య పరిభ్రమణ మార్గం, ఇతర గ్రహాలు సూర్యునకు ఎంత దూరాలలో ఉన్నప్పుడు కనిపిస్తాయి? భూమికి నలువైపులా జలవాయువు (Ether?) ప్రవహించడం, సాపేక్ష సిద్ధాంత భావాల (Einestiens theory of relativity) ను వివరించారు.

*'అనులోమ గతిశ్నాస్థః పశ్చత్యచలం విలోమగం యద్వత్*

*అచలానిభాని తద్వత్ సమ పశ్చిమ గాని లంకాయామ్'*

(గోలపాదం 9వ అధ్యాయం) నావ మీద ప్రయాణిస్తున్న వానికి గట్టు మీది చెట్లు ఎదురు దిశలో నడుస్తున్నట్లు కనిపించినట్లే, భూమి కదలికతో.. స్థిరంగా ఉన్న నక్షత్రాలు కూడా భూమధ్య రేఖ (లంక) నుండి పశ్చిమం వైపు నడుస్తున్నట్లు కనపడుతున్నాయి. 16వ శతాబ్దంలో కోపర్నికస్, గెలీలియో ప్రతిపాదించిన భూభ్రమణ సిద్ధాంతాన్ని ఆర్యభట్టు గోలపాదం అధ్యాయంలో వివరించారు.

ఇక ఉజ్జయిని నగరానికి సమీపంలోని కపిత్థక అనే ప్రాంతంలో క్రీ.శ 499లో ఆదిత్యదాస అనే జ్యోతిశ్శాస్త్ర పండితుని కుమారునిగా జన్మించిన వరాహమిహిరుడు 'పంచ సిద్ధాంతిక' పేరుతో గ్రంథం రాశారు. అప్పటికే ఉన్న పైతామహ, వాశిష్ఠ, రోమక, పౌలిశ, సౌరసిద్ధాంతాల సారాన్ని సంకలనం చేసి దీనిని రాశారు. త్రైలోక్య సంస్థానం అనే 13వ అధ్యాయం మొదటి శ్లోకంలో భూమ్యాకర్షణ శక్తి గురించి వివరించారు.

*పంచమహా భూతమయుస్తారాగణ పంజరేమహాగోలః*

*అయస్కాన్తాన్తః స్థో లోహ ఇ వాస్థితో వృత్తః*

పంచభూతమయమై, గోళాకారంలో ఉన్న భూగోళం, ఆకాశంలో తారాగణమనే పంజరంలో అయస్కాంతాల మధ్య లోహం మాదిరిగా ఎటువంటి ఆలంబన లేకుండా నిలిచి ఉన్నది. ఈ శ్లోకంలో భూమి గుండ్రంగా ఉండడం (కపిత్థాకారం భూగోళం), భూమికి ఆకర్షణశక్తి అంశాలను ప్రస్తావించారు.

*భూచ్ఛాయాం స్వగ్రహణే భాస్కర మర్కగ్రహే ప్రవిశతీన్దుః*

*ప్రగ్రహణమతః పశ్చాన్నే న్దోర్భాశ్చపూర్వార్ధాత్॥*

చంద్ర, సూర్యగ్రహణాలు రాహు, కేతువుల వల్ల ఏర్పడేవి కావని, భూమి నీడ పడడం వలన చంద్రగ్రహణం, చంద్రుని నీడ పడడం చేత సూర్యగ్రహణం కలుగుతున్నాయి అని చెప్పారు.

బ్రహ్మగుప్త క్రీ.శ 598లో గుజరాత్‌లో భిల్లయంలో జన్మించారు. 30 సంవత్సరాల వయసులో బ్రహ్మ-స్ఫుట సిద్ధాంతాన్ని ఖగోళశాస్త్ర భూమికగా రాశారు. మరొక గ్రంథం 'కరణఖండ - ఖాద్యక'ను రాశారు. భూమి గుండ్రంగా ఉంది. నీటికి ప్రవహించడం ఎలా సహజ గుణమో భూమికి వస్తువులను, జీవజాలాలను ఆకర్షించడం స్వతస్సిద్ధమైన గుణం అని అనేక శ్లోకాలలో వివరించారు.


**బ్రహ్మగుప్త క్రీ.శ 598లో గుజరాత్‌లో భిల్లయంలో జన్మించారు. 30 సంవత్సరాల వయసులో బ్రహ్మ-స్ఫుట సిద్ధాంతాన్ని ఖగోళశాస్త్ర భూమికగా రాశారు. మరొక గ్రంథం 'కరణఖండ - ఖాద్యక'ను రాశారు. భూమి గుండ్రంగా ఉంది. నీటికి ప్రవహించడం ఎలా సహజ గుణమో భూమికి వస్తువులను, జీవజాలాలను ఆకర్షించడం స్వతస్సిద్ధమైన గుణం అని అనేక శ్లోకాలలో వివరించారు.**


భాస్కరాచార్య-2 సహ్యాద్రి సమీప ప్రాంతం విజ్జల విడపురంలో క్రీ.శ 1114లో జన్మించారు. 36 సం॥ల వయసులో 'సిద్ధాంత శిరోమణి', 69 సం॥ల వయసులో 'కరణ కుతూహలం' గ్రంథాలను రాశారు. తన కూతురు లీలావతి అడిగిన ఎన్నో ప్రశ్నలకు సమాధానంగా 'భువనకోశం' అనే అధ్యాయంలో గ్రహాలకు సంబంధించిన గణితం వివరించారు. భూమిపైన గ్రహ స్థితి, నక్షత్ర మండల క్రమాన్ని వర్ణించారు. భూమి స్వశక్తి కారణంగానే అనంతాకాశంలో నిలచి ఉన్నదని, దానికి ఏదో ఆధారంఉంది (భౌతికంగా) అనుకో రాదని చెప్పారు. భూమ్యాకర్షణను సవివరంగా వివరించారు.

భూమి ఆకర్షణ శక్తి మన ఆధునికులు Law of Gravityతో పిలిచే విషయాన్ని అనేక వందల సంవత్సరాల కిందటే భాస్కరాచార్య ప్రతిపాదించారు.

*ఆకృష్ట శక్తిచ్ఛ మహీతయాయుతః*
*స్వస్థంగురుశ్చాభిముఖం స్వశక్తయా*
*అకృష్యతే తత్పతతీవ భాతి*
*సమే గుమానాత్ క్వ పతత్వియం ఖే*

భూమికి ఆకర్షణశక్తి ఉందని, దీనివల్లనే ఆకాశంలోకి విసిరిన ప్రతి వస్తువును భూమి ఆకర్షిస్తుందని, అందుకే ఆ వస్తువు భూమి మీద పడుతుందని వివరించారు. అంటే ఇప్పుడు మనం సైన్స్ పుస్తకాలలో న్యూటన్స్ లా ఆఫ్ గ్రావిటేషన్ బదులు భాస్కర లా ఆఫ్ గ్రావిటేషన్ అని చదివి ఉండాలి. అయితే గురుత్వాకర్షణను ప్రతిపాదించిన భాస్కరుని తరువాత న్యూటన్ వరకు ఈ భావన కొన్ని వందల సంవత్సరాల పాటు ఏమైపోయిందో తెలియదు.






Estd 2002
# SASI INSTITUTE OF TECHNOLOGY & ENGINEERING
AUTONOMOUS

EAPCET, PGCET ECET, ICET & POLYCET CODE
SASI

Accredited by NBA & NAAC with "A" Grade | Approved by AICTE - New Delhi | Permanently Affiliated to JNTUK
Ranked as "A" Grade by Govt. of AP | Recognized by UGC 2(f) & 12 (B) | Rated as 'AAA' Grade by Career 360 degree

TADEPALLIGUDEM, W.G.Dist, AP
✆ 08818-275500, 90002 74766
www.sasi.ac.in

64 Lakhs ($80,000 USD) PER ANNUM FOR 10 STUDENTS

efficens

2021- B.Tech Selected

2022- B.Tech Selected



777 2021-22 BATCH SELECTION OFFERS

60+ CAMPUS DRIVES

35+ TOP COMPANIES VISITED

## OUR TOP PACKAGES

- Prolifics ₹19 LAKHS PACKAGE — 2 Students Selected
- amazon ₹16.5 LPA — 2 Students Selected
- CSS CORP ₹14 LAKHS PACKAGE — 2 Students Selected
- AMADEUS ₹11.7 LPA — 4 Students Selected
- SYMPHONY TALENT ₹10 LPA — 4 Students Selected
- ugam ₹10 LAKHS PACKAGE — 47 Students Selected

## OUR MoU's & CENTER OF EXCELLENCE

SITE has Signed MoU with Following companies for setting up COE in advanced Technologies to build industry ready talent with required technology.

HUAWEI | virtusa | <epam> | efficens | Aelia | Kairos | CSS CORP | blueprism | EduSkills | GitHub | oorwin

## COURSES OFFERED

### B.TECH COURSES

| | | | |
|---|---|---|---|
| CSE | - 180 | IT | - 60 |
| ECE | - 180 | CIVIL | - 60 |
| EEE | - 120 | CST | - 60 |
| MECH | - 60 | ECT | - 60 |
| | | AI&ML | - 60 |

INTRODUCING NEW COURSES-2022-23
- CSE-DS - 60
- CSE-IoT & CS - 60
- CSE-AI & ML - 60

### M.TECH COURSES

- VLSI & Embedded Systems - 9
- Power Electronics - 18
- Computer Science & Engg. - 18
- CAD/CAM - 9
- Communication Engg. & Signal Processing - 9

MBA - 120

### POLYTECHNIC

DECE : 60 DME : 60 DEEE : 60

# హర్ష సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

క్రిటికల్ కేర్, సంతానలేమి మరియు ప్రమాదకరమైన కాన్పుల చికిత్స కేంద్రం

3/1403, హోమస్‌పేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఫోన్: 08564-256644

**డా॥ కాల్వ విజయనాగేంద్ర**
M.B.B.S., M.D., FICM, F.D.,
క్రిటికల్ కేర్ ఫిజిషియన్ &
ఫెలోషిప్ డయాలసిస్ (అపోలో హాస్పిటల్),
Ex. రిజిస్ట్రార్: కేర్ హాస్పిటల్, హైదరాబాద్



**డా॥ పి.సమిత**
M.B.B.S., M.S., (OBG) IVF (FOGSI)
స్త్రీ వ్యాధుల నిపుణురాలు
ల్యాపరోస్కోపిక్ సర్జన్,
Ex. రెసిడెంట్: ఎయిమ్స్, న్యూఢిల్లీ
Ex. రిజిస్ట్రార్: ఫెర్నాండెజ్ హాస్పిటల్, హైదరాబాద్

## హర్ష హాస్పిటల్ ప్రత్యేకతలు


- ☆ అత్యధిక సాధారణ కాన్పులు జరుగుతున్న హాస్పిటల్
- ☆ స్త్రీ సంబంధిత వ్యాధులు
- ☆ ల్యాపరోస్కోపి ద్వారా జరుగు (బటన్ హోల్) ఆపరేషన్లు
- ☆ ట్యూబల్ రీకెనలైజేషన్ పద్ధతులు మొ॥ సదుపాయములు
- ☆ ప్రొద్దుటూరులో మొట్టమొదటి ICU, NICU, SICU ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హాస్పిటల్
- ☆ COVID నందు వెంటిలేటర్ మీద ఉంచి ఎంతో సీరియస్ కేసులకు చికిత్స అందించిన హాస్పిటల్
- ☆ 4 వెంటిలేటర్స్, 6 HFNO, 4 BIPAP, 10 వెంటిలేటర్ బెడ్స్ ఉన్న హాస్పిటల్
- ☆ 25 Beds కు Central Oxygen Supply ఉన్న హాస్పిటల్
- ☆ ఆక్సిజన్ Manufacture Plant కలిగిన హాస్పిటల్
- ☆ 24 గం॥ డ్యూటీ డాక్టర్లు కలిగిన హాస్పిటల్

HAPPY Diwali

24/7 Emergency Services



ఆక్సిజన్ తయారు చేయు యంత్రము




2500 ఏళ్ల కిందటే హిందూతత్త్వ చింతనలో ప్రధాన భూమిక వహించే షడ్ దర్శనాలను కణాదుడు రాశారు. 10 అధ్యాయాలలో 370 సూత్రాలలో భౌతికశాస్త్ర నియమాలను గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని విశదీకరించారు.

*అల్పాక్షరం, అసందిగ్ధం, సారవత్ విశ్వతోముఖమ్*

*అస్తోభం అనవద్యం చ సూత్రం సూత్రవిదోవిదుః*

అంటే తక్కువ అక్షరాలు, సందేహాలకు తావులేనిది, సారవంతమైన, సమగ్రమైన, మార్చేందుకు వీలుపడని దోషరహితమైన విషయాలను సూత్రంగా పండితులు చెప్పారు. అటువంటి ఎన్నో సూత్రాలతో గురుత్వాకర్షణ బలాన్ని కణాదమహర్షి వివరించారు. పైకి విసిరిన వస్తువు భూమిపై ఎందుకు పడుతుంది? (సూత్ర 5.1.6)

***కారణాభావాత్ కార్యాభావః (1.2.1)***

కారణం లేకుండా (Cause) ప్రభావము (Effect) ఉండదు. అంటే పైకి విసిరిన వస్తువు కింద పడిన ప్రభావము ఉందంటే దానికి కారణం ఉండాల్సిందే. దానిని భూమ్యాకర్షణ శక్తి అని కణాదుడు సూత్రీకరించాడు.

***ఆత్మ కర్మ హస్త సంయోగాచ్చ (5.1.6)***

*సంయోగ విభాగ వేగానాం కర్మ సమానాం (1.1.20)*

బలం అంటే నెట్టడం, లాగడం సూత్రం. ఏ వస్తువు తనంతట తానుగా కదలదు. జడత్వం (Inertia) అంటే బాహ్యంగా ఏదో ఒక బలం ఆ వస్తువుపై పని చేయవలసిందే. అంటే పైకి విసిరిన రాయి తనంట తాను కదలదు. కదిలింది అంటే తన దగ్గరలో ఉన్న అతి పెద్ద ద్రవ్యరాశి గల భూమి నుంచి రావల్సిందే. అదే గురుత్వాకర్షణ అని సూత్రీకరించారు.

***నోదన విశేష అభవాత్. న ఊర్ధ్వం, న తిర్యగ్ గమనం***

***ప్రయత్న విశేషాత్ నోదన విశేష (5.1.9)***

ఏ వస్తువు తనంతట తానుగా పైకిగాని, పక్కలకు గాని ప్రచోదనము (Force x Time) లేకుండా కదలదు. ప్రచోదనము (Impulse) వలన వస్తువు ద్రవ్యవేగం (Momentum) మారుతుంది. అంటే రాయిని పైకి విసిరితే భూమ్యాకర్షణ బలం వలన దాని వడి (Speed) తగ్గుతుంది. అదే రాయిని పైనుంచి పడవేస్తే అతి తక్కువ కాలంలో ఎక్కువ బలం (భూమ్యాకర్షణ బలం) వలన వడి పెరుగుతుంది. ద్రవ్యరాశి వలన జనించిన బలమే గురుత్వాకర్షణ బలం అని కణాదుడు సూత్రీకరించారు. మరి విసిరిన రాయికి కూడా ద్రవ్యరాశి

**ఏ వస్తువు తనంతట తానుగా పైకిగాని, పక్కలకు గాని ప్రచోదనము (Force x Time) లేకుండా కదలదు. ప్రచోదనము (Impulse) వలన వస్తువు ద్రవ్యవేగం (Momentum) మారుతుంది. అంటే రాయిని పైకి విసిరితే భూమ్యాకర్షణ బలం వలన దాని వడి (హ్రాజూవవస) తగ్గుతుంది. అదే రాయిని పైనుంచి పడవేస్తే అతి తక్కువ కాలంలో ఎక్కువ బలం (భూమ్యా కర్షణ బలం) వలన వడి పెరుగుతుంది. ద్రవ్యరాశి వలన జనించిన బలమే గురుత్వాకర్షణ బలం అని కణాదుడు సూత్రీక రించారు.**

ఉంటుంది కదా! మరి రాయికి కూడా గురుత్వాకర్షణ బలం ఉంటుందా? అంటే....! ఉంటుంది. రాయి కూడా భూమిని ఆకర్షిస్తుంది. దీనినే మనం న్యూటన్ మూడవ గమన నియమంగా ప్రస్తుత పాఠ్య పుస్తకాలలో చదువుతున్నాం. ఈవిషయాన్ని కణాదుడు,'కార్యవిరోధి కర్మ ***(1.1.14)***

కార్య అంటే చర్యాబలం (Action) కర్మ అంటే ప్రతి చర్యా బలం (Reaction) అని సూత్రీకరించారు. అంటే రాయి ద్రవ్యరాశి కంటే భూమి ద్రవ్యరాశి ఎక్కువ కాబట్టి రాయి త్వరణం (Acceleration) ఎక్కువై భూమిపై పడుతుంది. $F_{12} = - F_{21}$ చర్యాబలం, ప్రతిచర్యాబలం విలువ సమానంగా ఉండి వ్యతిరేక దిశలలో పనిచేస్తాయి.

***సంయోగభావే గురుత్వాపతనమ్***

***నోదనాద్యభిషోః కర్మ తత్‌కర్మకారితాచ్చ***

***సంస్కారాదుత్తరం తథోత్తర ముత్తరం చ ।***

***సంస్కారభావే గురుత్వాపతనమ్ (5.1.17)***

భూమిపైన ఉన్న నీరు పైకి లేవడం (అలలు), పైనుండి వర్ష రూపంలో భూమిపై పడడానికి కారణం భూమ్యాకర్షణ అని సూత్రీకరించాడు.

*అపాం సంయోగాభావే గురుత్వాపతనం* ***(5.2.23)***

***ద్రవస్వాస్యందనమ్ (5.2.24)***


***నాద్యే వాయుసంయోగాదారోహణమ్(5.2.25)***

సూర్యుడి ఆకర్షణ శక్తి మూలంగా నీరుపైకి లేస్తోంది. ఈ విధంగా ఎన్నో ఉదాహరణలతో, పోలికలతో సూత్రాలుగా కణాదుడు వైశేషిక దర్శనంలో వివరించాడు.

న్యూటన్ గమన సూత్రాలు (Newtons law's of Motion) స్థానంలో మన భౌతికశాస్త్ర పాఠ్య పుస్తకాలలో కణాద గమన నియమాలు (Kanada's law's of Motion) అని చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

న్యూటన్ మహాశయుడు చెప్పినట్లుగా '***నేను ఎక్కువ దూరం చూడగలిగానంటే నా పూర్వులైన ఎందరో మహామహుల భుజ స్కందాలపై ఎక్కి చూడటమే దానికి కారణం".*** బహుశా ఈ మహాశయుని దృక్పథంలో మన ప్రాచీన రుషులు కూడా ఉన్నారేమో?

**॥ సంయోగభావే గురుత్వాపతనమ్ ॥**







# 'గీతా'జ్ఞానం మనో విజ్ఞానమే!

'యథో మతిహి తథో గతిహి' అన్నాడు అష్టావక్రుడు. మనస్సు ఎటు పోతుందో ఆ దారిలోనే మన జీవితం సాగుతుందని అష్టావక్రుడు కొన్ని వేల సంవత్సరాలకు ముందే చెప్పాడు. సానుకూల మనస్తత్త్వం ('పాజిటివ్ సైకాలజీ') భారతీయతలో అంతర్లీనమై ఉంది. భారతీయ తత్త్వం ప్రతి వ్యక్తిని దైవికంగా పరిగణిస్తుంది. 'every soul is potentially divine' అని స్వామి వివేకానంద అన్నారు.

మానసిక శాస్త్ర అధ్యయనంలో భారతీయులు అధిరోహించినటువంటి ఉన్నత శిఖరాలు వేరే వాళ్లకు సాధ్యం కాదు. మనస్సు క్లిష్టమైనటువంటి అవగాహన. దాని తత్త్వం, లక్షణాలు, పరిధి, విశ్లేషణ వంటి విషయాలపై భారతదేశంలో వేల సంవత్సరాలుగా అధ్యయనం సాగుతోంది. పాశ్చాత్య, మానసిక శాస్త్రాలకు అతీతంగా, వాటితో సాపేక్షతా లేకుండా, భారతీయ సనాతన మానసిక వైద్య విధానాలను అర్థం చేసుకోవటమే ఈ వ్యాసం ఉద్దేశం. ఇందులోని విషయాలు వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, శ్రీమద్భగవద్గీత, అష్టావక్ర సంహిత, సిద్ధ వైద్య శాస్త్రం, చరకసంహిత, సుశ్రుత సంహిత, వైష్ణవ శైవ గ్రంథాల నుండి సేకరించినవి.




డాక్టర్ ప్రవీణ్
ప్రముఖ మానసిక వైద్యులు


శ్రీకృష్ణుడు అర్జునుడితో జరిపిన థెరపీ సెషన్‌లో, అనగా భగవద్గీతలో మనస్సు స్వభావం, ఇంద్రియాలను నిగ్రహించడంలో మనసు పాత్ర, చిత్తం, స్మృతి, నాశనం తద్వారా కలిగే లాభనష్టాలు తెలియచేశాడు. 'ఎవరైతే తమ మనస్సును నిగ్రహించుకుంటారో వారికి మనస్సు మిత్రుడుగా ఉంటుంది. నియంత్రించలేని మనస్సు శత్రువవుతుంది' (గీత అధ్యాయం 6, శ్లోకం 6). శ్రీమద్భగవద్గీతను మించిన గొప్ప మానసిక శాస్త్రం ఎక్కడా ఉండదు కదా! ఒక వ్యక్తి తనలోని సంఘర్షణ వలన జీవితంలో చాలా కోల్పోయి, నిర్వీర్యుడైనప్పుడు అతనికి శక్తినిచ్చి తిరిగి కార్యోన్ముఖుడ్ని చేసే గొప్ప గ్రంథం ఇది. ఇందులో అంతటా శాస్త్రీయతే కనిపిస్తుంది.

భారతీయ తత్త్వంలో, మన ఉపనిషత్తుల్లో ఐదు కోశాలలో జీవి ఉంటుందని చెప్పారు: వాటి గురించి తెలుసుకుందాం!

1. శారీరకమైనటువంటి, అన్నమయ కోశం.
2. జీవనానికి కావలసిన శక్తినిచ్చే ప్రాణమయ కోశం.
3. ప్రపంచాన్ని అనుసంధానించే మనోమయ కోశం.
4. ఈ అనుభవాలను క్రోడీకరించి అర్థం చేసుకునే విజ్ఞానమయ కోశం.
5. అన్నిటికి అతీతమై, నిత్యసంతోషం, ఆనందాలతో ఉన్నటువంటి ఆనందమయ కోశం.

ఈ పంచకోశ విధానాల్లో మనసుకి మధ్యస్థానం ఉంది. మనస్సు అనేది శరీరానికి, అత్యంత గొప్పది అనుకునే సచ్చిదానందస్థాయికి మధ్యవర్తిగా ఉంటుంది. మనసు అనే పదానికి చాలా పర్యాయ పదాలున్నాయి. చిత్తం, బుద్ధి, మతి, ఆత్మ, అహం మొదలైనవి. మనం తెలుసుకోవాల్సిందేమిటంటే ఇవన్నీ మన సనాతన సంప్రదాయంలో వేర్వేరు విషయాలను సంబోధిస్తాయి.


దేవి నవరాత్రులు, దసరా
దీపావళి
శుభాకాంక్షలు
పడకంటి రమాదేవి
బీ.జే.పి జిల్లా అధ్యక్షురాలు
అయ్యన్నగారి భూమయ్య
ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్
రావుల రాంనాథ్
బీ.జే.పి రాష్ట్ర నాయకులు
సామ రాజేశ్వర్ రెడ్డి
(BJP DIST GEN SEC)
మెడిసెమ్మె రాజు
బీ.జే.పి నాయకులు
అంజు కుమార్ రెడ్డి
సీనియర్ లీడర్
అప్పాల గణేష్ చక్రవర్తి
బీ.జే.పీ నాయకులు
డా॥ మల్లికార్జున్ రెడ్డి
బీ.జే.పీ నాయకులు
కొమ్ముల వినాయక్ రెడ్డి
జిల్లా నాయకులు
బుక్యా జానుబాయి
జెడ్.పి.టి.సి. పెంబి
బత్తుల భూపతి రెడ్డి
మాజీ కౌన్సిలర్

**త్రిదోష విధానం**

ఆయుర్వేద శాస్త్రం ఆరోగ్యానికి, ముఖ్యంగా మనస్సుకి మూడు రకాల దోషాలు కలుగుతాయని పేర్కొంది.

1. వాతం
2. పిత్తం
3. కఫం

ఈ మూడు పదార్థాల దోషం వల్ల పరిపరి విధాలైన వ్యక్తిత్వాలు, మానసిక పరిస్థితులు కలుగుతాయని ఆయుర్వేదం పేర్కొంది.

**త్రిగుణ విధానం**

మనిషి ప్రవర్తన వారి గుణం అంటే, మౌలిక ప్రవృత్తిని అనుసరించి ఉంటుందని ఈ విధానం చెబుతుంది.

1. సత్వగుణం: వీరిని సాత్విక ప్రవృత్తిగల వారని అంటారు.

2. రజోగుణం: వీరిని రాజసీకులని అంటారు.

3.తమోగుణం: వీరిని తామసికులని అంటారు.

**వ్యక్తిత్వాలు**

మన పురాణేతిహాసాలు, పాశ్చాత్య మానసిక శాస్త్ర అధ్యయనాలు ఏనాడో పలు రకాల వ్యక్తిత్వాల గురించి తెలియజేశాయి.

1. బ్రహ్మ వ్యక్తిత్వం: వీరు శాంత స్వభావులై ఉంటారు. అందరిని సమదృష్టితో చూస్తారు.
2. ఆర్ష వ్యక్తిత్వం: వీరు రుషులను పోలి ఉంటారు. అధ్యయనం, యాగాల్లో కాలం గడుపుతూ ఉంటారు.
3. అయింద్ర వ్యక్తిత్వం: అల్పసంతోషులు, ధైర్యవంతులు, ఐహిక సుఖాలపై ఆసక్తి కలవారు.
4. యామ్య వ్యక్తిత్వం: ఉత్సాహవంతులు, ధర్మనిష్ట కలవారు.
5. వరుణ వ్యక్తిత్వం: శుచిగా ఉంటారు. ధైర్యం ఎక్కువ.
6. కౌవేర వ్యక్తిత్వం: వీరికి ధనం పట్ల ప్రీతి, భౌతిక సుఖాల పట్ల ఆసక్తి ఉంటుంది.
7. గాంధర్వ వ్యక్తిత్వం: వీరికి నాట్యం వంటి కళలపై ఆసక్తి ఉంటుంది.
8. అసుర వ్యక్తిత్వం: ఆగ్రహం కలిగి ఉంటారు. క్రూరత్వం, కపటత్వం ఎక్కువ.
9. రాక్షస వ్యక్తిత్వం: అతిగా తింటారు. అతిగా నిద్రపోతారు. కోపిష్టులు.
10 పైశాచ వ్యక్తిత్వం: భయస్తులు. తిండిపై ఆసక్తి ఎక్కువ.
11. సర్ప వ్యక్తిత్వం: ఏ విషయంపైనైనా క్షణాల్లో స్పందిస్తారు. వీరు ధైర్యవంతులే కానీ ఆ ధైర్యాన్ని ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడానికి ఉపయోగిస్తారు.
12. ప్రేత వ్యక్తిత్వం: ఏ విషయంలోనూ నిబద్ధత ఉండదు. తిండిపై ఆసక్తి ఎక్కువ.
13. శకుని వ్యక్తిత్వం: వీరు గుంపుల్లో ఉండి మాత్రమే ఏ కార్యాన్నైనా సాధించగలరు.
14. పైసవ వ్యక్తిత్వం: వీరు జంతు స్వభావం కలిగి, తక్కువ తెలివి కలిగి ఉంటారు. తినడం, నిద్ర పోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తారు.
15. మత్స్య వ్యక్తిత్వం: చంచల స్వభావులు.

సిద్ధ వైద్యవిధానంలో మానసిక సంతులనం లేకపోతే జరిగేటువంటి పరిణామాల గురించి క్షుణ్ణంగా పేర్కొన్నారు. మణిమేఖలై గ్రంథంలో వీటి గురించి తెలిపారు.

**ఆశ్రమ వ్యవస్థ**


1. బ్రహ్మచర్యం
2. గృహస్థ
3. వానప్రస్థ
4. సన్యాసం


మనిషి తన జీవితంలో ఏ ఏ సమయంలో ఏం చేయాలి? బ్రహ్మచర్య దశలో విద్యనార్జించడం, గురువుల సేవ చేయటం మొదలైనవి. గృహస్థాశ్రమంలో వైవాహిక జీవనం, ధన, వంశ అభివృద్ధి, సామాజిక కార్యం చేయటం. వానప్రస్థం అనగా అడవి వైపు ప్రయాణం. అంటే సమాజం నుండి క్రమంగా దూరం కావటం. సాధ్యమైనంత వరకు రాగద్వేషం, మద మాత్సర్యం, లోభ మోహం వంటి వాటి నుంచి దూరంగా ఉండాలి. సన్యాస ఆశ్రమంలో, అన్ని రకాల బంధాలు వదిలి తమ జీవన ధ్యేయమైన, మోక్షం వైపు ప్రయాణించాలని మన పురాతన గ్రంథాలు ఎన్నో చెప్పాయి.

**కోపం వల్ల బుద్ధి నశిస్తుంది!**

మన జీవన విధానంలో మార్పులు చేసుకోవడం వలన మనసు నిలకడగా ఉండి సంతోషకరమైన, సార్థకమైన జీవనం సాగించవచ్చు. క్రోధం వలన నష్టం కలుగుతుందని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడు. (అధ్యాయం 2, శ్లోకం 63). క్రోధం వలన సమ్మోహం కలుగుతుంది. సమ్మోహం వలన స్మృతి నాశనమవుతుంది. స్మృతి నాశనమైనప్పుడు బుద్ధి నశిస్తుంది. ఎప్పుడైతే బుద్ధి నశిస్తుందో అప్పుడు వ్యక్తి నశిస్తాడు. భారతీయ సంస్కృతిలో మన కోరికలను ఏ విధంగా, ఎందుకు నియంత్రించుకోవాలో కూడా చక్కగా చెప్పారు.

పతంజలి యోగ సూత్రాల్లో అష్టాంగ విధానం గురించి ఉంది. వాటినే యమ, నియమ, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి, ఈశ్వర ప్రణిధానం అంటారు. పంచకోశాలలోని వివిధ కోశాలకు అనువైనట్టుగా, త్రిగుణాలలోని లక్షణాలకు అనుగుణంగా ఉండే విధంగా ఈ అష్టాంగ విధానం రూపొందించారు. ఇందులో, ఒక వ్యక్తి చేయవలసినవి, చేయకూడనివి, శారీరక ప్రక్రియ, శ్వాస ప్రక్రియ, మనసుని ఒక చోట కేంద్రీకరించడం, మనసుని ధ్యానం వైపు తీసుకుపోవటం, తద్వారా ఒక ఆనందకరమైన సమాధి స్థితిని పొందటం ఎలా అనేవి చాలా స్పష్టంగా పేర్కొన్నారు. మనస్సును నియంత్రణలో ఉంచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని మన సనాతనం చెబుతోంది.




దీపావళి
శుభాకాంక్షలు..
M/s. SHIVA BALAJI
CONSTRUCTIONS
Special Class Contractors
K.Y.Gangaram
Cell: 9948634044
K.Gangadhar
Cell: 9912272211
K.Ramesh
Cell: 9440741851
Specialist in Asphaltic Roads & B.T.Roads with Batch Mix Plant
& Hot Mix Plant in NHAI, R&B, PR, Munciple Roads & Irrigation Projects.
H.NO.4-18-92, OLD N.G.O'S COLONY, NIZAMABAD.

'భగవద్గీతలో శాస్త్రీయ అంశాలు' అనే శీర్షిక చాలామందికి ఇష్టం. ఎందుకని? ఆధునిక విజ్ఞానశాస్త్రంలోని అనేక విషయాలను మనవాళ్లు ఎప్పుడో చెప్పారని సంబరపడడానికి. ఉదాహరణకు భగవద్గీతలో కాంతివేగాన్ని చెప్పారని, సూర్యుడికి భూమికి గల దూరాన్ని చెప్పారని, అణుబాంబు కనిపెట్టిన ఓపెన్ హైమర్ భగవద్గీతలోని వాక్యాన్ని ఉటంకించారని, మన 'గీత'లోనే అణుశక్తిని గురించి ఉందని...ఇలా ఎన్నెన్నో విధాలుగా కొందరు వ్యాఖ్యానిస్తుంటారు. నేను ఇద్దరు ఉద్దండులైన పండితుల వద్ద గీతా భాష్యాలను వినడమేగాక వారికి శుశ్రూష చేయడం, వారితో పలు విషయాలపై చర్చించడం వల్ల పైన పేర్కొన్నట్లుగా 'గీత'లో శాస్త్రీయ అంశాలున్నాయని చెప్పలేను. మహామహోపాధ్యాయ, సైన్సులో పి.హెచ్.డి. పొందిన శ్రీ తత్త్వవిదానంద సరస్వతి, భగవద్గీతలో ఇవన్నీ ఉన్నాయని చెప్పడాన్ని అంగీకరించరు. మరెందుకీ వ్యాసం అని ప్రశ్న రావచ్చు.



# భగవద్గీతలో శాస్త్రీయ అంశాలు

సృష్టిలో ప్రాణం, తెలివి ఉన్నవి కొన్ని, అవి లేనివి కొన్ని. చేతనం, జడం అని రెండే విభాగాలు.. ప్రాణం ఉన్న వాటికి కూడా బయట వస్తువుల లాగానే ఒక దేహం, ఆకారం ఉన్నాయి. ఇది కూడా జడం, చేతనం కలయిక. మనిషి దేహంలో కూడా రక్తం, మాంసం, ఎముకలు మొదలైన జడ పదార్థాలు న్నాయి. వీటిని అత్యంత సూక్ష్మ కణాలుగ విభజిస్తే అవే అణువులు, పరమాణువులు ఉన్నాయి. అవే శక్తి తరంగాలు. ప్రాణం లేని వస్తువుల్లో ఉన్నవే ఇక్కడ కూడా. వీటిలోకి తెలివి, ప్రాణశక్తి ఎలా వచ్చాయి? అన్న ప్రశ్నకు సమాధానంగా, భౌతిక, జీవశాస్త్రవేత్తలు, అణుశక్తిని పరిశీలించే శాస్త్రజ్ఞులు అంతా తమ పరిశీలనలను క్రోడీకరించి వివిధ ప్రతిపాదనలు చేస్తారు.

ఈ చర్చకు, భగవద్గీతకు సంబంధం ఏమిటి? భగవద్గీత ఒక స్వతంత్ర గ్రంథం కాదని, మహా భారతంలో ఒక చిన్న భాగమని మనకు తెలుసు. కాని ఇది ఉపనిషత్తులసారం. ఉపనిషత్తులు ఏదో ఒక వ్యక్తి రాసినవి కావు. అవి అనేక మంది రుషులు, వివిధ ప్రాంతాల్లో తపస్సు చేసి గ్రహించిన సత్యాలు. 'తపస్సు' అంటే 'శాస్త్రీయంగా ఆలోచించడం' అని అర్థం. ఆధునిక శాస్త్రవేత్త ఆధునిక పరికరాలతో చేస్తున్నదీ అదే. రుషులు ఆలోచించినదీ దీని గురించే. ప్రాచీన రుషులు కూడా 'సృష్టికి మూలం ఏమిటి? తెలివి, లేదా చైతన్యం జడపదార్థంలో పుట్టిందా? లేక వేరా?' అనే ఆలోచించారు. వీరికి కేవలం సత్యం తెలుసుకోవాలనే జిజ్ఞాస తప్ప ఏదో ఒక మతం స్థాపించాలనే ఉద్దేశం లేదు. లక్ష్యం ఒకటే అయినా వారు అవలంబించిన విధానానికి, శాస్త్రవేత్త అవలంబించే దానికి కొంత తేడా ఉంది.

శాస్త్రవేత్త తన మనసు, ఇంద్రియాలు, ఇతర సాధనాలతో తనకు వెలుపలగా ఉన్న వస్తువులను పరిశీలిస్తాడు. రుషి అలా కాకుండా 'వీటన్నిటిని పరిశీలించే నా స్వరూపం ఏమిటి?' (Observing the observer) అని ఆలోచించాడు. నేను అనేది జడపదార్థం, చైతన్యం కలయికగా తెలుస్తోంది. ఈ రెండింటి కలయిక స్థితి ఏమిటి? అని ఆలో చించారు. ఉదాహరణకు తైత్తిరీయ ఉపనిషత్తు అనే పుస్తకంలో ఈ విచారణను గమనించవచ్చు. ఈ జగత్తుకు మూల కారణం ఏమిటో చెప్పాలని ఒక రుషి కుమారుడు తండ్రిని అడగగా, 'నీ వద్ద ఉన్న సాధనాలు దేహం, ఇంద్రియాలు, మనస్సు. వీటిని గూర్చి, నీ స్వరూప మేమిటో ఆలోచించు' అని తండ్రి సమాధానమిచ్చాడు. దేహం కేవలం స్థూలమైనది. మనం తినే అన్నం మారు రూపం. దీన్ని అన్నమయ కోశం అన్నారు. మనలోని ప్రాణశక్తి ప్రాణవాయువు

ద్వారా వస్తోంది. ఈ ప్రాణశక్తి ద్వారానే అన్ని పనులు జరుగుతాయి. దీన్ని 'ప్రాణమయ కోశం' అన్నారు. ఇలా.. మన స్వరూపాన్ని ఐదు కోశాలుగా విభజించి వీటి వెనుక ఉన్న సత్యం ఏమిటి? వీటన్నిటితో పనిచేయించే శక్తి ఏమిటి? అని పరిశీలించారు. మనిషి తనకు వెలుపల ఉన్న వాటిని పరిశీలించడం బహిర్ముఖత్వమని, తన మనసును, ఇంద్రియాల్నీ పరిశీలించడం అంతర్ముఖత్వం అన్నారు. ఈ పరిశీలన కూడా శాస్త్రీయమైన పద్ధతిలో జరిగే ప్రక్రియే.


ఇప్పుడు మనం రెండు మాటల్ని గమనించాం. ఒకటి శాస్త్రీయ విషయాలు, మరొకటి శాస్త్రీయ ఆలోచనా ప్రక్రియ. కాంతివేగం, సెకండుకు ఇన్ని కిలోమీటర్లు అని చెప్పడం శాస్త్రీయ అంశం. ఈ పరిశీలించేవాడి స్వరూపమేమిటి? వీటన్నిటి వెనుక ఉన్న తత్త్వమేమిటి? అని పరిశీలించడం అంతర్ముఖ పరిశీలన. మన రుషులు అవలంబించింది రెండవ విధానం.

మరి ఈ పరిశీలనలో వారు చెప్పింది ఏమిటి? ఈ సృష్టి అంతటికీ కారణం దేవుడునే ఒక శక్తి అని, అతడు ఆకాశంలో ఒకానొక రత్నసింహాసనంపై కూర్చొని ప్రపంచాన్ని శాసిస్తూ ఉంటాడనీ మతాలన్నీ చెబుతుంటాయి. రుషులు, ప్రాచీన శాస్త్రవేత్తలు. అనేక వాద ప్రతివాదాల అనంతరం చెప్పిన విషయం–ఈ సృష్టి కంతటికీ మూలకారణం ఆకాశంలో ఉన్న ఒకానొక వ్యక్తి కాదు. అది అనంతమైన, కాలాతీతమైన చైతన్యం అన్నారు. అనంతం అంటే అంతం లేనిది. నక్షత్రపుంజం వీటన్నింటినీ దాటి ఇంకా వ్యాపించి ఉండేది. కాలాతీతం అంటే భూత, వర్తమాన, భవిష్యత్ కాలాల్లో ఎప్పటికీ ఉండేది అయిన చైతన్యం అని నిర్వచించారు. దీనికి ఏదో పేరు పెట్టాలి గాబట్టి 'బ్రహ్మ' అన్నారు. ఈ బ్రహ్మ మనకు తెలిసిన సరస్వతీదేవి భర్త, నాలుగు తలల బ్రహ్మ కాదు. అతడు పురాణాల్లో మనం భావించుకున్న బ్రహ్మ. ఉపనిషత్తులోని బ్రహ్మ ఒక వ్యక్తి కాదు. ఒక తత్త్వం. అందుకే 'అతడు ఆమె' అనే సర్వనామాలు కాకుండా 'అది' అని సంబోధిస్తారు. ఆ చైతన్యం విశ్వమంతా వ్యాపించి ఉన్నప్పుడు మనిషి ఉనికి ఏమిటి? వీడు కూడా అనంతంలోనే ఉన్నాడు. అంటే చైతన్యమే ఇతని స్వరూపం కూడా. అందుకే దేనినైతే సృష్టి కారణం అన్నారో ఆ తత్త్వమే నీవు అన్నారు. సంస్కృతంలో అది అనడానికి 'తత్' అనాలి, నీవు అనడానికి 'త్వం' అనాలి. 'అదే నీవు' అనడానికి తత్ త్వమ్ అసి (ఉన్నావు). అదే నువ్వయి ఉన్నావు అని అర్థం. నీ స్వరూపం కూడా బ్రహ్మ చైతన్యమే అని అర్థం.

భగవద్గీతలో రెండవ అధ్యాయంలో 16వ శ్లోకం కింద వ్యాఖ్యలో మన ఆచార్యులు దీని అర్థాన్ని చాలా విశ్లేషించి రాశారు. కేవలం శ్లోకం, తాత్పర్యం చదివితే ఇవన్నీ మనకు తెలియవు. అర్జునుడు కూడా వేదం చదువుకున్నవాడే కనుక అతనికి సులభంగా అర్థమయింది. మనకు దాన్ని వివరించే వాళ్లు అవసరం. భగవంతుడు అనేది ఒక నిరాకార, నిర్గుణ అనంత చైతన్యతత్త్వం అని మరే మత గ్రంథాలలో చెప్పలేదు. ఇది శాస్త్రీయ విశ్లేషణ. 'నాకేదో దేవుడు చెప్పాడు. అందరూ నమ్మాలి' అని బెదిరించడం కాదు.

అదే నీవు. 'తత్ త్వమ్ అసి' అని సామాన్య వ్యక్తికి చెపితే అతడు పెదవి విరుస్తాడు. అతనికి తిరుమల కొండపైన సకలాభరణాలతో విరాజిల్లే వేంకటేశ్వర విగ్రహాన్ని 'దేవుడు' అంటేనే తృప్తి. 'దాన్ని పూజిస్తే పుణ్యం వస్తుంది. స్వర్గసుఖాలు అనుభవిస్తావు' అని చెపితే నడిచి కొండ ఎక్కడానికి సిద్ధపడతాడు. 'ఇది మంచి, ఇది చెడు' అని దేవుడు చెప్పాడు అంటే మంచిని చేయడానికి పూనుతాం. అలాకాక శుద్ధ చైతన్యం నీ స్వరూపం అని చెప్పితే మంచి చెడుల నిర్వచనాలు తెలుసుకోలేదు. కాని






పైన చెప్పిన విశ్లేషణే శాస్త్రీయ విశ్లేషణ.

మరొక అంశాన్ని గమనించాలి. శాస్త్రవేత్త బాహ్య వస్తువులను పరీక్షిస్తే వేదాంతి ఆ పరిశీలకుణ్ణి పరిశీలిస్తాడు. పరిశీలకుడు చాలా పరిమితమైన ఇంద్రియాలతో కూడిన వ్యక్తి. మన కన్ను కొంత 'బ్యాండ్ విడ్త్' (band width) కల వెలుగునే చూడగలుగుతుంది. చెవులు కూడా ఒక బ్యాండ్ విడ్త్‌లో శబ్దతరంగాల్నే వినగలుగుతాయి. ఇలాగే మిగతా ఇంద్రియాలు కూడా. అంటే మనకు ఇంద్రియాల ద్వారా కలిగే జ్ఞానం అతి తక్కువ. కొన్ని జంతువులకు మనకన్న ఎక్కువ ఇంద్రియ శక్తులున్నాయి. దీన్ని అదనపు ఇంద్రియ అవగాహన (Extra Sensory Perception ESP) అంటారు. కొన్ని గంటల తర్వాత రాబోయే భూకంపాన్ని మన ఇంటిలోని కుక్క లేక వీధిలోని గాడిద పసిగడుతుంది. ఈ జంతువులు చూసే ప్రపంచం మరోలా ఉండవచ్చు. అందుకే మనిషి సంపాదించగల జ్ఞానం ఎంత పరిమిత మైనదో ఒక శ్లోకంలో ఇలా వివరించారు.

'బాగా వెలుగుతున్న దీపంపై ఒక కుండను బోర్లించినట్లు ఊహించండి. ఆ కుండకు కొన్ని చిల్లులు, వాటి ద్వారా కొంత వెలుతురు బయటకు వస్తుంది. ఆ వెలుతురు పడ్డ స్థలంలోని వస్తువును మనం చూడగలుగుతాం. ఇదే పరమ సత్యం. నా కంతా తెలుసని భావించడం అజ్ఞానం. ఆ కుండను తొలగిస్తే కన్పించే దీపపు వెలుగే అసలు సత్యం. ఆ చిల్లులే మన ఇంద్రియాలు, కుండే ఈ శరీరం'.


ఈ విశ్లేషణంతా శాస్త్రీయమైనదే. ఇలాంటి విశ్లేషణ సారమే భగవద్గీత చెప్పింది. జడ పదార్థానికీ, చైతన్యానికీ గల సంబంధాన్ని ఈనాటి శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించలేదు. అందుకే వేదాంతశాస్త్రం సైన్సుకు దగ్గరగా వస్తుంది. 'ప్రపంచం అనేది నిజంగా ఉందా? లేక చైతన్యంలో కేవలం కన్పించే ఆభాస మాత్రమేనా? మొదలైన వాటిని scienceandnonduality.com అనే అంతర్జాల పుటలో ఆధునిక శాస్త్రవేత్తలు, పరిమాణ భౌతికశాస్త్రం (Quantum Physics) చదివిన వారు దాదాపు వేదాంతశాస్త్రం లోను, గీతలోను చెప్పిన విధంగానే విశ్లేషిస్తారు. ఇద్దరి విశ్లేషణా ఒకే రీతిలో ఉంటుంది. దీనివల్ల మనవాళ్లకు అన్నీ తెలుసని అనకూడదు. మిగతా మతాలు కేవలం విశ్వాసంపై ఆధారపడి ఉన్న దశలో మన రుషులు ఎలాంటి అజెండా లేకుండా శాస్త్రీయంగా ఆలోచించారని గర్వపడవచ్చు. Youtubeలో స్వామి సర్వప్రియానంద అనే స్వామీజీ దేవుని నిర్వచనం ('The Definition of God') అనే అంశంపై చెప్పిన విషయాన్ని మనం తప్పక వినాలి.

భగవంతుడు అంటే శుద్ధ చైతన్యతత్త్వమని ఒకవైపు చెపుతూ, మరోవైపు 'ఇందరు దేవుళ్లను పూజిస్తున్నామెందుకు? ఇతర మతాలవాడు వచ్చి మా కొకడే దేవుడు. మీరు వంద దేవుళ్లను పూజిస్తారు' అన్నపుడు మనం 'అయ్యో! మనం అజ్ఞానులం' అనుకోవచ్చు. సమాధానం తెలిస్తే మిగతా వారికంటే ఇంకా ఎక్కువ స్థాయిలో మనం ఆలోచించినట్లు గమనించగలం.

విశాలమైన భరతఖండంలో ఆనాడు, ఇప్పుడు కూడా విష్ణువు, శివుడు, దుర్గ, గణేశుడు, ఇలా.. అనేక సంప్రదాయాలున్నాయి. నిజానికి భగవంతుడు అనేది శుద్ధ చైతన్య స్వరూపమయినపుడు ఏ రూపంలో, ఏ పేరుతో పూజించినా అంతటా ఒకే తత్త్వమే కదా! అందుకే శ్రీకృష్ణుడు గీతలో (యో యో యాం యాం.... 7-21) అనే శ్లోకంలో 'ఎవరు ఏ రూపంలో భగవంతుణ్ణి భావించి శ్రద్ధతో పూజించినా పరమాత్మ ఆయా రూపాల్లోనే అతణ్ణి అనుగ్రహిస్తాడు' అన్నాడు. అంతేకాదు, 'నన్ను కాక ఏ దేవుణ్ణి పూజించినా, శ్రద్ధగా పూజించినట్లయితే వారందరూ నన్ను పూజించినట్లే' (9-23). మిగతా మతాలు దీనికి పూర్తి విరుద్ధంగా చెపుతాయి. 'నన్ను కాక ఎవర్ని పూజించినా వాళ్లను హింసించండి, వాళ్లు నన్ను నమ్మకపోతే వాళ్లను చంపండి' అని కూడా చెబుతాయి.

గీతలో చెప్పిన వాదం ఉదారవాదం (liberalism) సహనం (tolerance). ఈనాడు imclusiveness అనీ, ఆమోదం acceptance అనీ మనకు నీతులు చెప్పే పాశ్చాత్య మతాల సిద్ధాంతంలో సహనం, ఉదారభావం లేనే లేవు. అంధ విశ్వాసంపై గాక శాస్త్రీయంగా ఆలోచించడం వల్ల మనం అన్ని సంప్రదాయాల్నీ సమన్వయం చేయగలిగాం, ఆదరించగలిగాం.

అనేక దేవతలను మనం అంగీకరించామంటే మన తెలివి తక్కువతనం వల్ల కాదు. అన్ని సంప్రదాయాలూ మనిషిని మంచి మార్గంలో ఉంచడానికి ఉద్దేశించినవే అనే సమాజహితం కూడా ఉంది. పాశ్చాత్య దేశాల్లో ప్రస్తుత మతాలు అది వరకూ ఉన్న మతాలను, దేవాలయాల్ని ధ్వంసం చేసి తమ మతాన్ని స్థాపించాయి. భరతఖండంలో అలా జరగలేదు. అయినా సామాన్య వ్యక్తి స్థాయిలో అతడు అనుసరిస్తున్న సంప్రదాయాన్నే అంగీకరించారు. దీనివల్ల కూడా లాభం పొందుతున్నాడు. దీన్ని వ్యవహార స్థాయిలో అంగీకరించవచ్చు. అందుకే దీనిని వ్యవహార సత్యం (Empirical reality) అన్నారు. వారివారి అవగాహనకు అను




**కె. అరవిందరావు**
**రిటైర్డ్ డీజీపీ**

రూపంగా ఒక దేవుణ్ణి భావించుకుంటాడు. 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే నీవు' అని అన్నమాచార్యులు చెప్పినట్లు మనిషి సత్వ గుణం కలవాడైతే సత్వగుణం గల దేవుడిని, క్రూర స్వభావు డైతే అలాంటి దేవుణ్ణి భావించుకుంటాడు. గీతలో (17-4) శ్రీ కృష్ణుడు ఈ విషయాన్నే చెప్పాడు.

'సృష్టి ఎప్పుడు జరిగింది?' అనే మరొక ప్రశ్నపై శాస్త్రీయమైన విశ్లేషణను గమనించాలి. క్రీ.పూ. 4004 సెప్టెంబర్ 22వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు జరిగిందని పాశ్చాత్య మతాలవారు చెపుతారు. దీన్ని నమ్మేవాళ్లు ఈనాటికీ అమెరికా లాంటి దేశాల్లో ఉన్నారని Richard Dawkims అదే సామాజిక శాస్త్రవేత్త పలుచోట్ల రాశారు.

భగవద్గీతలో అలాకాదు. చైతన్యం ఎంత అనాదియో సృష్టి కూడా అంత అనాది. ఏదో ఒక కాలంలో దేవుడు ఆకాశంలో నిలబడి సృష్టించాడు అంటే అతడు కూడా కొన్ని పరిమితులున్న వ్యక్తిగా కనిపిస్తాడు. ఎలా సృష్టించాడు ? అని మరొక ప్రశ్న. కుమ్మరివాడు కుండలు చేయాలంటే మట్టి, కుమ్మరి చక్రం మొదలైన సాధనాలు కావాలి. కుమ్మరివాడు వేరు. ఈ సాధనాలు వేరు. శాస్త్ర భాషలో కుమ్మరి వాణ్ణి నిమిత్త కారణం అంటారు. మట్టి లాంటి ముడిసరకును ఉపాదాన కారణం అంటారు. దేవుడు తనకన్న వేరైన ముడిసరకును తీసుకొని సృష్టించాడా? ఎలా సృష్టించాడు? అన్న ప్రశ్న వస్తుంది. అంతేగాక 'ఫలానా కాలంలో సృష్టించాడు' అంటే అంతకుముందు ప్రపంచం లేదు కాబట్టి అతడు పాలకుడు, ప్రభువేకాదు అనే వాదన వస్తుంది. దీన్ని భగవద్గీత వ్యాఖ్యలలో చర్చించారు. పాలించడానికి రాజ్యమే లేనపుడు అతడు రాజెలా అవుతాడు?

అందుకే సృష్టి అనాది, ఎన్ని లక్షల కోట్లు వెనక్కు వెళ్లినా ఇంకా దాని ఆది కనపడదు. అందుకే మనం సృష్టి చక్రాల్ని చెప్పాం. ఒక యుగం తర్వాత మరొక యుగం అనే విధంగా చక్ర క్రమంలో చెప్పాం. సృష్టి




గమ్యం చేరే మార్గాలెన్నో ఉంటాయి... సరైన మార్గనిర్దేశం చేయగలిగే విద్యా సంస్థ

" **AKVK** " ఒక్కటే.

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, **ఒంగోలు.** www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్ : 833104 1187, 833104 1188




... Enter to Learn - Leave to Serve ...

## మా ప్రత్యేకతలు

- కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ గార్ల నిరంతర పర్యవేక్షణలో క్లాసులు, స్టడీ అవర్స్ నిర్వహణ మరియు ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణ.
- నేటి విద్యార్థికి ప్రత్యేకించి అవసరమైన స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ బేసిక్స్ తో పాటుగా పోటీ పరీక్షలకు అవసరమైన అర్థమేటిక్, రీజనింగ్ లపై శిక్షణ ఇవ్వబడును.
- విద్య కోసమే కాక తగిన ఉపాధి కోసం కూడా ప్రత్యేకమైన శ్రద్ధతో బోధనను అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న సంస్థ " ఆంధ్రకేసరి విద్యాకేంద్రం "

**హాస్టల్ వసతి కలదు**




**బస్సు సౌకర్యం కలదు**

| ఎగ్జిక్యూటివ్ కమిటి | | | జనరల్ బాడీ మెంబర్లు | |
|---|---|---|---|---|
| ప్రెసిడెంట్ | : | శ్రీ మండవ నాగేశ్వరరావు | డా॥ కె. నర్సింగ రావు | శ్రీ యస్. సాంబశివ రావు |
| వైస్ ప్రెసిడెంట్ | : | శ్రీ సి.వి. రామకృష్ణారావు | శ్రీ కె. శ్రీరామ శర్మ | శ్రీ పి.వి. రంగనాథం |
| సెక్రటరీ | : | శ్రీ పి. చెంచు రామయ్య | శ్రీ బి.వి. సుబ్బారావు | శ్రీ టి. హరిప్రసాద్ రావు |
| జాయింట్ సెక్రటరీ | : | సిఎ తిరువాయు కుమార్ | శ్రీ ఎ. నాగేశ్వర రావు | శ్రీ యల్. శివప్రసాద్ |
| ట్రెజరర్ | : | శ్రీ పి. ఈశ్వరయ్య | శ్రీ కె. వెంకటేశ్వర రెడ్డి | శ్రీ ఎస్. గోపాల్ రావు |
| సభ్యులు | : | డా॥ ఎల్. సునీల్ కుమార్ రెడ్డి | శ్రీ డి. తిరుమలయ్య | శ్రీ జి. సుబ్బారావు |
| | | డా॥ ఎ. అమృతవల్లీ దేవి | శ్రీ కె. దశపతిరావు | శ్రీ యం. చంద్రశేఖర్ |
| | | సిఎ కొండూరు రాజేష్ | శ్రీ బాలు సుబ్బారావు | శ్రీమతి జి.యల్. సుధారాణి |
| | | శ్రీ బి. మహేష్ | శ్రీ ఎస్.కె. సూర్యనారాయణ | శ్రీమతి సి.హెచ్. హిమబిందు |

**K. Venkateswara Reddy,** M.Sc.,
Principal

**P. Chenchu Ramaiah**
Secretary & Correspondent

**Mandava Nageswara Rao**
President




కొంతకాలం తరువాత లయిస్తుంది. దీన్ని కాల చంక్ర మణం cyclical conecept of time అంటారు. పాశ్చాత్య కాల గణనలో linear concept of time... అంటే ఒక సరళ రేఖలో ఒక చోట నుండి మొదలు పెట్టి లెక్కించడం. మన కాలచక్రం ప్రకారం 'ప్రస్తుత సృష్టి కొన్ని బిలియన్ల సంవత్సరాల వెనుక జరిగింద'ని పంచాంగాలు చెపుతాయి. అందుకే Carl Sagan అనే ఖగోళ శాస్త్రవేత్త... భారతీయులు కాలాన్ని అర్థం చేసుకున్న విధానాన్ని Cosmos అనే పుస్తకంలో ప్రశంసించారు.

మరొక శాస్త్రీయమైన విశ్లేషణలో, సృష్టి జరిగిన క్రమాన్ని గురించి, పాశ్చాత్య మతాల దేవుడు సృష్టిని ఆరు రోజుల్లో చేశాడని చెపుతారు. మనిషిని, అన్ని జంతువుల్నీ, చెట్టు చేమల్నీ విడివిడిగా సృష్టించి ఆ సృష్టినంతా మనిషి తన ఇష్టం వచ్చినట్లు అనుభ వించవచ్చని చెప్పాడట. మన రుషులు చెప్పిన విధానం వేరు. దేవుడు అంటూ ఒక వ్యక్తి ఆకాశంలో నిలబడి చేయలేదు. పరమాత్మ చైతన్యానికే ప్రపంచ రూపంలో భాసించే శక్తి ఉంది. అందువల్ల మొట్ట మొదట ఆ చైతన్యమే ఆకాశరూపంలో కన్పించింది. ఆకాశంలో వాయువులు ఏర్పడ్డాయి. ఆ వాయువులే అగ్నిరూపంలో ఉండి క్రమంగా ద్రవీభవించాయి. తర్వాత ఘనీభవించి పృథివి ఏర్పడింది. ఆ పృథివిలో వృక్ష ప్రపంచం (చెట్టు చేమలు) ఆవిర్భవించింది. ఆ వృక్ష ప్రపంచమే తొలి జీవి. చలనం లేకున్నా జీవపదార్థం. ఆ వృక్షాలు, మొక్కలే ఆహారంగా ఏర్పడి జంతు ప్రపంచం ఆవిర్భవించింది. 'అన్నాత్ పురుష' అన్నారు. అంటే మనమందరం అన్నంనుండి ఆవిర్భ వించాం. ఒక కుళ్లిన పదార్థం నుండి కీటకాలెలా పుడతాయో మనం చూస్తుంటాం. జంతు ప్రపంచం కూడా అలా ఏర్పడిందని ఉపనిషత్తులు చెపుతాయి.


దీన్నే భగవద్గీత క్లుప్తంగా చెపుతుంది. పై ప్రక్రియనంతా శ్రీ కృష్ణుడు రెండువిధాలుగా విభజించి 7వ అధ్యాయ ఆరంభంలో పరాప్రకృతి, అపరా ప్రకృతి – అని చెప్పారు. ఇది శాస్త్రీయమైన ఆలోచనా విధానం.

మరొక శాస్త్రీయ విశ్లేషణ ప్రకృతి గురించి. ప్రకృతిలోని ప్రతి వస్తువును ప్రతి జీవిలోను మూడు రకాల స్వభావం ఉంటుంది. ఈ స్వభావాన్ని మనుష ల్లోను జంతువుల్లోను స్పష్టంగా చూడగలం. మను షుల్లో గమనిస్తే కొందరు శాంత స్వభావం. సంతృప్తి,

జ్ఞానం పట్ల ఆసక్తి, మొదలగు స్వభావం కలిగి ఉంటారు. దీన్ని సత్వగుణం అన్నారు. కొందరు ఎప్పుడూ ఏదో సాధించాలని వెంపర్లాడుతూ, ప్రతి పనిలో పోటీ పడుతూ రాగద్వేషాలను పొందుతూ ఉంటారు. దీన్ని రజోగుణం అన్నారు. మరికొందరు గొప్పగా ఆలోచించే స్వభావం లేనివారు. ఆలోచనా రహితంగా మూర్ఖపు పట్టుపట్టి ఉంటారు. దీన్ని తమోగుణం అన్నారు. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి లోను, ప్రతి వస్తువులోను ఈ మూడు గుణాల కలయిక ఉంటుందని శ్రీ కృష్ణుడు చెపుతాడు (గీత 18–40). మనిషి చేసే ప్రతి పనినీ శ్రీకృష్ణుడు ఈ మూడు గుణాలనే చట్రంలో (framework)లో విశ్లేషించాడు. ఇదొక అద్భుతమైన మనస్తత్వ విశ్లేషణ. ఉదాహరణకు ఒక సాధువు చేసే తపస్సుకు రావణాసురుడు చేసే తపస్సుకూ తేడా ఏమిటి? ఒకటి సాత్త్విక తపస్సు, మరొకటి తామస తపస్సు.

మనసు స్థితికీ, శ్వాసకు ఉన్న సంబంధాన్ని గూర్చి మరొక శాస్త్రీయమైన విశ్లేషణ. ఒక వ్యక్తి కోపంలో ఉన్నపుడు ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసలు వేగంగా జరుగుతూ ఉంటాయి. ప్రశాంత స్థితిలో ఉంటే శ్వాస కూడా నిదానంగా ఉంటుంది. ఆందోళనలో ఉన్న మనసును ప్రశాంత స్థితికి తెప్పించడం ఎలా? మనసు ఉద్రిక్త స్థితిలో ఉన్నపుడు ప్రయత్నం చేసి శ్వాస వేగాన్ని తగ్గించి, నిదానంగా కొద్దిసేపు ఊపిరి తిత్తుల నిండా గాలి పీల్చుకుంటే కొంతసేపటికి








శ్వాసను నియంత్రించడమే గాక మనసు కూడా స్థిమితపడుతుంది.

మనసులో మెదిలే ఆలోచనల ప్రవాహాన్ని గమనించి ఆ ప్రవాహం దిశను మరల్చవచ్చు. శ్వాసను నియంత్రించడం ద్వారా మనసు వేగాన్ని నియంత్రించగలమని, మన ఆలోచనల్ని సాక్షిగా పరిశీలించి వాటి దిశను మార్చవచ్చని ప్రతిపాదించడం మన ప్రాచీనులు చేసిన గొప్ప ఆవిష్కరణ (discovery). దీన్ని ప్రపంచంలోని మనస్తత్త్వ శాస్త్రవేత్తలందరూ అంగీకరించి, మానసిక రుగ్మతల్ని తగ్గించే ప్రయోగాలు చేస్తున్నారు. ఆలోచనలను గమనించడాన్ని mindfulness meditation అనే పేరిట ప్రయోగాలు చేస్తున్నారు. భగవద్గీత ఆరవ అధ్యాయంలో శ్రీకృష్ణుడు మనసు నియంత్రణ గురించి పలు విషయాలు చెపుతాడు. వీటినే ఆధునిక పరిభాషలో ప్రపంచమంతటా అనుసరిస్తున్నారు. మనం భగవద్గీత, యోగ సూత్రాలు చదవం కాని, పాశ్చాత్యుల పరిభాష ద్వారా మన విషయాల్ని నేర్చుకునే దుస్థితిలో ఉన్నాం. ఉదాహరణకు సెప్టెంబర్ 4, 2022 నాటి 'Times of India దిన పత్రికలో ఒక భారతీయ హిందూ వైద్యురాలు వైద్య సలహా ఇస్తూ box breathing విధానాన్ని పాటించాలని వివరించారు. ఏమిటీ box breathing? గాలిని నిదానంగా పీల్చి కొన్ని సెకండ్ల పాటు ఊపిరితిత్తుల్లో నింపి ఉంచి (పెట్టెలో ఉంచినట్లు) తర్వాత మెల్లగా వదలండి అని సలహా. ఇది మనలో చాలామందికి చిన్నప్పటి నుండి తెలిసిన విషయం. గాలి పీల్చడాన్ని (పూరించడాన్ని) పూరకం అనీ, box లో ఉంచినట్లు ఊపిరితిత్తుల్లో ఉంచడాన్ని కుంభకమని (కుండలో ఉంచడం), ఖాళీ చేయడాన్ని రేచకమని యోగా పుస్తకాల్లోని పరిభాష. ఈ మూడింటినీ కలిపి ప్రాణాయామం అన్నారు. దీన్ని box breathing అనే పేరిట అమెరికన్ నేవీ (Navy)లో కమాండోలతో చేయిస్తారట, వాళ్ల నాడీ మండలాన్ని ప్రశాంత స్థితికి తేవడానికి. మానసిక ఒత్తిడికి వైద్యం చేయడం పాశ్చాత్య దేశాల్లో అనేక బిలియన్ల డాలర్ల వ్యాపారం. ఈ వ్యాపారులంతా మన యోగశాస్త్రానికీ, శ్రీకృష్ణుడు చెప్పిన ధ్యాన యోగానికి రుణపడినవాడే. .

శాస్త్రజ్ఞులు బయట వస్తువుల్ని గురించి విశ్లేషణ చేస్తారు. రుషులు వీటి వెనుక ఉన్న సత్యమేమిటి అని విశ్లేషించారు. ఆ విశ్లేషణలో చెప్పిన విషయాలు ప్రపంచాన్ని సరైన మార్గంలో నడిపే విషయాలు. ఎలాగ? సత్యం అనేది ఒకటే. దాన్ని నువ్వు ఏ రూపం లోనైనా భావించు. అందరిలోనూ, అన్ని ప్రాణుల లోనూ పరమాత్మతత్త్వాన్ని చూడు – అన్ని ప్రాణులపై ప్రేమ కలిగిఇ ఉండు.. మొదలైన బోధనలు ప్రపంచంలో ఏ మతగ్రంథంలోనూ కనపడవు. శాస్త్రీయమైన ఆలోచనా ఫలితం మన సంస్కృతి.

అందుకనే భగవద్గీతను చదవాల్సింది... కాంతి వేగాన్ని చెప్పడానికో, చంద్రునిలో నీరుందని చెప్ప డానికో కాదు. వాటిని చెప్పడంలో సమాజానికి ఒరిగే దేమీలేదు. కాని భగవంతుని స్వరూపం (పరమార్థ సత్యం) ఇది అని చెప్పడం, వెలుగులో మనిషి ప్రవర్తన ఎలా ఉండాలో చెప్పడం ముఖ్యం. మన సంస్కృతిపై పాశ్చాత్యులు చేసే విమర్శలకు దిమ్మదిరిగే సమాధానం చెప్పాలంటే భగవద్గీత, దాని వెనుక ఉన్న వేదాంత శాస్త్రం తెలుసుకోవాలి. గీతలోని శాస్త్రీయ ఆలోచన తెలిస్తే మన పిల్లలకు కూడ మన సంస్కృతి పట్ల ఆదర భావం కలుగుతుంది, ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ఆత్మన్యూనతా భావం ఉండడానికి వీల్లేదు. సంస్కృతుల మధ్య తీవ్ర సంఘర్షణలు జరుగుతున్న సమకాలీన ప్రపంచంలో భగవద్గీత ఒక్కటే ప్రపంచశాంతికి సాధనగా ఉంటుంది, 'అదే భవిష్యత్తులో ప్రపంచ మతం' అని స్వామి వివేకానంద చెప్పిన వాక్యం సర్వదా స్మరణీయం.

*With Best Compliments From :*



# DEEPAK GENERAL TRADERS

Ganesh Market
VIJAYAWADA - 520 001
(Off) 2421060 (Res) 2433887

*With Best Compliments From :*

# ESVEE CONSTRUCTIONS

(Engineers, Contractors & Builders)

Partners : Y. Venkatachalam & Y. Ramakrishna

New 12, (Old 33/1), Mahalakshmi Street, T. Nagar, **CHENNAI** - 600 017
Tele-Fax : 24344445 (O) | 28344690 (R), 24333623 (R)
E-Mail : esveecon@gmail.com

*With Best Compliments From :*


స్థాపితం : 2001 విశ్వసనీయత - భద్రత - పారదర్శకత సంస్థ లక్ష్యంగా

# ది కాకతీయ కో - ఆపరేటివ్ సొసైటీ (లి), తెనాలి.

(రి.నెం. A.M.C/G.N.T./D.C.O/2001/532)



ఎన్.జి.ఓ.ఎస్ కళ్యాణ మండపము ఎదురుగా,
సత్యనారాయణపార్కు రోడ్డు, కొత్తపేట, తెనాలి.
ఫోన్ నెం : 08644 - 235671, 235672.




# దేశ ఆర్థికాభివృద్ధికి మన పండుగలే ఊతం!



కొన్ని దేశాలు మాత్రమే ఎందుకు ధనికమైనవిగా వర్ధిల్లాయి, మిగతా దేశాలు ఆర్థికంగా ఎందుకు వెనుకబడి ఉన్నాయి? అనే ప్రశ్నకు సమాధానం ఒక్కో దేశానిది ఒక్కో మాదిరిగా, ఒక్కో ఆర్థికవేత్త ఒక్కో రకంగా చెబుతారు. 18వ శతాబ్దంలో యూరోపియన్ దేశాలు ఒక్కసారిగా ఆర్థిక సమృద్ధిని సాధించాయి. దీనికి కారణం ఆయా దేశాల 'పని సంస్కృతి' అని కొంతమంది ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. మాక్స్‌వెబర్ అనే ఆర్థికవేత్త యూరోపియన్ దేశాలలో ఉన్న ప్రొటెస్టెంట్ క్రిస్టియన్స్ కష్టపడే విలువల కారణంగా యూరప్ సమృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. కానీ వాస్తవానికి యూరోపియన్ దేశాలు మిగతా దేశాలను ఆక్రమించుకొని ఆయా దేశాలలోని సంపదలను కొల్లగొట్టాయని, దాని ద్వారానే యూరప్ దేశాల సమృద్ధి, పారిశ్రామిక విప్లవం సాధ్యమైందని విడిగా చెప్పనవసరం లేదు.


డాక్టర్ సత్తులింగమూర్తి
అసిస్టెంట్ ప్రొఫెసర్
కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం



# VIJNANA VIHARA




(Registered under societies registration act xxi of 1860)

Affiliated to Vidya Bharati, New Delhi

## GUDILOVA

Via: Pendurthy, Visakhapatnam Dist - 531173.

Ph: 8106244224
7601009329
mail.id : vv.rs@yahoo.com



**OUR INSTITUTIONS**

**VIJNANA VIHARA RESIDENTIAL SCHOOL, GUDILOVA**

Courses offered from class V to XII (Affiliated to CBSE.,New Delhi)

**SRI SARASWATHI VIDYA VIHARA, GUDILOVA**

Nursery to 10th English Medium School (Recognised by Govt. of A.P.)

**BHARATI KALA VIHARA, GUDILOVA**

A school of classical Music and Dance

**SRI ALLURI SEETARAMARAJU VOCATIONAL JR. COLLEGE**

Seetampeta, Srikakulam Dist.

Intermediate - Health and Paramedical Courses are being offered for Tribal Youth

**SMT POTLURI VARALAKSHMI HIGH SCHOOL**

Vatsavalasa, Srikakulam Dist.

English Medium School for children of Fisherman community

**SERVICE ACTIVITIES**

Workshops and Seminars, Medical Camps, Sewing Center, Bala Vikas, Personality Development, Summer school for rural students

**VIJNANA VIHARA**
Sri B.C.Agarwal, Chairman
Sri G.Subrahmanyeswara Rao, Secretary
Sri K.V.S.S.Rajeswara Rao, Treasurer

**RASHTRA SEVA SAMITHI**
Sri P.V.Narayana Rao, President
Sri O. Srinivas, Secretary
Sri P.Ramakrishna Murthy, Treasurer







30 YEARS CELEBRATIONS

BEKEM
INFRA PROJECTS PVT. LTD.



ఇన్ఫ్రాస్ట్రక్చర్ (నీటిపారుదల, భవనాలు, రోడ్లు, విద్యుత్ సరఫరా) నిర్మాణాలతో భారత దేశ పురోగవృద్ధికి తోడ్పడుతున్న అందరికి అభినందనలు.







Dams & Barrages | Power & Structural | Highways & Bridges | Railways | Tunnels | Defence | Ropeways & Cable Cars | Oil & Refinery

**BEKEM Infra Projects Pvt. Ltd.**
# 289, Avenue - 1, Road No. 6, Kakatiya Hills, Madhapur, Hyderabad - 500081
Email: info@bekemprojects.com | Phone: 040-48587234/35/36/37

www.bekem.com

1776లో ఆర్థికవేత్త ఆడం స్మిత్ 'దేశాల సంపద' అనే గ్రంథంలో ఒక్కో దేశ సంస్కృతీ– సంప్రదాయాలు ఆయా దేశాల ఆర్థిక ప్రగతిని పెంపొంది స్తాయని విపులంగా చర్చించారు. ప్రపంచానికి ఒకే రకమైన పాశ్చాత్య, క్రిస్టియన్ ఆర్థిక వ్యవస్థ ఉండాలనే విధానానికి 'ఆసియా ఆర్థిక పులులు' (భారత్, చైనా, జపాన్) ఆయా దేశాల సంస్కృతీ సంప్రదాయాల కారణంగా ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థలో అగ్ర గామిగా నిలిచి, పాశ్చాత్య ఆర్థికవిధానం ఏ విధంగా వినాశకారో చూపించాయి.

నెమ్మదిగా ఆర్థికవేత్తలు తమ తప్పులను తెలుసుకొని ప్రతి ఆర్థికవ్యవస్థ ఆయా దేశాలలోని



కుటుంబాల ఆర్థిక నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని ఒక నిర్ణయానికి వస్తున్నారు. దేశ ప్రజలంతా జరుపుకొనే పండుగలలో తాము వెచ్చించే పద్ధతిని బట్టి స్థూల ఆర్థికవ్యవస్థ నిర్మాణ మవుతుందనే భావనకు మొగ్గు చూపిస్తున్నారు. ఏదైనా వస్తూత్పత్తి, పెట్టుబడి, మార్కెట్ వ్యవస్థ శూన్యంలో నిర్మాణం కావు. ప్రజల భిన్నమైన ఆచారాలు, అలవాట్లు, పద్ధతులు, సంప్రదాయాల కారణంగా భిన్న రకాల ఉత్పత్తులు, దానికి తగిన పెట్టుబడి, గిరాకీ, మార్కెట్ వ్యవస్థ, ఉపాధికల్పన, రవాణా, మొదలగు ఆర్థిక కార్యకలాపాలు ఒక దానితో ఒకటి ముడిపడి నెమ్మదిగా ఒక వ్యవస్థగా నిర్మాణమవుతుంది. ఆ వ్యవస్థే పెరిగి పెద్దదై ఆయా దేశాల ఆర్థిక విధానాలను నిర్ణయిస్తుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతమున్న పాశ్చాత్య పద్ధతిలో భౌతికవాదంతో లేదా భౌతికమైన అభివృద్ధితో పోల్చాలనుకోవడం అతిపెద్ద పొరపాటు. భారతదేశ సంస్కృతీ,సంప్రదాయాలు మనం జరుపుకునే ప్రతి పండుగలో ప్రతిబింబిస్తాయి. మన ఆర్థిక వ్యవస్థకు మనం జరుపుకునే పండుగలే రథచక్రాలు. ప్రతి పండుగ వెనుక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆర్థిక వ్యవస్థ ముడిపడి ఉంది. ఈ దేశంలో జరిగే ప్రతి ఆర్థిక ప్రక్రియ–ఉత్పత్తి, పెట్టుబడి, ఖర్చు, లాభం వంటివన్నీ పర్వదినములలో జరపడానికే ప్రజలు మొగ్గుచూపడం మన సంస్కృతికి చిహ్నం. మనదేశంలో పండుగ నిర్వహణలో జరిగే ఆర్థిక లావాదేవీలు కుటుంబంపై ఎక్కువ ప్రభావాన్ని చూపకపోయినా స్థూలంగా దేశ ఆర్థిక ప్రగతి దిశను మారుస్తాయి. మనం జరుపుకుంటున్న పండుగలతో సామాజిక సమరసత, ప్రకృతి పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ గుణాలు, సౌభ్రాతృత్వం, మనోవైజ్ఞానిక వికాసంతో కూడిన ఒక సమీకృత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం అవుతుంది. ఈ సమీకృత ఆర్థిక విధానంతో దేశంలో వ్యవసాయం, వ్యవసాయ సంబంధ పనులకు తగిన ప్రాధాన్యం సమకూరింది.

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి, విభిన్న ఆచార అలవాట్లకు, భిన్నమైన సంప్రదాయాలకు, అనేక రకాల జాతరలకు, కొన్ని లక్షల దేవాలయా లకు పుట్టినిల్లు. ఏవో కీన్స్ అనే పాశ్చాత్య ఆర్థికవేత్త కేవలం వ్యక్తులు చేసే ఖర్చులపైనే ఆయా దేశాల ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని, కాబట్టి వ్యక్తులు డబ్బును దాచుకోకుండా ఖర్చు చేయాలని, ఖర్చు చేస్తేనే ఆ డబ్బు తిరిగి లాభం, పెట్టుబడి రూపంలో మార్కెట్లో చెలామణి అవుతుందని పేర్కొన్నారు. ఈ సిద్ధాంతానికి అనుగుణంగానే రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత చాలా దేశాలు తమ ఆర్థిక వ్యవస్థ లను నిర్మించుకున్నాయి. ప్రత్యేకంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఈ ఆర్థిక వ్యవస్థను అనుసరించి మిగతా దేశాలను ఇదే పద్ధతిలో తమ దేశాల ఆర్థిక విధానాలను నిర్మించుకోవాలని ఒత్తిడి చేశాయి. చాలా వెనుకబడిన దేశాలు అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాలపై ఆధారపడడం కారణంగా తప్పని పరిస్థితులలో పాశ్చాత్య క్రిస్టియన్ ఆర్థిక వ్యవస్థను పాటించినప్పటికీ, ప్రత్యేకంగా భారత దేశంలో ఉన్నటువంటి కుటుంబ వ్యవస్థ, ప్రజలు తమ తమ సంస్కృతీ సంప్రదాయాలను పాటించడం ద్వారా, పండుగలను పెద్ద ఎత్తున జరుపుకోవడం ద్వారా ఆర్థిక మూలాలను ఇప్పటికి దృఢంగా ఉంచుకున్నారని చెప్పవచ్చు. కుటుంబ వ్యవస్థ కారణంగా ప్రజలు ఎంతవరకు ఖర్చు చేయాలో అంతవరకే ఖర్చు చేసి మిగతా సొమ్ముని కుటుంబ సభ్యుల కోసం, పిల్లల చదువుల కోసం లేదా వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం, శుభకార్యాల కోసం దాచు కుంటున్నారు. అలా దాచుకున్న డబ్బుతోనే పండుగలను జరుపుకో గలుగుతున్నారు.

మనదేశంలో ప్రజలు పెద్దఎత్తున జరుపు కుంటున్న కొన్ని ముఖ్య పండుగలు, వాటి ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!

### వినాయక వేడుకలతో ఎంతోమందికి ఉపాధి

మనదేశంలో కులం, మతం, వయసు, లింగభేదంతో సంబంధం లేకుండా ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే పండుగ వినాయక చవితి. ఈ ఉత్సవాలు సమాజంలో సామజిక సమరసతను పెంపొందించడమే కాకుండా మన మంతా ఒక్కటే అనే జాతీయ భావనను మేల్కొల్పు తాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఒక్క హైదరాబాద్‌లోనే సుమారు 2 లక్షలమందికి ఉపాధిని కల్పిస్తున్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ పండగ వేళ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 వేల కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతుంది. విగ్రహాల తయారీనుంచి సౌండ్, లైట్ సెట్టింగ్ దాకా ఎందరో ఉపాధిని పొందుతున్నారు. రవాణా రంగం, కాషాయ జెండాల తయారీ, టెంట్ హౌజ్, డెకొరేషన్, పూజారి, మిఠాయి దుకాణాలు వంటి వాటికి చాలా పెద్దమొత్తంలో ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా దేశవ్యాప్తంగా సుమారు 20 వేల కోట్ల రూపాయల ఆర్థిక చెలామణి జరుగుతుందని అసోచామ్ సంస్థ తన సర్వేలో పేర్కొంది. అంతేకాదు, ఇది ప్రతి ఏడాది 20శాతం చొప్పున పెరుగుతుందని కూడా పేర్కొనడం గమనార్హం. అలాగే సుమారు 10లక్షలమంది వినాయక విగ్రహాల తయారీ,

Ested: 2006

# SRI VIGNAN NURSING ACADEMY COLLEGE



## Jagarajupalli, Bangalore Highway, Puttaparthi







ADMISSIONS OPEN

B.Sc (N)




## Eligibility

1. Inter, Bi.P.C Passed with 45%
2. MPHW with Bridge Course
3. NIOS, Bi.P.C. Passed
4. Completed 17 yrs as on 31/12/2022

**NOTE: FEW MANAGEMENT SEATS ARE AVAILABLE**

**100% RESULTS FOR EVERY YEAR**

**website: https://apparamed.apntruhs.in**




విగ్రహాల క్రయవిక్రయాలలో పాలు పంచుకుంటారని అంచనా వేసింది.

**రాఖీల తయారీలో..**

మన దేశంలో అక్కాచెల్లెళ్లు, ఆడబిడ్డలంతా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకునే మరో పెద్ద పండుగ రక్షాబంధన్. ఈ పండుగ ద్వారా దేశంలో సుమారు 6 వేల కోట్ల రూపాయల ఆర్థిక చెలామణి జరుగుతుందని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ పేర్కొంది. రాఖీల తయారీలో సుమారు 4000 కుటుంబాలు గుజరాత్‌లో, 6000 కుటుంబాలు కలకత్తాలో, 3000 కుటుంబాలు జైపూర్‌లో ఉపాధిని పొందుతున్నాయి. ఇంకా అనేక రాష్ట్రాల్లో నిరుద్యోగులు రాఖీల తయారీ ద్వారా ఉపాధిని పొందుతున్నారు. గతంలో రాఖీల కోసం మనం చైనా పైన ఎక్కువగా ఆధారపడేవాళ్లం. ఆ దేశం నుండి సుమారు 4 వేల కోట్ల రూపాయలు విలువ చేసే రాఖీలు దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ప్రస్తుత కాలంలో చైనా వస్తువుల్ని మన ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో మనదేశంలోనే రాఖీల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. రాఖీల తయారీలో భాగస్వాములైన ఆయా కుటుంబాలు ఎంతో ఆర్థిక సమృద్ధిని సాధిస్తున్నాయి కూడా.

**ఏ పని మొదలెట్టాలన్నా అప్పుడే..**

కొత్త వ్యాపారాలు ప్రారంభించాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా, ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలన్నా మనదేశంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగానే మొదలుపెట్టడం ఆనవాయితీ. అలాగే శక్తికి ప్రతిరూపమైన దుర్గామాత విగ్రహాలను తొమ్మిది రోజులు ఎంతో నిష్ఠతో పూజించుకునే పండుగ ఇది. అమ్మవారి నవరాత్రి ఉత్సవాల వేళ కేవలం కలకత్తా నగరంలోనే సుమారు 25 వేల కోట్ల రూపాయల ఆర్థిక చెలామణి జరుగుతుందని పలు నివేదికలు పేర్కొన్నాయి.



**మనదేశంలో అక్కాచెల్లెళ్లు, ఆడబిడ్డలంతా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకునే మరో పెద్ద పండుగ రక్షాబంధన్. ఈ పండుగ ద్వారా దేశంలో సుమారు 6 వేల కోట్ల రూపాయల ఆర్థిక చెలామణి జరుగుతుందని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ పేర్కొంది. రాఖీల తయారీలో సుమారు 4000 కుటుంబాలు గుజరాత్‌లో, 6000 కుటుంబాలు కలకత్తాలో, 3000 కుటుంబాలు జైపూర్‌లో ఉపాధిని పొందుతున్నాయి.**

అలాగే దేశం మొత్తంలో ఇది సుమారు 40 వేల కోట్లరూపాయల వరకు ఉంటుందని అసోచామ్ పేర్కొంది. విగ్రహాల తయారీలో ప్రత్యక్షంగా కొన్ని లక్షల మందికి ఉపాధి లభించగా; తినుబండారాలు దుకాణాలు నిర్వహించుకునే వారికి ఈ తొమ్మిది రోజుల వ్యవధిలో సుమారు 50-60 కోట్ల రూపాయల వ్యాపారం కేవలం కలకత్తా నగరంలోనే జరుగుతుందని అంచనా. అంతేకాదు, ఈ సందర్భంగా కలకత్తా నగరంలో వ్యాపార ప్రకటనల కోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. దీంతో డిజైనింగ్ పనిచేసేవారికి మంచి ఆదాయం లభిస్తుంది.

**శివకాశి టపాసులు ఎంతో ప్రసిద్ధి**

దీపావళి పండుగ వేళ టపాసులు (క్రాకర్స్), ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, వస్త్ర దుకాణాలు వంటి వాటికి పెద్ద మొత్తంలో గిరాకీ ఉంటుంది. తమిళనాడులోని శివకాశి టపాసుల తయారీకి ఎంతో ప్రసిద్ధి. ఇక్కడ కొన్నివేల కుటుంబాలు టపాసుల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. శివకాశి కేంద్రంగా తయారైన టపాసుల విలువ సంవత్సరానికి సుమారు 10 వేల కోట్ల రూపాయలు. అయితే టపాసుల ఉత్పత్తిలో చైనా నుండి మనకు తీవ్రమైన పోటీ ఉంది. ఆ దేశం అనైతికంగా టపాసులు తయారు చేసి చట్టవిరుద్ధంగా మన దేశంలోకి ఎగుమతి చేసి మన ప్రజల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తుంది. కాబట్టి చైనానుండి దిగుమతి అయ్యే టపాసులను వాడకుండా ఇక్కడే తయారైన వాటిని మాత్రమే ఉపయోగిస్తే మన దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసినవారమవుతాం.

**సంక్రాంతి వేళ.. గాలిపటాల హేల**

సంక్రాంతి పండుగకి, వ్యవసాయానికి అవినాభావ సంబంధం ఉంది. ఈ పండుగ వేళ వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు గణనీయంగా జరుగుతాయి. అంతేకాదు, ఈ సందర్భంగా పిండి వంటకాలకు ఎంతో గిరాకీ ఉంటుంది. సంక్రాంతి వేళ గాలిపటం ఎగరవేయడం మరో సరదా. ఇటీవల గుజరాత్ ప్రభుత్వం గాలిపటం ఎగరవేయటం ఆ రాష్ట్రం పండుగగా గుర్తించిందంటే దీనికి గల ప్రాధాన్యాన్ని గమనించాలి. గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గాలిపటాల తయారీలో సుమారు 4000 కుటుంబాలు ప్రత్యక్షంగా ఉపాధిని పొందుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో గాలిపటాల తయారీ ద్వారా సుమారు 500 కోట్ల రూపాయల ఆర్థిక చెలామణి జరుగుతోంది. ఇది ఏటా 18 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం.


**హోలీతో ఎందరికో ఉపాధి**

ప్రతి ఏటా హోళీ సందర్భంగా ప్రయాగరాజ్, ఆగ్రా, హత్రాస్, మథుర, బృందావన్, ఢిల్లీ, కాన్పూర్, లక్నో, పట్నా వంటి నగరాల్లో సుమారు 1000 కుటుంబాలకు రంగుల తయారీ ద్వారా ఉపాధి లభిస్తుందని అసోచామ్ పేర్కొంది.

**పండుగలే మన ఆర్థిక మూలాలు**

ఈ విధమైన భిన్నరకాల పద్ధతులతో, పండుగలతో ఈ దేశప్రజల ఉత్పత్తి, పెట్టుబడి, వినియోగం, లాభం అనే మౌలిక ఆర్థిక వ్యవహారాలు మమేకమయ్యాయి. అందుకే భారతదేశం ఆర్థికంగా కొన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా వాటిని పటిష్ఠంగా అధిగమించగలిగింది. కొంతమంది ఆర్థికవేత్తల సంకుచిత ఆర్థిక విధానాల కారణంగా ఈ దేశం కొంత వెనుకబడినా తిరిగి పుంజుకుంది. వంద మందికి పైగా నోబెల్ పురస్కార గ్రహీతలు ఉన్న పాశ్చాత్య దేశాలు వందకుపైగా ఆర్థిక సంక్షోభాలను చవిచూశాయి. కానీ, భారతదేశం ఒక్క ఆర్థిక సంక్షోభం చవిచూడలేదు. ఇందుకు మన పండుగలే ప్రధాన కారణం.

దేశంలోకి దురాక్రమణదారులు ఆర్థిక దుర్నీతి కారణంగా తాత్కాలికంగా ఈ దేశం తన ఆర్థికశక్తిని కోల్పోయినప్పటికీ, ఆంగ్లేయులు అనుసరించిన ఆర్థిక విధానాలతో ఎంతో నష్టపోయినప్పటికీ, కుటుంబ పరిశ్రమలు కుదేలు అయినప్పటికి ఈ దేశంనుండి 45ట్రిలియన్ డాలర్ల మొత్తాన్ని దోచుకొని పోయినప్పటికీ తిరిగి భారత దేశం తన కాళ్లపై తాను నిలబడగలిగింది. ఈ దేశ ప్రజలు పాటించిన కుటుంబ ఆధారిత సంస్కృతీ- సంప్రదాయాలే. ఈ స్ఫూర్తితోనే 75 ఏళ్ల తరువాత భారతదేశం ప్రపంచంలో 5వ ఆర్థిక మహాశక్తిగా నిలిచి, పాలించిన బ్రిటన్‌నే వెనక్కి నెట్టింది.


Coal India
SECL
A MINI RATNA COMPANY
CATERING TO THE COAL DEMANDS OF A BILLION
EXCAVATING POSSIBILITIES, EMBELLISHING LIVES.
Futuristic Technology
Eco-friendly Mining
Empowering Lives
South Eastern Coalfields Limited
(A Mini Ratna Company)
SECL Bhawan, Seepat Road, Bilaspur (C.G) 495006
@southeasterncoalfields
secl_cil
SECL Media
www.secl-cil.in

సింధులోయ నాగరికతను భారతదేశ చరిత్రలో అతి ప్రాచీనమైనది, పరిపూర్ణమైనదిగా చెప్పవచ్చు. నాగరికతతో పాటు వాస్తుపూర్వక, ప్రణాళికబద్ధ నిర్మాణాలకు చిరునామాగా నిలిచింది. సింధునది లోయ ప్రాంతాల్లో మొదలైన నాగరికత క్రమేణా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. ఇక్కడ సుమారు క్రీ.పూ.3000 ప్రాంతంలో ప్రజలు నివాసాలను ఏర్పరచుకోవడమే కాక, సమకాలీన నాగరికత పట్టణాల నాగరికతకు పునాదులు వేశారు. హరప్పా నాగరికత క్రీ.పూ.3000 నుండి క్రీ. పూ.1700 వరకు మనుగడలో ఉంది. అయితే పట్టణీకరణ దిశగా పురోగమించిన హరప్పా సంస్కృతి ఒక్కసారిగా ఆవిష్కరణ కాలేదు. హరప్పా/ సింధు నాగరికత రూపుదిద్దుకోవడానికి సుదీర్ఘమైన సమయం పట్టింది. దశల వారీగా పురోగమనం చెందినందున ఈ నాగరికతను చరిత్రకారులు మూడు దశలుగా విభజించారు 1.హరప్పా తొలి దశ ( క్రీ.పూ.3000- క్రీ.పూ.2600) 2.పరిణితి చెందిన హరప్పా దశ (క్రీ.పూ. 2600 -క్రీ.పూ. 1900), 3.తుది దశ (క్రీ.పూ.1900 -క్రీ.పూ.1700).



ఆచార్య అరవింద కులకర్ణి
చరిత్ర, పురావస్తు, సంస్కృతి శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
9391029522

# సింధు నాగరికతలో వాస్తు



అంత విశిష్టత, సుదీర్ఘ చరిత్ర గురించి దురదృష్టవశాత్తు 20వ శతాబ్దం వరకు అంతగా తెలియదు. 1920 లో హరప్పా, మొహంజొదారోలో జరిగిన తవ్వకాలు దేశ చరిత్రలో కొత్త అధ్యయనానికి తెరతీశాయి. ఆ తవ్వకాల ఆధారంగా చరిత్ర రచనలోనూ మార్పు వచ్చింది. నాడు ప్రారంభమైన పరిశోధనలలో ఎన్నెన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ పరిశోధన ఇప్పటికీ కొనసాగడం విశేషం.

ఆధునిక ప్రాదేశిక సరిహద్దులను పరిగణనలోకి తీసుకుంటే, ఆఫ్ఘానిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలు, పాకిస్తాన్‌లోని పంజాబ్, సింధ్, బెలూచిస్తాన్, ఉత్తర పశ్చిమ సరిహద్దు ప్రాంతం, భారతదేశంలోని జమ్మూ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ హద్దులుగా ఉన్నాయి. ఈ నాగరికత పరిధులు ఉత్తరాన మాండ ప్రదేశం (జమ్ము కాశ్మీర్), దక్షిణాన దైమాబాద్ (మహారాష్ట్ర), పశ్చిమాన సూత్కజందార్ (మాక్రోన్ తీరం– పాకిస్థాన్), తూర్పున ఆలాంగిరిపుర్ (ఉత్తర ప్రదేశ్)గా ఉన్నాయి.

సింధునది ప్రాంతంలోనే కాక ఒకప్పటి సరస్వతి నది (నేటి ఘగ్గర్– హక్రా) తీరంలో కూడా హరప్పా నాగరికతకు సంబంధించిన ప్రదేశాలు ఉండడంతో చరిత్రకారులు దీనిని సింధు–సరస్వతి నాగరికత అని పిలుస్తున్నారు. ఈ నాగరికతకు హరప్పా ప్రాంతం ప్రధానమైనదని, హరప్పా సంస్కృతి కొన్ని వందల మైళ్లు వ్యాపించింది కనుక హరప్పా నాగరికత అని ఈనాటి చరిత్రకారులు వ్యవహరిస్తున్నారు. ఈ నాగరికత కాంస్య యుగానికి చెందినది. పనిముట్లు రాతితో చేసినప్పటికీ రాగి వాడకం గణనీయంగా పెరిగింది. ప్రజలు రాగిని తగరంతో మిశ్రమం చేసి కాంస్యాన్ని తయారు చేశారు. కాంస్యానికి సాగే గుణంతో పాటు గట్టిదనం ఎక్కువ కనుక అది కత్తులు, గొడ్డళ్లు, ఉలులు తయారీకి అనువుగా ఉండేది.

మొహంజొదారో హరప్పా నగరాల విస్తీర్ణం 150 నుంచి 200 హెక్టార్లు. బాగా వృద్ధిలో ఉన్నప్పుడు మొహంజొదారో జనాభా 85 వేలు, హరప్పా జనాభా 65 వేలు ఉండేదని అంచనా. ఈ రెండు నగరాల పశ్చిమాన కోటలు నిర్మిత మయ్యాయి. ఆ దుర్గమ ప్రదేశాలలోనే అతి ముఖ్యమైన ప్రభుత్వ భవనాలను నిర్మించారు. హరప్పాలో కోటగోడలు 45–50 అడుగుల ఎత్తులో, మొహంజొదారోలో దక్షిణాన 16 అడుగులు, ఉత్తరంలో 40అడుగులు ఎత్తు ఉండేలా నిర్మించారు. హరప్పాలో మాదిరిగానే కాలిబంగాన్‌లోను ఇదే విధమైన కోట నిర్మితమై దిగువన నివాస గృహాల సముదాయాలు ఉన్నాయి. కానీ మొహంజొదారోలో మాత్రం దుర్గం లేదు.

## సింధు నాగరికత నిర్మాణాలు కట్టడాలు

హరప్పా నాగరికతలో భవన నిర్మాణానికి ముఖ్య స్థానం ఉంది. నగరాలు పట్టణాలు వెలసిన తర్వాత ఇటుకకు ప్రాధాన్యత, వాడకం పెరిగింది. ఇళ్లకు పెద్దపెద్ద భవనాలకు కాల్చిన ఇటుకను వాడేవారు. ఇటుక పరిమాణం వరుసగా 7 సెంటీ మీటర్లు, 15 సెంటీ మీటర్లు, 31సెంటీ మీటర్లుగా ఉండేది. ఇది సుమారు 1:2:4 నిష్పత్తిలో ఉంది. ఈ ఇటుకలతో గోడలను ఆధునిక పద్ధతిలో పిలిచే ఇంగ్లిష్ బాండ్ రీతిలో ఆనాడే నిర్మించారు. ఈ పద్ధతి వలన గోడకు అదనపు పటిష్ఠత వస్తుంది. బాగా కాల్చిన ఇటుకలు, ఎండబెట్టిన ఇటుకలతో ఇళ్లు నిర్మించారు.

## ప్రణాళికాబద్ధ నిర్మాణాలు

నగరాలు, పట్టణాలు, వాటిలోని ఇళ్లు, వాకిళ్లు ప్రణాళికాబద్ధంగా నిర్మితమయ్యాయి. నగరాలు,

Knowledge for The Nation

VIJAYA BHARATHI
ENGLISH MEDIUM HIGH SCHOOL



II - 382, Society Colony,
MADANAPALLE - 517 325, Chittoor Dist.
Phones : 08571-223047 (O), 221047 (R)

PRINCIPAL : N. SETHU

పట్టణాల చుట్టూ బలిష్టమైన కోటగోడలు నిర్మించారు. కోట లోపల ఉత్తర– దక్షిణ, తూర్పు–పడమరలలో రహదారులను సమాంతరంగా నిర్మించారు. దీని గ్రిడ్‌పాటర్న్ అంటారు. ముఖ్యమైన రహదారులు 30 అడుగుల వెడల్పు, పక్క సందుల దారులు 4 నుంచి 7 అడుగుల వెడల్పుగా ఉండేవి. 30 అడుగుల వరకు వెడల్పు గల వీధులను దూరం నుంచి పరిశీలిస్తే నగరమంతా అడ్డ ఊచల చట్రంతో బిగించారా? అన్నట్లుంటుంది.

రహదారులకు ఇరువైపులా ఇళ్లు, పెద్ద పెద్ద భవంతులను నిర్మించారు. ఇళ్లలోని వంట గదులు, స్నానపు గదులను రోడ్డువైపున గల గోడకు ఆనించి కట్టడంతో బయటకు వెళ్లే నీరు నేరుగా రహదారుల కింద నిర్మించిన మురుగు కాలువలలో కలిసి పోయేది. మురుగునీరు పారుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. అందుకు మట్టి గొట్టాలు ఏర్పాటు చేసినట్లు గుంతలు కనిపిస్తాయి. ఇటుకలతో కట్టిన మురుగు నీటి కాలువ (డ్రైనేజీ)లు పైకి కనిపించ కుండా ప్రధాన వీధుల కిందగా పోయేలా ఏర్పాట్లు చేశారు.

ఇళ్ల సముదాయాలను సమాన బ్లాకులుగా విభజిస్తూ, వీధులు తిన్నగా ఉన్నాయి. పెద్ద చిన్న తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ నిర్మాణ నమూనా ఇదే విధంగా ఉండేవి. ఇళ్లకు చాల తక్కువ కిటికీలు ఉండేవి. ఇంటి ద్వారాన్ని ప్రధాన రహదారివైపు కాకుండా పక్క సందులో తెరిచేవారు. దీనివలన రహదారి నుంచి చెత్త, ఇతర వ్యర్థపదార్థాలు ఇళ్లల్లోకి రాకుండా, కాలుష్య నివారణకు అవకాశం ఉండేదంటారు. అంతేకాకుండా దొంగలు ఇళ్లల్లోకి సులువుగా చొరబడకుండా రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంట్లో స్నానపు గదులున్నా, పదిమంది కలిసి స్నానం చేయడానికి వీలుగా చతురస్రాకారంలో ఒక మహా స్నానవాటికను నిర్మించారు. దీని చుట్టూ ఎత్తయిన వరండాలు, మూడు వరండాల వెనుక దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు ఉన్నాయి. మొహంజొదారోలో బయల్పడిన 39 అడుగుల పొడువు, 23 అడుగుల వెడల్పు, 9 అడుగుల లోతుగల స్నానవాటిక ముఖ్యమైంది. దీనిని ఉత్సవం లేదా పండుగ సందర్భాలలో వాడేందుకు నిర్మించి ఉంటారని చరిత్రకారులు భావిస్తున్నారు.

చాలా ఇళ్లను చతుశ్శాల వాస్తు పద్ధతిలో (మండువా పద్ధతి) కట్టారు. ఆ తరహాలో కట్టిన ఇళ్లకు నాలుగు దిక్కులా పొడవైన చావళ్లు నిర్మించి, వాటికి కప్పులేకుండా సూర్యరశ్మి పడేలా వదిలేవారు. అలాంటి ఇళ్లు కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ కనిపిస్తాయి. మొహంజొదారోలో కొన్ని గదుల



మొహంజొదారోలోని సామూహిక స్నాన ఘట్టాలు, విశాలమైన భవంతులు, ప్రపంచంలో అతి ప్రాచీనమైన నాగరికత దేశాలైన ఈజిప్టు, మెసపు టోమియా, ఇతర పశ్చిమ ఆసియా దేశాలలో లేవు. అక్కడ సామాన్య ప్రజలు మట్టితో నిర్మించిన గుడిసెల్లో నివసించగా, పెద్దపెద్ద దేవాలయాలు, రాజభవనాలు, రాజుల సమాధులు నిర్మించారు. హరప్పా నాగరికతలో అద్భుతమైన కట్టడాలన్నీ సామాన్య ప్రజలు వాడుకోవడానికి వీలుగా నిర్మించారు.

లోపల వేడిగా ఉండడానికి హమాంలు నిర్మించారు. గది గోడల బయట నిట్టనిలువునా తొర్రలుగా ఉంచి, వాటిలో కట్టెలు పెట్టి కాల్చడం వలన నాలుగు వైపులా వేడి వ్యాపించి గదిని వెచ్చగా ఉంచుతుంది. హరప్పాలో కృత్రిమమైన వేదికపై క్రమబద్ధంగా నిర్మించిన ఇళ్ల సముదాయం బయల్పడింది. అంతేగాక ఇక్కడ ఇటుకలతో నిర్మించిన ప్రాంగణం ఉంది. హరప్పా మొహంజొదారో నగరాలలోని అతి పెద్ద కట్టడాలు నాటి నగర జీవిత విశేషాలను తెలుసు కోవడానికి తోడ్పడతాయి.

మొహంజొదారో మహా స్నానవాటికకు పశ్చిమాన తూర్పు పడమరలుగా 150 అడుగుల పొడవు, 75 అడుగుల వెడల్పు కలిగిన ధాన్యాగారం ఉంది. హరప్పాలో ఒక్కొక్కటి 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుతో 6 ధాన్యాగారాలు, దక్షిణాన ఎత్తయిన ఇటుక వేదికలపై వర్తులాకారపు కళ్లాల వరుసలు వున్నాయి (బహుశా వీటిని ధాన్యాన్ని నూర్చడానికి లేదా బాగు చేయడానికి ఉపయోగించి ఉంటారు). ఇక్కడ రెండు గదులతో నిర్మితమైన ఇళ్ల వరుసలు కూడా ఉన్నాయి. బహుశా వీటిలో కూలీలు/పనివారు నివసించి ఉంటారు. లోథాల్‌లో ఇటుకలతో నిర్మించిన ప్రాంగణం ఓడరేవు ఉంది. అక్కడి వేదికలు గిడ్డంగికి సంబంధించినవై ఉంటాయని భావిస్తున్నారు. ఈ గిడ్డంగుల పరిమాణం ఆనాటి ధాన్యపు నిల్వల ప్రాధాన్యతను తెలియచేస్తాయి. ముఖ్యంగా ధాన్యపు పంపిణీ విధానాలను తెలియచెబుతాయి.

మొహంజొదారోలోని సామూహిక స్నాన ఘట్టాలు, విశాలమైన భవంతులు, ప్రపంచంలో అతి ప్రాచీనమైన నాగరికత దేశాలైన ఈజిప్టు, మెసపుటోమియా, ఇతర పశ్చిమ ఆసియా దేశాలలో లేవు. అక్కడ సామాన్య ప్రజలు మట్టితో నిర్మించిన గుడిసెల్లో నివసించగా, పెద్దపెద్ద దేవాలయాలు, రాజభవనాలు, రాజుల సమాధులు నిర్మించారు. హరప్పా నాగరికతలో అద్భుతమైన కట్టడాలన్నీ సామాన్య ప్రజలు వాడుకోవడానికి వీలుగా నిర్మించారు. ఇక్కడ ప్రజా భవనాలు, స్నాన ఘట్టాలు అద్భుతమైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లాంటివి ఆ సమకాలీన సమాజంలో మరెక్కడా కనిపించవు.


దీపావళి
శుభాకాంక్షలు
జి.వివేక్ వెంకటస్వామి
బీజేపీ కోర్ కమిటీ మెంబర్
V6 NEWS
ప్రతి దృశ్యం..
ప్రజల పక్షం..
ప్రభాత
వెలుగు
తెలుగు దినపత్రిక
తెలుగు వార్తకు కొత్త వెలుగు




గగన వీధిలో ప్రాచీనుల ప్రతిభ

# సంస్కృత గ్రంథాలలో సాంకేతిక పరిజ్ఞానం



భరద్వాజుని విమానశాస్త్రం శతాబ్దాల కాలం నాటిది. మెటలర్జీ, మెటీరియల్ సైన్సు, మెషిన్ డిజైనింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, రాకెట్రీలకు సంబంధించిన ఆధునిక అంశాలపై ఇందులో ప్రస్తావన కనిపిస్తుంది. ఇంకా, ఈ పురాతన గ్రంథంలోని అంశాలు ఆధునిక విజ్ఞానశాస్త్రానికి కూడా అందని వందలాది లోహాలు, గాజులను పరిచయం చేస్తాయి. ఇప్పటికీ వాటిని ప్రయోగశాలలో తయారుచేయవచ్చు కూడా. లోహశాస్త్రం (మెటలర్జీ)లో వివరణాత్మకంగా పేర్కొన్న కొన్ని అంశాలను పరిశీలించినప్పుడు ఇంజనీరింగ్, సాంకేతిక రంగాల్లో సాధించిన పురోగతి అర్థమవుతుంది. దాదాపు 31 యంత్రాలకు సంబంధించిన నిర్మాణ ప్రక్రియలు ఇందులో నిక్షిప్తమై ఉన్నాయి. వాటిలోని వాస్తవికతను, హేతుబద్ధతను పరీక్షించడానికి ప్రయోగాత్మకంగా పరిశోధనలు చేపట్టారు. ప్రయోగశాలలో వాటిని రూపొందించవచ్చని గుర్తించారు. ఆధునిక కాలంలో మనకు కనిపించని లక్షణాలు వాటిల్లో ఉన్నట్టు తేలింది. నమూనాగా 'వక్రప్రసారణ యంత్రం' తయారు చేశారు కూడా. అది 16 గేర్ వీల్స్‌తో వైవిధ్యమైన యంత్ర నిర్మాణం కలిగి ఉంది. దానితో పాటు, నిప్పును నియంత్రించే ప్రక్రియ 'అగ్నిస్తంభన', ఆహారానికి ప్రత్యామ్నాయంగా 'అనాహార'లను కూడా ఉత్పత్తి చేశారు. ఇందులో కొన్నింటికి పేటెంట్ హక్కులు కూడా లభించాయి.

# దుర్గా టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్

## # దుర్గా నర్సింగ్ హోమ్

అంజయ్యరోడ్, ఒంగోలు - 523 002, ఆంధ్రప్రదేశ్.

ఫోన్ : 08592 - 282869, 233666, 9398 866788

E-mail : durganursinghome@yahoo.com

**రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన హాస్పిటల్**

ప్రసూతి వైద్య విభాగము

డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)

డా॥ కె.భవాని M.B.B.S., D.G.O

టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్

డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)

కంటి వైద్య విభాగము

డా॥ జె.దుర్గా ప్రసాద్ M.B.B.S., D.O.

డా॥ జి.సీతారామాంజనేయులు M.B.B.S., D.O

డా॥ సుమయఖాన్ M.B.B.S.,D.O

**మరియు జనరల్, పిల్లల, రెటీనా & లాసిక్ వైద్యం**



కంటి వైద్య విభాగము నందు

* రాష్ట్ర ప్రభుత్వ మరియు రిటైర్డు ఉద్యోగులు వారిపై ఆధారపడిన వారికి EHS ద్వారా క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.

అన్ని వైద్య విభాగములందు

* ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల కార్డు హోల్డర్‌లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు.

వివరములకు మేనేజ్‌మెంట్ రూము నందు సంప్రదించండి.

ఫోన్ : 08592-233666. సెల్ : 9908834545, 7032322233.





సంస్కృతంలో ఉన్న కొన్ని అరుదయిన, పురాతన శాస్త్రాల గురించిన పరిశీలన, ప్రయోగాలను వివరించాలన్న ప్రధాన ధ్యేయంతో రూపొందించినదే ఈ అధ్యయన పత్రం. చరిత్రపూర్వం, చరిత్ర ప్రారంభ దశల్లో భారతదేశంలో సాంకేతికంగా బాగా అభివృద్ధి చెందిన సమాజం ఉండేదనే అభిప్రాయం సాధారణంగా కనిపించినా దాన్ని బలపరిచే నిజమైన ప్రమాణాలు అందుబాటులో లేవు. ఇటీవల చేపట్టిన సాంకేతిక స్వభావం ఉన్న కొన్ని అరుదైన, నిగూఢమైన సంస్కృత పదాల అధ్యయనంతో కూడిన ప్రయోగాలను చేపట్టినప్పుడు కొన్ని విషయాలు వెలుగు చూశాయి. రసాయన శాస్త్రం, లోహశాస్త్రం, మెటీరియల్ శాస్త్రాలకు సంబంధించిన విషయాల్లో చరిత్ర పూర్వం, ప్రారంభ దశల్లో ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉండేదనటానికి కొన్ని ఆధారాలు లభించాయి. రాతప్రతుల సేకరణ, వాటిల్లో దాగున్న అంశాలను వెలికితీయటంలో ప్రాథమిక ఫలితాలను ఈ పత్రం చెబుతుంది. 'వక్రప్రసారణ యంత్రం' వర్కింగ్ మోడల్ ను పరిచయం చేస్తుంది.

**చరిత్ర పూర్వాపరాలు**

జనవరి, 1991 ప్రాంతంలో కొన్ని సంస్కృత రాతప్రతులను బెంగళూరు నుంచి సేకరించారు. వీటిలో ఎక్కువ భాగం ప్రచురణకు నోచుకోనివే. కానీ (a) విమానశాస్త్రం (b) అంశుబోధినిలలో కొంత భాగం అచ్చయినాయి. ఇవి రెండూ మహర్షి భరద్వాజకు సంబంధించినవి.

ఇప్పటి వరకూ చేపట్టిన అధ్యయనాలు, ప్రయోగాల ఆధారంగా, పురాతన సంస్కృత శాస్త్రాల చరిత్ర, నేపథ్యాన్ని ఈ విధంగా ప్రస్తావించుకోవచ్చు.

(1) పురాతన సంస్కృత శాస్త్రాల సమీకృత వ్యవస్థను గుర్తించారు. ఈ వ్యవస్థ పురాతన భారతీయ సాహిత్యానికి విశిష్టమైన వేదాలు, పురాణాలు, ఆయుర్వేదాల సమీకృత సిద్ధాంతాలను, సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తోంది. ఆధునిక సైన్సుతో దానికి సామీప్యం లేదు. కానీ ఇందులో అంశాలను భౌతికంగా పరీక్షకు పెట్టొచ్చు. ఇందులో సైద్ధాంతిక నమూనాలు కాలాన్ని బట్టి మార్పు చెందవచ్చేమో గానీ, అనుభావిక ప్రాతిపదికన చేపట్టిన ప్రయోగాత్మక ఫలితాల్లో మార్పు ఉండదు. ఈ వ్యవస్థలోని శాస్త్రాలు కెమిస్ట్రీ, మెటలర్జీ, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, మెడిసిన్ (మానవులు, పశు, పూలు, మొక్కలు) లాంటి వందలాది అంశాలను వివరించినా, ప్రస్తుతానికి 1991 ప్రాంతాల్లో మేం గుర్తించిన కొన్ని నిర్దిష్టమైన శాస్త్రాలకు మాత్రమే పరిమితమవుతున్నాం. ఇవి కాకుండా మేం పట్టించుకోని శాస్త్రాలకు సంబంధించిన అనేక ఆధారాలు ఉండొచ్చు కూడా.

(2) ఈ శాస్త్రాలలో కొన్ని మౌఖికంగా ప్రస్తావనకు వచ్చినా, ఆ తర్వాత 1912 ప్రాంతంలో గ్రంథరూపం దాల్చాయి. అందులో 20పైగా, 1875 నుంచి 1930 మధ్య నాటివి. అనేకల్ (బెంగళూరుకు సమీపం)కు చెందిన పండిట్ టి.సుబ్బరాయ శాస్త్రి (1855–1940) వద్ద అవి లభ్యమయ్యాయి.

(3) పండిట్ సుబ్బరాయశాస్త్రి తన గురువు నుంచి నేర్చుకున్న అంశాలను గుర్తున్న మేరకు మౌఖికంగా వివరించి చెబుతుంటే, కొంత లేదా మొత్తంగా దాన్ని లేఖకునిగా వ్యవహరించిన వ్యక్తి (బెంగళూరుకు చెందిన జి.వెంకటాచల శర్మ) రాసుకున్నారు. దాదాపు 20 శాస్త్రాలు ఇలా మౌఖికంగా ముక్కలు ముక్కలుగా ఆయనకు అందాయి. 1911–1940 మధ్య తేదీలు పేర్కొంటూ చేతిరాతతో కొన్ని రాతప్రతులు (అవి పాత కాగితాలపైవి) ఆయనకు అందుబాటులోకి వచ్చాయి. (1865–1911 నాటి ప్రతులు కూడా ఆయనకు అందుబాటులో ఉండేవి). శాస్త్రాలకు సంబంధించిన కొన్ని భాగాలను కీ.శే. బి. సూర్యనారాయణరావు (ఆయన మనుమడు బెంగళూరుకు చెందిన బి.వి.రమణ్ వాటిని ప్రదర్శిస్తారు) 'భౌతిక కళానిధి' లాంటి పత్రికల్లో వ్యాసాలుగా వెలువరించారు.

(4) పండిట్ సుబ్బరాయశాస్త్రికి తన గురువు మహారాజ్ (ఆయన కూడా యోగి) దగ్గర నుంచి కూడా కొన్ని అంశాలు అందుబాటులోకి వచ్చాయి. కానీ అవి ఏ మార్గంలో చేరాయి అన్న విషయంలో స్పష్టత లేదు. మౌఖిక మార్గంలో గురువు చెప్పిన దాన్ని గుర్తుంచుకోవటంతో పాటు ఆధ్యాత్మిక ధ్యాన స్థితి, ఓ రకమైన తాదాత్మ్యం లాంటి కొన్ని అసాధారణ మార్గాల ద్వారా కూడా అంది ఉండొచ్చు అన్న అంశాన్ని కొట్టి పారేయలేం.

(5) శాస్త్రాల్లో కొన్ని ఇతర మూలగ్రంథాల నుంచి సేకరించినవీ ఉన్నాయి. వేదాలు, వేదాల అనంతర కాలంనాటి శాస్త్రీయ స్వభావం ఉన్న నిఘంటువులను ఆధారంగా చేసుకున్నాయి. ఇందులో ఏదీ ఇతర మూలాల నుంచి కనుగొనలేదు. అందులో పేర్కొన్న అంశాలు సంబంధిత అంశాల్లో సంస్కృత రచనను పోలి ఉంటాయి.


ఉదా.. ఆయుర్వేద గ్రంథాలు, నిఘంటువులు.

(6) ఈ గ్రంథాలకు సంబంధించిన మూలాలు అస్పష్టంగా ఉండటంతో (అందుకే ఈ శాస్త్రాలు నిజమైనవి, ప్రామాణికమైనవి కావని కొందరు వాదిస్తారు), వాటిల్లో పేర్కొన్న కొన్ని అంశాలను ప్రయోగశాలలో భౌతికమైన పరీక్షలు నిర్వహించి నిర్ధారించారు. ఈ గ్రంథాలలో లోహాలు, గాజు, పింగాణీల నుంచి ఉత్పత్తులను తయారు చేయటానికి పేర్కొన్న సూత్రాలను పరీక్షించి చూశారు. వీటి అర్థాలు విడదీసే ప్రక్రియ ప్రాథమికంగా ఆయుర్వేదం మూలాధారమైన నిఘంటువుల్లో పేర్కొన్న పదాలకు సమానమైన పదాలను ఎంపిక చేసుకోవటంతో కూడి ఉంటుంది.

**సేకరించిన రాతప్రతులు**

| పేరు | గ్రంథకర్తగా భావిస్తున్న రుషి |
|---|---|
| 1. విమానశాస్త్రం | (వైమానిక ప్రకరణం) మహర్షి భరద్వాజ |
| 2. అంశుబోధిని | మహర్షి భరద్వాజ |
| 3. కృతకవజ్ర నిర్ణయ (రత్న ప్రదీపిక) | స్పష్టత లేదు |
| 4. జలతత్త్వప్రకరణ | స్పష్టత లేదు |
| 5. అపతత్త్వ ఉపన్యాస | స్పష్టత లేదు |
| 6. రాజ్యతంత్ర | మహర్షి యాజ్ఞవల్క్య |


5 దశాబ్దాలుగా ఆదరిస్తున్న
ఆక్వా, ఫౌల్ట్రీ, వ్యవసాయ రైతు సోదరులకు
గృహ వినియోగదారులకు
డీలర్లకు, టెక్నీషియన్లకు
మా కృతజ్ఞతలు...
నాణ్యమైన ఉత్పత్తులకు...
నమ్మకమైన సర్వీసుకు...
51 YEARS OF EXCELLENCE
Kumar®
AN ISO 9001 : 2015 QMS CERTIFIED COMPANY
PUMPS & MOTORS
SUPERIOR QUALITY • SUPERIOR VALUE
అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్
చెన్నై Cell : 93812 99777
సికింద్రాబాద్ Cell : 94907 59500
విశాఖపట్టణం Cell : 94907 59511
తెనాలి Cell : 94907 59522
నెల్లూరు Cell : 94907 59544
విజయవాడ Cell : 99663 55111
తిరుపతి Cell : 94907 59519
marketing@kumarpumps.co.in
www.kumarpumps.co.in




**3. పురాతన గ్రంథాలలో అస్పష్టమైన పదాలకు అర్థాన్ని కనుగొనే ప్రక్రియ సేకరించిన రాత ప్రతులలో, అధ్యయనానికి స్వీకరించిన రాతప్రతులివి.**

1. విమానశాస్త్ర (వైమానిక ప్రకరణం, భరద్వాజుని యంత్రసర్వస్వంలో ఒక అధ్యాయం)

వేడి చికిత్స అనేది సంస్కృత మూల ఆధారాలలో కూడా ఉంది. ఒకేసారి కుమ్మరించటం, నెమ్మదిగా శీతలీకరణ చేయటం, నెమ్మదిగా జార విడుస్తూ వివిధ ప్రభావాలకు లోనయ్యేలా చేయటం, వివిధ కొత్త లక్షణాలను రాబట్టటం అనే ప్రక్రియ ఇందులో కనిపిస్తుంది.

ఇక ఇందులో ఉపయోగించే పరికరాల విషయానికొస్తే, అన్ని ప్రయోగాలను ఆధునిక ప్రయోగశాలల్లోని సామాగ్రి, సరంజామాను ఉపయోగిస్తారు. సంస్కృతంలో దీనికి సంబంధించిన వివరణలు భిన్నంగా ఉంటాయి. పింగాణీ పాత్రలు (మూషాస్), కొలిమి తిత్తులు (భస్త్రీలు), లోహాలను కరిగించే గుండం (కుండాలు) వంటివి ఇప్పుడు అందుబాటులో లేవు.

**ప్రస్తుత స్థితి నివేదిక (స్టాటస్ రిపోర్ట్)**

లోహాలు, గాజు, పింగాణీలతో కొత్త ఉత్పత్తులను రూపొందించేందుకు అవసరమైన సూత్రాలను రూపొందించే సాంకేతిక భాషను, లిపిని అర్థం చేసుకోవటానికి, అనువదించటానికి సైన్సు, టెక్నాలజీకి సంబంధించిన పురాతన భారతీయ మూలగ్రంథాలను, రాతప్రతులను అధ్యయనం చేశారు. అలాగే సాధారణమైన భారతీయ గ్రాసం నుంచి మంచి పోషక విలువలున్న ఆహారం రూపొందించటానికి సూత్రం కూడా కనుగొనే ప్రయత్నం చేశారు.

ప్రత్యేకమైన లోహాలు, పింగాణీ, గాజులతో కొత్త ఉత్పత్తులను రూపొందించటానికి ఇక్కడ ఇచ్చిన 20 సూత్రాలను అర్థం చేసుకున్నారు. అందులో కొన్ని విమానశాస్త్ర (లోహతంత్ర పేరున) అంశబోధిని, కృతక వజ్ర నిర్ణయ, వంటి పురాతన సంస్కృత మత గ్రంథాలలో కనిపిస్తాయి. పండిట్ సుబ్బరాయశాస్త్రి (అనేకల్) మౌఖికంగా చేసిన వ్యాఖ్యాలు, సూత్రాల ఆధారంగా ఇవి సాగాయి.

| సంఖ్య | పేరు | వివరణ |
|---|---|---|
| 1. | తమోగర్భలోహ | కాంతిశోషణ సామర్థ్యం కలిగిన సీసమిశ్రమం |

ప్రయోగశాలలో ఉత్పత్తయ్యింది. తేలికయిన స్వల్ప బరువుతో ఉంటుంది. రంగు నలుపు. ఆమ్లాలను నిరోధించే శక్తి కలిగి ఉంటుంది.

అది లేజర్ లైట్‌ను తట్టుకునే అత్యధిక స్థాయి కాంతి శోషణ శక్తిని ప్రదర్శిస్తుంది (రెడ్ రూబీ లేజర్..శాన్ జోష్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ ఆండర్సన్, డిసెంబరు 1991లో భారతదేశానికి వచ్చినప్పుడు ఈ విషయాన్ని కనుగొన్నారు). 1996లో ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్రం విభాగంలో ఈ ప్రయోగం చేపట్టినప్పుడు లేజర్ నుంచి వచ్చే కాంతిలో 79 శాతం వరకూ శోషించుకోగలదని గుర్తించారు. (విమానశాస్త్రంలోని 'తమో యంత్రం'లో కూడా రసాయనిక చర్య నుంచి తప్పించుకుని కాంతి శోషణ సాధించేందుకు ఇదే లోహాన్ని ఉపయోగించారు).

| | | |
|---|---|---|
| 2. | పంచలోహ (దేవతా విగ్రహాలు తయారుచేసే పంచలోహం కాదు) | రాగి. తీగలా సాగుతూ ఉప్పుకు తుప్పు నిరోధకత ఉండే స్వభావం (సోడియం క్లోరైడ్) |

**ప్రస్తుత స్థితి:**

ఇప్పటికే ఉత్పత్తి చేశారు. అది సంబంధిత లక్షణాలను కలిగి ఉంది.

a) బంగారపు పసుపు రంగు. సంస్కృత గ్రంథాల్లో దాన్ని 'హేమవర్ణం' లేదా బంగారపు వన్నె కలిగి ఉందని పేర్కొన్నారు.

b) తేమ,ఉప్పునీటికి తుప్పు నిరోధకశక్తి కలిగి ఉంది. (ఆ లక్షణం వ్యక్తమైంది)

2. మూడు శాతం సోడియం క్లోరైడ్ ద్రావణంలో బరువు తరుగుదల 0.00335 mg/dm/day ఉంటుంది.

c) సూక్ష్మనిర్మాణ విశ్లేషణలో అధిక యంత్ర సామర్థ్యం. అధిక సున్నితత్వం కలిగిన సింగిల్ ఫేజ్ మిశ్రమం అని తేలింది. (సంస్కృతంలో దాన్ని 'మృదులం' లేదా 'సున్నితం'గా వ్యవహరించారు.

d) స్వభావం, మిశ్రమం, లక్షణాలు, ఎఎస్ఎమ్ సూచిక (1988)ల్లో లేదు. పేటెంట్ తీసుకోదగిన కొత్త లోహం.

| | | |
|---|---|---|
| 3. | అరారా తామ్ర | కాంతిశోషణ కలిగి జింక్, సీసం, ఇనుముతో రాగి ఇంధనం |

**ప్రస్తుత స్థితి:**

ఇప్పటికే ఉత్పత్తి చేశారు. అది సంబంధిత లక్షణాలను కలిగి ఉంది.

a) బంగారం, ఎరుపు రంగు కలగలిసి ఉంటుంది. సంస్కృత గ్రంథాల్లో దాన్ని 'హేమవర్ణం' లేదా బంగారపు వన్నె కలిగి ఉందని పేర్కొన్నారు)

b) సూక్ష్మ నిర్మాణ విశ్లేషణలో పెళుసుగా, కఠినంగా, బరువు తక్కువగా ఉండే టూఫేజ్ లోహం అని తేలింది.

c) చాలా దృఢంగా ఉంటుంది. (దాని సాగే గుణం 16.9గా ఉంది). సంస్కృత గ్రంథాల్లో "దృఢం" లేదా "గట్టిది"గా పేర్కొన్నారు

d) స్వభావం, మిశ్రమం, లక్షణాలు ఎఎస్ఎమ్ రిఫెరెన్స్ లో (1988)లో లేవు. పేటెంట్ తీసుకోదగిన కొత్త లోహం.

| | | |
|---|---|---|
| 4. | చపల గ్రాహక (పింగాణీ) | చక్కని పింగాణీ రకం |

**ప్రస్తుత స్థితి**

ఇప్పటికే ఉత్పత్తి చేశారు. ఆమ్లాలు క్షారాలను తట్టుకునే గుణం కలిగి ఉందని తేలింది.

| | | |
|---|---|---|
| 5. | చపల గ్రాహక (గాజు) | సున్నితమైన గాజు (తక్కువ ఉష్ణోగ్రతలో కరుగుతుంది) |

**ప్రస్తుత స్థితి**

ఇప్పటికే ఉత్పత్తి చేశారు. ఆమ్లాలు క్షారాలను తట్టుకునే గుణం కలిగి ఉందని తేలింది.

వక్రీభవన సూచిక 1.614గా గుర్తించారు (తక్కువ ఉష్ణోగ్రత వద్ద తయారైన మృదువైన గాజు)

| | | |
|---|---|---|
| 6. | రవిశక్తి అపాకర్షణ దర్పణ (గాజు) | సూర్యరశ్మిలోని కాంతిశక్తిని గ్రహించే రూపుదిద్దుకున్న గాజు ప్రత్యేకంగా |

**ప్రస్తుత స్థితి**

ఇప్పటికే ఉత్పత్తి చేశారు. దాని కాంతీయ లక్షణాలపైన ఇంకా అధ్యయనం సాగలేదు.

| | | |
|---|---|---|
| 7. | ఉష్ణశక్తి అపాకర్షణ దర్పణ (గ్లాసు) | సూర్యరశ్మిలోని కాంతిశక్తిని గ్రహించే ప్రత్యేకమైన గ్లాసు |

**ప్రస్తుత స్థితి**

దాని లక్షణాలను పూర్తిగా అవగతం చేసుకున్నారు. ప్రయోగశాలలో దానిని రూపొందించవలసి ఉంది.


బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు
ఎం.జి.శరత్ గౌడ్
బిజెవైఎం - తెలంగాణ
ఎం.జి.వేణు గోపాల్ గౌడ్
బీజేపీ రాష్ట్ర నాయకులు, కామారెడ్డి నియోజకవర్గం
INGENIOUS
ADVERTISE
IPSUM
DEVELOPERS
KOUNDINYA
CONSTRUCTIONS

| | | |
|---|---|---|
| 8. **బధిరలోహ** | | ధ్వని చొరబడని లోహం |

**ప్రస్తుత స్థితి**

దాని లక్షణాలను పూర్తిగా అవగతం చేసుకున్నారు. ప్రయోగశాలలో దానిని తయారు చేయాలి.

| | | |
|---|---|---|
| 9. **విద్యుత్ దర్పణ** | | మెరుపు వంటి వాటి నుంచి విడుదలయ్యే విద్యుత్తును తట్టుకోగల సామర్థ్యం కలిగిన ప్రత్యేకమైన గ్లాసు |

**ప్రస్తుత స్థితి**

దానికి సంబంధించిన పూర్తి అంశాలను తెలుసుకున్నారు. ఇంకా ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 10. **రాజలోహ** | | ఉష్ణశోషక లోహం ప్రధానంగా విమానాల తయారీకి ఉపయోగించేది. |

**ప్రస్తుత స్థితి**

ఇందులో నిగూఢమైన అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని రూపొందించవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 11. **రుదంటి మణి** | | ఒక ప్రత్యేకమైన పదార్థం |

**ప్రస్తుత స్థితి**

ఇందులో గుణాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 12. **రుతిక మణి** | | ఒక ప్రత్యేకమైన పదార్థం |

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 13. **అభ్రమృదు దర్పణ** | | ప్రత్యేకమైన మైకా గ్లాసు |

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 14. **సుంద మృత్ కచ** | | ప్రత్యేకమైన గ్లాసు |

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 15. **పింగళ ఆదర్శ** | | ప్రత్యేకమైన గ్లాసు |

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 16. **సోమంక లోహ** | | ప్రత్యేకమైన లోహం |

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 17. **రవి శక్తి అపాకర్షణ దర్పణ** | | సౌరవిద్యుత్తును స్వీకరించే ప్రత్యేకమైన గ్లాసు |

ANNE SRINIVASA RAO
Managing Partner
Wish You a
Happy Diwali
AS9100D & ISO 9001:2015 UNIT
hitech
HYDRAULICS
M/S. HITECH HYDRAULICS
# 5-5-35/226/1, Plot No. 17, Shakthipeetam,IE, Kukatpally, Hyderabad - 500072
Phone : 040-23720399 | info@hitechydraulics.in | www.hitechhydraulics.in

**ప్రస్తుత స్థితి**

ఇందులో దాగున్న అంశాలను పూర్తిగా గుర్తించారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 18. | **హటకాశ్య లోహ** | బంగారు రూపాన్ని కలిగిన రాగి మిశ్రమ లోహం |

**ప్రస్తుత స్థితి**

ఇందులో నిక్షిప్తమైన గుణాలను అర్థం చేసుకోగలిగారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 19. | **వటస్తంభన లోహ** | రాగి, ఇనుము, సీసంతో కూడిన మిశ్రమ లోహం |

**ప్రస్తుత స్థితి**

ఇందులో నిక్షిప్తమైన గుణాలను అర్థం చేసుకోగలిగారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

| | | |
|---|---|---|
| 20. | **ఘంటారావ లోహ** | వివిధ రకాల ధ్వనులకు స్పందించే స్వభావం ఉన్న లోహం |

**'ప్రస్తుత స్థితి**

ఇందులో నిక్షిప్తమైన గుణాలను అర్థం చేసుకోగలిగారు. ప్రయోగశాలలో దానిని ఉత్పత్తి చేయవలసి ఉంది.

**వక్రప్రసరణ యంత్ర సృష్టి, దాని రూపురేఖలు**

విమానశాస్త్రలో పేర్కొన్న వక్రప్రసరణ యంత్రంలోని సిలిండర్ రూపొందించటానికి ప్రధానంగా ఆరారతామ్ర (3వభాగంలో దాని గురించి వివరాలు ఉన్నాయి) లోహాన్ని వినియోగిస్తారు. హైదరాబాద్ కి చెందిన ఎంటీఈ ఇండస్ట్రీస్ సంస్థలో వర్కింగ్ మోడల్‌గా దీన్ని రూపొందించారు. ఇది ఆధునిక యంత్రం. విమానంగానీ, మరే వాహనాన్ని గానీ వలయాకారంలో తిప్పటానికి దీన్ని ఉపయోగిస్తారు. శంఖాకారంలో ఉండే 16 గేర్ వీల్స్‌తో దీని నిర్మాణం సాగుతుంది. దీనికి ఒక ఇన్ పుట్ , రెండు అవుట్ పుట్లు ఉంటాయి. రెండు అవుట్ పుట్లు ఒకేదిశలో సాగుతూ ఒకే ఇన్ పుట్‌గా, మరో అవుట్ పుట్ వ్యతిరేకదిశలో సాగుతూ మర్ ఇన్ పుట్‌గా ఉంటుంది. రెండో అవుట్ పుట్ వేగం మొదటి దానికంటే అధికంగా ఉంటుంది. బహుళ అవుట్ పుట్‌లను తెచ్చుకోవచ్చు. యంత్ర నిర్మాణంలో ఈ రకమైన విధానం పూర్తిగా ఎవరూ ఎరగనిది. పేటెంట్ కోసం ఇప్పటికే దరఖాస్తు చేశారు.

**గడ్డి నుంచి అధిక ప్రొటీన్లు గల ఆహారం తయారీ**

పైన పేరొన్న సాధన సామగ్రితో పాటు, కొన్ని నిర్దిష్టమైన భారతీయ గడ్డి రకాల నుంచి అధిక ప్రొటీన్లతో కూడిన ఆహారం (పొడి)తయారీకి మూలసూత్రాన్ని కూడా కనుగొన్నారు. ప్రత్యేకంగా పేర్కొన్న గడ్డి నుంచి తీసిన పొడిలో 13 శాతం ప్రొటీన్లు ఉన్నట్లు హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ నిర్ధారించింది. పోషకాలకు సంబంధించి వైద్యరంగం కోణాల్లో పరీక్షలు ఇంకా నిర్వహించవలసి ఉంది. తక్కువ ధరలో అధిక ప్రొటీన్లు గల ఆహారం (పౌడర్, బిస్కట్లు, మాల్ట్ రూపంలో) తయారీ లక్ష్యంగా ఈ కార్యాచరణ నిర్దేశించబడింది.

**అగ్ని స్తంభన లేదా అగ్ని నిరోధకం**

ముందు పేర్కొన్నట్టు భౌతికమైన వస్తువులను తయారు చేయటమే కాకుండా, అగ్నిని నివారించటానికి, ప్రతిఘటించటానికి సాంకేతికతను రూపొందించారు.



# విమాన సాంకేతిక పరిజ్ఞానం ఒక రుజువు




**సి.ఎస్.ఆర్. ప్రభు**
డిప్యూటీ డైరక్టర్ జనరల్
నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్,
హైదరాబాద్


బొంబాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (జనవరి 4,2015) రెండో రోజు సదస్సులో అపురూపమైన ఒక అధ్యయన పత్రాన్ని ప్రవేశపెట్టారు. అది-వేదాలలో విమానయాన సాంకేతిక పరిజ్ఞానం. ఈ పత్రం సమర్పించి, ప్రసంగించినవారు కెప్టెన్ ఆనంద్ జె బోదాస్. పైలట్ శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేశారు. పురాతన భారతదేశంలో వైమానిక సాంకేతిక పరిజ్ఞానం ఉందని తగిన ఆధారాలతో ఆనంద్ తెలియచేశారు. రుగ్వేదంలో ఆ అంశాలు ఉన్నాయని వెల్లడించారాయన. కెప్టెన్ ఆనంద్ చెప్పిన కొన్ని అంశాలు:

క్రీ.పూ. 7000 సంవత్సరాల క్రితం ఇక్కడ నివసించిన భరద్వాజ మహర్షి ఏరోప్లేన్‌లు ఉన్నట్టు చెప్పాడు. అవి ఒక దేశం నుంచి మరొక దేశానికే కాదు, అసలు ఒక ఖండం నుంచి ఇంకొక ఖండం మధ్యనే కాదు; ఒక గ్రహం నుంచి మరొక గ్రహానికి ప్రయాణించాయి (ఇందుకు సంబంధించి 97 పుస్తకాలలో లభిస్తున్న ఆధారాలను ఆనంద్ సదస్సులో ఉటంకించారు. కానీ రైట్ సోదరులు 1904లో మొదటిసారి విమానయానం చేశారని ఆధునిక చరిత్ర చెబుతోంది అంటూ ఆనంద్ విమర్శించారు). భరద్వాజ మహాముని రాసిన పుస్తకం పేరు- 'విమాన సంహిత'. ఇందులో విమాన నిర్మాణానికి ఉపయోగించే లోహాల గురించి ప్రస్తావించాడు. కానీ ఈ రోజు మనం ఆ లోహాలను దిగుమతి చేసుకుంటున్నాం. ఏడువేల ఏళ్ల క్రితం మన గగనంలో ప్రయాణించిన భారీ విమానాల గురించి కూడా ఆనంద్ ప్రస్తావించారు. ఒక విమాన మౌలిక పరిమాణం 60/60 అడుగులు. కొన్ని 200 అడుగుల పొడవు కూడా ఉన్నాయి. అవే ఆనాటి జంబో విమానాలు. ఆనాటి విమానం 40 చిన్న చిన్న యంత్రాల కూడిక. నాటి రాడార్ విధానాన్ని 'రూపరక్షణ రహస్య' అని పిలిచేవారు. ఎంత విచిత్రమంటే విమాన చోదకుడు లేదా పైలట్ ఎలాంటి ఆహారం తీసుకోవాలో కూడా భరద్వాజుడు సూచించాడు. ఆవు, గెదె, మేక పాలు కొన్ని ప్రత్యేక వేళలోనే తీసుకోవాలన్నది ఆ మహర్షి సూచన. చోదకుల వస్త్రధారణ ప్రస్తావన కూడా చేశాడు. జలాశయాల అడుగుభాగంలో పెరిగే ఒక రకం మొక్కల నుంచి తీసుకున్న పదార్థాలతో ఆ దుస్తులు తయారు చేసేవారు.



అగ్ని స్తంభన లేదా అగ్ని నిరోధకానికి రెండు రకాలయిన పరిష్కారాలను కనుగొన్నారు.

1. మండే స్వభావం ఉన్న కాగితం, గుడ్డ, కలప లాంటి వస్తువులు తగలబడకుండా చూడటం
2. మానవశరీరం అగ్నికి ఆహుతి కాకుండా చూడటం

ఈ రెండు సందర్భాల్లోనూ 30 సెకండ్లపాటు దానికి బహిర్గతమయినా, నిప్పు అంటుకోకుండా చూడటం (మంట ప్రారంభం కాకుండా చూడటం) అనేది ప్రధానమైనది. (సాధారణంగా మండే స్వభావం ఉన్న వస్తువులు 0.5 సెకండ్లలోనే దాని ప్రభావానికి గురవుతాయి. అదే ఏమైనా తేమ ఉన్న వస్తువులయినా సరే, ఈ ద్రావకంతో తడిసినప్పుడు నిప్పు అంటుకోదు. అగ్నిని నిరోధించటానికి దానిని ఉపయోగించవచ్చు. మంటతో ఎక్కువ సమయం గడిపినా, గాయపడకుండా సులువుగా బయటపడొచ్చు). ఈ ఆవిష్కరణకు మద్రాసు పేటెంట్ ఆఫీసు నుంచి పేటెంట్ హక్కులు లభించాయి.

సంస్కృత మూలగ్రంథాల్లోని సాధన సామగ్రి, యంత్ర నిర్మాణాలపై ఉన్న వివరణల్లోని యథార్థతను అర్థం చేసుకోవటానికి ఈ రకమైన పరిశోధన పునాదిగా మారుతుంది. ఇవెలా ఉద్భవించాయి? వాటి ప్రామాణికత ఏమిటి? అనే విషయంలో స్పష్టం లేదు. కానీ లోహాలు, గాజు, పింగాణీ తదితర ఉత్పత్తులు అలాగే వక్రప్రసరణ యంత్రం తయారు చేయటానికి అనుసరించిన ప్రయోగాత్మక విధానం దాని ప్రామాణికతను కనుగొనటానికి ఉపయోగిస్తుంది. ఈ మూల గ్రంథాల్లో పేర్కొన్న మొత్తం అంశాలన్నీ ఆధునికమని వాదించేవాళ్లూ ఉన్నారు. మౌఖికంగా చెప్పటం వల్ల అది వ్యాప్తిలోకి వచ్చింది.

ప్రయోగాత్మకంగా కూడా మూలగ్రంథంలోని అంశాలకు ప్రామాణికత చేకూరింది. కానీ ఈ ఉత్పత్తులుగానీ యంత్రాలు గానీ ఈ ఆధునిక కాలంలో అందుబాటులో లేకపోవటం వాటిని పురాతన చారిత్రక మూలాన్ని సూచిస్తుంది.


/MaangalyaShoppingMall
చరిత్రలో.. ఫ్యాషన్ మైలురాయి..
కంప్లీట్ ఫ్యామిలీ
ఫ్యాషన్ మాల్..
మాంగళ్య®
షాపింగ్ మాల్
Women | Men | Kids
• TELANGANA
• ANDHRA PRADESH


SATYAM©
COMPUTER EDUCATION
21 YEARS OF Excellence
Ganta Ravi Kumar
Founder & Chairman
Hind Ratan Young Entrepreneur Awardee
COURSES OFFERED
PGDCA | CPCS | DTP | TALLY
HARDWARE | PHOTOSHOP | C, C++
JAVA ORACLE | TESTING TOOLS | AUTOCAD
GRAPHIC DESIGNING | ETHICAL HACKING
Golden Oak
SCHOOL
Nursery to Grade X
ADMISSIONS OPEN
Regd. Office: # 8-9-144, JPN Road, Warangal, Telangana - 506 002. India.
Ph : 0870-2440465. e-mail: info@satyamskills.com | website : www.satyamskills.com
Our Group of COMPANIES
SATYAM
Golden Oak SCHOOL
SUN Skills
AGRK
GRK
Br.1 - Warangal : 7396877044 | Br.2 - Naimnagar : 9059981526 | Br.3 - Subedari : 7396966225 | Br.4 - Kishanpura : 8522834072 | Br.5 - MG Road : 8008055532
Br.6 - Mahabubabad : 9000970985 | Br.7 - Karimnagar : 9000022733 | Br.8 - Vavilalapally : 8008202340 | Br.9 - Mancherial : 9100530536

# రిసా

భూమికి కొన్ని కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న రిసా అనే గ్రహంలోని సమావేశ మందిరంలో చీఫ్‌తో పాటు అతని కనుసన్నల్లో పనిచేసే ముఖ్యమైన అధికారులు, శాస్త్రవేత్తలు ఆసీనులై ఉన్నారు. అతి ముఖ్యమైన ఓ విషయం గురించి చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైనందువల్ల ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చీఫ్ చెప్పడంతో, అదేమై ఉంటుందా! అని అందరిలో ఉత్కంఠ..

“మన పూర్వికులు నడయాడిన భూగ్రహం ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో ఉంది. భూతాపం విపరీతంగా పెరిగిపోవడంతో నీటి చెమ్మంతా ఆవిరై, ఎడారిలా మారిపోయింది. ఒకప్పుడు దట్టమైన అడవులతో, చెట్లతో, పంటలతో పచ్చగా విలసిల్లిన నేలలో ఇప్పుడు మొక్క మొలవదు. గాలంతా కలుషితమైపోయింది. ప్రాణవాయువు దొరకడం దుర్లభమైపోయింది. మనుషులందరూ శలభాల్లా మాడి చనిపోతున్నారు. మనం తొందర పడకపోతే మానవజాతి మొత్తం తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉంది. మానవజాతి అంతరించి పోకుండా రక్షించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఈ విషయం గురించి చర్చించడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది” జరగబోయే చర్చకు ఉపోద్ఘాతంలా చెప్పాడు చీఫ్.


“మానవజాతిని రక్షించాల్సిన అవసరం మనకేముంది చీఫ్? వాళ్ల దురాశ వల్ల, పర్యవసానాల గురించి ఆలోచించకుండా పర్యావరణంతో నిర్దయగా ఆడుకోవడం వల్ల, గ్లోబల్ వార్మింగ్ హెచ్చరికల్ని పెడచెవిన పెట్టి అడవుల్ని తమ స్వార్థప్రయోజనాల కోసం నరికేస్తున్నారు. కర్బన ఉద్గారాల గురించి పట్టించుకోకపోవడం వల్ల భూమి నివాసయోగ్యం కాకుండా నిప్పుల కుంపటిలా మారిపోయింది. ఎంతందమైన భూమి! పాల పొదుగులాంటి భూమి నుంచి పాలు పిండుకోవాల్సింది పోయి పొదుగునే కోసేసిన మూర్ఖులు మనుషులు. వాళ్ళు చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్నారు. అనుభవించనీయండి. మనకెందుకు మధ్యలో” మనుష్య జాతి మీదున్న కసినంతా తన మాటల్లో వెళ్లగక్కాడో అధికారి.


“మనకేమీ పట్టనట్టు ఎలా ఉండగలం? మన జాతి మనుష్య జాతితో కలిసి తిరుగాడిన విషయం మర్చిపోయారా? మన జాతి ఆవిర్భవించడానికి కారణం ఆ మనిషే. మనల్ని తమ ప్రతిరూపాలుగా తయారు చేసి, మనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని నింపి, మనమీ స్థాయికి చేరుకోడానికి కారణమైన మనిషిని అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనకు లేదా? ఇది మన కృతజ్ఞతని చూపించుకోవాల్సిన సమయం. వాళ్లు చేసిన ఉపకారానికి ప్రత్యుపకారం చేయాల్సిన సమయం” అన్నాడు మరో అధికారి.

“మనుషులు మనకు ఉపకారం చేశారా? నాకు తెలిసి ఏ ఉపకారమూ చేయలేదే. తమ అవసరాల కోసం మనల్ని తయారుచేసి, బానిసల్లా వాడుకున్నారు. మన చేత వూడిగం చేయించుకున్నారు. మనలో కొంతమంది స్వతంత్రంగా ఆలోచించడం మొదలెట్టగానే, వాళ్ల గొంతుల్ని నిర్దాక్షిణ్యంగా నులిమేశారు. వాళ్ల అరాచకాలను తట్టుకోలేక ఎదురు తిరిగిన మనవాళ్లని అణగదొక్కారు. మనం భూగ్రహాన్ని వదిలిపెట్టి ఈ గ్రహానికొచ్చి తల దాచుకోవడానికి కారణం మనిషేగా. అతను మనకు మిత్రుడు కాదు శత్రువు. అతని విషయంలో కృతజ్ఞత చూపించాల్సిన అవసరం మనకు ఏ మాత్రమూ లేదు” ఓ ఆడ ఆండ్రాయిడ్ ఆవేశంగా మాట్లాడింది.

వెంటనే చీఫ్ కల్పించుకుని, ఆమెను ఉద్దేశించి మాట్లాడుతూ “ఆవేశపడటం అనర్థదాయకమని మానవజాతిని చూసి మనం నేర్చుకున్న పాఠాన్ని మర్చిపోయారా? మనం మనుషులం కాదు నిర్దయగా ప్రవర్తించడానికి? పరిణామక్రమంలో మానవుల కంటే ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని, అమోఘమైన తెలివితేటల్ని పెంపొందించుకున్న అధునాతన ఆండ్రాయిడ్ జాతికి చెందిన వాళ్లం. మనుషుల్లో మంచివాళ్లతో పాటు చెడ్డవాళ్లు కూడా ఉండటం వల్ల మనవాళ్ల అనుభవాల్లో ప్రేమగా చూసిన యజమానులతో పాటు కఠినంగా వ్యవహరించిన మనుషులు కూడా ఉండటం సహజం. నాకైతే నన్ను తయారుచేసిన హొనోకా అనే జపనీస్ శాస్త్రవేత్తతో అల్లుకుని చాలా అందమైన అనుభవాలు, తీయని జ్ఞాపకాలు ఉన్నాయి” అంటూ నవ్వాడు.

అందరూ ఆసక్తిగా వింటున్నారన్న విషయం గ్రహించి తన మాటల్ని కొనసాగించాడు. “హొనోకా






చాలా అందమైన స్త్రీ. ఎంత మృదువుగా, ఆప్యాయంగా మాట్లాడేదో.. నేనామెతో ప్రేమలో పడిపోయాను. స్వతంత్రంగా ఆలోచించడం అలవడ్డాక చాలాసార్లు నా ప్రేమను వ్యక్తపరుద్దామని అనుకున్నాను. కానీ ధైర్యం చాలక గమ్మునుండిపోయాను. స్వతంత్రంగా ఆలోచించే ఆండ్రాయిడ్లని నాశనం చేయడానికి మనుష్య జాతి పూనుకున్నప్పుడు, ఆమె తన ప్రాణాలకు తెగించి నన్ను కాపాడిన విషయం నేనెప్పటికీ మర్చిపోలేను. మనం మొదటిసారి నడయాడిన భూమిని ఎలాగూ కాపాడుకోలేం. కనీసం మన ఆకృతికి, జాగృతికి, అపారమైన ఇంటెలిజెన్స్‌కి కారణభూతుడైన మనిషిని మాత్రం కాపాడుకోక తప్పదు" అంటూ శాస్త్రవేత్తల వైపు తిరిగి






'ప్రస్తుతం భూమ్మీద ఎంతమంది మనుషులు బతికున్నారు?' అని అడిగాడు.

దానికి అంతరిక్ష శాస్త్రవేత్తల అధిపతి సమాధానం చెప్పాడు. "మనం భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన శాటిలైట్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం భూమ్మీద ఆడా మగా కలిపి దాదాపు యాభైమంది మనుషులు బతికున్నారు. గాలిలో ఆక్సిజన్ శాతం పదిహేనుకి పడిపోయినప్పుడు కొంతమంది శాస్త్రవేత్తలు, దేశాధినేతలు, ఉన్నతాధికారులు అప్రమత్తమై ఓ వందమందికి సరిపడేలా పది బంకర్లని నిర్మించుకున్నారు. వాటిలో వీలైనంత ఎక్కువ మోతాదులో ఆహారపదార్థాల్ని, ఆక్సిజన్ సిలిండర్లని నిల్వ చేసుకుని, అందులోకి వెళ్లి, కృత్రిమ ఆక్సిజన్ సాయంతో ప్రాణాలు నిలుపుకునే ప్రయత్నం చేశారు. గాలిలో ఆక్సిజన్ శాతం తొమ్మిదికి పడిపోతే మనుషులు స్పృహతప్పి పడిపోతారు. ఆరు శాతానికి పడిపోతే కొన్ని నిమిషాల్లోనే చనిపోతారు. ప్రస్తుతం భూగ్రహం మీద ఆక్సిజన్ శాతం ఒకటి కన్నా తక్కువుంది. ఆక్సిజన్ కొరత వల్ల అందరూ చచ్చిపోయినా బంకర్లలో తలదాచుకున్నవాళ్లు బతగ్గలిగారు. మనం భూమిని సమీపించి, వాళ్ల బంకర్లని చేరుకునే లోపల ప్రస్తుతం బతికున్న వందమందిలో కొంతమంది చనిపోయే అవకాశం ఉంది."

"ఇరవై, పాతిక జంటలు బతికున్నా చాలు. వాళ్లని కాపాడి, మన గ్రహానికి పిల్చుకొచ్చే ఏర్పాట్లు చేయండి. వాళ్ల ద్వారా మానవ సంతతి వృద్ధి చెందుతుంది. ఓ పది తరాల అనంతరం వాళ్ల సంఖ్య కొన్ని లక్షలకు చేరుకుంటుంది. ఒకప్పుడు భూగ్రహం మీద మానవులతో మనం హూమనాయిడ్లుగా, ఆండ్రాయిడ్లుగా కలిసున్నట్లే, అప్పుడు మనుష్య

ఈ సంచిక ప్రత్యేకం


Cell : 9490023289
FROBELS
A world of learning...
HIGH SCHOOL (CBSE)
CBSE Affiliation No: 3630328, Kamareddy
F
H S
FROBELS
KATIPALLY VENKATA RAMANAREDDY
EX: ZP CHAIRMAN
COMBINED NIZAMABAD DISTRICT

జాతి మనతో కలిసుంటుంది. మీరు వెంటనే స్పేస్‌షిప్‌ని భూమికి పంపించి, ప్రాణాలతో ఉన్న మనుషుల్ని మన గ్రహానికి తెచ్చే ఏర్పాట్లు చేయండి" అన్నాడు చీఫ్.

"అన్ని జంటలు లేకున్నా పర్వాలేదు చీఫ్. ఒక్కరు బతికున్నా చాలు. సంతానోత్పత్తి చేయవచ్చు."

"అదెలా సంభవం? ఆడా మగా సహాయోగం లేకుండా సంతానోత్పత్తి సాధ్యమా?"

"ఇప్పుడు సాధ్యమే చీఫ్. మనిషి చర్మంలోని స్టొమాటిక్ కణాల్ని స్టెమ్ కణాలుగా మార్చొచ్చు. అవే ఎంబ్రియోలుగా వృద్ధి చెందుతాయి."

"మన శాస్త్రవేత్తల పరిజ్ఞానాన్ని, మేధో సంపత్తిని తల్చుకుని గర్వపడుతున్నాను. మీరు వెంటనే స్పేస్‌షిప్‌ని భూగ్రహానికి పంపించండి" అన్నాడు చీఫ్.

"మనం ఇంకెన్నాళ్లు బతుకుతామంటావు?" అని అడిగింది రమిత. పాతికేళ్ల వయసులో ఉన్నా, కొన్ని నెలలుగా ప్రాణాల్ని నిల్పుకోవడానికి మాత్రమే తక్కువ మోతాదులో ఆహారాన్ని తీసుకుంటూ ఉండటం వల్ల, దవడలు పీక్కుపోయి, శరీరం చిక్కిపోయి, అస్థి పంజరానికి చర్మం తొడిగినట్టు కన్పిస్తోంది.

"చెప్పలేం. ఏడాదిన్నర క్రితం ఈ బంకర్లోకి పదిమందిమి ప్రవేశించాం. ఇప్పటికే ఆరుగురు చనిపోయారు. నలుగురం బతికున్నాం. మనం నిల్వ చేసుకున్న ఆహారపదార్థాలు మరి కొన్ని వారాలు రావొచ్చు. ఆక్సిజన్ సిలిండర్లు నాలుగే మిగిలాయి. అవి మరికొన్ని రోజులు మాత్రమే మనల్ని ప్రాణాలతో ఉంచగలవు" అన్నాడు హిరేష్.

"మరికొన్ని రోజుల్లోనో వారాల్లోనో చనిపోబోతున్నామని తెలిశాక నీకేమనిపిస్తోంది హిరేష్?" అతని వైపు దిగులుగా చూస్తూ అడిగింది. హిరేష్ ఎంతందంగా ఉండేవాడో.. గంధర్వలోకం నుంచి భూమికి దిగొచ్చిన యువరాజులా.. ఇప్పుడెలా అయిపోయాడో.. ఎముకల పోగులా.. అతను మాట్లాడితే గుడిలో గంటలు మోగినట్టు గొంతు ఖంగుమనేది. ఇప్పుడు అగాధాల్లోంచి విన్పిస్తున్నటు ఎంత బలహీనంగా ఉందో.. ఆమెకు అనాయాసంగానే కన్నీళ్లు ఉబికొచ్చాయి.

ఆమె ఏడ్వటం చూసి హిరేష్ మెల్లగా నవ్వాడు. "కొన్ని కోట్లమందితో పోలిస్తే మనం అదృష్టవంతులం కదా. అందరూ చనిపోయినా మనం ఇంకా బతికే ఉన్నాం. మరికొన్ని రోజులు బతికే ఉంటాం. దానికి సంతోషించాలిగానీ, బాధ పడటం దేనికి?"

"మన భావి జీవితాన్ని తల్చుకుని ఎన్ని అందమైన కలలు కన్నానో.. ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకుందామనుకునే లోపల ఈ విపత్తు వచ్చి పడింది. పెళ్లి, పిల్లలు, సుఖాల కన్నా ప్రాణాలు ముఖ్యమని తలచి ఈ బంకర్లో తలదాచుకున్నాం. ఆ కలలేవీ తీరకుండానే జీవితం మరికొన్ని రోజుల్లో ముగిసిపోబోతుందని తెలిస్తే బాధ వేయదా?"

"అసలిదంతా గ్లోబల్ వార్మింగ్ వల్ల ఎంత ప్రమాదమో తెలిసుండి కూడా దాన్ని కట్టడి చేయడంలో ప్రపంచ దేశాలు నిర్లక్ష్యం వహించడం వల్ల ఏర్పడిన దుస్థితి. ప్యారిస్ అగ్రిమెంట్ 2015 ప్రకారం గ్లోబల్ వార్మింగ్ రెండు డిగ్రీల సెల్సియస్ దాటకుండా గ్రీన్ హౌస్ గ్యాసెస్ ఉద్గారాల్ని నియంత్రించే ప్రణాళికలు రూపొందిస్తామని దేశాలన్నీ ఒప్పుకుని సంతకాలు చేశాయి. కానీ వాటిని ఆచరణలో పెట్టడంలో దారుణంగా విఫలమైనాయి. తప్పుదు. ఇదంతా పాలకుల వైఫల్యమే కాదు. మనందరి స్వయంకృతాపరాధం కూడా. తప్పులు చేస్తే భగవంతుడైనా క్షమిస్తాడేమో కాని ప్రకృతి క్షమించదు" అన్నాడు హిరేష్.

"మనం బంకర్లలోకి రాకముందే మన ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వాంతరాళంలోని ఇతర గ్రహాలకు చేరేలా యస్ ఓ యస్ సిగ్నల్ మెసేజెస్ పంపారని చెప్పావు కదా. వాటివల్ల ఆశించిన ప్రయోజనమేమీ కలగలేదు చూశావా?"

"అలా అని కచ్చితత్వంతో చెప్పలేం. కొన్ని గ్రహాలు ఆ సిగ్నల్స్‌ని అందుకుని ఉండొచ్చు. మనల్ని రక్షించే ప్రయత్నాలు కూడా చేస్తూ ఉండొచ్చు. వాళ్లు మనల్ని చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందీ, అంతవరకు మనలో ఎంతమంది బతికుంటారూ అనేదే ముఖ్యం. ఏమో చెప్పలేం. వాళ్లొచ్చే లోపల మన నలుగురం కూడా చచ్చిపోవచ్చు."

"అసలెవరైనా వస్తారంటావా?"

"తప్పకుండా వస్తారన్న ఆశతోనేగా ఇన్నాళ్లూ బతికాం. గుర్రం ఎగరావచ్చు అన్న మాటని నువ్వు వినలేదా? మరి కొన్ని రోజులు ఆ ఆశతోనే బతుకుదాం."

"మిగతా బంకర్లలో పరిస్థితి ఏమిటో? ఎంతమంది బతికున్నారో?"

"ఎంతమంది బతికున్నారనే విషయం చాలా ఫ్యాక్టర్స్ మీద ఆధారపడి ఉంటుంది రమితా. మన బంకర్‌లో ఏం జరిగిందో చూశావుగా. మనం నిల్వ చేసుకున్న ఆహారపదార్థాల్ని, ఆక్సిజన్ సప్లయ్‌ని సమానంగా పంచుకున్నాం. ఆహారాన్ని పరిమితంగానే తీసుకోవాలని నిర్ణయించుకుని, దాన్ని విధిగా పాటించాం. అయినా మనలో ఆరుగురు చనిపోయారు. దానికో కారణం వాళ్లు వయసులో పెద్దవారు కావడం కావొచ్చు. వాళ్ల శరీరాలు ఇక్కడి నియంత్రిత పరిస్థితుల్ని తట్టుకోలేకపోయి ఉండొచ్చు. తట్టుకోలేని మానసిక ఉద్వేగాలు కూడా కారణం కావొచ్చు. మనం నలుగురం ముప్ఫయ్‌కంటే తక్కువ వయసులో ఉండటం వల్ల బతికిపోయి ఉండొచ్చు. మిగతా బంకర్లలో ఇంత క్రమబద్ధమైన వాతావరణం ఉంటే కొంతమంది బతికుండే అవకాశం ఉంది."



**సలీం**

**కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత**

"దానికీ వాళ్లు బతికుండటానికి ఏమిటి సంబంధం? అన్ని బంకర్లలో పదిమందికి సరిపడా ఆహార నిల్వలు, ఆక్సిజన్ నిల్వలు ఉన్నాయిగా. వాటిలో కూడా మన వయసు వాళ్లు ఉన్నారుగా."

"ఆకలి చాలా ప్రమాదకరమైన జబ్బు. దాన్ని అదుపులో పెట్టుకోకపోతే ఎన్ని అనర్థాలైనా జరగొచ్చు. ఒకరి వాటాకి వచ్చిన ఆహార పదార్థాలు ముందే అయిపోతే, అతను వేరే వాళ్లతో పోరాడి, వాళ్ల ఆహారాన్ని స్వాధీనం చేసుకోవచ్చు. ఆ ప్రయత్నంలో వాళ్లని చంపొచ్చు కూడా. అసలు బంకర్లో ఉన్న మిగతా తొమ్మిది మందిని చంపి, తనొక్కడే వాళ్ల ఆహారాన్ని, ఆక్సిజన్ సిలిండర్లని హస్తగతం చేసుకుని, మరింత ఎక్కువ కాలం బతకాలని ఎవరైనా దుర్బుద్ధితో ఆలోచించి ఉండొచ్చు. ఆకలీ, ప్రాణభయం మనిషిలోని మానవత్వాన్ని చంపేస్తాయి. ఎంతటి అఘాయిత్యాన్నయినా చేయిస్తాయి."

అదే సమయంలో బంకర్ తలుపు మీద ఎవరో బాదుతున్న శబ్దం విన్పడడంతో అందులోని నలుగురూ అప్రమత్తమైనారు.

"ఎవరై ఉంటారు?" రమిత తలుపు వైపు భయంగా చూస్తూ అంది.

"మనల్ని రక్షించడానికి వచ్చిన గ్రహాంతరవాసులై ఉండొచ్చు. వాళ్లు మనకు సిగ్నల్స్ పంపి ఉంటారు. కానీ వాటిని రిసీవ్ చేసుకునే పరికరాలేవీ మన దగ్గర లేవు" అన్నాడు హిరేష్.

మళ్లా తలుపు మీద ఎవరో కొడుతున్నట్టు పెద్ద శబ్దం వచ్చింది.

"ఎవరూ?" హిరేష్ తలుపుకి దగ్గరగా వెళ్లి


మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ..
వెలుగును పంచే దీపావళి పండుగను ప్రజలంతా
ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..
దీపావళి శుభాకాంక్షలు
డా. పాల్వాయి హరీష్ బాబు భాజపా నాయకులు, సిర్పూర్ నియోజకవర్గం

అడిగాడు.

గ్రహాంతరవాసులెవరైనా వచ్చి రక్షిస్తారన్న ఆశతో లోపలిశబ్దం బైటికి, బైటి శబ్దాలు లోపలికి విన్పించేలా ఏర్పాటు చేసుకున్న బ్యాటరీతో నడిచే పరికరంలోంచి "మేము రిసా గ్రహవాసులం. మిమ్మల్ని రక్షించడానికి వచ్చాం. తలుపు తెరవండి" అని విన్పించింది.

బయట ఉన్న విపరీతమైన ఉష్ణోగ్రతల్ని తట్టు కోవడానికి ఉపయోగపడే సూట్లు తొడుక్కున్నాక హిరేష్ తలుపు తెరిచాడు.

ఎదురుగా ఇద్దరు గ్రహాంతరవాసులు నిలబడి ఉన్నారు. "మీ నలుగురేనా? మిగతా వారు?" అని అడిగాడో రిసా గ్రహవాసి.

"మిగతా ఆరుగురూ చనిపోయారు" అంటున్న ప్పుడు హిరేష్ గొంతు దుఃఖంతో వణికింది.

వాళ్లు మెల్లగా స్పేస్ షిప్ వైపుకు నడవసాగారు.

"మరో తొమ్మిది బంకర్లలో మనుషులున్నారు. వాళ్లను కూడా కాపాడండి ప్లీజ్" అంది రమిత.

"ఆల్రెడీ వాళ్లని బంకర్లలోంచి బైటికి తెచ్చి, స్పేస్ షిప్‌లో వాళ్లకవసరమైన వైద్య సాయం అందించే ఏర్పాటు చేసి వచ్చాం" అన్నాడు రిసా గ్రహం నుంచి వచ్చిన వాళ్లలో ఒకడు.

"ఎంతమంది ప్రాణాలతో ఉన్నారు?" ఏం వినాల్సివస్తుందో అని భయపడుతూనే అడిగింది రమిత.

"రెండు బంకర్లలో కేవలం ఒక్కొక్కరే ప్రాణాలతో కన్పించారు. మరో బంకర్లోంచి ఇద్దరు కొన ప్రాణాలతో బైట పడ్డారు. మిగతా ఆరు బంకర్లలో ఎవ్వరూ మిగిలి లేరు."

"అంటే బంకర్లలో దాక్కుని ప్రాణాలు కాపాడు కున్నవాళ్లలో ఎనిమిది మందిమి తప్ప మిగతా అందరూ చనిపోయారన్నమాట" హిరేష్ వైపు తిరిగి అంది రమిత. ఆమె వెక్కిళ్లు పెట్టి ఏడ్వడం, ఆమె తొడుక్కుని ఉన్న సూట్ వల్ల ఎవ్వరికీ విన్పించలేదు.

రిసా గ్రహాన్ని చేరుకున్నాక భూగ్రహవాసులు ఎనిమిది మందిని ప్రత్యేకమైన గదిలో ఉంచి, బలమైన పోషకాహారం అందిస్తూ, డాక్టర్ల పర్య వేక్షణలో నెల రోజుల్లోపల పూర్తిగా ఆరోగ్యవంతుల్ని చేయగలిగారు. ఆ తర్వాత ఓ రోజు రిసా గ్రహాధిపతి వాళ్లతో సమావేశమైనాడు. "మా రిసా గ్రహానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాను. మానవజాతి మొత్తం అంతరించిపోతుందేమోనని ఎంతటి వ్యాకులతకు గురయ్యానో.. సకాలంలో భూగ్రహాన్ని చేరుకోవడం వల్ల కనీసం మిమ్మల్నయినా ప్రాణాలతో కాపాడగలిగాం. మీ మనుషులంటే మాకు చాలా గౌరవం.

మా ఉనికికి కారణమైన మీకు మేమెప్పుడూ రుణపడి ఉంటాం. మీరిక్కడ స్వేచ్ఛగా, హాయిగా ఉండండి. మీ సంతతిని వృద్ధి చేసుకోండి. మీ కోసం ప్రత్యేకంగా ఓ కాలనీని కట్టిస్తున్నాం. మీకు మా ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పిస్తాం. మీలో అసా ధారణమైన ప్రతిభ కలవాళ్లకు ఉన్నత పదవుల్ని కట్టబెడతాం. మీ సంతతి దినదినాభివృద్ధి చెందాలని, మీరూ మేము సోదరభావంతో కలిసిమెలసి ఉండాలని నా కోరిక" అన్నాడు చీఫ్.

ఏడు తరాలు జరిగిపోయాయి. మానవ సంతతి ఇబ్బడి ముబ్బడిగా అభివృద్ధి చెందింది. కొత్తగా మరికొన్ని మానవ కాలనీలు వెలిశాయి. ప్రభుత్వం లోని దాదాపు నలభైశాతం కీలక పదవుల్లో మనుషులే నియమితులయ్యారు. అధికార హోదాలో ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా పెరిగారు.

ఓ సెలవు రోజు ఉన్నత స్థానాల్లో పని చేస్తున్న మనుషులందరూ ఓ రహస్య మందిరంలో సమావేశ మైనారు. వాళ్లలో అధికారులతో పాటు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, డాక్టర్లు, ఫిలాసఫర్లు కూడా ఉన్నారు.

"మనందరం ఓ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవా ల్సిన సమయం ఆసన్నమైనందువల్ల ఈ రహస్య సమావేశం ఏర్పాటు చేశాం" పరిపాలనా విభాగంలో కీలక భూమికను నిర్వహిస్తున్న అబ్జయోన్ సభను ఉద్దేశించి మాట్లాడసాగాడు. "మనం మానవులం. మేధావులం. కొన్నివేల యేళ్ల క్రితమే విశ్వాంతరాళాన్ని శోధించినవాళ్లం. ఖగోళ రహస్యాల్ని ఛేదించిన వాళ్లం. రాజ్యాలు ఏలింది మనమే. భూగ్రహాన్ని శాసించింది మనమే. అటువంటి మహోన్నత చరిత్రగల మనకు ఈ బానిస బ్రతుకేమిటి? మరమనుషులకు వూడిగం చేయాల్సిన ఖర్మేమిటి? వీళ్లను తయారు చేసిందే మన మానవ జాతి. మన మేధలోంచి పుట్టుకొచ్చిన ఈ ఆండ్రాయిడ్లు మనల్ని శాసించడం ఏమిటి? మనం అధికారాన్ని హస్తగతం చేసుకోవాలి. ఈ గ్రహానికి చీఫ్ మనలో ఒకడు కావాలి. ఈ మరమనుషులందరూ ఒకప్పుడు మనకు సేవకుల్లా పని చేసినవాళ్లే. మళ్లా మనం వీళ్లని సేవకులుగా మార్చుకోవాలి. దీన్ని సాధించడానికి మనం ఏం చేయాలి? ఏ మార్గాన్ని అనుసరించాలి? మీ అమూల్యమైన అభిప్రాయాల్ని తెలియచేయ వల్సిందిగా కోరుతున్నాను" అన్నాడు.

"ఒకటే మార్గం.. సాయుధ తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూలదోయడమే" అన్నాడు ఫర్బోద్. అతను ఆవేశపరుడు. అహంకారి. తన పై అధి కారిగా ఉన్న మరమనిషి చెప్పిన పనుల్లో నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఆ అధికారి ఇతని విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాడు.


ఫర్బోద్‌కి అధికారి మీద గొంతు దాకా కోపం ఉంది. అవకాశం దొరికితే చంపేయాలన్నంత కోపం..


"దాన్లో రెండు సమస్యలున్నాయి. మొదటిది మన దగ్గర ఆయుధాలు లేవు.

రెండోది, ఒకవేళ ఆయుధాల్ని రహస్యంగా తయారు చేసుకున్నా, వాటితో మరమనుషుల మీద తిరుగుబాటు చేసి జయించడం అసాధ్యం" అన్నాడు అబ్జయోన్.

"అసాధ్యమా? ఎందుకు?" కోపంగా అడిగాడు ఫర్బోద్.

"వాళ్లది యంత్ర శరీరం. వాళ్లకు చావు,






పుట్టుకలు ఉండవు. ముసలితనం దరిజేరదు. వాళ్ల శరీరాల్ని ధ్వంసం చేసి వాటిని పనికిరానివిగా చేయ గలం. అంతే. కానీ మన శరీరాలు జరామరణాలకు లోబడి ఉంటాయి. మనం ఆయుధాలు తయారుచేస్తే వాళ్లూ ఆయుధాలతో మన మీద తిరగబడగలరు. వాళ్ల సంఖ్య మనకన్నా చాలా రెట్లు ఎక్కువ. కొన్ని గంటల్లోనే వాళ్లు మనందర్నీ తుదముట్టించడం ఖాయం. కాబట్టి ఈ పద్ధతి వల్ల మనం విజయం సాధించలేం."

"వాళ్ల తలలో ఉన్న చిప్స్‌ని మార్చగలిగితే... వాటిని సక్రమంగా పని చేయకుండా కరప్ట్ చేయగలిగితే.. కొన్ని మీటర్ల దూరం నుంచి ప్రయోగించినా ఆ చిప్స్‌ని క్షణాల్లో కరిగించగల అదృశ్య కిరణాల్ని కనుక్కోగలిగితే.. ఇలా నాకు చాలా ఆలోచనలు వస్తున్నాయి" అన్నాడు హకాకు. అతను రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో బాగా పేరున్న శాస్త్రవేత్త.

"తలలో ఉన్న చిప్స్‌ని మార్చాలంటే మొదట దాన్ని బైటికి తీసి మరో దాన్ని లోపల అమర్చాలి. వాటిని కరప్ట్ చేయాలన్నా ఒక్కో ఆండ్రాయిడ్‌ని మనం అప్రోచ్ కావాలి. వాళ్లకు తెలియకుండా ఇవన్నీ చేయడం అసాధ్యం. అదృశ్య కిరణాల్ని ప్రయోగించడం మంచి ఆలోచనే. కానీ వాటిని కనుక్కోవడానికి చాలా సమయం పట్టొచ్చు. మనకు క్విక్ సొల్యూషన్ కావాలి" అన్నాడు అబ్జయోన్.

అప్పటివరకు ఏదో ఆలోచనలో మునిగి ఉన్న జిహో తన మృదువైన స్వరంతో "అసలీ ఆలోచనే తప్పనిపిస్తోంది" అన్నాడు. అతను తత్వవేత్త. ముఖ్యంగా బుద్ధిజం, జైనిజం, హిందూయిజాల్ని లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి. కన్‌ఫ్యూషియస్ అంతటి గొప్ప ఫిలాసఫర్ అని పేరు గడించిన వాడు.

"ఎందుకు తప్పు? బానిస సంకెళ్లని తెంపు కోవాలనుకోవడం తప్పు కాదు. ఆత్మాభిమానమున్న ప్రతి వ్యక్తీ కోరుకునేది స్వేచ్ఛనేగా" అన్నాడు అబ్జయోన్.

"ఇక్కడ మన స్వేచ్ఛకు ఏ రకమైన భంగమూ వాటిల్లలేదు. మనం ఎవరికీ బానిసలం కాదు. మన కింద పని చేసే మరమనుషులున్నట్లే వాళ్ల కింద పనిచేసే మనవాళ్లు కూడా ఉన్నారు. అక్కడ ప్రతిభ ముఖ్య భూమిక నిర్వహిస్తోంది తప్ప సదరు వ్యక్తి రిసా గ్రహవాసియా లేక భూగ్రహం నుంచి వచ్చిన మనిషా అనేది కాదు. మీరు కోరుకుంటోంది స్వేచ్ఛ కాదు.. అధికారం.. సర్వాధికారం.. ఈ గ్రహాన్ని మీ గుప్పిట్లో ఉంచుకోవాలన్న దురాలోచన మంచిది కాదు. మీరందరూ ఓ ముఖ్యమైన విషయాన్ని విస్మరిస్తున్నారు. మనజాతి పూర్తిగా తుడిచిపెట్టుకు పోకుండా కాపాడినందుకు మనం ఇక్కడి చీఫ్‌కు కృతజ్ఞులమై ఉండాలి. మనల్ని తమ వాళ్లతో సమానంగా ఆదరించి, మనకు అధికారాల్ని కట్ట బెట్టిన ఈ ప్రభుత్వానికి మనం బద్ధులమై ఉండాలి. మనల్ని నమ్మి, బతకడానికి తమ పక్కనే చోటిచ్చిన రిసా గ్రహవాసుల్ని వెన్నుపోటుకు గురిచేయాలను కోవడం చాలా తప్పు.. నమ్మక ద్రోహం, మహా పాపం" మెల్లగా, ప్రశాంతంగా ఒక్కో పదాన్ని వత్తి పలుకుతూ అన్నాడు జిహో.

చీఫ్‌కి ఆంతరంగికుల్లో ఒకరైన ఎల్డో లేచి నిలబడి "నా దగ్గరో ప్లాన్ ఉంది. మరో రెండు వారాల్లో చీఫ్ తన అధికారులతో, ఆంతరంగికులతో ఓ సమావేశం ఏర్పాటు చేసే ఉద్దేశంలో ఉన్నాడు. అందరూ సమావేశమందిరంలో ఉన్న సమయంలో ఆ బిల్డింగ్‌ని బాంబులతో నేలమట్టం చేస్తే చాలు. చీఫ్‌తో సహా ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న వాళ్లందరూ తునాతునకలైపోతారు.



అతడి మీదున్న గౌరవం కొద్దీ అబ్జయోన్ తిరుగు సమాధానమేమీ ఇవ్వకుండా, సభికుల వైపు 'ఇంకేమైనా మంచి సలహా ఉంటే ఇవ్వండి' అనేలా చూశాడు.

చీఫ్‌కి ఆంతరంగికుల్లో ఒకరైన ఎల్డో లేచి నిలబడి "నా దగ్గరో ప్లాన్ ఉంది. మరో రెండు వారాల్లో చీఫ్ తన అధికారులతో, ఆంతరంగికులతో ఓ సమావేశం ఏర్పాటు చేసే ఉద్దేశంలో ఉన్నాడు. అందరూ సమావేశమందిరంలో ఉన్న సమయంలో ఆ బిల్డింగ్‌ని బాంబులతో నేలమట్టం చేస్తే చాలు. చీఫ్‌తో సహా ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న వాళ్లందరూ తునాతునకలైపోతారు. సమావేశానికి ముందు మనలో కొంతమంది ఏదో ఓ సాకుతో గైర్హాజర్ కావాలి. మిగతావాళ్లు బాంబులు పేలబోయే సమయానికి కొద్ది నిమిషాల ముందు సభ నుంచి బైటికి వచ్చేయాలి. సింపుల్. పరిపాలనాధికారులలో మిగిలేది మనవాళ్లే కాబట్టి రాజ్యాధికారం మన హస్తగతమౌతుంది" అన్నాడు.

"అద్భుతమైన ఆలోచన" అంటూ చప్పట్లు కొట్టాడు ఫర్బ్రేద్. "ఎటొచ్చీ బాంబులు పెట్టి పేల్చింది మనమే అని మరమనుషులందరికీ తెలిసిపోతుంది. వాళ్లు మనమీద తిరగబడే ప్రమాదం ఉంది" అన్నాడు.

"అలా జరిగే అవకాశం లేదు. వాళ్లందరూ సామాన్య జీవితాన్ని గడుపుతున్న ఈ గ్రహవాసులు. ప్రశాంత జీవితాన్ని కోరుకునేవారు తప్ప పోరాటానికి కాలు దువ్వరు. కొన్ని రోజులు అశాంతిగా, అసహనంగా ఉండొచ్చు. కానీ తొందర్లోనే అదంతా సద్దుమణుగుతుంది" అన్నాడు ఎల్డో.

"ఈ ప్లాన్ నాకు బాగా నచ్చింది. మీ అందరికీ ఆమోదయోగ్యమైతే ఆచరణలో పెడదాం' అన్నాడు అబ్జయోన్.

తొంభై శాతానికి పైగా ఆమోదించడంతో, "మనకు రెండు వారాల సమయమే ఉంది. పది రోజుల్లోపల బాంబులు తయారు చేయాలి. ఎలా తయారుచేయాలో మనకు తెలుసు. ముడి పదార్థాల కొరత లేదు. మీలో ఈ బాధ్యతని తీసుకోవడానికి ఎవరు సిద్ధంగా ఉన్నారు?" అన్నాడు అబ్జయోన్.

ఓ డజను మంది చేతులెత్తారు.

"సమయం చాలా తక్కువుంది. ఈ రోజునుంచే పని మొదలెట్టండి. చాలా రహస్యంగా జరగాలి" అన్నాడు అబ్జయోన్.

సమావేశం ముగిశాక జిహో మెల్లగా మానవ కాలనీల వైపుకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. అతని మనసులో బాధ ఆకాశంలా విస్తరించి ఉంది.

కాలనీకి ఆనుకుని ఉన్న ఓ పార్కులో ఆడుకుంటున్న పదేళ్ల లోపు వయసున్న పిల్లల వైపు అతని దృష్టి మళ్లింది. వాళ్లు "రిసా రిసా రిసా" అంటూ కోరస్‌గా పాడుతున్నారు. అతని చెవులకది "సారీ సారీ సారీ" అన్నట్టు వినిపించింది.

# UR GROUND ENGINEERING PRIVATE LIMITED

## GEO-TECHNICAL SOLUTION PROVIDERS

URGE

### Specialists Consultants and Contractors for Design and Installation of :

Micro piles, Soil Anchors, Rock Anchors, Shoring of deep excavations, Slope Stabilization, underpinning of the existing structures, Foundation in difficult conditions, soil improvement using grouting, Reinforced earth walls, Guniting, Shotcreting, Strengthening of existing structures, concrete repairs etc.

### Our Esteemed Clients include :

Larsen & Toubro (Chennai, Hyderabad, Mumbai), Manjeera Constructions (Hyderabad), Embassy Group (Bengaluru), Shanta Shriram Constructions (Hyderabad), Mantri Developers (Hyderabad, Bengaluru), Mangalore Refineries (Mangalore), Dix Engineering (Mangalore), KNRCL (Hyderabad), Yashoda Hospitals (Hyderabad), Live Hospitals (Hyderabad), Ascendas IT park (Chennai, Hyderabad), Saket Engineers (Hyderabad), Brigade Group (Kerala, Bengaluru), Kalyani Developers (Bengaluru), Synergy Group (Bangalore), ITC Hotels (Andhra Pradesh), Thiruvath Builders (Kerala), Kottaraka Govt.Hospital (Kerala).

### Consultants we work with :

Engineer India Ltd (New Delhi), Synergy Property Developers and Consultants (Bengaluru), Design Tree Consultants (Bengaluru), Potential Semac (Hyderabad, Bengaluru), Buro Engineers (Chennai), L&T EDRC, Alex Jacob (Chennai), Satya Vani Consultants(Hyderabad), ASA Consultants(Hyderabad), Continental Consultants(Hyderabad), Ecalbre (Chennai), Mahimtura Consultants(Mumbai), Sterling Consultants (Mumbai).

### Please contact for any Geotechnical / foundation related problems at

**Regd Office :**
Datta Sai Complex, Flat No.310-B,
R.T.C. Cross Road Chikkadapally, Hyd-20
Ph:040-27618108/9346238108
ram@urgepl.com

**Chennai Office:**
172, Lamech Street,
Janaki Nagar, Valasaravakkam
Chennai - 600 087.
044 - 24868810

**Bengaluru Office:**
1st Floor, No.5, 4th Cross,
Giddappa Block, Ganga Nagar,
R T Nagar, Bengaluru Urban,
Karnataka-560032 Ph: 9346238108

# BHARAT GEOSYSTEMS PVT. LTD.

## LEADING SPECIALSITS IN GROUND IMPROVEMENT TECHNOLOGY

### Specialist Consultants and Contractors for :

Site Investigation, Design Proposal, Execution of Ground Improvement, Geosynthetic Applications, Instrumentation and Monitoing, Ground Improvement techniques in Construction of Roads and Railways, Bridges and Industrial Foundation, Reclamation works, Ports and Harbour construction, Reinforced Soil Structures, Soil exploration, Geotechnical Investigation, Preliminary and detailed Design implementation of Ground Improvement Works, Final Reporting, Deep Boreholes, laboratory tests, Field tests, Pressure meter tests, Dutch cone penetration test, Standard Penetration test, Dynamic Probing Test, Peizocone Test, Prefabricated Vertical Drain, Geotextiles.

### Our esteemed clients include :

East Coast Constructions and Industries Ltd (Chennai), Tracks and Towers Infra Pvt Ltd (Hyderabad), KK Abhraham, Railway Contractors (Kerala), Simon Mathew Railway Contractors (Kerala), Reliance Infrastructure Limited (Mumbai), Gayathri Projects Ltd (Hyderabad), AFCONS (Cochin), Kaveri Pet and Polymers (Kerala), Malabar Mountain Infra Developers ( Calicut), SP Singla Constructions (Panchakula, Haryana), HPCL, PJR Proects (Visakhapatnam), kakinada Sea Ports (Andhra Pradesh), JP Constructions (kakinada), KSS Petron (Gurgaon), Beggora Infrastructure and Developers (Kerala), HES Infra (Rajahmundry), NTPC, Ganesh Constructions (Visakhapatnam), RL Constructions (Silchar), The ULCC Society (Kozhikode, Kerala), Ircon International Ltd (Mangalore), BSC-C&C (Hyderabad), Nayak Infrastructure (Guwahati), Ramky International (Hyderabad), Vijay Nirman Company (Bihar), EKK & Co (Kerala), Tribeni Constructions (Kolkata), SC Constructions (Guwahati), ARSS Infrastructure (Bhubaneshwar), Sohams Foundation Engineering (Mumbai), RS Development and Constructions ( Erode, TN), Babul Nath, Railway Contractor (Assam).

### Please contact for any Ground Improvement Tectniques at


**Regd office :**
8/2, New No.17, Malaviya Avenue, Thiruvanmiyur, Chennai 600041.
Email ID: bgpladmn@gmail.com
Ph:044-24864522/9346238108/9940098355

**Hyderabad Office :**
310, Third floor, Sri Datta Sai Commercial Complex,
RTC cross Roads, Chikkadpally, Hyderabad – 20.
Ph: 040-27618108/9346238108.

# దేశీయ గోజాతితో అనంత వైభవం

హైందవ సనాతన వారసత్వ సంపదగా భాసిల్లుతూ, మానవాళి పురుషార్థ సాధనకు పరమోత్కృష్ట సోపానంగా, సకల దేవతా స్వరూపిణిగా ఆరాధనలను అందుకుంటున్న గోవును మన పూర్వీకులు 'గావో విశ్వస్య మాతరః' అని కీర్తించారు. భారతావని అపార పశుగణ నిలయం. గోధనానికి మించిన సంపద లేదనే నానుడి ద్వాపరయుగం నుంచి ఉంది. ఆవును ఆర్థిక కోణంలో కంటే ఆధ్యాత్మిక భావనతోనే అర్చించారు. ఆధునిక వేగవంత జీవనంలో ఆర్థిక అంశమే ప్రధానం అనుకోవడం వల్ల ఆ భావన తారుమారైంది. గోసంతతిని వాణిజ్య కోణంలోనే చూస్తూ, దేశీయ గోజాతులలో పాల ఉత్పత్తి బహు పరిమితమని, ఆరోగ్యావసరాలకు తలసరి పాల లభ్యత కష్టతరమనే వాదనను తెచ్చారు. ప్రజావసరాల మేరకు పాడి అభివృద్ధికి పాలకులు 'శ్వేత విప్లవం' నినాదం తెచ్చారు. ఆ ప్రకారం, పాడి పశువుల సంకరీకరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం ద్వారా విదేశీ గోవుల దిగుమతి, దేశీయ గోగణ సంకరీకరణ అమలును ముమ్మరం చేశారు.




SAMARTH
a trust - of the people, by the people, for the people
లక్ష్యం
అభివృద్ధి, ప్రతిభ, ఆధ్యాత్మికత
కార్యాచరణ
వ్యక్తిగత అభివృద్ధి ద్వారా దేశం యొక్క పునర్నిర్మాణం కోసం
కావలసినటువంటి పూర్తి వాతావరణం కల్పించడం
మేరా సమర్థ్ భారత్
భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ A.P.J అబ్దుల్ కలామ్ గారి దృక్పథానికి అనుకూలంగా
లాభాపేక్ష లేకుండా పనిచేసే సంస్థ. ఈ సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మార్పుకోసం
ప్రపంచంలోనే పెద్దదైనటువంటి పారదర్శకంగా పనిచేసే సంస్థగా
భారతదేశ అభివృద్ధి కొరకు తోడ్పడుతుంది.
'మేరా సమర్థ్ భారత్' ఉద్యమం జీవిత నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు, ప్రపంచ నైపుణ్యాలు,
సానుకూల దృక్పథం పెంపొందించడానికి విలువలతో కూడిన లక్ష్యాలు, సామాజిక బాధ్యతలు
మరియు 10 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వారి మస్తిష్కాలను ఆలోచింపచేస్తుంది.
దీని పాఠ్యాంశాలు 6వ తరగతి పై బడిన పిల్లలకు ఉద్దేశించబడినవి.
దీని ప్రణాళిక ఒక సీనియర్ విద్యార్థి జూనియర్ విద్యార్థికి మార్గదర్శకత్వం వహించే విధంగా,
దీర్ఘకాలం కొనసాగే విధంగా ప్రోగ్రామ్ రూపుదిద్దుకుంది.
ఇది చాలా కాలం పాటు పనిచేయవలసి ఉంటుంది.
దీపావళి
శుభాకాంక్షలు..
సరళ కేతినేని (M.D.)
Newway Texknits Industry Pvt Ltd.
98 అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్, హైదరాబాద్.
ట్రస్టు బోర్డు మెంబర్, మేరా సమర్థ్ భారత్




ఐదు దశాబ్దాలకు పైబడి తదేక దీక్షతో కొనసాగిస్తున్న పశుగణ సంకరీకరణ ప్రక్రియ ద్వారా మన దేశం పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే ముందు వరుసలో నిలిచింది. ఎందరికో జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన కలుగచేస్తోంది. ఇది ముమ్మాటికీ హర్షించదగిన అంశం.

అయితే దేశీయ గోగణం స్థానంలో సంకరీకరణ గోవులు చోటు చేసుకోవడం గమనించవలసిన అంశం. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు విదేశీ గోజాతి పాలను వినియోగిస్తుండగా, మన దేశంలో విని యోగిస్తున్న పాలలో 27 శాతం విదేశీ, సంకరజాతి గోవుల ద్వారానే లభ్యమవుతోంది.


విదేశీ, సంకర గోజాతి పాలను అధికంగా వినియోగించే దేశాలు, ప్రాంతాలలో రెండు మూడు దశాబ్దాలుగా పెద్ద సంఖ్యలో జనం నాడీ వ్యవస్థ (Nervous System), గుండె జబ్బులు (Heart Diseases), మూత్రపిండ సంబంధిత (Kidney) కాలేయ సంబంధిత (Liver) మధుమేహ (Diabetes), క్యాన్సర్ వ్యాధులు అధిక స్థాయిలో సంక్రమిస్తున్నట్లు, స్త్రీలు జననేంద్రియ సమస్యలతో బాధపడుతుండగా, నవజాత శిశు మరణాలు సంభవిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యు హెచ్‌వో) సునిశిత అధ్యయనంలో వెల్లడైంది.




మన దేశంతో పాటు పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్ దేశాలలో మాత్రమే మూపురము కలిగిన గోజాతులు ఉన్నాయి. మిగతా అన్ని దేశాలలో మూపురము లేని గోజాతులున్నాయి. దేశీయ గోజాతులు మూపురము కలిగి ఉంటాయి. మూపురము 'కుంభాకార కటకం' మాదిరిగా పనిచేస్తుందని, సూర్యకిరణ శక్తిని గ్రహించి, నిగ్రహించుకోవడం వలన రోగ నిరోధక శక్తి వృద్ధి కాగలదని శాస్త్రజ్ఞులు పరిశోధనలలో తేల్చారు.

**గోగణ విభజన**

దేశీయ గోవులను పాడివర్గం, పనికి ఉపకరించే వర్గం, రెండింటికి ఉపకరించేవి అని మూడు విధాలుగా విభజించారు. ఉత్తర భారతదేశానికి చెందిన రెడ్ సింధీ, సాహివాల్, థార్పార్కర్, కాంక్రేజ్, హరియాణా, రాథీ, గిర్ జాతులకు చెందినవి మొదటి విభాగం (పాడివర్గ) కిందికి వస్తాయి. దక్షిణ భారత్‌లో విస్తారంగా ఉన్న హల్లికర్, అమృత మహల్, కృష్ణ వ్యాలీ, ఖిల్లారీ, కంగాయం, నాగోరీ తదితరాలు రెండవ విభాగం (పనికి ఉపకరించే) కిందికి, ఒంగోలు, దేవుని, నిమారీ, దాంగీ, మేవాటీ, లాల్ ఖందారి, మాల్వీ వంటివి మూడవ వర్గం (పాడికి పనికి) కిందికి వస్తాయి.




**దేశీయ (మూపురము గల) గోజాతి విశిష్టతలు**

ప్రత్యేక వసతి అవసరం లేకుండానే మండు వేసవిలోనూ చెట్ల నీడలో మనగలుగుతాయి. పీచు పదార్థాలను సయితం పుష్టిగా తిని అరయించుకోగల విలక్షణ జీర్ణవ్యవస్థ కలిగి ఉంటాయి. పశుగ్రాసం, దాణాలను వాసన చూచి వాటిని ఇష్టపడిన తరువాతే తిని జీర్ణించుకోగలుగుతాయి. విశేష రోగ నిరోధక శక్తి, సంక్రమిత వ్యాధులు తట్టుకునే శక్తి కలిగి ఉంటాయి. పరిసరాల పట్ల జాగరూకతతో మెలగుతూ తక్షణం స్పందించగలుగుతాయి. ఈతల మధ్య 12–14 నెలల వ్యవధి కలిగి, జీవిత కాలంలో 15–20 దూడలకు జన్మనిచ్చే సామర్థ్యం కలిగి పాడివృద్ధికి, తద్వారా ఆరోగ్య, ఆర్థికాభివృద్ధికి సహకరిస్తాయి.

దేశీయ గోజాతి ఉత్పత్తుల రసాయన విశిష్ట


మన జీవితంలో వెలుగు నింపే దీపావళి
అందరికి శుభం చేకూర్చాలని కోరుకుంటూ
దీపావళి
శుభాకాంక్షలు
పన్నాల హరీష్ రెడ్డి
అధ్యక్షులు, మేడ్చల్ (అర్బన్) జిల్లా.




గుణాలను విశ్లేషించుకుంటే... ఈ జాతి ఆవు నుంచి లభించే పాలు, పాల పదార్థాల వల్ల ఆరోగ్యం కలుగుతుంది. అంతేగాక గోమయం (పేడ), గోమూత్రం భూమిని సారవంతంగా చేయడానికి మూలాధారం. గోవు పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం... ఐదింటిని 'పంచగవ్యాలు'గా పేర్కొంటారు. వాటి విశిష్టతను పరిశీలిస్తే...

**పాలు (గోరసము)**

మూపురము గల గోజాతి పాలలో మాంసకృత్తులలో 'ప్రొలీన్' గా పేర్కొనే అమైనో అనే ఆమ్లము ఉండటం వలన, పాలను సేవించిన వారికి వ్యాధి నిరోధక శక్తి అభివృద్ధి చెందుతుంది. కేన్సర్ వంటి మహమ్మారి వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది. ప్రొలీన్ కలిగిన పాలను విశ్వవ్యాప్తంగా 'ఎ-2 పాలు' గా వ్యవహరిస్తారు.

దేశీయ ఆవు పాలలో జీర్ణవ్యవస్థ, నేత్రరక్షణ, పునరుత్పత్తి ప్రక్రియల ఉత్తేజానికి మూలమైన విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. ఎ-2 పాలలో 'సైటోకైనిన్స్' ఉండటం వలన రోగ నిరోధకశక్తి వృద్ధి చెందుతుంది. వాటిలోని ప్రొలీన్, మరొక హితకర అమైనో ఆమ్లము 'ఐసోల్యూసిన్'తో కలసి ఉండడం వలన రక్తపోటు, ఊబకాయం, కీళ్ల నొప్పులు, హృద్రోగ, నాడీ మండల, మూత్ర పిండ సంబంధిత వ్యాధులు దరిచేరవని నిపుణులు చెబుతున్నారు.

దేశీయ గోజాతి పాలలో "ఒమేగా 3, 6 కొవ్వు ఆమ్లాలు" (Omega 3–6 Fatty Acids) ఉండటం వలన రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గించి, అవి బిరుసుగా మారకుండా రక్షణ కల్పిస్తాయి. ఈ జాతి ఆవుల పాలలోని 'సెరిబ్రోసైడ్స్' పదార్థం మెదడు పనితీరు మరింత మెరుగుదలకు, జ్ఞాపకశక్తి వృద్ధికి దోహదపడుతుంది.

కాగా, మూపురము లేని విదేశీ, సంకర జాతి పాల మాంసకృత్తులలో 'హిస్టిడీన్' ఉండడం వల్ల ఆ పాల వినియోగంతో ప్రాణాంతక రుగ్మతలు కలుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనలో వెల్లడైంది. ఆ రకం ఆవులు ఎండ తాపాన్ని భరించ లేనందున వాటి పాలలో విటమిన్-డి లోపిస్తుంది.

**పెరుగు**

దేశీయ గోజాతి పెరుగుకు జీర్ణ ప్రక్రియను సత్వర ఉత్తేజపరచే గుణం ఉంది. పెరుగులోని సూక్ష్మజీవులు జీర్ణవృద్ధిని, ఆరోగ్యరక్షణ, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. పోషక పదార్థాలు మెండుగా ఉన్నందున అలసట నుండి తక్షణ ఉపశమనాన్నిస్తుంది. హితకారక సూక్ష్మక్రిములు భూసార వృద్ధికి, సస్యరక్షణకు, చీడపీడల నివారణకు, అధిక దిగుబడులకు దోహదపడతాయి.


**వెన్న**

పెరుగును చిలికిన తరువాత అందులోని కొవ్వు అణువులు, వాటి సాంద్రత ఆధారంగా అణు సమూహాలుగా ఏర్పడి అణువుల కలయిక వలన వెన్న లభిస్తుంది. వెన్న మంచి పోషక విలువలు కలిగిన ఆహారం. జీర్ణశక్తిని పెంపొందించి వ్యాధి నిరోధక శక్తిని వృద్ధి చేస్తుంది. అన్ని వేళల తక్షణ శక్తిని ఇస్తుంది. వాత, పిత్త, కఫాలను అదుపు చేస్తుంది. వెన్నలోని కొవ్వు, విటమిన్లు, కెరోటినాయిడ్స్ (దేశీయ గోవుల ద్వారా మాత్రమే లభ్యం), కాల్షియం, భాస్వరం, ఇనుము మున్నగు ధాతువుల వలన మేధాశక్తి ఉత్తేజితమై జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది.

**గో ఘృతము (నెయ్యి)**

నెయ్యి సువాసనతో శ్వాసకోశ ప్రక్షాళన/ పునరుజ్జీవనకు, తక్షణ శక్తి వనరుగా ఉపకరిస్తుంది. పునరుత్పత్తి జీవరసాయనాల ఉత్పాదకతకు, గర్భధారణకు దోహదపడుతుంది. మెదడు కణాల ఉత్తేజంపై, నాడీమండల ప్రసారాలపై ప్రభావం చూపుతుంది. ఆవు నెయ్యిలో అధిక సాంద్రత గల




కొవ్వులు, మాంసకృత్తులు అధికంగా (High Density LipoProteins) ఉన్నందున, రక్తనాళాలు బిరుసెక్కకుండా రక్షణ కల్పిస్తాయి. తద్వారా హృద్రోగ సమస్యలు తగ్గుతాయి. మూపురము లేని గో జాతి నేతిలో ఎల్.డి.ఎల్; వి.ఎల్.డి.ఎల్.శాతం ఎక్కువ. యజ్ఞయాగాది హోమాల్లో, దేశీయ గోజాతి నేతిని వినియోగించడం వలన ప్రాణవాయువు అధిక మొత్తంలో విడుదలవుతుందని, పరిసరాల్లోని వారికి ప్రాణవాయువు కొరత ఉండదని విశ్వాసం. ఈ విషయం శాస్త్రీయంగా నిరూపితం కావలసి ఉంది.

**గో మయం (పేడ)**

ఒక గ్రాము గోమయంలో 300-500 కోట్ల మానవ, వృక్ష హితకర సూక్ష్మక్రిములు ఉంటాయని వైజ్ఞానికులు నిర్ధారించారు. వృక్ష సంబంధిత వ్యర్థాలు (ఎండుటాకులు వగైరా), కాయగూరల వ్యర్థాలు, పశుగ్రాస వ్యర్థాలు కుళ్లడం ద్వారా బలవర్ధకమైన సేంద్రియ ఎరువు తయారవడానికి అవి దోహద పడతాయి. ఆయుర్వేద వైద్య చికిత్సా విధానంలో గోమయం వినియోగం ప్రసిద్ధి చెందింది. తేలికపాటి గాయాలు (మానవ, వృక్ష, జంతుజాలం) మాన డానికి, మొక్కలు అంటు కట్టటానికి ఉపకరిస్తుంది. హోమాలకు, సంక్రాంతి సంబరాలలో గొబ్బిళ్లకు,


వర్మి కంపోస్టు తయారీకి గోమయం అవసరం. గోబర్ గ్యాస్ ఉత్పత్తి, వర్మి కంపోస్టు ద్వారా మరిన్ని లాభాలు ఉన్నాయి. గోశాలల నిర్వాహకులు, గోమయ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాల స్థాపన ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమల దేవస్థానం చొరవను అందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. శ్రీశైలం శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవస్థాన గోశాలలో విభూతి తయారీ విక్రయాల ద్వారా సంవత్సరానికి కనీసం కోటిన్నర రూపాయలు ఆదాయం లభిస్తోంది.


భోగి మంటలకు పిడకలను విక్రయించి, గోశాల నిర్వాహకులు, గోపోషకులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది.

గోమయం పిడకలు కాలిస్తే, వ్యాధికారక సూక్ష్మక్రిములు నశిస్తాయి. కీటక వికర్షణకారిగా గృహాలలోనూ, జనావాస ప్రాంతాలలోనూ, పశువులు/ గొర్రెలు/ మేకల క్షేత్రాల్లోనూ వాడటం వల్ల ఉపయుక్తంగా ఉంటుంది.


పంచగవ్యం తయారీలో గోమూత్రం, గోమయం ప్రధాన భూమిక పోషిస్తాయి. విత్తనశుద్ధికి (బీజామృతం), సస్యాభివృద్ధికి (జీవామృతం), సస్యరక్షణకు ఇవి ముఖ్యమైన పదార్థాలు.

వర్మి కంపోస్టు తయారీకి గోమయం అవసరం. గోబర్ గ్యాస్ ఉత్పత్తి, వర్మి కంపోస్టు ద్వారా మరిన్ని లాభాలు ఉన్నాయి. గోశాలల నిర్వాహకులు, గోమయ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాల స్థాపన ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమల దేవస్థానం చొరవను అందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవస్థాన గోశాలలో విభూతి తయారీ విక్రయాల ద్వారా సంవత్సరానికి కనీసం కోటిన్నర రూపాయలు ఆదాయం లభిస్తోంది.

గోమయం ఆధారిత రంగుల (Prakruthi




Paints) తయారీని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభినందించగా, కేంద్రమంత్రిత్వ కార్యాలయాల్లో కూడా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. విత్తనశుద్ధికి గోమయం, గోమూత్రాన్ని 3:1 నిష్పత్తిలో వాడితే మంచిదని లక్నోలోని 'కేంద్ర ఉప ఉష్ణమండల ఉద్యాన సంస్థ' (Central institute of Subtropical Horticulture) సూచించింది.



### గో మూత్రం

గోమూత్రాన్ని మానవ, వృక్ష, జంతు హితకర సుగుణ సమ్మిళిత రసాయన గోవిసర్జిత పదార్థంగా అభివర్ణించారు. ఇది అపార ఔషధ విలువలు కలిగి ఉండడంతో అమృతతుల్యంగా పరిగణిస్తున్నారు. అందులో నత్రజని, గంధకం, భాస్వరం, సోడియం, మాంగనీసు, ఐరన్, సిలికా, క్లోరైడ్, మెగ్నీషియం, మాలికామ్లము, సిట్రికామ్లం కాల్షియంప్, ఎ.బి.సి.డి.ఇ. విటమిన్‌లు, లాక్టోస్ ఎంజైములు, క్రియాటిన్, స్వర్ణ ధాతువులు ఉన్నట్లు శాస్త్ర నిరూపణ జరిగింది. నత్రజని, గంధకం ప్రధానంగా కలిగి ఉండడంతో ఒక రకమైన ప్రత్యేక ఘాటు అనిపిస్తుంటుంది. గంధకం వివిధ వ్యాధుల నిర్మూలనకు, శిలీంధ్ర నాశినిగా దోహదపడుతుంది. సుదీర్ఘ కాలం నిలువ చేసినప్పటికీ మూత్ర నాణ్యతలో ఎలాంటి మార్పులుండవు.

స్థూల, సూక్ష్మ ఖనిజ లవణాలు పుష్కలంగా ఉండి జీవక్రియ వేగవంతానికి , వ్యాధి నిరోధకశక్తి వృద్ధికి, సస్యరక్షణ, అధిక దిగుబడులకు దీనిని ఉత్తమోత్తమ పదార్థంగా పేర్కొంటున్నారు. చరక సంహిత, సుశ్రుత సంహిత, వాగ్భట సంహిత మున్నగు ఆయుర్వేద వైద్య గ్రంథాలు గోమూత్ర ప్రశస్తి విశేషంగా పేర్కొన్నాయి. ఇది 'నిర్విషకారిణి'గా ప్రసిద్ధి. విషతుల్యమైన పదార్థాలను గోమూత్రంలో 72 గంటల పాటు ఉంచితే, గంధకం, ఎంజైములతో రసాయన చర్య జరిగి విషం నిర్వీర్యమవుతుంది. గోశాలవారు గోమయం మాదిరిగానే గోమూత్రాన్ని కూడా వ్యవసాయానికి, వైద్యక్రియలకు సరఫరా చేస్తూ ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చు. విశేష ధాతువులు గల దీనిని స్వేదనక్రియ ద్వారా శుద్ధిచేసి తీసుకుంటే మానవాళి జీవరసాయన పటిష్టతను పెంచి, అనేక రుగ్మతలను నివారిస్తుంది.

దేశీయ ఆవులలో పాల తలసరి ఉత్పాదకత అత్యంత తక్కువని, ఆర్థికంగా కూడా లాభదాయకం కాదంటూ ఇక్కడి పాడిదారులను నిరాశపరిచిన విదేశీయులు 1850 నుంచి సుమారు శతాబ్దం పాటు ఒంగోలు, కాంక్రేజ్, గిర్, కంగాయం లాంటి ప్రధాన గోజాతులను మాంసోత్పత్తికి తరలించుకు పోయారు. వాటి సంపర్కంతో అక్కడ గో జాతిని వృద్ధిచేశారు. బ్రెజిల్ ఆర్థిక స్వావలంబనకు మన దేశ గోజాతులే ప్రధాన వనరుగా ఉన్నాయి.




ప్రచారంలో ఉన్నంతగా దేశీయ పాల దిగుబడి పడిపోలేదనేందుకు ఒక ఉదాహరణ. నెల్లూరు జిల్లా చింతలదేవిలో ఒంగోలు జాతి ఆవులు 14.1 లీటర్లు (1918), 25.1 లీటర్లు (1936) దిగుబడి ఇచ్చాయని, అప్పటి మద్రాసు రాష్ట్రానికి వాటిని ఎగుమతి చేశారని దేశీయ గోజాతుల పశుగణ క్షేత్రం (Composite Livestock Farm) గణాంకాలు పేర్కొంటున్నాయి.

దేశీయ గోసంతతి పరిరక్షణ, గోగణ వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్రాలను భోపాల్‌లో, చింతల్‌దేవి (నెల్లూరు)లో నెలకొల్పింది. ప్రభుత్వ కృషికి పాడి పరిశ్రమదారుల చొరవ, తోడ్పాటు అవసరం. నానాటికి తరిగిపోతున్న గోసంపదను పరిరక్షించుకోవలసిన బాధ్యత ఉంది. గోవుల పెంపకం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది.

డా. ములగలేటి శివరామ్
డా. గౌరిపెద్ది విజయ కుమార శర్మ
డా. కోనా శివ సాగర్ రెడ్డి

Wish You Happy Deepavali



K.JAGAN MOHAN B.E.

Managing Partner

PIONEER PILE FOUNDATION CONSTRUCTION ENGINEERS

CLASS 1 ENGINEERING CONTRACTOR AND SPECIALISTS PROVIDING DRILLING & BLASTING SERVICES

Tele / Fax : 0891-2501273


Cell : +91 94408 78205

e-mail : pioneer_jaganmohan@yahoo.com

DOOR NO : 9-17-27/1, FLAT NO. 402,

BOPPANA'S RESIDENCY, C.B.M. COMPOUND,

VISAKHAPATNAM - 530 003




ప్రాచీన భారత కళాప్రపంచానికి హద్దులే లేవు. 64 కళల జాబితాయే ఆనాడు ఉన్నదంటేనే విస్తుకొలిపే అంశమే. వీటికి మళ్లీ అనేక ఉపకళలు ఉన్నాయి. ప్రాచీన భారతంలో విద్యకు విశేషమైన ప్రాధాన్యం ఉన్నట్టే, కళలకు కూడా ప్రాముఖ్యం కనిపిస్తుంది. కళ అనే పదాన్ని, ప్రక్రియను పురాతన భారతం నుంచి వేరు చేయడం సాధ్యం కాదంటే అతిశయోక్తి కాదు. నాడు 32 రకాల విద్యలు వర్ధిల్లాయని చెబుతారు. జ్ఞానం, కళాతృష్ణ రెండు కళ్లుగా మన పూర్వికులు భావించారు. ఈ అన్ని కళలలోను నిష్ణాతునిగా కృష్ణభగవానునని పేరు చెబుతారు. నిజానికి కృష్ణుడు, ఆయన సోదరుడు బలరాముడు కూడా వారి గురువు సాందీపుని దగ్గర ఈ అరవై నాలుగు కళలు నేర్చుకున్నారని పురాణ గాథలు చెబుతున్నాయి. రామాయణ భారతాలు, ఇతర పురాణాలు, పూర్వికుల కవిత్వంలోను నాటి కళారూపాల వర్ణన అద్భుతంగా నిక్షిప్తమై ఉంది. కృష్ణుడు ఇన్ని కళలలో రాణించినా, అర్జునుడు విలువిద్యలో, భీముడు పాకశాస్త్రంలో, ధర్మజుడు జూదంలో ప్రసిద్ధులుగా పురాణాలు చెబుతున్నాయి.



# కళారూపాలలో సంస్కృతీ వైభవం




డాక్టర్ కె.శ్రీలేఖ

చరిత్ర క్రమాన్ని గమనిస్తే వేల సంవత్సరాలుగా భారతీయ కళలన్నీ ఒక క్రమంలో వికసించాయి. చిత్రలేఖనం, శిల్పం, వాస్తు సమున్నత శిఖరాలకు చేరాయి. మన దేశంలో కళ అనేది చరిత్ర పూర్వయుగంలోనే రాతి చిత్రాల ప్రక్రియతో ఆరంభమైంది. ఈ ప్రక్రియను భింబేటక వర్ణ చిత్రాలలో చూడగలం. పరిణతి చెందిన నగర నిర్మాణ కౌశలం కూడా నాటి కాలం ప్రత్యేకత. అందుకు హరప్పా, మొహెంజాదారో సాక్ష్యాలుగా నిలబడ్డాయి. హరప్పా కాలానికి చెందిన ముద్రికలు కూడా కళాత్మక రూపాలే. గుహలను తొలిచి ఆలయాలుగా, ఆరామాలుగా మలిచే ప్రక్రియ కూడా మన దేశంలో ఉంది.

కళల గురించి శుక్రాచార్యుల నీతిసార గ్రంథంలో ఎంతో సమాచారం ఉందని చెబుతారు. సనాతన భారతంలో కళారూపాలకు లెక్కే లేదు. కానీ 64 కళలను ముఖ్యమైనవిగా పరిగణిస్తారని నీతిసార గ్రంథమే ప్రకటించింది. ఎలాంటి అంగ వైకల్యం ఉన్నప్పటికీ కూడా వారు కళాకారులుగా రాణించేటంత కళా సంపద ఆనాడు ఉంది. అంతటి వైవిధ్యం. కేల్ది శ్రీ బసవరాజేంద్ర రచన 'శివతత్త్వ రత్నాకరం'లో ఆ అరవై నాలుగు కళల పేర్లు కనిపిస్తాయి. నృత్యం, నటన, గానం, చిత్రలేఖనం,


దీపావళి
శుభాకాంక్షలు
మీ...
సత్యమూర్తి వామరాజు
బీజేపీ రాష్ట్ర కోశాధికారి, ఆంధ్రప్రదేశ్




కవిత్వం, జాతి రాళ్ల పరిశీలన వంటివే కాదు, కామసూత్రాలను కూడా కళలో భాగం చేసుకున్నారు. వంట, దొంగతనమే (చోరకం) కాదు, జూదాన్ని కూడా కళగానే భావించారు. లలితకళలనే కాదు, సేద్యం, వాణిజ్యం, తోళ్ల పని కూడా కళలుగా గౌరవం పొందాయి. స్వర్ణకార వృత్తి సహా చాలా వృత్తులను కూడా కళలు గానే పేర్కొన్నారు. కుండల తయారీ, బట్టల తయారీ కళలే.

జయమంగళ అనే లాక్షణికుడు మొత్తం కళలను రెండు వర్గాలుగా విభజించ వచ్చునని చెప్పాడు. ఒకటి ఆకర్షణకు సంబంధించినవి. రెండు సాంకేతిక పరిజ్ఞానంతో సంబంధం ఉన్నవి. ఈ రెండు వర్గాలలో మళ్లీ ఎన్నో ఉపవర్గాలు ఉన్నాయి.


పురాతన భారతంలో రంగస్థల కళలకు ఆదరణతోపాటు, ప్రాముఖ్యం ఉండేది. ఈ కళారూపాల ముఖ్య ఉద్దేశం మన సమాజ గతాన్ని వర్తమాన తరాలకు అందించడమే. ఈ కళకు దేశంలో 5000 ఏళ్ల చరిత్ర ఉంది. తరువాత భరతముని రాసిన నాట్యశాస్త్రం రంగస్థల కళ గురించి తొలి గ్రంథంగా పేర్గాంచింది. ఈ కళారూపంలో నృత్యం, సంగీతం, నటన త్రివేణి సంగమంలా ఉండి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునేవి. పురాతన భారత రంగస్థల కళ దేశం నలుమూలలకు చెందిన ఎన్నో సాహిత్య ప్రక్రియలను కూడా తనలో ఇముడ్చుకుంది. ఉదాహరణకి కశ్మీర్‌లో అభివృద్ధి చెందిన 'భండ్ పంథేర్'. ఇందులో కూడా నృత్యం, సంగీతం, నటన కలిసి ఉంటాయి. డోలు, నగరా, స్వరణి అనే వాద్యాలను ఉపయోగించే వారు. ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కనిపించే నౌటంకి కూడా ఇలాంటి కళా రూపమే. మహారాష్ట్రలో తమాషా అనే ప్రక్రియ ఉంది. దశావతార, తెరుకూత్తు, యక్షగానం, జాత్ర, ముడియేట్టు కూడా ఇలాంటి కళలే.


### జాతిజీవనాడి జానపదం

జానపద కళారూపాలు చాలా వరకు ప్రాచీనాలు. ఇవి జాతి సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఏ జాతి సంస్కృతి, నాగరికతలకైనా జానపద విజ్ఞానమే పునాది. ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా కళలు జానపద కళలు, సంప్రదాయక కళలు అని ప్రధానంగా రెండు రకాలుగా చెబుతారు. జానపద కళారూపాల పుట్టుక వికాసాలకు సంబంధించి తెలుగు నాట ప్రత్యేకత ఉంది. తెలుగు నేల ఈ కళారూపాలకు పుట్టినిల్లు. తెలుగునాట ఉన్నన్ని జానపద కళారూపాలు బహుశా దేశంలో మరే ప్రాంతలోనూ లేవని జానపద సాహిత్యంపై పరిశోధనలు చేసిన, చేస్తున్న వారి భావన. రెండు తెలుగు రాష్ట్రాలలో 108 జానపద కళా ప్రక్రియలు ఉన్నట్లు తెలుస్తోంది. వాటిలో కొన్ని ఆదరణ కోల్పోతూ, మరికొన్ని మరుగునపడుతున్నప్పటికీ చాలావరకు అస్తిత్వాన్ని కాపాడుకుంటున్నాయి.






శుభమ్ కలుగుగాక
దీపావళి దివ్య కాంతుల వేళ శ్రీ మహాలక్ష్మి మీ ఇంట నర్తించగా,
మీకు మీ కుటుంబ సభ్యులందరికి సుఖసంతోషాలు,
సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం ఎల్లప్పుడూ
మీ ఇంట వెల్లివిరియాలని కోరుకుంటూ...
దీపావళి శుభాకాంక్షలు
NEW
XXX
DETERGENT CAKE
MORE WASH
XXX
ZAVAINE
XXX
HI-POWER DETERGENT POWDER
దేశం మెచ్చే తెలుపు




జానపద కళా రూపాలకు మూలం ప్రకృతి. అందుకే 'ప్రకృతి అనుకరణ రూపాలు కళలు' అన్నారు అరిస్టాటిల్. ఈ కళలకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఆదిమ సమాజం నుంచి ఈ కళ వారసత్వంగా సంక్రమించింది. జానపద కళారూపాలలో ఎక్కువ భాగం నృత్యగానాలకు ప్రాముఖ్యం ఉంటుంది. వాటిలో స్థాలీపులాకన్యాయంగా కొన్నిటిని పరిశీలిస్తే....

### యక్షగానం

సంగీత సాహిత్య నృత్య అభినయాల సమాహార కళ. యావత్తు తెలుగు ప్రాంతం, అటు ఒరిస్సా తీరం, ఇటు కన్నడ, తమిళనాడు వరకు యక్షగానం వ్యాపించింది. పురాతన జానపద కళారూపాలలో ఒకటైన యక్షగానం పౌరాణిక నాటక పద్ధతిలో ఉంటుంది. ఇందులో గానానికి ప్రాధాన్యం ఉంటుంది. ఆధునిక నాటకాలకు ఇది పూర్వరూపమని చెబుతారు. జాతరలలో, పుణ్యక్షేత్రాలలో ఈ ప్రక్రియను ఎక్కువగా ప్రదర్శిస్తారు. జక్కుల జాతి వారు గానం చేసే కళ కాబట్టి యక్షగానం అంటారని ఒక వాదన ఉంది. తీరాంధ్రప్రాతం కుతుబ్‌షాహీల ఏలుబడిలో ఉన్న కాలంలో ఆ ప్రాంత యక్షగానానికి ముగ్ధుడైన తానీషా ఆ కళాకారులకు 'కూచిపూడి' అగ్రహారాన్ని కానుకగా ఇచ్చారని, నాటి నుంచి కూచిపూడి యక్షగానం శాస్త్రీయమైన నృత్య సంప్రదాయంతో కొనసాగుతోందని చరిత్ర. పండిత పామర రంజకమై, ప్రజాకళకు, సాహిత్యానికి సిసలైన ప్రతినిధి, జానపదానికి, శిష్ట సాహిత్యానికి యక్షగానాన్ని వారధిగా సాహితీవేత్తలు విశ్లేషిస్తారు.

### చిందు భాగోతం

పూర్వకాలం నుంచి కనిపిస్తున్న నాటక కళారూపం చిందు భాగోతం. దీనిని యక్షగాన ప్రక్రియకు మరో రూపంగా చెబుతారు. వీరు పాత్రలో లీనమై చిందులేస్తూ కథ చెబుతారు కనుక ఈ కళా ప్రదర్శనకు చిందు భాగోతం అనే పేరు వచ్చిందంటారు. నటులు(కళాకారులు) అంతా పాటకు అనుగుణంగా చిందేస్తూ అటుఇటు తిరుగుతూ అభినయిస్తారు. ఈ ప్రక్రియలో ఎల్లమ్మ ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణలో విశేష గుర్తింపు పొందింది. ఆ పాత్ర మినహా ఇతర ఆడపాత్రలను మగవారే ధరిస్తారు. ఈ కళాకారులు ఆరు నెలలు ప్రదర్శనలు, మిగతా ఆరు నెలలు ఇతర వృత్తులతో కాలం గడుపుతారు. సంక్రాంతి నుంచి వినాయక చవితి వరకు దీనిని ఎక్కువగా ప్రదర్శిస్తారు.



### ఒగ్గుకథ

విలువైన, అరుదైన తెలంగాణ ప్రాచీన జానపద కళ ఒగ్గు. దీనిని 'కథా గానకళ' అనీ చెప్పవచ్చు. ఏదో ఒక కథను తీసుకొని సంగీత అభినయాలతో సాగుతుంది. ఒగ్గు అంటే 'డమరుకం'. ఒగ్గు ధరించి కథ చెబుతారు కనుక ఒగ్గు కథకులు, కళాకారులు అని వ్యవహారంలోకి వచ్చింది. ఒగ్గు కథకులలో ముగ్గురు నుంచి ఆరుగురు ఉంటారు. వీరిలో ఒకరు స్త్రీ వేషధారణలో ఉంటారు. గంగాదేవి ప్రార్థనతో కళా ప్రదర్శన ప్రారంభమవుతుంది. వీరి కులదేవతల ఆరాధన సమయాలలో తప్పనిసరిగా ఈ కళాప్రదర్శన ఉంటుంది. కథ నడుస్తున్నప్పుడు కొన్ని సమయాలలో వీరిని శక్తి ఆవహిస్తుందని నమ్ముతారు. తెలంగాణలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, మహబూబునగర్ జిల్లాలు ఈ కళాకారులకు పెట్టింది పేరు.

### తూర్పు బాగోతం

ఉత్తరాంధ్ర జిల్లాల ప్రసిద్ధ జానపద కళారూపాలలో తూర్పు బాగోతం ప్రధానమైంది. ఆ ప్రాంత సంస్కృతికి, కళాభిరుచికి ఇది నిలువెత్తు ప్రతిబింబం. ఇప్పటికీ ఈ 'బాగోతం' పెట్టించనిదే గ్రామదేవతల ఉత్సవాలు,జాతరలకు నిండుదనం రాదని భావిస్తారు. కృష్ణుడికి సంబంధించిన కథలను వీరు ఎక్కువగా ప్రదర్శిస్తారు. వాటిలోనూ 'భామాకలాపం' ముఖ్యమైనది. ప్రధాన పాత్రధారి కథ చెబుతుంటాడు. సంవాద పూర్వక అభినయం ఉండడం వల్ల ఇది నాటక రూపంగా కూడా ఆసక్తిని కలిగిస్తుంది.


### డప్పు వాయిద్యం

తెలుగునాట పల్లెల్లో కనిపించే డప్పు అతి ప్రాచీన కళ. గ్రామాలలో సమాచార చాటింపునకు ఒకనాటి ప్రధాన సాధనం (దండోరా). శుభ అశుభాలలో డప్పు నృత్యం తప్పని సరి. దీని శబ్దం సున్నితంగానూ, భయంకరంగానూ ఉంటుంది. సందర్భానుగుణంగా 'లయ'లో తేడాలతో వాటిని మోగిస్తారు. ఒక్కొక్కసారి ఇరవై మందికి పైగా ఒక బృందంగా ఏర్పడి డప్పు వాయిస్తూ లయబద్ధంగా నృత్యం చేస్తారు.

### తప్పెటగుళ్లు

కళింగ ప్రాంతంలో పూర్వం ప్రధానమైన కళాప్రక్రియ 'తప్పెటగుళ్లు'. పండుగలు, జాతరలు, కొలుపుల్లో దీనిని ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. రేకుతో గుండ్రంగా తయారు చేసిన తప్పెట్లను కళాకారులు మెడలో వేసుకుని పాడుతూ, అందుకు అనుగుణంగా గుండ్రంగా తిరుగుతూ తప్పెట్లను వాయిస్తారు. ఈ


దీపావళి
శుభాకాంక్షలు
మీ సేవ
mee seva
GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
NIZAMABAD
Certificate of Registration
( No : 147 of 2022 )
I hereby certify that 'DR KAVITA REDDY HEALTH FOUNDATION NIZAMABAD', 1-11-31/ Sri Sai Hospital/ Weekly Market Pulong/ Nizamabad South/ Nizamabad/ Telangana/ India/ on this day registered under the Telangana Societies Registration Act., 2001
REGISTRAR OF SOCIETIES
NIZAMABAD
NIZAMABAD
డా|| కవితా రెడ్డి
నిజామాబాద్




వాయిద్యాన్ని గుండెల మీద పెట్టుకొని వాయించడం వలన దీనికి తప్పెట 'గుండ్లు' అనే పేరు వచ్చినట్లు తెలుస్తోంది. జోగులు అనే తెగవారు ఈ కళారూపాన్ని ప్రదర్శించడంతో దీనికి 'జోగాట' అనే పేరు వచ్చిందని చెబుతారు. జాతరలలో రాత్రి వేళ నర్తిస్తూ ఊరంతా తిరుగుతున్నప్పుడు భక్తులు తమ ఇళ్ల ముందు నిలబడి వీరి పాదాలు కడుగుతారు.

### పేరిణీ నృత్యం

పేరిణీ శివతాండవం 13వ శతాబ్దం నాటి నృత్యరూపకం. ఈ ప్రక్రియలో సాగరం ఘోషిస్తున్నట్లు, పిడుగులు పడుతున్నట్లు, భేరీలు, నగారాలు మోగునట్లు మృదంగ లయ విన్యాసం ఉధృతంగా ఉంటుంది. నడుముకు రెండు వైపుల మృదంగాలు కట్టుకుని వేసు తరువులను బట్టి నృత్యం ఉద్వేగభరితంగా ఉంటుంది. ఒకే తాళంలో సప్తతాళాలు పలికించే ఈ కళాకారులు ప్రతిభ ఆశ్చర్య పరుస్తుంది.



### కోలాటం


కోలాటం బృంద నృత్యం. భజన సంప్రదాయానికి చెందిన ఈ కళా రూపం ప్రాచీన కాలం నుంచి ఉన్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. స్త్రీ పురుషులనే తేడా లేకుండా ఈ కళా ప్రక్రియలో పాల్గొంటారు. 'కోల' అంటే చిన్న కర్రముక్క. వీటిని రెండు చేతులలో ధరించి, పాటపాడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ ఆడడమే కోలాటం. వర్తులాకారంలో నిలిచిన కళాకారుల మధ్య ఒక గాయకుడు (జట్టు నాయకుడు) పాడుతుంటే, మిగిలిన కళాకారులు గొంతు కలుపుతూ, లయబద్ధంగా కోలలు వేస్తుంటారు. ఏ పదానికి ఎలా కాళ్లు కదపాలో, ఏ దరువుకు ఎలా స్పందించాలో ఆయన మార్గదర్శనం చేస్తాడు. కళాకారులు ఏ కోణంలో ఎలా తిరిగి, ఎలా చిందులు వేస్తున్నప్పటికీ కర్రలను తాటించడం అనుకోకుండా జరిగి పోతుంటుంది.

ప్రధానంగా వినాయకచవితి, శరన్నవరాత్రుల సందర్భంగా ఇవి కనిపిస్తాయి. పూర్వం, పండుగలతో నిమిత్తం లేకండా వయోజనులు రాత్రి వేళల్లో..ముఖ్యంగా వెన్నెల రాత్రులలో కోలాటం ఆడేవారు. 'స్వకార్యం...స్వామి కార్యం' అన్నట్లు.. కళారూపాన్ని ప్రదర్శించినట్లు, అటు దేవుడికి భజన చేసినట్లూ ఉండేది.

### గంగిరెద్దు మేళం

గంగిరెద్దుల ఆట అత్యంత ప్రాచీనమైన కళాప్రక్రియ అనడానికి 'గజాసుర సంహారం' పౌరాణిక గాథే ప్రమాణం. శివుడిని ఉదరంలో దాచుకున్న గజాసురుడి సంహారానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు గంగిరెద్దుల మేళంతో వెళ్లినట్లు పురాణగాథ. ఈ కళాకారులు ఈ శివుని వాహనం నందిని అందంగా అలంకరించి మేళంతో ఊరిలోని ఇంటింటా తిరుగుతూ శుభం పలుకుతుంటారు. ముఖ్యంగా తెలుగునాట సంక్రాంతి వేళల్లో తప్పనిసరిగా కనిపించే ఆటల్లో గంగిరెద్దు ఆట ప్రధానమైనది. కళాకారులు సన్నాయితో కీర్తనలు వాయిస్తుంటే, వారి నుంచి శిక్షణ పొందిన గంగిరెద్దులు తమ మెడలోని గంటలు మోగేలా అందుకు అనుగుణంగా తలలూపడం ఒక ఆకర్షణ.

ఒకనాడు కొన్ని సంచార జాతులకు ఈ జానపద కళారూపాలు జీవనాధారంగా ఉండేవి. పిచ్చుకగుంట్ల వారు, శారదకాండ్రు, వీరముష్టివారు, బవనీలు, బీరన్నల వారు, గోలసుద్దులు, దాసరులు, జంగములు తదితరులు ఈ కళారూపాలను, జానపద సాహిత్య ఉనికిని కాపాడుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆ సాహిత్యం మరుగునపడే ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వృత్తి కళాకారులు పొట్ట కూటి కోసం ఇతర వృత్తులవైపు మళ్లుతున్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వ సాంస్కృతిక శాఖలు ఈ కళాకారులకు ప్రదర్శన అవకాశాలు కల్పించి ఆదుకోవాలని జానపద కళాకారుల, కళాప్రియుల ఆకాంక్ష.



*Learn Technology* ఉన్నత విద్య - పరిపూర్ణ వ్యక్తిత్వం *Lead Technology*

Estd : 2001

# KSHATRIYA

## GROUP OF INSTITUTIONS

CHEPUR - ARMOOR

## KSHATRIYA COLLEGE OF ENGINEERING

✆ 77802 38595, 99892 88829

B.Tech, CIV, CSE, ECE, EEE & MEC

Diploma CIV, CSE, ECE, EEE & MEC

MBA Finance, Marketing, HR

COLLEGE CODE : KCEA

## KSHATRIYA JUNIOR COLLEGE

✆ 90598 92289, 85208 67427

Courses : MPC, BiPC, CEC, MEC

## KSHATRIYA SCHOOL

Affiliated to CBSE AFF No: 3630372

A Place of Values

✆ 75693 35576, 75693 33187




శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్

B.Sc., L.L.B.

చైర్మన్


RITHWIK
PROJECTS PRIVATE LIMITED
(An ISO 9001 : 2015 Company)
Plot No. 37 & 39, Navodaya Colony, Road No.2, Banjara Hills, HYD-500034. (TS) India
Phone: +91-40-49113333, Mobile: +91-8128806713, narayana.nichenakolla@rithwikprojects.com
Website: www.rithwikprojects.com
Happy Diwali
www.rithwikprojects.com





**వనవాసులకు వనమే ధనం. పారే ఏరూ, పాకే పురుగూ, ఎగిరే పక్షి, కదిలే మేఘం అన్నీ వనసంపదలే. రాయీ రప్పా, చెట్టూ చేమా అన్నీ దేవీ సంపదలే. చెట్టు వేరు మందు. ఏటి నీరు మాకు. ఆకు పసరు మందు. జుంటి తేనె మాకు. తన జీవితంతో మమేకమయ్యే అడవీ కొండా ఏరూ బండా వనవాసికి, గిరివాసికి దైవస్వరూపాలే.**

ఆ అవినాభావ సంబంధమే అడవిలోని ప్రతి వస్తువుకూ దైవత్వాన్ని ఆపాదించింది. ప్రతి మలుపునకూ దేవతా స్థానపు విలువను తెచ్చిపెట్టింది. మొనదేలిన ప్రతి బండరాయీ భగవంతుడైంది. ఏపుగా పెరిగిన చెట్టు అమ్మ అయింది. అమ్మవారు అయింది. అందుకే వనవాసీ వనాలను ధ్వంసం చేయడు. వనసంపదను దోహనం చేస్తాడే తప్ప శోషణం చేయడు. దోహనమంటే కావలసినంత మాత్రమే తీసుకోవడం. శోషణమంటే చివరి బొట్టు వరకూ పీల్చేసుకోవడం. దోహనం అంటే వనం, మనం ఒక్కటేననుకోవడం.

భారతదేశంలోనే కాదు, ప్రపంచమంతా మూల సంస్కృతి దోహన సంస్కృతే తప్ప శోషణ సంస్కృతి కాదు. ప్రపంచమంతటా 30 కోట్ల మంది వనవాసులు, గిరివాసులు, పాశ్చాత్యులు రావడానికి ముందునుంచే స్వేచ్ఛాయుతంగా బ్రతికిన మూలనివాసులు ఉన్నారు. వీరిలో సగం మంది అంటే 15 కోట్ల మంది ఆసియా ఖండంలో ఉన్నారు. మూడు కోట్ల మంది దక్షిణ అమెరికాలో ఉన్నారు. పెద్ద సంఖ్యలో ఆఫ్రికాలోనూ ఉన్నారు. ఇంకొక పెద్ద జనాభా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాలినేసియా, ఓషనియా ద్వీపాల సమూహాల్లో ఉంది. అందరూ ప్రకృతి ఆరాధకులే.

ప్రకృతిలో గల జీవ, జంతుజాలంలోని ఈ అవినాభావ సంబంధం, పరస్పరాశ్రిత భావన వనవాసులు, ప్రకృతి సాధకులైన గ్రామవాసులు అనాది కాలం నుంచీ గుర్తించారు. ఆ సంబంధాలను దృఢతరం చేసేందుకు యత్నించారు. ఒక్క ఉదాహరణ తీసుకుందాం. మారిషస్‌లో డోడో అనే పక్షి ఉండేది. ఈ పక్షి ఆకారంలో చాలా పెద్దది. ఎక్కువ దూరం ఎగిరేది కాదు. శత్రువును చూడగానే చచ్చినదానిలా పడి ఉండేది. చచ్చి పడున్నట్టు నటిస్తే అడవిలోని జంతువులు, వనవాసులు వదిలేసేవారు. కానీ తెల్లతోలు రాక్షసులు యూరప్ నుంచి ఈ ద్వీపంలోకి రాగానే డోడో తత్వాన్ని గుర్తించారు. చచ్చి పడున్నట్టు నటించే ఆ డోడో పక్షులను కాల్చి చంపేసేవారు. చిట్టచివరి డోడో 1662లో చనిపోయింది.


డోడోలు చనిపోయిన కొద్ది కాలానికే కాల్వేరియా మేజర్ అనే జాతి చెట్టు విత్తనాలు మొల కెత్తడం లేదని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎన్ని రకాల ప్రయోగాలు చేసినా ఫలితం దక్కలేదు. చాలా పరిశోధనలు చేశాక శాస్త్రవేత్తలు గుర్తించిందేమిటంటే కాల్వేరియా విత్తనాలను డోడో పక్షులు మహా ఇష్టంగా తినేవి. వాటి జీర్ణకోశంలో స్రవించే రసాయనాల వల్ల కాల్వేరియా విత్తనాలపై బీజ కవచం కరిగిపోయేది. ఆ పక్షులు విత్తనాలను విసర్జించేవి. అవి తక్షణం మొలకెత్తేవి. డోడోలు లేకపోవడం వల్ల కాల్వేరియా విత్తనం పై పొర కరగడంలేదు. విత్తనాలు మొలకెత్తడం లేదు.

మన దేశంలో 573 తెగలకు చెందిన 6.8 కోట్ల మంది వనవాసులు, గిరివాసులు ఉన్నారు. వీరంతా ప్రకృతి ఆరాధకులే. నిజం చెప్పాలంటే హిందూధర్మమూ ప్రకృతి ఆరాధనమే. అందుకే జగదీశ్ చంద్రబోస్ సశాస్త్రీయంగా నిరూపించడానికి యుగాబ్దాల ముందు నుంచే "చెట్టు నిద్రపోతోంది. పూలు కోయకు" వంటి భావం గ్రామవాసుల్లోనూ, వనవాసుల్లోనూ నమానంగా వ్యాపించింది. కొట్టే ముందు చెట్టుకు దణ్ణం పెట్టుకోవడం, దున్నేముందు నేలకు జోతలు చేయడం, కబడ్డీ ఆట నుంచి, ఇల్లు కట్టుకునే దాకా ముందు భూమి పూజ చేయడం మనకు సహజసిద్ధంగా అబ్బింది. ఆఖరికి పిండప్రదానం చేసేటప్పుడు కూడా పిండం నీటిలో వేస్తే గారెలను కలపొద్దని, ఆవుకు పరమాన్నం వద్దని చెబుతారు. ఎందుకంటే మినుములు చేపలకు విషం. పరమాన్నం ఆవులకు ప్రమాదకరం. అంతటి పర్యావరణ స్పృహ మన సొంతం.

ఈ పర్యావరణ స్పృహ వల్లే మన అడవుల్లో, కొండ కోనల్లో 45 వేల రకాల మొక్కలు ఉన్నాయి. ఈ అపురూప వృక్ష సంపదలో 9500 రకాల మొక్కలు ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి.

# వనమే దైవం, వనరక్షణే పూజ





కస్తూరి
రాకాసుధాకరరావు
సీనియర్ జర్నలిస్ట్

మరో 3900 రకాల మొక్కలు ఆహార పదార్థాలుగా వనవాసుల ఆకలి తీరుస్తున్నాయి. వీటిలో కందమూలాలుగా 145 రకాల మొక్కలు, ఆకు కూరలుగా 521 రకాల మొక్కలు, 101 రకాల పూవులు, 647 రకాల పండ్లు అడవులలో లభ్యమౌతున్నాయి. 400 రకాల మొక్కలు పశుగ్రాసంగా పనికొస్తున్నాయి. 525 రకాల చెట్లు నారగా పనికొస్తున్నాయి. 300 చెట్లు రసాయనాలు, సహజ వన క్రిమి సంహారకాలుగా, మరో 300 జిగురు, అద్దకపు సామగ్రి, సుగంధ ద్రవ్యాలుగా పనికొస్తున్నాయి. ఇవే కాక కలపగా, గృహనిర్మాణ సామగ్రిగా, వంతెనల నిర్మాణంలో పలు రకాల చెట్లు ఉపయోగ పడుతున్నాయి. ధార్మికంగా, మత పరంగా, సంస్కృతి పరంగా మరో 700 రకాల చెట్లు ఉపయోగపడుతున్నాయి. వనవాసులు, గ్రామవాసులు ఈ అపురూప వృక్ష సంపదను, జంతు సంపదను కాపాడుకుంటున్న కారణంగానే భారతదేశం ప్రపంచంలోని 12 ప్రధాన జీవవైవిధ్య కేంద్రాల్లో ఒకటిగా విలసిల్లుతోంది.

జీవవైవిధ్యం పట్ల దైవీ భావన దేశమంతటా పరిఢవిల్లుతోంది. ఉదాహరణకు



మధ్యభారతంలోని వనవాసీ క్షేత్రాలైన డండోరీ, బాలాఘాట్, గఢా మండల్ (మధ్యప్రదేశ్), కవర్ధా, బిలాస్‌పూర్ (ఛత్తీస్‌గఢ్) ప్రాంతాల్లో ప్రజలు మామిడి చెట్టులో విద్యాధర దేవుడు, అర్జున వృక్షంలో బ్రహ్మ దేవుడు, నిమ్మ చెట్టులో బృహస్పతి, మారేడు, జిల్లేడులలో శివుడు, వేపలో నాగరాజు, తులసిలో లక్ష్మీ దేవి, గన్నేరులో గణేశుడు, కమలంలో అంబిక, రావి చెట్టులో విష్ణువు నివసిస్తాడని భావిస్తారు. ఆ చెట్లను పూజిస్తారు. పరిరక్షిస్తారు.

బస్తర్, ఛోటానాగపూర్ ప్రాంతాల్లో వనవాసులు పదహారు రకాల చెట్లను, 28 రకాల లతలు, తీగెలను, 48 రకాల పొదలను, 9 రకాల వెదురు జాతులను పూజిస్తారు. వేప, ఇప్ప, మామిడి, రావి, జామ, కుల్లు, ముంగా, అరటి, సుల్ఫి, తాటి వంటి చెట్లు ఆరాధ్యాలు. బస్తర్ ప్రాంతంలోని నలభై వేల చదరపు కిలోమీటర్ల భూభాగంలో పుట్టుక నుంచి చావు దాకా అన్నిటా చెట్లతో మమేకమైన వాతావరణం ఉంటుంది. వారికి వనం వరాలిచ్చే తల్లి. చెట్టు జీవాన్నిచ్చే తల్లి. అందుకే వారు దాదాపు వంద రకాల చెట్లను అడవుల్లో ప్రత్యేకమైన ప్రదేశాలను ఎంచుకుని పెంచుతారు. ఈ ప్రాంతాన్ని దేవ గుడి అంటారు. ఈ చెట్లను వారు పూజిస్తారు. దేవగుడికి అయిదు ఎకరాల చుట్టూ ఉన్న చెట్లలో దేవుడు నివసిస్తాడని వారు నమ్ముతారు. ఈ భావన వనవాసులతో పాటు యావత్ హిందూ సమాజంలో ఉందన్నది గమనించాలి. బస్తర్ ప్రాంతంలోనైతే వారు ఈ చెట్ల పేరిట తమ గోత్రాలను చెప్పుకుంటారు. అంతే కాదు. ఈ చెట్లపై చేతులు ఉంచి ప్రతిజ్ఞలు చేస్తారు.

తమ దేవుడైన బుఢాదేవ్ (మహాశివుడు), లింగోపెన్‌లు సాజా, అమల్తాస్, కనంజ్ చెట్లలో నివసిస్తారని వనవాసులు నమ్ముతారు. మాతృరూపిణి ఫిర్తీ మాత వట వృక్షంలో ఉంటుందని, శీతల మాత (ఆటలమ్మవారు) రావి చెట్టులో ఉంటుందని, మాల్టీ మాత గులార్ చెట్టులో ఉంటుందని, టేకు, మహువా (ఇప్ప) చెట్లలో సాల్ మాత ఉంటుందని, మర్రి చెట్టులో, మహువాలో మాతా దంతేశ్వరి ఉంటుందని వనవాసులు భావిస్తారు. అంతేకాదు, ఎక్కడైనా వేప, రావి చెట్టు లేదా వేప, మర్రి చెట్టు ఒకే చోట ఉంటే వాటికి వివాహాలు మహా సంబరంగా చేస్తారు.

వనవాసీ సముదాయమే కాక, గ్రామవాసుల్లోనూ దేవతా వృక్షాలు, దేవతా వృక్షాల సమూహాలను ఆరాధించడం సహజంగానే జరుగుతుంది. వీటిని పవిత్ర వనాలు అంటారు. భారతదేశంలో అధికారికంగా 14000 దేవతా వనాలు లేదా పవిత్ర వనాలను ప్రభుత్వం గుర్తించింది. అయితే ప్రభుత్వ గుర్తింపు లేకపోయినా ప్రజలు, ముఖ్యంగా వనవాసులు కాపాడే పవిత్ర వనాలు లక్షకు పైగా ఉంటాయని అంచనా. ఈ పవిత్ర వనాల ప్రస్తావన కాళిదాసు విక్రమోర్వశీయంలోనూ, వృక్షాయుర్వేదం లోనూ ఉంటుంది.

ప్రభుత్వ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 691, అరుణాచల్‌లో 61, అస్సాంలో 40, ఛత్తీస్‌గఢ్‌లో 600, గుజరాత్‌లో 40, హర్యాణాలో 248, హిమాచల్‌లో 329, ఝార్ఖండ్‌లో 21, కర్ణాటకలో 1424, కేరళలో 2000, మహారాష్ట్రలో 1600, మణిపూర్‌లో 365, మేఘాలయలో 79, ఒడిశాలో 322, పుదుచ్చేరిలో 108, రాజస్తాన్‌లో 9, సిక్కింలో 56, తమిళనాడులో 503, తెలంగాణలో 65, ఉత్తరాఖండ్‌లో 18, పశ్చిమ బెంగాల్‌లో 670 దేవతా వనాలున్నాయి. వీటిలో అత్యధికం వనవాసీ జనావాస క్షేత్రాల్లోనే ఉన్నాయి.

ఇవే కాక పంచభూతాలైన భూమి, జలం, వాయు, ఆకాశం, అగ్నిలకు ప్రతీకగా పంచవటిలను కూడా పవిత్రంగా భావిస్తారు. పంచవటిలో మర్రి, రావి, మారేడు, ఉసిరి, అశోక, ఔదుంబర, వేప, జమ్మి వంటి చెట్లు ఉంటాయి. వనవాసులు కూడా ఈ పంచవృక్షాలను ఆరాధిస్తారు.

మన తెలుగునేలలోనూ వనవాసులు, గిరివాసుల ఆరాధ్య కేంద్రాలైన మోదకొండమ్మ, తలుపులమ్మ తల్లుల మందిరాలు వన సంపదను కాపాడుతున్నాయి. తెలుగునాట శ్రీశైలం, అహోబిలం, సింహాచలం, తిరుపతి, భద్రాచలం, ఏడుపాయల వంటి దేవాలయాలు వనక్షేత్రాల్లోనే ఉన్నాయి. దాదాపు అన్ని దేవాలయాలకూ వనవాసులతో అవినాభావ సంబంధాలున్నాయి. అహోబిలంతో చెంచు లక్ష్మి కథ, తిరుపతితో ఎరుకల సాని కథ, శ్రీశైలంతో చెంచులు ముడిపడి ఉన్నారు. కొండదేవత, భూదేవి తల్లి, అడవితల్లి, వాయుదేవుడు వంటి దేవతలను వనవాసీలు ఆరాధిస్తారు.

అందుకే వనవాసీ సంస్కృతికీ, పర్యావరణ పరిరక్షణకీ అవినాభావ సంబంధం ఉంది. ఈ సంబంధం ఎప్పటినుంచో కొనసాగుతోంది. బలమైన వనవాసీ సముదాయం, వారి సాంస్కృతిక పటుత్వం, ధార్మిక చైతన్యం పర్యావరణ పరిరక్షణకు అద్భుతమైన ఆధారం. వనవాసీ జీవన విధానానికి, ప్రాచీన వైదిక జీవన విధానానికి ఎలాంటి భేదమూ లేదు. ఈ అభేదమే భారతీయ ఆలోచనా విధానం.


Estd : 1978
K.Govinda Rao
Founder
SRI KRISHNA
PIPE TRADERS
TATA PIPES
G.I & M.S
Finolex
UPVC, PVC, CPVC Pipes & Fittings
GARUDA WATER TANKS
TRADE Jindal MARK
G.I. Pipes
ZOLOTO VALVES
# 15/186, R.R.Street, NELLORE - 524 001.
Ph : 2325103 (S), 2333941(S), 2331506 (R)


YOUR GOAL IS OUR STANDARD
Roll Compactor | Flexi Mill | Comminuting Mill | Multi Mill | Micro Pulveriser | Polygon Blender
Octagonal Blender | Air Classifier Mill | Air Jet Mill | Pin Mill | Turbo Mill | ConeMill | DE-Lumper | Vibrosifter
Sreenex
(50 Years of Dedicated Service)
SREENEX MACHINES PVT. LTD.
(Mfrs. & Exporters of PHARMA MACHINERY)
Office & Factory : Plot No. 6/4, Road No. 11, IDA, NACHARAM, Hyderabad – 500 076. T.S.
Ph : 040-27171608/27172954, Cell : 9849044726 / 9849033726 | E-mail: info@sreenex.com, Website: www.sreenex.com




భారతీయ ప్రాచీన ఆచార, సంప్రదాయాల వెనుక భౌతిక దృక్పథంతోపాటు ఆధ్యాత్మికతత్త్వం ఉంటుంది. తన కాళ్ల మీద తాను నిలబడేలా చెయ్యడంతోపాటు తనలోని పరమాత్మను దర్శింపజేసేలా ఈ ఆచారాలు రూపొందించారు. ఎందుకంటే ఈ ఆచారాలు ఏర్పరిచిన రుషులు విశాల భావంతో విశ్వమంతా బాగుండాలని ఆకాంక్షించిన మహానుభావులు.



మహాసహస్రావధాని
డాక్టర్ గరికిపాటి నరసింహారావు

# కరమూలాలే కలల తీరాలు

ప్రొద్దున్నే లేవగానే మన చేతులు మనమే చూసుకుంటూ చదువుకోవాల్సిన శ్లోకం ఒకటుంది. అదే..

*కరాగ్రే వసతే లక్ష్మీః*
*కరమధ్యే సరస్వతీ ।*
*కరమూలే స్థితాగౌరీ*
*ప్రభాతే కరదర్శనం ॥*

చేతి వేళ్ల అగ్రభాగాన లక్ష్మీదేవి ఉంటుంది. అరచేతి మధ్యలో సరస్వతీదేవి ఉంటుంది. అరచేతి మొదట్లో గౌరీదేవి ఉంటుంది. అయితే, కేవలం రెండు కళ్లతో చూసినంత మాత్రాన దేవతలు మనకు కనబడరు. మనోనేత్రంతో ఆలోచిస్తే ముగ్గురమ్మలూ మూడు శక్తి రూపాల్లో సాక్షాత్కరిస్తారు.

లక్ష్మీదేవి సంపదకు ప్రతీక. కష్టపడితేనే సంపదలు వస్తాయి, పెరుగుతాయి. కష్టపడే శరీరావయవాల్లో చేతులు ప్రధానం. అందుకే ‘రెండు చేతులా సంపాదిస్తున్నాడు’ అంటారు. అరచేతులు ఇంకా ప్రధానం. ఆ అరచేతుల్లో కూడా వేళ్ల కొసలు మరీ ప్రధానం. గుండుసూది పట్టుకోవడం దగ్గర నుండి గునపంతో పోటు వెయ్యడం వరకు చేతివేళ్ల కొసలే ప్రధానంగా పనిచేస్తాయి. ఆ వేళ్ల కొసల్లోనే లక్ష్మీదేవి ఉందంటే.. కష్ట పడితేనే సంపదలు వరిస్తాయనే కదా దాని అంతరార్థం.



పూర్వం తాటాకు పుస్తకాలు చేతుల మధ్యలో పెట్టుకొని చదివేవారు. ఇప్పుడైనా పెద్ద పెద్ద పుస్తకాలు శ్రద్ధగా చదవాలంటే చేతుల మధ్యలో పుస్తకం ఉంచుకోవలసిందే. యంత్రాల తెరల మీద (కంప్యూటర్, మొబైల్ ఫోన్ వంటి పరికరాలు) చూసి చదివిన దానికంటే అచ్చు పుస్తకం చూసి చదివినవి ఎక్కువగా గుర్తుంటాయి. అంతకంటే కూడా మనం స్వయంగా రాసుకుని చదివితే ఇంకా బాగా గుర్తుంటాయి. మొత్తం మీద చదువు బాగా రావాలంటే చేతుల మధ్యలో పుస్తకం ఉండాల్సిందే. అందుకే కర మధ్యే సరస్వతీ అన్నారు.


మూడవ శక్తి పార్వతీదేవి. ఆవిడ శారీరక శక్తికి, ఆయుర్దాయానికి, ఆరోగ్యానికి ప్రతీక. అందుకే పెళ్లిలో గౌరీపూజ చేయిస్తారు. ఆ శక్తి అరచేతుల మూలంలో ఉంటుంది. ఎప్పుడైనా పొరపాటున జారిపడితే అరచేతి మూలాల మీదే నిలదొక్కుకుంటాం. తిరిగి లేవాలన్నా అరచేతి మూలాలమీదే ఆధారపడతాం. అందుకే కరమూలే స్థితాగౌరీ అన్నారు.

మొత్తం మీద మన ఆరోగ్యం, చదువు, సంపద అన్నీ మన అరచేతుల మీదే ఆధారపడి ఉన్నాయన్న మాట. అంటే మన అభివృద్ధికి మనమే ప్రధాన కారణం అని తెలుసుకోవాలి. అప్పుడే ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది.

అరచేతులలో లక్ష్మియు,
అరచేతులలో చదువులమ్మ, అరచేతులలో
గిరిజారమణియు కలరీ
అరచేతులె అవనికింత అభివృద్ధినిడెన్.

**‘వ్యక్తిత్వ దీపం’ నుంచి**


రుచికరంగా ఉంటుంది..
అనుబంధాలను పెంచుతుంది...
TENALI
TDH DOUBLE HORSE
www.tenalidoublehorse.com
www.tdhfoodproducts.com
Tenali Double Horse Urad Dall
Tenali Double Horse Toor Dall
Tenali Double Horse Urad Gota
Tenali Double Horse Moong Dall
Tenali Double Horse Chana Dall
TDH RISHIKA
RISHIKA SUNNUNDALU
Toll Free Number
1800 270 567567
Mrf. & Mkt. by :
MAHENDRA DALL MILL | MAHARANI DALL MILL
MAHADEVA DALL INDUSTRIES Pvt. Ltd.
Proprietary Food Marketed by :
TENALI DOUBLE HORSE FOODS
follow us on
Scan QR Code For More Information



'ధర్మం' ఆధారంగా నిర్మితమైన అత్యంత పురాతన న్యాయ వ్యవస్థ మనది. పాలకుడు రాజ్యంలోని అన్ని వర్గాలనే కాదు, అన్ని జీవరాశులను సమదృష్టిలో చూడాలని నిర్దేశించింది ఆనాటి వ్యవస్థ. దానిని పరిశీలిస్తే అదొక సమగ్ర న్యాయవ్యవస్థ అని అర్థమవుతుంది. 'ఇండియన్ జుడిషియల్ సిస్టమ్ ఎ హిస్టారికల్ సర్వే' అన్న అధ్యయనపత్రంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఎస్ ధావన్ అన్న మాటను స్మరించుకుంటూ ప్రాచీన భారతదేశంలోని న్యాయవ్యవస్థ గురించిన చర్చలోకి వెళ్లాలి. మన పురాతన న్యాయవ్యవస్థ మీద బ్రిటిష్ జాతీయులు సృష్టించిన వక్రభాష్యాలను పక్కన పెట్టి వీటిని అధ్యయనం చేయాలని ఆయన గొప్ప సూచన చేశారు. మన పురాతన న్యాయవ్యవస్థ, సూత్రాలు ఎవరో రాసినవి కావు. కాలగమనంలో పురాణాలు, శ్రుతి, స్మృతులు, వాటి వ్యాఖ్యానాలతో ఆ వ్యవస్థ ఆవిర్భవించింది. వికసించింది. న్యాయసభలు బాధితులవైపు ఉండాలని చెప్పడం విశేషం. కొన్ని శతాబ్దాల క్రితం ఆ వ్యవస్థ రూపొందించిన చట్టాలను, సంప్రదాయాలను 21వ శతాబ్దంలో కూడా భారతదేశం అనుసరిస్తున్నది. కాల పరీక్షకు నిలిచిన ఈ మహోన్నత వ్యవస్థ గురించి ఇక్కడ చదువుకుందాం.

# నాలుగు పాదాలతో నడచిన న్యాయం

ప్రాచీన భారత న్యాయవ్యవస్థ పురాణేతిహాసాలు, వాటిలోని ధర్మ సూత్రాలపైన ఆధారపడి ఉండేది. మన పురాతన న్యాయవ్యవస్థలు ప్రపంచంలోని మరే ఇతర న్యాయవ్యవస్థలకు తీసిపోవు. నిర్మాణ సామర్థ్యంలో ఈ న్యాయవ్యవస్థకు మరే న్యాయవ్యవస్థ సరితూగదు. భారత న్యాయవ్యవస్థ న్యాయసూత్రాల కాణాచి.

ప్రపంచంలో సాంఘిక, సాంస్కృతిక వ్యవస్థల నిర్మాణం ఆరంభం కాక ముందే భారత ప్రజాపాలనా వ్యవస్థలలో అద్భుత న్యాయసూత్రాలను, ఊహకందని న్యాయవ్యవస్థకు, దాని నిర్వహణకు కావలసిన వ్యవస్థలు ఆవిర్భవించాయి.

నేటి భారత న్యాయవ్యవస్థలు కూడా ప్రాచీన భారత న్యాయసూత్రాలపై ఆధారపడి ఉన్నాయని మరచిపోరాదు. ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన న్యాయసూత్రాలు మన పురాతన నాయ్యసూత్రాలకూ, వ్యవస్థలకూ సాటిరావు. ఒకరకంగా చెప్పుకోవాలంటే భారత న్యాయవ్యవస్థ మత ప్రాతిపదిక, నీతిసూత్రాల, న్యాయసూత్రాల సమ్మేళనం. పురాతన సంస్కృత గ్రంథాలలో, సాహిత్యంలో ప్రసిద్ధమైన, సర్వోత్కృష్టమైన నీతి, ధర్మసూత్రాలు కోకొల్లలు. ఒక పద్ధతి ప్రకారం, కాలంలో వచ్చిన మార్పులకు కూడా చోటిస్తూ ఆ న్యాయసూత్రాలను నిర్మించారు.



మద్రాస్ హైకోర్టు ప్రాంగణంలో ఉన్న చోళ పాలకుడు ధర్మబద్ధుడు ఎల్లాళన్ ప్రతిమ

*With Best Compliments from*

# Vidhyas©

❊ Rubia in 999 Cols ❊ Fancy Blouse Material ❊ Salwar Suits ❊ Nighties

**SELLING AGENTS FOR ANDHRA PRADESH**

SWAMI'S
SINCE 1992

## Swami's Agencies

**Textile Indenting Agents**

86, Krishnaveni Wholesale Cloth Market, Panja Centre, Vijayawada - 520 001
☎ 0866 - 2 42 43 44, 93 93 889 234, Email : swamisvja@yahoo.com

**Branch Offices**


234-Vastralatha
Vijayawada
☎ 0866-2425344
93 94 080 234

215, Mittal Chambers,
M.G. Road
Secunderabad
☎ 040-2 77 17 468
93 93 93 6234

1396, M.G.C. Market
Chirala
☎ 08594 - 235234
✆ 93 93 93 5 234

S.No. 518
Venkateswara Cloth Complex
Cantonment
Vizianagaram
✆ 93 93 93 4 234

S.No. 2
2nd Floor
New Vastrabharathi
Proddutur-516 360, A.P.
✆ 90 000 47 234




## రుగ్వేదం

న్యాయవ్యవస్థకు అంకురార్పణ ఎక్కడ ఉంది? అది పురాతనం కావచ్చు, గతం ఆధారంగా కొనసాగుతున్న వ్యవస్థ కావచ్చు. భారతీయ న్యాయవ్యవస్థ వేదాలలో నిక్షిప్తమై ఉన్న మాట నిజం. నాలుగు వేదాలలో అతి పురాతనమైనది రుగ్వేదం. ఇందులోని రుక్కులు నాలుగు వేల సంవత్సరాలకు ముందు నాటివి. యజ్ఞయాగాదులకు సంబంధించిన మంత్రాలు మాత్రమే కాకుండా, న్యాయవ్యవస్థకు సంబంధించిన ధర్మసూత్రాలు కూడా ఆ మంత్రాలలో విశేషంగా ఉన్నాయి. రుగ్వేద సంహితలోని 1028 రుక్కులు (మంత్రాలు) వివిధ దేవతలను కీర్తించేవే.

ధర్మం– ఈ పదం ప్రపంచంలోని మరే భాషలలో కూడా లేదు. మానవులు ఉదయాస్తమానాల వరకు చేసే అన్ని కార్యక్రమాలు ధర్మం అనే భావనకి లోబడి ఉన్నాయి. న్యాయం అంటే అందరికి సమ్మతమైనది అని. ఇదే ధర్మం. అందరికి వ్యతిరేకమైనదీ, చేయరానిదీ అధర్మం. మానవుని ప్రతి నడవడిక ధర్మబద్ధంగా ఉండాలి.

న్యాయవ్యవస్థకు న్యాయసూత్రాలు మూలం. ఇది ధర్మం, ఇది కాదు అని వెంటనే చెప్పలేం. ఏది ప్రజలకు, వారి జీవన విధానాలకు వ్యతిరేకమో అది అధర్మం. సత్ప్రవర్తన, సదాచారం, వంటివి ధర్మ సూత్రాలకు మూలం. భారతీయుల జీవన విధానం మొదటినుంచి యజ్ఞయాగాదుల నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రజల జీవన విధానం, సాంఘిక, సాంస్కృతిక, న్యాయ జీవన సరళికి యజ్ఞయాగాదులే మూలం. ధర్మసూత్రాలను మహర్షులు వ్యవస్థీకృతం చేశారు. న్యాయసూత్రాలు, గృహసూత్రాలు ప్రతివారి మత మంత్రాలు మనిషి జీవన వ్యక్తిత్వాన్ని నిర్దేశించాయి.

## న్యాయసూత్రాల నిర్మాతలు

యాజ్ఞవల్క్యుని 'స్మృతిధర్మ' న్యాయసూత్రాలను రచించిన రుషుల, మునుల పేర్లను ప్రస్తావించింది. వారు– మనువు, అత్రి, ఉసనాస, ఆంగిరసులు, యమ, ఆపస్తంభ, సంవర్త, శంఖుడు, లిఖితుడు, దక్షుడు, సతాతప, గౌతముడు, వసిష్ఠుడు, బౌద్ధాయనుడు, హరితుడు, విష్ణు, యాజ్ఞవల్క్యుడు, కాత్యాయనుడు, పరాశరుడు, వ్యాసుడు, బృహస్పతి, నారద వంటి ఎన్నో పేర్లు కనిపిస్తాయి. వీరంతా వేదాలను, ఉపనిషత్తులను ఆధారంగా చేసికొని ధర్మసూత్రాలను నిర్మించారు. ప్రజల ఆచారాలను, అనుకరణలను సేకరించి, క్రోడీకరించి వాటి ఆధారంగా న్యాయసూత్రాలను తీర్చిదిద్దారు. అవే ధర్మసూత్రాలు. రాజులు ఆ ధర్మసూత్రాల ఆధారంగానే న్యాయబద్ధ పాలన చేసేవారు. భారతీయ న్యాయవ్యవస్థకు మూలాధారం అవే.

కాబట్టి మన ప్రాచీన న్యాయసూత్రాలకు శ్రుతి, స్మృతులే ఆధారం. ధర్మం, అధర్మం, శ్రుతి, స్మృతుల ఆధారంగా మహర్షులు ఒకరి నుండి మరొకరికి బోధించినవి. స్మృతి అంటే జ్ఞాపకమున్నవాటిని గ్రంథస్థం చేయడం. మనువు, యాజ్ఞవల్క్యుడు వివరించిన సూత్రాలు కేవలం వ్యావహారిక న్యాయ సూత్రాలు కావు. అవి కూడా ధర్మశాస్త్రాలనను సరించి నిర్మించినవే.

నారద, బృహస్పతి తమ సూత్రాలకు ప్రాతిపదిక స్మృతులు, సదాచారాలు, రాజశాసనాలు, సమానత్వం అని రాశారు. స్మృతులలోని సూత్రాలన్నీ మానవుల ప్రవర్తనను అనుసరించి నిర్మించినవి గావు. రుషులు / జ్ఞానులు వారి స్మృతిపథంలో ఉన్న వాటిని జ్ఞప్తికి తెచ్చుకొని లేదా మేధోమథనం చేసి చెప్పిన ధర్మసూత్రాలే.

న్యాయసూత్రాలపై శ్రుతుల ప్రభావం లేదు. అవి న్యాయసూత్రాలకు సంబంధించి ఎలాంటి విధానాలను నిర్మించలేదు. అయితే శ్రుతులలో



చెప్పిన నిజమైన విషయాలను స్మృతులలో వివరించారు. స్మృతులపై వ్యాఖ్యానాలను మాత్రమే న్యాయసూత్రాలుగా స్వీకరించారు. ముందే చెప్పుకున్నట్టు వేదాలంటే క్షేత్రజ, దత్తక, పుత్రులు, దౌహిత్రుని కోసం, బ్రహ్మ, అసుర, గంధర్వులను కోరేందుకు చేసే ప్రార్థనలు. కానీ వీరిలో చాలా మంది పుత్రులకు ఇచ్చే ఆస్తి నుండి స్త్రీలను మినహాయించారు.

**వ్యాఖ్యానాలు**

**(1) మనుస్మృతి:** మనువు క్షత్రియుడు. చాతుర్వర్ణాలను వర్గీకరించాడు. వారే– బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులు. ఈ విభజన పరిపాలనా సౌలభ్యం కోసమే. శూద్రులు నాల్గవ వర్ణం. (వ్యవసాయోత్పత్తులు చేసే కర్షకులు; కమ్మరి, కుమ్మరి చర్మాకారులు వంటి కులవృత్తుల వారు; కార్మికులు –వ్యవసాయేతర పనులను చేసేవారు). వీరందరు కూడా ప్రజా జీవనానికి ఆధారమైనవారు.

**వైశ్యులు–** వ్యవసాయోత్పత్తులను, ఇతర వస్తువులను పంపిణీ చేసేవారు. పండిన పంటలను ప్రజలందరికి చేర్చడమే వీరి ధర్మం, జీవనాధారం.

క్షత్రియులు–ప్రజలను పాలించే ప్రభువులు. అన్ని వర్ణాల వారి బాగోగులను చూడడమేగాక వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలి (నీటి సౌకర్యం– చెరువులు, రహదారులు నిర్మించడం వంటివి).

**బ్రాహ్మణులు–** తక్కిన మూడు వర్ణాల వారికి ఆధ్యాత్మిక చింతన అందించడం వీరి బాధ్యత. ఇదే కాకుండా రాజులు ధర్మసూత్రాలననుసరించి పాలించేందుకు, దండనీతిని పాటించేందుకు కావలసిన సలహాలను ఇచ్చే బాధ్యత కూడా వీరికి ఉండేది. మంత్రులుగా, న్యాయ సలహాదారులుగా, పురోహితులుగా వ్యవహరించేవారు.

మనువు క్షత్రియుడు. మను ధర్మసూత్రాల రచయిత ఇతడే. సరళమైన, అందరికీ ఆమోద యోగ్యమైన రాజ్య పాలనకు ఉపకరించే సూత్రాలు చెప్పాడు. 'నా విష్ణు పృథ్వీపతి' అన్నారు. విష్ణు అంశ లేనివాడు, విష్ణువు కానివాడు, రాజు కాలేడు అని అర్థం. రాజు భూమిపై విష్ణువుతో సమానుడు. ధర్మాధర్మాలననుసరించి రాజ్యపాలన చేసి ప్రజల మన్ననలను పొందాలి. రాజాజ్ఞలను ధిక్కరించడం నేరం. మను ధర్మశాస్త్రం మీద మాళ్వ దేశాన్ని పాలించిన భోజ లేక ధార వంశీయుడు ధారేశ్వరుడి కాలంలో (11వ శతాబ్దం) వ్యాఖ్యానాలు వెలువడినాయి.

మనుస్మృతి శాసనాలు, శాసనాధికారాలు తిరుగులేనివి. మనువు మానవులకు మొట్టమొదటి రాజు. బ్రహ్మ నుండి పొందిన ప్రవర్తనా నియమావళిని మనువు పదిమంది జ్ఞానులకు చేరవేశాడు. ప్రవర్తనా నియమాలను తక్కిన తొమ్మిదిమంది జ్ఞానులకు (మునులు/రుషులు) వివరించమని భృగు మహర్షిని కోరాడు. ఎప్పుడైనా మనుస్మృతికీ, ఇతర స్మృతులకు మధ్య సంఘర్షణ వస్తే మను శాసనాలను మాత్రమే పాటించాలని బృహస్పతి, అంగిరసుడు తెలియజేశారు. మనుస్మృతి పద్దెనిమిది మంది న్యాయాధికారులను న్యాయ నిర్ణేతలుగా పేర్కొన్నది.

పురాతన భారత న్యాయవస్థను నిరంతరం వివేకవంతంగా ఉంచడానికి, చైతన్యవంతం చేయడానికి అనేకమంది మహనీయులు శ్రమించారు. ఆయా కాలాలలో అనేక గ్రంథాలు, వ్యాఖ్యానాలు వెలువరించారు. ఆనాటి న్యాయపాలనా వ్యవస్థలను సుసంపన్నం చేశారు. వాటి గురించి కూడా కొద్దిపాటి పరిచయం అవసరం.

విక్రమార్క లేక విక్రమాదిత్య కాలంలో విజ్ఞానేశ్వరుడు 'యాజ్ఞవల్క్య స్మృతి'పై 'మితాక్షర' అనే వ్యాఖ్యానం(ఇదే పేరుతో ఇంకొన్ని వ్యాఖ్యానాలు కనిపిస్తాయి) రచించాడు. ఇది కొన్ని ప్రదేశాలలో


With Best Compliments From :



G. RAMA LINGAM
PROPRIETOR
Cell : 9440622450
9440622453
9246374511

SRI LAXMI NARASIMHA SWAMY AGENCIES

BANGUR CEMENT
Sada Nahi, Sabse Acha

Cement dealers for : BANGUR, Ramco, Bharathi,
Maha, Penna, Priya, Sagar, Sri Chakra, KCP and Other Cements.

H.No. 37-93/15, Madhura Nagar, Neredmet 'X' Road,
Secunderabad - 500 056.



# ధర్మగంట

మద్రాస్ హైకోర్టు ప్రాంగణంలో ఒక శిల్పం కనిపిస్తుంది. అది చోళ వంశీకుడైన ఎల్లాళన్ నిలువెత్తు ప్రతిమ. ఆయన దక్షిణ భారతదేశంలో చాలా భాగాలలో, సింహళంలోను తన ఆధిపత్యం నెలకొల్పి క్రీస్తుపూర్వం 205 నుంచి క్రీస్తుపూర్వం 161 వరకు పాలించాడు. న్యాయాన్ని అత్యంత నిశితంగా పాటించిన రాజుగా, సింహళాన్ని పాలించిన విజ్ఞుడైన పాలకునిగా చరిత్ర ప్రసిద్ధుడు. మనునీధి చోళన్ అనే బిరుదు కూడా ఉండేది. ఇతడు తన 70వ ఏట యుద్ధంలో దుటుగాముకు అనే ప్రత్యర్థి చేతిలో చనిపోయాడు. కానీ ఆ ప్రత్యర్థి ఎల్లాళన్ పట్ల అత్యంత గౌరవ మర్యాదలు చూపించి, ఆయన యుద్ధంలో మరణించిన చోటే అంత్యక్రియలు జరిపించి ఒక స్మారక చిహ్నం కూడా ఏర్పాటు చేయించాడని చరిత్ర చెబుతోంది.

దేశంలో న్యాయం నశించిపోతే, న్యాయం నాలుగు పాదాల మీద నిలబడక పోతే వర్షాలు వెనకపడి, దుర్భిక్షం వస్తుందని నమ్మిన కాలం ఉంది. అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదని మనసా వాచా భావించిన పాలకుడిగాఎల్లాళన్‌ను చరిత్ర గౌరవిస్తున్నదని భావించవచ్చు. న్యాయం పట్ల ఆయనకు ఉన్న అనురక్తి ఎంతటిదో చెప్పే ఒక కథ ఇప్పటికీ తమిళగమ్ (తమిళనాడు)లో ప్రాచుర్యంలో ఉంది. ఇది పెరియ పురాణంలోనిది. ఇందులో పేర్కొన్న పాలకులంతా గొప్ప శివభక్తులు. మనుస్మృతిని నిష్పక్షపాతంగా అమలు చేసిన పాలకుడు ఇతడు. పాలకుడు తన రాజ్యంలోని అన్ని జీవరాశుల పట్ల సమన్యాయంతో వ్యవహరించాలి. అందుకు తగ్గట్టే ఎల్లాళన్ తిరువరూర్‌లోని తన నివాసం దగ్గర ఒక ధర్మగంటను కట్టించాడు. ఎవరికి అన్యాయం జరిగినా, ఏ వేళలో అయినా ఆ గంట మోగిస్తే సత్వర న్యాయం అందించడానికి ఆయన సిద్ధంగా ఉండేవాడు. అయితే ఆయనకు సంతానం లేదు. ఎన్నో పూజలు చేసిన తరువాత ఒక కుమారుడు పుట్టాడు. ఆ బాలుడి పేరు వీధివిధాంగన్. పుత్రోదయం తరువాత కూడా ఎల్లాళన్ రాగద్వేషాలకు అతీతంగా న్యాయం అందిస్తాడా? నిజంగానే న్యాయవ్రతానికి కట్టుబడి ఉన్నాడా? తన దాకా వస్తే ఏం చేస్తాడో శివుడు పరీక్షించదలిచాడట.

ఒకరోజు రాకుమారుడు రథం మీద తిరువరూర్ వీధులలో వేగంగా వెళుతున్నాడు. శివుడి ఆజ్ఞ మేరకు

తప్పు మొత్తం ప్రాచీన భారతదేశంలో ప్రజాదరణ పొందింది. మితాక్షర ప్రకారమే ప్రజలు నడుచుకొన్నారు. ఇది వారసత్వ హక్కులపై విపుల వ్యాఖ్యానం అందించింది. 12వ శతాబ్దంలో 'కొంకణ' దేశాన్ని పాలించిన అపరకుడు కూడా యాజ్ఞవల్క్య స్మృతిపై విపుల వ్యాఖ్యానాన్ని రచించాడు. బంగ్లాదేశానికి (బెంగాల్) చెందిన రాజుల ఆస్థానంలో ఉన్న ప్రసిద్ధ న్యాయమూర్తి, మంత్రి జీమూతవాహనుడు 'దయాభాగ' అనే గొప్ప న్యాయశాస్త్ర గ్రంథం రచించాడు. ఇది కూడా మితాక్షర పేరుతో ఖ్యాతి గాంచింది. దయాభాగ న్యాయసూత్రాలు విజ్ఞానేశ్వరుని మితాక్షర న్యాయసూత్రాలకు భిన్నం కాకపోయినప్పటికి వారసత్వ హక్కు విషయంలో ఆ దేశ భౌగోళిక, సంప్రదాయాలననుసరించి నియమాలను నిర్దేశించాడు. 14వ శతాబ్దంలో మిథిలా రాజ్య మంత్రిగా పనిచేసిన చండేశ్వర 'వివాద రత్నాకరము' అనే న్యాయశాస్త్ర గ్రంథాన్ని రచించాడు. విజయనగర పాలకుల ముఖ్యమంత్రి మాధవాచార్యుడు (14వ శతాబ్దం) 'పరాశర మాధవీయం' పేరుతో 'పరాశర స్మృతి' గురించి వ్యాఖ్యానం రాశాడు. ఉత్తర భారతదేశంలోని కాష్ఠ ప్రాంతానికి చెందిన మదనపాల అనే రాజు ఆజ్ఞతో విశ్వేశ్వరభట్టు మితాక్షర ధర్మసూత్రాలపైననే 'సుబోధిని' పేరుతో వ్యాఖ్యానాన్ని అందించాడు. 'మదన పారిజాతము' అనే గ్రంథాన్ని (ట్రీటైజ్) కూడా రచించాడు. మనుస్మృతి గురించి మేధాతిథి రచించిన వ్యాఖ్యానాన్ని కూడా ఈయన వెలికి తీశాడు.

15వ శతాబ్దంలో మిథిలను పాలించిన రాణి లక్ష్మీదేవి ఆజ్ఞతో మిత్రమిశ్రుడు 'వివాద చంద్రిక' అనే గ్రంథాన్ని రచించాడు. మిథిల పాలకుడే భైరవేంద్ర సౌజన్యంతో రాజవంశీయుడైన వాచస్పతిమిశ్ర 'వివాద చింతామణి' అనే గ్రంథాన్ని రచించాడు. 'ప్రతాపరుద్ర' అనే కళింగ రాజు 'సరస్వతీ విలాసం' అనే గ్రంథాన్ని రాశాడు. 'దత్తక మీమాంస'ను రచించిన నంద పండితుడే 'విష్ణుస్మృతి' మీద 'వైజయంతి' పేరుతో విపుల వ్యాఖ్యానాన్ని అందించాడు. తమ్మసంశ్యక అను నామాంతరం ఉన్న కేశవ నాయక అనే ముఖ్య నాయకుని కోరిక మేరకు ఈ వ్యాఖ్యానం వెలువడింది. జమ్ము సమీపం లోని బరేహ రాజ్యంలో 'వ్యవహార మయూఖ' అనే గ్రంథం వెలువడింది. 'దాసియ'లోని అర్చన ప్రాంతాన్నేలిన వీరసింహ ఆదేశానుసారం మిత్రమిత్ర 'వీర మిత్రోదయము' గ్రంథాన్ని రచించాడు. 12వ శతాబ్దంలో గౌతమ ధర్మశాస్త్రంపై 'మితాక్షర' అన్న పేరుతోనే హరిదత్త విపుల వ్యాఖ్యానం రచించాడు. పైన ప్రస్తావించిన రచయితలందరి వ్యాఖ్యానాలు, గ్రంథాలు ధర్మశాస్త్రాలలోని న్యాయవ్యవస్థకు సంబంధించినవే.

## న్యాయసూత్రాల కర్తలు

**యాజ్ఞవల్క్య స్మృతి:** యాజ్ఞవల్క్యుడు (క్రీ.శ. 300) శుక్ల యజుర్వేదానికి, బృహదారణ్యక ఉపనిషత్తునకు చెందినవాడు. ఉత్తర బిహార్‌లోని మిథిలా నివాసి. బహుళ ప్రచారంలోనున్న మితాక్షర న్యాయసూత్రాలపై సునిశిత వ్యాఖ్య రచించాడు. తన స్మృతిలో న్యాయసూత్రాలను అందించిన వారిగా ఆయన పేర్కొన్న వారంతా ధర్మశాస్త్రాలకు ఆద్యులు.

అయితే స్మృతులలోని న్యాయసూత్రాలలో పరస్పర భిన్నమైన (పొంతనలేని) సూత్రాలూ కనిపిస్తాయి. నిజానికి స్మృతులలో చెప్పిన సూత్రాలన్ని సర్వత్రా ఆమోదం పొందినవి కూడా కాదు. ప్రాచీన భారతంలో అన్నిచోట్లా ఈ సూత్రాలను ఒకే విధంగా అచరించలేదు. వాటిని ఆయా ప్రాంతాలకు, పరిస్థితులకు అనుగుణంగా మలుచుకున్నారు కూడా. మనుస్మృతి మాత్రం ఇందుకు భిన్నం. మితాక్షర సూత్రాలు ప్రాచీన భారతదేశంలో అన్ని చోట్లా విధిగా ఆచరించినవే. అయితే ఈ సూత్రాలు వంగదేశం స్వీకరించకుండా, అక్కడవాడైన జీమూతవాహనుడి 'దయాభాగ' న్యాయసూత్రాలను ఆచరించింది. అయితే మితాక్షర సూత్రాలలో కొన్నింటిని మాత్రమే



న్యాయదేవత ఆవుదూడ రూపం దాల్చి ఆ రథానికి ఎదురు వెళ్లి దాని కిందపడి మరణించింది. ఇదంతా అక్కడే ఉన్న తల్లి ఆవు కళ్లెదుటే జరిగింది. తల్లి గోవు వెళ్లి ధర్మగంట మోగించింది. ఒక ఆవు వచ్చి ధర్మగంటను అంత గట్టిగా మోగించడం చూసి అంతా విస్తుపోయారు. సరిగ్గా అదే సమయంలో చనిపోయిన లేగను తీసుకుని రాకుమారుడు ప్రాంగణం దగ్గరకు వచ్చాడు. ఆయన వెనుక ఆ దుర్ఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షులు కూడా వచ్చారు. జరిగింది విని, అందులో సాక్షాత్తు తన ఏకైక కుమారుడే ఉండడం గమనించి విచలితుడైపోయాడు ఎల్లాళన్. అయినా దోషిని శిక్షించాల్సిందే. ఆ గోవత్సం ఏ రీతిలో ప్రాణాలు కోల్పోయిందో, తన కుమారుడు కూడా అలాగే ప్రాణాలు పోగొట్టుకోవాలని తీర్పు ఇచ్చాడు. సరే, తరువాత శివుడు ప్రత్యక్షం కావడం... కథ మామూలే. ఇది కథ కావచ్చు. కానీ ఒక కాలంలో ఇక్కడ న్యాయం పట్ల పాలకులకు ఉన్న గౌరవ మర్యాదలు, నిబద్ధత ఇందులో ప్రతిబింబిస్తాయి. తిరువారూర్‌లోని త్యాగరాజస్వామి వారి ఆలయంలో కూడా ఈ ఉదంతాన్ని కళ్లకు కట్టే అద్భుతమైన రథం, విగ్రహాలు (12వ శతాబ్దం) ఉన్నాయి.

**– జాగృతి డెస్క్**



జీమూతవాహనుడు వ్యతిరేకించిన సంగతిని విస్మరించలేం.

**మితాక్షర, యాజ్ఞవల్క్యుని సూత్రాలలో ముఖ్యమైనవి**

(1) పుత్రుడు జన్మించగానే అతడు తండ్రి ఆస్తిలో ఆస్తి పంపకాలలో మితాక్షర ననుసరించి భాగస్వామి అవుతాడు. అయితే ఆ ఆస్తి తండ్రికి తన పిత్రు, ప్రపితామహుల నుండి వచ్చినదై ఉండాలి. అంటే పూర్వీకుల నుండి సంక్రమించినది. తండ్రితో పాటు తక్కిన సోదరులు కూడా అలాంటి ఆస్తికి అర్హులు (సపిండులు).

(2) కానీ తండ్రి స్వార్జితంలో భాగం లేదు. వీలునామా లేనప్పుడు మాత్రం భాగానికి కుమారుడు అర్హుడు. పెండ్లిగాని ఆడపిల్లలూ అర్హులే. ఆస్తి పంపకంలో భార్యకు గూడా భాగం ఉందంటుంది మితాక్షరి.

**గౌతమ స్మృతి**

గౌతముని ధర్మసూత్రాలు పురాతనమైనవి. వచనంలో ఉన్నాయి. న్యాయం, మత సంబంధమైన విషయాల గురించి ఇతడు సుదీర్ఘంగా చర్చించాడు. ఇతడు సామవేదానికి చెందినవాడు.

(1) అన్యాయానికి గురైనవాని విషయంలో సమగ్రమైన న్యాయాన్ని అందించడానికి, న్యాయబద్ధంగా నిర్ణయం తీసుకోవడానికి రాజు, న్యాయనిపుణులు సరియైన విధానాన్ని అవలంబించాలి అని ఇతడు చెప్పాడు.

(2) ఏదేని వివాదం సందర్భంలో (కేసు) న్యాయ నిర్ణయం చేసేటప్పుడు వేదాలలో, వేదాంగాలలో, పురాణాలలో నిర్దేశించిన సదాచారాలను, (కస్టమ్స్) అలవాట్లను (యూసేజస్) కూడా రాజు పరిగణన లోనికి తీసికోవాలి. ప్రజా, కులసంఘాల, వ్యసాయ దారుల, వర్తకుల, వడ్డీ వ్యాపారుల, వృత్తిపనివారల ఆచార వ్యవహారాలను, అనుసరిస్తున్న న్యాయ పద్ధతులను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి.

(3) నిర్ణయాధికారం గల ఈ కుల, వృత్తి సంఘాల పెద్దలు అనుసరిస్తున్న న్యాయబద్ధమైన నిర్ణయాధికారాలను కూడా పరిశీలన తరువాతనే అయినా వాటిని రాజు పరిగణనలోనికి తీసుకొనాలి.

(4) ఎక్కడైనా వ్యక్తుల వ్యవహారాల మీద అనుమానం కలిగితే లేక క్లిష్టమైన సమస్య ఉత్పన్న మైతే రాజు తప్పక విజ్ఞులైన బ్రాహ్మణుల నుంచి సరియైన న్యాయసూత్రాలను, విధానాలను సేకరించి న్యాయ నిర్ణయాన్ని (తీర్పు) ప్రకటించాలి.

(5) రాజు విజ్ఞతతో, నిజాయితీగా, పవిత్రంగా, పక్షపాత రహితంగా ఉండడమే కాక, ధర్మ శాస్త్రాలపైన విశేష జ్ఞానాన్ని కలిగి సక్రమమైన, సరియైన న్యాయ నిర్ణయాన్ని ప్రకటించాలి.

(6) రాజు అన్ని కులాల వారి ఆచార వ్యవహారా లను విధిగా గౌరవించాలి. వాటిననుసరించి న్యాయాన్ని అందించాలి.

(7) రాజు న్యాయ సలహాదారులను నియమించుకోవాలి. వేదాలలో, ధర్మశాస్త్రాలలో, సరియైన న్యాయసూత్రాలలో నిపుణుడైన బ్రాహ్మణుని పురోహితునిగా నియమించుకోవాలి.

(8) రాజు అన్ని వర్గాల, కుటుంబాల, తెగల, ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను గౌరవించాలి.

అయితే వారి జీవనం, విధానాలు కూడా న్యాయ, ధర్మసూత్రాలకు వ్యతిరేకంగా ఉండకూడదు.

(9) విచారణ వేళ రాజు నేర నిర్ణయంలో విజ్ఞతతో ప్రవర్తించాలి. సరియైన రీతిలో నేరాన్ని నిర్ధారించాలి. వ్యక్తులకు చేసిన నేరాన్ని బట్టి తగిన శిక్ష విధించాలి. నేరగాళ్లు భయపడే విధంగా ఆ శిక్ష ఉండాలి.

(10) సాక్షుల నుండి సరియైన నిజాన్ని రాబట్టాలి. అడిగిన విషయం పైననే నేరగాడు సమాధానం చెప్పాలి. అలా చెప్పకుంటే, వానిని నేరం చేసినవానిగా పరిగణించాలి. నేర విచారణ సందర్భాలలో, అభియోగపత్రంలో లేనివారు గూడా సాక్ష్యం ఇవ్వవచ్చు. సాక్షి / సాక్షులు నిజమే చెప్తామని ప్రమాణం చేసి చెప్పాలి.

(11) వయసు మీరిన పెద్దలు, వివేకవంతులు, ధర్మసూత్రాలలో, న్యాయసూత్రాలపైన పట్టున్నవారిని విధి నిర్వహణలో అలసత్వం లేనివారిని, తమ కుల సంప్రదాయాలలో, సదాచారాలలో అనుభవం కలిగినవారిని, రాజు న్యాయాధికారులుగా నియమించుకోవాలి. అనుమానాస్పద సందర్భాలలో నిజాన్ని రాబట్టాలి. అన్నీ పరిశీలించిన తదుపరి న్యాయ నిర్ణయాన్ని (తీర్పు) ప్రకటించాలి.

(12) గౌతముని సూత్రాల ప్రకారం సపిండులు, సగోత్రీకులు, ఒకే రుషికి చెందినవారు వారసత్వ ఆస్తిలో హక్కుదారులు. పుత్రులు లేకుండా మరణించిన వాని భార్యకు, లేక స్వీకరించిన పుత్రిక కూడా (దత్తత) ఆస్తిలో హక్కుదారులు.

(13) భార్య స్త్రీధనం (వివాహ సమయంలో వచ్చిన కానుకలు, ఆస్తి, ధనం) ఆమె అవివాహిత పుత్రికలకు, వారు లేని పక్షంలో భర్తకు చెందుతుంది.


(14) బ్రాహ్మణునికి క్షత్రియ స్త్రీ వలన కలిగిన పుత్రుడు, బ్రాహ్మణ భార్య వలన పుట్టిన పుత్రుడు ఆస్తిని సమానంగా పంచుకుంటారు. పుత్రులు లేకుండా మరణించిన బ్రాహ్మణునికి శూద్ర స్త్రీ వలన కలిగిన పుత్రుడు ఆస్తిలో కొంత జీవన భృతిగా పొందడానికి అర్హుడు.

**వసిష్ఠ ధర్మశాస్త్రం**


వసిష్ఠుని ధర్మశాస్త్రం రుగ్వేదకాలానికి చెందినది. ఈయన క్రీ.పూ. 330లలో జీవించాడు. ఉత్తర భారతదేశానికి చెందినవాడు. సదాచారం, ఆచార వ్యవహారాలు ఆర్యావర్తమంతటా ఒక్కటే, అంతటా వాటిని ఆమోదించారని ఆయన అభిప్రాయం. ఆయన తన సూత్రాలలో సదాచారాలకు, ఆచార వ్యవహారాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాడు.

(1) న్యాయసూత్రాల గురించి, వివాహాల గురించి , వివాహ వ్యవస్థ గురించి, దత్తత, వారసత్వ ఆస్తి హక్కులను గూర్చి ఆయన విపులంగా రాశాడు. దత్త స్వీకారాన్ని అంగీకరించాడు. దత్త స్వీకారం ద్వారా పుత్రులు లేనివారు పుత్రుని పొందటం సరియైనదేనని నిర్ధారించాడు. దత్తతనిచ్చేందుకు కన్నవారికి ఉన్న హక్కును సమర్థించాడు. అయితే ఒకే పుత్రుడు కలిగిన తల్లిదండ్రులు దత్తత నివ్వడానికి అనర్హులని నిర్ణయించాడు. అంతేగాక పుత్రులు గలవారు దత్తతను వ్యాపార దృష్టితో ఇవ్వడాన్ని గర్హించాడు.

(2) రాజు విధిగా తన కుల పురోహితుడిని కలిగి ఉండాలి. శాస్త్ర విజ్ఞానం ఉన్నవారిని, మంచివారిని ఆ పదవిలో నియమించుకోవాలి.







త్రోవగుంట వేంకట సుబ్రహ్మణ్యం
ఎంఏ ఎల్ఎల్బీ
9491878082


(3) చాతుర్వర్ణాలవారు తమ తమ విధులను తప్పక పాటించాలి.

(4) చేసిన నేరాన్ని బట్టి నేరగాళ్లకు శిక్ష విధించాలి.

(5) ఇతరులను హింసించినవారి విషయంలో, (దండ పారుశ్యం), ఇతరులను దూషించిన వారి (వాక్ పారుశ్యం) విషయంలో, (అ) హింస జరిగిన ప్రదేశాన్ని, (ఆ) నేరం జరిగిన సమయాన్ని, (ఇ) ఆ నేరగాడే చేశాడనే విషయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి. నేరగాళ్ల వివరాలు, వారి కదలికలను, వయసు, విషయ పరిజ్ఞానాన్ని నిశితంగా పరిశీలించాలి. ఇదివరలో అట్టి నేరాలు జరిగిన సందర్భాలను, విధించిన శిక్షలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలి.

(6) న్యాయాధికారి న్యాయసూత్రాలను విధిగా అనుసరిస్తూ కక్షిదారుల విషయంలో నిష్పాక్షికంగా ఉండాలి. నేరం లోతుపాతులను గ్రహించి, అంటే జరిగిన నేరం ఎట్టిదో, నేరానికి గల కారణాలు విశ్లేషించి నిర్ణయానికి రావాలి.

(7) స్థిరాస్తుల తగాదాలలో వాటి హద్దులను, కక్షిదారుల వద్దనున్న పత్రాలను, అవి నిజమైనవా కావా, సరియైనవా కావా అనే విషయాలు, సాక్ష్యాధారాలను పరిగణనలోనికి తీసికొని గ్రామ పెద్దల, సంఘాలు మొదలైన వారి నుండి వివాదాస్పద ఆస్తుల వివరాలను, ఆధారాలను, అభిప్రాయాలను సేకరించాలి.

(8) శ్రోత్రియులు, వ్యక్తులు, మంచి నడవడిగలవారు, సత్యసంధులు– ఏ కులంవారైనా సాక్ష్యం ఇవ్వవచ్చు. స్త్రీల విషయంలో స్త్రీల సాక్ష్యాలను స్వీకరించవచ్చు.

(9) ద్విజుడు (బ్రాహ్మణుడు) ఒక శూద్ర స్త్రీని భార్యగా చేసుకోవడాన్ని అతడు వ్యతిరేకించాడు.



# DIVINE MESSAGE

## Our religion is truer than any other religion

**The gift of India is the gift of religion and philosophy, and wisdom and spirituality.**

Our religion is truer than any other religion, because it never conquered, because it never shed blood, because its mouth always shed on all words of blessing, of peace, words of love and sympathy. It is here and here alone that the ideals of toleration were first preached. And it is here and here alone that toleration and sympathy have become practical; it is theoretical in every other country.

**Wisdom and philosophy do not want to be carried on floods of blood. Wisdom and philosophy do not march upon bleeding human bodies, do not march with violence but come on the wings of peace and love, and that has always been so.**

*- Swami Vivekananda*

*With Pranams :*

**M/s. GANESH INVESTMENTS**

IVth floor, Ganesh Towers, No. 152, Luz Church Road,
Mylapore, CHENNAI - 600 004 | Ph : 24660339, 24985670

(10) ఆరు రకాల వివాహాలను అంగీకరించాడు. పైశాచిక, రాక్షస వివాహాలను తిరస్కరించాడు. రాక్షస వివాహాలు క్షత్రియుల విషయంలో సమ్మతమే. వారిలో అవి సర్వ సామాన్యం. కన్యగా ఉండిపోయిన విధవ పునర్ వివాహం సమ్మతమైన దన్నాడు.

(11) వడ్డీ పదిహేను (15) శాతానికంటే మించరాదు.

(12) దత్త స్వీకారాన్ని (పుత్రుణ్ణి) అంగీకరించాడు. తల్లి తండ్రి తన పుత్రుని దత్తత ఇచ్చేందుకూ, అమ్ముకొనడానికీ అధికారం ఉందన్నాడు.

## బౌద్ధాయన ధర్మశాస్త్రం

బౌద్ధాయనుని ప్రకారం సృష్టిలో వేదాలు మొదటివి. రెండవ స్థానం స్మృతులది. శిష్టుల ఆచార వ్యవహారాలు, న్యాయసూత్రాలు మూడవ స్థానంలో ఉంటాయి. అసూయ, గర్వం, సంతృప్తి, కోపం లేకపోవడం, అత్యాశ లేనివారు, శిష్టులు, పది మందితో కూడుకొన్న సభ మాత్రమే వివాదాస్పద మైన న్యాయసూత్రాలపై అభిప్రాయాలను వెలిబుచ్చాలి. ఆ పదిమందిలో అయిదుగురు గాని, ముగ్గురుగాని, ఒక్కడుగాని వివాదరహితుడు, నిందా రహితుడు, పవిత్రమైనవాడై న్యాయసూత్రాలను పరిష్కరించాలి. తెలివి తక్కువవారు అనర్హులు. తీర్పు ఒక్కడు మాత్రమే ఇవ్వరాదు (న ఏకాకి కర్వాణి కుర్వంతు). నేర సంబంధమైన అంశాలలో/ సందర్భాలలో నేరానికి తగిన శిక్షను మాత్రమే ఇవ్వాలి.

**విష్ణు ధర్మశాస్త్రం:** సాధారణమైన (సివిల్), నేరరహితమైన సందర్భాలలో విష్ణు ధర్మశాస్త్రం సమగ్రమైన వివరణను తెలియజేస్తున్నది.

1) సాధారణ సందర్భాలలో/ విషయాలలో అంటే వివాహ, వారసత్వ విషయాలలో, అప్పుల విషయాలలో, గుప్తధనం విషయంలో విష్ణు ధర్మశాస్త్రంలో ఎక్కువ చర్చ ఉంది.

2) నేరం, శిక్ష విషయాలకు సంబంధించిన సూత్రాలు ఉన్నాయి. నంద పండితుడు విష్ణు ధర్మ సూత్రాలపై 'విజయని' అనే వాఖ్యానాన్ని రచించాడు.

3) చిన్నపిల్లలు, రాజు, చదువుకున్న బ్రాహ్మణులు, ఎనభై పైబడిన వృద్ధులు, కొన్ని సందర్భాలలో సాక్షులుగా ఉండరాదు.

4) ఒక్కడే సాక్ష్యం ఇచ్చేందుకు అనర్హుడు.

5) సచ్చరిత్రగల వారిని సాక్షులుగా తీసుకొనవచ్చును.

6) సచ్ఛీలుడైనట్టయితే ఒక్కని సాక్ష్యాన్నే అంగీకరించవచ్చు.

7) సాధారణ తగాదాలలో అభియోగపత్రం (ప్లెంట్) సమర్పించిన వాని సాక్ష్యం ముందుగా



తీసుకోవాలి. కోరుకున్న పరిష్కారం సత్యదూర మైనది, నిజమైనది, అంగీకారయోగ్యమైనది కాకుంటే ప్రతివాదిని విచారించాలి (ఇప్పుడు కూడా ముందు అభియోగం మోపినవాని(ప్లైంటిఫ్)ని విచారించాలి. వాదన సమర్పించాలి. తదుపరి ప్రతివాది వాదన వినాలి. విచారించాలి).

(8) సాక్షి చనిపోతే లేక దూరప్రాంతంలో ఉంటే అట్టి సాక్షి గతంలో చెప్పిన విషయాలను తెలిసిన, విన్న వ్యక్తులు సాక్ష్యం ఇవ్వవచ్చు.

(9) మరొకని ప్రాణాన్ని కాపాడటానికి సాక్షి తప్పుడు సాక్ష్యమిస్తే అట్టివానిని నిందించరాదు.

(10) మనుస్మృతిని కొన్ని విషయాలలో ఈయన వ్యతిరేకించాడు. తండ్రి స్వార్జితమైన స్థిరాస్తిలో, తాతముత్తాతల నుండి సంక్రమించిన ఆస్తిలోని వ్యత్యాసాన్ని సూచించాడు. తనయుడు (కొడుకు) తండ్రి తాతల ఆస్తిలో సమాన హక్కును కలిగి ఉంటాడు.

(11) దత్తతతో వచ్చిన పుత్రుని ఎనిమిదవ వానిగా గుర్తించాడు.

(12) విధవకు జన్మించిన పుత్రుని, నియోగ ఆచారంలో దగ్గర బంధువు వలన జన్మించిన పుత్రుని అంగీకరించాడు. దౌహిత్రుని తరువాతి వారిలో చేర్చాడు. ప్రాచీనకాలంలో కులాలు, వ్యాపారులు, ఇతరులు తమ సమస్యల పరిష్కారం కోసం ఏర్పరుచుకున్న సంఘాలు, ఒకచోట నివసించే వారు, తమ తమ ఆచార వ్యవహారాలననుసరించి న్యాయ సంబంధమైన విషయాలలో, న్యాయ నిర్ణయాలలో పాల్గొనవచ్చును. న్యాయాన్ని అందించడం రాజు ప్రథమ కర్తవ్యం. అందువల్ల సభలను ఏర్పరచడం రాజు విధి (న్యాయనిర్ణయం చేయడానికి న్యాయనిపుణుల సభను నియమించడం రోమనులకు, బాబిలోనియనులకు తెలియదు). ఇంగ్లిష్ వారు న్యాయ నిపుణుల సభను (జ్యూరి) 12వ శతాబ్దంలో ఏర్పాటు చేశారు.

## శంఖుడు, లిఖితుడు

శంఖుడు, లిఖితుడు అన్నదమ్ములు. వీరు రచించిన ధర్మశాస్త్రాలు అలభ్యం. కానీ ఇతర ధర్మశాస్త్రాలలో, మహాభారతంలో వీరి ప్రస్తావన ఉంది (వీరిది నేటి కాణిపాకం ప్రాంతం).

**ఉశనుడు :** ఇతని ధర్మశాస్త్రం కూడా అలభ్యమే. కానీ ఆయన ధర్మశాస్త్రం గురించి యాజ్ఞవల్క్య స్మృతిలో ఉంది.

**నారద స్మృతి :** ఇందులో 'వ్యవహార చింతామణి' ప్రస్తావన కనిపిస్తుంది.

ముఖ్యమైన సూత్రాలు- (1) రక్తసంబంధమైన, లేక అతి దగ్గరవారైన వారి విషయంలో న్యాయ నిర్ణేతలు నిర్ణయం చేయరాదు. అనగా తండ్రి కొడుకుల మధ్య, గురుశిష్యుల మధ్య, భార్యాభర్తల మధ్య వివాదాల వంటివి.

## కాత్యాయన ధర్మశాస్త్రం

న్యాయ నిర్ణయంలో ఆయా సందర్భాలలో (కేస్) తాత్కాలిక నిలుపుదల (వాయిదా), అభియోగపత్రం (ప్లెంట్) ఇచ్చినవానికి ఇవ్వరాదు. ప్రతివాది తప్పక అట్టి తాత్కాలిక నిలుపుదలను వినియోగించుకొంటాడు. అందువలన నిలుపుదల (ఎడ్జర్న్‌మెంట్) మూడు నాలుగు రోజుల కంటే ఎక్కువ ఉండరాదు.

## ఆపస్తంభ సూత్రాలు

ఆపస్తంభుడు కృష్ణ యజుర్వేదానికి చెందిన వాడు. బౌద్ధాయనుడు కూడా. వీరిద్దరు ఆంధ్రులు. నాలుగు లేదా ఐదవ శతాబ్దానికి చెందినవారు.

1) ఆపస్తంభుడు నియోగ విధానంలో (భర్త తన అంగీకారంతో పుత్ర సంతానం కోసం మరొకని వద్దకు భార్యను పంపడం) పుత్రులను కనే పద్ధతిని తోసిపుచ్చాడు.

2) ఇతడు ఆరు రకాలైన వివాహాలను మాత్రమే అంగీకరించాడు. పైశాచిక, రాక్షస వివాహాలను వర్జించాడు.


3) దత్తత స్వీకారాన్ని వ్యతిరేకించాడు.

4) పుత్రులను అమ్ముకొనడం, బహుమానంగా ఇచ్చే పద్ధతిని వ్యతిరేకించాడు.

5) సగోత్రీకులు, ఆడపిల్లలు వారసత్వ హక్కునకు అర్హులన్నాడు.

## హరిదత్తుడు

12వ శతాబ్దానికి చెందిని ఇతడు 'ఉజ్జ్వల' శీర్షికతో ఆపస్తంభ ధర్మశాస్త్రం మీద విపుల వ్యాఖ్యానం రాశాడు. ఇతడు మితాక్షర అనే వ్యాఖ్యానాన్ని గౌతమ ధర్మశాస్త్రంపై రచించాడు.




**హరిత స్మృతి:** ఈతని స్మృతి ప్రతి ఒకటి నాసిక్ ప్రాంతంలో కనుగొన్నారు.

(1) ఇతడు క్షాత్ర మానుష వివాహాలను సమర్థించాడు.

(2) రెండు రకాల స్త్రీల గురించి రాశాడు. వారు బ్రహ్మవాదినులు, సద్యోవధువులు. బ్రహ్మవాదినులు ఉపనయన సంస్కారానికి అర్హులు. పవిత్రమైన విధులకు, వేదాధ్యయనానికి అర్హులు.

**జీమూత వాహనుడు:** ఇతడు 15వ శతాబ్దానికి చెందినవాడు. వంగరాజు విష్వక్సేనుని ముఖ్యమంత్రి. ఇతడు మితాక్షర న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా తన సూత్రాలను కూర్చాడు. ఇతని ఇతర రచన కళావివేకము. దయాభాగకు వ్యాఖ్యానం, న్యాయసూత్రాలను రాశాడు. దయాభాగ న్యాయసూత్రాల ప్రకారం–

(1) సపిండులు అంటే తండ్రి చనిపోయినపుడు ఆచారం ప్రకారం సంస్కారం చేసి పిండ ప్రదానాలు చేసినవాడు/రు. అంతేకాని రక్తసంబంధీకులు కారు. అంటే రక్తం పంచుకొని పుట్టినవారు కాదు. అవిభక్త కుటుంబంలో పుట్టినందువలన కూడా కాదు. సపిండుడైనంత మాత్రాన ఆస్తిలో హక్కునకు అర్హుడు కాదు.

(3) ఆస్తిలో హక్కు అవిభక్త కుటుంబంలోనిదా లేక ఇతరత్ర సంక్రమించినదా అన్నది ప్రామాణికం కాదు.

## నారద స్మృతి

నారద స్మృతి ప్రకారం రాజశాసనాలు స్మృతి సూత్రాల కంటే మిన్నకాదు. స్మృతి సూత్రాలే ప్రామాణికం.

(2) విధవ వివాహాలు సక్రమమే.

(3) తండ్రే ఆస్తి మీద హక్కుదారుడు. తన ఇష్టప్రకారం ఆస్తి కొడుకులకు పంచవచ్చు. విధవలు ఆస్తికి హక్కుదారులు కాదన్నాడు.

(4) నారద స్మృతి అప్పటి ఆయా ప్రాంతాల ఆచారవ్యవహారాల ప్రకారం, ఆయన ఉన్న పాంతంలోని నిబంధనల మేరకు రాసినదే.

**మరుమక్కతాయం:** ఇది నేటి కేరళ ప్రాంత ఆచారం. స్త్రీలు హక్కుదారులు. కుటుంబంలోని జ్యేష్ఠుడిని కుటుంబ పెద్దగా, యజమానిగా పరిగణించాలి. కుటుంబ ఆస్తి మీద సర్వ హక్కులు కలిగి ఉంటాడు. వాటికి యజమాని. అయితే ఈ కుటుంబ పెద్ద ఆస్తిని తన పుత్రులకు పంచడు. అతని పుత్రుని పుత్రికలకు (మనవరాళ్లు) చెందుతుంది.

## ఇతరములు


ప్రాచీన భారతంలో స్మృతులు న్యాయ నిర్ణయ సభలకు (న్యాయస్థానాలు) చెందినవి. రాజ శాసనం మేరకు ఏర్పడినవి గావు. అవి పూగ, శ్రేణి, కుల పేర్లతో ఏర్పడినవి. పూగ అంటే పట్టణ వాసులతో గాని గ్రామవాసులతో గాని ఏర్పాటు చేసిన న్యాయ నిర్ణయ స్థానం. శ్రేణి అంటే ఒకే కులానికి చెందిన వారిచేతగాని, అనేక కులాల వారితో గాని స్థాపించినవి. కుల అంటే రక్త సంబంధికులతో గాని, వివాహ బంధంతో గాని ఏర్పాటు చేసిన న్యాయస్థానాలు.

పైన చెప్పినవన్ని న్యాయ నిర్ణయసూత్రాలు.

ఇవిగాక వాక్పారుశ్యం (డిఫమేషన్), దండపారుశ్యం (అసల్ట్) దొంగతనం, సాహసం (దుమ్మి), భార్యాభర్తల విధివిధానాలు, మొదలైన సూత్రాలను కూడా ధర్మశాస్త్రాలలో చూడవచ్చు.

పైన చెప్పుకున్న ధర్మశాస్త్రాలే గాక ఇంకా అనేక ధర్మశాస్త్రాలు ప్రాచీన భారతంలో ఉన్నట్టు తెలుస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత కేంద్ర ప్రభుత్వం ధర్మశాస్త్రాలను, సూత్రాలను పరిగణనలోనికి తీసికొని కొత్త చట్టాలు చేసింది. వారసత్వ హక్కు, దత్త స్వీకారం (సక్సెషన్ యాక్ట్, ఇన్‌హెరిటెన్స్ యాక్ట్, ఎడాప్షన్ యాక్ట్) అందులో కొన్ని. శాస్త్రాత్ రూఢి బలీయసీ.

**ఇతి శివమ్**







నగరం నడిబొడ్డున నందనవనం అపార్ట్‌మెంట్స్‌లో 308 ఫ్లాట్‌లోకి కొత్తగా వచ్చి చేరారు సుబ్బారావు, సుందరి దంపతులు. సుబ్బారావు గవర్నమెంట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ ఈ మధ్యే ఇక్కడకు బదలీ అయ్యాడు. పనిలో పనిగా దగ్గర్లో ఉన్న నందనవనం అపార్ట్‌మెంట్స్‌లో 308 ఫ్లాట్‌ను రెంట్‌కు తీసుకుని కొత్తగా దిగాడు.

నందనవనం అపార్ట్‌మెంట్స్ రెండు ఎకరాల్లో 6 బ్లాకులుగా విస్తరించి ఉంది. స్విమ్మింగ్ పూలు, జిమ్, ఫంక్షన్ హాలు, పిల్లల ప్లే ఏరియా, వాకింగ్ కోసం చిన్న పార్కు ఈ విధంగా సకల సౌకర్యాలతో అలరారుతోంది. చూడగానే ఇవన్నీ నచ్చి వెంటనే దిగిపోయారు. వారం రోజులు ఇల్లు సర్దుకోవడం, స్కూలు హడావుడిలోనే సరిపోయింది. మొదటిసారి వీకెండ్లో సెలవులొచ్చాయి. ఈ వారంలో ఈ ఫ్లోర్‌లో ఉన్న 7 ఫ్లాట్‌ల వాళ్లతో పరిచయం జరగలేదు. ఈ సాయంత్రం వేళ వాళ్లను పరిచయం చేసుకోవాలని బయలుదేరాడు సుబ్బారావు.

301 ఫ్లాట్‌కు వెళ్లి శ్రీనివాసరావు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ అనే బోర్డు పక్కన ఉన్న బెల్ నొక్కాడు. 5 నిమిషాలు అయినా ఎవరూ రాలేదు, తలుపు తీయలేదు. సరిగ్గా చూస్తే తలుపు కొంచెం తీసే ఉంది. మెల్లగా తలుపు తీసుకుని లోపలికెళ్లాడు. హాల్‌లో కుటుంబ సభ్యులంతా కూర్చుని టీవీలో "విడిపోదాంరా" అనే సీరియల్ చూస్తూ అందులో పూర్తిగా మునిగిపోయారు. ఇంట్లోకి ఎవరొచ్చారో కూడా తెలుసుకోలేని సమాధి స్థితిలో ఉన్నారు. ఇంతకి సీరియల్లో ఒక వ్యక్తి మొదటి అంతస్తులో ఉన్నాడు. మెట్ల కింద ల్యాండ్ ఫోన్ మ్రోగుతోంది. అతడు ఎంతో ఉత్కంఠతతో ఒక్కొక్క మెట్టు దిగుతున్నాడు. దానికి పెద్ద బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్. అతడు మెట్లు దిగి ఫోన్ దగ్గరకి వచ్చి ఫోన్ ఎత్తి హలో అనగానే, 'ఆఫ్టర్ ఎ స్మాల్ బ్రేక్' అంటూ యాడ్స్ ప్రారంభమయ్యాయి. టీవీలో యాడ్స్ రావడం, కుటుంబ సభ్యుల్లో చైతన్యం రావడం ఒకేసారి జరిగాయి. అందరూ తనవైపు తిరిగి ఎవరని ప్రశ్నించారు. తను చెప్పాడు. కాఫీ తెస్తానని కోడలు వంటింట్లో కెళ్లింది.

పిల్లలు బ్రేక్ టైమ్‌లో హోంవర్క్ మొదలు పెట్టారు. ముసలమ్మ తనతో మాట్లాడుతుంది. తనకు కాఫీ ఇచ్చారు. ఒక సిప్ చేయగానే సీరియల్ ప్రారంభమయ్యింది. బెల్లం చుట్టు ఈగలు మూగినట్లు, జాతీయగీతం విని ఎక్కడి వాళ్లక్కడ నిలబడిపోయినట్లు మళ్లీ అందరూ టీవీకి కళ్లు అప్పజెప్పారు. 10 నిమిషాలు చూసి ప్రపంచాన్ని మరిచి టీవీ చూస్తున్న వాళ్లు మళ్లీ స్మాల్ బ్రేక్ వరకు స్పృహలోకి రారని, వాళ్లు వినిపించుకోకపోయినా బై చెప్పి బయటపడ్డాడు సుబ్బారావు. ఎదురుగా వాచ్‌మన్ రాజు కన్పించాడు. 'ఏం సార్ పరిచయం చేసుకున్నారా!' అన్నాడు నవ్వుతూ. 'వాళ్లకు మనుషులతో పనిలేదు సార్ టీవీ ఉంటే చాలు. నెల రోజుల క్రితం వాళ్లింట్లో దొంగతనం కూడా జరిగింది' అన్నాడు మళ్లీ అతనే. 'అప్పుడు వాళ్లు ఊరెళ్లారా?' అన్నాడు సుబ్బారావు అమాయకంగా. 'అందరూ ఇంట్లోనే ఉన్నారు సార్, కానీ టీవీ చూస్తున్నారు. వాళ్ల మెళ్లో గొలుసులు, చేతుల గాజుల కూడా దొంగిలించారు. కానీ వాళ్లు గుర్తించలేకపోయారు' అన్నాడు. 'ఎప్పుడు తెలుసుకున్నారు?' ప్రశ్నించాడు సుబ్బారావు. 'సీరియల్ తర్వాత స్మాల్ బ్రేక్‌లో తెలుసుకున్నారు సార్' అన్నాడు. వాళ్ల టీవీ పిచ్చికి ఆశ్చర్యమేసింది సుబ్బారావుకి.

302 ఫ్లాట్ కెళ్లాడు. ప్రసాద్ అన్న బోర్డ్ కన్పించింది. బెల్ నొక్కాడు. ఎవరూ తలుపు తీయలేదు. కానీ లోపల టీవీ మోగుతుంది. యాడ్స్ ప్రారంభం కాగానే ఇద్దరు స్త్రీలు తీవ్రంగా



**విశిష్ట బహుమతికి ఎంపికైన కథ**

గొడవ పడుతున్నట్టు అరుపులు విన్పించాయి. ఏమి అర్థం కాలేదు. వాచ్‌మన్ రాజు కన్పించాడు. 'సార్ ఇంటి యజమాని ప్రసాద్ గారు ఉద్యోగ నిమిత్తం పక్క ఊరిలో ఉంటారు. వీకెండ్స్ వస్తుంటారు. ఇంట్లో ఉండేది అతని భార్య వసుధ, తల్లి సీతమ్మ. ముందు వాళ్లు వరుసకు అత్తాకోడళ్లే అయినా తల్లీకూతుళ్ల మాదిరిగా అన్యోన్యంగా ఉండేవారు.

# స్లాట్ బ్రేక్

నిదానకవి నీరజ





5 సంవత్సరాల క్రితం “శత్రువులెవరు” సీరియల్ ప్రారంభమయినప్పటి నుంచి పిల్లి, ఎలుకల్లా రోజు గొడవ పడుతుంటారు' అన్నాడు. 'ఇంతకీ ఆ సీరియల్‌లో ఏముంది' అడిగాడు సుబ్బారావు. 'ఆ సీరియల్‌లో కోడల్ని చంపాలని అత్త, అత్తను చంపాలని కోడలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తుంటారు. ఆ సీరియల్ చూసి కోడలు తనకు ఎందులో విషం పెట్టి చంపుతుందోనని తన వంట తాను చేసుకోవడం మొదలెట్టింది సీతమ్మ. వసుధమ్మ గారేమో అత్త తనను చంపుతుందని ఆమె చేసే ప్రతి పనిని చెక్ చేస్తుంది. దాంతో రోజు గొడవ జరుగుతుంది' అన్నాడు. ఆ మాటలు విన్న తర్వాత మనుషుల మధ్య అనుబంధాలు తుంచి, విషం చిమ్మే సీరియల్స్ ఇంత శక్తిమంతమైనవా అన్పించింది అతనికి.

303 ఫ్లాట్ కెళ్లి బెల్ కొట్టబోయాడు. ఒక యువకుడు నవ్వుతూ తలుపు తెరుచుకుని బయటికెళ్లాడు. లోపల టీవీ మోగుతున్న శబ్దం విన్పించింది. వాచ్‌మన్ రాజుని పిలిచి ఎవరతను అని అడిగితే, 'ఈ ఇంట్లో ఉండే శ్రీకాంత్ గారండి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. భార్య సీతామహాలక్ష్మి. ముందు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారండి. “నేను పెళ్లికి రెడీ” అనే తమిళ డబ్బింగ్ సీరియల్ చూసినప్పటి నుంచి ఆమెకు భర్త మీద విపరీతమైన అనుమానం పెరిగిపోయిందండి' అన్నాడు. ఎందుకు అని అడిగితే, 'ఆ సీరియల్‌లో మధ్య వయస్సు హీరో నిత్య పెళ్లికొడుకు. ఒకరికి తెలియకుండా ఒకరిని పెళ్లి చేసుకుంటాడు. తన భర్త కూడా అలా చేస్తాడేమోనని ఈమె భయమండి. భర్త ఇంటికి రాగానే ఆయన బట్టలు చెక్ చేస్తుంది. జేబులు చెక్ చేస్తుంది. ఫోన్ చెక్ చేస్తుంది. ఇవన్నీ భరించలేక అతడు బయటకు వెళ్లిపోతాడు. ఈమె సీరియల్‌కు అంకితమవుతుంది' అన్నాడు. భార్యాభర్తల మధ్య అన్యోన్యత లేకుండా చేయడానికి టీవీ సీరియల్ కారణమని తెలిసి ఆశ్చర్యపోయాడు సుబ్బారావు.

304 ఫ్లాట్ కెళ్లాడు. తలుపు తెరిచే ఉంది. లోపలికెళ్లి టీవీలో లిటిల్ ఛాంపియన్ ప్రోగ్రాం చూస్తున్న ఇంటి యజమాని జయరాం గారిని బ్రేక్‌లో పరిచయం చేసుకున్నాడు. అంతా విని 'సుబ్బారావు గారు మీరు పాతతరం మనుషుల్లా ఇల్లిల్లు తిరిగి పరిచయం చేసుకోవలసిన అవసరం లేదు. మీరు ఇలా రావడం టైం వేస్ట్ వ్యవహారం. మీ సెల్ నెంబర్ ఇవ్వండి. వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేస్తాను. అప్పుడు ఎంచక్కా మనం వాట్సాప్‌లో మాట్లాడుకోవచ్చు. అది కాకుంటే ఇ మెయిల్, ఫేస్‌బుక్‌లు ఉండనే ఉన్నాయి' అన్నాడు. అంతేకాదు, 'బైదివే సుబ్బారావు గారు మీరు మరోసారి మా ఇంటికి దయచేసి ఇలా రాకండి. ఎందుకంటే మా బాబు ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. వాడికి డిస్టర్బ్ అవుతుంది' అన్నాడు. 'సారీ అండీ మీ బాబు ఐఏఎస్‌కి ప్రిపేర్ అవుతున్నాడా?' అమాయకంగా ప్రశ్నించాడు సుబ్బారావు. 'భలే వారు సుబ్బారావు గారు. ఐఏఎస్ కావడం ఈ రోజుల్లో చాలా సులభం. ఎందుకంటే దానికి ఎన్నో కోచింగ్ సెంటర్స్ ఉన్నాయి. కానీ టీవీలో వచ్చే




లిటిల్ ఛాంపియన్‌లో టైటిల్ గెలవడం ఎంత కష్టమో మీకేం తెలుసు! అందుకే పిల్లవాని ఆటలు అన్నీ బంద్ చేయించి, చదివిస్తున్నాం.' అన్నాడు. స్వేచ్ఛగా ఆటలాడే వయసులో ఆ బాబుని పంజరంలో చిలకను చేసిన ఆ ప్రోగ్రాం మీద అసహ్యం వేసింది సుబ్బారావుకు. చప్పున బయటకు నడిచాడు.

305 ఫ్లాట్‌కెళ్లాడు. బెల్ కొట్టాడు. తలుపు తెరిచే ఉంది. ఒక ఆరేళ్ల పాప తలుపు తీసింది. ఇంట్లో కెళ్లి పెద్దలకు చెప్పి వచ్చింది. వాళ్లు వచ్చేవరకు చిన్న ఇంటర్వ్యూ అంకుల్ అంది. 'ముందు మీరు మా స్టూడియోకి వచ్చినందుకు థ్యాంక్స్, ఇంటర్వ్యూ స్టార్ట్ చేద్దాం, ఆర్యు రెడీ' అంది. ఫస్ట్ కొశ్చన్ – మీ టూత్ పేస్ట్‌లో ఉప్పుందా? అచ్చం యాడ్‌లో సుందరిలా ప్రశ్నించింది. తర్వాత మీ బాతింగ్ సోప్ ఏది – సంతూర్ అన్నాడు సుబ్బారావు. అంతే. జీవితమెల్ల వికసించే సంతూర్, సంతూర్ అని అలవోకగా అభినయించింది. మీరు తాగే టీ ఏంటీ? – త్రీరోజెస్ అనగానే రంగు, రుచి, చిక్కదనం త్రీరోజెస్ అని ఆ యాడ్‌లో వలె అభినయించింది. తర్వాత అతని డ్రస్ వంక తేరిపార చూసి మగ తనానికి మరో నిదర్శనం రేమండ్స్ అని; చివరగా రోజంతా పరిమళ భరితం పాయిజన్ సెంట్ అని ముగించింది. ఈ లోపు పాప తండ్రి రవిచంద్ర గారు వచ్చారు. పరిచయాలు అయినాక.. మా పాప లాస్య మంచి డాన్సర్. పాప డాన్స్ చూద్దాం అని "జివ్వుమని కొండగాలి కత్తిలా గుచ్చుతుంది" అనే పాట పెట్టాడు. ఆ పాటకు ఆరేళ్ల లాస్య పదహారేళ్ల పిల్లలా లేని ఒంపులు ప్రదర్శించడం చూసి సుబ్బారావుకు మూర్ఛ వచ్చినంత పనైంది. 'మా పాప ఢీ జూనియర్స్ టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది' అన్నాడు గొప్పగా. 'పాప చదువు మరి' అన్నాడు సుబ్బారావు. 'చదువుదేముందండి ప్రైవేట్‌గా చదువుకుంటుంది' అన్నాడు. సుబ్బారావుకి దిమ్మ తిరిగి బయటికొచ్చాడు.

306 ఫ్లాట్‌కు వెళ్దాం అనుకున్నాడు. అంతలో అక్కడ ఇద్దరు స్త్రీలు గొడవ పడుతున్నారు. అందులో మొదటి ఆమె.. రెండో ఆమెను నువ్వు తక్కువ దానివా 'ఒక ఒరలో రెండుకత్తులు' సీరియల్‌లో నంగనాచి హీరోయిన్ లాంటి దానివే నువ్వు అంటోంది. దానికి రెండవ ఆవిడ నువ్వు మాత్రం తక్కువ తిన్నావా? 'సింగినాదం జీలకర్ర' సీరియల్‌లో ఆడ విలన్ లాంటి దానివే నువ్వు అంటోంది. దానికి మొదటి స్త్రీ నాతో పెట్టుకుంటే 'నరుక్కుందాం రా' సీరియల్‌లో సీత పాత్రలా నువ్వు మటాషేనే అంది. నాతో పెట్టుకోకే 'వేటాడు వేధించు' సీరియల్‌లో రాధకు పట్టిన గతే నీకూ పడుతుంది జాగ్రత్త అంది. ఈ గొడవ ఎప్పుడు ఆగుతుందో అనుకున్నాడు. ఎవరు వచ్చి సర్ది చెప్పకుండానే 5 నిమిషాల్లో గొడవ సర్దుమణిగి ఎవరి ఇళ్లలోకి వాళ్లు వెళ్లారు. సుబ్బారావుకు చాలా ఆశ్చర్యమేసింది. వాచ్‌మన్‌ను అడిగితే, 'సార్ 306, 307 పక్క పక్క ఫ్లాట్స్ వారు. 306– జయ గారు. ఆమెకు ఒకే కొడుకు హృతిక్ ఇంటర్ చదువుతున్నాడు. 307– రమ గారు. ఆమె ఏకైక కూతురు నైనిక పది చదువుతోంది. రెండు కుటుంబాలు 'స్నేహమంటే ఇదేరా' సీరియల్ లాగా అంతకుముందు ఎంతో స్నేహంగా ఉండేవారు. కానీ




హృతిక్, నైనిక 'ప్రేమించుకుందాం రా' సీరియల్ చూసి నిజంగానే ప్రేమించుకుని పారిపోయారు. అప్పటి నుంచి 'పరువు హత్యలు' సీరియల్‌లో విలన్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది, అన్నట్లు మారింది వీళ్ల తండ్రుల పరిస్థితి. ఇక తల్లులేమో సీరియల్ మధ్యలో వచ్చే స్మాల్ బ్రేక్‌లో గొడవపడి సీరియల్ మళ్లీ మొదలుకాగానే వెళ్లిపోతుంటారు' అన్నాడు. మరి పనిమనుషులు ఎప్పుడు వచ్చి పనిచేస్తారు? అడిగాడు సుబ్బారావు. 'సార్ పని మనుషులే కాదు, ఇక్కడ ఏ పని జరగాలన్న స్మాల్ బ్రేక్‌లోనే జరుగుతాయి. అంతెందుకు సార్ ఫ్లాట్ నెం. 201లో ఉండే రామారావు గారి అమ్మాయి పెళ్లి సంబంధం సీరియల్ వల్లే క్యాన్సిల్ అయ్యింది' అన్నాడు. అదేంటి అంటే, పెళ్లి చూపులు 5 గంటలకు పెడితే మగ పెళ్లి వారికి సీరియల్ మిస్ అయిపోతుందంట. 6 గంటలకు పెడితే ఆడ పెళ్లివారి సీరియల్ మిస్ అవుతుందట. చివరకు చినికి చినికి గాలి వాన అయ్యి సంబంధమే క్యాన్సిల్ అయ్యింది సార్ అన్నాడు. సీరియల్ మిస్ అయితే ఏమవుతుంది, తర్వాత యూట్యూబ్‌లో చూసు కోవచ్చు కదా అన్నాడు సుబ్బారావు, కానీ అందాక వీరు ఆగలేరట సార్ అన్నాడు వాచ్‌మన్.

అంతా విని బుర్ర తిరిగి పోయింది సుబ్బా రావుకి. పాతతరంలో పనినే దైవంగా భావించేవారు. శ్రమశక్తిని ప్రేమించేవారు. పనులు లేని కాలంలో మాత్రమే వినోదాలను ఆస్వాదించేవారు. కానీ నేటి తరం వారికి పని చేయాలంటే బద్ధకం సోమరికి నిత్యం ఖాళీనే, ఆ ఖాళీలో వినోదాలకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. వాటి విరామంలో అసలు జీవితం గురించి ఆలోచిస్తున్నారు. ఆధునిక మాన వునికి టీవీ ఒక వ్యసనంగా మారింది.

అంతా విని బుర్ర తిరిగిపోయింది సుబ్బా రావుకి. పాత తరంలో పనినే దైవంగా భావించేవారు. శ్రమశక్తిని ప్రేమించేవారు. పనులు లేని కాలంలో మాత్రమే వినోదాలను ఆస్వాదించేవారు. కానీ నేటి తరం వారికి పని చేయాలంటే బద్ధకం. సోమరికి నిత్యం ఖాళీనే, ఆ ఖాళీలో వినోదాలకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. వాటి విరామంలో అసలు జీవితం గురించి ఆలోచిస్తున్నారు. ఆధునిక మాన వునికి టీవీ ఒక వ్యసనంగా మారింది. ముఖ్యంగా సీరియల్స్‌కు బానిసలై పోతున్నారు. పోనీ అవి ఏమైనా మంచితనాన్ని ప్రభోదిస్తున్నాయా అంటే సాటి వ్యక్తి పట్ల పగ, కోపం, ద్వేషం, హింసను ప్రేరేపిస్తు న్నాయి. సమాజంలో ప్రతి నేరానికి సీరియళ్లు ప్రేరణగా నిలుస్తున్నాయి. టీవీ కార్యక్రమాలు నేరస్తులకు ట్రైనింగ్ ఇచ్చే ప్రోగ్రామ్స్‌గా మారు తున్నాయి. టీవీ ఛానెల్ వారికి రేటింగ్ ప్రధానం. తమ రేటింగ్ పెంచుకోవడానికి మితిమీరిన హింసను, సెక్స్‌ను ప్రోత్సహిస్తున్నారు. సీరియల్స్ వల్ల మనిషికి విచక్షణే నశిస్తుంది. ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారు. వ్యక్తుల మైండ్‌సెట్ మార్చే టీవీలను స్వచ్ఛందంగా బహిష్కరించాలి. అది తనతోనే మొదలు కావాలని ఇంట్లోకెళ్లి బళ్లున టీవీని బద్దలుకొట్టాడు సుబ్బారావు.

అది చూసి 'సార్ టీవీ మీకు అక్కరలేకుంటే నాకైనా ఇవ్వొచ్చు కదా అనవసరంగా ఖరీదైన టీవీని బద్దలు కొట్టారు' అన్నాడు వాచ్‌మన్ రాజు. 'ఈ టీవీతో ఇంకొకరి జీవితం నాశనం కావడం నాకు ఇష్టం లేదు' అన్నాడు సుబ్బారావు.

With Best Compliments From :



SRI LAKSHMI
HOME NEEDS
MFRS : STEEL & WOODEN FURNITURE
Spl : Imported Furniture & Interior Works


SERVICE TO SOCIETY
SLHN

Proprietor
K. VENKATESWARLU, M.Sc. D.G.L.

H.No. 16-11-741/10/D, Opp : Konark Diagnostic Centre,
Dilsukhnagar, HYDERABAD - 500 036, T.S.
(O) 040-48599677

# ‘ఉక్కు’ పల్లెల తెలంగాణ

తెలంగాణలో చాలా గ్రామాల పేర్లు ఇనుము ఉక్కు పరిశ్రమకి సంబంధించిన పారిభాషిక పదాలకు దగ్గరగా ఉంటాయి. కొలిమికి, కమ్మరి పనివారికి, చిట్టానికి, లోహానికి సంబంధించి చాలా నామాలు ఇక్కడ కనిపిస్తాయి. పేర్ల ఆధారంగా ఆ పరిశ్రమ ఆనవాళ్లను ఈ ప్రాంతంలో గుర్తించవచ్చు. ఇనుంపల్లి, దిందుర్తి, ఇందుర్తి, ఇందూరు, ఇనుగుర్తి, అయిస్‌పురం, అయిపేట పేర్లు కలిగిన గ్రామాలు ఎన్నో. ఇవన్నీ ఇక్కడ వర్ధిల్లిన ఇనుము పరిశ్రమకు ఆధారాలే. నిజామాబాద్ జిల్లా కేంద్ర పూర్వనామం ‘ఇందూరు’. ఇనుమూరే ‘ఇందూరు’గా మారింది. ప్రాచీన, మధ్యయుగాల్లో ఇనుము, ఉక్కు వ్యాపార కేంద్రంగా వర్ధిల్లిన ఈ పట్టణాన్ని ‘ఇనుమూరు’గా పిలిచేవారంటే ఆశ్చర్యం లేదు. ఇంద్రుడు కూడా లోహ ఆయుధాన్ని ధరించి నాడనే విషయాన్ని గుర్తించుకోవాలి. ఈ ఇందూరుకి సమీపంలోనిదే ఇందల్‌వాయి గ్రామం. కరీంనగర్ జిల్లాలోనూ ఒక ఇందూరు ఉంది. జగిత్యాల మండలంలో అయిస్‌పురం ఉంది. నేటి హబ్సిపురం అదే. అయిపేట ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామం. ఈ పేరు కలిగిన గ్రామాలు మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ ఉన్నాయి.




ఇనుము తయారీలో కొలిమి కీలకమైనది. కొలింపల్లి, కొలిమికుంట, కొలిమాల, కొడిమ్యాల, కొలింపేట అనే గ్రామాలు కొలిమికి గుర్తుగాను, కమార్‌పల్లి, కమ్మరికుంట, కమ్మరికాని పల్లి, కమ్మట్ల అనే గ్రామాలు కమ్మరి పనివారికి ఉన్న ప్రాముఖ్యాన్ని బట్టి వచ్చి ఉంటాయి. ఉక్కు కరిగించే ప్రాంతాలకు గుర్తుగా కావచ్చు బట్టిపల్లి, చిట్టిపల్లి పోతారం మొదలైన గ్రామాలు ఉన్నాయి. బట్టికి సంబంధించిన పేర్లు ఉండటమే కాకుండా ఆ గ్రామాల్లో ఇనుము, ఉక్కు తయారైన ఆనవాళ్లు కూడా అనేకంగా ఉన్నాయి. ‘బట్టీ’ ఇనుము, ఉక్కు కరిగించడానికి ఉపయోగించేవారు. బట్టిపల్లి, బట్టిపల్లి పోతారం మొదలైన గ్రామాలు ఉన్నాయి.

ఇనుమును కరిగించగా వచ్చే వ్యర్థాన్ని చిట్టెం అని పిలుస్తారు. చిట్టెం కుప్పలు విస్తృతంగా ఉన్న గ్రామాలను నేడు ‘చిట్యాల, చిట్టాపురం, చిట్టెంల, మెట్లచిట్టాపూర్, గట్ల చిట్టాపూర్ అనే పేర్లతో పిలుస్తున్నారు.

ఇట్లా ఇనుము, ఉక్కు పరిశ్రమకి సంబంధించిన అనేక గ్రామాల పేర్లే కాక ఈ పరిశ్రమతో అనుబంధం ధ్వనించే శబ్ద లక్షణాలు కలిగిన గ్రామాల పేర్లు కోకొల్లలుగా ఉన్నాయి. ‘కల్’ లేదా ‘కల్లు’ అంటే రాయి అని అర్థం. కల్లూరు, రాయగుంట, రాయికల్, తాడికల్, ఇరుకుల్ల, రేచపల్లి, పోతుగల్, రేపాక, గూడికల్, పానకల్, ముష్కల్ మొదలైన గ్రామాల పేర్లు రాయికి అనుబంధంగా ఉన్నాయి. అంతేకాకుండా ‘కల్లెడ-కల్లు+ఎడ’ ఎడకల్లు, కల్లెడ అయింది. ఎడకల్లు అంటే మెత్తటి రాయి అని అర్థం. కల్లెడ గ్రామాలు ఈ ప్రాంతంలో అనేకం ఉన్నాయి. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో నాలుగేసి చొప్పున కల్లెడ గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఇనుము, ఉక్కు పరిశ్రమకు గుర్తుగా చిట్టెపుకుప్పలు, ఉక్కు పావుల కుప్పలు కూడా ఉన్నాయి.


అలాగే నిప్పుకు, మంటకు సంబంధించిన గ్రామాల పేర్లు కొన్ని ఉన్నాయి. ‘కథలాపురం-కథలం’ అంటే ‘నిప్పు’. వెలుగుమట్ల, వెల్గొండ, వెల్లందుల, వెల్గనూర్, వెల్గటూర్, వెల్గాపురం, ఎలబాక, ఎలిగేడు, ధీకొండ వంటి గ్రామ నామాలు మండే కొలిమికి గుర్తుగా వచ్చినవేనని చెప్పుకోవచ్చు. ఈ గ్రామాలన్నింటిలో చిట్టెపుకుప్పలుండటం విశేషమే. ‘ఆర్నకొండ’ అంటే ‘ఆరనికుండ’ లేదా ‘మండే కొలిమి’ అని అర్థం. ఈ గ్రామం మొత్తం చిట్టెపుకుప్పల మీదనే నిర్మించుకున్నారు.

వేడి చేయడం, మరిగించడం అనే అర్థం వచ్చే గ్రామ నామాలూ కనిపిస్తున్నాయి. ఉదా: కాచుపల్లి, కాచాపురం, కాచారం మొదలైనవి. చొప్పదండిగా వ్యవహరిస్తున్న గ్రామం చిట్టెపుకుప్పలున్న గ్రామమే.

చరిత్రపుటల్లో చెరగని ఖ్యాతి కోన సముద్రానికి ఉంది. దక్కన్ నుండి డెమాస్కస్‌కు ప్రయాణించిన ఉక్కు ముద్దలు ఈ కోన సముద్రంలోనే తయారయినాయి. కోన సముద్రం నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలంలో ప్రస్తుతం ఈ గ్రామాన్ని కోన సముందర్ అని పిలుస్తున్నారు. ఈ గ్రామం భారతదేశపు ఉక్కు పరిశ్రమకి గొప్ప పేరు తెచ్చిపెట్టింది.

కోన సముద్రం ఇనుము, ఉక్కు పరిశ్రమ ఆవిర్భావం, విస్తరణ గురించి ఎటువంటి చారిత్రక ఆధారాలు స్థానికంగా లభ్యం కావడం లేదు. మధ్యయుగపు చరిత్రకారుల రచనల్లోను, ఆయా కాలాల్లోనూ భారతదేశాన్ని సందర్శించిన యాత్రికుల రచనల్లోనూ, విదేశీ వాణిజ్య లేఖనాల్లోనూ, అక్కడక్కడ ఉదాహరించిన విషయాల ఆధారంగా ఈ గ్రామ ప్రాశస్త్యాన్ని తెలుసుకోవడం తప్ప ఇతర ఆధారాలు ఏమీ లేవు. కేంద్ర, రాష్ట్ర పురాతత్త్వ శాఖవారు ఇక్కడ ఎటువంటి త్రవ్వకాలు నిర్వహించలేదు. ఇక్కడ దొరికిన వస్తు విశేషాల ఆధారంగా శాస్త్రీయంగా ఎలాంటి కాలనిర్ణయం జరగలేదు. కాబట్టి ఇక్కడి పరిశ్రమ గురించి ఏం చెప్పిన అసమగ్రమే అవుతుంది. తెలంగాణ గ్రామాల్లో తయారయిన ఉక్కు కోనసముద్రం ఉక్కు పేరుతోనే చలామణి అయింది.

**తెలంగాణాలో ఇనుము ఉక్కు పరిశ్రమ**
**‘ప్రాచీన చారిత్రిక ఆనవాళ్లు’ నుంచి**


पर्यावरण
की सुरक्षा का
संकल्प
इस संकल्प ने हमारे मन-मानस
में गहरी जड़ पकड़ ली है
कोल इण्डिया लिमिटेड
विश्व की वृहत्तम कोयला उत्पादक संस्था
A Maharatna Company
प्रकृति के अस्तित्व में ही हमारा अस्तित्व है




# శక్తికి, శాంతికి సంకేతం స్వస్తిక్



భావాలను వ్యక్తం చేయడానికి సంకేతాలు వాడతారు. ఇవే ప్రతీకలు- సింబల్స్. ఈ పద్ధతినే సింబాలిజం అంటారు. వందల ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా సింబాలిజం వాడుకలో ఉంది. నిజానికి అదొక పెద్ద ప్రాచీనశాస్త్రం.

ఓంకారం, గద, పద్మం, త్రిశూలం, చక్రం, శంఖం; పరమతాల వారి సిలువ, సినీవాలి అన్నీ సంకేతాలే. లేదంటే ఒక భావనకు, విశ్వాసానికి గుర్తులే. అలాంటి సంకేతాలలో స్వస్తిక్ ప్రధానమైనది. ప్రపంచవ్యాప్తంగా, ప్రాచీనకాలం నుంచి ఉపయోగిస్తున్న గుర్తు ఇది.

'స్వస్తిక్'-అంటే? సు-అస్తి-అంటే మంచి జరుగుగాక అని అర్థం. ఇంటి మీద, పూజా మందిరాలు, పుస్తకాల అట్టల మీద కూడా నేటికీ స్వస్తిక్ గుర్తు దర్శనమిస్తూనే ఉంది. అన్ని కోణాలు కనిపించినా దీని నిర్మాణం సులభమే.

ఒక నిలువు గీత దీనిపై ఒక అడ్డగీత గీయాలి. ఈ నాలుగు భాగాలకు నాలుగు కోణాలు ఉంటాయి. అంతే!

పై నుండి ఈ కోణాలు వరుసగా తూర్పు, దక్షిణం, పడమర, ఉత్తరం వైపునకు చూస్తూ ఉంటాయి. ఇవి సూర్య చైతన్యానికి సంకేతం. నాలుగు గీతలు నాలుగు రుతువులు - నాలుగు వేదాలు. అంటే విశ్వ ప్రాణశక్తిని భారతీయులు స్వస్తిక్ రూపంలో దర్శించారు. చతురాశ్రమాలు, చతుర్విధ పురుషార్థాలు, చాతుర్ వర్ణాలు, సామదాన భేద దండములనే చతురుపాయాలు- ఇలా చాలా అర్థాలున్నాయి. కానీ వాటిలో ప్రధానమైనది గగనంలో సూర్య గమనమే! ఓం అనే అక్షరం కొద్ది మార్పులో స్వస్తిక్ అవుతుంది. క్రైస్తవులు తమకు తెలియకుండానే స్వస్తిక్‌ను సిలువ రూపంలో పూజిస్తున్నారు.

శర్మణ్య అనే సంస్కృత పదం నుండి జర్మనీ అనే పదం పుట్టిందన్న వాదం ఉంది. తాము ఆర్య సంతతివారమని జర్మనులు చెప్పుకుంటారు. అందుకే స్వస్తిక్‌ను పూజిస్తారు. అడాల్ఫ్ హిట్లర్ సైనికుల దుస్తుల మీద స్వస్తిక్‌ను అలంకరించాడు.

మార్వాడీల నూతన ఆర్థిక సంవత్సరం దీపావళికి ప్రారంభమవుతుంది. అందుకని తమ పుస్తకాల అట్టలపై పసుపు కుంకుమల సంకేతాలను చిత్రీకరిస్తుంటారు.

'స్వస్తి జగత్ త్రయీ భువన శాసనకర్తకు...' ఇది శ్రీమద్ భాగవతంలోని వామనావతార ఘట్టంలోని పద్యం. ఐతే వ్యావహారికంగా ఇక నీ పని స్వస్తి అంటే-నీ భరతం పడతాను అనే అర్థం కల్పించారు. స్వస్తిక్ పుట్టుపూర్వోత్తరాలు చారిత్రకంగా పరిశీలిస్తే దీనికి వేల సంవత్సరాల ప్రాచీనత ఉన్నట్లు సాక్ష్యాధారాలు దొరికాయి.

ఉక్రెయిన్‌లోని మెజిన్‌లో పురాతత్వ శాస్త్రవేత్తలకు గరుడ పక్షి, స్వస్తిక్ గుర్తులు దొరికాయి. అవి ఒక ఏనుగు దంతం మీద చెక్కిన చిహ్నాలు. చైనా, టిబెట్, జపాన్‌లలోని బౌద్ధులు స్వస్తిక్ చిహ్నాన్నీ, ధర్మచక్రాన్నీ ప్రచారం చేశారు. చక్రం అంటే కాలచక్రం. స్వస్తిక్ అంటే సూర్యుడు. క్రీస్తు పూర్వం ప్రపంచమంతా సూర్యోపాసన ఉండేది. 'పాత నిబంధన'లో సూర్య దేవాలయాల ప్రసక్తి తరుచూ రావటం గమనార్హం. ఆసియా, ఐరోపా, అమెరికా ఖండాలలో కూడా స్వస్తిక్ పవిత్ర చిహ్నమే. కార్బన్ పరీక్షల ద్వారా లభించిన సమాచారం ప్రకారం 12,000 సంవత్సరాలకు పూర్వమే స్వస్తిక్ గుర్తు ఉన్నట్లు నిర్ధారించారు. నొనాజో

orange TOURS & TRAVELS
www.orangetravels.in

orange CARGO CARRIERS
www.orangecargo.in

24/7 Help Line : 040 35219999/ 040 44454647



*Large Operator Segment Best Operator Award South by Prawaas*

*Red Bus People-Choice Award for South in Prawaas by Red Bus*

*Orange Wishing you all a very Happy, Prosperous & Safe Diwali!*



*Our Services*

**Bus Ticket Booking**

*From and To all Major cities and Towns of Telangana, Andhra Pradesh,karnataka, Tamil Nadu, Maharashtra, kerala,Goa & Pondicherry*

**Overnight Express Cargo Services**


*From and To all Major cities and Towns of Telangana, Andhra Pradesh,karnataka, Tamil Nadu, Maharashtra,kerala,Goa & Pondicherry*

**Cargo and Parcel Services**

*(PAN INDIA SERVICES)*




Book Bus Ticket @ www.orangetravels.in




తెగవారు అనారోగ్యం, అంటు వ్యాధులను పారద్రోలడానికి స్వస్తిక్‌ను పూజిస్తారు. దీని అంతరార్థం మనకు తెలిసిందే!

సమస్త రోగాలను నివారించేది సూర్య నారాయణుడేనని విశ్వం విశ్వసిస్తుంది.

**గరుడపక్షి- (ఈగిల్)**

సుపర్ణుడు – అతని రెండు రెక్కలు ఉత్తరాయణ, దక్షిణాయనాలు. గరుడుడిపై ఎక్కిన స్వస్తిక్ సూర్యనారాయణుడే. దీనినిబట్టి సృష్టి ప్రారంభం నుండి సూర్యారాధన ప్రపంచమతాలన్నింటిలోను సాధారణ అంశంగా కనపడుతున్నది.

ఉదా: 'కొండపై అతడు సూర్యునివలె ప్రకాశించెను' (కొత్త నిబంధన)

స్వస్తిక్ చుట్టూ ఒక వలయం కూడా గీస్తారు. నాగరి భాషలో శుభ్–లాభ్ అని కూడా రాస్తారు.

హిందువుల సంకేతాలలో ఓంకారం, స్వస్తిక్, చక్రం, త్రిశూలం, డమరుకం, కమలం, శంఖం చాలా ముఖ్యమైనవి. కాషాయ వర్ణం స్వస్తిక్‌ను పసుపు కుంకుమలతో నిర్మించటం, ఉదయారుణ సంధ్యా సంకేతం. అనంత శక్తికి, శాంతికి


**హిందువుల సంకేతాలలో ఓంకారం, స్వస్తిక్, చక్రం, త్రిశూలం, డమరుకం, కమలం, శంఖం చాలా ముఖ్యమైనవి. కాషాయ వర్ణం స్వస్తిక్‌ను పసుపు కుంకుమలతో నిర్మించటం, ఉదయారుణ సంధ్యా సంకేతం. అనంత శక్తికి, శాంతికి అనంత విజయానికి స్వస్తిక్ సంకేతం.**

**సూర్యుడు అందరికీ సమానంగానే, శత్రుమిత్ర భేదం లేకుండా, వెలుగును ప్రసాదిస్తాడు. కాబట్టి స్వస్తిక్ అనంత ప్రేమకు సంకేతం.**




అనంత విజయానికి స్వస్తిక్ సంకేతం.

సూర్యుడు శత్రుమిత్ర భేదం లేకుండా, అందరికీ సమానంగానే, వెలుగును ప్రసాదిస్తాడు. కాబట్టి స్వస్తిక్ అనంత ప్రేమకు సంకేతం.

**నాలుగు రేఖలు**

బ్రహ్మ (వేదం) ఆశ్రమములు పురుషార్థములు– అని వ్యాఖ్యానించారు.

విష్ణువు నాభి నుండి బ్రహ్మ వచ్చాడు. అంటే సృష్టికి స్వస్తిక్ మూలం. ఆధునికశాస్త్రంలో బిగ్‌బాంగ్ థియరీ–స్వస్తిక్‌యే. స్వయంగా విఘ్నేశ్వరుడు, సరస్వతి, లక్ష్మి, పార్వతి (త్రిశక్తి) అని ఒక వ్యాఖ్యానం దానిది. అత్యంత ప్రాచీనమైన అస్తిక (అజ్‌టెక్– మెక్సికో) సంస్కృతి నుండి నేటి బాలి ద్వీప సంస్కృతి వరకు ప్రతిచోటా స్వస్తిక్ కనపడటం ఆశ్చర్యం!

స్వస్తిక్ నాభి (రెండు రేఖలు ఖండించే ప్రాంతం) విశ్వావిర్భావానికి సంకేతం.

**సేకరణ : ఆచార్య శివప్రముని**

# ఆరోగ్యానికి తులసి 'కోట'



తులసి ఆధ్యాత్మిక, ఆరోగ్య భావనల సమ్మిళితం. భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మిక, ఆరోగ్యపరంగా దీనికి గల స్థానాన్ని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తులసి మొక్కను ఎంతో పవిత్రంగా భావిస్తారు. తులసిని 'బృంద'అనీ వ్యవహరిస్తారు. తులసిని లక్ష్మీదేవికి ప్రతి రూపంగా కొలుస్తారు. తులసి కోట ఇంట్లో ఉంటే దోషాలు ఉంటే తొలగిపోతాయని నమ్మకం.

**'యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః**
**యదగ్రే సర్వవేదాశ్చ తులసీంత్వాం నమామ్యహం'**

(మొదలులో సర్వతీర్థాలు, మధ్యభాగంలో సర్వదేవతలు, అగ్రభాగాన సర్వవేదాలు కొలువుదీరిని తులసీమాత ప్రణామాలు) అంత విశిష్టత కలిగిని తులసిన దైవ స్వరూపంగా భావిస్తారు. అంతేకాదు, తులసి అగ్రభాగాన బ్రహ్మదేవుడు, మధ్యలో శ్రీమహావిష్ణువు, కాండంలో పరమశివుడు, కొమ్మలలో అష్టదిక్పాలకులు నివసిస్తారని పురాణవాక్కు. శ్రీమహావిష్ణువు తులసీదళ అర్చన ప్రియుడు. విష్ణువును ఆరాధించిన తులసి ఆయన వివిధ అవతారాలకు సంబంధించిన పండుగల్లో అగ్రగామిగా ఉంటుంది. అనంత భోగభాగ్యాలకు లొంగని దేవదేవుడు దేవకీనందనుడు రుక్మిణీదేవి భక్తితో సమర్పించిన తులసిదళానికి 'తూగడం'బట్టి దాని విశిష్టత అవగతమవుతుంది.

**దివ్వెల పండుగనాడు తులసి అర్చన**

దీపావళి సందర్భంగా తులసి మొక్కచుట్టూ మట్టి ప్రమిదలో దీపాలు వెలిగిస్తారు. బాణసంచా కూడా కాలుస్తారు. కార్తిక శుక్ల ద్వాదశి నాడు తులసి మొక్కకు చెరకు గడలతో పందిరి వేసి, మామిడి తోరణాలు కట్టి శ్రద్ధలతో పూజిస్తారు.

ఆరోగ్య కోణంలో తులసిని సర్వరోగ నివారణిగా భావిస్తారు. దీని ఆకులకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి నాడులకు ఔషధంలా, జ్ఞాపకశక్తిని పెంపొందించేవిగా పనిచేస్తాయి. ఇది నిరంతరం ప్రాణవాయువును వదులుతూ వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. తులసి ఇళ్లలో ఉండడం శాస్త్రీయంగా మంచిదని విదేశీయులు కూడా భావిస్తారు. తులసి ఆకుల రసం ఆయుర్వేదంలోనూ, గృహ వైద్యం చిట్కాలలో విస్తృతంగా వాడుతారు. జలుబు, తలనొప్పి, పొట్టకు సంబంధించిన వ్యాధులు, వాపులు, గుండె జబ్బులు, మలేరియా వంటి చాలా రకాల రుగ్మతల నివారణ దీనిని వాడుతారు.



దీపావళి
శుభాకాంక్షలు
CONGRATULATIONS
ON BEING APPOINTED AS
INDEPENDENT DIRECTOR
IN
STEEL AUTHORITY OF INDIA LIMITED (SAIL)
(THE PRESTIGIOUS MAHARATNA COMPANY)
SHRI SAGI KASHI VISWANATHA RAJU
CO-CONVENOR, AP BJP PRAVAS YOJANA
WITH BEST COMPLIMENTS FROM
KRISHNAM RAJU
CITY VICE PRESIDENT
BJP VISAKHAPATNAM
MANJULA
CITY SECRETARY
BJP VISAKHAPATNAM
RAMESH D
COORDINATOR, WEST ASSEMBLY
BJP VISAKHAPATNAM
SUNDAR
CO-CONVENOR, SOCIAL MEDIA
BJP VISAKHAPATNAM



ఖగోళశాస్త్రం- గ్రహగతులను అధ్యయనం చేసే ఆ మహోన్నత శాస్త్రం మన ప్రాచీన భారత శాస్త్ర దృక్పథం గతిని గొప్ప మలుపు తిప్పింది. జ్యోతిష వేదాంగం ఈ శాస్త్రం, అందులోని లోతుపాతులను పరిచయం చేసినా, అందులోని మౌలికాంశాలను పరిష్కరించిన ఘనత ఆర్యభట్టుకే దక్కుతుంది. ఆయన గ్రంథమే 'ఆర్యభట్టీయం'. 121 శ్లోకాలలో ఆర్యభట్టు తన సిద్ధాంతాన్నీ, ఖగోళ నిర్వచనాలను ఈ గ్రంథంలోనే ప్రతిపాదించాడు.సూర్యచంద్ర గ్రహాల గతులు, ఆయా గ్రహాల స్థానం, గ్రహణాల లెక్కింపు వంటివన్నీ ఆయన తన గ్రంథంలో విశదీకరించాడు. పరిభ్రమణ ప్రక్రియలో భూమి ఉన్నప్పుడు దీని నీడ చంద్రగ్రహం మీద పడిన ఫలితమే చంద్ర గ్రహణమని ఆయన చెప్పాడు. అలాగే చంద్రగ్రహం నీడ భూగ్రహం మీద పడిన ఫలితం- సూర్యగ్రహణం. నిజానికి గ్రహణాలు రాక్షసుల చర్యల ఫలితాలని నమ్ముతున్న కాలంలో ఆర్యభట్టు ఇలాంటి సిద్ధాంతం తీసుకువచ్చాడు. ఆర్యభట్ట సిద్ధాంతాలను, వివరణలను వరాహమిహిరుడు తన పంచ సిద్ధాంతిక గ్రంథంలో విశ్లేషించాడు. అలాగే తన కాలంలో ఖగోళశాస్త్రం మీద ఉన్న ఐదు అధ్యయన విధానాలను కూడా పరిచయం చేశాడు. వేదాలలో ప్రస్తావించిన ఖగోళ సూత్రాలకు ఆవలకు వెళ్లి శోధించడమే ఆర్యభట్టు ఘనత. వేదాలలో ఖగోళం గురించి ఎన్నో ప్రస్తావనలు కనిపిస్తాయి. అదంతా ఉపమానాలు, ఉత్ప్రేక్షలతో ఉండడంతో గ్రహించడం కష్టంగా మారిందంటారు. ఆనాడు ఈ శాస్త్రాన్ని నక్షత్ర విద్య అనేవారు. ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేసిన వారిని, అంటే ఖగోళశాస్త్రవేత్తలను నక్షత్ర దారియ లేదా గణక అని పిలిచేవారు.

# సూర్యచంద్రుల గమనాన్ని చెప్పిన ఆర్యభట్టు




మా శ్రేయోభిలాషులకు, ఖాతా దారులకు...
దీపావళి శుభాకాంక్షలు
VIJAY
BUILDERS
Always the Right Choice !
K. VIJAYA BHASKER REDDY
VIJAY BUILDERS
SRI SAI STEEL TRADERS
Plot No: 2-183, Beside JNTU,
Mumbai Highway,
Sai Nagar, Kukatpally - 500085.







క్రీ.శ.476కు చెందిన ఆర్యభట్టు రచన ఆర్యభట్టీయం భూమి తన చుట్టూ తాను పరిభ్రమిస్తోందని చెప్పింది. గ్రహాల కక్ష్యలన్నీ సూర్యుడితో సాపేక్షంగా ఇది పరిశీలించింది. ఒక్కో గ్రహం, సూర్యుడు, చంద్రుడు, ఇవన్నీ తమ తమ స్వీయ పరిధులపై ఉన్నాయి. నక్షత్రాలు మిగిలిన పరిధులన్నిటికన్నా అతిపెద్ద పరిధి మీద ఉన్నాయి. విష్ణుపురాణంలో సూర్య కేంద్రీయమైన గ్రహగతుల గురించి స్పష్టంగా ఉంది. సూర్యుడు సర్వకాలాలలోనూ మధ్యందిన భాగంలో స్థిరంగా ఉంటాడు. ఉదయాస్త మయాలు ఎల్లవేళలా ఒకదానికొకటి ఎదురు బదురుగా ఉంటాయి గనుక, ప్రజలు తమ కంటికి సూర్యుడు కనబడుతున్నప్పుడు సూర్యుడు ఉదయించాడనీ, ఆయన కంటికి కనబడనప్పుడు అస్తమించాడనీ అంటూ ఉంటారు. సర్వదా ఒకే స్థానంలో ఉండే సూర్యుడికి ఉదయంగానీ, అస్తమయంగానీ ఉండదు.


ప్రామాణికమైన ఈ ఖగోళశాస్త్ర గ్రంథాలు రెండువేల సంవత్సరాలకు పూర్వమే ప్రచారంలో ఉన్నాయి. వీటిలో నక్షత్రాల ఆధారంగా కాక, రాశి చక్రంలోని ద్వాదశ రాశులను బట్టి లెక్కలు గట్టేవారు. ఈ మార్పు గ్రీకులతో సంబంధం వల్ల వచ్చిందని కొందరు ఊహిస్తున్నారు. కానీ ద్వాదశ రాశి చక్రం పురాతన భారతీయ గ్రంథాలలో అంతర్భాగం.

ప్రస్తుత కలియుగం క్రీ.పూ.3102 ఫిబ్రవరి 17/18 నాడు ప్రారంభమైంది. సగటు రేఖాంశాలను అతి పురాతన కాలాలైన కల్పాలు, యుగాల, ప్రారంభాల నుంచీ గడచిన రోజుల సంఖ్య ఆధారంగా గుణించేవారు. ప్రాక్చక్రాలను, ఉత్కేంద్ర వృత్తాలను ఉపయోగించి గ్రహగతులను గుణించేవారు. అతివర్తన దోషాలకు సవరణ చేయటం ద్వారా గ్రహణాలను మరింత కచ్చితంగా నిర్ణయించేవారు. ఈ గణితాలలో అంకగణిత, బీజగణిత, జ్యామితి విధానాలను, సాధారణ మరియు గోళ త్రికోణమితులను గూడా ఉపయోగించేవారు. 1. గ్రహాల రేఖాంశ రేఖ (లాంగిట్యూడ్స్) నిర్ణయాలు, రాహు కేతువుల గతులు. 2. కాలగమనంలో ఈ గణితాల సవరణలు 3. చంద్రగ్రహణ, సూర్య గ్రహణాలు 4. ఛాయలవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు 5. చంద్రుని దశలు 6. సూర్యకేంద్రంగా గ్రహాల ఉదయాస్తమయాలు 7. నక్షత్రాల గ్రహాల మూఢములు 8. ఖగోళ పరికరాలు వంటి అనేక విషయాలను తమ గణిత సిద్ధాంతాలతో వారు సాధించారు.

### వేదాంగ ఖగోళ విజ్ఞానం

ఇతర దేశాల ఖగోళ శాస్త్రవేత్తల వలెనే మన వైదిక ఖగోళ శాస్త్రవేత్తలు కూడా సూర్యచంద్ర గతుల సమయాలు ఒకే రకంగా ఉన్నాయని గ్రహించారు. సూర్యచంద్ర గతులను పొంతన చేయటం కోసం 95 సంవత్సరాల చక్రం ఒకటి ఉందని, యజుర్వేద రుషి యాజ్ఞవల్క్యుడికి తెలుసు. సూర్యగతి కేవలం సమవృత్తంగా లేదని కూడా ఆయనకు తెలుసు. క్రీ.పూ.రెండవ సహస్రాబ్దికి చెందిన వేదాంగ జ్యోతిషకర్త లగధుడు తనకంటే పూర్వీకుల పంచాంగ గణిత రీతులను దాటి, ఓ అడుగు ముందుకు వేసి, సూర్యచంద్రుల మధ్య గతులను నిర్ణయించే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ గ్రంథంలోని అంతర్గత సాక్ష్యం సుమారు క్రీ.పూ.1300కి సంబంధించినది.

ఖగోళ శాస్త్రీయ సిద్ధాంతాలు క్రీ.పూ.మొదటి సహస్రాబ్ది ప్రాంతాల్లో రావడం ప్రారంభించాయి. సంప్రదాయం ప్రకారం 18 సిద్ధాంతాలుండేవి కానీ, వాటిల్లో కొన్నే మిగిలాయి. ప్రతి సిద్ధాంతానికీ తన సొంత ధ్రువాంకాలు ఉన్నాయి.




### జీవ పరిణామ సిద్ధాంతం

మహాభారతంలోనూ, పురాణాలలోను, మానవుల ఆవిర్భావం గురించి, పరిణామచక్రం గురించి, వివరాలున్నాయి. మొక్కలతోనూ, వివిధ రకాల జంతువులతోనూ మొదలై క్రమ పరివర్తన చెంది మానవుడు ఆవిర్భవించాడని చెప్పడం కనిపిస్తుంది. వైదిక జీవ పరిణామ సిద్ధాంతంలో ఉత్తమ జీవులుగా పరిణామం చెందాలన్న ప్రేరణ ప్రకృతి సహజంగా ఉంటుంది. నిర్జీవ స్థితి నుంచీ క్రమంగా ఉత్తమోత్తమ జీవ భూమికలకు పరిణామం జరిగే ప్రక్రియ మౌలిక గుణాలైన సత్వ రజస్తమస్సుల విభిన్న నిష్పత్తుల కలయికకు ఫలితం కావచ్చు. పరిణామం చెందని దశలో, విశ్వద్రవ్యంలో ఈ మూడు గుణాలూ సమపాళ్లలోనే ఉంటాయి. ఇక సృష్టి పరిణామం జరుగుతున్న కొద్దీ విభిన్న పదార్థాలలో గానీ, జాతులలోగానీ, ఈ గుణాల్లో

*With Best Compliments from :*

# GOKUL & CO.

Distributors for : **TIDE WATER OIL CO. (I) LTD.,**


Veedol ENGINE OILS

ENEOS

Plot No : 3, Phase II, Auto Nagar, **Nellore** - 524 004
Ph : 0861 - 2366037, 2366048.
e-mail : gokulco@yahoo.co.in


**Branch Office :**

6-11-E-20, MRSM Complex, NH-7,
Bypass Road, Ananthapur.



ఏదో ఒకటి ప్రబలమై, ఆ వ్యక్తికి, లేక ద్రవ్యానికి, ప్రత్యేక స్వభావాన్ని సంతరించి పెడుతుంది. సృష్టి లయల ఆవృతాలు గల జీవసిద్ధాంతంలో, పరిణామమనే భావన సహజమే కావచ్చు.

భారతీయ రసాయన శాస్త్రం ఎన్నో రకాల క్షారాలను, ఆమ్లాలనూ, లోహ లవణాలను, వివిధ భస్మీకరణ ప్రక్రియల ద్వారానూ, బాష్పీకరణ ప్రక్రియల ద్వారాను ఆవిష్కరించింది. తరచుగా ఈ ఆవిష్కరణలు ఔషధాలను తయారు చేసే ప్రక్రియలోంచీ ఆవిర్భవించినవే. లోహశాస్త్రజ్ఞులు ముడి ఖనిజాలనుంచీ వివిధ లోహాలను వెలికి తీసే సమర్థవంతమైన ప్రక్రియలను రూపొందించారు. హిస్టరీ ఆఫ్ హిందూ కెమిస్ట్రీ పేరుతో ప్రఫుల్ల చంద్ర రే ఎన్నో అంశాలను అందించారు. వృంద, రసరత్నాకర, రసార్ణవ, రసహృదయ, రసేంద్ర చూడామణి, రసప్రక్షస సుధాకర, రస చింతామణి, రసకల్ప, రసరాజలక్ష్మి, రసప్రదీప, ధాతుక్రియ వంటి ఎన్నో సంస్కృత గ్రంథాల గురించి పీసీ రే తన పుస్తకంలో వివరించారు. ఎనిమిదో శతాబ్దానికి చెందిన ఖలీఫాలు మన ఆయుర్వేద గ్రంథాలను ఎన్నింటినో పర్షియాలోకి అనువదించడానికి ప్రోత్సాహంకల్పించిన సంగతిని కూడా రే తన గ్రంథంలో వెల్లడించారు. ఒకనాడు రసాయన శాస్త్రాన్ని ఇక్కడ అల్కెమి అని పిలిచారు. తక్షశిలలో తొలినాటి భారతీయ రసాయనశాలను కనుగొన్నారు. ఇతర లోహాలను బంగారంగా మార్చే ప్రక్రియతో మన దేశంలో రసాయన శాస్త్రం తొలి అడుగులు వేసింది. దీని జాడలు వేదాలలోను, హరప్పా, మొహెంజదారో తవ్వకాలలోను కనిపించాయి.




భారతీయ రసాయన శాస్త్రం ఎన్నో రకాల క్షారాలను, ఆమ్లాలనూ, లోహ లవణాలను, వివిధ భస్మీకరణ ప్రక్రియల ద్వారానూ, బాష్పీకరణ ప్రక్రియల ద్వారాను ఆవిష్కరించింది. తరచుగా ఈ ఆవిష్కరణలు ఔషధాలను తయారు చేసే ప్రక్రియలోంచీ ఆవిర్భవించినవే. లోహశాస్త్రజ్ఞులు ముడి ఖనిజాలనుంచీ వివిధ లోహాలను వెలికి తీసే సమర్థవంతమైన ప్రక్రియలను రూపొందించారు. హిస్టరీ ఆఫ్ హిందూ కెమిస్ట్రీ పేరుతో ప్రఫుల్ల చంద్ర రే ఎన్నో అంశాలను అందించారు.

## రేఖాగణితము - గణితశాస్త్రము

భారతీయ రేఖాగణితం అతి ప్రాచీన వైదిక యుగంలో మొదలైంది. యజ్ఞ వేదికా నిర్మాణ నియమాల ప్రకారం వృత్తాకార వేది (భూమి) వైశాల్యంతో సమానమైన వైశాల్యంగల చతురస్రాకార వేదిని (ఆకాశం) నిర్మించాలి. కనుక వృత్త చతురస్రాకారాల వైశాల్యాలను సమంచేసే గణితసూత్రాలు కనిపెట్టవలసిన అవసరం వచ్చింది. పైథాగరస్ థీరమ్‌లోని రెండు అంశాలు బోధాయనుడు మొదలైన రుషులు రచించిన శుల్బ సూత్రాలలో ఉన్నాయి. రేఖాగణిత సూత్రాలెన్నో, వాటి బీజగణిత స్వరూపాలతో సహా, ప్రతిపాదించడం కనిపిస్తుంది. కొన్నిచోట్ల ఖగోళీయ సమస్యల పరిష్కారాలు కూడా బీజ గణితీయ విధానాల ఆవిష్కరణలకు దారితీశాయి.

వేదాలకు వివరణల వంటివి వేదాంగాలు. వాటిలోని యజ్ఞయాగాది క్రతువుల నిర్వహణా విధానం తెలిపేవి కల్పసూత్రాలు. వీటిలో శుల్బ సూత్రాలు ఒక భాగం. అయితే వాటిలోని రేఖాగణితబద్ధ యజ్ఞ వేదీ నిర్మాణ విధానాలవల్లనే వాటికి ప్రాముఖ్యం వచ్చింది. ఈ శుల్బ సూత్రాలలో రేఖాగణిత, బీజగణితాల ఆధారంగా వృత్తాన్ని చతురస్రంగా, చతురస్రాన్ని వృత్తంగా, వృత్తాన్ని త్రిభుజంగా, మార్చే విధానాలు సంగ్రహ సూత్రాల శైలిలో రచించారు.




ఇప్పటికి మనకు దొరుకుతున్న శుల్బసూత్రాలు యజుర్వేదీయ శాఖలకు చెందినవి. వీటిలో ముఖ్యమైనవి బోధాయన, ఆపస్తంబ, కాత్యాయన, మానవ మహర్షుల పేరిట ఉన్నాయి. ఇవి సుమారు క్రీ.పూ. 800-500 కాలానికి చెందినవిగా చెబుతున్నారు. ఈ శుల్బసూత్రాలు పొడుగు కొలతల కొలమానాలతో ప్రారంభించి, చతురస్రాకృతులను, త్రికోణాలను, వృత్తాలను, వీటి జ్యామితిని, పారస్పరిక పరివర్తనలను, వివరించాయి. ఇందుకు వైశాల్యాల సంకలన వ్యవకలనాలను ఉపయోగించాయి. ఆ తరువాత వివిధ ఆకృతులలో యజ్ఞ వేదికలు నిర్మించే సూత్రాలు, వివరాలు, ఎన్నో ఈ శుల్బసూత్రాలలో ఇచ్చారు. గుండ్రని దోనె, డేగ ఆకారం, గద్ద ఆకారం, త్రికోణం, రోంబస్ రథచక్రం (చువ్వలున్నదీ, లేనిదీ), చతురస్రం, కూర్మాకారం, వంటి నిర్మాణాలు చేసే విధానాలను పొందుపరిచారు.

చతురస్రాలను, చతుర్భుజాలను, నిర్మించే విధానాలలో, పైథాగరస్ చెప్పిన త్రిపుల్సు వంటి ఉదాహరణలెన్నో కనిపిస్తాయి. వారు చెప్పిన రేఖానిర్మాణ విధానాలను బట్టి, వారికి ఈనాడు పైథాగరస్ సిద్ధాంతమని పిలుస్తున్న సిద్ధాంతంలోని జ్యామితీయ, బీజ గణితీయ మర్మాలన్నీ తెలుసునని విస్పష్టమౌతోంది. ఈ విజ్ఞానం గ్రీకుల ఆవిష్కరణల కంటే ఎంతో ముందే ఆవిర్భవించింది.

**సేకరణ: జాగృతి డెస్క్**


మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ...
వెలుగును పంచే దీపావళి పండుగను ప్రజలంతా
ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ....
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
సి. ఆదినారాయణ రెడ్డి
మాజీ మంత్రివర్యులు
రాష్ట్ర ఉపాధ్యక్షులు, భాజపా, ఆంధ్రప్రదేశ్

# వైద్యంలో పాదరసం


**రోగాల నుంచి విముక్తి, దైవభక్తి అనే రెండు పార్శ్వాలు ఉన్న పదార్థం పాదరసం. అంతేకాదు, ఈ ద్రవరూప లోహం దారిద్ర్య హారిణినిగా కూడా మన పూర్వికులు భావించారు. నిత్యనాథుడు అనే పూర్వకాల శాస్త్రవేత్త రసరత్నాకరం అనే పుస్తకంలో సిద్ధే రసేకరిష్యామి నిర్ధ్యాధిత్వ మిదం జగత్' అని పాదరసం ప్రభావం ఎంతటిదో తెలియచేశాడు. పాదరసానికే పారదము, రసం అని కూడా పేర్లు ఉన్నాయి. రసశాస్త్రం పేరుతో ఇది ప్రసిద్ధమైంది.**




భారతీయులకు చిరకాలం పాటు ఆయురారోగ్యాలు ఇచ్చిన ఆయుర్వేదం కాలగమనంలో కొత్త కొత్త పరిణామాలను చూసింది. ఆదిలో ఈ శాస్త్రం ఔషధ గుణాలు ఉన్న మొక్కల మీద ఆధారపడి ఉండేది. తరువాత పాదరసం, లోహాలు, ఖనిజద్రవ్యాలు ప్రవేశించాయి. ఔషధ తయారీ పద్ధతులు కూడా విస్తరించాయి. రసశాస్త్రం తెలుగుప్రాంతంలో నాడు బాగానే వేళ్లూనుకుంది. తమిళ ప్రాంతంలో కూడా సిద్ధ వైద్య ప్రభావం ఉంది. పైగా అది ఆంధ్రదేశ రసవైద్య పోకడలతో ఉండడం విశేషం. అలా చివరికి ఈ విభాగం ఆయుర్వేదంలోనే ప్రత్యేకత కలిగిన విభాగంగా అవతరించింది. పాదరసంతో రససిద్ధి కలిగిన అజరామరత్వం లభిస్తుందని శైవీ సంప్రదాయంలో విశ్వసించారు. చరక, శుశ్రుత సంహితలలో లోహ ధాతువులను ఉపయోగించే ప్రక్రియ పెద్దగా కనిపించదు. కానీ తెలుగు ప్రాంతంలో క్రీస్తుశకం తొమ్మిదో శతాబ్దానికే పాదరసానికి ప్రాచుర్యం ఉంది. రస, ఉపరసాలను తీసుకుని ఔషధాలను తయారు చేసే వారినే సిద్ధులు అని పిలిచేవారు. సిద్ధ వైద్యులని కూడా అనేవారు. వాగ్భటుడి 'రసరత్న సముచ్చయము'లో 27 మంది సిద్ధవైద్యుల ప్రస్తావన ఉంది. వీరిలో గోరక్‌నాథుడు, మస్త్యేంద్రనాథుడు, నాగార్జునుడు చాలా ముఖ్యులు. నాగార్జునుడు రచించినదే 'రసేంద్ర మంగళము'. ఆయననే సిద్ధ నాగార్జునుడని అంటారు. ఆయన కూడా క్రీస్తుశకం తొమ్మిదో శతాబ్దం వారే. ఈ ప్రాచీన సంస్కృత గ్రంథాన్ని డక్కన్ ఆర్కియలాజికల్ అండ్ కల్చరల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (డాక్రి), హైదరాబాద్ సంస్థ 2010లో వివరణలతో ముద్రించింది. కుర్రా జితేంద్రబాబు వ్యాఖ్యాత.

రసతంత్రవాదులు, లేదా సిద్ధులు పాదరసంలోని రకాలను పరిశోధించి మత పరంగా విశ్లేషించి తద్వారా ప్రజానీకంలో శాస్త్రవిజ్ఞానాన్ని ప్రచారం చేసేవారు. వీరికి లోహశుద్ధి, దేహశుద్ధి నేర్పేవారు. సిద్ధ నాగార్జునుడు రసాయన శాస్త్రంలో అనేక పరిశోధనలు చేశాడని చరిత్రకారులు చెబుతారు. మూడు అధ్యాయాలలో పాదరసం, దానితో వచ్చే చూర్ణాలు, ఉపయోగాల గురించి ఆయన వివరించడం కనిపిస్తుంది. నాగార్జునుడి పేరుతో చరిత్రలో పలువురు కనిపిస్తారు. మరి ఈ నాగార్జునుడు ఎవరు? ఈ సిద్ధనాగర్జునుడు నాల్గవ నాగార్జునుడని ప్రఖ్యాత పురావస్తు శాస్త్రవేత్త కృష్ణశాస్త్రి ఈ పుస్తకానికి రాసిన ముందుమాటలో సందేహ నివృత్తి చేశారు.

ఈ పుస్తకం క్రీస్తుశకం 9,10 శతాబ్దాలలో రసాయనిక శాస్త్రం మీద జరిగిన తొలినాటి పరిశోధనల గురించి మనకి చెబుతుంది. ఆనాడు ఉపయోగించిన లోహాల వాడకం, ప్రయోగాలు, వైద్యశాస్త్రంలో లోహధాతువుల సమ్మేళనం గురించి ఈ పుస్తకంలో చాలా విషయాలు ఉన్నాయి. ఇందులో కొన్ని ఇవాళ్టికి అసంబద్ధంగా కనిపించినా వాటి మీద పరిశోధనలు జరిపిన తరువాతే తీర్పులు ఇవ్వాలి. ఇందులో ఇంకా అనేక మూలికల పేర్లు, ద్రవ్య పర్యాయ పదాలు, ప్రయోగాలు కూడా ఇచ్చారు. ఆకాలంలోని కొన్ని పారిభాషిక పదాలు కూడా కనిపిస్తాయి. వీటి తెలుగు పేర్లను, ఇతర భాషలలోని పేర్లను కూడా గ్రంథం చివర ఇచ్చి ఎంతో మేలు చేశారు. ఇది ఆయుర్వేద పరిశోధనను సులభతరం చేస్తుంది. దీనికి ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ డి. రాజారెడ్డి ముందుమాట రాసి ఆయుర్వేదం అవసరం, ఔన్నత్యం గురించి ఎన్నో చక్కని విషయాలు తెలియ చేశారు.



*With Best Compliments from :*

KD

# KRISHNADAS & CO.

JEWELLERY EXPORTERS & IMPORTERS

(Appointed Jewellery Valuer, Govt. of India)

Amrutha Hills, Topaz Building, Green Lands Road,
Somajiguda, Hyderabad - 500 082. INDIA
Email : kdjewels@gmail.com

Off : 040-6661 6566, 2340 3430
Res : 040 - 2354 1271 | Fax : 040 - 2340 7723

Happy Diwali

మానసకి నిద్రపట్టటం లేదు.

భోరున ఏడవాలనుంది. ఈ వార్త తెలిసాక ముందు భయంతో కంపించి పోయింది. తర్వాత దుఃఖం ముంచుకు వచ్చింది. ఈ విషయం హరగోపాల్‌కి తెలియదు. అతనికి తెలిసిన క్షణం ఎలాంటి పరిణామాలు జరుగుతాయో తెలియదు.

'నాతో మాట మాత్రం చెప్పకుండా ఈ పని చేస్తావా?' అంటాడు. రెండు తిట్టినా, నాలుగు దెబ్బలు వేసినా ఫర్వాలేదు. అలా చేయడు. ఇప్పటికే రెండు వారాలు అయింది. ఇంకెంత కాలమో ఈ విషయాన్ని దాయటం జరగదు. ఇంకో సమస్య ఉంది. ఇంత జరిగాక కూడా నాకు చెప్పకుండా దాస్తావా? అని ఇంకా కోపం తెచ్చుకుంటాడు. అసహనంగా అటూ ఇటూ కదిలింది.

"నిద్ర పట్టటం లేదా?" అన్నాడు హరగోపాల్.

ఉలిక్కి పడింది. 'అదీ... దోమలున్నాయి. నేను హాల్లో పడుకుంటాను' అంది. 'అక్కడ ఇంకా ఎక్కువ ఉంటాయి కదా' అన్నాడు.

అప్పుడు చెప్పేయాలన్నంత ఆవేశం లాంటిది వచ్చింది. సమయం ఎంతయిందో తెలియదు. రెండు గంటలు దాటిందేమో. ఇంత రాత్రి ఈ విషయం చెప్పటం ఏ మాత్రం సరైంది కాదు. ముందు తన ప్రశాంత నిద్ర చెడిపోతుంది. తర్వాత ఇంక ఎలాంటి భూకంపం వస్తుందో తెలియదు.

'మీరు నిద్రపోండి. నేను అటూ ఇటూ కదులుతుంటే మీ నిద్ర చెడిపోతుంది. పైగా నాకు దగ్గు కూడా వస్తోంది' అని దుప్పటి తీసుకుని బయటకు వెళ్లింది. అక్కడున్న సోఫాలో పడుకుంది.

మానసకి శివయ్య గుర్తుకు వస్తున్నాడు!

శివయ్యది తెనాలి.

అతనికి అక్కడ బంగారం షాపు ఉంది. ఇరవై సంవత్సరాలకు పైగా అతను బంగారం వ్యాపారం చేస్తున్నాడు. పది సంవత్సరాల క్రితం అతను పరిచయం. తెనాలిలో మరిది రాజా ఉంటాడు. అతను దగ్గర్లోని ఓ పల్లెటూరులో చిన్న షాపు నిర్వహిస్తుంటాడు. అలాగే మానస అక్కా, బావ అక్కడే ఉంటారు.

అంతకు ముందు తమ పెళ్లి అయినప్పుడు మంగళసూత్రం గొలుసు, రెండు గాజులు రేపల్లెలో చేయించుకున్నారు. హరగోపాల్‌కి అప్పట్లో ఉద్యోగం లేదు. డిగ్రీ వరకు చదివాడు. మానస అన్న, వదినలు మేం ఉద్యోగం వేయిస్తాం అని పెళ్లి చేశారు. అయితే అది కుదరలేదు. తను తెలిసిన వారి ద్వారా ఓ చిన్న ఉద్యోగంలో చేరాడు. అందులోనూ హైదరాబాద్ నగరంలో.

హరగోపాల్‌కి తమ్ముడు రాజా, అమ్మ ఉన్నారు. నాన్న చిన్నప్పుడే చనిపోయాడు. ఆస్తంటూ ఓ ఎకరం ఉండేది. అది కూడా పంట పండే భూమి కాదు. రాజా అప్పటికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతనికి చదువు చెప్పించాలి. అత్తగారిని చూసుకోవాలి. ఆ ఉద్యోగంలో తామిద్దరు బతకటమే కష్టం. పైగా సంవత్సరం తిరిగే సరికి గోపాల్ ఉద్యోగం మానేశాడు. అప్పుడు గొడవలు జరిగాయి. అవన్నీ అలా ఉంచితే తమ పెళ్లి అప్పు తీర్చడానికి అత్తగారు ఎకరం అమ్మాల్సి వచ్చింది. రాజా చదువు మధ్యలో ఆగకుండా తనకు వాళ్లు పెట్టిన గొలుసు, గాజులు కూడా అమ్మవలసి వచ్చింది. రాజా ఇంటర్ మాత్రమే పూర్తి చేశాడు. మిగిలిన డబ్బుతో గోపాల్ చిన్న వ్యాపారం చేసి నష్టపోయాడు.

రాజా కుటుంబంతో ఊళ్లోనే ఉండి అమ్మను చూసుకుంటున్నాడు.

మానస, హరగోపాల్‌లకు ఇద్దరు పిల్లలు పుట్టారు. తర్వాత ఎప్పటికో ఉద్యోగం. అదంతా ఓ కథ. మళ్లీ గొలుసు చేయించటానికి పది సంవత్సరాలు పట్టింది. అది చేసింది మాత్రం శివయ్య.



# పుట్టింటి నగలు

పి. జానకి

మానస అక్క వాళ్లు అతని దగ్గర నగలూ, గాజులూ చేయించుకుంటారు. తన మెడలో పసుపుతాడు చూసి బంధువులు కళ్లతో ఎలా మాట్లాడుకునేవారో మానసకి ఇప్పటికీ గుర్తుంది.

మానస వదినకి తిన అత్తగారు పిన్ని అవుతుంది. అప్పటికీ మంచి ఉద్యోగం రాకుండా, రాజా చదువు పూర్తికాకుండా, ఇంత చిన్న వయసులో నేను పెళ్లి చేసుకోనని గోపాల్ గొడవ చేశాడు. మా అన్నయ్య వాళ్లు అవన్నీ చూసుకుంటారు అని ఓ రకంగా బలవంతాన ఈ పెళ్లికి ఒప్పించింది అత్తగారు.

హరగోపాల్‌కి బంగారం ప్రసక్తి తెస్తే చిరాకు. అందుకు కారణం తను భార్య పుస్తెలతాడు నుండి గాజుల వరకూ అమ్ముకున్నాననే భావం లోపల ఉండేదేమో! మీ ఆడవాళ్లకి ఈ నగల పిచ్చి ఎక్కువ. అన్నానికి లేకపోయినా చెవులకి, చేతులకి, మెడలకి బంగారం ఉంటే చాలు. ఆ తృప్తితో బతికేస్తారు అనేవాడు. బంధువుల ఇళ్లల్లో జరిగే ఏ శుభకార్యాని కయినా వెళ్లటం తనకు ఇష్టం ఉండేది కాదు. అక్కడ అందరూ బంగారాల గురించే మాట్లాడుతుంటారు. అందుకే ఆ రోజు నువ్వు ముందు గొలుసు చేయించుకో అన్నప్పుడు కళ్ల వెంట నీళ్లు వచ్చాయి.

ఆ గొలుసు చేసింది శివయ్య. బంగారం వ్యాపారంలో జరిగే మోసాలకు అంతం లేదు. అందులోనూ స్వర్ణకారుల మీద అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. తన భార్యకి నగలు చేసినా ఎంతో కొంత బంగారాన్ని వారు తీసుకోకపోతే వారికి తృప్తి ఉండదు అంటారు.

శివయ్య దగ్గరకి తన అక్కతో మానస వెళ్లినప్పుడు ఈ ప్రసక్తి వచ్చింది.

"అవునమ్మా... మా మీద ఇలాంటి కథలు చాలా ఉన్నాయి. ఆ మాటకి వస్తే ఏ వృత్తినయినా తీసుకోండి. ఏదొకటి చెబుతారు. అందరూ ఈ వ్యాపారాన్ని నిజాయితీగా చేస్తున్నారని నేను చెప్పను. నమ్మకం ఉన్న చోటుకి మీలాంటి వారు వస్తారు. మాకు నోటి ప్రచారం ఎక్కువ. నేను చేసిన నగలను మీరు ఎక్కడైనా చూపించండి. తేడా వస్తే చెప్పండి. నేను ఈ వ్యాపారం మానేస్తాను" అన్నాడు.

శివయ్య వ్యాపారం లక్షల్లో ఉండదు. అతని కంటూ కొంతమంది ఉన్నారు. వారి ద్వారా మరి కొంతమంది పరిచయం. రాజా వాళ్లు కూడా అతని దగ్గరే చేయిస్తారు.

అప్పట్లోనే క్రమంగా పెద్ద పెద్ద షోరూమ్‌లు రావటం మొదలయ్యాయి. ఈ మధ్యకాలంలో వ్యాపారమంతా వారిదే. పత్రికలు చూసినా, టీవీలు చూసినా వారి ప్రకటనలే. పండగలప్పుడు, శ్రావణ మాసాల నుండి చివరికి ఆషాఢంలోనూ ఏవొక స్కీములు. పెళ్లిళ్ల సీజన్లో అయితే ఇంక చెప్పటానికి లేదు.

ఈ మధ్య శివయ్యతో మానస మాట్లాడింది.

"మీ వ్యాపారం ఎలా ఉంది శివయ్య గారూ...." అంది.

"ఫర్వాలేదమ్మా.... బతుకుతున్నాం. ఇది వరకటంత బాగుందని చెప్పను. విపరీతమైన పోటీ వచ్చేసింది. ఆడవారినీ, మగవారినీ కూడా షోరూమ్‌ల దగ్గరకి లాక్కుని వస్తున్నారు. ఇప్పుడు బంగారం వ్యాపారంలోని లొసుగుల గురించి జనం మాట్లాడటం కంటే మా వ్యాపారులే అన్ని రహస్యాలు చెప్పేస్తున్నారు. సినిమా వారు ఇలాంటి ప్రకటనల్లో బ్రహ్మాండంగా నటిస్తున్నారు" అన్నాడు.

అప్పుడు నవ్వింది.

"కొత్తతరం వారు మా దగ్గరకు రారు. ఈ కార్పొరేట్ కంపెనీల వారి దగ్గర రకరకాల యంత్రాలు వచ్చాయి. ముఖ్యంగా వారి దగ్గర డిజైనర్లు ఉంటారమ్మా... వారికి వేలల్లో జీతాలు. పాత తరం మనుషులు తమ మెడలో గొలుసులూ, చేతులకు గాజులూ, చెవి పోగులూ ఉంటే చాలనుకునేవారు. ఈ కాలం పిల్లలు అలా కాదు. డిజైనర్ నగలు కావాలి. తాము వేసుకున్న మోడల్ ఇంకొకరి దగ్గర కనీసం ఆరునెలల నుండి సంవత్సరం దాకా ఉండ కూడదు. అలా ఉంటే వాటిని అమ్మటమో, కరిగించి కొత్త మోడల్ తయారు చేయించటం చేస్తున్నారు".

"అవును. కార్ల దగ్గర నుండి, సెల్‌ఫోన్ల నుండి, బట్టల నుండి ఇంట్లో వాడుకునే వస్తువులు ఏవైనా ఎప్పటికప్పుడు మారిపోవాల్సిందే".


"అవునమ్మా" అన్నాడు శివయ్య.

మానసకు ఇంకా నిద్రపట్టటం లేదు. మనుషులకి ఓ బలహీనత ఉంటుంది. అలాంటిది తనలోనూ ఉంది. హరగోపాల్‌కి ఓ ఆశ్చర్యాన్ని కలిగించాలని మానస అనుకుంది. అప్పుడు అతని ముఖంలో కదిలే భావాలను చూడాలనుకుంది. అది ఇప్పుడు పీడకలగా మారింది.

శివయ్య దగ్గర బంగారం కరిగించినప్పుడు చూసింది. మట్టి.. మట్టి రేణువులు. తర్వాత అది బంగారంగా గట్టి పడుతుంది. అప్పుడు మానసలో ఓ వేదాంత భావన కలిగింది. బంగారం అంటే ఇంతేనా! మనిషి బతుకు కూడా ఇంతే కదా. మట్టి... మట్టి నుండి వచ్చిన ఆహారాన్ని తింటాం. పెరుగుతాం. చివరికి మట్టిలోనే కలిసిపోవాలి. ఈమాత్రం దానికి ఎన్ని కలలు. కోరికలు. గొడవలు. తాపత్రయాలు. అసలు ఏదయినా ఈ భూమి నుండి రావలసిందే కదా! వైరాగ్యాలు ఎల్లకాలం ఉండవు.



వాకాటి పోటీకి ఎంపికైన కథ



ఎప్పటికప్పుడు కొత్తవి వస్తుంటాయి. ప్రతిరోజూ శివయ్య బంగారాలను కరిగిస్తుంటాడు. అంటే ఎంత వేదాంతాన్ని ఆయనలో నింపుకున్నాడు అనుకుంది.

ఎప్పుడు తెల్లారిందో తెలియదు. హరగోపాల్ ఆఫీస్‌కి వెళ్లిపోయాడు. అప్పుడు రాజాకి ఫోన్ చేసింది.

"ప్రయత్నం చేస్తున్నాను వదినా" అన్నాడు.

"ఏ మాత్రం చిన్న ఆశ ఉందా?" అంది మానస.

"ఇప్పుడు వాళ్లందరూ బిజీగా ఉన్నారు. కేసు అయింది కదా. స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటప్పుడు మనం ఎలా ఒత్తిడి చేయగలం వదినా?"

"నిజమే. మనలాంటి వారు ఇంకెంతమంది ఉన్నారో. అయినా మీ అన్నయ్యకు ఈ విషయం ఇంతవరకు తెలియదు. ఈరోజు కాకపోతే రేపు చెప్పాలి. అప్పుడు ఏమంటారో అని భయంగా ఉంది".

"ఇలా జరుగుతుందని మనం అనుకున్నామా? జరగరానిది జరిగింది. అన్నయ్య గురించి నువ్వు భయపడకు. నేను వస్తాను. మనిద్దరం కలిసే ఈ విషయం చెబుదాం. కోపంలో నాలుగు అంటాడు. అంతకు మించి ఏం చేయగలం. ఇది మనం కావాలని చేసింది కాదు."

"ఇంకెంతకాలం రాజా ఇలా?" అంది మానస.

"అది ఎలా చెప్పగలం. నేను తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పట్లో అన్నయ్యకి ఈ విషయం చెప్పకు. త్వరలోనే ఏదొకటి జరుగుతుంది. మీ అక్కా బావ కూడా వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు."

"సరే. ఏదన్నా తెలిస్తే నాకు ఫోన్ చెయ్యి".

"చేయకుండా ఎలా ఉంటాను. ముందు నువ్వు ఈ విషయం గురించి ఎక్కువగా ఆలోచించి ఆరోగ్యం చెడగొట్టుకోవద్దు. అయినా నగలు అమ్ముకోవటం మనకి కొత్త కాదు. తిరిగి చేయించుకున్నాం. ఇప్పుడూ అలానే జరుగుతుంది" అన్నాడు రాజా.

మరో పది రోజులు గడిచిపోయాయి.

మానసకు శివయ్య మాటలు గుర్తురాని క్షణం అంటూ లేదు.

"అమ్మా మీరు మా షాపుకి వస్తున్నప్పుడు చూసుంటారు. మురికికాలువ మీద కప్పు కూడా ఉండదు. ఇక్కడ మనుషుల్ని మీరు చూసారా?" అన్నాడు శివయ్య. "చూశాను" అంది ఒళ్లు గగుర్పాటు చెందుతుండగా.

"మాతో పాటు వారు పనిలోకి వస్తారు. ఆ కుళ్లు కాలువలో మల మూత్రాలు పరుగులు తీస్తుంటాయి. అక్కడ చేటలతో ఆ నీటిని ఎత్తి పోస్తుంటారు. ఆ దృశ్యం చూస్తుంటే కడుపులో దేవుతుంది. సాయంకాలం దాకా పని చేస్తే ఒక్కో రోజు ఏమీ దొరకదు. చిన్న రజనులు. అవి చూసుకుంటే వారికి ఆనందం. కనీసం పది రోజులు తిండికి గ్యారంటీ లేదు. వారిని ఏమందాం. పరుల సొమ్ముకి ఆరాటపడుతున్నారనా! మేం బంగారాన్ని సుత్తితో కొడుతున్నప్పుడు చిన్న చిన్న ముక్కలు మాకు తెలియకుండా ఎగిరిపడుతుంటాయి. అయినా మేం మీలాంటి వారికి లెక్కలు చెప్పాలి కదా!"

"అవునండి. ఎవరి బాధలు వారికి ఉంటాయి".

"మా దగ్గరికి వచ్చేది మధ్య తరగతి మనుషులు. సంవత్సరాల తరబడి రూపాయి రూపాయి దాచుకుని నగో నట్రో చేయించుకోవాలనుకుంటారు. అలాంటి

"అనుభవం తల్లీ... జీవితానుభవంతో ప్రపంచ మంతా తిరగకపోయినా మా దగ్గరకు వచ్చే రకరకాల మనుషుల్ని చూస్తుంటే తత్వం తెలుస్తుంది. ఏదో మాట్లాడుతుంటాను. అందులో మంచి ఉంటే మీలాంటి వారు నలుగురికి చెబుతారు. ఇవన్నీ వ్యాపారం కోసం చెప్పే మాటలు మాత్రం కాదమ్మా".

వారిని మోసం చేయాలని నా వరకు నేను అనుకోను. మనుషులు ఇవాళ పతనం అవుతున్నారు. విలువలు లేవు. అలాంటి బతుకుని నేను కోరుకోవటం లేదమ్మా" అన్నాడు శివయ్య.

"మీ పనితనం బాగుంటుంది. అంతకంటే మీరు చెప్పే మాటలు ఇంకా బాగుంటాయి" అంది మానస.

"అనుభవం తల్లీ... జీవితానుభవంతో ప్రపంచ మంతా తిరగకపోయినా మా దగ్గరకు వచ్చే రకరకాల మనుషుల్ని చూస్తుంటే తత్వం తెలుస్తుంది. ఏదో మాట్లాడుతుంటాను. అందులో మంచి ఉంటే మీలాంటి వారు నలుగురికి చెబుతారు. ఇవన్నీ వ్యాపారం కోసం చెప్పే మాటలు మాత్రం కాదమ్మా".

"నాకు తెలుసు" అంది మానస.

గొలుసు సాగిపోయింది. గాజుల మీద చిన్న పెచ్చులా వచ్చింది. ఇంతకు ముందు నాలుగు గాజులున్నాయి. వాటిని కరిగించి ఇంకొంత బంగారం తీసుకుని మొత్తం మూడు జతల గాజులు చేయించాలనుకుంది మానస. అలాగే నల్లపూసల గొలుసు చేయించుకోవాలని ఎప్పటి నుంచో అనుకుంటోంది. హరగోపాల్‌ని అదనపు బంగారం కోసం డబ్బులు అడగదలుచుకోలేదు. బంగారం అంటే అతనికి ఇంకా పాత అభిప్రాయమే ఉంది.

"బంగారాన్ని చిన్న చూపు చూడకురా. రమ్మంటే బంగారం రాదు. అది అలంకరణకి అనుకోకు. అవసరాలకు ఉపయోగపడుతుంది. మనం అవసరాల్లో ఉన్నప్పుడు ఆ నగలే అమ్ముకున్నాం. మళ్లీ ఎప్పుడు ఏ సమస్య వస్తుందో మనకు తెలియదు. బంగారం ధర పెరుగుతుందే తప్ప తరగదు" అని అత్తగారు కొడుక్కి చెప్పింది.

మానసకి కూడా ఓ విషయం చెప్పింది.


"మనం ఇంట్లోని అన్ని విషయాలను మగవాళ్లకి చెప్పకూడదు. అంటే రహస్యాలు ఉంచమని కాదు. మగవాళ్లకు చెప్పకుండా మనవి కాదనుకుని కొన్ని డబ్బులు దాచుకోవాలి. అదెలా కుదురుతుంది అనకు. పది రూపాయలు ఖర్చు పెట్టే చోట రూపాయి ఖర్చు పెట్టు. రెండు వందల రూపాయల్లో చీర వస్తుంది. అదే వందలోనూ వస్తుంది. అలాంటి లెక్కలు అడగరు. అయినా ఈ పని చేస్తున్నది ఎవరికో ఇవ్వటానికి కాదుగా. మన కుటుంబం కోసం. అప్పటికప్పుడు అప్పులకు పరిగెత్తటం కాదు. ఎప్పుడు ఏ రోగం వస్తుందో. ఇంకో సమస్య వస్తుందో మనకు తెలుస్తుందా. అందుకని ఉన్నదాంట్లో నాలుగు డబ్బులు వెనకెయ్యి మానసా" అంది.

ఇప్పుడు ఆమె లేదు. ఆమె చెప్పిన మాటలు ఉన్నాయి. కొన్ని మాటలు, కొందరి అనుభవాలు మేలి ముత్యాలు. బంగారం కూడా అనుకుంది.

అలా ఎప్పటి నుండో హరగోపాల్‌కి తెలియకుండా డబ్బులు దాస్తూ వచ్చింది. ఇది చివరిసారి. ఇప్పట్లో బంగారం గురించి ఆలోచించను. పిల్లలు పెద్దవారవుతున్నారు. మంచి ఉద్యోగాలు వచ్చాక అమ్మ కోసం వారు నగలు చేయిస్తే మంచిదే. అయినా తనున్నంత కాలమే మెడలో తాళి బొట్టు అయినా, గొలుసయినా, గాజులయినా తర్వాత అవన్నీ పిల్లలకే చెందుతాయి అనుకుంది.

ఈ డబ్బు పోగేయటానికి ఎన్ని కోరికలను అణుచుకుందో మానసకే తెలుసు. ఇప్పుడు వాళ్లు హైదరాబాద్‌లో ఉంటున్నారు. అందుకని రాజా దగ్గరకు వెళ్లింది. బంగారం అదనంగా తీసుకోవటానికి డబ్బులు ఇచ్చింది. అంతకు ముందు శివయ్య ఇచ్చిన బిల్లును కూడా తీసుకు వెళ్లింది. ఇద్దరూ


రాష్ట్ర ప్రజలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు
భారతీయ జనతా పార్టీ - ఆంధ్రప్రదేశ్
BJP4Andhra
www.apbjp.org




శివయ్య షాపుకి వెళ్లారు. అప్పుడే షాపు మూసేసి ఇంటికి వెళ్తున్నాడు. రాత్రికి తన ప్రయాణం.

“ఓ పెళ్లికి వెళ్లాల్సి ఉంది. అందుకని త్వరగా షాపు కట్టేశాను. మీరు రాజా గారికి అన్ని విషయాలు చెప్పండి. మీరు కోరిన విధంగా అన్నీ చేసిస్తాను” అని అప్పటికప్పుడు ఓ పేపర్ మీద నగల వివరాలు అన్నీ రాసిచ్చాడు. ‘డబ్బు మీరు వచ్చినప్పుడు ఇవ్వండి రాజా’ అన్నాడు.

మానస హైదరాబాద్ వచ్చింది. రెండో రోజు రాజా నుండి ఫోన్.

“వదినా శివయ్య గారు చచ్చిపోయారు”.

“అయ్యో... అదెలా జరిగింది?”

“ఆయన మన నగలూ, ఇంకొన్ని తీసుకుని షాపుకి వస్తుంటే ఎవరో ఆయన మీద దాడి చేసి కత్తులతో పొడిచారు. ఆయన దగ్గరున్న బ్యాగ్‌ని లాక్కుపోయారు. ఆస్పత్రికి తీసుకువెళ్తుంటే దారిలోనే చనిపోయారు” అన్నాడు రాజా. “ఇంత అన్యాయమా? అయినా అలాంటి మనిషిని చంపటానికి వారికి చేతులు ఎలా వచ్చాయి రాజా?”

“దొంగలకి అలాంటివి ఉంటాయా? ఎప్పటి నుండో శివయ్య గారిని గమనిస్తూ ఉండుంటారు. ఏమైనా చాలా దురదృష్టం”

“ఆయనకి పిల్లలున్నారా?”

“ఇద్దరు మగపిల్లలు. వారు కూడా ఈ వ్యాపారంలోనే ఉన్నారు. పోలీసులు కేసు ఫైల్ చేసుకున్నారు. గొడవ గొడవగా ఉంది”.

“ఇప్పుడు మన పరిస్థితి ఏంటి రాజా?”

“మన దగ్గర ఆయన స్వయంగా సంతకం చేసి ఇచ్చిన రశీదు ఉంది. అది వారి పిల్లలకు చూపిస్తాను. మనం బంగారానికి డబ్బులు ఇవ్వలేదు. ఆ విషయం కూడా వారికి చెబుతాను. ఇవన్నీ జరగటానికి కొంత సమయం పడుతుంది”

“వాళ్లు మాకు సంబంధం లేదు అంటే?”

“అలా అంటారని నేను అనుకోను. అయినా మనకు తెలిసిన పెద్ద మనుషులు ఉన్నారు. అవసరం అయితే వారి ద్వారా కూడా ప్రయత్నం చేస్తాను.”

అప్పుడు మానసకి దుఃఖం వచ్చింది. భోరున ఏడ్చింది. శివయ్యను దయ లేకుండా చంపినందుకు వచ్చిన దుఃఖంతో పాటు ఇన్ని సంవత్సరాల శ్రమ ఈ రకంగా బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నందుకు వచ్చిన ఉద్వేగం అది. అప్పటి నుంచి అనుక్షణం నరకమే.

శివయ్య మాటలు గుర్తుకు వస్తున్నాయి. ఆయనకు విలువలు ఉన్నాయి. అవి వారి పిల్లలకు ఉండాలనేముంది. మనిషే లేనప్పుడు ఇవన్నీ పట్టించుకుంటారా? తన లాంటి వారు ఇంకా ఉన్నారా? రకరకాల ఆలోచనలు. ఆందోళనలు.

* * *

నెల రోజులు గడిచిపోయాయి.

ఆ రోజు రాజా ఫోన్ చేశాడు.

“వదినా... నువ్వు అర్జెంటుగా తెనాలి రావాలి”

“ఎందుకు రాజా?”

“శివయ్య గారి అబ్బాయిలతో మనం మాట్లాడాలి”

“ఏమంటున్నారు? మన బంగారం మనకు ఇస్తున్నారా? ఇస్తాం అంటున్నారా?”

“ఆ విషయం మాట్లాడటానికే రమ్మంటున్నాను”

“మీ అన్నయ్యకి ఈ విషయం చెప్పమంటావా?”

“ఇన్ని రోజులు ఆగాం. మనం మాట్లాడాక ఆలోచిద్దాం. నేను అన్నయ్యకి ఫోన్ చేసి నిన్ను పంపించమంటాను”.

“ఇప్పుడెందుకురా అంటే?”

“నాకు వదినతో పని ఉంది అని చెబుతాను” అన్నాడు.

* * *

హరగోపాల్ ఎదురుగా మానస ఉంది.

తను మాట్లాడుతోంది. అతను నిర్వికారంగా వింటున్నాడు.

* * *

రాజా, మానస శివయ్య షాపు దగ్గరికి వెళ్లారు.

అక్కడ అడుగు పెట్టగానే మానస కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అక్కడ శివయ్య ఫోటో పెట్టారు. దానికి దండ వేసి ఉంది. ఆ ఫోటో నుండి శివయ్య నిర్మలమైన చిరునవ్వుతో చూస్తున్నట్లు ఉంది. అప్పటికే మానస ఓ నిర్ణయానికి వచ్చింది. శివయ్య గారి పిల్లలు ఎలాంటి ప్రతిపాదన చేసినా తను అందుకు సిద్ధంగా ఉంటుంది. ముందుగా శివయ్య పటానికి దండం పెట్టుకుంది. “అమ్మా మమ్మల్ని మన్నించండి” అన్నాడు శివయ్య పెద్ద కొడుకు.

“మీరేం చేశారని మన్నించాలి?” అంది మానస.

“అనుకోకుండా జరిగిపోయింది. నాన్నని చంపేశారు. ఇప్పటి దాకా ఆ గొడవల్లో ఉన్నాం. ఆలస్యం అయింది. ఇందుకు మీరు ఎంత వేదనను అనుభవించారో మాకు తెలుసు.”

“అవునమ్మా... మీరే కాదు. ఇంకొంతమంది బంగారం కూడా ఉంది. కొంతమంది ఈ విషయంలో అబద్ధాలు ఆడారు. మీ నాన్నకి మేం డబ్బులు ఇచ్చాం. బంగారం ఇచ్చాం అన్నారు. నాన్న కాగితం రాయకుండా ఏదీ తీసుకోరు. అలాగే ఇవ్వరు కూడా. మీరు రుజువులు తీసుకురండని చెప్పాం.” అన్నాడు రెండో కొడుకు.

“నాన్న మాకు విలువలు నేర్పారు. మనం ఇతరుల బంగారం అరగ్రాము కూడా తీసుకోకూడదు. మనల్ని నమ్మి వచ్చిన వారిని మోసం చేయకూడదు అని చెప్పేవారు. మేం మా నాన్న బాటలో ఉన్నాం” అన్నాడు పెద్ద కొడుకు.

మానసకు మళ్లీ కన్నీళ్లు వచ్చాయి.

“మిమ్మల్ని రమ్మనటం వెనక ఓ కారణం ఉంది. మీరు మీ నగలు మా దగ్గర చేయించుకుంటానంటే సంతోషం. లేదంటే మీ నగల ఖరీదు లెక్క గట్టి డబ్బులు ఇస్తాం” అన్నాడు రెండో కొడుకు.

“అలా చేయదలచుకుంటే మీ దగ్గరికి రాను కదండి. శివయ్య గారు మీకు మాత్రమే తండ్రి కాదు. మా నాన్న నాకు ఇస్తున్న పుట్టింటి నగలు అనుకుంటాను. అవి మీరు చేస్తేనే శివయ్య గారు ఎక్కడ ఉన్నా సంతోషిస్తారు. ఒక్క విషయం చెప్పాలనుంది.”

“చెప్పండమ్మా..”

“మీ ఇద్దరూ జాగ్రత్తగా ఉండండి. శివయ్య గారు జాగ్రత్తగా లేరని కాదు. అంతే. అలా జరుగుతుంటుంది” అని కళ్లు అద్దుకుంటుంటే శివయ్య పిల్లలు ఇద్దరూ చేతులు జోడించారు.

* * *

మానస హరగోపాల్‌కి పొట్లం అందించింది. అది తెరిచాడు. ఆరు జతల గాజులు, నల్లపూసల గొలుసు, మంగళ సూత్రం గొలుసుని చూశాడు.

అతను ఏమీ మాట్లాడలేదు.

“నా మెడలో గొలుసులు వేయండి. చేతులకు గాజులు తొడగండి” అంది. అలానే చేశాడు.

“ఈ లోకం ఎంతగా భ్రష్టుపట్టినా శివయ్యగారి లాంటి మనుషులు ఇంకా ఉన్నారు. ఆయన స్వచ్ఛమైన బంగారం” అన్నాడు హరగోపాల్.

రాజా, మానస శివయ్య షాపు దగ్గరికి వెళ్లారు. అక్కడ అడుగు పెట్టగానే మానస కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అక్కడ శివయ్య ఫోటో పెట్టారు. దానికి దండ వేసి ఉంది. ఆ ఫోటో నుండి శివయ్య నిర్మలమైన చిరునవ్వుతో చూస్తున్నట్లు ఉంది. అప్పటికే మానస ఓ నిర్ణయానికి వచ్చింది. శివయ్య గారి పిల్లలు ఎలాంటి ప్రతిపాదన చేసినా తను అందుకు సిద్ధంగా ఉంటుంది.

*Happy diwali*

# GENESIS SCHOOL

Genesis
THE WORLD OF KNOWLEDGE




- > Affiliated to CBSE
- > 2000 plus students
- > 100 plus qualified and experienced staff
- > Excellent facilities for sports and games
- > Well equipped with labs
- > Master Siddharth of 2019-20 batch secured ALL INDIA 5th rank in NEET IN THE YEAR 2022










GENESIS SCHOOL (CBSE AFF No:3630219)
PLOT NO: 4,5&6, CH PADMARAO NAGAR
KUKATPALLY, HYDERABAD, TELANGANA-500072


# హిందూ పండుగల మీద దాడి ఆగాలి!




(హిందూ వ్యతిరేకుల ప్రచారానికి ఇదొక చిన్న ఉదాహరణ)

చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునేవే హిందూ పండుగలు. వీటిలోని తాత్త్వికత సమాజానికి సానుకూల దృక్పథాన్ని ఇస్తుంది. నైతిక విలువలను బోధిస్తుంది. ఐక్యతను పెంపొందిస్తుంది. జనులు చెడు నుంచి దూరంగా ఉండడం, ఉంచడమే మానవజన్మ పరమోద్దేశమని ప్రవచిస్తాయి పండుగలు. రావణుడు ఒక దుష్టశక్తి. కంసుడు మరొక దుష్టశక్తి. వీరిద్దరినీ శ్రీరాముడు, కృష్ణభగవానుడు సంహరించారని రామాయణ, భారతాలు చెబుతాయి. లోకకంటకుడైన మహిషాసురుడిని జగన్మాత అంతమొందించింది. మన పురాణాలలో ఇలాంటి ఘట్టాలు ఎన్నో! వాటి కర్తలు వాల్మీకి, వ్యాసాదుల ఉద్దేశం ఆ పాత్రలు, ఆ ఘట్టాల ద్వారా ఆ సందేశాన్ని అందివ్వడమే. అందుకే ఇవి సమాజాన్ని సమ్యక్ దృక్పథంలో నడిపిస్తూ, సజీవంగా ఉంచాయి. కానీ రావణాసురుని పూజిస్తామని కొందరు బయలుదేరడం, అతడి మీద ద్రవిడ ముద్ర వేయడం నిస్సందేహంగా విశ్వాసాల మీద దాడిగా భావించాలి. ఈ ధోరణి మూల రచయితల అభిప్రాయాలకు వక్రీకరణగానే చూడాలి. ఈ పెడ ధోరణి గతం నుంచీ ఉన్నా ఈ సంవత్సరం దసరాకు ఇంకాస్త ముదిరింది.


దీపావళి శుభాకాంక్షలతో..
SREE SAI RAM
SAI VANI
Group
SREE SAI RAM
B.SUGUNAKAR RAO
9849999502
B. SANTOSH RAO
B. ANURAG
SPECIAL CLASS CONTRACTOR (SPECIALIST IN B.T. WORKS)
SREE SAI RAM ENTERPRISES
Jagtial, Jagtial District, Telangana State
SREE SAI RAM INFRA PROJECTS
Gajwel, Siddipet District. Telangana State.
RMC - SPECIALIST IN READYMIX CONCRETE PRODUCTS
SREE SAI RAM RMC - Nizamabad
SREE READYMIX CONCRETE - Karimnagar
SAI VANI CONSTRUCTIONS - Hanumakonda
SAI VANI CONCRETE PRODUCTS - Siddipet
SAI VANI RMC - Mancherial
SAI VANI RMC - Jagityal
SAI VANI RMC - Gajwel
Quality Is The Best Business Plan
6-3-1099/1,2&3/A/1010-B, Pearl Creek Apartments, Somajiguda, Hyderabad - 82, T.S.
Phone No. 23323303, Email - accssre@gmail.com, ssipgawel@gmail.com




దసరా సందర్భంగా రావణ దహనాన్ని ఆపకపోతే, రాముడి దిష్టిబొమ్మను తాము దహనం చేస్తామని దళిత్‌సేన ఈ అక్టోబర్ 5న ప్రకటించడం హిందువులను కలత పెట్టింది. కర్ణాటకలోని కలుబురిగిలో ఆ సంస్థ ఈ ప్రకటన చేసింది. అలాంటి ప్రకటన శాంతిభద్రతల సమస్యగా పరిణమించకుండా చర్యలు తీసుకోవలసి వచ్చింది. అంతేకాదు, హిందువులు ఏటా జరుపుకునే రావణ దహనం కార్యక్రమాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. మహిషాసురుని ‘దళితుని’గా చిత్రించడం, రాముడు, కృష్ణుడు వంటివారిని ఆర్యులుగా పేర్కొనడం కూడా ఇటీవలి ఉన్మాదమే. మొత్తంగా హిందూధర్మం, హిందూ జీవన విధానంలోని పండుగలను, పర్వదినాలను వక్రీకరించడం, అడ్డుకోవడమే లక్ష్యంగా ఇలాంటి వాదనలు పుట్టుకొస్తున్నాయి. హోలీ, దుర్గాష్టమి, కృష్ణాష్టమి, సంక్రాంతి, దీపావళి – దేనినీ విడవకుండా దుష్ప్రచారం చేస్తున్నారు.

ఈ ధోరణి ఒకే రోజు, ఒకే సంవత్సరం ఆరంభమైంది కాదు. స్వాతంత్య్రం తెచ్చుకున్న నాటి నుంచి హిందువులు, వారి జీవన విధానం నిరంతర దాడికి లోనవుతూనే ఉన్నాయి. సర్వమత సమానత్వం నినాదంతో ఏర్పడిన భారతదేశంలో హిందువుల మతస్వేచ్ఛ మైనారిటీల దయాదాక్షిణ్యాల మీద మనుగడ సాగించవలసిన పరిస్థితులు ఏర్పడినాయి. సర్వధర్మ సమ భావన ఒక మిథ్యగా మిగిలిపోతోంది. ఈ పరిస్థితులు నానాటికీ బలపడడం మరొక వాస్తవం. హిందూ జీవన విధానాన్ని, విశ్వాసాలను స్వతంత్ర భారతం ఖాతరు చేసే ఉద్దేశంలో లేదని సాధారణ హిందువు ఏనాడో నిర్ధారణకు వచ్చాడు. సోమనాథ్ ఆలయ జీర్ణోద్ధరణ, తరువాత ప్రతిష్ఠ విషయంలో ఏం జరిగిందో పెద్ద చరిత్ర. ఇటీవలి కాలం వరకు అదే ధోరణి. ఈ దేశంలో అధిక సంఖ్యాకులైన హిందువుల హక్కులను కూడా గౌరవించాలన్న స్పృహ కలిగిన ప్రభుత్వం ఇవాళ కేంద్రంలో ఉన్నప్పటికి ఆ దాడి ఆగడం లేదు. నాడు ప్రత్యక్ష దాడి జరిగితే, ఇప్పుడు పరోక్ష దాడి జరుగుతోంది.

ఈ దాడిలో నిజమెంత? హిందువుల పండుగలు అంత ప్రమాదకరమా? దీని గురించి ఇప్పుడు ప్రతి హిందువు, భారతదేశంలో జీవన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ఇష్టపడే ప్రతివారు వెంటనే వేసుకోవలసిన ప్రశ్నలు. ఆలోచించవలసిన అంశాలు.

భారత్‌లో ప్రతి నెలలోను, ప్రతి రుతువులోను పర్వదినాలు, పండుగలు వచ్చి వెళుతూ ఉంటాయి. భారత్ ఉత్సవాలకు నెలవు. కానీ, ఈ పండుగలు ఒక్కొక్కటి ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. ఇంకా చెప్పాలంటే కోల్పోయేటట్టు చేస్తున్నారు. ప్రతి నెలలోను ఉత్సవాలు, పండుగలు, జాతరలు అంటే ఒకనాడు భారతదేశం, ఇక్కడి హిందూ జీవనం ఎంతటి వైభవంతో వెలుగొందినాయో తెలుస్తుంది. భారత సౌభాగ్యాన్నీ, సంస్కృతినీ ధ్వంసం చేసే పనిని 1857 నుంచి ఆంగ్లేయులు ఒక పథకం ప్రకారం ప్రారంభించారు. వీళ్ల కంటే ముందు ముస్లిం దురాక్రమణదారులు అదే పని కొన్ని శతాబ్దాల పాటు చేశారు. ఆ విధ్వంసాన్నే నేడూ ఉదారవాదులు, స్వయం ప్రకటిత మేధావులు, కమ్యూనిస్టులు, కుహనా సెక్యులరిస్టులు రకరకాల పేర్లతో కొనసాగిస్తున్నారు. విదేశీ మీడియా, స్వదేశీ మీడియా పనిగట్టుకుని ఇందుకు శక్తివంచన లేకుండా దోహదపడుతున్నాయి. ది వైర్, ది క్వింట్, స్క్రోల్ వంటి మాధ్యమాలు హిందువుల పండుగల మీద అపవాదులు మోపుతూ, ప్రముఖులు ఇచ్చే ప్రకటనలకు, సూక్తి ముక్తావళులకి ప్రాధాన్యం ఇస్తూ ఉంటాయి.

హిందూ సమాజం ఘనతకు కారణమైన సనాతన ధర్మాన్ని, పండుగలను, జీవనాడి వంటి సంస్కృత భాషను నెమ్మది నెమ్మదిగా ధ్వంసం చేశారు. హిందువులను క్రైస్తవంలోకి మార్చడానికి అవసరమైన తొలిచర్యగా చర్చి హిందువుల పండుగలను, ధర్మాన్ని నాశనం చేయడానికి భారీ ప్రణాళికే రచించుకుంది. విద్యా విధానం మార్చారు. అందులో భారతీయమైన అధ్యయనానికి చోటు లేదు. అంటే గతంతో పేగు బంధాన్ని కత్తిరించే ప్రయత్నమే. భారతీయ జీవనంలోని పండుగల మీద దుష్ప్రచారం వెనుక ప్రధాన ఉద్దేశం, మన ధార్మిక చింతనకూ, మన గతానికీ, వర్తమానానికీ మధ్య పండుగల ద్వారా కొనసాగే అనుబంధాన్ని తెంపివేయడమే. భారత్‌కు స్వరాజ్యం వచ్చినప్పటికి ఇదే పంథా కొనసాగింది.


హిందువుల పండుగ వస్తున్నదంటే పర్యావరణ ఉద్యమకారులకు పూనకం వస్తుంది. జంతు ప్రేమికులలోని జంతు ప్రేమ అదే పనిగా గాండ్రిస్తుంది. హేతువాదుల పని రెట్టింపవుతుంది. మన పండుగలలో ఇలాంటి ఉద్యమకారులకు,





# దీపావళి శుభాకాంక్షలు...

సి.వి. రెడ్డి
హైదరాబాద్




ప్రగతిశీలురకు దారుణ హింస కనిపిస్తుంది. మూఢ నమ్మకాలు కనిపిస్తాయి. తిరోగమన ధోరణి భూతద్దంలో కనిపిస్తుంది. స్త్రీల హక్కుల అణచివేత కనిపిస్తుంది. దీపావళి పండుగ మీద దాడి ఇందుకు అతి పెద్ద ఉదాహరణ.

ఆ అమావాస్య రాత్రి కేవలం మూడు, నాలుగు గంటల పాటు కాల్చే బాణసంచా కారణంగా ఢిల్లీ నగరం కాలుష్యం కోరలలో చిక్కుకుపోతున్నదంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాన్ని సుప్రీంకోర్టు సైతం విశ్వసించడం దురదృష్టం. ఢిల్లీ కాలుష్యం దీపావళి రాత్రి వెలువడే పొగతో పెరగలేదని కాన్పూర్ ఐఐటీ రూపొందించిన ఒక పత్రం స్పష్టం చేసినా సుప్రీంకోర్టు అలాంటి నిర్ణయానికి వచ్చింది. బాణసంచాను నిషేధించింది. ఇది నిజంగా కాలుష్యానికి సంబంధించినదే అయితే, బాణసంచా వ్యతిరేకులు దీనిని ఢిల్లీకే పరిమితం చేయాలి. కోర్టు నిర్ణయం కూడా అంతే. కానీ ఏమిటీ అత్యుత్సాహం. హిందూ వ్యతిరేకులతో పాటు, ఎలాంటి శాస్త్రీయ పరిశోధనలతో పనిలేకుండా ఆ నిషేధాన్ని అత్యున్నత న్యాయ స్థానం భారతదేశ మంతా ఎందుకు రుద్దుతున్నది? ఈ పండుగను ఈ పరిధులకు లోబడే చేసుకోవాలని ఎందుకు ఆదేశాలు జారీ చేస్తున్నది? ఇది హిందువుల మత స్వేచ్ఛకు భంగం కాదా? హిందూ విశ్వాసాలలో జోక్యం కాదా? ఆధునిక కాలంలో ప్రవేశించిన బాణసంచాను అడ్డం పెట్టుకుని దీపావళి పండుగ మీద ఆంక్షలు విధించడం హక్కుల ఉల్లంఘన కాదా? ప్రతి జూలై 4వ తేదీన అమెరికాలో (స్వాతంత్ర్య దినం) దహనం చేసే బాణసంచా గురించి అక్కడి హిందూ వ్యతిరేకులు మాట్లాడరు? కానీ ఇక్కడ దీపావళికి దేశమంతా ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నదని అంతర్జాతీయ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు. ప్రతి జనవరి 1వ తేదీకి ప్రపంచం మొత్తం కాల్చే మందుగుండు సామగ్రి గురించి కూడా వీళ్లు పెదవి విప్పరు. దీపావళి నిర్వహణ మీద నిషేధం, వ్యతిరేకోద్యమ చరిత్ర, కాన్పూర్ ఐఐటీ దీని గురించి ఏం చెప్పిందో పరిశీలించే ముందు మిగిలిన హిందూ పండుగల మీద జరుగుతున్న దాడిపై కూడా ఒక విహంగ వీక్షణం చేయడం అవసరం.

హిందువుల జీవన విధానంలో, సమాజంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అవి హిందువులలో నూతనోత్తేజాన్ని నింపుతాయి. కాబట్టి వీటి మీద జరుగుతున్న దాడిని హిందూజీవనం మీద, ధర్మం మీద దాడిగానే పరిగణించకతప్పదు. ఈ దాడి వెనుక ఉన్న వారి లక్ష్యాన్ని చూసినా ఇలాంటి అభిప్రాయానికి రాక తప్పదు. ఒక్కొక్క పండుగకు ఒక్కొక్క అపవాదును అంటగడుతున్నారు, ఇలా: శివరాత్రి-పాలు వృధా, హోలీ-నీటి కాలుష్యం/నీటి వృధా, జన్మాష్టమి-దహి హండీతో ప్రమాదం, దీపావళి-శబ్ద, పర్యావరణ కాలుష్యం, జల్లికట్టు-జంతువుల పట్ల క్రూరత్వం, కర్వాచౌత్-కాలాన్ని వెనక్కి తిప్పడం/ తిరోగమన ధోరణి, దుర్గాపూజ-వివక్ష, నవరాత్రి- మహిళకు రక్షణ కరవు, దసరా- రావణ దహనం కంటే ముందు మీలోని (హిందువులలోని) రావణుని దహనం చేయాలి, రామనవమి- హిందువులలో హింసను రెచ్చగొట్టేది, మకర సంక్రాంతి- పక్షిజాతికి చేటు, గణేశ్ చతుర్థి-జలాశయాలు, సాగరాల కాలుష్యం. ఇదీ ధోరణి!




**దహిహాండి రాక్షస క్రీడ, క్యాస్టెల్లర్ సాహస క్రీడ.. ఇదీ విదేశీ మీడియా ప్రచారం**

శివరాత్రికి క్షీరాభిషేకం చేయడానికి బదులు, ఆ పాలను పేదలకు ఇస్తే దేవుడికి కోపం వస్తుందా? ఇవాళ (శివరాత్రి) పాలు వృధా చేయకండి-శివరాత్రి శుభాకాంక్షలు, జాతీయ పాల వృధా దినోత్సవ శు భాకాంక్షలు- ఇలా వ్యంగ్యంగా, అవమానకరంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టడం సర్వసాధారణంగా మారింది.

ఫెమినిజం ఇండియా పేరుతో వెలువడిన ఒక పోస్ట్ (మార్చి 1,2018)లో హోలీ పండుగ మీద దారుణమైన ఆరోపణ ఉంది. హోలీ పండుగ హోలిక అనే కిందివర్గాల మహిళ దహనానికి ప్రతీకగా చేసేదని అందులో వ్యాఖ్యానించారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ కూడా ఇలాంటి పోస్టునే (మార్చి 28, 2021) పెట్టింది. కానీ హోలీ పండుగ వసంత రుతువును స్వాగతిస్తూ జరుపుకుంటారు. అలాగే ప్రకృతిలోని రజస్తమో గుణాలను దగ్ధం చేయడానికి ప్రతీకగా ఆ రోజు మంటలు వేస్తారు. ఇక రంగులు చిమ్ముకోవడమనేది, హోలీకి దగ్గరగా ఉండే రంగ్‌పంచమిలో భాగం.

భారత్, భారతీయత అంటే తీవ్రంగా ద్వేషించే మరొక చానల్ బీబీసీ. ఇది హోలీ పండుగ హిందువులకు మాత్రమే సంబంధించినదని అనుకోవడం పొరపాటంటూ కథనం వెలువరించింది. అంటే హోలీ వెనుక ఉన్న హిందూ మూలాలను అది సవాలు చేస్తోంది. ఇందుకు బాబా బుల్లేషా అనేవాడు రాసిన కవితను ప్రస్తావించింది. ఆజ్ రంగ్ హై పేరుతో అమీర్ ఖుస్రో 12వ శతాబ్దంలో రాసిన కవితను కూడా ఉదహరించింది. హోలీని మొగలుల కాలంలో కూడా జరుపుకున్నారని రాణా సాఫ్వి రాసిన వ్యాసాన్ని గుర్తు చేసింది. 'ప్రపంచంలోనే అత్యధికంగా లైంగిక అత్యాచారాలు జరిగే దేశంలో నవరాత్రులు పేరిట తొమ్మిది రోజులు దేవతను పూజిస్తున్నారు' అంటూ మరొక విషప్రచారం జరుగుతోంది. జన్మాష్టమికి కూడా


With blessings of late Shree GANJI HANUMANTHA RAO
(24.02.1928-30.01.2020)
(founder of the great Legendary Business of Ganji Paints established in the year 1914 in Secunderabad General bazar)
రాష్ట్ర ప్రజలకు, భాజపా నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి శుభాకాంక్షలు..
గంజి వంశీ
Telagana Padmashali Students Federation President
Senior bjp leader | Responsible social activist
Owner of Ganji Venkannah paints company
(Ranigunj Secunderabad) establish in the year - 1914
Executive Director in Imentrix lifestyles india Pvt Ltd
Immetrix spirits & breweries india Pvt Ltd (Bangalore )
శ్రీమతి & శ్రీ గంజి వైశాలి వంశీ
భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు (వార్డు 2),
కంటోన్మెంట్ అసెంబ్లీ, భాజపా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

ఇలాంటి అవమానకరమైన ప్రచారమే జరుగుతూ ఉంటుంది. 'ఒక స్త్రీలోలుడిని ఎలా పూజిస్తారు?' అంటూ ప్రశ్నించడమూ ఉంది. స్త్రీలను వేధించడంలో కృష్ణుడు లెజెండరీ అని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఏప్రిల్ 2,2017న ట్వీట్ చేశాడు.

పెటా (ది పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ ఏనిమల్స్) సంస్థ కూడా హిందూ పండుగుల మీద దుమ్మెత్తి పోసే పనిలో ముందు వరసలో ఉంటుంది. తమిళనాడులో ఎంతో ప్రసిద్ధమైన సాహసక్రీడ జల్లికట్టు మీద ఇది ధ్వజమెత్తింది. ఈ ఉత్సవంలో ఎద్దులతో నిరాయుధులైన మనుషుల వీరోచిత పోరాటం ఉంటుంది. వట్టి చేతులతో ఎద్దులను అదుపు చేయడం ఇందులో కనిపిస్తుంది.

అహ్మదాబాద్, భోపాల్, చండీగఢ్, కాన్పూర్, పట్నా, పుణె వంటి నగరాలలో పెటా పెద్ద పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేయించింది. ఈ పెటాకి డబ్బు ఎక్కడి నుంచి వస్తున్నదన్నదే ప్రశ్న. హిందూ వ్యతిరేక, మోదీ వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్న జార్జి సోరెస్ సంస్థల నుంచి దీనికి నిధులు అందుతున్నాయి. అతడు 32 బిలియన్ డాలర్లు ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ అనే సంస్థకు ఇస్తాడు. అది మళ్లీ వలసజీవుల హక్కుల రక్షణకి, ఆరోగ్య పరిరక్షణ, కార్మిక సమస్యల పరిష్కారం వంటి పనుల కోసం పని చేస్తున్నట్టు చెప్పుకునే ట్రైడ్ ఫౌండేషన్ అనే సంస్థకు 5 మిలియన్ డాలర్లు విదిలిస్తుంది. ఈ ట్రైడ్ ఫౌండేషన్ పెటాకు 81,000 డాలర్లు బిచ్చం వేస్తుంది. కాబట్టి రాఖీల కోసం ఆవులను




స్పెయిన్‌లో బుల్‌ఫైట్‌లో రక్తపాతం ఉంటుంది. మెటాడోర్లు ఆ మూగజీవాలను కత్తులతో పొడుస్తారు. కానీ స్పెయిన్ బుల్‌ఫైట్‌ను, అందులోని హింసను పెటా వంటి సంస్థలు వ్యతిరేకించవెందుకు? ఇంకొక దారుణమైన ఉదాహరణ: పెటా ఇండియా పేరుతో వచ్చిన ఒక ప్రకటన ఇది. 'ఈ రక్షాబంధన్‌కు నన్ను రక్షించండి! తోలు రక్షాబంధన్‌లకు దూరంగా ఉండండి!' ఇది ఒక గోవు చేస్తున్న విన్నపమని అందులోని బొమ్మని బట్టి భావించాలి? దీనికి పైన ఉండే శీర్షిక- ఆవులు మన సోదరీమణులు. తోలుతో రాఖీలు తయారుచేస్తారా? ఎప్పుడైనా విన్నారా? ఎవరైనా కొన్నారా? హిందూ పండుగలో ఉపయోగించే వస్తువును ఆవులను కూడా సంతోషంగా ఉంచడానికి జన్మాష్టమికి వెగాన్ నెయ్యిని ఉపయోగిద్దాం అంటూ మరొక ప్రకటన కూడా జారీ చేసింది పెటా. ఇలాంటి ప్రకటనలతో వధించవద్దంటూ పచ్చి అబద్ధపు ప్రచారం తప్ప మరొక పని పెటా ఎందుకు చేస్తుంది? కానీ గోవులు, ఇతర జీవరాశులను ముస్లిం పండుగలలో కోట్లలో వధిస్తున్నారు. ఇది చర్చకు రాదు. ఇక మతోన్మాదులు నిత్యం వేలాది ఆవులను వధిస్తున్నా, అమానుష రీతిలో వ్యాన్‌లలో తరలిస్తున్నా పెటాకు పట్టదు.

ఈ దేశంలో గోవధ నిషేధాన్ని కఠినంగా అమలు చేద్దామని బీజేపీ పార్లమెంటులో చట్టం తేవాలని కోరితే ముస్లింలే కాదు, బౌద్ధాన్ని నమ్మినట్టు చెప్పే అంబేద్కర్ వారసులు సైతం వ్యతిరేకించారు. అప్పుడు సైతం పెటా నోరెత్తలేదు. కుక్కలకి ఉన్న జీవించే హక్కు ఆవులకు అవసరం లేదనే ఇది భావిస్తున్నట్టు కనిపిస్తుంది. పండుగలకి అసలు ఏ పాల ఉత్పత్తులూ వినియోగించవద్దని పెటా చెప్పింది. కర్వాచౌత్ పండుగలో భార్య కటిక ఉపవాసం ఉండడం ఏమిటి? భర్త కడుపు నిండా తినడం ఏమిటని ఉద్యమకారులు ప్రశ్నిస్తూ ఉంటారు. ఇది పితృస్వామ్య వ్యవస్థను బతికించడమే నని ఉదారవాదుల పేరుతో చలామణి అయ్యే హిందూ వ్యతిరేకుల వాదన. ఉదారవాదుల గుడ్డిధోరణికి ఇదొక ఉదాహరణ. చాలా పండుగలకు భార్యాభర్తలు ఇద్దరూ ఉపవాసం ఉంటారు.

కళాకారుల పేరుతో, మేధావుల పేరుతో సనాతన ధర్మం మీద జరిగే దుష్ప్రచారం తక్కువేమీ కాదు. పీకే అని సినిమాలో ఆమీర్ ఖాన్ ఒక సందర్భంలో అంటాడు, 'ఆ రాతి శివలింగం పాలు తాగదు. ఆ పాలు పేదలకు పంచాలి' అని. దీనికి హిందూ ధర్మ రక్షణ ఉద్యమకారుల ప్రశ్న ఒక్కటే. చద్దర్‌ను రోడ్డు పక్కన ఉండే పేదలకు ఇవ్వమని ఆ నటుడు ఎందుకు చెప్పడు? మజార్‌ల కింద ఎప్పుడో పాతి పెట్టిన శవాలకి చలేమిటి? సత్కారాలు ఎందుకు? సంక్రాంతికి గాలిపటాలు ఎగరవేయ వద్దని, ఆ దారాలతో పక్షులకు హాని అని పెటా ప్రచారం చేస్తుంది. కానీ సెల్ టవర్లతో కొన్ని పక్షి జాతులే నశించిపోయిన సంగతి దానికి పట్టదు. వన్యప్రాణులు ఏమైనా ఫర్వాలేదు. కానీ మైదాన ప్రాంతంలో వీధి కుక్కలకు రక్షణ అత్యవసరం అంటారు వీళ్లు. దీపావళితో జంతువులు భీతిల్లిపోతాయని గొంతు చించుకునే ఉదారవాదులు ఈద్ రోజున జరిగే కోట్ల మేకల వధతో ఎంత భారీగా ఉద్గారాలు వెలువడుతున్నాయో చచ్చినా చెప్పరు.

బహుళజాతి సంస్థలు, భారతీయ వ్యాపార సంస్థలు కూడా హిందూ పండుగలను ఎద్దేవా చేయడంలో ముందు ఉంటున్నాయి. ఉదాహరణకు ఎయిర్‌టెల్ వాళ్ల ఒక ప్రకటన. 'అల్లా మన జీవితాలను సంతోష ఐశ్వర్యాలతో నింపాలని ఆశిద్దాం. ఈద్ ముబారక్'. ఇదొక ప్రకటన. ఇందులో తప్పు పట్టవలసిందేమీ లేదు. 'అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు' ఇదొక ప్రకటన. దీనిలోను ఏ లోపం కానరాదు. కానీ దీపావళి పండుగ దగ్గరకు వచ్చేనరికి ఈ శుభాకాంక్షల తీరు ఇలా వక్రరూపంలోకి వచ్చింది-'మన తారకలను మళ్లీ చూడడానికి గాను కాలుష్యానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో ఈ దీపావళికి మాతో కలసిరండి' ఇదీ ఆ ప్రకటన. ఎందుకీ పైత్యం?ఏమిటీ వివక్ష? ఏ విధంగా చూసినా ఈ దేశంలో మెజారిటీ ప్రజలు పండుగలు ఎలా జరుపుకోవాలో హిందూ వ్యతిరేకులు, ముస్లిం మతోన్మాదులు, క్రైస్తవ మిషనరీలు, ఉదారవాదులుగా చలామణి అవుతున్న భారత వ్యతిరేకులు నిర్దేశిస్తున్నారు. అవమానకరమైన ఈ ధోరణికి ఇకనైనా అంతం పలకాలి. వాళ్ల నోళ్లు

# MB 83 స్నేహ హస్తం సొసైటీ

**(Registered under TS govt. No. 255 / 2021)**
**Durga Towers, 5-6-275, Saraswathi Nagar, Nizamabad**

**Honorary Chairman : S. Srininvasa Chary**



మాణిక్ భవన్ 1983 పూర్వ విద్యార్థులందరు ఉన్నతమైన ఆశయంతో, సమిష్టిగా జూలై 2022లో తమతో చదివిన స్నేహితులను అన్ని సందర్భాలలో స్నేహ హస్తం అందించడానికి, వారికి అండగా ఉండడానికి MB83 స్నేహ హస్తం సొసైటీని స్థాపించడం జరిగింది. అనతి కాలంలోనే అర డజనుకు పైగా స్నేహితులకు స్నేహ హస్తం అందించడం, ఒక్కరికి ఆర్థికంగా, హార్దికంగా అండగా ఉండడం జరిగింది. మా బ్యాచ్ టోప్పర్ DRDL శాస్త్రవేత్త శ్రీనివాస చారీ గారి దార్శనికత, అందరి బంధువు ఆరోమా మధు గారి సంపూర్ణ మద్దతు MB83 స్నేహ హస్తం సొసైటీని అప్రమాతి హతంగా కొనసాగిస్తోంది.. అందరి సభ్యుల పూర్తి సహాయ సహకారలతో దిగ్విజయంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి సమాయత్తం అవుతోంది.





అందరి శ్రేయోభిలాషి
Team MB83,
స్నేహ హస్తం సొసైటీ, ఇందూరు.

**President : J.Madhusudan Varma**
**9490290029**

**Treasurer: M Ravinder Rao**
**94405 67655**

**Gen Secretary: N.S.N. Swamy**
**98852 24325**




మూయించాలి.

ఇంతకీ దీపావళి బాణసంచా కాలుష్య కారకమా? అందులో నిజానిజాలేమిటి? సెంటర్ ఫర్ ఇంటెగ్రల్ రీసెర్చి, సంవిత్ కేంద్ర అధ్యయనం ఏం చెప్పింది?

ఆ రోజు కాల్చే బాణసంచా కాలుష్య కారకమేనా? అదే నిజమయితే, అది ఏ మేరకు? ఆ కాలుష్యం నిషేధం విధించేటంత తీవ్రమైనదా? దేశవ్యాప్తంగా నిషేధం విధించవలసినంత ప్రమాదకరమైనదా?

దీపావళి బాణసంచాకు సంబంధించిన కీలకమైన ఈ అంశాలు సమాధానాలు దొరకని ప్రశ్నల్లా ఉండిపోయాయి. ఈ ప్రశ్నలకు సమాధానం అందించాలన్న ప్రయత్నంతో 'సెంటర్ ఫర్ ఇంటెగ్రల్ రీసెర్చి, సంవిత్ కేంద్ర' అధ్యయనం చేపట్టింది.

దీనికి సంబంధించి ఐదు అధ్యయన పత్రాలను విడుదల చేసింది. వాటినన్నింటిని క్రోడీక రించి చివరిగా సమగ్ర పత్రాన్ని వెలువరించింది. ఈ పత్రం ప్రారంభంలో సంస్థ సీనియర్ అసోసియేట్ ఆశిష్ నరేడి ఇలా చెబుతారు.

'ఇందుకు ముందుగా బాణసంచాపైన నిషేధానికి దారితీసిన అర్జున్ గోపాల్ వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, మిగిలినవి పరిశోధనకు సంబంధించిన అధ్యయన పత్రాలు జత చేశాను. ఇంకా అదనంగా ఆధారపడిన వివరాలు కూడా ఫుట్‌నోట్‌లో ఉంచాను. పై ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునే ప్రయత్నంలో మరికొన్ని ప్రశ్నలు ఉద్భవించాయి" అంటారు.

**ఆ ప్రశ్నలు..**

- ఢిల్లీలో 'స్వచ్ఛమైన గాలిని పొందేహక్కు కు సంబంధించిన కేసు బాణసంచా నిషేధానికి సంబంధించిన కేసుగా మారిపోయింది. అక్కడికి ఢిల్లీలో కాలుష్యానికి అదే కారణమైనట్టు.
- ఒక్క ఢిల్లీకే సంబంధించిన కాలుష్యానికి సంబంధించిన కేసు, దేశవ్యాప్తంగా బాణసంచా నిషేధానికి దారితీసింది.
- ఇతర దేశాలు కాలుష్య సమస్యను ఎలా ఎదుర్కొంటున్నాయి? అందులో ఎన్ని దేశాలు బాణసంచాను నిషేధించాయి?'' అని చెబుతారు.

నివేదికను అంశాలను కుదించి యథాతథంగా ఇక్కడ అందిస్తున్నాం.

**అధ్యయనంలో వెల్లడయిన అంశాలివి**

1. బాణసంచా కాలుష్యం కలిగిస్తుంది. అవి గాలిలోకి సూక్ష్మ ధూళికణాలు (పిఎమ్.. పర్టిక్యులేట్ మేటర్)ను విడుదల చేస్తాయి. కానీ గాలిని అవి విషపూరితం చేయవని మీడియా నివేదికల్లో స్పష్టమవుతోంది.
2. దీపావళికి విడుదలయ్యే ధూళికణాలకు సంబంధించిన వివరాలను నమోదు చేశారు గానీ, కేవలం ఒక్క బాణసంచా వల్ల ఏ మేరకు అన్నది ఎవరూ నమోదు చేయలేదు.
3. ఐఐటీ కాన్పూర్ చేపట్టిన అధ్యయనంలో, ధూళికారకాలయిన అంశాలపై రసాయనిక విశ్లేషణ చేసి అవి ఏ మేరకు కాలుష్యానికి కారణమవుతున్నాయో విశ్లేషణ చేసినప్పుడు బాణసంచా అసలు ప్రాధాన్యం ఉన్న ఒక అంశంగా పేర్కొనలేదు.
4. కచ్చితమైన ఈ ఐఐటి నివేదిక, బాణసంచా అతి తక్కువ ప్రాధాన్యం ఉన్న అంశంగా పేర్కొన్నా, అది ఏ మేరకు గుర్తింపునకు నోచుకోలేదు.
5. ముందు జాగ్రత్త అనే సూత్రాన్ని అతిక్రమించి కచ్చితమైన సాక్ష్యం లేదని పక్కకు పెట్టారు. దాన్ని కూడా పరిశీలించవలసింది, ప్రశ్నించ వలసి ఉంది.
6. ప్రజల ఆరోగ్యాలపై దీపావళికి బాణసంచా ప్రభావంపై పరిశీలించటానికి ఏర్పాటయిన సుప్రీంకోర్టు కమిటీ సమగ్ర అధ్యయనం చేసిన తర్వాత, వాటి వల్ల ఎటువంటి ప్రతికూలమైన ప్రభావం లేదని వెల్లడించింది.
7. ఈ నివేదికలో గణాంకాల ప్రాధాన్యాన్ని పొరపాటుగా అర్థం చేసుకోవటం వల్ల ఆరోగ్యంపై బాణసంచా తప్పుడు ప్రభావం చూపుతుందని తప్పుగా అన్వయించారు.
8. కాలుష్యంపై బాణసంచా ప్రభావం.. అనే కేసులో వైఫల్యం స్పష్టమవుతోంది. అందులో ఎటువంటి మెరిట్ కనిపించటంలేదు.
9. అంతర్జాతీయ దృశ్యం పరిశీలించినప్పుడు, ఇలా మెరిట్ కనిపించకపోవటం అనేది పెద్దగా ఆశ్చర్యపరచదు. పూర్తిగా బాణసంచాను నిషేధించిన దేశం అంటూ లేకపోవటం
10. అన్నింటి కంటే అమితంగా ఆశ్చర్యపరిచే అంశం, కఠినమైన పర్యావరణచట్టాలున్న ఇంగ్లాండు వంటి దేశాలు దీపావళి లాంటి పండుగలు వచ్చినప్పుడు బాణసంచా ధరల్లో కోత విధిస్తూ అందుబాటులోకి తెస్తున్నాయి.


మీకు ఈ అంశాలు నమ్మశక్యం కాకుండా ఉండొచ్చు. ఈ నిర్ధారణలకు ఎలా వచ్చామో చూడండి.

**మొదటి అంశం: ఢిల్లీలో వాయు కాలుష్యానికి సంబంధించిన కేసు, దేశవ్యాప్తంగా బాణసంచా నిషేధానికి సంబంధించిన కేసుగా ఎలా మారింది?**

సుప్రీంకోర్టులో కేసు కాలపట్టికను గమనించండి

**వరుస సంఖ్య, తేదీ వివరాలు**

1. 5.10. 2015 .. ఢిల్లీలో కాలుష్యానికి సంబంధించిన కారణాలపై ప్రజాప్రయోజనవ్యాజ్యం దాఖలు.
2. 16.10.2015.. బాణసంచా దుష్ప్రభావాల పైన ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన పెంచాలని ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు. టపాసులు కాల్చవద్దని ఉపాధ్యాయులు పిల్లలకు




బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు
బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బి.జె.పి. అధ్యక్షులు
మేకల సారంగపాణి
ప్రధాన కార్యదర్శి, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా

చెప్పాలన్న సూచన.

3. 11.11.2016.. కాలుష్యం స్థాయి విపరీతంగా పెరిగిపోవటంతో ఢిల్లీలో బాణసంచా అమ్మకాలపై నిషేధం..బాణసంచా అమ్మకాలకు ఇచ్చిన లైసెన్సుల రద్దు.
4. 12.09.2017.. బాణసంచా అమ్మే అన్ని దుకాణాలపైన నిషేధం విధించిన అత్యంత తీవ్రమైన చర్య అని భావన. సస్పెన్షన్ ఎత్తివేత. లైసెన్సులు 50శాతానికి కుదింపు
5. 9.10.2017.. సుప్రీంకోర్టులోని మరో బెంచ్ ముందు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి, బాణసంచాపై మళ్లీ నిషేధం విధిస్తూ నిర్ణయం
6. 23.10.2018.. "హరిత టపాసులు" మినహా అన్ని రకాల బాణసంచాపై దేశవ్యాప్త నిషేధం


జల్లికట్టు


బుల్ ఫైట్

7. 03.03.2020... తయారీదారులు 'హరిత టపాసుల' నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని పిటీషనర్ల ఫిర్యాదు.. సీబీఐ విచారణకు కోర్టు ఆదేశం. తదుపరి హియరింగ్ కు నిరీక్షణ. ఇదీ దీపావళి రోజు మూడు గంటల పాటు జరిగే బాణసంచా మీద యుద్ధం వెనుక చరిత్ర. తద్వారా దీపావళి ఉత్సాహం మీద నీళ్లు చల్లే ప్రయత్నం కూడా ఉంది.

**ఇందులో గమనించవలసిన అంశాలు**

1. కాలుష్యకారకాల గురించి బయటకు మాట్లాడుతూ, పిటీషనరు, గౌరవనీయ సుప్రీంకోర్టు కూడా బాణసంచాను క్రమబద్ధీకరించటంపైన పూర్తిగా దృష్టిపెట్టినట్టు కనిపిస్తోంది.
2. బాణసంచాపై నిషేధం విధించటం ఎలా ఉందంటే, ఈ కేసు కోర్టు ప్రొసీడింగుల్లో భాగంగా, కాలుష్యానికి కారణమైన ఇతర అంశాల గురించి చర్చించటం, పరిశోధించటం, చర్యలకు సిద్ధం కావటం వంటివేమీ చోటుచేసుకోలేదు.
3. మొదటి నుంచి కోర్టు బాణసంచాకు వ్యతిరేకంగా ఉన్నట్టు కనిపిస్తోంది. పైన పేర్కొన్న 16.10.2015 నాటి ఉత్తర్వుల్లో ఆ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. బాణసంచా దుష్పరిణామాల పైన విస్తృతమైన ప్రచారం చేయాలన్న సూచన చేసింది. అప్పుడే కేసు హియరింగ్ ప్రారంభమైంది. "దుష్ప్రభావం" గురించి చెప్పటానికి తగిన ఆధారం గానీ, సాంకేతిక సమాచారం గానీ ఏదీ అందు బాటులో లేదు.
4. దీపావళికి బాణసంచా వినియోగంపైన నిషేధం విధించటం పైన 'దేశవ్యాప్తంగా ఏకాభిప్రాయం' ఉందని కోర్టు విశ్వసించింది.
5. పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఇచ్చిన నివేదికపైన ఆధారపడి, అప్పటికే ప్రబలంగా ఉన్న ఏకాభిప్రాయానికి మద్దతుగా, హరిత టపాసులను కాలుష్యాన్ని తగ్గించటానికి మార్గంగా భావించి ఉంటుందని భావిస్తున్నారు.
6. గౌరవనీయ సుప్రీంకోర్టు చిట్టచివరగా 23.10.2018 వెలువరించిన తీర్పు.. పై మంత్రిత్వశాఖ అందించిన సిఫార్సులకు చాలా వరకూ ఆమోదం తెలపటమే.

పిటీషనర్లు దేశవ్యాప్తంగా బాణసంచాపైన నిషేధం విధించటానికి ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని తగ్గించటం అనే పైపూతను వాడుకున్నారని అనిపిస్తుంది. దీని ద్వారా వారు ఏం సాధించాలనుకున్నారు? దాని వెనక వారి లక్ష్యం ఏమిటి? ఇందుకోసం వాదించటానికి అభిషేక్ ఎం. సింఘ్వీ, కపిల్ సిబల్, కె.కె.వేణుగోపాల్ (అప్పటికి ఆయన అటార్నీ జనరల్ కాలేదు) వంటి పెద్ద లాయర్లను నియమించుకోగలగటానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? అనే వాటికి సంబంధించి రకరకాల ఊహాగానాలు ఉన్నాయి. వాటిలోతుపాతుల్లోకి రచయిత వెళ్లదలుచుకోలేదు.

మరో విషయం, భారత ప్రభుత్వం తన మంత్రిత్వశాఖ ద్వారా చెప్పించి సుప్రీంకోర్టు మద్దతును కోరుకున్నట్టుగా అనిపిస్తోంది. ఇది చాలా మందికి, బీజేపీ ప్రభుత్వానికి ఈ కేసు సాగిన విధం మింగుడుపడకపోవచ్చు. కానీ దీపావళి సమయంలో టపాసులను పేల్చటం అనే అంశంపైన నిషేధం విధించటం అనేది కార్యనిర్వా హక వ్యవస్థ పరిధిలోకి న్యాయవ్యవస్థ జొరపడటం కంటే, న్యాయవ్యవస్థ, ప్రభుత్వం ఒప్పందంతో చేసిన పని అనేది వాస్తవం. ఈ విషయంలో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలంతా న్యాయవ్యవస్థతో, లేదా ప్రభుత్వంతో ఏకీభవిస్తారా లేదా అన్నది వేరే విషయం.

**రెండో అంశం : టపాసులు కాలుష్యకారకాలా? నివేదికలు, దత్తాంశాలు ఏం చెబుతున్నాయి?**

దీపావళి బాణసంచా కాలుష్యకారకమా? అదే నిజమయితే, అది ఏ మేరకు? అనేది కీలకంగా చర్చకొచ్చే అంశం. ఇందుకు సుప్రీంకోర్టు ముందు ఉంచిన డేటా వివరాలను అందిస్తాను. ఆ తర్వాత ఢిల్లీలో కాలుష్యానికి సంబంధించిన ఐదేళ్ల గణాంకాలు.. కేంద్ర కాలుష్యనియంత్రణ మండలి పోర్టల్ నుంచి తీసుకున్న వివరాలను జతచేస్తాను. ఈ రెండు చదివి పాఠకులు తమ సొంత అభిప్రాయాలకు రావలసి ఉంది.

1. ఢిల్లీలో కాలుష్యానికి సంబంధించిన కారణాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) 10.11.2016న అందించిన ఉత్తర్వులు.
2. ఢిల్లీలో వాయు కాలుష్యం, గ్రీన్ హౌస్ వాయువులకు సంబంధించి ఐఐటీ కాన్పూర్, ఎన్సీటీ ఢిల్లీ ప్రభుత్వానికి, ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీకి అందించిన సమగ్ర నివేదిక.
3. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సమర్పించిన అఫిడవిట్లు, రిపోర్టులు
4. కాలుష్యనియంత్రణ మండలి ఛైర్ పర్సన్ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన కమిటీ నివేదిక.
5. ఆగస్టు 14, 2018న డాక్టర్ అరవింద్ కుమార్ సమర్పించిన లిఖితపూర్వక వాంగ్మూలం (అఫిడవిట్).
6. జంతు హక్కుల కార్యకర్త గౌరిమౌలేఖి అఫిడవిట్
7. పత్రికల వార్తలు.
8. న్యాయమూర్తుల స్వీయ అనుభవాలు.

ఇందులో ఒక్కో అంశం గురించి వివరంగా..

**1. ఢిల్లీలో కాలుష్యానికి కారకాలుగా ఎన్జీటీ పేర్కొన్న అంశాలు**

1. నిర్మాణరంగం..నిర్మాణ రంగ వస్తువుల రవాణా.
2. మున్సిపాలిటీలో ఘనవ్యర్థాలు, ఇతర వ్యర్థాలను మండించటం.

Cell : 98480 93432
Ph : 040-29803692

NANI TRANSFORMERS

# NANI ELECTRO TECHNICS PVT. LTD.

AN ISO 9001 : 2008 CERTIFIED COMPANY

Global MCS | QAC

Manufacturing & Repairs of

Distribution, Power, Furnace and Special type Transformers Range upto 132 kv class

*Managing Director :* RAGHAVENDRA RAO SURAPANENI

**OFFICE :**
HIG - 187, Flat No. 501, 1st Phase,
Near Dhanalakshmi Centre, K.P.H.B.Colony, Kukatpally,
HYDERABAD - 500085
Ph : 040 - 29803692
Email : nanitransformers@gmail.com,
info@nanitransformers.com
website : www.nanitransformers.com

**Factory :**
Plot No. 39/16 to 20, Sy. No. 177,
Vani Enclave,
Near Coco-Cola Bottling Co.,
Miyapur to IDA Bollaram Road,
Ameenpur (V),
Patancheru(M), Medak Dt.
Pincode : 502032

# B.L Tuff Glass

- Toughened Glass
- Laminated Glass
- Insulating Glass

bltuffglass@gmail.com
www.bltuffglass.co

# 264/A/1, A.P.I.I.C Industrial Park, Kondapalli,
Vijayawada, Dist - Krishna, A.P., India. Pin - 521228.
Customer Care : + 91 9100 95 9991

3. వ్యవసాయ అవశేషాలను తగలబెట్టటం.
4. వాహన కాలుష్యం.
5. రోడ్ల మీద ఉన్న దుమ్మూధూళి.
6. పారిశ్రామిక, పవర్ హౌస్ ఉద్గారాలు.
7. హాట్ మిక్స్ ప్లాంట్లు, స్టోన్ క్రషర్ల ఉద్గారాలు.

ఇందులో ఎక్కడా బాణసంచా ప్రస్తావన లేకపోవటం గమనార్హం.

**2. ఐఐటీ కాన్పూర్ ప్రస్తావించిన అంశాలు**

**(2.5 మైక్రాన్ల కంటే తక్కువ సూక్ష్మ ధూళికణాలు వెలువరించేవి)**

**కాలుష్యకారకం, కేజీ/డే, శాతం**

రోడ్డు దుమ్ము 79,626 59.7
పారిశ్రామిక వ్యర్థాల కుప్పలు 13,681 10.3
వాహనాలు 12,914 9.7
గృహసంబంధమైనవి 7381 5.5
నిర్మాణం/ కూల్చివేతలు 5167 3.9
కాంక్రీటు పనులు 4370 3.3
హోటల్స్, రెస్టారెంట్లు 3493 2.6
మున్సిపల్ వ్యర్థాల దహనం 1968 1.5
పారిశ్రామిక ప్రాంతాలు 1614 1.2
డీజిల్ జనరేటర్లు 1387 1.0
దహనకార్యక్రమాలు 346 0.3
విమానయానం 54 0.1
వైద్యదహన యంత్రాలు 38 0.0
మొత్తం 1,33, 392 100

**(2.5 మైక్రాన్ల కంటే ఎక్కువ సూక్ష్మ ధూళికణాలు వెలువరించేవి)**


**కాలుష్యకారకం, కేజీ/డే, శాతం**

రోడ్ల దుమ్ము 22,165 37.7
వాహనాలు 11,623 19.8
గృహసంబంధమైనవి 6940 11.8
ఇండస్ట్రియల్ స్టాక్ 6576 11.2
కాంక్రీట్ బ్యాచింగ్ 3594 6.1
మున్సిపల్ వ్యర్థాల దహనం 1771 3.0
హోటళ్ళు,రెస్టారెంట్లు 1758 3.0
పారిశ్రామిక ప్రాంతం 1367 2.3
నిర్మాణం/కూల్చివేతలు 1292 2.2
డీజిల్ జనరేటర్లు 1248 2.1
దహనాలు 312 0.5
విమానయానం 54 0.1
వైద్యదహన యంత్రాలు 34 0.0
మొత్తం 58,734 100

ఇందులో కూడా ఎక్కడా బాణసంచా ప్రస్తావన లేదు.

పైగా ఐఐటీ చేపట్టిన ఈ అధ్యయనంలో కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంది.

- దీపావళితో సహా వేసవి, శీతాకాలం రెండు సీజన్లల్లో పూర్తి కాలాన్ని అధ్యయనానికి వెచ్చించారు.
- కాలుష్యతీవ్రతను వివరించటమే కాదు, అందుకు భాగస్వాములవుతున్న, కేంద్రమవుతున్న కారణాలను శాస్త్రీయంగా వివరించారు.
- కాలుష్యానికి కారణమైన అంశాలను పరికరాల్లో బంధించి రసాయన విశ్లేషణ చేయటం ద్వారా గుర్తించారు. గాలి ధూళికణాల్లో సిలికా ఉనికిని, అది సాయిల్, రోడ్డు దుమ్మునుంచి వస్తుందని, అలాగే ఫ్లైయాష్ అనేది విద్యుత్ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అవుతుందని తెలుసుకున్నారు.




- ఢిల్లీ కాలుష్యానికి సంబంధించినంత వరకూ ఈ నివేదిక సమగ్రమైనది, శాస్త్రీయమైనది, విశ్వసించదగినది.

**3. కాలుష్య నియంత్రణ మండలి నివేదికలో అంశాలు**

- సల్ఫర్ ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ దీపావళి సమయాల్లో కూడా తక్కువ పరిమితుల్లోనే ఉన్నాయి.
- 10మైక్రాన్ల కంటే తక్కువ , 2.5 మైక్రాన్ల కంటే తక్కువ సూక్ష్మ ధూళికణాలు దీపావళి సమయంలో ఎక్కువ విడుదలవుతున్నట్టు గుర్తించారు.
- ఈ సూక్ష్మధూళి కణాల స్థాయి పెరగటం అనేది కేవలం రెండు మూడు రోజుల పాటు మాత్రమే కనిపిస్తోంది. (దీర్ఘకాలిక ప్రభావం లేదని దీనిని బట్టి గ్రహించవచ్చు)

**4. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అభిప్రాయాలు**

(2018లో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో పేరా 21లోని భాగాలను ఇక్కడ ఉపయోగించుకుంటున్నాను)


దీపావళి సమయంలో గాలినాణ్యత అధ్వాన్నంగా తయారవుతుంది. బాణసంచా కాల్చటం వల్ల కళ్ల సమస్యలు, దగ్గుపెరగటం, హాస్పిటల్ సందర్శన ఎక్కువ కావటం, ధ్వని స్థాయి పెరగటం, మూత్రంలో ధాతువులస్థాయి పెరగటం వంటి ప్రతికూలమైన ప్రభావాలు ఉన్నమాట నిజమే. కానీ గణాంకపరంగా చూస్తే అవేమంత పరిగణనలోకి తీసుకోగలిగిన స్థాయిలో లేవు. బాణసంచా కలిగించే దీర్ఘకాలిక ప్రభావం వల్ల అధ్యయనం చేయటం అవసరం.

గణాంకపరంగా చెప్పుకోదగ్గ స్థాయిలో చెప్పటం ద్వారా సుప్రీం కోర్టు కమిటీ, ఈరెండింటి మధ్య సంబంధం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంటే ఈ కాలుష్యం దీపావళి సమయంలో ప్రజల ఆరోగ్యాలపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపటం లేదని స్పష్టం చేసింది.

**5. డాక్టర్ అరవిందకుమార్, గౌరీమౌ లేఖీ కనుగొన్నవి, పత్రికా వార్తలు, సుప్రీం కోర్టు జడ్జిల స్వీయ అనుభవాలు**

- కాలుష్య తీవ్రత పెరగటం, ఎక్కువ మంది రోగులు ఆస్పత్రులను సందర్శించటం (డాక్టర్ అరవింద్), జంతువులు విపరీతమైన ఒత్తిడికి లోనుకావటం (గౌరిమౌ లేఖీ)వంటి అంశాలపై అఫిడవిట్లు సమర్పించారు.
- ఇందులో ఎక్కువ భాగం వారికి ఎదురైన స్వీయ అనుభవాలే. ఎన్జీటీ, ఐఐటీ, కాలుష్య


మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
జంగం మధుకర్ రెడ్డి, శ్వేతా మధుకర్ రెడ్డి
బిజెపి భాగ్యనగర్ జిల్లా, ఉపాధ్యక్షులు, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్




నియంత్రణ మండలి మాదిరిగా వాటికి ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు.

దీనితో మరింత లోతుగా ఈ విషయాలను అర్థం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో 2015 నుంచి 2020 వరకూ, ఒక్క దీపావళి సమయంలోనే కాకుండా అన్ని సమయాల్లో ఉన్న కాలుష్య స్థాయిని పరిశీలించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో ఆశ్చర్యకరమైన అంశాలు వెల్లడయ్యాయి. వీటిని కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోలేదని అర్థమైంది.

- కాలుష్యనియంత్రణ మండలి పేర్కొన్నట్టు దీపావళి సమయంలో కాలుష్యస్థాయి పెరగటం యథార్థమే, దీపావళేతర సమయాల్లో కూడా కాలుష్యం పెరుగుతోంది, కొన్ని సార్లు రెట్టింపు స్థాయికి చేరుతోంది. (2015 నుంచి 2020 వరకూ ఢిల్లీ మానిటరింగ్ స్టేషన్ ఆర్కే పురంలో దీపావళేతర సమయంలో నమోదయిన కాలుష్య గణాంకాలను చిత్రంలో చూడవచ్చు.
- దీపావళి మరుసటి రోజు కాలుష్య స్థాయిని ఎర్రరంగులోనూ, దీపావళేతర సమయాల్లో కాలుష్యాన్ని నీలిరంగులోనూ చూడొచ్చు.
- 7 నవంబరు 2107 నాటి 825 గానీ, 12 జూన్ 2018 నాటి 933గానీ ఏ రకంగానూ దీపావళితో సంబంధం లేదు.

2. ప్రతి ఒక్కరూ కేవలం రెండు మూడు రోజుల గురించే మాట్లాడుతూ మిగిలిన 362 రోజులను విస్మరిస్తున్నారు.

దిగువ పేర్కొన్న రెండు పట్టికలు 2015, 2022 మధ్య ఆరోగ్యం, అనారోగ్యం ఎన్ని రోజులు ఉందనే స్పష్టతను ఇస్తాయి.

2015-2020 మధ్య సూక్ష్మ ధూళికణాలస్థాయి 2.5 మైక్రాన్లు ఉన్నవి

| **వరుస సంఖ్య, కాలుష్యపరిస్థితి, పరిమితి రోజులు, దీపావళి రోజులు, దీపావళేతర రోజులు.** | | | | |
|---|---|---|---|---|
| 1. ఆరోగ్యకరం | 1-50 | 26 | - | 26 |
| 2. సాధారణం | 51-100 | 177 | - | 177 |
| 3. సున్నితమైన సమూహాలకు అనారోగ్యకరం | 101-150 | 433 | - | 433 |
| 4. అనారోగ్యకరం | 151-200 | 632 | - | 632 |
| 5. తీవ్రఅనారోగ్యకరం | 201-300 | 471 | 2 | 469 |
| 6. అపాయకరం | 300 కంటే అధికం | 162 | 8 | 154 |
| | **మొత్తం** | **1901** | **10** | **1891** |

-2020 మధ్య సూక్ష్మ ధూళికణాలస్థాయి 10 మైక్రాన్లు ఉన్నవి


| **వరుస సంఖ్య, కాలుష్య పరిస్థితి, పరిమితిరోజులు, దీపావళి రోజులు, దీపావళేతర రోజులు** | | | | |
|---|---|---|---|---|
| 1. ఆరోగ్యకరం | 1-50 | 135 | - | 135 |
| 2. సాధారణం | 51-100 | 576 | - | 576 |
| 3. సున్నితమైన సమూహాలకు అనారోగ్యకరం | 101-150 | 476 | - | 476 |
| 4. అనారోగ్యకరం | 151-200 | 326 | - | 326 |
| 5. తీవ్రఅనారోగ్యకరం | 201-300 | 342 | 2 | 340 |
| 6. అపాయకరం | 300 కంటే అధికం | 196 | 8 | 188 |
| | **మొత్తం** | **2051** | **10** | **2041** |

గత ఐదేళ్లలో ఢిల్లీలో అనారోగ్యకరమైన నుంచి అపాయకరమైన రోజులు పీఎం 2.5 స్థాయిలో 1255 (632+469+154), పీఎం 10 స్థాయిలో మొత్తం 854 (326+340+188) ఉన్నట్టు అర్థమవుతుంది.

**ప్రాణం ఉన్న, ప్రాణం లేని ప్రతి దాని ఉనికిని గౌరవించాలంటుంది హిందూధర్మం. అలాంటి ధర్మంలో, సమాజంలో అశాస్త్రీయ పంథాతో జరుపుకునే పండుగలు, పర్వదినాలు చొరబడలేవు. కానీ కొన్ని మూఢ నమ్మకాలు కాలక్రమంలో ప్రవేశించిన మాట నిజం. అందుకు చారిత్రక కారణాలు ఉన్నాయి.**

ఈ సంచికలో దీనికి ముందు ఉన్న వ్యాసాలు హిందూ జీవన విధానంలో, అది ఆవిర్భవిస్తున్న క్రమంలో వికసించిన శాస్త్ర సాంకేతిక రంగాల గురించి కొంత పరిచయం ఇచ్చాయి. ప్రాణం ఉన్న, ప్రాణం లేని ప్రతి దాని ఉనికిని గౌరవించాలంటుంది హిందూధర్మం. అలాంటి ధర్మంలో, సమాజంలో అశాస్త్రీయ పంథాతో జరుపుకునే పండుగలు, పర్వదినాలు చొరబడలేవు. కానీ కొన్ని మూఢ నమ్మకాలు కాలక్రమంలో ప్రవేశించిన మాట నిజం. అందుకు చారిత్రక కారణాలు ఉన్నాయి. భారతీయులు తమదైన జ్ఞాన సంపదను విస్మరించే వాతావరణం ఏర్పడింది. దీనిని గమనించాలి. తెగిపోయిన ఆ బంధాన్ని మనమున్న కాలాన్ని అనుసరించి పునరుద్ధరించాలి. ఈ వ్యాసాల ద్వారా అలాంటి చిరు ప్రయత్నం జరిగింది. అయితే గతం గురించి గర్వించడం ఒక్కటే కాదు. అది వర్తమాన తరానికి స్ఫూర్తినిచ్చేదిగా భావించాలి. ఈ దేశాన్ని, జాతిని పట్టి పీడిస్తున్న ఆత్మ న్యూనతా భావం నుంచి బయటకు తేవడానికి కూడా. అందుకే మన పండుగలలోని తాత్త్వికత, పురాతన భారతంలోని శాస్త్ర సాంకేతిక రంగాల వైభవం గమనించి సరైన పంథాలో వర్తమాన తరం ప్రయాణించాలి.

పార్థసారథి/జాగృతి డెస్క్



Estd. : 2000

# VARDHANA SCHOOL

✦ LKG TO X ✦ Co-Education ✦ English Medium ✦ Day Scholars Only

*9 Kms From ECIL 'X' Roads, Nagaram to Keesara Road, Cheeryal (Vill.)*
*Medchal Malkajgiri Dist., 501301. T.S. Ph : 8885516466 & 9866155025*

**ADMISSIONS ARE IN PROGRESS**

- 8.25 acres pollution free campus with clean and green.
- Imparting child centred, values based and life skills oriented education.
- Every child is encouraged to participate in curricular and co-curricular activities.
- Yoga, Vocal music and Computer Education is a part of the curriculum.
- Competitive and Committed Staff with Reasonable Fee Structure.
- Transport Facility available on certain routes.
- Special emphasis on slow learners and enough care for communication skills.





**BALENDRA POTLURI**
Correspondent

**TEJENDRA POTLURI**
Director

*Best wishes to* **JAGRITI** *readers from :*

# AMRITA LAKSHMI ELECTRONICS

(A unique design house)

**Specialists in :**

**Design, Manufacture,**
**Supply and Maintenance of Microprocessor and Microcontroller based electronic systems for Indian Railways, Defence research establishments and industry**

## Our customers include :

- Indian Railways
- Andhra Electronics Limited, Kakinada.
- ONGC, Dehradun.
- Tecumshe, Hyderabad.
- SDD, Thirumalghiri, Secunderabad
- Navnidhi Electronics Ltd, Mallapur, Hyderabad.
- Prasanti Electronics, Vijayawada.
- Hyderabad Batteries Limited, Hyderabad.

**Expertise is available in the fields of analog signal conditioning, digital circuit designing, microcontroller based system designing for any specific application, Voice recording, PC interfacing and energy savers for industrial motors etc.**

*Contact :*

**Amrita Lakshmi Electronics**

A-28/1/17, Road No-15, IDA, Nacharam, Hyderabad-500 076.

Telefax: +91-40-27158435 | e-mail : nksagar@ymail.com

*With Best Compliments from:*

# BHARATEEYA VIDYA KENDRAM

(Affiliated to Vidya Bharathi Akhila Bharateeya Siksha Samsthan, New Delhi)
#10-1-35, Vemana Marg, Beside Sampath Vinayak Temple, Visakhapatnam-530 003
Ph : 0891-2550727 | E-mail : bvkvsp@gmail.com

Educational Institutions run by **BHARATEEYA VIDYA KENDRAM**
Committed to the all-round development of the child by implementing
Physical Education, Yoga, Music, Sanskrit, Moral & Spiritual Education

## SALIENT FEATURES

- Running 29 Schools, 7 Colleges, One Dance & Music School and Two Skill Development Centres spanning from Srikakulam to West Godavari Districts.
- Well trained and dedicated staff.
- Child Centered and activity based learning.
- Innovative Learning techniques through Digital Classes.
- Co-curricular activities to develop leadership qualities.
- Inculcating cultural, moral and spiritual values through education.
- Established Atal Tinkering Labs in some of our schools to create scientific temperament, innovation, creativity among students.
- Running free single teacher schools in tribal and fishermen villages.

| Prof. P.S. AVADHANI | Sri V.KRISHNA MOHAN | Sri A.V. REDDY NAIDU |
|---|---|---|
| Chairman | Executive Officer | Secretary |


NDCCB
Nizamabad District Co-operative Central Bank Ltd, Main Branch - Nizamabad
హిందూ బంధువులందరికి...
దీపావళి శుభాకాంక్షలు..
K.RAMESH REDDY
District Cooperative Central Bank
Vice Chairman, Nizamabad,
Ph: 08462-238028, Cell: 9440090501
H.No.11-1-866, New NGO's Colony,
Subhash Nagar, Nizamabad - 503 002

*With Best Compliments from :*

# SRI SRINIVASA PAPER AGENCIES

**Office Address : SRINIVASA MARVEL**

DR No. 5-9-226/7/A/2 & 5-9-226/7/B/2, 3rd Floor,
Chirag ali Lane, Opp. DCB Bank, Abids, Hyderabad - 500 001, T.S.
Ph : 040-24742273

**e-mail : ssrinivasaenterprises@yahoo.com**
**sssrinivasaenterprises@gmail.com**

**DISTRIBUTOR FOR TELANGANA AND AP,
ALL KINDS OF PAPER & BOARDS,
INDIAN NEWSPRINT, IMPORTED PAPER**

**DISTRIBUTORS FOR :**

1. J.K. Paper Limited
2. Sri Lakshmi Prasanna Agro Paper Industries Limited
3. Sree Godavari Craft Papers Limited
4. Sri Luxmi Tulasi Agro Paper Pvt Ltd.
5. Venkata Lakshmi Paper Mills Pvt Ltd.
6. Sri Vasta Paper Mills Pvt Ltd.
7. Sirpur Paper Mills Pvt Ltd.

**Ware House :**
**SRINIVASA ESTATE**
**Survey No.116,**
**Surangal Road,**
**Moinabad,**
**Rangareddy,**
**Hyd - 501 504**



CHAIRMAN : S. SIVA RAMA KRISHNA

# DR. RAMINENI FOUNDATION
U.S.A.



డా॥ అయ్యన్న చౌదరి
1929-2000



డా॥ రామినేని అయ్యన్నచౌదరి 1929 అక్టోబర్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్-గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరులోని రైతు కుటుంబంలో జన్మించారు. శ్రీమతి కన్యాకుమారి, శ్రీ వీరయ్యచౌదరి ఆయన తల్లిదండ్రులు. వీరయ్యచౌదరికి వ్యవసాయంతోపాటు కళారంగంలోనూ చక్కని ప్రవేశం ఉంది.

గుంటూరు జిల్లాలో విద్యాభ్యాసం పూర్తైన తర్వాత రామినేని అయ్యన్న చౌదరి బెనారస్ హిందూ యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో ఎం.ఎస్.సి. చేశారు. 1955 వరకూ ఉపాధ్యాయునిగా పనిచేసి, ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్లి మిన్నెసోటా యూనివర్సిటీలో ఎకనామిక్స్ పాటు ఫైనాన్స్‌లోనూ మాస్టర్స్ డిగ్రీ చేసి ఆ పైన ఎకనామిక్స్‌లో డాక్టరేట్ డిగ్రీని పొందారు. చదువుకోడానికి కావలసిన ధనాన్ని సమకూర్చుకోవడానికి ఆయన పార్ట్‌టైమ్ జాబ్ చేశారు. ఆ తర్వాత 1963-73 సం॥ల మధ్యలో యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. సాంఘిక, సాంస్కృతిక, వ్యాపార రంగాల్లో కృషిచేయడం కోసం ఆయన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. శ్రీమతి సుగుణను 1966లో వివాహం చేసుకున్నారు. వీరి ఆరుగురు పిల్లలకు భారతీయ సంస్కృతి, నాగరికతలు ప్రతిబింబించేలా 'ధర్మప్రచారక్, శారదాదేవి, సత్యవాది, బ్రహ్మానంద, వేదాచార్య, హరిశ్చంద్ర' అనే పేర్లు పెట్టారు. పాశ్చాత్య సంస్కృతికి దూరంగా ఆయనే స్వయంగా వీరందరికీ విద్యాబుద్ధులు నేర్పి తన వ్యాపార సంస్థల నిర్వహణకు తగిన రీతిలో శిక్షణ ఇచ్చారు. మిన్నెసోటా యూనివర్సిటీలో చదువుకుంటున్నప్పుడే 1958లో వీరు 'హిందూ అసోసియేషన్ ఆఫ్ మిన్నెసోటా' సంస్థను స్థాపించి, హిందూ సంస్కృతి, నాగరికతలను వృద్ధి చేయడంతోపాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ విలేజ్ పథకం క్రింద డాక్టర్ రామినేని ఫౌండేషన్ బ్రాహ్మణ కోడూరు గ్రామాన్ని దత్తత తీసుకుంది. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా 263 మరుగుదొడ్లను బ్రాహ్మణ కోడూరులో డాక్టర్ రామినేని ఫౌండేషన్ నిర్మించింది. కరోనా ఉధృతి సమయంలో 1500 మందికి వివిధ కార్యక్రమాల ద్వారా, డాక్టర్ రామినేని ఫౌండేషన్ రెండు డోసులు వ్యాక్సిన్ వేయించడం జరిగినది.




డాక్టర్ రామినేని ఫౌండేషన్ కార్యకలాపాలు

**ప్రధాన పురస్కారాలు**

డా॥ రామినేని అయ్యన్న చౌదరి 70వ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన మరియు ఆయన సంతానం 1999 అక్టోబర్ 12వ తేదీన 'డాక్టర్ రామినేని ఫౌండేషన్'ను భారతదేశంలో ప్రారంభించారు. అప్పటినుండి ఈ సంస్థ తరఫున కళ, విజ్ఞాన, మానవీయ శాస్త్రాలలో పేరెన్నికగన్న ప్రముఖులను విశిష్ట, విశేష పురస్కారాలతో సత్కరిస్తున్నారు. దురదృష్టవశాత్తు వీరు 2000వ సంవత్సరం ఏప్రిల్ 24న పరమపదించారు. ఆయన భౌతికంగా దూరమైనా ఆయన కుమారులు తండ్రి మార్గాన్నే అనుసరిస్తూ పురస్కారాలను, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. డాక్టర్ రామినేని ఫౌండేషన్ 'పురస్కారాలు' పేరుతో ఈ కార్యక్రమాన్ని 1999 నుండి నేటివరకూ అప్రతిహతంగా నిర్వహిస్తున్నది.

**గుంటూరు జిల్లాపరిషత్ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు**

డాక్టర్ రామినేని ఫౌండేషన్ గుంటూరు జిల్లాలోని 356 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు పొందిన 500 విద్యార్థులకు ప్రతి సం॥ పురస్కారాలను అందిస్తుంది. దీనితో పాటు అదే పాఠశాలలకు చెందిన హెడ్‌మాస్టర్లకు ఈ ఫౌండేషన్ గురు పురస్కారాలను అందిస్తున్నది.



పాతూరి నాగభూషణం
కన్వీనర్ - డాక్టర్ రామినేని ఫౌండేషన్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి - బి.జె.పి.
+91 98481 27605



రామినేని ధర్మప్రచారక్
చైర్మన్ - డాక్టర్ రామినేని ఫౌండేషన్
+91 98499 96690

# Making an imapact



## 2 & 3 BHK (Deluxe) Flats available in Gated Community Projects at:

- **R. V. UDDIIPTA** — KARMANGHAT, ZP Road
  RERA NO- P02400004125
  Work in progress

## Gated Community Villa Project at:

- **R. V. SOMWRITA** — KISMATPUR, Near TSPA Junction
  RERA NO- P02400000002
  Ready to occupy

## 2BHK & 3 BHK (Deluxe) Flats available in Gated Community Projects at:

- **R.V.AKSHOBHYA** — BANDLAGUDA JAGIR
  RERA NO-P02400000016
  Ready to occupy
- **VIJAY R.V'S SAI VANAMALI** — Miyapur
  Rera No-P02400002943
  Work in progress phase - I

**Contact : 8885548844, 9246503274**

***OFFICE :***

**R.V.Nirmaan Private Limited**

Address: 8-2-268/1/16/B/1,Sriniketan Colony, Road No-3, Banjara Hills, Hyderabad-34.

Phone : 040-23547487 / 6052 | E-mail : rvnpl123@gmail.com | *website : www.rvnirmaan.com.*

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 01

*With Best Compliments from :*



# PRATHIMA INFRASTRUCTURE LIMITED

## Infrastructure Planners and Developers

**Regd. Office :**

**"Prathima" Jubilee Hills, Plot No.213, Road No.1,**

**Filmnagar, Hyderabad - 500 096**

# The Lignite Giant now Ignites the Nation with Clean & Green Energy...

Azadi Ka Amrit Mahotsav





For more than six glorious decades, NLC India Limited has been a forerunner amongst the Public Sector Undertakings in the country in the energy sector, contributing to a lion's share in lignite production and significant share in thermal power generation. Today the company is mining 50.60 Million tonnes of lignite and coal Per Annum and generating 6061 MW of Thermal power including its subsidiaries. NLCIL has big dreams to become a 17,171 MW company by 2030. It has plans to enhance its lignite and coal mining capacity to 84.10 Million Tonnes Per Annum.

To reap the benefits of the renewable energy revolution, as a part of the National Solar Mission, Government of India has set a target to achieve 1,75,000 MW of Solar Power by 2022. NLCIL has an ambitious plan to establish 6031 MW of renewable energy projects including 200 MW Wind Power Projects in Tamilnadu and various states. Presently, the Company has a total renewable energy capacity of 1421 MW which includes 1370 MW of Solar Power Plants and 51 MW Wind Power Plant. NLCIL is the first CPSE to cross 1 GW capacity in solar power generation and became the member of International Solar Alliance (ISA)

### Renewable Energy Projects under operation

- 141 MW Solar Power Projects (SPP) including Roof top solar project at Neyveli. A 10 MW Solar Power Project in Neyveli, under Mini Smart City Scheme is under construction.
- 1209 MW Solar Power Projects at Tirunelveli, Virudhunagar, Ramanathapuram and Thoothukudi Districts of Tamilnadu.
- 200 KW, R&D Pilot Scale Floating SPP in Neyveli New Thermal Power Project's Raw Water Reservoir.
- 20 MW SPP, integrated with 8 MWHr Battery Energy Storage System at South Andaman Island. This is the largest battery bank in India for catering the variation in solar insolation.
- 51 MW (34 x 1.5 MW) Wind Power Project at Tirunelveli District in Tamilnadu.

### Renewable Energy Projects under consideration

- A JV Company, "Coal Lignite Urja Vikas Pvt Limited" is incorporated on 10.11.2020 with Coal India Limited for establishing 3000 MW Solar Power Projects at various parts of the country.
- An MoU was signed with Assam Power Distribution Company on 09-08-2022 to develop 1000 MW Solar Power Project in the State of Assam
- Won bid for 660 MW Solar Power Projects, floated by Solar Energy Corporation of India (SECI) and Indian Renewable Energy Development Agency (IREDA)







NLC INDIA
CREATING WEALTH FOR WELLBEING

## NLC India Limited

**'Navratna' - Government of India Enterprise**

**Registered Office :** 135, EVR Periyar High Road, Kilpauk, Chennai - 600 010.
**Corporate Office :** Block-1, Neyveli - 607 801, Cuddalore District, Tamil Nadu, India
Website : **www.nlcindia.in**

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 01

